సమావేశము - V
వాల్యూం - I
నెం. 8

వెల : రూ. 240-00
24 మార్చి, 2025
సోమవారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

1. 2025-26 సంవత్సరానికిగాను వార్షిక ఆదాయ - వ్యవ పట్టిక (బడ్జెట్): ... 1

2025-26 సంవత్సరానికిగాను గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై రెండవ రోజు ఓటింగు:

1. పురపాలన మరియు పట్టణాభివృద్ధి
2. సాంఘిక సంక్షేమం
3. గిరిజన సంక్షేమం
4. అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం
5. పరిశ్రమలు మరియు వాణిజ్యం
6. సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్
7. పంచాయతీరాజ్
8. గ్రామీణాభివృద్ధి
9. మహిళా, శిశు మరియు వికలాంగుల సంక్షేమం
10. వెనుకబడిన తరగతుల సంక్షేమం

2. జీరో అవర్ ... 68

3. వాయిదా తీర్మానాలు ... 86

4. ప్రభుత్వ తీర్మానం ... 86

5. ప్రభుత్వ బిల్లులు: ... 87

1. 2025, తెలంగాణ పురపాలక సంఘాల (సవరణ) బిల్లు
(2025 సం.వు. ఎల్.ఎ. బిల్లు నెం. 8) - పరిశీలన మరియు ఆమోదం.

2. 2025, తెలంగాణ పంచాయతీరాజ్ (సవరణ) బిల్లు
(2025 సం.వు. ఎల్.ఎ. బిల్లు నెం. 9) - పరిశీలన మరియు ఆమోదం)

6. 2025-26 సంవత్సరానికిగాను వార్షిక ఆదాయ- వ్యయ పట్టిక (బడ్జెట్) కొనసాగింపు ... 98

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎస్.ప్రసన్నకుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎస్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్ శ్రీ సి.కె. వినోద్‌కుమార్ శ్రీమతి బి. ప్రమీల శ్రీ ఆర్. రమణయ్య శ్రీ సిహెచ్. నాగరాజు శ్రీ పి. వెంకటేశం శ్రీ మహమ్మద్ హమీదుద్దీన్ శ్రీ పి. వి.సునీత్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వరరెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(ఐదవ సమావేశం – ఎనిమిదవ రోజు)

సోమవారం, మార్చి 24, 2025

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

***

(BRS Members attended the House wearing black badges)

SRI T. HARISH RAO:- Sir, take the adjourn- ment motions, kindly allow Sir.

MR.SPEAKER:- I am to announce to the House that the following Bills will be taken up for consideration and passing by the Assembly today, the 24th March, 2025 and the amendments to the Bills will be received up to 11.00 A.M. today. The Telangana Municipalities (Amendment) Bill, 2025 (L.A. Bill No.8 of 2025) and the Telangana Panchayat Raj (Amendment) Bill, 2025 (L.A. Bill No.9 of 2025).

సభ్యులందరికీ సూచన. ఈరోజు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ, పరిశ్రమల శాఖ, పంచాయతీరాజ్, సాంకేతికపరిజ్ఞాన శాఖ, వివిధ శాఖల డిమాండ్లపై చర్చించుకుని ఆమోదించుకొనవలసి ఉన్నది. వీటితోపాటూ ప్రభుత్వ తీర్మానము, బిల్లులు కూడా ఉన్నాయి. వీటిని చర్చించుకుని ఆమోదించుకోవాలి. కావున సభ్యులు సుదీర్ఘ ఉపన్యాసాలు ఇవ్వకుండా సబ్జెక్టుకు పరిమితమై సమయపాలన పాటించవలెనని సూచన. అలా అయితేనే పేర్లు ఇచ్చిన సభ్యులందరికీ మాట్లాడే అవకాశం ఉంటుంది. అన్ని డిమాండ్లపై చర్చను మనం మధ్యాహ్నం మూడు గంటల వరకు పూర్తి చేసుకున్నట్లయితే, మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు మంత్రులు వారి వారి పద్దులకు సంబంధించి సమాధానం ఇస్తారు. ఈ సూచన పాటించాల్సిందిగా సభ్యులందరికీ నా విజ్ఞప్తి. అన్ని డిమాండ్లు కలిపి మాట్లాడాల్సిందిగా నేను సభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు: సార్, అడ్జర్న్‌మెంట్ మోషన్లు..

(ఆ సమయంలో – **"రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలి, రుణమాఫీ అరకొర – కాంగ్రెస్ కొరకొర, రుణమాఫీ రేవంత్ పాపం – తెలంగాణ రైతుల శాపం"** అనే స్లోగన్లు ఉన్న ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేయసాగారు)

MR. SPEAKER:- Second Day of voting of Demands for Grants for 2025-26.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2025-26

I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the Demand No.XVII (17) - Municipal Administration and Urban Development.

SRI DUDDILLA SRIDHAR BABU (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.16436,69,65,000/- under Demand No.XVII (17) - Municipal Administration and Urban Development."

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs to move the Demand No.XXXVI (36) - Industries and Commerce.

SRI DUDDILLA SRIDHAR BABU (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2477,19,60,000/- under Demand No.XXXVI (36) - Industries and Commerce."

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs to move the Demand No.XXXIX (39) - Information Technology, Electronics and Communications.

SRI DUDDILLA SRIDHAR BABU (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.774,15,69,000/- under Demand No.XXXIX (39) - Information Technology, Electronics and Communications."

MR.SPEAKER:- I request the Minister for Panchayat Raj on behalf of the Chief Minister to move the Demand No.XXI (21) - Social Welfare.

SMT ANASUYA SEETHAKKA DANSARI (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (INCLUDING RURAL WATER SUPPLY), WOMEN & CHILD WELFARE) (DEPUTIZING THE CHIEF MINISTER):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 35694,29,95,000/- under Demand No.XXI (21) - Social Welfare."

MR.SPEAKER:- I request the Minister for Panchayat Raj on behalf of the Chief Minister to move the Demand No.XXII (22) - Tribal Welfare.

SMT ANASUYA SEETHAKKA DANSARI (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (INCLUDING RURAL WATER SUPPLY), WOMEN & CHILD WELFARE) (DEPUTIZING THE CHIEF MINISTER):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 15177,96,06,000/- under Demand No.XXII (22) - Tribal Welfare."

MR.SPEAKER:- I request the Minister for Panchayat Raj on behalf of the Chief Minister to move the Demand No.XXIV (24) - Minorities Welfare.

SMT ANASUYA SEETHAKKA DANSARI (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (INCLUDING RURAL WATER SUPPLY), WOMEN & CHILD WELFARE) (DEPUTIZING THE CHIEF MINISTER):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 3590,77,83,000/- under Demand No.XXIV (24) - Minorities Welfare."

MR.SPEAKER:- I request the Minister for Panchayat Raj to move the Demand No.XXXI (31) – Panchayat Raj.

SMT ANASUYA SEETHAKKA DANSARI (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (INCLUDING RURAL WATER SUPPLY), WOMEN & CHILD WELFARE):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 10333,12,96,000/- under Demand No.XXXI (31) - Panchayat Raj."

MR.SPEAKER:- I request the Minister for Panchayat Raj to move the Demand No.XXXII (32) - Rural Development.

SMT ANASUYA SEETHAKKA DANSARI (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (INCLUDING RURAL WATER SUPPLY), WOMEN & CHILD WELFARE):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 13741,13,43,000/- under Demand No.XXXII (32) - Rural Development."

MR.SPEAKER:- I request the Minister for Panchayat Raj to move the Demand No.XXV (25) - Women, Child and Disabled Welfare.

SMT ANASUYA SEETHAKKA DANSARI (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (INCLUDING RURAL WATER SUPPLY), WOMEN & CHILD WELFARE):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 2729,07,09,000/- under Demand No.XXV (25) - Women, Child and Disabled Welfare."

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of the Minister for Transport and BC Welfare to move the Demand No.XXIII (23) - Backward Classes Welfare.

SRI DUDDILLA SRIDHAR BABU (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS)(DEPUTIZING THE MINISTER FOR TRANSPORT AND BC WELFARE):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.11405,31,12,000/- under Demand No.XXIII (23) - Backward Classes Welfare."

DEMAND NO. XVII - MUNICIPAL ADMINISTREATION AND URBAN DEVELOPMENT

23. Sri Thanneeru Harish Rao : Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 16436,69,65,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

సిద్దిపేట నియోజకవర్గంలో జరిగిన పనులకు బిల్స్ చెల్లించకపోవడం పనులు ఆర్ధాంతరంగా నిలిచిపోవడం.

24. Smt Patlolla Sabttha Indra Reddy :Speaker Sir, I beg to Move

To reduce the allotment of Rs. 16436,69,65,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

మహేశ్వరంలోని 4 మున్సిపాలిటీలకు మంజూరైన SDF నిధులు క్యాన్సల్ చేసినందుకు నిరసనగా - మరియు వెంటనే విడుదల చెయ్యాలని కోరుతూ

25 . Smt. Vakiti Sunitha Laxma Reddy :Speaker Sir, I beg to Move

To reduce the allotment of Rs. 16436,69,65,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

నర్సాపూర్ మున్సిపాలిటీకి మంజూరైన TSUFIC నిధులు విడుదల చేయకపోవడానికి నిరసనగా, మరియు వెంటనే విడుదల చేయ్యాలని కోరుతూ.

26 . Sri K.P. Vivekanand :Speaker Sir, I beg to Move

To reduce the allotment of Rs. 16436,69,65,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

ఫాక్స్ సాగర్ దగ్గర డ్రైనెజ్ పనులలో జాప్యం.

27 . Sri K.P. Vivekanand :Speaker Sir, I beg to Move

To reduce the allotment of Rs. 16436,69,65,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

బాచుపల్లి పై ఓవర్ నిర్మాణంలో జాప్యం.

28 . To reduce the allotment of Rs. 16436,69,65,00/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

హైదరాబాద్ నగరంలో మంచినీటి సరఫరాలో వైఫల్యం.

29. To reduce the allotment of Rs. 16436,69,65,00/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

SRDP మరియు SNDP పనులలో జాప్యం చేస్తున్నందుకు

30. To reduce the allotment of Rs. 16436,69,65,00/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

నిర్వహణ లోపం కారణంగా GHMC పరిధిలో మరియు ఇతర మున్సిపాలిటీలలో 40 శాతం వీధి దీపాలు వెలగక పోవడం.

31. Sri Kalvakuntla Sanjay:Speaker Sir, I beg to Move

To reduce the allotment of Rs. 16436,69,65,00/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

మెట్‌పల్లి మరియు కోరుట్ల మున్సిపాలిటీలకు నిధుల కొరత.

DEMAND NO. XXXXVI - INDUSTRIES AND COMMERCE

32. Sri Kunamneni Sambasiva Rao : Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 2477,19,60,000/- for Industries and Commerce by Rs. 100/-

రాష్ట్ర వ్యాపితంగా ఖాయిలా పడ్డ పరిశ్రమలను గుర్తించి వాటిని పునరుద్ధరించడానికై తగు చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

DEMAND NO. XXI - SOCIAL WELFARE

33. Sri Thanneeru Harish Rao : Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 35694,29,95,000/- for Social Welfare by Rs. 100/-

అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలు చేయనందుక.

34. To reduce the allotment of Rs. 35694,29,95,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రంలో దళితబందు లబ్ధిదారులకు డబ్బులు విడుదల చేయకపోవడం, కొత్తగా అంబేద్కర్ దాళితబందు పథకం అమలు చేయకపోవడం, SC - SDF అమలు జరపకపోవడం.

35. Sri Palla Rajeshwar Reddy : Speaker Sir, I beg to Move

To reduce the allotment of Rs. 35694,29,95,000/- for Social Welfare by Rs. 100/-

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడం వల్ల – విద్యార్థులు మరియు యాజమీన్యాల ఇబ్బందులు.

DEMAND NO. XXII - TRIBAL WELFARE

36. Sri Thanneeru Harish Rao : Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 15177,96,06,000/- for Tribal Welfare by Rs. 100/-

ఓవర్సీస్ స్కాలర్ ఫిఫ్స్ 2వ ఇంస్టాల్మెంట్ చెల్లించకపోవడం, కొత్త విధ్యార్థులను సెలెక్ట్ చేయకపోవడం, ఫిజు రియింబర్స్‌మెంట్ పెండింగ్‌కు నిరసనగా.

37. Smt. Vakiti Sunitha Laxma Reddy : Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 15177,96,06,000/- for Tribal Welfare by Rs. 100/-

నార్సాపూర్ నియోజకవర్గంలోని తాండల రోడ్లలను కాన్సిల్ చేసినందుకు.

38. Sri Kunamneni Sambasiva Rao : Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 15177,96,06,000/- for Tribal Welfare by Rs. 100/-

గిరిజన యువతీ యువకుల ఉపాధి కల్పనలో భాగంగా ట్రైకార్ సంస్థ నుండి యాక్షన్ ప్లాన్ ప్రకటించి సంస్థను పరిపుష్టి చేయడానికై సరైన చర్యలు చేపట్టనందులకు నిరసనగా.

DEMAND NO. XXIV - MINORITY WELFARE

39. Sri Thanneeru Harish Rao : Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 3590,77,83,000/- for Minority Welfare by Rs. 100/-

ఓవర్సీస్ స్కాలర్ షిప్స్ విడుదల చేయకపోవడం.

బడ్జెట్ లో పెట్టిన నిదులు విడుదల చేయకపోవడం.

ఓవర్సీస్ స్కాలర్ ఫిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ కు నిరసనగా.

40. To reduce the allotment of Rs. 3590,77,83,,000/- for Minority Welfare by Rs. 100/-

ప్రభుత్వం చెప్పిన విధంగా షాదీముబారక్ పథకంలో నగదు సహాయంతోపాటు తులం బంగారం ఇవ్వనందుకు.

DEMAND NO. XXXI - PANCHAYAT RAJ

41. Sri Thanneeru Harish Rao :- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 10333,12,96,000/- for Panchayat Raj by Rs. 100/-

గ్రామ పంచాయితాలకు నిధులు ఇవ్వనందుకు.

DEMAND NO. XXXII - RURAL DEVELOPMENT

42. Sri Thanneeru Harish Rao :- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 13741,13,43000/- for Rural Development by Rs. 100/

మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని బుణం ఇవ్వనందుకు.

43. To reduce the allotment of Rs. 13741,13,43000/- for Rural Development by Rs. 100/-

సామాజిక భద్రత పెన్షన్‌లను పెంచనందుకు.

DEMAND NO. XXV - WOMEN, CHILD AND DISABLED WELFARE

44. Sri Kunamneni Sambasiva Rao : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 2792,07,09,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-

రాష్ట్ర. వ్యాపితంగా అంగన్ వాడి వర్కర్స్‌కు కనీస వేతన చట్టం అమలుపరచి, ఉద్యోగ భద్రత కల్పించనందుకు నిరసనగా.

DEMAND NO. XXIII - BACKWARD CLASSES WELFARE

45. Sri Thanneeru Harish Rao : Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 11405,31,12,000/- for Backward classes welfare by Rs. 100/-

2వ విడత గొర్రెలు పంచకపోవడం. రజకులకు, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ బకాయిలు, బి.సి. సబ్ ప్లాన్ అమలు చేయకపోవడం, చేపపిల్లలు వేయకపోవడం, ఫీజు రియింబర్స్‌మెంట్, ఓవర్సీస్, స్కాలర్ ఫిస్స్ ఇన్స్టాల్మెంట్ పెండింగ్‌కు నిరసనగా.

46. Sri K.P. Vivekanand: Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 11405,31,12,000/- for Backward classes welfare by Rs. 100/-

ప్రభుత్వం చెప్పిన విధంగా బి.సి. సబ్ ప్లాన్‌లో భాగంగా బి.సి.ల సంక్షేమం కోసం ఎటా రు. 20 వేల కోట్ల నిధులు కేటాయిస్తామని కేటాయించక పోవడం.

47. Dr. Palvai Harish Babu : Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 11405,31,12,000/- for Backward classes welfare by Rs. 100/-

The Congress Manifesto has promised Rs.20,000 crores allocation for B.C Welfare and Rs. 11.405 crores allocation is insufficient.

MR. SPEAKER:- The cut Motion No. 23 to 47 are moved.

MR.SPEAKER:- Demands are moved. Cut Motions from 23 - 47 are deemed to have been moved.

Now the discussion on Demands for Grants.

10.10 ఉ. **శ్రీ కె.పి. వివేకానంద్(కుత్బుల్లాపూర్):** అధ్యక్షా, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, అదే విధంగా పరిశ్రమలు మరియు ఐ.టి. మరియు ఇతర పద్దుల పైన నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. హైదరాబాద్ నగరం పైన గత 16 నెలలుగా ప్రభుత్వం యొక్క దృష్టి ఏ రకంగా ఉందో బడ్జెట్‌లో వారు మెన్షన్ చేసినటువంటి నిధుల కేటాయింపులను చూసినట్లయితే, నగరాన్ని పూర్తిగా విస్మరిస్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతున్నది. అయితే విషయంలోకి పోయే ముందు మా బిఆర్ఎస్ పార్టీ తరపున రుణ మాఫి సంపూర్ణంగా చేయనందుకు మా నిరసన కూడా వ్యక్తం చేస్తూ, రుణ మాఫి చేయాలని మా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. గత సంవత్సరం రూ.10 వేల కోట్లు హైదరాబాద్ నగరానికి ప్రత్యేకంగా కేటాయిస్తామని చెప్పినప్పుడు నగర ప్రజలతో పాటు, ప్రజా ప్రతినిధులందరూ కూడా చాలా సంతోషించారు. కాని వాస్తవాలను ఒక్కసారి పరిశీలించినట్లయితే దీని పైన స్పష్టత కావాలి. ముఖ్యమంత్రి ఆధీనంలో ఈ శాఖ ఉన్నప్పటికీ, గౌరవ మంత్రివర్యులు శ్రీధర్‌బాబు గారు రిప్లైలో దీని గురించి చెప్పవలసిన బాధ్యత ఉందని తెలియజేస్తూ, కొన్ని అంకెలు చెప్పే ప్రయత్నం చేస్తాను, ఏమన్నా ఉంటే సరిచేయవచ్చు.

జీహెచ్ఎంసికి గత బడ్జెట్‌లో రూ.2654 కోట్లు కేటాయిస్తే, రూ.1200 కోట్లు మాత్రమే విడుదల చేశారు అధ్యక్షా. HMDAకి Outer Ring Road రుణం కోసం రెండువేల కోట్లుతో పాటు, అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.500 కోట్లు కేటాయిస్తే, దానికి నిధులు ఏమీ కూడా విడుదల చేయలేదు. జలమండలికి రూ.3385 కోట్లు కేటాయిస్తే, అందులో కేవలం రుణాల కోసం రూ.800 కోట్లు విడుదల చేశారు కాని, అభివృద్ధి పనులకు జలమండలిని ఆదుకునేందుకు ఏమీ ఉపయోగపడలేదు, ఒక రూపాయి కూడా రాలేదు. మెట్రో రైలుకి మరి ముఖ్యమంత్రి గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి, కచ్చితంగా మేము ఎయిర్‌పోర్ట్ వరకు తీసుకువెళతామని చెప్పి, ఉన్న రూట్‌ని క్యాన్సిల్ చేసి, రాయదుర్గం నుండి ఎయిర్‌పోర్ట్ వరకు ఉన్న మంచి రూట్‌ని క్యాన్సిల్ చేసి, సరే, ఓల్డ్ సిటీకి తీసుకువెళితే మేమందరం కూడా ఆహ్వానించాం కాని, ఇది క్యాన్సిల్ చేయవద్దనిచెప్పాము. ఇప్పుడు కూడా నేను కోరుతా ఉన్నాను. మళ్లీ reinstate చేయాలి. దానికి సంబంధించి కేటాయింపులను ఒకసారి చూసినట్లయితే రూ. 1100 కోట్లు

కేటాయిస్తే, రూ. 300 కోట్ల లోపే ఇచ్చారు. అదే విధంగా హెల్త్ సిటీకి రూ. 2450 కోట్లు కేటాయిస్తే, రూ. 902 కోట్లు మాత్రమే ఇచ్చారు అధ్యక్షా. మూసీ సుందరీకరణకి అని చెప్పి చూశాము, హైదరాబాద్ నగరంలో ఏ రకమైనటువంటి హంగామా, ఏ రకమైనటువంటి హడావుడి చేశారో చూశాము, సోషల్ మీడియా ద్వారా ప్రజల రెస్పాన్స్ కూడా చూశాము. మూసీ సుందరీకరణకి రూ. 1500 కోట్లు కేటాయిస్తే, ఆ మొత్తం ప్రాజెక్టుకి రూ. 80 కోట్లు మాత్రమే విడుదల చేశారు. ఆ ప్రాంతంలో నివసించే 170 మంది నిరుపేదల ఇళ్లు కూల్చివేయడానికి ప్రభుత్వం ఉత్సాహం చూపించింది తప్ప, ఆ సుందరీకరణ పనులు మాత్రం ముందుకు తీసుకువెళ్లడానికి శ్రద్ధ వహించలేదు. ఇలా గత ఏడాది కేటాయించిన నిధుల్లో కేవలం 25 శాతం నిధులను మాత్రమే విడుదల చేసి, నగరాన్ని పూర్తిగా విస్మరించినట్లు స్పష్టంగా, ఈ యొక్క గణాంకాల ద్వారా అర్థమవుతుంది, గత బడ్జెట్‌లో. అయితే గొప్పలు చెప్పుకోవడానికి ప్రభుత్వం హడావుడి చేసింది తప్ప, దీనిని పూర్తి చేయడానికి ఎక్కడా ప్రయత్నం చేయలేదు. ప్రభుత్వం మొదటినుండి కూడా ఫోర్త్ సిటీ, అదే విధంగా ఫ్యూచర్ సిటీ అంటూ ఈ రకమైన నామకరణంతో కొత్త నగరాన్ని సృష్టించే ప్రయత్నంలో భాగంగా ఉన్న నగరాన్ని, జాతీయంగా, అంతర్జాతీయంగా ఎంతో ప్రఖ్యాతి గాంచి, ఎంతో ఇమేజ్ ఉన్నటువంటి నగరాన్ని పూర్తిగా విస్మరిస్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది అధ్యక్షా. ఈ హైదరాబాద్ నగరం పైన ఒక విజన్ ఉండవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. అదే విధంగా దీని పైన సంపూర్ణమైన అవగాహన పెంచుకోవలసిన అవసరం ఉన్నది. గత బడ్జెట్‌లో కేవలం 25 శాతం మాత్రమే నిధులని కేటాయించినప్పటికీ, ఖర్చులో ఎక్కడా కూడా కనపడలేదు. ఈ సంవత్సరం రూ. 7582 కోట్లు జీహెచ్ఎంసీ డిమాండ్ చేస్తే, అందులో రూ. 3100 కోట్లు మాత్రమే కేటాయించి, దాంట్లో 40 శాతం మాత్రమే ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ డబ్బులు కూడా ఎలా ఇస్తారనేది కూడా స్పష్టత లేదు. భూసేకరణకు రూ. 400 కోట్లు అడిగితే, ఇచ్చింది రూ. 18 కోట్లు మాత్రమే. అంతే కేటాయించింది. అంటే ఇక్కడనే ప్రభుత్వం యొక్క seriousness and commitment మనకు అర్థమవుతుంది. ఎందుకంటే పనుల కొరకు రూ. 2654 కోట్లు కేటాయించారుగాని, భూసేకరణకు నిధులు రూ.18 కోట్లు కేటాయించారు, రూ. 400 కోట్లు అడిగితే. అంటే భూ సేకరణ కాదు అని స్పష్టంగా అర్థమవుతుంది. అంటే ఇది కేవలం కాగితాల మీదనే తృప్తి పరిచే విధంగా, క్షేత్రస్థాయిలో సాధ్యపడని విధంగా స్పష్టంగా తెలుస్తున్నది. ఈ రకంగా ఎట్లా ముందుకు పోతారని మంత్రిగారు తమసమాధానంలో చెప్పాలని కోరుతున్నాను. అలాగే జల మండలి మీద ఇప్పటికే రూ. 1500 కోట్ల రుణం ఉంది. గోదావరి రెండు, మూడు దశల క్రింద మరో రూ. 2250 కోట్ల భారం మోపనున్నారు. వాళ్లు రూ. 8 వేల కోట్లు అడిగితే, రూ. 3385 కోట్లు మాత్రమే కేటాయించి, పోయిన సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ముందుకు తీసుకువెళ్లి, అందులో కూడా పోయిన సంవత్సరం కూడా ఇదే ఫిగర్ ఇచ్చారు. రుణాల చెల్లింపుకి రూ. 800 కోట్లు కేటాయించారు తప్ప, అభివృద్ధి పనులకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు అధ్యక్షా. ఇంకొక ముఖ్యమైన అంశం. గతంలో హైదరాబాద్ నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని కేసీఆర్‌గారి నాయకత్వంలో, కేటీఆర్‌గారు పురపాలక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రూ. 1062 కోట్లతో కాళేశ్వరం పథకంలో భాగమైనటువంటి కొండపోచమ్మ సాగర్ నుండి పది టిఎంసీల గోదావరి జలాలను నగరానికి తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. కాని ఈ ప్రభుత్వంలో రెండు,మూడు దశలు మల్లన్న సాగర్ నుండి 20 టిఎంసీలను తరలించేందుకు రూ. 7536 కోట్లకి టెండర్లు పిలిచారు. అంటే 26 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండపోచమ్మ నుండి కాకుండా, దూరంలో ఉన్న మల్లన్న సాగర్ నుండి నీళ్లను తీసుకురావడానికి, ఎవరి గురించి ఈ ప్రయాస, ప్రయోగం చేస్తున్నారో అర్థం కాకుండా ఉంది అధ్యక్షా. ఇప్పటికే జలమండలి పైన రూ.8 వేల కోట్లకి పైగా ఆర్థిక లోటు ఉంది. అటువంటిది వెయ్యి కోట్లతో అయిపోయే దానిని అదనంగా ఆరువేల కోట్లు, అంటే ఏడువేల కోట్లు పెంచి, జల మండలి పైన భారం మోపడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని స్పష్టంగా అర్థమవుతున్నది.

అధ్యక్షా గతంలో పదేళ్లకి పూర్వం పరిస్థితి మనం చూశాం. ఎప్పుడు చూసినా జల మండలి ముందు ఖాళీ కుండలతో, ఖాళీ బిందెలతో ధర్నాలు జరిగేవి. స్వర్గీయ పి.జనార్థన్ రెడ్డిగారు

ఎప్పుడూ కూడా అక్కడ ధర్నాలు చేస్తుండేవారు. మేము చిన్ననాటి నుండి, మొన్న ఎమ్మెల్యే అయ్యే వరకు కూడ ఏ సమ్మర్‌లో కూడా ధర్నాలు లేని సందర్భాలు లేవు అధ్యక్షా. అలాంటిది కేసీఆర్‌గారు బాధ్యతలు చేపట్టిన తరువాత ఎప్పుడూ కూడానీటి సమస్య లేకుండా, చక్కగా ప్రతి ఇంటికి సంతృప్తికరంగా నీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. కాని గత ఏడాది వర్షాలున్నా మన నగరంలో నీటి ఎద్దడి ఎందుకు వస్తుంది అధ్యక్షా? ట్యాంకర్లు ఎందుకు పెరిగిపోయినయ్? వాటికి డిమాండ్ ఎందుకు పెరిగింది? ఎందుకు ప్రభుత్వం దీని పైన చర్య తీసుకోవడం లేదు? గతంలో వారానికి, పది రోజులకి ఒకసారి తాగునీరు వచ్చే సందర్భాలున్నాయి. కాని కేసీఆర్‌గారి హయాంలో ఎక్కడా బాధ లేకుండా, ఆ సమస్యను పరిష్కరించి, ముందుకు వెళ్లిన తరుణంలో ఈ సంవత్సరం మళ్లీ పాత రోజులు గుర్తుకు వచ్చే విధంగా కనబడుతుంది. ప్రధానంగా ఈ వ్యవస్థలో సక్రమంగా జరగడం లేదు అని స్పష్టంగా అర్థమవుతా ఉంది. జల మండలి యొక్క వేసవి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడానికి అడుగులు వేయడం లేదు. ఇప్పుడు అడిగితే ఎండలు నెల ముందే మొదలైనాయని చెప్పి, ప్రకృతి మీద నెపం మోపడానికి ప్రయత్నం చేస్తున్నట్లు, స్పష్టంగా అర్థమవుతుంది. నీటి వ్యవస్థ మీద సరైన సమర్థత లేక, ఈ నీటి యొక్క కొరతతో హైదరాబాద్ యొక్క brand image దెబ్బ తినే అవకాశం ఉంది కాబట్టి ఈ నీటి సమస్యని సత్వరమే పరిష్కరించడానికి కార్యాచరణ రూపొందించవలసిన అవసరం ప్రభుత్వం పైన ఉందని మనవి చేస్తున్నాను. గోదావరి రెండు, మూడు దశలు పూర్తి కావడానికి కనీసం రెండు,మూడు సంవత్సరాలు పడుతుంది. అందుకే ప్రభుత్వం గతంలో తక్కువ వ్యయంతో రోజుకి అరవై మిలియన్ గ్యాలన్ల కృష్ణా జలాలను తరలించడానికి ఒక వెసులుబాటు ఉండె. ఇప్పుడు నాగార్జున సాగర్ నుండి మూడు దశల్లో రోజుకు 1270 మిలియన్ గ్యాలన్ల కృష్ణా వాటర్ వస్తున్నాయి. ఈ పథకం రూపొందించే సమయంలో, అప్పట్లోనే 20 పర్సెంట్ ఎక్సెస్ వెసులుబాటు, అంటే కుషన్ పెట్టుకున్నాము. ఎందుకంటే ఎప్పుడన్నా సీరియస్ ప్రాబ్లం వస్తే, నీటి కొరత వస్తుందని. అందులో భాగంగా ఒక పైప్ లైన్‌లో రోజుకి 90 మిలియన్ గ్యాలన్ల నీటిని తీసుకు వస్తున్నారు. ఇందులో 20 శాతం వెసులుబాటు, అంటే దగ్గర దగ్గర రోజుకి 18 మిలియన్ గ్యాలన్ల నీటిని అదనంగా తీసుకు రావచ్చు. Water Treatment Plant సామర్థ్యం కూడా అదనంగా మనకు ఉంది. ఇలా మూడు దశల్లో అంటే 18 x 3=54 మిలియన్ గ్యాలన్ల నీటిని తీసుకురావడానికి అయ్యే ఖర్చు కేవలం రూ.800 కోట్లు మాత్రమే.

10.20 ఉ. కేవలం 8 నెలల్లో పని పూర్తవుతుంది. అదే విధంగా నాగార్జున సాగర్ రెస్టోరేషన్ కావడంతో మళ్లీ రూ.5 కోట్లతో మోటర్లు పెడుతున్నారు. గతంలో కేసీఆర్ గారి నాయకత్వంలో 80 శాతం పూర్తి చేసినటువంటి సుంకిశాల పథకం ఇంకో 20 శాతం పూర్తైనట్లైతే మనకి అదనపు ఖర్చు లేకుండా సుంకిశాల నుండి రెస్టోరేషన్‌కి కూడా ఖచ్చితంగా నీళ్లు వచ్చేవి. కానీ, ఈస్టిండియా అని పిలవబడే మేఘా కంపెనీ వారి నిర్వాకం వల్ల, ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల సుంకిశాల రిటైనింగ్ వాల్ కుప్పకూలింది.

మేఘా కంపెనీ మీద ఎందుకు ఎటువంటి చర్య తీసుకోలేదని, ఒకవేళ తీసుకుంటే ఎటువంటి చర్యలు తీసుకున్నారని లిఖిత పూర్వకంగా మేము అడిగినప్పటికీ దానికి సమాధానం రాలేదు, ఆర్టీఐ ద్వారా అడగడం జరిగినా దానికి రిప్లై రాలేదు. వారి తప్పిదం వల్ల జరిగినందున ఎమర్జేన్సీ మోటర్లకు పెట్టే ఖర్చును ఆ మేఘా కంపెనీనే భరించాలి. ఈ సందర్భంలో మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. గతంలో నీటి సమస్య లేదు. ఉన్నదానిని పరిష్కరించి ముందుకొస్తున్న తరుణంలో మళ్లీ కొత్తగా నీటి సమస్య స్పష్టంగా కనపడుతుంది.

గత బీఆర్ఎస్ పాలనలో హెచ్ఎండీఏ నెలవారీ ఆదాయం సుమారు రూ. 120 కోట్ల నుండి రూ. 150 కోట్ల వరకు వచ్చేదానిలో ఎక్కువ ఆదాయం భవన నిర్మాణ అనుమతుల ద్వారా వచ్చేది. కానీ, గడిచిన ఏడాది కాలంలో ఈ సంస్థ ఆదాయం సుమారు రూ. 50 కోట్ల కంటే తక్కువకు పడిపోయినందున దానికి ఖచ్చితంగా సమాధానం చెప్పవలసి ఉంది. సంస్థ యొక్క నిర్వహణ దాని మెయింటెనెన్స్‌కు సరిపోతుంది. ఈ సంస్థ చేతిలో ఎలివేటెడ్ కారిడార్లు, కొత్వాల్‌గూడ పార్కు, లింక్‌రోడ్లు, మసాబ్‌ట్యాంక్ రూపకల్పన, చెరువుల సుందరీకరణ వంటి పనులకు సుమారు రూ. 23 వేల కోట్ల మేరకు ఈ ప్రాజెక్టుల కోసం అవసర

మవుతాయి. వీటిని పూర్తి చేసే బాధ్యత వారు తీసుకున్నందున వీటిని ఏ విధంగా చేస్తారని, అంత ఆదాయం సుమారు రూ. 200 కోట్ల ఆదాయం నుండి రూ. 50 కోట్లకు పడిపోయిందంటే దీనికి ఎవరు బాధ్యత తీసుకుంటారు, దీనికి గల కారణాన్ని చెప్పవలసిన అవసరమెంతైనా ఉందని మనవి చేస్తున్నాను.

ఈ సంస్థకు ఆదాయం పూర్తిగా పడిపోయింది, ప్రభుత్వం ఇవ్వడం లేదు. కాబట్టి ప్రభుత్వం భూములను అమ్ముకొమ్మని చెప్పినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. భూములమ్ముకుందామంటే హైడ్రా వల్ల రియల్ఎస్టేట్ రంగం మొత్తం పడిపోయిన విషయం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, ప్రజలకు ప్రతి ఒక్కరికీ కూడా తెలుసు.

హెచ్ఎండీఏ సంస్థ పరిధిలో దాదాపు 3 వేల చదరపు కిలోమీటర్లు పెంచడానికి సంబంధించి చర్చ జరిపి బిల్లు కూడా తీసుకురావడం చూశాము. కానీ, వీటిని కాగితాల మీద పెంచితే సరిపోదని, సిబ్బంది, మౌలిక వసతులను కల్పించిన తరువాత దీనిని ఎక్స్పాన్షన్ చేస్తే బాగుంటుందని లేకపోతే తాంబూలాలిచ్చాము తన్నుకు చావండి అన్నట్లు ఉంటుంది కాబట్టి, అన్ని విధాల సైంటిఫిక్ కోణంలో ఆలోచించి చేయవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

హైదరాబాద్ నగరంలో విద్యుత్తుకు బాగా డిమాండ్ పెరుగుతున్న సందర్భంలో గతంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్తును ఇచ్చి సమస్యను పరిష్కరిస్తే మరలా కొత్తగా ఈ సమస్య ప్రారంభమైనది. ఎందుకంటే మార్చి నెలలో నగటు వినియోగం 80 MU లకు చేరింది అంటే 3700 మెగావాట్ల వినియోగం వచ్చింది. గతంలో కేసీఆర్‌గారి నాయకత్వంలో గ్రేటర్ గ్రిడ్స్‌ను రూపొందించుకునేందుకు దానిపై ఎంత భారం పెరిగినా కరెంట్ వస్తుంది. ఎందుకంటే ప్రతి ఏటా వినియోగం 10 నుండి 15 శాతం పెరిగిన దానికనుగుణంగా కొత్త సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు వేయాలి, కానీ ప్రస్తుత ప్రభుత్వం మాత్రం కార్యచరణను కూడా రూపొందించలేదు, అమలు చేయలేదు. గ్రేటర్ పరిధిలో 72 సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని ఏడాదిన్నర క్రిందటే అధికారులు ప్రతిపాదనలు పెట్టారు. గతంలో ఒకటి, రెండు సబ్‌స్టేషన్ల కోసం అప్పటికప్పుడు అవసరమైతే టెండర్లను పిలవడం వల్ల చిన్న చిన్న కాంట్రాక్ట్‌లు తీసుకొని పనులు పూర్తిచేసుకొని అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించేవారు. కానీ, గత ఏడాది ఈ టెండర్లను పిలవడం ఆపివేసి దక్షిణ డిస్కమ్ పరిధిలోని 200లకు పైగా సబ్ స్టేషన్లను కలిసి ఒకేసారి టెండర్లను పిలవగా, ఆ టెండర్ ఒక కంపెనీకి రాగా గిట్టుబాటు రాలేదని మరలా వెనక్కి పోయింది. రెండుసార్లు అధికారులు టెండర్లను పిలిచి చేతులు దులుపుకున్నారు. ఈలోగా ఎండాకాలం మరలా వచ్చింది. కొత్త సబ్‌స్టేషన్లు లేక ఫీడర్లపై భారం పెరిగి ఐటీ కారిడార్లకు కరెంట్ షార్టేజ్ ఏర్పడింది. గత పాలనలో నిరంతరం కరెంట్‌ను ఇచ్చేవారము. ఈ 200 సబ్‌స్టేషన్లను ఒకటేసారి పిలిచి ఆ కంపెనీకి లాభపడాలనే ప్రయత్నం ప్రభుత్వం ఎందుకు చేస్తుందని స్పష్టంగా అడుగుతున్నాను. కంపెనీల్లో ఉన్న వారు బాధ్యత గల పదవుల్లో ఉన్న పెద్ద పెద్ద వ్యక్తులు వారి పేర్లు చెబితే బాగుండదు. వారికి లాభం చేయడానికే చేస్తున్నారా? ప్రజల బాగోగులు పట్టించుకోరా అని అడుగుతున్నాను.

ఈరోజు హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న డిమాండ్‌కు తగినట్లు ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు స్పష్టంగా కనపడుతుంది. ప్రతిష్టాత్మకంగా హెచ్‌సీటీ క్రింద ప్రభుత్వం పనులు ప్రారంభించింది. కానీ, పరిశీలన, follow up, సమీక్షలు లేవు. హైదరాబాదు నగరం అంటే వైబ్రెంట్ సిటీ కాబట్టి, దీని మీద ఎప్పటికప్పుడు దృష్టికేంద్రీకరించి మార్పులు చేస్తుంటేనే పనులు సాగుతాయి. ఇంతపెద్ద హైదరాబాద్ నగరానికి చెందిన మంత్రి లేకపోవడం బాధకరమని చెప్పవచ్చు. అంతో ఇంతో ఉన్నారంటే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు అయితే మీరే ఉన్నారు. పనులు కేటాయించారు గానీ ముందుకు పోవడం లేదు. ఉదాహరణకు గతంలో మా ఇంటి పక్కనే 100 ఫీట్ల ఫాక్స్‌సాగర్ రోడ్ మంజూరైంది గానీ, అక్కడ ఒక పక్క బండ, మరొక ప్రక్క ఇండ్లు ఉన్నందున సాధ్యంకానందున దానిని 40 ఫీట్లకు చేయమని అధికారులకు చెప్పినా వారు పట్టించుకోవడం లేదు. కోర్టులో కేసులు అయ్యి అవి పెండింగ్‌లో పడిపోతాయి. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంత పెద్ద ప్రాజెక్టు దాదాపు రూ. 20 కోట్లతో ప్రారంభించిన పనులు ముందుకు పోకపోతే ప్రజలకు నష్టం జరిగి, ప్రభుత్వానికి చెడ్డ పేరు, బాధ్యత తీసుకున్న ఎమ్మెల్యేలకు కూడా చెడ్డ పేరు వస్తుంది. కాబట్టి,

రెగ్యులర్‌గా వీటిపై సమీక్షలు జరిపి, మాకు సమాధానాలు తెలియజేయాలని కోరుతున్నాను.

ఎస్ఆర్‌డీపీ, ఎస్ఎన్‌డీపీ పనులు కూడా గతంలో సెకండ్ ఫేజ్ హెచ్-సీటీ క్రింద తీసుకున్న పనులను ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నాను. గత సంవత్సరం పార్లమెంట్ ఎన్నికల కంటే ముందు గౌరవ రేవంత్‌రెడ్డిగారు స్వయంగా వారి చేతులమీదగా హెచ్ఎండీఏలో ఎలవేటెడ్ కారిడార్ ప్యారడైజ్ నుండి బోయిసపల్లి చెక్‌పోస్ట్ వరకు షామీర్‌పేటలో రెండు ఎలివేటెడ్ కారిడార్లు స్టోన్ వేసి కొబ్బరికాయ కొట్టారు. అక్కడ ఏం పనులు జరుగుతున్నాయో అధికారులను అడిగితే సర్వే జరుగుతుందనే.., సంవత్సర కాలం దాటినందున వీటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారని చెప్పవలసిన అవసరం ఉందని అడుగుతున్నాను. చిన్న లోటుపాట్లతో పనులు ఏవిధంగా ఆగిపోతున్నాయో తెలియజేస్తున్నాను.

మియాపూర్ నుండి గండిమైసమ్మ వరకు సుమారు రూ.200 కోట్లతో పనులకు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నుండి క్లియరెన్స్ వచ్చింది.

10.30 ఉ. కానీ, కమ్యూనికేషన్ ద్వారా ఫారెస్ట్ మినిస్టర్ గారి వద్దనే పెండింగ్ పడిపోయింది. హెచ్ఎండీఏ మినిస్టర్ పరిశీలన చేస్తే ముందుకు పడట్లేదు. ప్రభుత్వం లెవల్‌లో మినిస్టర్ లెవల్‌లో, దీనిని పరిశీలిస్తే ఆ పని ముందుకు పోవడానికి అవకాశం ఉంటుంది. జీహెచ్ఎంసీ విషయంలో చాలా బాధకరమైనది ఏమిటంటే, 40% వరకు వీధి లైట్లు వెలగక పోవడానికి గల కారణం ఏమిటి? దీనికి సంబంధించి కట్టాల్సిన బిల్లులు పెండింగ్ పెడితే చీకటిలో ఉండాలా అధ్యక్షా? వీధి లైట్లు వెలగకపోవడం వల్ల చీకటిగా ఉండడంతో యాక్సిడెంట్లు అయ్యి ప్రాణనష్టం జరుగుతోంది. ఇంత బ్రాండ్ ఈమేజ్ ఉన్న సిటీలో 40% వీధిలైట్లు వెలగడం లేదంటే.., కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. ఇంకా పాత ప్రభుత్వంపై నెపం పెట్టి ముందుకు కొనసాగడం అనేది సరైనది కాదని, దీనిపై స్పష్టమైన సమాధానమిచ్చి వాటిని రెక్టిఫై చేయాలని తమద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

అదేవిధంగా, గతంలో కేసీఆర్ గారి నాయకత్వంలో లా అండ్ ఆర్డర్‌ను కంట్రోల్ చేయాలని నగరమంతా దాదాపు 10 లక్షల వరకు సీసీ టీవీ కెమెరాలను అమర్చడం జరిగింది. కానీ వాటి నిర్వహణ లోపం కారణంగా పోలీస్ శాఖ ఇబ్బంది పడుతోంది కాబట్టి, దీనిపై సరైన దృష్టి పెట్టి, నిర్వహణ చర్యలు చేపట్టాలని తమద్వారా మనవిచేస్తున్నాను.

అలాగే, గతంలో కేసీఆర్ గారి నాయకత్వంలో పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని రూ.7 వేలు ఉన్న దానిని రూ. 11 వేలకు పెంచి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ ప్రభుత్వం రూ. 18 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే పెంచాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

మెయిన్ రోడ్లను ఊడ్చే యంత్రాలను రాంకీ కాంట్రాక్టర్లకు ఇచ్చారు. దీనిలో కూడా అవకతవకలు ఉన్నాయనే విషయాన్ని తమద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. రాంకీ యంత్రాలతో కాకుండా కార్మికులతో రోడ్లను శుభ్రపరుస్తున్నారు. కానీ, బిల్లులు మాత్రం రాంకీ వారికి చెల్లిస్తున్నారు. దీనిపై చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

అదేవిధంగా, ప్రాపర్టీ ట్యాక్స్ విషయానికి వస్తే, రెసిడెన్షియల్‌కి కమర్షియల్ వస్తున్నాయి. దీనిపై కూడా దృష్టి సారించాల్సిన అవసరముందని కోరుతున్నాను. 40, 50 గజాలలో కట్టిన బిల్డింగులకు కూడా 100% పెనాల్టి వేసి 3 సంవత్సరాల ముందు నుండి ట్యాక్స్ వేస్తున్నారనే విషయాన్ని కమిషనర్ గారి దృష్టికి తీసుకెళ్ళాను. దీనిపై తక్షణమే శాస్వత పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

అదేవిధంగా కుక్కల బెడద ఎక్కువగా ఉన్నదని గతంలో కూడా చెప్పడం జరిగింది. ఎక్కువగా ఉన్న కుక్కల బెడదను నియంత్రించాలని తమ ద్వారా కోరుతున్నాను.

హైదరాబాద్ మెట్రోకు కేటాయించిన నిధులతో ఎన్ని సంవత్సరాల్లో పనులు పూర్తి అవుతాయి. గతంలో మేము నార్త్ సిటీకి మెట్రో లైన్ కావాలంటే, ముఖ్యమంత్రి గారు ఫోర్త్ సిటీకి తీసుకెళతామన్నారు. ప్రజల నుండి తిరుగుబాటు రావడంతో ముఖ్యమంత్రి గారు సమీక్షించుకొని నార్త్ సిటీకి మెట్రో లైన్ ఇస్తామని ప్రకటించినందుకు సంతోషిస్తున్నాము. కానీ, ఆ దిశగా అడుగులు పడడం లేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుండి 40 కిలోమీటర్ల దూరంలో లేని ఫ్యూచర్ ఫోర్త్ సిటీకి కన్సల్టెన్సీకి ఇస్తే, జనాభా ఎక్కువగా ఉన్న నార్త్ సిటీకి మీరు అడుగులు వేయాలని డిమాండ్ చేస్తున్నాను.

హైదరాబాద్ నగరంలో వాహన కాలుష్యంతోపాటు ఇండస్ట్రీయల్ పొల్యూషన్ రోజు రోజుకి పెరిగిపోతుంది. ఎందుకు ఈ దుస్థితి వచ్చింది. 2014-15లో ఇదే విధమైన పరిస్థితి ఉండేది. బాచుపల్లిలో ఉండే కాలనీ వాసులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేశారు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి వచ్చింది. నిన్న గాకా మొన్న ప్రజలు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చి బాచుపల్లి, నిజాంపేట, బొరంపేట, దుండిగల్, గండిమైసమ్మ వంటి ప్రాంతాల వారంతా ధర్నాలు చేశారు. కాలుష్యం పెరిగిపోయి లంబాడి తండాలలోని ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గతంలో కాలుష్యాన్ని నియంత్రించేందుకు పనిచేసిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇప్పుడు ఎందుకు పనిచేయకుండా పోతోంది? ఇప్పుడు ఎందుకు కాలుష్యం పెరిగింది?. ప్రజలు ఎందుకు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారు? ప్రభుత్వ విఫలమా? ప్రభుత్వం చేతకాని తనమా చెప్పాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

అదేవిధంగా గతంలో హైదరాబాద్‌లో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉస్మానియా, నిమ్స్, గాంధీ ఆసుపత్రులు ఉండేవి. కోటికి పైగా జనాభా దాటిపోతుందని కేసీఆర్ గారు ఆలోచించి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రులు ప్రారంభించారు. వాటిని దాదాపు 8, 9 నెలలో పూర్తి చేస్తామని ఆరోగ్య శాఖా మంత్రి గారు మాటిచ్చారు. కానీ, అవి పూర్తయ్యే పరిస్థితులు లేవు. ఆసుపత్రుల్లో వార్డులను ఏర్పాటు చేసి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తే, అవి అనుకున్న సమయంలో పూర్తవుతాయని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

అదేవిధంగా జీహెచ్‌యంసీ కూడా జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సర్వే (జీఐఎస్) అని స్టార్ట్ చేసింది. కొన్ని నెలలు చాలా హడావుడి చేశారు. దాని తరువాత ఊసే లేకుండా పోయింది. What is the status of the GIS survey? దీనిని తీసుకొచ్చి ప్రజలకు చూపించిన తరువాత దీనిపై ఎటువంటి సమాధానం లేదు. కాబట్టి ఇటువంటివి ఎన్నో కార్యక్రమాలను తీసుకురావడం, వెనక్కిపోవడం వంటివి చేస్తున్నారు.

అదేవిధంగా, హెచ్ఎండీఏ పరిధిలో తెలంగాణ రాష్ట్రమంతా పట్టణీకరణ అవుతున్న తరుణంలో గతంలో చాలావరకు గ్రామ పంచాయతీ లేఅవుట్లు అవడంతో చాలా మంది ప్లాట్లు కొనడం జరిగింది అధ్యక్షా. ఈ వారం రోజుల నుండి చూస్తున్నాము, ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ స్కీమ్‌తో ముందుకు వచ్చింది. గతంలో ప్రభుత్వ పెద్దల యొక్క స్లోగన్ గతంలో అపాజిషన్ పార్టీలో ఉన్న నాయకులు ముఖ్యమంత్రి గారు గానీ, పెద్దలు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు గానీ, సీతక్క గారు గానీ, నో ఎల్ఆర్ఎస్, నో బీఆర్ఎస్ అని అన్నారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ తీసుకువస్తున్నందుకు సంతోషిస్తున్నాము. కానీ, ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తామని మాటిచ్చారు. మీరిచ్చిన మాట ప్రకారమే మాటకు కట్టుబడి ఉండాలని, మడమ తిప్పని పార్టీయని చెప్తారు కాబట్టి, మడమ తిప్పకుండా మీరు మాట నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

అదేవిధంగా, నగరమంతా డబుల్ బెడ్‌రూం ఇండ్లు పూర్తి అయ్యి చాలా మంది నివాసం ఉంటున్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్స్ graveyards కి స్థలాలు, temples and mosques కి స్థలాలు కేటాయించాలని, తమ ద్వారా మంత్రి గారికి రిక్వెస్ట్ చేస్తున్నాను. వెంటనే మీరు రెవెన్యూ అథారిటీస్‌కి డైరెక్షన్ ఇచ్చి, వారికి సరిపడ స్థలాలను సేకరించి ఇచ్చినట్లైతే బాగుంటుంది. ఎవరైనా చనిపోతే ఎక్కడ ఖననం చేయాలని ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇది చాలా సీరియస్ ఇష్యూ కాబట్టి దీనిని అడ్రస్ చేసి పరిష్కరించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

గతంలో హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న కొన్ని స్థలాలను జర్నలిస్టులకు ఇచ్చారు. కానీ, సుప్రీంకోర్టులో పెండింగ్ పడినట్లు మన దృష్టికి వచ్చింది. అయితే జవహర్‌లాల్ నెహ్రూ సొసైటీ ద్వారా నిజాంపేటలో ల్యాండ్ కేటాయిస్తే, మేము పొజిషన్ ఇప్పించడానికి సహకారం అందించడం జరిగింది. ఇప్పుడు కొంపల్లిలో సెయింట్ యాన్స్ స్కూల్ ప్రక్కన సర్వే నంబర్ 25లో కొంత ఇవ్వడం జరిగింది. అయితే, దాని వెనకాల చాలా కాలనీలున్నాయి. అక్కడి నుండి డ్రైనేజ్ సిస్టమ్, స్టార్మ్ వాటార్ డ్రెయిన్ ఆ ల్యాండ్ నుండి వెళుతున్నాయి. నేచురల్ వాల్యూ ఉంది. దానికి సంబంధించి సుమారు కొన్ని కోట్ల రూపాయలను

హెచ్ఎండబ్యుఎస్ మంజూరు చేసింది. కానీ, హెచ్ఎండిఎ దానికి ఎన్ఓసీ ఇవ్వడం లేదు. రోడ్లు, డ్రైనేజ్, ఎలక్ట్రిసిటీ వంటివన్నీ కూడా ఎవంర్జెన్సీ సర్వీసెస్ కాబట్టి, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీనిని పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

అలాగే, రియల్ ఎస్టేట్ గురించి తప్పకుండా చెప్పాల్సిన అవసరం ఉంది. గత అసెంబ్లీ సమావేశాల్లో కూడా మంత్రి గారికి చెప్పాను. మీరు తీసుకున్న కొన్ని నిర్ణయాలతో ఇండస్ట్రీయల్‌గా వచ్చే పెట్టుబడులకు ఇబ్బందులు ఉన్నప్పటికీ, హైడ్రాతో రియల్ ఎస్టేట్ పూర్తిగా ఇబ్బంది పడుతోందని చెప్పడం జరిగింది. మా దగ్గర వేణుగోపాల్ రెడ్డి అనే బిల్డర్ సోదరీమణికి గత అంసెబ్లీ ఎలక్షన్‌లో ఫోన్ చేసి, మనం ఈసారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని చెబితే, ఆమె ఎందుకు అని వాళ్ళ తమ్ముడిని అడుగుతుంది. ఆయన మనకు మార్పు కావాలని చెప్తాడు. ఇప్పుడు వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు. గుండ్లపోచంపల్లి దగ్గర కొంపల్లి మనందరికీ తెలుసు. నేను, హరీష్ రావు గారు, మేమందరం కలిసి వారి ఇంటికి వెళ్ళి అడిగితే, ఆ మా తమ్ముడు రేవంత్ రెడ్డి గారిపై ఉన్న నమ్మకంతో మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయమన్నాడని వారి సోదరీమణి చెప్పడం జరిగింది. కానీ, వారి మార్పు వారి ప్రాణం తీసుకునేంత వరకు వస్తుందనే విషయాన్ని ఊహించలేదనే బాధను వ్యక్తం చేసింది. ఎందుకు చెబుతున్నానంటే, ఆ స్టేట్‌మెంట్‌ను కూడా మీద్వారా వారికి పంపిస్తాను. చూసుకోమని చెప్పండి. ప్రజల్లో వచ్చేటువంటి ఇబ్బందుల గురించి వారికి చెప్పాల్సిన అవసరం ఉంది కాబట్టి నేను చెబుతున్నాను. సభ ద్వారా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

10.40 ఉ. అధ్యక్షా, మనకు చాలా మున్సిపాలిటీల్లో కూడా టియుఎఫ్ఐడిసి ఫండ్స్ శాంక్షన్ అయ్యాయి. ఉదాహరణకు మా సహచర శాసనసభ్యులు డా.సంజయ్ గారి నియోజకవర్గం ఉన్న కోరుట్ల మున్సిపాలిటీకి రూ.15కోట్లు మరియు మెట్‌పల్లి మున్సిపాలిటీకి రూ.15కోట్లు శాంక్షన్ అయ్యాయి కానీ పనులు ముందుకు పోకుండా ఆగిపోయాయి. గతంలో టియుఎఫ్ఐడిసి ద్వారా మంజూరు అయిన వర్క్సును అన్ని మున్సిపాలిటీలల్లో ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఉంది.

అధ్యక్షా, పెట్టుబడుల విషయానికి వస్తే, చాలా సంతోషం. గతంలో దావోస్‌లో..., గతంలో మనకు రూ.40వేల కోట్లు పెట్టుబడులొచ్చాయని మంత్రి గారు ప్రకటించారు. రెండవది, దాదాపు రూ.1లక్ష 78కోట్లు కూడా వచ్చాయని వారి స్టేట్‌మేంట్‌లో చూడడం జరిగింది. దీనితోపాటు వస్తే సంతోషమే, ఆహ్వానిస్తాము. రావాలి, రాష్ట్రం బాగుండాలని కోరుకునే వారిలో ముందుండే పార్టీ మా బీఆర్ఎస్ పార్టీ.

అధ్యక్షా, మన తెలంగాణ నుంచి కార్నింగ్, కేన్స్, ప్రీమియర్ ఎమర్జెన్సీస్ మన రాష్ట్రం నుంచి వేరే రాష్ట్రాలకు పోవడం వెనుక కారణం ఏంటో ప్రభుత్వం చెప్పాల్సిన అవసరముంది. క్యాన్సిలేషన్ ఆఫ్ ఫార్మాసిటి అంటే ఫార్మాసిటి రద్దు, ఫార్ములా ఈ-కార్ రేస్ రద్దు, రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్టుకు మెట్రో రద్దు వంటి నెగటీవ్ ఇంపాక్ట్స్ చాలా స్పష్టంగా కనబడి ఈ మూడు కంపెనీలు పోవడానికి కారణమయ్యాయా, ఇంకేమున్న కారాణాలున్నాయా చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, అదేవిధంగా, ఐటి, ఇండస్ట్రీస్ మినిస్టర్‌గా శ్రీధర్ బాబు గారే ఉన్నారు. వారు సమర్థులు, ఎటువంటి సందేహం లేదు. వారి ఆధ్వర్యంలో రాష్ట్రానికి లక్ష 78వేల 950 కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి. మొదటి సంవత్సరంలో రూ.40వేల కోట్లు వచ్చినందుకు మంచిగా ఉద్యోగాలు పెరుగుతాయని, ఇంకా పెట్టుబడులు పెరుగుతాయని మేము చాలా సంతోషించాము. కానీ మొన్న వారం క్రితం ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంట్ చూశాము. మమ్మల్ని ఎవరూ నమ్మడం లేదు, మాకు ఎవరూ డబ్బులు పెట్టడం లేదు, మాకు ఎవరు అప్పు ఇవ్వడం లేదు,

(కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

ముఖ్యమంత్రి గారే అన్నారు, నేను ఆన్ రికార్డ్ చెబుతున్నాను, నేను ఒకటే మంత్రి గారిని అడుగుతున్నాను, ఈ రోజు వచ్చిన దాదాపు రూ.2లక్షల కోట్ల పెట్టుబడులు నిజమా, ముఖ్యమంత్రి గారి మాట అబద్దమా? ప్రభుత్వానివి కాంట్రడిక్టరీ సేట్‌మెంట్స్ ఉన్నాయి.

శ్రీ ఆది శ్రీనివాస్ (గవర్నమెంట్ విప్):- అధ్యక్షా, వారిని బడ్జెట్ పద్దులపై మాట్లాడమంటే దాని కంటే ఎక్కువ రాజకీయ ప్రసంగమే వారు చేస్తూ, వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి గారిని విమర్శించే కార్యక్రమాన్ని పెట్టుకున్నారు తప్ప, ఈ విషయంలో వారి అక్కసు కనిపిస్తుంది తప్ప, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కానీ, శ్రీధర్ బాబు గారు కానీ ప్రతిపక్షాలు పెట్టుబడులదారులను భయపెట్టే విధంగా మాట్లాడుతున్నారు, అని మాట్లాడారు తప్ప ఎవరూ రావడం లేదని ఎక్కడా అనలేదు. రావద్దని భయపెట్టే విధంగా బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన మీరు చేస్తున్నదాన్ని అట్లా చేయకూడదనే మాట చెప్పారు తప్ప ఈ రోజు మొదటి సంవత్సరం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో, ఐటి శాఖా మంత్రి శ్రీధర్ బాబు గారి నాయకత్వంలో రూ.48వేల కోట్లు, రెండవ సంవత్సరం రూ. 1లక్ష 78వేల కోట్లు అంటే 2లక్షల కోట్ల రూపాయల పైచిలుకు ఈ రోజు ఈ తెలంగాణకు పెట్టుబడులు వస్తుంటే చూస్తూ ఓర్వలేక, గతంలో ఐటి శాఖామాత్యులుగా ఉన్నటువంటి పెద్దలు కేటీఆర్ గారు ఇక్కడ లేరు, బీఆర్ఎస్ హయాంలో రానటువంటి నిధులు తెలంగాణకు వస్తున్న సందర్భంలో పెట్టుబడుల రూపంలో 4వ సిటీగా ఆవిర్భవించిన దాన్ని చెప్పడం వల్ల, వారు ఈ విధంగా వస్తున్న దాన్ని జీర్ణించుకోలేకు మాట్లాడడం సరైనది కాదు. గౌరవ ముఖ్యమంత్రి గారిని వ్యక్తిగతంగా విమర్శించడం మానుకోవాల్సిందిగా నేను ఈ సందర్భంగా కోరుతున్నాను. మేము ఎవరికి భయపడడం లేదు, ఆహ్వానిస్తున్నాము, పెట్టుబడులు వస్తున్నాయి.

శ్రీ కె.పి. వివేకానంద్:- Thanks a lot, శ్రీనివాస్ గారు మంచి మాట చెప్పారు. దీనికి ఇప్పుడు క్లారిటీ వచ్చింది. రూ.2లక్షల కోట్లు పెట్టుబడుల వచ్చాయి, స్వాగతిస్తున్నాం, వారు చెప్పినట్టుగా తప్పకుండా దాని పైన వైట్ పేపర్ రిలీజ్ చేయమని కోరుతున్నాను. ఈ రెండు లక్షల కోట్ల రూపాయల్లో ఇంతవరకు ఎన్ని గ్రౌండ్ అయ్యాయి, గతంలో 40వేల కోట్లు, ఇప్పుడు 1లక్ష 78వేల కోట్లలో ఎన్ని గ్రౌండ్ అయ్యాయి, ఎన్ని రోజుల్లో వస్తాయి, ఎప్పుడు వస్తాయి తెలియజేయాలని కోరుతున్నాను. కాకపోతే నా సందేహమేమిటంటే, గౌరవ ముఖ్యమంత్రి గారే రాష్ట్ర పరిస్థితి గురించి చెప్పుకుంటూ, రాష్ట్రాన్ని వేరే దానితో కంపేర్ చేసుకుంటూ వారు ఏమి చెప్పారంటే.. ఎవరూ అప్పులివ్వడం లేదని చెప్పిన స్టేట్‌మెంట్ క్లియర్‌గా ఉంది. కాంట్రడిక్టరీ స్టేట్‌మెంట్ ఉంది. మంత్రిగారెమో లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొస్తున్నారు, ముఖ్యమంత్రి గారెమో ఎవరూ నమ్మడం లేదని చెప్తున్నారు. కాబట్టి క్లారిఫికేషన్ అడిగాను. క్లారిఫై అయిపోయింది. రాష్ట్రం మంచి స్థితిలో ఉంది, ఇబ్బంది లేదని చెప్పి తేటతెల్లమయ్యింది. పదే పదే రాష్ట్రం అప్పుల పాలైపోయింది, దివాళా తీసింది.., దివాళా తీస్తే మరి పెట్టుబడులు ఎందుకొస్తున్నాయి? కాబట్టి వారి కాంట్రడిక్టరీ స్టేట్‌మెంట్ మానుకోవాలి. మంచిగా ఉంటేనే కదా పెట్టుబడులొస్తాయి. 2లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులొచ్చాయంటే స్టేట్ ఎకానమీ బాగుంది, కండీషన్స్ బాగున్నాయి, సంవత్సరాల పరిపాలన బాగుంది, దాన్ని నెక్స్ట్ లెవల్‌కి మీరు తీసుకుపోవాలి. కానీ బాగలేదని చెప్పే తప్పుడు ప్రచారం మానుకోవాలని చెప్పే ప్రయత్నమే చేస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఔట్‌కమ్ బడ్జెట్ 2024-25లో మంత్రి గారి స్టేట్‌మెంట్‌లో.., మనకు 2022-23కి ఐటి ఎక్స్‌పోర్ట్స్ రూ.2లక్షల 41వేల 275 కోట్లు అంటే ఐటి ఎక్స్‌పోర్ట్స్‌లో ఆ సంవత్సరంలో తెలంగాణ 31.44% over the previous year పెరిగింది. IT exports had grew nearly about 31.44% over the previous Financial Year రూ.2లక్షల 41వేల కోట్లకు పెరిగింది. అంటే దాదాపు 60 నుంచి 70 వేల కోట్లు ఐటి ఎక్స్‌పోర్ట్స్ పెరిగాయి. Cumulative Employment 9,05,000/- 2022-23కి అంటే ఆ సంవత్సరం 2022-23లో 1,27,594 net new jobs during the same Financial Year 2022-23 అంటే ఆ సంవత్సరం చాలా పెద్దఎత్తున ఎంప్లాయిమెంట్ పెరిగింది. అదే విధంగా, ఈ సంవత్సరం వారిచ్చిన స్టేట్‌మెంట్ Outcome Budget 2025-26, Hon'ble Minister Sridhar Babu garu ప్రకారం IT Exports Rs. 2,68,233 Crores.. అంటే 41,068 అంటే దాదాపు 27వేల కోట్లు పెరిగాయి.

అదే విధంగా నెట్ ఉద్యోగాలు కుమ్యులేటీవ్‌గా 9,46,285కు పెరిగాయి. అంటే 9,05,000 కి 9,46,285కి పెరిగాయి.

అంటే దాదాపు 41,000 ఉద్యోగాలు పెరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే 2022-23లో 1,20,000 ఉద్యోగాలు పెరిగితే ఈ సంవత్సరం 41,000 ఉద్యోగాలు మాత్రమే పెరిగాయి. అంటే తగ్గుదలకు కారణం ఏంటి. పెరుగుదల ఉండాలి కానీ ఎందుకు లేదు. 2022-23లో 1,27,000 ఉద్యోగాలు వస్తాయి, ఈ సంవత్సరం 41,000 ఉద్యోగాలు మాత్రమే వస్తాయి. 2022-23కి ఐటి ఎక్స్‌పోర్ట్స్‌లో దాదాపు 60 నుంచి 70వేల కోట్ల ఎక్స్‌పోర్ట్స్ పెరుగుతాయి, ఈ సంవత్సరం కేవలం 20 వేల ఎక్స్‌పోర్ట్స్ పెరుగుతాయి, ఈ గ్రోత్ ఎందుకు తగ్గింది. దానికి కారణం ఏంటి?

ఇంకొకటి అధ్యక్షా, 2023-24 వచ్చాయి కానీ, 2025-26 ప్రొజక్షన్స్ ఏంటి, are you expected to grow on the same lines as the previous year లేకపోతే ఇంకా అంతకన్నా మంచిగా పెరిగే అవకాశముందా? అల్‌రెడీ మీకు NASSCOM నుంచి ఫిగర్స్ వచ్చి ఉంటాయి. నేను మిమ్మల్ని కోరుతున్నాను, మీరు దయచేసి.... This is the parameter రాష్ట్రం పెరుగుతుందనడానికి Telangana rising అనే స్లోగన్‌తో పోతుంది. రైజ్ కావాలనే కోరుకుంటున్నాము. ప్రజల యొక్కవాయిస్ రెయిజ్ కావాలని కోరుకుంటున్నాము. కానీ మీరు మాట్లాడే మాటకి, చేసే పనులకి, వచ్చే రిజల్ట్స్‌కి కొంచెం పొంతన ఉండాలి. Telangana should not fall మీరు తెలంగాణను రైజ్ చేయకున్నా ఫర్వాలేదు కానీ, పడిపోకుండా చూడాలని ప్రతిపక్ష శాసనసభ్యునిగా నేను డిమాండ్ చేస్తున్నాను. దీని పైన క్లారిటీ కావాలి. 2025-26 ఐటి ఎక్స్‌పోర్ట్స్ ఏ రకంగా ఉండబోతున్నాయి, అప్పుడేమో 1,27,000 ఐటి ఉద్యోగాలు పెరిగాయి, ఇప్పుడేమో దాదాపు 41,000 పెరిగాయి. ఈ సంవత్సరం ఏ విధంగా పెరగబోతున్నాయనే దానిపై క్లారిటీ కావాలని ఈ సందర్భంగా మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, అదే విధంగా పెట్టుబడుల గురించి కూడా మీరు చక్కగా తిరుగుతున్నారు, చేస్తున్నారు, ప్రయత్నం చేస్తున్నారు, సరే మీరిక్కడున్న హైదరాబాద్‌లోని మేఘ కంపెనీ కూడా దావోస్‌లో చూసుకుంటున్నారు. ఎక్కడ చేసినా సరే. శంఖులో పోస్తే తీర్థం అయినట్లు, సరే నీళ్ళని కూడా శంఖులో పోస్తే తీర్థమని త్రాగుతాము. దావోస్‌కి పోతే పెట్టుబడులొస్తాయంటే, చేయండి, మీ యొక్క స్టాండర్డ్స్‌ను ఆ విధంగా సెట్ చేసుకోండి, ఇబ్బంది లేదు, దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా, తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి పెట్టుబడుల వస్తాయంటే సంతోషం. కానీ వచ్చే విధంగా ప్రయత్నం చేయండి, మనం అభాసుపాలు కావద్దు, ఒక ఉదాహరణ కూడా చెప్పాల్సిన అవసరమున్నది. మన ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో మన బృందం సింగపూర్‌కు పోయి కంపెనీలతో ఒప్పందం చేసుకున్నది. కానీ అదే సందర్భంలో సింగపూర్ ప్రధానమంత్రి వచ్చి పక్కన ఉన్న ఒరిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రితో అగ్రిమెంట్ చేసుకున్నారు. మనం ఏమో అక్కడికి పోయి కంపెనీలతో చేసుకున్నాము, ఆ దేశ ప్రధానే వచ్చి ఒరిస్సా ముఖ్యమంత్రితో చేసుకున్నారు. దానికి కారణమేంటి. ఎందుకు మన రాష్ట్రానికి పిలవలేకపోయాము, ఎందుకు మనం వెనకబడిపోయాము. దీని పైన కూడా స్పష్టతనివ్వాల్సిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా, స్కిల్స్ యూనివర్శిటీ, ఏఐ సిటీ, స్పోర్ట్స్ యూనివర్శీటి వంటి అన్నీ యూనివర్శీటీలను ఒకటే దగ్గర ఫోకస్ చేస్తున్నారు.

10.50 ఉ. ఫ్యూచర్ సిటీ , 4th సిటీ అని చేస్తామంటున్నారు చేయండి. కానీ ఇక్కడ హైద్రాబాద్ నగరాన్ని విస్మరించకండి. గత ప్రభుత్వం ఏమి చేయలేదు ఏం చేయలేదు అంటున్నారు. దాదాపు 17 వేల ఎకరాలను సమకూర్చి ఫార్మాసిటీకి ఏర్పాటు చేసింది. కేవలం దాని విలువ ఈరోజు లక్ష కోట్ల రూపాయలు ఉంటుంది. ప్రభుత్వం అంతా ఫోర్త్ సిటీ చుట్టు తిరుగుతోంది. అసలు ఆ జాగ తీసుకొచ్చింది ఎవరు? మా నాయకుడు కేసిఆర్ గారు. దాన్ని ఒప్పుకోరు ఎందుకు ఒప్పుకోవాలి కదా? నిన్న ఆర్థిక మంత్రి గారు కూడా మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. మీరు ఏం చేయలేదు, 15 లక్షల కోట్ల రూపాయలు సంపద ఖర్చు పెట్టారు అని అన్నారు. సంపద ఖర్చు పెట్టామంటే మా బీఆర్ఎస్ ప్రభుత్వం కేసిఆర్ గారి నాయకత్వంలో 15లక్షల కోట్ల రూపాయలతో 50 లక్షల సంపద సృష్టించాము. అవే ఫలితాలు ఇస్తున్నాయి.

నేను మంత్రి గారి దృష్టికి ఇండియా స్కిల్స్ రిపోర్ట్-2024 గురించి తీసుకు రావల్సిన అవసరం ఉంది తీసుకువస్తాను. స్కిల్

యానివర్సిటీ గురించి ఐదు నిమిషాలలో కంప్లీట్ చేస్తాను. ఈ రోజు కాళేశ్వరం నీళ్లే హైద్రాబాద్ నగరానికి వస్తున్నాయి కొండపోచమ్మ గానీ, మల్లన్న సాగర్ గానీ కాళేశ్వరంలో భాగమే కదా అవి. అంటే మన రాష్ట్రానికి మనం శాపనార్థాలు పెట్టుకోవద్దు. మా అధినేత చెప్పేది అదే సార్. we should not curse our State. మా అధినేత పదే పదే అదే చెబుతున్నారు, మేము కూడా అదే చెబుతున్నాము. positive, constructive గా మేము సలహా ఇస్తున్నాము. దాన్ని మీరు కొంచెం ముందుకు తీసుకువెళ్లండి మేము సంతోషిస్తాము మన పిల్లలకే కదా లాభం చేకూరేది.

నేను స్పష్టంగా స్కిల్ యూనివర్సిటీ గురించి అడుగాలి. స్కిల్ యూనివర్సిటీ, పెట్టుబడులు, బ్రాండ్ అంబాసిడర్‌లు పనులు బాగా జరుగుతున్నాయి. మీరు ఇప్పుడు మిస్ వరల్డ్ పోటీలు కూడ పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఫార్ములా ఈ కార్ రేస్ పెట్టాము. ప్రపంచం దృష్టి మొత్తం ఆకర్షించగలిగాము. నాకు కూడా మిత్రులు యూరప్‌లో , లండన్‌లో, అమెరికాలో ఉన్నారు వారంతా చాలా ఆశ్చర్యపోయారు కార్ రేస్ కూడా పెట్టగలిగారు, మీ హైద్రాబాద్ కూడా నెక్స్ట్ లెవల్‌కి పోయింది అని అన్నారు. ముఖ్యమంత్రి గారు కూడా ఒక మాట చెప్పారు, చాలా సంతోషమనిపించింది. ఏలాగైనా ఒలింపిక్స్ మన ఇండియాలో హైద్రాబాద్‌లో లక్షల కోట్ల రూపాయలతో 2032 లో పెట్టాలని ఆలోచన ఉందని చెప్పడం జరిగింది. ఫార్ములా ఈ కార్ రేస్‌లో 50 కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి కంపెనీకి పోయాయి. క్లారిటీగా కంపెనీ వారు కూడా ఒప్పుకుంటున్నారు. దాన్ని మళ్లీ పొడిగించమని అడిగితే ప్రభుత్వానికి ఇష్టంలేదో ఏమైందో ప్రభుత్వం కాన్సిల్ చేసుకుంది. 50 కోట్ల చుట్టే తిరిగారు. యాభైకోట్ల రూపాయలు ఎట్లా పోయినవని ? పోయినవి మొత్తం క్లారీటి ఉంది . 50 కోట్ల రూపాయలు కంపెనికి పోయినవి కంపెనీ వారు ఒప్పుకున్నారు , కంపెనీ ముందుకు వచ్చింది ఈ కార్ రేస్ హైద్రాబాద్‌లో పెడదామని కంపెనీ ముందుకు వచ్చింది కానీ మీ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకుపోలేదు. కానీ లక్షల కోట్ల రూపాయలతో ఒలింపిక్స్ పెడతామంటున్నారు. మరి మాకు ఏమని సందేహం వస్తది ? నాకు ఒక సామెత గుర్తుస్తోంది. గూట్ల రాయి తీయలేని వాడు ఏట్ల రాయి తీస్తాడంటా. నీకు ఫార్ములా ఈ-కార్ రేస్ పోటీలు నిర్వహించడానికి చేతకాని వాడివి లక్షల కోట్ల రూపాయలతో ఒలింపిక్స్ చేయగల్గుతారా ఒక సందేహం అధ్యక్షా? నాకు ఒక అనుమానం.

అదేవిధంగా మనకు స్కిల్ యూనివర్సిటీ గురించి మంత్రి గారు పదేపదే చెబుతున్నారు. శ్రీధర్‌బాబు గారు AI ను ప్రమోట్ చేయాలని చాలా ఇంట్రస్ట్‌గా పని చేస్తున్నారు. స్కిల్ యూనివర్సిటీలో మనం పడిపోయి మనకున్న ఇన్‌స్టిట్యూట్‌లు ఐటిఐ లు గానీ, మీరు కొత్త పాలిటెక్నిక్ కాలేజీలు పెడుతామన్నారు. దాని గురించి ప్రతిపాదన లేదు. పాలిటెక్నిక్ కాలేజిలు గానీ , ఒకేషనల్ కాలేజిలు, ఇంజనీరింగ్ కాలేజిలు, డిగ్రీ కాలేజిలు గానీ వీటన్నింటిని విస్మరించకండి. వాటిని ఏవిధంగా అనుసంధానం చేస్తున్నారో దాని కంటే ముందు ఒక రిపోర్టు చెప్పాలి. ఇండియా స్కిల్స్‌రిపోర్టు 2024 అప్పటివరకు The Wheebox National Employability Test అని మంత్రి గారికి కూడా తెలుసు ప్రతి సంవత్సరం వస్తుంది ఈ సంవత్సరం కూడా వచ్చింది 2024 వరకు వచ్చే రిపోర్టులు కొన్ని చెప్పాల్సిన అవసరం ఉంది. Key takeaway 2024 విశ్లేషణ చేస్తే 2024 వరకు Telangana has the highest concentration of employable talent in the age group of 18 to 21 with 85.45% found employable followed by Kerala sources in this age group అంటే తెలంగాణ అప్పటికే 85.45శాతం employable 2024కే. Telangana has the highest availability of numerical skills with 78.68% followed by Andhra Pradesh and Maharashtra. For critical thinking skills candidates from Telangana scored highest with availability at 37.70% followed by Maharashtra. అధ్యక్షా మన తెలంగాణ రాష్ట్రం 2024 కి మన టాలెంట్ ఏరకంగా ఉందో చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో Telangana is a key player in India's Talent Ecosystem driven by strong academic performance, a focus on technological skills and diverse work force with varying salary expectations. The State's emphasis is on technology and proficiency in critical skills

positions. It has a hub in industries seeking adaptable professionals especially in IT, Finance, Engineering and Technical career choices. It is no secret that Hyderabad City in Telangana has emerged as a prime destination for Foreign Investments and job opportunities in India. అంటే అప్పటికే ఏరకంగా ఉందో చెప్పే ప్రయత్నం చేస్తున్నాము.

Bridging in the skills gap through collaborative innovation ప్రభుత్వం చేయడానికి ప్రయత్నం చేసింది. దానికి ముందు ఉన్నటువంటి స్థితిగతులు చెప్పాల్సిన అవసరం ఉంది కాబట్టి చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. అంటే స్కిల్ యూనివర్సిటీ గురించి చేద్దాం అనుకున్నటువంటి విషయాన్ని 2024 కే ఏముందో చెబుతున్నాను. In the domain of computer vision collaboration take centre stage fostering the convergence of talent from diverse background government sponsored hackatons and innovation challenges so as catalysts for creativity propellant computer vision into applications that redefines India's interaction with the vision world, an exemplary illustration of this collaborative innovation in the synergy within between T-HUB and T-Works in the State of Telangana టీ-హబ్ టీవర్క్స్ ద్వారా మనం చాలా ఫలితాలు సాధించాము చక్కగా మనం రిజల్ట్స్ తీసుకువచ్చాము. కాబట్టి ఈ ప్రభుత్వాన్ని ఇంకా నెక్స్ట్ లెవెల్ తీసుకువెళ్లాలని నేను కోరుతున్నాను. అదేవిధంగా నాది ఒక డిమాండు. మీరు MAUD కి, ప్రత్యేకంగా హైదరాబాదుకి నిధులు కేటాయించారు కానీ నిధులు ఖర్చు చేయడం లేదు. మీరు కేటాయిస్తున్న పదివేల కోట్ల రూపాయలు జీతభత్యాలు, మొయింటెన్స్ కాకుండా ఎక్స్‌క్లూజివ్‌గా హైదరాబాదు నగరానికి పదివేల కోట్ల రూపాయలు కేటాయించి, ఫోర్త్ సిటీ మాయలో పడి, ఉన్న హైద్రాబాద్ ను ఆగం చేయవద్దని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (ఇబ్రహీంపట్నం):- అధ్యక్షా నగర గ్రేటర్ హైద్రాబాద్‌లో గడిచిన పది సంవత్సర కాలంలో హైద్రాబాద్ అభివృద్ధి అస్తవ్యస్తం అయింది తప్ప అభివృద్ధి కాలేదు. హైద్రాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా తీర్చి దిద్దుతామని హైద్రాబాద్ నగరాన్ని అమెరికా, లండన్ చేస్తామని, హైద్రాబాద్ నగరాన్ని ఇస్తాంబుల్ చేస్తామని.. ఇలాంటి డైలాగులు చాలా మాట్లాడారు.

11.00 ఉ. అధ్యక్షా, అభివృద్ధి చేస్తామనే మాట చెప్పి, అధ్యక్షా, హుస్సేన్ సాగర్ మన ముందే ఉంది. హుస్సేన్‌సాగర్‌లో కొబ్బరి నీళ్లు తయారవుతాయని వారు చెప్పారు. వారు చేస్తామని చెప్పారు. పది సంవత్సరాల్లో వారు చేయలేదు.

(ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- కెటిఆర్ గారు, కెటిఆర్ గారు.... ప్లీజ్.... ప్లీజ్.....

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి :- అధ్యక్షా, హైదరాబాద్ నగరంలో మనందరం ఉంటాం. మనందరం జిల్లాలో గానీ, నియోజకవర్గాల్లో గానీ ఎక్కడున్నా అందరం హైదరాబాద్ వాసులమే అధ్యక్షా. తరువాతనే జిల్లాలు, నియోజకవర్గాలకు వెళతారు. ముందు హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందా, లేదా? అధ్యక్షా. ఎవరమున్నా, ఏమి చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆరోజు మేము కూడా ఉన్నాం. డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గానీ, అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గానీ. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అవుటర్ రింగ్‌రోడ్డు తెచ్చింది, ఎయిర్‌పోర్ట్ తెచ్చింది, హైటెక్ సిటీ నిర్మించింది. ఇలాంటి కార్యక్రమాలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే. వారు కూడా కొన్ని ఫ్లైఓవర్స్ కట్టారు, కాదనడం లేదు. కానీ, ట్రాఫిక్ పోయిందా అధ్యక్షా? రోజు రోజుకు పెరుగుతున్నటువంటి జనాభాకు అనుగుణంగా హైదరాబాద్ నగరంలో రోడ్లు గానీ, డ్రైనేజీ వ్యవస్థ గానీ, మంచినీటి వ్యవస్థ గానీ ఇప్పటికీ కూడా తయారు కాలేదు.

దానిమీద రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత ఈ ప్రభుత్వంలో హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయాలనే తపనతోని, అభివృద్ధి చేయాలనే ఒక దూర ఆలోచనతోని కొన్ని కార్యక్రమాలు తీసుకున్న విషయం మీకు కూడా తెలుసు. ఎందుకంటే, హైదరాబాద్ నగరంలో ఉన్నటువంటి జనాభాకు, హైదరాబాద్ నగరానికి ఉన్నటువంటి విస్తీర్ణానికి చాలా తేడా ఉంది. అందులో హైదరాబాద్ నగరంలో

రోజు, రోజు పెరుగుతున్నటువంటి జనాభాకు అనుగుణంగా ఇంకొక కొత్త టౌన్ కట్టాలన్నటువంటిదే ఫోర్త్ సిటీ యొక్క ఉద్దేశం.

అక్కడ ల్యాండ్ అక్విజిషన్ అనేది పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ పార్టీ చేసిన గొప్ప పని అధ్యక్షా. కానీ, ఆ గొప్ప పనిలో విషం నింపేటువంటి కార్యక్రమం ఉంది. ఉదాహరణ చెబుతాను అధ్యక్షా. మన దగ్గర సిరీస్ అనే ఒక ఫార్మా ఇండస్ట్రీ ఉండేది. ఒక్క ఇండస్ట్రీ ఉంటెనే దాదాపు 100 కిలోమీటర్లు గాలిలో విషపదార్థాలు. నీళ్లల్లో విషం, భూగర్భ జలాలు అంతా కూడా కలుషితం. అలాంటి పరిస్థితిలో 20,000 ఎకరాల్లో ఫార్మా సిటీ కట్టి, ఎవరిని ఇబ్బంది పెట్టడానికి అధ్యక్షా. హైదరాబాద్ నగరానికి 15 కిలోమీటర్ల దూరం ప్రాంతంలో మీరు ఫార్మాసిటీ కడుతున్నామంటే, ఎవరికి మంచి జరగాలని కట్టారు అధ్యక్షా? అందులో ఎవరికీ మంచి జరగాలని లేదు. కేవలం రైతుల దగ్గర భూములు తీసుకొని ఆరోజు మీరు తీసకున్నటువంటి నిర్ణయాన్ని మేము వ్యతిరేకించాము. భూములు తీసుకునేటప్పుడు వ్యతిరేకించాము. వ్యతిరేకిస్తేనే కదా, నేను గెలిచిన తరువాత 300 ఓట్లతో ఓడించింది టిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అధ్యక్షా. వారి గుండెమీద చేయి వేసుకొని చెప్పమనండీ. మల్‌రెడ్డి రంగారెడ్డి గెలిచిన తరువాత వారు ఓడించారా? లేదా అనేదానికి జవాబు చెప్పమనండి అధ్యక్షా. అధికారం ఉందని, 80 సీట్లు వచ్చాయని ఫార్మాసిటీ కోసం ఆరోజు నన్ను ఓడించిన మాట నిజం కాదా అధ్యక్షా? మీరు కూడా మీ జిల్లాలో చూశారు అధ్యక్షా. మోసం చేశారా? లేదా అధ్యక్షా. మోసం చేసినా మేము ఆరోజు ఊరుకున్నాం. ఆరోజు మీకు అధికారం ఉందని, మీకు ఉన్నటువంటి బలంతో పోలీసులను పెట్టి అక్కడి నుండి నన్ను తరిమేసినటువంటి పరిస్థితి మీ అందరికీ తెలుసు.

అందుకే నేను ఏమంటున్నానంటే, హైదరాబాద్ నగరంలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి, వారు చేయలేపోయినప్పటికీ మా ప్రభుత్వం చేయాలనేటువంటి ఒక కృత నిశ్చయంతో ఉంది. మేము చేయడానికి వారు సహకరించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఎన్నికల్లో ఎవరు ఏం మోసం చేసినా, ప్రజలు మోసం చేయరు. మల్‌రెడ్డి రంగారెడ్డిని వారు మోసం చేసి ఓడించారని రంగారెడ్డి జిల్లా మొత్తంలో 41,000 మెజారిటీతో నన్ను గెలిపించడం జరిగింది. ఎప్పుడే గానీ, ఎవరినైనా మోసం చేయాలని చూస్తే, ప్రజలు మనల్ని మోసం చేస్తారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఏది ఏమైనా పెరుగుతున్నటువంటి జనాభాకు అనుగుణంగా 2050-మాస్టర్ ప్లాన్‌ను హైదరాబాద్ అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందనే మాట మీద్వారా తెలియజేస్తున్నాను. హైదరాబాద్ నగరంలో వారు కూడా ఉంటారు. కాబట్టి, అందులో వారు కూడా భాగస్వాములు కావాలని కోరుతున్నాను. ఒకసారి బడ్జెట్ పరిశీలిస్తే రూ. 10,000 కోట్లు హైదరాబాద్ అభివృద్ధి కోసం కేటాయించడం జరిగింది. ఇటు నాగార్జున సాగర్, అటు శ్రీశైలం హైవే వరకు దాదాపు 30,000 ఎకరాలల్లో ఒక కొత్త సిటీని, Future Cityని నిర్మించాలనే ఒక మంచి ఉద్దేశంతో ఆలోచిస్తుంటే, దానిని కూడా వారు వ్యతిరేకించడం అనేడిది మంచిది కాదని తెలియజేస్తున్నాను.

భవిష్యత్తులో రేపు, రేపు హైదరాబాద్ నగరంలో అడుగు తీస్తే, అడుగు వేయలేనటువంటి పరిస్థితి రాబోతుందని తెలియజేస్తున్నాను. గతంలో ఎప్పుడో పెట్టినటువంటి హుడాని హెచ్ఎండీఏగా చేశారు. ఈరోజు హెచ్ఎండీఏ అంతకన్నా మిన్నగా, హైదరాబాద్ నగరాన్ని అమెరికానో, లండనో చేయాలి అంటే సాధ్యమయ్యేది ఒక Future Cityతో అనే మాటని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఒక కొత్త నగరం ద్వారానే అలాంటి నగరం తయారవుతుంది. అందులో వారు, అందరు కూడా అందులో నివాసం ఉండడానికి మొదలే జాగ్రత్త పడాలని కోరుతున్నాను. లేకపోతే ఈరోజు జూబ్లీహిల్స్‌లో, బంజారా హిల్స్‌లో ఉన్న రేట్ల కంటే ఎక్కువ అక్కడ పెరగడానికి అవకాశం ఉందనే మాటని మీకు మనవి చేస్తున్నాను. అందుకే, ఈ హౌజ్‌లో ఉన్నటువంటి సోదరులందరూ ఎమ్మెల్యే కోటాలో మనకు ప్లాట్లు ఇస్తారని ఆలోచించకుండా, ప్రస్తుతం అక్కడ సరసమైన ధరలకే భూములు దొరుకుతున్నాయి. కాబట్టి, అందరూ ముందే జాగ్రత్త పడి అక్కడ భూములు తీసుకుంటే, నా నియోజకవర్గంలో అందరూ వచ్చి ఉన్నారని, నాకు కూడా సంతోషంగా ఉంటుందని చెప్పి, మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకోవడానికి, మీ అందరికీ సరైన

వసతులు కల్పించడానికి నేను ప్రయత్నం చేస్తానని మీకు మనవి చేస్తున్నాను.

అందుకే, Future City లో Young India Skills Universityని ఏర్పాటు చేయడం జరుగుతుంది. మన పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే, మన పిల్లలను సాంకేతికపరమైన నిపుణులుగా తయారు చేయాల్సినటువంటి అవసరం ఉంది. పిల్లల భవిష్యత్తు మార్చాలంటే, ఉద్యోగాలు రావాలంటే అక్కడ ఉండేటువంటి పరిశ్రమలల్లో సాంకేతికంగా నిపుణులైనటువంటి వారినే తీసుకునే ప్రయత్నం చేస్తారు. కాబట్టి, మన పిల్లలు ఆయొక్క స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా అయితేనే వారికి పూర్తి అవగాహన వస్తుందని తెలియజేస్తున్నాను. దాంతో అక్కడ వస్తున్నటువంటి పరిశ్రమలల్లో మన పిల్లలకు ఉద్యోగాలు కల్పించే అవకాశం వస్తుందనే ఉద్దేశంతోనే ప్రభుత్వం తీసుకువస్తున్నటువంటి స్కిల్స్ యూనివర్సిటీని మనందరం హర్షించదగ్గ విషయం.

11.10 ఉ. ఆరోజు ఐ.టి. మంత్రిగారు, మేమందరం ఆ స్కిల్స్ యూనివర్శిటీకి ఫౌండేషన్ స్టోన్ వేసిన నాడే ముఖ్యమంత్రి గారు చెప్పారు, రంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి ప్రతి పౌరుడికి ఇక్కడ మంచి అవకాశం వస్తుంది అని. తెలంగాణ రాష్ట్రంలో ఉండే నిరుద్యోగ యువకులకు రేపు ఉద్యోగాలు రావడానికి స్కిల్స్ యూనివర్శిటీ ద్వారా అవకాశాలు వస్తాయనే మాట కూడా వారు చెప్పడం జరిగిందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

మా సోదరులు మాట్లాడుతుంటే విన్నాను. ఇప్పుడు స్కిల్ యూనివర్శిటీ మీరు పెడుతున్నారు. మిగతావి అయినటువంటి ఐ.టి. లాంటి సంస్థలు ఏమి కావాలి? అనేటువంటి మాటని వాళ్ళడిగారు. కానీ, స్కిల్స్ యూనివర్శిటీకి ఇప్పుడుండే టెక్నికల్ కాలేజీలున్నాయో, ఐటిఐ లాంటి విద్యాసంస్థలున్నాయో అంతకు మిన్నగా ఈ స్కిల్స్ యూనివర్శిటీ ఈరోజు మన అవసరాలను బట్టి, స్కిల్స్ యూనివర్శిటీలో వాళ్ళకు నైతికమైనటువంటి ఒక కార్యక్రమం ఇచ్చేటువంటి కార్యక్రమం తీసుకునే పరిస్థితి అందులో ఉంటుంది. అందువల్ల దాన్ని మనమందరం కూడా అభినందించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

స్పోర్ట్స్ యూనివర్శిటీ. ఫార్మాసిటీ సిటీతో పాటుగా, అక్కడ సిటీలో ఉండేటువంటి హెల్త్‌కేర్ టెక్నాలజీ ఇండస్ట్రీస్ పవర్ హబ్‌గా ఆ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని ఐ.టి. మంత్రిగారు ఎప్పటికప్పుడు మాకు చెప్తున్నారు. అక్కడుండే సమస్యల్ని మీరు రాకుండా చూడండి. ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ద్వారా అక్కడుంటేటువంటి నిరుద్యోగ యువత గానీ, క్రీడలలో ముందుకు పోతున్నటువంటి యువతకు గానీ ఒక మంచి అవకాశం వస్తుందని మాకు ఎప్పటికప్పుడు చెప్పడం జరుగుతోందని మీద్వారా నేను తెలియజేస్తున్నాను.

అందుకే, ఈ ఫ్యూచర్ సిటీ, అభివృద్ధిలో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నందుకు మనందరం కూడా అభినందించాల్సిన అవసరం ఉంది. అందుకే, హైదరాబాద్ నగరాన్ని విస్తరించడం ఒకవైపు అయితే, అభివృద్ధికి లక్ష్యంగా రూ.18 వేల కోట్లతో రీజినల్ రింగు రోడ్డు కూడా వస్తోంది అనంటే, అది నాలుగు జిల్లాలకు సంబంధించి లింక్ అవుతుంది. ఉమ్మడి మెదక్ జిల్లా, రంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి జిల్లా, నల్గొండ జిల్లా, మహబూబ్‌నగర్ జిల్లాలు. ఈ నాలుగు జిల్లాలకు విస్తరించేటువంటి ఈ ట్రిపుల్ ఆర్ ను, నిజంగా మనమందరం కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా.., మనం ఏదో ఉన్నదానినే చేసుకుంటూ పోతామనేదే కాదు అధ్యక్షా, ఉన్న దానిని బాగు చేసుకుంటూనే కొత్తగా సృష్టించాల్సిన అవసరం, మన హైదరాబాదు చుట్టుప్రక్కల ప్రాంతాలలో అభివృద్ధి చేయడానికి ఒక మంచి అవకాశాన్ని ఈ ట్రిపుల్ ఆర్ కూడా తీసుకునే పరిస్థితి ఉంది.

అందుకే, ఈరోజు రూ. 24,237 కోట్లతో మెట్రోను విస్తరించాలని చూస్తున్నారు. దానివల్ల హైదరాబాద్ నగరంలో కొంత ట్రాఫిక్ తగ్గేందుకు అవకాశం ఉంటుంది. ఈ మెట్రోద్వారా ఇప్పటికే హైదరాబాద్ నగరంలో ఉన్నటువంటి ట్రాఫిక్‌ను మళ్ళించి, కొంత వరకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేయగలిగాం. విజయవాడ రోడ్డు గానీ, ఎయిర్‌పోర్టులో ఉన్న రోడ్డు గానీ, హైదరాబాద్ నలుమూలలా మెట్రో ఎంత ఎక్కువ పోతే అంత మంచిది. అందులో భాగంగా, విజయవాడ రోడ్డులో హయత్‌నగర్ వరకే తీసుకుంటామని ఒక మాట చెప్పారు. అది హయత్‌నగర్ వరకే కాదు, పెద్ద అంబర్‌పేట ఔటర్ రింగురోడ్డు

వరకు తీసుకుంటే, అక్కడ ఔటర్ రింగ్ రోడ్డు లింకై పూర్తిగా ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఇప్పటికే 69 కిలో మీటర్లు అదనంగా తీసుకోవడం జరిగిందని చెప్పారు. దీనిలో ఇంకొక 15, 20 కిలోమీటర్లు ఎక్కువ అయినా అన్ని ప్రాంతాలకు మెట్రోను విస్తరించే విధంగా చేయమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అదేవిధంగా, అధ్యక్షా, సికింద్రాబాద్–అల్వాల్ రోడ్డు. రాజీవ్ రహదారి. ఇదొక మంచి కార్యక్రమాన్ని తీసుకున్నారు. గతంలో ఈ భూమి, హైదరాబాద్ నగరంలో ఉన్నటువంటి నాగపూర్ జాతీయ రహదారిపై రూ.1580 కోట్లు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌ని నిర్మించాలని ఆలోచన ఉంది. నిర్మించబడుతుంది అధ్యక్షా. మెహిదీపట్నంలో స్కైవాక్ నిర్మాణానికి అడ్డంగా ఉన్న రక్షణ భూములను బదలాయింపు చేసేందుకు ముఖ్యమంత్రి గారు చాలా సందర్భాలలో ఢిల్లీకి వెళ్ళారు. ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి వెళ్ళే విషయాన్ని కూడా పదే పదే ప్రతిపక్షాలు విమర్శించడం సరికాదు. ముఖ్యమంత్రి గారు ఎందుకు వెళ్తారు? తెలంగాణ ప్రజల యొక్క అవసరాల కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం, కేంద్ర ప్రభుత్వాన్ని అడగడం కోసం ఢిల్లీకి వెళ్తే, దానిని కూడా విమర్శించడం మంచి పద్ధతి కాదు. మన తెలంగాణ ప్రజల మేలు కోసమని ఆలోచించాల్సిన అవసరముంది అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈరోజు ఏది చెప్పినా వాళ్ళు తప్పు అర్థం చేసుకొని, ఇంకా కూడా అభివృద్ధి చేస్తుంటే, అహంకారంగా మాట్లాడి, కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే, అది మంచి పద్ధతి కారు అని ఈరోజు వాళ్ళకు మీద్వారా నేను మనవి చేస్తున్నాను.

హైదరాబాదులో చెరువులు, కుంటలు. నిజంగా ఒక్కొక్కసారి బాధ అనిపిస్తుంది. హైదరాబాదులో చెరువులను, కుంటలను, నాలాలను చూస్తే..., ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడానికే ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. హైడ్రాను విమర్శిస్తున్నాం కదా! గతంలో హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో ఎన్ని చెరువులు ఉన్నాయి? ఈరోజు ఎన్ని మిగిలి ఉన్నాయని ఒక్కసారి ఆలోచిస్తే, 10 సంవత్సరాలలో దాదాపు 50 శాతం చెరువులను పూర్తిగా అడ్రెస్ లేకుండా చేసిన మాటను మీ ద్వారా గడచిన పది సంవత్సరాలు పరిపాలించిన ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మీరు ఇప్పటికైనా..., అసలు చెరువులు, కుంటలు ఎన్ని ఉన్నాయి? ఎక్కడికి పోయాయి? ఎందుకు పోయాయి? పోవడానికి కారణం ఎవరు? అప్పుడు, వారు అధికారంలో ఉన్నప్పుడు చెరువులలో, కుంటలలో హెచ్.ఎం.డి.ఏ. ద్వారా ఎవరు పర్మిషన్లు ఇచ్చారు? ఎవరు చెప్తే పర్మిషన్ ఇచ్చారు? ఆ పర్మిషన్లు ఎట్లా ఇచ్చారు? అది తీయాల్సిన అవసరము ఈరోజుంది అధ్యక్షా. వాళ్ళు చెరువులు, కుంటలలో పర్మిషన్లు ఇస్తే, ఈరోజు ఈ ప్రభుత్వం అన్నింటికీ అడ్డంకిగా మారినటువంటి...., ట్రాఫిక్ సమస్య దేనివల్ల వచ్చింది అధ్యక్షా? చెరువులను, కుంటలను ధ్వంసం చేసి నిర్మాణాలు చేపడితే, ఆ నీళ్ళన్నీ రోడ్ల మీదకు వచ్చి, నడవలేని పరిస్థితిలో, ఉండలేని పరిస్థితిలో, తిరగలేని పరిస్థితిలో హైదరాబాదు నగరంలో ఈరోజు మనం కష్టాలు పడట్లేదా? అధ్యక్షా. వర్షాకాలంలో ఎక్కడి నుండైనా మనం అసెంబ్లీకి రావాలంటే మనం గంట ముందెళ్ళాలి. అలాంటి పరిస్థితి హైదరాబాదులో ఉంది. దాన్ని మనం మంచిగ చేయాల్సిన అవసరముంది. దానికి మనమందరం కూడా సూచనలు చేయాలి. చెరువులు, కుంటల ధ్వంసానికి కారణమెవరో వాళ్ళమీద తప్పకుండా చర్యలు తీసుకోమని నేను ప్రభుత్వాన్ని మీద్వారా డిమాండ్ చేస్తున్నాను. హైడ్రాను పెట్టారు కదా. తప్పుడు పర్మిషన్లు ఇస్తే, అధికారులు ఎవరైనా అందులో తప్పు చేస్తే కూడా వారి మీద యాక్షన్ తీసుకోమని ముఖ్యమంత్రి గారిని, అదేవిధంగా ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, చెరువులు, కుంటలు... ఒక ప్రధానమైనటువంటి అంశం. వీటన్నింటికి కారణం కూడా అదే. హైదరాబాద్‌లో ఇబ్బందులు పడడానికి కూడా కారణమదే. హైడ్రాను అందుకే ఏర్పాటు చేసింది, ప్రభుత్వం. హైడ్రాను ఏర్పాటు చేయడం వల్ల ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడమే కాకుండా, పోలీస్, హెచ్ఎండిఏ, జీహెచ్ఎంసీల సమన్వయంలో ఈ వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిన సందర్భంలో, అందరూ సమన్వయంతో పనిచేస్తే, తప్పకుండా మనకు కొంత న్యాయం జరుగుతుందని తమరి ద్వారా తెలియపరుస్తున్నాను.

అదేవిధంగా, చెరువులు, కుంటలను కబ్జా చేసి, ఆక్రమించినటువంటి దుర్మార్గుల మీద తప్పకుండా చర్యలు

తీసుకోవాలి. ఈరోజు మనం, వాళ్ళేశారు, మేము తీస్తున్నాం అంటే కుదరదు. మొన్న నేను ఇక్కడ మాట్లాడాను. నా నియోజకవర్గంలో తుర్కయాంజాల్ అనే ఒక చెరువు ఉంది. ఆ 600 ఎకరాల చెరువు మధ్యలోనే రోడ్డు వేశారు. గత ప్రభుత్వంలో 2019-20 లో రోడ్డు వేస్తే, ఇప్పటి దాకా చర్యలు తీసుకోలేదు. ఈ ప్రభుత్వంలో అయినా చర్యలు తీసుకోవాలని అంటే, తెల్లారే మొత్తం ఆ రోడ్డుని తీస్తున్నారు. నిజంగా నేను అభినందిస్తున్నాను.

11.20 ఉ. నిజంగా నేను అభినందిస్తున్నాను, కానీ దాని మీద వేసినటువంటి వాళ్ళ మీద ఆ తీసేటటువంటి డబ్బునంతా ప్రజలసొత్తును ఖర్చుపెట్టకుండా ఎవరైతే ధ్వంసం చేశారో వాళ్ళను పట్టుకువచ్చి కూర్చుండబెట్టి వీళ్ళను తప్పకుండా శిక్షించి, ఆ డబ్బులెంతైతే అంతా వాళ్ళ ద్వారా తీసుకోవాల్సిన అవసరముందని చెప్పి మీ ద్వారా తెలియపరుస్తున్నాను. అందుకే, హైదరాబాదు నగరంలో ఇప్పటికైనా, మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను, హైదరాబాదు నగరంలో ఉండే చెరువులెన్నీ? కుంటలెన్నీ? నాలాలెన్నీ? ఎన్ని కబ్జాలకు గురైనాయి. ఎన్ని ఇప్పటి వరకు తీసినాం? తీయలేకపోతే ఎందుకు తీయలేకపోతున్నాం? అనేది కూడా ప్రభుత్వం దీని మీద చర్య తీసుకొని హైడ్రా ద్వారా తీసుకుంటారో, లేకపోతే, GHMC గానీ, HMDA గానీ మనకుండే వ్యవస్థల ద్వారా తప్పకుండా యాక్షన్ తీసుకోవని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను.

హైదరాబాదులో మురికినీటి సమస్య కూడా చాలా పెద్ద సమస్య. ఈరోజు హైదరాబాదులో మురికినీటిని చూస్తుంటే మారినటువంటి మూసీ నది ఆ మురికినీటి ఇబ్బందికి, ఆ మురికి నీరు సక్రమంగా పోవడానికి మూసీ నది పునర్జీవన ప్రాజెక్టును చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దానిని కూడా విమర్శిస్తున్నారు. డబ్బులు రాకముందే డబ్బులు వచ్చినట్లుగా, ఈ ప్రభుత్వం తినేసినట్లుగా మాట్లాడడమనేది నిజంగా ఎంత ఆశ్చర్యంగా ఉందంటే.. ముఖ్యమంత్రిగారు ఒక కమిటీని వేశారు మూసీ మీద. మేము సౌత్ కొరియాకు, ఇద్దరు మంత్రులు మిగతా ఆఫీసర్లందురూ కలిసి వెళ్ళాం. అక్కడంత అభివృద్ధి జరిగింది, మనమెందుకు చేయకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు సౌత్ కొరియాకు కూడా ఈ మూసీ పునర్జీవన ప్రాజెక్టు ఎలా చేపట్టాలో చేయాలనే ఉద్దేశ్యంతో చేసిన కార్యక్రమం. అది మీ దగ్గర మొదలవుతది. మూసీ నది మీ దగ్గర మొదలై నల్లగొండ జిల్లా వరకు ఉంది. నిజంగా మనమేమో ఇక్కడికెళ్ళి మొత్తం మీదికెళ్ళి నీళ్ళు పోతుంటే ఉండేంత మూసీ పోయేంత దూరం కూడా ప్రజలెవరూ సంతోషంగా లేరు. ఆ మూసీ పరివాహక ప్రాంతమంతా కూడా అస్తవ్యస్తంగా ఉండి అక్కడ ఈగలు, దోమలు తిరిగి, ఈ మురికినీరంతా కూడా అందులో కలిసి అక్కడుంటే రెండుపక్కల ఉండే కలనీలు, హైదరాబాదు మీ దగ్గరకెళ్ళి మొదలు పెట్టుకుంటే కనీసం ఈరోజు నాగోల్, బండ్లగూడా, ఔటర్ రింగ్ రోడ్ వరకు ఎక్కడా కూడా నిలబడే పరిస్థితి ఉండదు. అలాంటి ఒక మూసీని ప్రక్షాళన చేసి, ఈ నీళ్ళన్నీ పోయి నల్లగొండ జిల్లాలో, నల్లగొండ జిల్లాలో కూడా ఎంతో బాధగా చాలా సందర్భాలలో ముఖ్యమంత్రులతో, మంత్రులతో మేమము కూడా పోయాం, చాలా ఇబ్బంది ఉన్నటువంటి పరిస్థితి ఉంది. మూసీ యొక్క ప్రక్షాళన నూటికి నూరు పాళ్లు ఎవరు వద్దన్నా, కాదన్నా చేసి తీరాల్సిన అవసరముందని చెప్పి మీ ద్వారా తెలియజేస్తున్నాను.

హైదరాబాదు నగరం బాగుండాలి అంటే, ఏదో నాలుగు రోడ్లు వేసినంతమాత్రాన బాగుపడదు. ఇదంతా కూడా హైదరాబాదు నగరం బాగుపడాలంటే, ఫ్యూచర్ సిటీ రావాలి, మూసీ నది పునర్జీవన కార్యక్రమం జరగాలి, అప్పుడే హైదరాబాదును కనీసం పూర్తిగా మంచి నగరం కాకున్నా, ఒక నివసించే నగరంగానన్నా ఉండడానికి వీలుంటది. కాబట్టి మీ ద్వారా నేను మనవి చేసేదేమంటే ఫ్యూచర్ సిటీకి, మూసీ నదికి ఎన్ని కోట్లు ఖర్చయినా పర్లేదు హైదరాబాదు నగరంలో ఉండేటటువంటి ప్రతి ఒక్కరికీ ఈ రెండు వ్యవస్థలు బ్రహ్మాండంగా ఫ్యూచర్‌లో రాబోయే తరాలకు మంచి కార్యక్రమమని చెప్పి మీ ద్వారా నేను మనవి చేస్తున్నాను. మన హైదరాబాదు జంట నగరాలలో వాటర్ కూడా చూస్తున్నాం. కృష్ణా నదికి, కృష్ణా నది నీళ్ళు తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈరోజు గోదావరి నీళ్ళు తేవాలనుకుంటుంది కాంగ్రెస్ ప్రభుత్వం, రేపు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా

మంచినీళ్ళు లేకపోతే హైదరాబాద్ నగరం కూడా ఎడారిగా మారిపోతది, ఎండిపోతది, త్రాగడానికి కూడా నీళ్ళుండని పరిస్థితి వస్తుందనే విషయాన్ని కూడా మనం అర్థం చేసుకోని, అందుకే ఈరోజు జంటనగరాలకు ఉండే జలాశయాలు, హిమాయత్‌సాగర్‌గానీ, ఉస్మాన్‌సాగర్ గానీ పునరుజ్జీవింపజేసేలాగా ఈ ప్రాజెక్టుల రూపకల్పన చేస్తున్నామని ప్రభుత్వం చెప్పడం అందరం కూడా అభినందించాల్సిన విషయమని ఈ సందర్భంగా మీకు మనవిజేస్తున్నాను. అందుకే ఎల్లంపల్లి నుంచి మరో 20 tmc ల గోదావరి నీళ్ళను తీసుకురావాలనే ఆలోచన కూడా, ఇది ఆరోజు ఎప్పుడైతే కృష్ణా నదిని తెచ్చి హైదరాబాదుకు ఇస్తున్నామో, రేపు రాబోయే రోజుల్లో పెరిగే జనాభాకు అనుగుణంగా రేపు ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి తెచ్చే 20 tmc నీళ్ళు కూడా ఒక మంచి కార్యక్రమం. ఆ నీటి ద్వారా మూసీలో కూడా స్వచ్ఛమైన నీటినివ్వాలనే ఒక ఆలోచన చేయడం ఈ ప్రభుత్వాన్ని అభినందించాల్సినటువంటి అవసరముందని మీ ద్వారా తెలియపరుస్తున్నాను.

హైదరాబాదు వరద నీరు, చాలా సందర్భాలలో ఇంతకు ముందు కూడా నేను చెప్పాను.. వరద నీటిని నివారించాలంటే దాదాపు 5,6 వేల కోట్లు బడ్జెట్‌లో దాదాపు పెట్టారు. వర్షం పడితేనే...కేసీఆర్‌గారు బ్రహ్మాండంగా చెప్పేది, ఎవరికీ అలా చెప్పడం రాదు. బ్రహ్మాండంగా హైదరాబాదును ఇస్లాంబుల్ చేస్తామన్నారు, హైదరాబాదును లండన్ చేస్తామన్నారు, హైదరాబాదును మహానగరం చేస్తామన్నారు. నిజంగా నేను మాటలతోని చాలా సంతోషపడేది. నేను ఎమ్మెల్యేగా రాలేనేమోగానీ కేసీఆర్ ఏదో చేస్తా అంటున్నాడు చేస్తాడేమోనని ఆలోచించినాం. కానీ, పది సంవత్సరాలలో చెప్పిన ఒక్క మాట కూడా నిలబెట్టుకోలేనటువంటి పరిస్థితి ఉందనే మాట మీ ద్వారా తెలియజేస్తున్నాను. అందుకే దేశంలో ఎక్కడా లేని విధంగా అద్భుతమైనటువంటి ఈరోజు అద్భుతమైన గాంధీ సరోవర్‌గా హైదరాబాదులోని బాపూఘాట్‌ను అభివృద్ధి చేయాలని చెప్పి ఆలోచన. బాపూగారి వల్లనే మనమిక్కడ చాలా స్వతంత్రంగా మాట్లాడగలుగుతున్నాం, స్వాతంత్ర్యంగా ఉండగలుగుతున్నాం. గాంధీజీ తెచ్చిన స్వాతంత్ర్యం కోసం, ఆయన చేసిన కృషిని తరతరాలు గుర్తుండే విధంగా ఆ బాపూ ఘాట్‌ను నిర్మించాలనే ఆలోచన కూడా ఎవరూ చేయలేదు. ఈరోజు మన ముఖ్యమంత్రి, మన ప్రభుత్వం చేసింది కాబట్టి, దీనిని మనందరం కూడా స్వాగతించాలనే మాట ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఉస్మానియా ఆసుపత్రి.. హైదరాబాదు నగరానికి సంబంధించి, మనందరికీ సంబంధించే ఇవన్నీ చెబుతున్నాను. ఉస్మానియా ఆసుపత్రి ఎలాగుంది. నేను చదువుకునే రోజుల్లో ఉస్మానియా ఆసుపత్రి బ్రహ్మాండంగా ఉండేది. ఉస్మానియా ఆసుపత్రి తప్పా అప్పుడు ప్రైవేటు ఆసుపత్రులు లేకుండే. ఎవరు పోయినా, ఎంత పెద్దోళ్ళు పోయినా, ఎంత గొప్పోళ్ళు పోయినా ముఖ్యమంత్రులు, మంత్రులు పోయినా ఉస్మానియానో లేకపోతే గాంధీలోనో లేకపోతే నిమ్స్‌లోనో పోయి ట్రీట్‌మెంట్ చేసుకునే వాళ్ళు. కానీ ఈరోజు మీరు పోయినరో లేదో, రెండు సంవత్సరాల క్రింద ఉస్మానియాకి పోయాను. అసలు అక్కడ ఒక్కనిముషమైనా నిలబడలేని పరిస్థితి వచ్చింది. అక్కడ నిలబడితే అసలు మనమెక్కడున్నామో ఏదో చెత్తకుప్పలల్లో ఉన్నామా? హైదరాబాదులో తీసుకువచ్చిన చెత్తంతా వేసిన జాగాలో ఉన్నామా అనేటటువంటి విధంగా ఉస్మానియా హాస్పిటల్ తయారైంది. అందుకే, ఉస్మానియా ఆసుపత్రి గోషామహల్‌లో కొత్తగా నిర్మించాలనే ఆలోచన మంచి ఆలోచనే. మనందరం అభినందించాల్సినటువంటి అవసరముంది. ఈరోజు నిజంగా ఒకప్పుడు ఇన్ని ఆసుపత్రులు అవసరం లేదు.. మనం చూస్తున్నాం. అప్పుడు 60 ఏండ్ల తరువాత ఆసుపత్రులకు పోతే నిజంగా వీళ్ళు హాస్పిటల్ పోయిన్రా అని ఆలోచించేది. అప్పుడు ఇండ్లలోనే వైద్యం చేసుకుని మనవాళ్ళు మనల్ని బ్రతికించారు. కానీ ఈరోజు పరిస్థితి చూస్తే, ఇండ్లలో ఉంటే ఎవరూ బ్రతకడు, హాస్పిటల్ పోతేనే బ్రతికే పరిస్థితి వచ్చింది. మనం ఎంత మంచి ఆహారం తిన్నా, ఎంత జాగ్రత్తగా ఉన్నా, ఉండే పొల్యూషన్ వల్ల, మనం నివసిస్తున్నటువంటి ప్రాంతాల్లో ఉండే పొల్యూషన్ వల్ల, మన గ్రామాలకు, హైదరాబాదుకు తేడా ఉంది. గ్రామాలలో ఉంటే కొద్దిగా మంచి గాలీ, నీరు దొరుకుతాయి, హైదరాబాదులో ఉంటే పొల్యూషన్‌లో బ్రతికే పరిస్థితిలో ఈరోజున్నాం. అందుకే ఈరోజు ఉస్మానియా హాస్పిటల్‌లో అక్కడుండే పరిస్థితులను చూసి ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా మంచి

నిర్ణయం. మంచి కార్యక్రమం. మనం ప్రభుత్వాన్ని అభినందించాల్సిన అవసరముందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈ ట్రాఫిక్ నియంత్రణ చాలా ముఖ్యం. ట్రాఫిక్ నియంత్రణ చేయకపోతే మనం హైదరాబాదులో తిరగలేనటువంటి పరిస్థితి మనకు వస్తుంది. రేపు హైదరాబాదు సిటీ అని చెప్పుకోడానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితి వస్తుంది కాబట్టి హైదరాబాదు సిటీని ఇంకా ట్రాఫిక్ లేకుండా ఏమైనా బయట... ట్రాఫిక్‌కు సంబంధించి ఇతర ప్రాంతాలకు పంపించారు. ట్రాఫిక్‌ను నిర్మూలించాలంటే మనం ఏం చేయాలి? ట్రాఫిక్ నిర్మూలనకు మన ప్రభుత్వం చేయాల్సిన అవసరమేముందని ఆరోజు మేము కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చూశాం. ఈరోజు ఇప్పటికే కొన్ని ఫ్లైఓవర్లు కట్టినటువంటి మాట వాస్తవం.

11.30 ఉ. కానీ అవి సరిపోని పరిస్థితి ఉంది. ఈరోజు 31 ఫ్లైవర్లకు 17 అండర్ పాస్‌లు నిర్మించే ప్రతిపాదనలు ఉన్నాయి. ఇవి అతి త్వరలో ఎంత తొందరగా పూర్తి చేస్తే హైద్రాబాదు నగరానికి అంత మంచి జరుగుతుంది. అందుకే దాదాపు 7 వేల కోట్ల రూపాయల అంచనాలను ఈ ఫ్లై ఓవర్ల కొరకు కేటాయించారు. ఏడు వేలే కాదు అధ్యక్షా, పదివేలు అయినా ఖర్చు పెట్టి అవి చెయ్యకపోతే అక్కడ నివసించడమే కష్టమవుతది అనేమాట కూడా మీకు మనవిచేస్తున్నాను. ఇది హైద్రాబాదు నగరంతోపాటుగా ఈరోజు వరంగల్, నిజామాబాద్, ఖమ్మం గానీ, అవన్నీ ఈరోజు పెద్ద పెద్ద పట్టణాలుగా మారినాయి. అక్కడ కూడా ట్రాఫిక్ వ్యవస్థని ఇప్పటినుంచే సరైన మార్గంలో పెట్టాలని మీద్వారా కోరుకుంటున్నాను.

ఈరోజు కొత్త మునిసిపాలిటీలు అధ్యక్షా. కొత్త మునిసిపాలిటీలు ఇచ్చారు. మీదగ్గర ఇచ్చారు, నా దగ్గర ఇచ్చారు, రాష్ట్రమంతా ఇచ్చారు. ఇచ్చారు కానీ ఆడేమీ లేదు అధ్యక్షా. ఉన్నదంతా ఊడ్చుకుని ప్రభుత్వ ఖాతాలో జమ చేసుకుని వాళ్ళకు జీతాలు కూడా ఇవ్వనటువంటి పరిస్థితిని ఈ మునిసిపాలిటీలలో తెచ్చారు. అంటే మీరు అర్థం చేసుకోండి అధ్యక్షా. వారికి ప్రజల మీద ప్రేమ ఉందా? లేదా ప్రభుత్వ అకౌంట్లో డబ్బులు వేయడానికి ప్రేమ ఉందా? ఉన్న డబ్బును తీసుకొచ్చి ఖర్చు పెట్టంది ఎందుకు అని మేమడిగితే ఎక్కడా జవాబు కూడా రాలేదు అధ్యక్షా. చరిత్రలో ఇప్పటి వరకు ఎవ్వరూ కూడా అక్కడ ఉండే మునిసిపాలిటీలకు వచ్చే డబ్బును ప్రభుత్వ ఖాతాలోకి చరిత్ర లేదు. ఇప్పటి వరకు ఎవ్వరూ కూడా మార్చలేదు. మొన్న ఉన్నటువంటి బీఆర్ఎస్ ప్రభుత్వం మార్చింది. ఎందుకు మార్చింది? మీకు ప్రజలమీద ప్రేమ లేదా? మునిసిపాలిటీలను చేసి వదిలిపెట్టి, మునిసిపాలిటీల మీద అప్పులు చేశారు. ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా అస్తవ్యస్తమైన పరిస్థితిని మునిసిపాలిటీలలో తీసుకువచ్చారు. అడిగితేనేమో ఏదో ఏదో చెప్తున్నారు.

ఎలక్టిసిటీ- మా శంకర్ గారు అడుగుతున్నారు. మా రంగారెడ్డి జిల్లాలో మునిసిపాలిటీలు చాలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాతో పాటుగా రాష్ట్రమంతా కూడా మునిసిపాలిటీలు అయ్యాయి. అసలు మున్సిపాలిటీలు తెచ్చుకుంది ఎందుకు? అప్పులు చేయడానికా? లేకపోతే మున్సిపాలిటీలో ఉన్న డబ్బులన్నీ తీసుకుని ప్రభుత్వ ఖాతాలల్లో జమచేయడానికా? అక్కడ ప్రజలు లేరా నివసించడానికి? ఆ ప్రజల సొత్తు అంతా.. ఒక్క రోడ్డు వేయకుండా, ఒక్క లైటు వేయకుండా, మోరీలు కట్టకుండా అస్తవ్యస్తం చేస్తే ఎవరిది అధ్యక్షా బాధ్యత? ప్రభుత్వమే కదా బాధ్యత తీసుకోవాల్సింది. మీరు స్ట్రీట్ లైట్ వేయాలంటే, ఒక స్థంభం వేయాలంటే.. విపరీతంగా ధరలు పెంచి.. ఒక కాంట్రాక్టుకు ఏదో సంస్థ అధ్యక్షా, నాకు ఇప్పుడు ఆ పేరు గుర్తు రావడం లేదు.. మొత్తం వాళ్ళే వేయాలంట పూర్తిగా. మొత్తం వాళ్ళ కాంట్రాక్టుకి ఇచ్చి వంద రూపాయలకు వచ్చేది వెయ్యి రూపాయలకు బిల్లు రాసి తీసుకున్న పరిస్థితి ఉంది, ఆ స్ట్రీట్ లైట్లల్లో కమీషన్లు దండుకుని ఒకే ఒక కాంట్రాక్టరుకి ఇచ్చి చేతులు దులుపుకున్న వ్యవస్థను సరిచేయాల్సిన అవసరం ఉందని కూడా మీద్వారా మనవి చేస్తున్నాను. ఆ మునిసిపాలిటీలకు, హైద్రాబాదు నగరానికి సంబంధించిన మునిసిపాలిటీలు కాకుండా, గ్రేటర్ హైద్రాబాదు కాకుండా చుట్టుప్రక్కల ఉన్న మున్సిపాలిటీలతోపాటూ ఈ రాష్ట్రంలో ఉండే అన్ని మునిసిపాలిటీలకు ప్రభుత్వ నిధులను తప్పకుండా ఇవ్వాల్సిందే. ఇవ్వకపోతే ఎప్పటికైనా ఇబ్బంది కలుగుద్ది అధ్యక్షా.

రంగారెడ్డి జిల్లాలో దాదాపు 40 మున్సిపాలిటీలు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాదు కాకుండా. అన్ని మున్సిపాలిటీలలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. నిధులన్నీ హెచ్.ఎం.డి.ఏకు పోతున్నాయి. అక్కడొచ్చే పర్మిషన్లు కానీ, డబ్బు కానీ పూర్తిగా హెచ్.ఎం.డి.ఏకే పోతున్నాయి. కాబట్టి హెచ్.ఎం.డి.ఏకి పోయిన ఆ డబ్బును, మున్సిపాలిటీల నుంచి వచ్చినటువంటి ఆదాయాన్ని అక్కడ ఖర్చు పెట్టడానికి ఈ ప్రభుత్వం చర్య తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

ఎందుకంటే ముఖ్యమంత్రిగారికి చాలా సందర్భాలలో చెప్పాను. మొన్న రంగారెడ్డి ఇన్‌చార్జ్ మంత్రిగారికి కూడా చెప్పాను. మున్సిపాలిటీలో వచ్చే డబ్బును, రేపు వచ్చే రోజుల్లో తప్పకుండా నేను ముఖ్యమంత్రిగారితో మాట్లాడి మీ రంగారెడ్డి జిల్లాకు రావలసిన డబ్బును, మున్సిపాలిటీకు రావల్సిన డబ్బును హుడా నిధులని ఇప్పించడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తామని ఐటి మంత్రిగారన్నారు. ఈ సందర్భంగా మంత్రిగారికి నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను.

కొత్త మునిసిపాలిటీలన్నిటికీ రూ.4500 కోట్లు కేటాయించినట్లుగా ఉంది. అక్కడ డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి వ్యవస్థ, అక్కడుండే రోడ్ల వ్యవస్థ, స్ట్రీట్ లైటింగ్ వ్యవస్థ ఇవన్నీ సరికావాలి అంటే.. అధ్యక్షా, హైదరాబాదులో పట్టని పరిస్థితిలో రోజు రోజుకూ మన మునిసిపాలిటీలు హైదరాబాదు నగరం నుండీ అవుటర్ రింగ్ రోడ్డు వరకు పెరుగుతున్నాయి. వాటికి మౌలిక సదుపాయాలు లేక అస్తవ్యస్థమైన పరిస్థితిలో ఉన్నాయి. ఆరోజు ఒక్క గ్రామపంచాయితీ ఉంటే.. వెయ్యి ఓట్లు ఉన్నటువంటి గ్రామపంచాయితీలు ఒక్కొక్కటీ ఈరోజు పదివేల ఓట్లు ఉన్న మునిసిపాలిటీలు అయ్యాయి. చాలా కష్టమైన పరిస్థితి ఉంది. దీన్ని మనం అధిగమించాల్సిన అవసరం ఉందని నేనీ సందర్భంగా మనవిచేస్తున్నాను.

హైదరాబాదుకి ఒక రకంగా, వేరే మునిసిపాలిటీలకి ఒక రకంగా ఉండి, మునిసిపాలిటీలు అభివృద్ధి జరగకపోతే రేపు మనల్ని తప్పుపట్టే పరిస్థితి వస్తది. ఎవరో తప్పు చేశారు కాబట్టి మనం దాన్ని కంటిన్యూ చేయడానికి వీలులేదు. ఇక్కడే మన రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగారు ఉన్నారు. నేను మీద్వారా కోరుతున్నాను. మీరు రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కాబట్టి మా ప్రాంతంలో ఉండే ప్రజలను .. మునిసిపాలిటీలకు వెళ్ళిపోయే నిధులన్నిటినీ కూడా ఆయా ప్రాంతాలకే ఖర్చు పెట్టి వాళ్లని ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మీకు నేను మనవి చేస్తున్నాను. గతంలో మీరు చాశారు అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- రంగారెడ్డి గారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి:- సార్ మన జిల్లా సార్.. మీరు వద్దు అంటే కూర్చుంటా. నాకేమీ ఇబ్బంది లేదు. రంగారెడ్డి జిల్లా కాబట్టి కనీసం.. గత పదేళ్ళుగా మీరు చూశారు. పదేళ్ళల్లో ఒక్క లైటన్నా వేశారా? గ్రామపంచాయతీల డబ్బులన్నీ తీసుకొచ్చుకున్నారు. గ్రామాలల్లో ఆఖరుకు స్వీపర్లకు కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది. మునిసిపాలిటీల డబ్బులన్నీ తెచ్చుకున్నారు. మునిసిపాలిటీలలో జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది.. గతంలో కేటీఆర్ గారైతే బాగా చెప్పేది. నిజంగా వారు చెప్తుంటే మున్సిపల్ మినిస్టరు కదా, బ్రహ్మాండంగా చేస్తారేమో అని నేను అనుకునేవాడిని. ఒక ఐదువేల కోట్లు ఇచ్చారు అంటే, ఆ మున్సిపాలిటీలను కుదవ పెట్టి డబ్బులు తెచ్చి ఐదువేల కోట్లల్లో కొన్ని అక్కడ ఉంచుకుని, కొన్ని మాత్రమే ఇచ్చారు అధ్యక్షా. ఈ ఒక్క సంవత్సరంలో ఎంత తేడా వచ్చిందో మీరు వెళ్ళి చూడండి ఒక్క సారి (బీఆర్ఎస్ సభ్యులను ఉద్దేశించి). ఎట్లాగో వస్తారు కదా మీరు అక్కడకి నన్ను వాయించడానికి, ఏదైనా మాట్లాడతారు కదా?

కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప మునిసిపాలిటీలకు ఒరిగింది ఏమీ లేదు? మీరు కేవలం మాటలు చెప్పారు. పని చేయలేదు. కాబట్టి ఇప్పుడైనా మేము చేస్తుంటే, ఇంకా ఏమైనా కావాలంటే మాకు సజెషన్లు ఇవ్వండి తప్ప మీరు మమ్మల్ని అంటే అది మీకే రివర్సుగా వస్తదనే మాట కూడా నేను చెప్తున్నాను.

ఏది ఏమైనా నగరంలో వచ్చిన వరదల కారణంగా పేదలు అనేక ఇబ్బందులు పడ్డారు అధ్యక్షా. మీరు ఒకసారి చూశారు. మొన్న ట్యాంకు బండ్ నుంచి నీళ్ళు వదిలితే క్రింద ప్రాంతాలు మొత్తం మునిగిపోయి, వాహనాలు కొట్టుకుపోయి మొత్తం ఇళ్ళు కూడా కొట్టుకుపోయాయి. ఇంటికి పదివేలు, ఇరవై వేలు ఇస్తామన్నారు అధ్యక్షా. సైకిలు పోతే సైకిలు, స్కూటరు పోతే స్కూటరు, కారు కొట్టుకుపోతే కారు ఇప్పిస్తామని మొత్తం

ఇస్తామని చెప్పారు అధ్యక్షా. బీ.జె.పి వాళ్ళు, కాంగ్రెస్ వాళ్ళు ఇద్దరు చెప్పకొచ్చారు.

11.40 ఉ. అందుకే నేను ఏమంటున్నానంటే చెప్పిన అబద్దాలను చెప్పకుండా, బ్రహ్మాండంగా కొత్త,కొత్త అబద్దాలు చెబుతున్నారు. ఆ కొత్త అబద్దాలతోనే హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో గెలిచారు. అబద్దాల పునాదుల మీదనే గెలిచిన నియోజక వర్గాలు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఉన్నాయనే మాట మీకు మనవి చేస్తున్నాను. అందులో ఏం అనుమానం లేదు. వాళ్లు చేసిన కార్యక్రమాలు చాలా గొప్పగా చెప్పుకుంటారు తప్ప, చేసిందేమీ లేదు. అందుకే ఆనాడు ఇల్లు పోతే ఇల్లు ఇస్తామన్నారు. ఒక్క ఇల్లు ఇవ్వలేదు. ఏమీ చేయలేదు అధ్యక్షా, కేవలం మాటలు చెప్పారు. ఈ రోజు మేము మాట్లాడుతుంటే, మాట్లాడనివ్వకుండా అడ్డం పడుతున్నారు. ఇప్పటికైనా నాకు నమ్మకం, విశ్వాసం ఉంది. ప్రభుత్వం ఎప్పటికప్పుడు బ్రహ్మాండంగా ఇస్తామని చెబుతున్నారు కాబట్టి తప్పకుండా ఇళ్లు ఇచ్చే కార్యక్రమం గాని, మూసీనది ప్రక్షాళన కార్యక్రమం గాని, కొత్త సిటీగాని ఇవన్ని కూడా ఒక మంచి ఉద్దేశంతో, హైదరాబాద్ నగరానికి అనుబంధంగా ఉన్నటువంటి పరిస్థితి ఉంది. అందుకే మన నగరం బాగుపడాలంటే కొత్త నగరం వచ్చి, అక్కడ అభివృద్ధి చేస్తే, మనకు ఇక్కడ ఉండే ఇబ్బందులు కూడా తగ్గిపోతాయని మీ ద్వారా నేను తెలియపరుస్తున్నాను. మన ముఖ్యమంత్రిగారు నగరం పైన ప్రత్యేక దృష్టిపెట్టి, ఇవన్ని చెయ్యాలని, ప్రధానంగా వరద ముప్పుకి గురవుతున్న రోడ్లను శాశ్వత పరిష్కారం కోసం ముఖ్యమంత్రిగారు తీసుకుంటున్నటువంటి చర్యలు ఇందులో భాగంగానే అని చెప్పి, ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. వరద నియంత్రణ కోసం నిర్మిస్తున్నటువంటి Rain water sump లను, 141 వాటర్ లాగింగ్ పాయింట్ల కొరకు ఏవైతే చర్యలు చేపట్టారో త్వరగా పూర్తి చేయాలని భావించి, తీసుకున్న నిర్ణయమే. ఈ పనులన్నిటిని కూడా ముఖ్యమంత్రిగారు స్వయంగా పర్యవేక్షిస్తూ, అధికారులకు తగు సూచనలు చేస్తున్నారు. ఈ చర్యల వలన శాశ్వత పరిష్కారం లభిస్తుందని, తప్పకుండా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా ప్రజలకు మంచి జరుగుతుందని, వర్షాకాలంలో రోడ్లమీదకు వచ్చే నీరు వల్ల ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వం ఇటువంటి సమస్యల మీద దృష్టి పెట్టకుండా, మాటలతో కాలక్షేపం చేశారు. అలాగే దుర్గం చెరువు గురించి వాళ్లు చాలా చాలా చెబుతారు. దాని మీద తీగెల వంతెన కట్టాము, ఎవ్వరూ కట్టలేదు అని చెప్పారు. అయ్యా అదొక్కటి మేము కట్టామని చెప్పుకుంటున్నారు కదా. దాని వల్ల మొత్తం, అందరికీ మంచి జరిగిందా? ఓ.కే. కొంతమందికి జరిగి ఉండొచ్చు. కాని అదొక్కటి చెప్పుకున్నంత మాత్రాన సరిపోదు. మిగతావి ఏవీ చేయలేకపోయారు. అందుకే మీరు అక్కడికి వెళ్లారు, మేము ఇక్కడికొచ్చాము అని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. నగరాన్ని మురికి కూపంగా తయారు చేశారు కాబట్టి మేము ఇవన్నీ చెబుతున్నాము. మూసీ ప్రక్షాళన చేస్తామని చెప్పారు కాని, వాళ్లు ఈ విషయంలో హడావుడి చేసి, ఏమీ చెయ్యకుండా వాళ్లు ఈ రోజు మాట్లాడుతున్నారు. కాని మా ప్రభుత్వం మూసీ పునర్జీవం కొరకు ప్రయత్నం చేస్తుంటే, బిఆర్ఎస్ పార్టీ అడ్డుపడుతున్న మాట వాస్తవం కాదా అధ్యక్షా? చేస్తున్న పనికి అడ్డుపడతారు. మూసీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను రెచ్చగొట్టి, పబ్బం గడుపుకుని, వాళ్ల యొక్క కోరిక తీర్చుకోవాలనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ చెయ్యలేదు అని అనిపించడానికి. మూసీ ప్రక్షాళణ చేసి, మంచి పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దాలని ముఖ్యమంత్రి గారి ఆలోచన. అలాగే మురికి కూపంలో బతుకుతున్న వారికి మంచి జీవితం ఇవ్వాలని వారి ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుంది. నదీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న వారికి దాదాపు 20 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చి, వారు మంచి ప్రాంతంలో నివసించేటట్లుగా ఏర్పాటు చేసి, మూసీ ప్రక్షాళణ చేయాలనుకుంటున్నాము కాని, మీరు చెప్పేదానికి, పేదలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయవద్దని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మహిళా సంఘాల ద్వారా రెండు లక్షల రూపాయల రుణం ఇస్తున్నాము. అదే విధంగా వారి పిల్లలకు గురుకులాల్లో సీట్లు ఇచ్చి, వాళ్లు బాగా చదువుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని చెబుతున్నాం. కాని వీటన్నిటి గురించి ప్రతిపక్షం తప్పుడు ప్రచారం చేసి, అక్కడ పని జరగకుండా ప్రయత్నం చేస్తున్నారు. మూసీ ప్రక్షాళణ జరిగితే,రంగారెడ్డి, నల్గొండ జిల్లాల రైతులు కూడా

బాగుపడతారనే విషయాన్ని మీకే సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఈ బడ్జెట్‌లో మూసీకోసం రూ.1500 కోట్లు నిర్ణయించడం అనేది ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతుంది. అలాగే హైదరాబాద్ నగర విస్తరణ. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ నాడూ కూడా దృష్టి పెట్టలేదు. సైబరాబాద్ చుట్టూ కేటీఆర్ తిరుగుతూ వచ్చాడు. అక్కడ ఉండే భూముల ధరలు పెంచాడు. దాని వలన కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారులకే మంచి జరిగింది. జిల్లా ప్రజలకు మంచి జరగలేదు అధ్యక్షా. కాని మేము రాష్ట్ర ప్రజలకు, హైదరాబాద్ చుట్టుపక్కల ఉండే ప్రాంతాలకు కూడా మంచి జరగాలని ముఖ్యమంత్రిగారు భావించి, ఫోర్త్ సిటీ అనే కార్యక్రమం తీసుకొచ్చారనే మాట కూడా నేను మనవి చేస్తున్నా. అందుకే ఫోర్త్ సిటీ పేరుతో మరో నగరాన్ని నిర్మించడానికి ముందుకొచ్చిన ముఖ్యమంత్రి గారికి మనందరం కూడా ఈ సభ ద్వారా నేను ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను. ఒక మురికి కూపంగా మారినటువంటి ఫార్మా సిటీని, ఒక మంచి ఫార్మాగా పెట్టి, మిగతా ప్రాంతాన్ని అంతా ఇటు నాగార్జున సాగర్ రోడ్, అటు శ్రీశైలం హైవే రోడ్ రెండు రోడ్ల మధ్యన ఇప్పుడున్న హైదరాబాద్ నగరం అప్పుడయితుంది అధ్యక్షా, అమెరికాలాంటి, వాళ్లు చెప్పిన లండన్ లాంటి కార్యక్రమం చేస్తున్న ఘనత మన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి దక్కుతుందని ఈ సందర్భంగా నేను మీకు మనవి చేసుకుంటున్నాను. అలాగే అద్భుతమైనటువంటి గ్రీన్ సిటీ ఇక్కడ నిర్మాణం కాబోతుంది. అద్భుతమైన రోడ్లు రాబోతున్నాయి. శంషాబాద్ విమానాశ్రయానికి అతి సమీపంలో ఈ సిటీ ఉంటుందనే మాట కూడా తెలియజేస్తున్నాను. రాబోయే తరాలు కూడా ఇంత చక్కటి సిటీని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టింది, రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో జరిగింది అని రాబోయే తరాలు గర్వంగా ప్రకటించుకుంటాయి. అలాగే రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం పైన ప్రభుత్వం పెట్టిన దృష్టి నిజంగా ఇదొక అద్భుతమైన కార్యక్రమం అని మనవి చేసుకుంటున్నాను. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, కావలసిన నిధులు తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. మొన్ననే మన ముఖ్యమంత్రిగారు చెప్పిన మాట మనందరం కూడా విన్నాము. Outer Ring Road నుండి త్రిబుల్ ఆర్ వరకు అనేక రకాల క్లస్టర్స్ రాబోతున్నాయి. అలాగే రేడియల్ రోడ్లు నిర్మించాలనే ఒక ప్రతిపాదన కూడా ప్రభుత్వం చేపట్టింది. ఇది కూడా మంచి నిర్ణయం అని చెప్పి, తెలియజేసుకుంటున్నాను. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం మెట్రో విస్తరణ పై ఎలాంటి దృష్టి పెట్టలేదు. ఎన్నికల ముందు ప్రకటనలు చేసి, చేతులు దులుపుకున్నారు. కాని మా ప్రభుత్వం మెట్రో విస్తరించాలని ఒక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికైనా వారు ఇలాంటి మంచి నిర్ణయాలను వ్యతిరేకించకుండా, మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇప్పటికే పాత బస్తీలో ఇందుకు సంబంధించి పనులు ప్రారంభమయినాయి. భూ సేకరణ కూడా చేసినామని చెప్పారు. మిగిలిన రూట్లకి సంబంధించి, శివారు ప్రాంతాలయిన హయత్‌నగర్ నుండి Outer Ring Road వరకు విస్తరించవలసిన అవసరం ఉంది. అలాగే పటాన్‌చెరు వరకు మెట్రోను విస్తరిస్తున్నారు అధ్యక్షా. ఇవన్నీ కూడా విమానాశ్రయానికి దగ్గరలో ఉండే ప్రాంతాలు. ఇందుకు మనందరం ప్రభుత్వాన్ని అభినందించవలసిన అవసరం ఉంది. గత పదేళ్లలో నగరంలో భూ కబ్జాలు జరిగాయి. చెరువులు, కుంటలే కాదు అధ్యక్షా. ప్రభుత్వ భూములను, దళితులకు ఇచ్చిన భూములను అన్నిటిని కూడా రికార్డులు మార్చి, ధరణి తెచ్చి, దండుకోలేదా అధ్యక్షా? ఎవరి సొత్తు అధ్యక్షా ఇది? పేదవాళ్లు రూపాయి, రూపాయి పోగేసి బతుకుతుంటే, వాళ్లకు ఇచ్చినటువంటి భూములను గుంజుకుని, రియల్ ఎస్టేట్ వ్యాపారులకిస్తే ఎవరన్నా ప్రశ్నిస్తే, మీరు జవాబు చెప్పారా అని అడుగుతున్నాను.

11.50 ఉ. అధ్యక్షా, ఇక్కడ చూస్తే నిజంగా మనకు ఒక్కొక్కసారి ఎంతో బాధ అనిపిస్తుంది. దేనికంటే రంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి భూములన్నింటిని కూడా లాక్కొని, అమ్ముకొని ఈరోజు తింటున్నారంటే ఎవరి సొత్తు అధ్యక్షా? రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు 95 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్కడ ఉండే ఎస్సీలను, ఎస్టీలను, బీసీలను బెదిరించి ఇది మీకు దక్కదని నామమాత్రంగా వారికి ఇన్నో, అన్నో ఇచ్చి పంపించి ఈరోజు కాంపౌండ్ వాల్ కట్టించింది మీరు కాదా! ఎవరబ్బ సొమ్ము ఇదంతా? అది ఒక్కటే కాదు ఉదాహరణలుగా చెప్పుకుంటే చాలా ఉంటాయి వాటన్నింటిని కూడా నేను అడుగుతున్నాను. 2014 నుండి రంగారెడ్డి జిల్లాలో కబ్జాలు చేసిన భూములెన్ని?

ప్రభుత్వ భూములెన్ని? 22/Aలో ఎన్ని ఉన్నాయి? ప్రభుత్వం వీటన్నింటిని తీసి ఆరోజు ఎన్ని ఉన్నాయి? ఈరోజు ఎన్ని మాయం అయ్యాయి? ఈరోజు ఎవరి దగ్గర ఉన్నాయి? ఎవరెవరు ఇప్పించారు? ఎవరి ద్వారా పోయాయి? ఇది అధికారుల తప్పా? లేక రాజకీయ నాయకుల తప్పా? ఎవరు తీసుకున్నారో తీయవలసిన అవసరం తప్పకుండా ఉందని, వీటిని బయటికి తీయకపోతే సమాజం మనల్ని మన్నించదని కూడా ఈ సందర్భంగా మీద్వారా తెలియజేస్తున్నాను.

అందుకే రంగారెడ్డి జిల్లాను అస్తవ్యస్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం ఎక్కడి నుండి వస్తుంది? మొత్తం ఆదాయం అంతా రంగారెడ్డి జిల్లాలోనే ఉంది. రంగారెడ్డిలోనే ఉంటాము, ఉండే ఆస్తులన్ని అక్కడే ఉన్నాయి. మీరు రంగారెడ్డి జిల్లా నుండి జిల్లాలకు తీసుకెళ్లండి మేము వద్దనడం లేదు. కానీ, రంగారెడ్డి అభివృద్ధి చేసిన తరువాత మీరు తీసుకుపోతే మాకు సమ్మతమే కానీ, మీరు రంగారెడ్డి జిల్లాను చీకటి క్రింద దీపం లాగా, దీపం క్రింద చీకటి లాగా ఈరోజు రంగారెడ్డి జిల్లా ఉంది. చూడడానికి గొప్ప పేరుతో బ్రహ్మాండంగా ఉంది. అన్ని రంగాలను అస్తవ్యస్తం చేసి అభివృద్ధిని శూన్యంగా మార్చారు. ప్రభుత్వాన్ని నేను అడిగేదేమంటే.., ఇప్పుడైనా సరే రంగారెడ్డి జిల్లా భూముల వల్ల, రంగారెడ్డి జిల్లా ప్రాంతంలో ఉండే పరిశ్రమల వల్ల ఈ రాష్ట్రానికి ఈ ఆదాయం వస్తుంది. మన రాష్ట్రానికి ఆదాయం రావాలి, రాష్ట్రమంతా కూడా వ్యాప్తి చెందాలి. కానీ, వీళ్ల కడుపు కొట్టి వాళ్లకి ఇస్తామంటే ప్రజల్లో అది మంచి జరగదనే మాటను ఈ సందర్భంగా మీకు మనవి చేస్తూ, రంగారెడ్డి జిల్లా మీద ఈ ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతున్నాను. వీటన్నింటిని కాపాడుకోవడం కోసమే ముఖ్యమంత్రిగారు హైడ్రాను ఏర్పాటు చేశారు. హైడ్రాను ఎందుకు ఏర్పాటు చేశారు? అవకతవకలను అరికట్టడం కోసం దీనిని ఏర్పాటు చేశారు. ఒక స్వచ్ఛంద సంస్థలాగా దానిని ఏర్పాటు చేస్తే దీనిని కూడా విమర్శిస్తున్నారు. హైడ్రా చర్యలతో భూకబ్జాదారులు అనేకమంది బయటికి వచ్చారు. అందుకే నగర ప్రజలు స్వయంగా పిర్యాదులు చేసి సమస్యలను పరిష్కరించుకుంటున్న పరిస్థితి ఏర్పడి ప్రజలు జేజేలు కొడుతుంటే కబ్జాదారులు మాత్రం బయపెట్టిస్తున్న పరిస్థితి ఈరోజు ఉన్నది. కబ్జాదారుల కబందహస్తాల చేతుల్లో ఉన్న వాటన్నింటిని నిర్వీర్యం చేసి వాటిని ప్రభుత్వం తీసుకోవలసిందిగా మీద్వారా కోరుకుంటున్నాను. ప్రజలు హైడ్రాను స్వాగతిస్తున్న విషయాన్ని తెలియజేస్తూ, ఇందులో ఏమీ ఆలోచించవలసిన పని లేదు. హైడ్రాను ప్రతిపక్షాలు బూచిగా చూపించి, దీని వల్ల మీకు ఇది అయిపోయింది, మీకు అది అయిపోయింది, హైడ్రా వద్దు, హైడ్రా ఎందుకని ప్రజలను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాయంటే ఏ,ఏ భూములను కబ్జాలు పెట్టారో, ఏ,ఏ భూములను గుంజుకున్నారో వాటిని హైడ్రా ఎక్కడ గుంజుకుంటుందోననే భయం వారిలో ఉంది కాబట్టే, బతుకమ్మ కుంట చెరువు లాంటి వాటిని మళ్లీ నీళ్లతో కళకళలాడేలా చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందంటే ప్రభుత్వం ఏ ఉద్దేశంతో హైడ్రాను ఏర్పాటు చేసిందో మీరు అర్థం చేసుకోండి. నగరంలో రియల్ ఎస్టేట్ పడిపోయిందనే విధంగా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. సాధారణ ఎన్నికల కంటే ముందు రియల్ ఎస్టేట్‌లో స్థబ్ధత ఉన్న మాట వాస్తవమే కానీ, తరువాత కోలుకుంటుంది. తెలంగాణలోని ఒక్క హైదరాబాదులోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఉన్న దానిని కూడా తప్పు పట్టి చెప్తున్న మాటలను కూడా మనం చూస్తున్నాము. అందుకే రియల్ ఎస్టేట్‌లో ఇబ్బందులున్నాయని చెప్పడం కేవలం వారు చెడగొట్టడానికి చేసే పని తప్ప మంచి కోసం కాదని, నగరం నుండి రియల్ ఎస్టేట్ వ్యాపారులు బెంగుళూర్, ముంబాయికి వెళుతున్నారన్న తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

100 కోట్లకు ఎకరం భూమిని అమ్మి భూమ్‌ని సృష్టించే ప్రయత్నం అప్పట్లో కేసీఆర్ ప్రభుత్వం చేయలేదా? ఒక ఎకరం 100 కోట్లకు అమ్ముతున్నామని చెప్పారా? లేదా? చెప్పి దానికి భూమ్ వచ్చేలా చేసి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేశారా? లేదా? కాబట్టి, వీటన్నింటి గురించి కూడా ఆలోచించాలి. వాపులు చూసి బలుపు అనుకుంటే అది నమ్మోటటువంటి పరిస్థితి కాదని, భూమ్‌లను చేసేటటువంటి పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్న విషయాన్ని కూడా మనవి చేస్తున్నాను.

రిజిస్ట్రేషన్లు గత సంవత్సరం ఎన్ని అయ్యాయి, ఈ సంవత్సరం ఎన్ని అయ్యాయని అడిగితే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం

తీసుకున్న చర్యల వల్ల గత ఏడాదితో పోలిస్తే ఎక్కువగానే అయ్యాయి గానీ తక్కువ కాలేదన్న విషయాన్ని కూడా మనవి చేస్తున్నాను.

ఎల్ఆర్ఎస్‌ను కూడా ప్రభుత్వం ప్రకటించింది. లేఅవుట్ల క్రమబద్ధీకరణలో 25 శాతం రాయితీని కూడా ఇస్తామని ప్రభుత్వం నిర్ణయించింది. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలలో సమస్యలు తిష్టవేసాయి. అనేక మున్సిపాలిటీలను ప్రకటించినప్పటికీ తగిన స్థాయిలో నిధులు కేటాయించనందున చాలా మున్సిపాలిటీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ, ఇంటర్నల్ రోడ్స్ వేయలేదు. వీటితోపాటు మున్సిపాలిటీల ఆదాయం పెంచుకునే మార్గాలను గత ప్రభుత్వం సూచించలేకపోయినందున అనేక కష్టాలు వచ్చి వనం హైదారాబాదులో ఉండడానికి కష్టమైన పరిస్థితులేర్పడ్డాయి. మూసీ నగరం పైన నిర్మించిన మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌కి సమీపంలో చెత్త సేకరణ ఏర్పాటు చేసే ప్రభుత్వ నిర్ణయాన్ని మనందరం స్వాగతించవలసిందే. దీని మీద చాలా సమస్యలున్నందున వాటిని తొలగించడానికి సౌత్ కొరియాకి వెళ్లినప్పుడు చెత్తను తొలిగించే పనులను మేము పర్యవేక్షించాము. అలాంటి కార్యక్రమాలను మన హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసి ద్వారా తీసుకోవాలని కోరుకుంటున్నాను. ఏదేమైనా హైదరాబాద్ నగరం మనందరిదీ దీనిని అభివృద్ధి చేయాలి, హైదరాబాద్ రంగారెడ్డిలో ఉండే ప్రాంతాన్ని తెలంగాణ ప్రాంతమంతా చూస్తుంది. హైదరాబాద్ నగరాన్ని, రంగారెడ్డి జిల్లాలో ఉండే ప్రాంతాను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులను కేటాయించి మంచి అభివృద్ధి నగరంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేయమని గౌరవ ముఖ్యమంత్రిగారిని, రంగారెడ్డి జిల్లా మంత్రిగారిని, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జ్ మంత్రిగారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

12.00 మ. **శ్రీ పాయల్ శంకర్ (ఆదిలాబాద్)**:- అధ్యక్షా, ఈ పద్దులపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ప్రత్యేకంగా మీకు ధన్యవాదాలు. ఈరోజు సంక్షేమ పథకాలపై చర్చించడం జరుగుతోంది. సంక్షేమ పథకాల గురించి మాట్లాడేటప్పుడు ముందుగా 2 నిమిషాలు ఈ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మాట్లాడాలి. రూ. 3 లక్షల 4 వేల కోట్లతో ఇంత గొప్పగా బడ్జెట్ పెట్టుకొని, సంక్షేమ పథకాల గురించి మనం చర్చిస్తున్నప్పుడు ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్న సమయంలో, అసలు సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలు చేయగలుగుతారు? ఒక ప్రక్క తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అన్ని బాగుంటాయని, ఎవరికి ఎక్కడా ఏ ఇబ్బంది రాదని, అంత గొప్పగా పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన తరువాత సంక్షేమ పథకాలు సరైన రీతిలో అమలు జరగాలంటే, ఈ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగులు సంతోషంగా లేకపోతే సంక్షేమ పథకాలు సరైన రీతిలో అమలు కావు. సంక్షేమ పథకాల సంగతి దేవుడెరుగు. కానీ, ఈరోజు ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగి.. నేను జమ చేసుకున్న బకాయి రావట్లేదని, నా బిడ్డ పెళ్ళి చేయాలి, నా కొడుకును దనాఖానాలో చేర్పించాను, నేను బిల్లు కట్టలేని పరిస్థితిలో ఉన్నానని ఆర్థిక శాఖామంత్రి గారి ఛాంబర్ నుండి రోజుకొక పది మంది ఉద్యోగులు ఫోన్లు చేస్తున్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం ఎందుకు చేస్తున్నానంటే, అసలు ముందు ఈ రాష్ట్ర పరిస్థితి బాగుపడాలి. దీని కోసం ఈ ప్రభుత్వం ఏం చేస్తుంది. ఈరోజు పాలనలో ఉన్న ప్రభుత్వంపై గానీ, గతంలో ఉన్నటువంటి వాళ్ళపై గానీ నిందవేసి, నేను ముగించాలని అనుకోవడం లేదు. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటేనే కదా సంక్షేమ పథకాలు అమలయ్యేది. ఒకవైపు ఉద్యోగులు 310 జీఓతో ఇబ్బంది పడుతుంటే, వారు జమ చేసిన నిధులను కూడా ప్రభుత్వం ఇవ్వలేని పరిస్థితిలో ఉంటే, సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలు చేయగలుగుతారో ప్రభుత్వం ఆలోచించాలి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఛిన్నాభిన్నం అవుతుందని, ఈ రాష్ట్రపరిస్థితి ఈ విధంగా తయారవుతుందని, అసలు జీతాలు ఇవ్వలేని స్థితిలో, సంక్షేమ పథకాలు అమలు చేయలేని పరిస్థితిలో ఉంటామని ముందే ఆనాడు తెలిసి ఉంటే, తెలంగాణ కోసం అంత మంది అమరులు అయ్యేవారు కాదు అధ్యక్షా. మన తెలంగాణ రాష్ట్రం మనకు వస్తే, సమర్థవంతమైన పాలకులు మనవద్ద ఉన్నారని, సర్‌ప్లస్ బడ్జెట్‌తో మనమంతా వేరుపడుతున్నామని, గొప్పగా ఈ రాష్ట్రాన్ని పరిపాలించుకుంటామని ఎంతో గొప్ప గొప్ప కలలు కని ఈ రాష్ట్రాన్ని సాధించుకుంటే, 11 సంవత్సరాలలోనే ఈ రకమైన పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించలేదు. అధ్యక్షా, ఏ మాటకు

ఆ మాట. ముఖ్యమంత్రి గారిని ఈ సందర్భంగా అభినందించాలి. నేను ఎందుకు ఈ మాట మాట్లాడుతున్నానంటే ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు ధైర్యం కావాలి. ఈరోజు పి.వి. నర్సింహా రావు గారు భూమి మీద లేరు. ఆరోజు భారతదేశం గురించి ఆలోచించి గొప్పగా నిర్ణయాలు తీసుకున్నారు కాబట్టే.., నేను భారతీయ పార్టీ శాసనసభ్యుడిని అయినంత మాత్రాన ప్రభుత్వం ఏదైనా గానీ, నాయకులు ఎవరైనా గానీ మంచి మాట మాట్లాడితే దానిని మంచిగానే చూడాలి. ఈ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గురించి రాష్ట్రముఖ్యమంత్రి గారికి తెలియదా అధ్యక్షా? క్యాన్సర్ ఉన్నదని మాట్లాడుతున్నారు. ఆరోజు ఎంపీగా, మాజీ శాసన సభ్యుడిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, ఈ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గురించే కాదు భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ గురించి ఆనాడు కాంగ్రెస్ పార్టీ నాయకునిగా మాట్లాడిన ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఆరోజు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియదా? మీరు అన్ని బహిరంగ సభల్లో మాట్లాడేటప్పుడు ఎంత గొప్పగా మాట్లాడారు. ఈ రాష్ట్రం మా చేతికి ఇస్తే, అన్ని రకాలుగా చక్కదిద్దే బాధ్యత మాది, అన్ని రకాల సంక్షేమ పథకాలు తీసుకొస్తాము, మనం తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని టీఆర్ఎస్ పార్టీ దుబారా ఖర్చుతో, రకరకాల అడ్మినిస్ట్రేషన్ ల్యాప్సెస్‌తో ఇబ్బందులు వచ్చాయని మాట్లాడిన మాటలు వాస్తవమే. ఆరోజు మామూలుగా దుబారా కాలేదు. నేను ఎందుకు చెబుతున్నానంటే, ప్రభుత్వంలో ఒకవైపు నిధులు లేక కొట్టుమిట్టాడుతుంటే, ఆనాడు 10 సంవత్సరాలు పరిపాలించిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు, సీఎంఓలో పనిచేస్తున్న అధికారులు.. నేను వారి పేర్లు చెప్పదలచుకోలేదు. 200 కి.మీ. ప్రయాణం చేస్తే ఆ ప్రాజెక్టు దగ్గరకెళ్ళి రివ్యూ పెట్టగలుగతారు. కానీ, ఆ రోజు హెలికాప్టర్‌లో ప్రయాణం చేశారు. ఎవరి డబ్బులు అధ్యక్షా? ఒకవైపు రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే, సీఎంఓలో పనిచేస్తున్న అధికారులంతా హెలికాప్టర్‌లో దిగలేదా? అంటే మీకు దుబారా చేయడానికి ప్రజలు అవకాశం ఇచ్చారా? ఈరోజు రూ.10వేల డీజిల్ ఖర్చుతో ఆ ప్రాజెక్టు రివ్యూ పూర్తి చేసుకొని రావచ్చు, కానీ, ఆనాడు ఏమి జరిగింది, హెలికాప్టర్‌లో ప్రయాణం చేసి రూ.15 లక్షలు ఖర్చు పెట్టారు. ఆరోజు టీఆర్ఎస్ పార్టీ ఆ విధంగా అడ్మినిస్ట్రేషన్ చేస్తే, రేవంత్ రెడ్డి గారు మాట్లాడిన మాటలను రాష్ట్ర ప్రజలు నవ్వారు. పోరాటం చేస్తున్నాడు, ఉత్సాహవంతుడు, నిజంగానే అన్ని జరిగిపోతాయేమోనని ప్రభుత్వం ఏర్పడే విధంగా సహకరిస్తే, ప్రజల కష్టాలు దూరమవుతాయమేనని అవకాశమిచ్చారు. ఏం చేశారు అధ్యక్షా? ఒకవైపు రూ.49 వేల 5 వందల కోట్లు ఈ రాష్ట్రంలో ఎస్ఎల్‌బీసీ లెక్కల ప్రకారం రైతులు రుణాలు తీసుకున్నారు. గత బడ్జెట్‌లో మంత్రి గారు రూ.31 వేల కోట్లు రైతుల రుణమాఫీ కొరకు మేము సేకరించి దగ్గర పెట్టుకున్నామని చెప్పారు. మిగతావి ఎట్లా సారు అని అడిగితే, రూ. 31 వేల కోట్లు చేస్తున్న మాకు రూ.19 వేల కోట్లు చేయడం పెద్ద కష్టమేమి కాదని దాని గురించి తరువాత చెప్తానని అంటే, మేము రూ.49వేల 500 కోట్లు రుణమాఫీ చేస్తారేమోనని అనుకున్నాము అధ్యక్షా. గతంలో టీఆర్ఎస్ పార్టీ మాటిచ్చి తప్పింది, ఆ మాటను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందేమోనని అనుకున్నాము. కానీ, ఏం జరిగింది? రూ.20వేల కోట్లు రుణమాఫీ అని అంటున్నారు. దీనిలో ఇంకా రూ.3వేల కోట్లు ప్రభుత్వ ఖాతాలోనే ఉన్నాయి. ఆ నంబర్‌లో తప్పుంది. ఈరోజు మా పరిస్థితి ఏంటని మిగతా రైతులు అడుగుతున్నారు. ప్రత్యేకంగా వ్యవసాయ శాఖా మంత్రి గారికి జిల్లా కేంద్రల్లో ప్రత్యేకమైన సెంటర్ ఏర్పాటు చేయాలని తమ ద్వారా సవినయంగా మనవి చేసున్నాను. వాస్తవంగా నా దగ్గర ఎన్నో ఉదాహరణలున్నాయి. ఒకే ఖాతాలో రూ.2 లక్షల రుణం ఉంది కాని, రుణమాఫీ కాలేదు. కలెక్టర్ దగ్గరికి, వ్యవసాయ శాఖాధికారుల దగ్గరికి వెళితే మా దగ్గర ఏమి లేదని అంటున్నారు. మీరు గొప్పగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అంటున్నారు కాబట్టి, ఆ విషయంపై దృష్టి పెట్టండి. వారు పడుతున్న బాధను అర్థం చేసుకోండి. మిగతా విషయాల గురించి ప్రభుత్వం స్పష్టంగా జవాబు ఇవ్వాలని నేను ప్రయత్నం చేస్తున్నాను. నేను మిగతా విషయాల..,

(మైక్ కట్ చేయడం జరిగింది.)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- పాయల్ గారికి నమస్కారం అధ్యక్షా. (సభలో నవ్వులు) రుణమాఫీకి సంబంధించి గత స్వతంత్ర భారతంలో ఈరోజు వరకు ఇది చిన్న రాష్ట్రం, కొత్త రాష్ట్రం. ఎప్పుడు కూడా రూ.20వేల కోట్లు ఒకే సంవత్సరం

మొదటి పంట కాలంలో చేయలేదు. ఆర్థికపరమైన వెసులుబాటు లేని రాష్ట్రంలో వారికి ఆలస్యం చేస్తే వడ్డీ పెరిగి గత ప్రభుత్వం మాదిరిగా మాఫీ చేసినా కూడా రైతుకు ఉపయోగం జరగదని ఆలోచన చేసి, గతంలో అరకొర చేసిన రుణమాఫీ కేవలం రూ.11 వేల కోట్లు పది సంవత్సరాల కాలంలో చేశారు. దానికి రూ.8 వేల 560 కోట్లు...

డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి:- (మైక్ లేకుండా) మీరు తప్పు మాట్లాడుతున్నారు.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- పల్లా గారూ, ప్లీజ్ మీరు కూర్చోండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- పల్లా గారూ, రైతు బంధు సమితి అధ్యక్షునిగా మీరు ఏమి చేశారో నాకు తెలుసు, మీరు కూర్చోండి. కాబట్టి దయచేసి గౌరవసభ్యునికి మనవి చేస్తున్నాను. మీరు మొదటి 4 సంవత్సరాల్లో 4 విడతలుగా రుణమాఫీ చేసింది వడ్డీలకే సరిపోయిందని రైతుల ఘోష. తరువాత టర్మ్‌లో 5 సంవత్సరాల పరిపాలనలో ఎన్నికల సమయంలో 3 నెలల ముందు రిలీజ్ చేసిన రూ.11 వేల కోట్లు సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదు. ఆ భారాన్ని కూడా ఈ ప్రభుత్వమే భరాయించి, ఆ ప్రభుత్వం పరిపాలించిన 5 సంవత్సరాల్లో తీసుకున్న అప్పులు ఎంత ఉన్నాయో లెక్క చేసి, ప్రతి రైతుకు ఇవ్వాలనే సదుద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు మొత్తానికి లెక్క కట్టడం జరిగింది. పంట రుణాలు వేరు, లాంగ్ టర్మ్ లోన్ వేరు, షార్ట్‌టర్మ్ లోన్ వేరు. ప్రభుత్వ నిర్ణయం ఏమిటంటే, కుటుంబానికి రూ.2 లక్షల పరంగా, రూ.20 వేల కోట్లు రిలీజ్ చేయడం జరిగింది.

12.10 మ. పాయల్ గారికి దయచేసి చెప్పేది ఏంటంటే, భారతదేశ వ్యాప్తంగా అదీ, మన్మోహన్ గారి ఆధ్వర్యంలో ఒకే ఒక్కసారి రుణమాఫీ జరిగింది. అప్పుడు దేశం మొత్తానికి రూ.70వేల కోట్లు జరిగింది. చిన్న రాష్ట్రం, కొత్త రాష్ట్రం, రైతులు ఇబ్బంది పడకూడదని మాట నిలుపుకోవడం కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకొని రూ.20వేల కోట్లను మొదటి పంట కాలంలోనే ఇచ్చామని చెప్పి గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

అలాగే ఈ నెలాఖరుకల్లా 33వేల కోట్ల రూపాయలను రైతు భరోసా క్రింద కూడా వాళ్ళ ఖాతాల్లో జమ చేయడానికి, ఈ ఆర్థిక సంవత్సరంలోపే ఇస్తున్నాము. గత ప్రభుత్వంలో ఉన్నరైతు భరోసా రూ.7 వేల 625 కోట్లను కూడా ఈ పంట కాలంలో ఇచ్చాము. ఈ రైతు భరోసా క్రింద 33వేల కోట్ల రూపాయలను నేరుగా వారి జేబుల్లో వేసినటువంటి ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వమని చెప్పి గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

మోసం చేసిన వాళ్ళో, దగా చేసిన వాళ్ళో, రైతులను ముంచిన వాళ్ళో ఈ యొక్క రుణమాఫీ గురించి మాట్లాడితే అసహ్యించుకుంటారు, అపహాస్యం పాలౌతారని ఆ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి అటువంటి తప్పుడు మాటలు మాట్లాడవద్దని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, పాయల్ శంకర్ గారు కానీ, ఇతర గౌరవ శాసన సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. ఇప్పుడు డిమాండ్స్ నడుస్తున్నాయి. ఏ సబ్జెక్ట్‌కు సంబంధించిన డిమాండ్స్ వచ్చినప్పుడు ఆ సబ్జెక్ట్ మీద మాట్లాడితే దానికి సంబంధిత మంత్రులు కానీ, ప్రభుత్వం కానీ జవాబు చెప్పడానికి ఉంటుంది. డిమాండ్స్ అనే అంశానికి వచ్చే వరకు ఈ రోజు మనం ఇండస్ట్రీస్, ఐటి, పంచాయితీ రాజ్, బిసీ వెల్ఫేర్‌కు సంబంధించి డిమాండ్స్ మీద మాట్లాడాలని మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

ఇప్పుడు చాలా డిమాండ్స్ ఉన్నాయి. రేపు పవర్ డిమాండ్ ఉంది, మొన్న అగ్రికల్చర్ డిమాండ్ అయిపోయింది, ఆ డిమాండ్స్‌కు సంబంధించి వారి సభ్యులకు అవకాశమిచ్చాము, ఆ సభ్యులకు అవకాశమిచ్చినప్పుడు దాన్ని సద్వినియోగపరచుకోవాలి. మళ్ళీ సంక్షేమానికి పోయి, మళ్ళీ ఇంకేదైనా మాట్లాడితే.., అప్రాప్రియేషన్ బిల్లు ఉంటుంది, అప్పుడు మాట్లాడమని చెప్పండి. అప్రాప్రియేషన్ బిల్లులో అన్ని మాట్లాడమని చెప్పండి, స్పెసిఫిక్‌గా ఈ హౌజ్‌లో డిమాండ్స్‌కు సంబంధించి ప్రస్తావన చేసి హౌజ్ టేబుల్ పైన పెట్టినప్పుడు ఆ డిమాండ్స్ పరంగా మాట్లాడేటట్టు మీరు కూడా గౌరవసభ్యులకు తెలియజేయవల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, నేను ప్రభుత్వాన్ని విమర్శించాలనే ఉద్దేశంతో మాట్లాడడం లేదు. మీరు సంక్షేమ

పథకాల మీద, సంక్షేమ పథకాలకు సంబంధించిన ఆ పద్దుల మీద చర్చ జరుగుతున్న సందర్భంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటేనే కదా, మనం సంక్షేమ పథకాలు అమలుచేయగలుగుతామని చెప్పే ఉదాహరణలో మాత్రమే ఈ విషయం చెప్పాను. ప్రభుత్వం గురించి, ప్రభుత్వం బాగుంటేనే సంక్షేమ పథకాలు అమలవుతాయి. ప్రభుత్వం బాగుండడం అంటే ఏంటి, ఈ ఆర్థిక పరిస్థితి బాగుండాలి. ఆర్థిక పరిస్థితి బాగుండడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల మీద కూడా చర్చ జరగాలి.

పరిపాలన అంటే కేవలం అప్పులు తీసుకురావడం, ఉన్న భూములను అమ్మడమే పరిపాలన కాదు. భూములమ్మడానికి పాలకులు ఎందుకు అధ్యక్షా? భూములమ్మడానికి పాలకులు అవసరం లేదు, రియల్ ఎస్టేట్ ఏజంట్లు సరిపోతారు. పాలకులుగా మనం ఈ రాష్ట్రసంపదను పెంచాలి. రాష్ట్రసంపదను పెంచిన తరువాత ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక ఫలాలు పంచాలి. నేను ఎందుకు ఈ విషయం చెబుతున్నానంటే ఒకరోజు 1996లో ఇదే హౌస్‌లో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు...

మిస్టర్ స్పీకర్:- పాయల్ శంకర్ గారూ, ప్లీజ్ మీరు డిమాండ్స్ మీదనే మాట్లాడండి, ప్లీజ్

శ్రీ డి. శ్రీధర్ బాబు:- మా పాయల్ శంకర్ గారు మాట్లాడుతున్నారు, కేంద్రంలో ఉన్న వారి సర్కార్ ప్రైవేటీకరణ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ రంగానికి సంబంధించిన ఎన్ని సంస్థలను అమ్మకానికి పెట్టడం జరిగింది. ప్రైవేటీకరణ చేయడానికి ఆఖరికి డిఫెన్స్ సెక్టార్‌ను కూడా ప్రైవేటైజ్ చేస్తున్నారు. ఎల్ఐసికి సంబంధించిన అంశం ప్రతి ఒక్కరికి కూడా తెలుసు. కోట్లాది మంది ఈ రోజు దాని పరంగా విచారం వ్యక్తం చేస్తున్నారు. మేము ఖచ్చితంగా చేస్తున్నాము. అంటే నిధుల సమీకరణ విషయంలో కేంద్రంలో తీసుకున్న నిర్ణయానికి వారు మద్దతు పలుకుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఈ రోజు నిధుల సమీకరణ చేసుకోవాలి, సమకూర్చాలి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలనే లక్ష్యంలో ముందుకు పోతుంటే దీన్ని మాత్రం క్రిటిసైజ్ చేస్తారు. ఒక విధానం అటు వైపు, ఒక విధానం ఇటు వైపు ఏంటి అధ్యక్షా. పాయల్ శంకర్ గారూ, బాగా చదువుకున్న వ్యక్తి. ఆ అవగాహన ఉన్న వ్యక్తి. కేంద్ర ప్రభుత్వం అయితే కరెక్ట్ అంట. రాష్ట్ర ప్రభుత్వం చేస్తే తప్పంట. ఇదేంటి అధ్యక్షా. మళ్ళీ ఒక్కసారి దయచేసి కోరుతున్నాను, సంక్షేమ పథకాలకు సంబంధించిన పద్దులు వచ్చినప్పుడు వారు కానీ, వారి సభ్యులు కానీ మాట్లాడమని చెప్పండి. ఈ రోజు చాలా డిమాండ్స్ ఉన్నాయి. ఆ డిమాండ్స్‌కు సంబంధించి రాత్రి 8.00 గం.లు అవుతుందో, 9.00 గం.లు అవుతుందో తెలియదు. ఎందుకంటే, చాలా మంది సభ్యులు ఇందులో మాట్లాడడానికి అవకాశమివ్వాలని మిమ్మల్ని కోరుతున్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని పాయల్ శంకర్ గారు ఈ సబ్జెక్ట్‌కు సంబంధించి మంచి సూచనలు, సలహాలివ్వండి. మా ప్రభుత్వం, సంబంధించిన కార్యక్రమాలు మేము ఇప్పుడే మొదలు పెట్టాము. మీరు మంచి సూచనలివ్వండని కోరుతున్నాను.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, నేనెప్పుడు కూడా ప్రభుత్వం మీద రాజకీయపరమైన విమర్శలు ఈ సభకు వచ్చినప్పటి నుండి చేయలేదు. ప్రభుత్వం బాగుండాలంటే ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగుండాలనే దాని మీద రెండు మాటలు మాట్లాడే ప్రయత్నం చేశాను. చివరికి మంత్రి గారు ఈ పద్దుల మీద మాట్లాడమన్నారు కాబట్టి వీటి పైనే మాట్లాడుతాను. జనరల్‌గా పద్దుల మీద మాట్లాడేటప్పుడు కొన్ని ఉదాహరణలు చెప్పవలసి వస్తుంది కాబట్టి, చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. మరి ఆర్థిక మంత్రి గారు ఇది రైతుల సంక్షేమం క్రిందకి వస్తుంది. సోషల్ వెల్ఫేర్ అన్నప్పుడు దానిలో అందరూ వస్తారు కాబట్టి పోయిన బడ్జెట్‌లో రైతులకు ఫసల్ బీమా కొరకు బడ్జెట్ కేటాయించారు. వ్యవసాయ శాఖా మంత్రి గారికి మీ ద్వారా సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక్క రూపాయి కూడా కట్టలేదు. మీరు సవరించుకొని ఈ సారి ఫసల్ బీమాలో పంటల బీమా పథకం తీసుకురండి. దాని ద్వారా రైతులు బాగుంటారు, ప్రభుత్వం మీద భారం పడదు. ఈ రోజు వడగండ్ల వాన వల్ల రైతులు నష్టపోతున్నారు. అందుకు ఆ రకంగా మీరు ఆలోచించాలి.

మున్సిపాలిటీ విషయానికి వస్తే, కేంద్ర ప్రభుత్వం ఈ రోజు గొప్పగా హైదరాబాద్ జిహెచ్ఎంసీతో సహా, రాష్ట్రంలో ఉన్న అనేక మున్సిపాలిటీలకు అమృత్ పథకం ద్వారా వేల కోట్ల రూపాయలిస్తున్నారు. వేల కోట్ల రూపాయలు కేంద్ర

ప్రభుత్వమిచ్చినా కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వమిచ్చే వాటా సరైన సమయంలో కానీ కారణంగా, ఈ రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయని కారణంగా ఈ రోజు చాలా మున్సిపాలిటీల్లో అమృత్ పథకంలో నడుస్తున్న ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణం గానీ, అండర్ గ్రౌండ్ డ్రైయినేజ్ విధానం వంటివన్నీ ముందుకు పోవడం లేదు కాబట్టి, గౌరవ మంత్రివర్యులు ఆ విషయంలో ఆలోచించాలని, ముఖ్యమంత్రి గారి దగ్గరనే ఈ శాఖ ఉంది కాబట్టి, ముఖ్యమంత్రి గారు ఈ నిధుల విడుదలలో చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మరి అదేవిధంగా, మున్సిపాలిటీల్లో గ్రామాలను కలిపినప్పుడు ఆ గ్రామీణ ప్రాంతంలో ఉన్న వారంతా ఏమనుకుంటారంటే మాకు భవిష్యత్తు బాగుంటుంది, మేము గ్రామ పంచాయితీల్లో పెద్దగా అభివృద్ధి కాలేదు, మున్సిపాలిటీల్లో మమ్మల్ని కలిపితే మాకు రోడ్లు అవుతాయి, నాలాలు అయిపోతాయి, విపరీతమైన అభివృద్ధి జరుగుతుందనే ఆశ ఉంటుంది. వాళ్ళతో తీర్మానాలు కూడా చేయిస్తాము. మీ గ్రామ పంచాయితీ తీర్మానం ఇచ్చేయండి, మున్సిపాలిటీల్లో మిమ్మల్ని కలుపుతున్నామంటే వాళ్ళకు భవిష్యత్తులో ఏమి జరుగుతుందో తెలియక తీర్మానాలు చేసి ఇచ్చేస్తారు.

గ్రామ పంచాయితీలు మున్సిపాలిటీల్లో కలిసిన తరువాత అభివృద్ధి సంగతి దేవుడెరుగు అధ్యక్షా, వారు గ్రామీణ ప్రాంతాల క్రింద ఉన్నప్పుడు ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా వారికి లభ్ధి దొరుకుతుండేది. ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా వారికి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండేవి. ఈ మున్సిపాలిటీల్లో కలిసిన తరువాత ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా అభివృద్ధి జరగడం లేదు, ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా వారికి ఉపాధి కూడా దొరకడం లేదు కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ విషయం మీద ఆలోచించాలని కోరుతున్నాను.

అదేవిధంగా, ఈ హెచ్ యండిఏలు గత ప్రభుత్వ నిర్వాకం. పెద్ద, పెద్ద కంపెనీలకు ఏమి చేశారంటే 25 చెరువులు, లక్ష యాభై నుండి రెండు లక్షల కోట్ల విలువైనటువంటి భూములు, 25 చెరువులు బడా బడా రియల్ ఎస్టేట్ కంపెనీలకు అప్పగించారు. ఏమని అప్పగించారు, మీ దగ్గర నిధులున్నాయి కదా, సిఎస్ఆర్ నిధుల ద్వారా మీరు అభివృద్ధి చేయండి, మాకు సహకరించండి అని ప్రభుత్వం చెప్పి అంటే వాళ్ళు ఆఘమేఘాల మీద ప్రభుత్వం దగ్గరకు వచ్చి నాకు నాలుగు చెరువులివ్వండి, నేను అభివృద్ధి చేసి ఇస్తా, నాకు రెండు చెరువులివ్వండి, నేను అభివృద్ధి చేసి ఇస్తానని అంటే నిజంగానే వారు అభివృద్ధి చేసి ఇస్తారనుకున్నాము.

అధ్యక్షా, 25 చెరువులు ఆయా కంపెనీలకు ఇచ్చేటప్పుడు చెరువుల విస్తీర్ణం ఎంత ఉండేదో కొలిసి ఇవ్వలేదు. తీరా ఒక్కొక్క చెరువుకు మూడు కోట్లు, నాలుగు కోట్లు, అభివృద్ధి అని చెప్పి దాంట్లో నగం జాగాని, స్థలాల్ని భూముల్ని చెరువులని రియల్ ఎస్టేట్ కంపెనీలు కబ్జా పెట్టాయి. ప్రభుత్వం ఇప్పటి వరకు చర్య తీసుకోలేదు. నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను, ఏ 25 చెరువులను బడా బడా రియల్ ఎస్టేట్ కంపెనీలకు అభివృద్ధి చేయడానికి అప్పగించారో వాళ్ళు మాత్రం లేక్ వ్యూ అనే పేరు పెట్టి 4కోట్లకు పోయే ఫ్లాట్ని దాదాపు 16 నుంచి 20 కోట్లకు అమ్ముకున్నారు. కానీ అక్కడ అభివృద్ధి మాత్రం జరగలేదు.

12.20 మ. ఉన్న చెరువు పూర్తిగా ఖబ్జాకు గురైంది, దానిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ మధ్యన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీస్ను సృష్టించారు. ఈ రాష్ట్రంలో వున్న అన్ని మునిసిపాలిటీలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీస్గా డిక్లేర్ చేశారు. మా ఆదిలాబాద్ మునిసిపాలిటీ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కిందకు వచ్చింది. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కిందకు వచ్చింది మా ఆదిలాబాద్ మునిసిపాలిటీకి డబ్బులు బాగా వస్తాయిని అనుకున్నాను. కానీ, ప్రభుత్వం స్పష్టం చేయాలి. గ్రామ పంచాయతీలను మునిసిపాలిటీలో కలిపినప్పుడు ఉపాధి పోయింది, NREGS పోయింది. ఈ రోజు ప్రభుత్వం UDA (అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) డిక్లేర్ చేసిన తరువాత కేంద్రం నుంచి వచ్చే NREGS నిధులు ఒక మునిసిపాలిటీకి దాదాపు 50 నుంచి 60 కిలోమీటర్ల పరిధిని అర్బన్ డెవలప్మెంట్ అథారిటీగా డిక్లేర్ చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల అక్కడున్న ప్రజలకు ఉపాధి అవకాశం కోల్పోయే అవకాశం ఏమైనా ఉన్నదా? ప్రభుత్వం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీగా డిక్లేర్ చేసినప్పుడు ప్రభుత్వ పరంగా

ఏ రకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేయదలచుకున్నారో ఆ విషయాలను సభ ద్వారా సభ్యులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి, పోతుంటాయి. ఏ ప్రభుత్వమైనా ఒక మంజూరు ఇస్తే తదుపరి వచ్చిన ప్రభుత్వం దానిని కొనసాగించాలి. లేకుంటే ఏమవుతుందంటే, ఆ అభివృద్ధి సగంలోనే ఆగిపోతుంది. ఆదిలాబాద్ మునిసిపాలిటీలో మిగతా మునిసిపాలిటీలో TUFIDC నిధులు మంజూరయ్యాయి. నేను కొత్తగా ఎమ్మెల్యే అయ్యాను, నా దగ్గరికి అధికారులు కాగితాలు తీసుకువచ్చి మన ఆదిలాబాద్ మునిసిపాలిటీకి 60 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. నిధుల విడుదలకు జాప్యం అవుతున్నది, తొందరగా నిధులు విడుదల చేస్తే రోడ్లు అవుతాయి. నాకు అనుభవం లేక నేను ఆ కాగితాలను తీసుకొని హడావిడిగా హైదరాబాద్ వచ్చాను. ముఖ్యమంత్రిగారితో నాకు పాత పరిచయం వున్నది. వెంటనే నిధులను మంజూరు చేయిస్తారని ఆయనకు కాగితం ఇచ్చేశాను. నేను కొత్తగా ఎమ్మెల్యే అయ్యాను, మా ఆదిలాబాద్‌లో పనులు కావాలి. 60 కోట్ల రూపాయల పాత నిధులు ఉన్నాయంటే చెబితే వాళ్లు చెప్పేది వాళ్లు చెప్పారు. వాళ్లు ఏదో లెక్కలు మించి మంజూరు ఇచ్చాము కాబట్టి నిధుల విడుదలలో జాప్యం అవుతుందని అంటున్నారు. ఈ రోజు మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సెక్రటరీ దానకిశోర్‌గారు వున్నారు, ఆయన చాలా మంచి అధికారి. ఎంతమంచి అధికారి అంటే వెళ్లి చెప్పిన తరువాత నేను కొంత నారాజ్ అయితే మీ బాధను నేను అర్థం చేసుకుంటున్నాను ఎమ్మెల్యే గారు తప్పకుండా మీకు న్యాయం చేస్తానని అన్నారు. కానీ, నేను మరొక్కసారి ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వెనుకబడ్డ ఆదిలాబాద్ జిల్లాలోని మునిసిపాలిటీలకు TUFIDC ద్వారా మంజూరైన నిధులన్నీ విడుదల చేయాలి.

ఆ మునిసిపాలిటీలు బాగుండాలంటే ఆ మునిసిపాలిటీలకు అధికారాలు కూడా ఇవ్వాలి. అధికారాలన్నీ హైదరాబాద్‌లో పెట్టుకొని మునిసిపాలిటీలో జరిగే ఏ పనికైనా హైదరాబాద్‌లో టెండర్లు పిలుస్తాము. ఆ కాంట్రాక్టర్ అంతా మా గుప్పెట్లో వుండాలి, అక్కడ బల్బు పెట్టాలన్నా, నల్లా రిపేర్ చేయించాలన్నా హైదరాబాద్ నుంచే పంపిస్తామంటే, ఇది సరైన పద్ధతి కాదు. ప్రభుత్వం దగ్గర వుండే అధికారులు ప్రభుత్వం దగ్గర వున్నాయి, స్థానిక సంస్థలకు ఇచ్చే అధికారాలను వాళ్లకు ఇస్తేనే కదా వాళ్లు ఏమైనా చేసేది. అందుకే మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మునిసిపాలిటీలకు స్వేచ్ఛనివ్వండి, బల్బులు వాళ్లు పెట్టుకోలేరా? బల్బుల టెండర్ హైదరాబాద్ జరగాల్సిన అవసరం ఏమున్నది. అందుకే మునిసిపాలిటీలకు ఇచ్చే అధికారాలు వాళ్లకు ఇవ్వాల్సిందిగా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా మునిసిపాలిటీలో తాగే నీటి కోసం లోకల్ సోర్స్ ఏమీ లేదు. భగీరథ వచ్చిందా? గ్రామాల్లో గాని, మునిసిపాలిటీలో గాని లోకల్ సోర్స్ ఎక్కడా లేదు. వున్న లోకల్ సోర్స్ అన్నీ చనిపోయాయి. మునిసిపాలిటీలో వున్న చెరువులను ఖబ్జాకు గురికాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. 200 కిలోమీటర్ల దూరం నుంచి అమృత్ మిషన్ ద్వారా నీళ్లు రావాలి. ఇంటింటికి నళ్లా రావాలంటే ఎక్కడా వస్తలేదు. దానితో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే ఈ సంవత్సరం నీటి ఎద్దడి విపరీతంగా వున్నది. నేను మీ ద్వారా ప్రభుత్వంలోని పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నాను. 30, 32 సంవత్సరాల నా రాజకీయ జీవితంలో ఏ రోజు కూడా ఇంత కరువు కనిపించలేదు. మనం ఇప్పుడు మార్చి నెలలో వున్నాము. ఇప్పటికే భూగర్భ జలాలన్నీ అడుగంటి పోయాయి. మంచి నీటి ఎద్దడి ప్రారంభమైంది. ప్రత్యేకంగా మునిసిపాలిటీల మీద మంచి నీటి ఎద్దడి నివారించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మహిళా సంక్షేమం – ఇది మనమందరం కోరుకుంటాము. మహిళా సంక్షేమం జరిగితేనే మనమంతా బాగుంటామని కోరుకుంటాము. కానీ, ఒకటి బాధ అనిపిస్తుంది. ఒక పక్కన మహిళా సంక్షేమం కావాలని కోరుకుంటున్నాము, మరో పక్కన ఈ రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిస్థితి దిగజార్చే ఎక్సైజ్ యొక్క ఆదాయం ఎంత పెరిగింది. ప్రభుత్వం ఎంత సంతోష పడివుండవచ్చు. ఎక్సైజ్ ద్వారా విపరీతమైన ఆదాయం వస్తున్నది. ప్రభుత్వాన్నే ఆదుకునే గొప్ప వద్దు ఉందని సంతోషపడవచ్చు. కానీ, మహిళా సంక్షేమం జరగాలంటే ఎక్సైజ్ ఆదాయాన్ని మనం తగ్గించుకోవాలి. ఎక్సైజ్ ఆదాయాన్ని తగ్గించుకోకుంటే మహిళా సంక్షేమం జరగదు. ఎందుకంటే గ్రామంలో వది బెల్టు షాపులు వున్నాయి. 30 సంవత్సరాల వయసులోనే మహిళ వితంతువుగా మారిపోతున్నది. ఎందుకంటే భర్త విపరీతంగా మద్యానికి బానిస అయి చనిపోతున్నాడు. మహిళా సంక్షేమం కోరుకుంటున్న

మనం ఆ విషయంపై కొంత దృష్టి పెట్టాలి. మనం ఇచ్చే పెన్షన్ ఆధారపడకుండా చూడాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆదివాసీలు వీరు ఈ సమాజంలో అత్యంత వెనుబడ్డ వర్గాలవారు. ప్రభుత్వాలేవైనా, పార్టీలేవైనా మాకు సహాయం దొరుకుతుందని గొప్పగా వాళ్లు ఆలోచిస్తారు. మనం బడ్జెట్‌లో పెడుతున్న నిధులను పూర్తిగా ఖర్చయ్యే విధంగా చూడాల్సిన అవసరం ఉంది. ఇందిర జల ప్రభ అనే పథకంలో నాలుగైదు ఏండ్ల కింద బోర్లు వేశారు. ఈ పథకంలో వాళ్లకు మోటర్లు, కరెంటు ఇవ్వాలి. గిరిజన రైతుల బాధ చూడండి, గుత్తేదార్లు బోర్లు వేశారు, పేమెంట్ అయిపోయింది. ఇప్పటికీ మోటర్లు రాలేదు, కరెంటు రాలేదు, వేసిన బోర్లు కూలిపోయాయి. ఇది రాష్ట్ర వ్యాప్తంగా వున్న సమస్య. ఒకవైపు గిరిజన రైతులను ఆదుకోడానికి పథకాలను తీసుకువస్తున్నాము, మరోవైపు బోర్లు వేసి మోటర్లు ఇవ్వడం మరిచిపోతే వున్న బోరు కూడా కూలిపోతుంది. ఆ ఇందిర జల ప్రభ పథకంలోని లోపాలను సవరించి వారికి నిధులు విడుదల చేయాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా ఆదివాసి గ్రామాల్లో ఆదివాసీలకు ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం కొంత పాజిటివ్‌గా ఆలోచించాలి. ఆదిలాబాద్‌కు ఆనుకొని ప్రభుత్వ భూమిలో ఆదివాసీ గిరిజనులకు....

(కొందరు అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అదే మాట్లాడుతున్నాను. ఒక్క ఇంచు కూడా డిమాండ్స్ నుంచి జరగను. ఆదిలాబాద్ పట్టణానికి ఆనుకొని వున్న ప్రభుత్వ భూమిలో దాదాపు రెండు వేల ఆదివాసీ కుటుంబాలు గుడిసెలు వేసుకున్నారు. వాళ్లు ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేస్తున్నారు. మేము ఏమీ అడగడం లేదు, మేము కొమురం భీం అని కాలనీకి పేరు పెట్టుకొని గుడిసెలు వేసుకున్నాము, మాకు పట్టాలు ఇవ్వండి అని అడుగుతున్నారు. ప్రభుత్వం మీద రూపాయి భారం లేకుండా ఆ గిరిజనులకు, ఆ ఆదివాసీలకు పట్టాలిచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం ఆ రకంగా చర్యలు తీసుకోవాలని కొమురం భీం కాలనీలో నివసిస్తున్న వారికి పట్టాలివ్వాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

గౌరవ శాసన వ్యవహారాల మంత్రిగారి దగ్గర వున్న ఐ.టీ. శాఖ సంబంధించిన అంశం. మంత్రిగారు నేను చెబుతున్న మాటను కొద్దిగా వినాలి, నేను వారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. మంత్రిగారి ఆధ్వర్యంలో వున్న TS FIBER... ఈ ఐ.టీ. రంగాన్ని విస్తరించాలని ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ అందరికీ దొరకాలని కేంద్ర ప్రభుత్వం గొప్పగా ఆలోచించి వేల కోట్ల రూపాయలను ఇచ్చింది. TS FIBER అనే సంస్థను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మిషన్ భగీరథలో ఆ డక్ట్ పైపులన్నీ వేశారు. కాంట్రాక్టర్లకు పేమెంట్లు అయిపోయాయి. విచ్చలవిడిగా పని జరిగింది. ఒక సిస్టమాటిక్‌గా లేదు, ఎంత గొప్పగా చెప్పారంటే ఈ TS FIBER చేసే పనుల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వున్న అందరికీ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ అందుబాటులోకి వస్తుంది. గ్రామ పంచాయతీలో సేవలు అందుతాయి, గ్రామాల్లో కూడా ఫ్రీ వైఫై వస్తుందని చెప్పిన ఆ నాటి ప్రభుత్వం దాన్ని మధ్యలోనే విడిచిపెట్టింది. ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అయింది. TS FIBER, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ విషయంపై ప్రభుత్వం పూర్తిగా దృష్టిపెట్టడంలేదు. పక్కనే వున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకేంద్ర ప్రభుత్వం నుంచి వేల కోట్ల రూపాయలను తీసుకొని ఖర్చు పెట్టి, మానిటరింగ్ చేసి ఆ పథకం అమలులోకి వచ్చిన సంవత్సరంలోపే కొన్ని వందల కోట్ల రూపాయలను ప్రభుత్వం సంపాదిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాల్లో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించిన సేవలన్నీ వాళ్లు వినియోగించుకుంటున్నారు.

12.30 మ. అధ్యక్షా, దివ్యాంగుల పరిస్థితిని సమాజం అంతా కూడా మానవతా దృక్పథంతో ఆలోచించాలి. వాళ్ల జీవితమే ఒక ఇబ్బందికరమైన జీవితం. దివ్యాంగుల సంక్షేమం గురించి మనం మాట్లాడుతున్నప్పుడు వారు ఎవరైనా ఉపాధి కొరకు లోన్లు పెట్టుకుంటే, ఒక మండలంలో 600 నుండి 700 వరకు దివ్యాంగులు ఉంటే అందులో ఒకరికి మాత్రమే ఇస్తున్నాము. 600, 700 మంది దివ్యాంగులున్న ఆ మండలంలో ఒక్క యూనిట్ ఇస్తే, దివ్యాంగుల సంక్షేమం ఎట్ల సాధ్యం అవుతుంది? వాళ్లు కార్యాలయాలకు రావాలంటే ఎంతో కష్టపడాల్సి ఉంటుంది. పాపం వాళ్లు మెట్లు ఎక్కలేరు. ఆశతోని ఫారాలు పట్టుకొని మండల కార్యాలయాల చుట్టూ, మున్సిపాలిటీ

కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మండలానికి ఒకటి, మున్సిపాలిటీకి ఒకటి కాకుండా, ఆ దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వాళ్లకు కనీసం ఒక్కో మండలానికి 100 యూనిట్లు ఇచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ అంటే ఒకటి, రెండు కాదు చాలా బాధ్యతలుంటాయి. ఇండ్ల స్థలాలు లేని వారందరికీ కూడా గతంలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటే భూమిని సేకరించి ఇండ్ల స్థలాలు ఇస్తుండేది. దాదాపు నేను 20 సంవత్సరాల నుండి చూస్తున్నాను. ఆ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఇండ్ల స్థలాల కొరకు భూమి సేకరించడం లేదు. ఇండ్ల స్థలాలు లేనటువంటి ఏ పేదలకు కూడా ఒక్క ప్లాట్ ఇచ్చినటువంటి సందర్భాలు లేవు. ప్రభుత్వ స్థలాలు ఉన్నాయి. వాటినైనా గుర్తించి పేదలకు ఇచ్చే విధంగా ప్రయత్నం చేయాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఒక పార్టీకి మించి మరో పార్టీ బీసీలకు మేము చేశామంటే, మేము చేశామని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సమాజంలో 56, 58శాతం ఉన్న బీసీల సంక్షేమం కొరకు మాట్లాడుతున్నప్పుడు బడ్జెట్‌లో ఆ రకమైన స్థానమే కేటాయించాలి. బీసీలకు అన్ని రకాలుగా మేము సహాయం చేస్తాం, ఎక్కడ కూడా మేము వెనకడుగు వేసేటువంటి పరిస్థితే లేదని చెప్పారు. 9 సంవత్సరాల నుండి బీసీ కార్పొరేషన్లు మూతపడ్డాయి. 9 సంవత్సరాల నుండి వారికి చిల్లిగవ్వ లేదు. గత ప్రభుత్వం ఉపాధి అవకాశాల కొరకని బీసీలకు చెక్కులు ఇచ్చారు. ఆ చెక్కులు బ్యాంకుల్లో చెల్లలేదు. ఆ చినిగిపోయినటువంటి చెక్కులని ఇప్పటికీ బీసీ యువకులు జేబుల్లో పెట్టుకొని తిరుగుతున్నారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వమైనా సరే బ్యాంకుల్లో నగదు జమచేసి మాకు ఏమైనా సహాయం చేస్తారని ఈరోజు వరకు కూడా వారు చిరిగిన చెక్కులు జేబుల్లో పెట్టుకొని తిరుగుతున్నారు. ప్రభుత్వం మీద బీసీ సమాజం అంతా గొప్ప ఆశలు పెట్టుకున్నది. కాబట్టి, ప్రభుత్వం ఎక్కువ నిధులు కేటాయించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. బీసీ సంక్షేమం కొరకు పాటుపడుతామన్న మాటలు ఎటుపోయాయో అర్థం కావడం లేదు. బడ్జెట్‌లో ప్రభుత్వం బీసీలకు కేటాయించిన నిధులు ఎటూ సరిపోవు. బీసీలకు మరో దారి లేదు. బీసీలకు ప్రతి సంవత్సరం రూ.20,000కోట్లు కేటాయింపులు అని అన్నారు. వారి మాటలు ఎక్కడికి పోయాయో గానీ, కేటాయింపుల్లో చూస్తే మాత్రం ఎక్కడ కూడా లేదు.

బీసీల అంశంలో మొన్న చర్చ జరిగినప్పుడు, ఇది ఒక మంచి బిల్లు తీసుకువస్తున్నామని, మీరందరు కూడా సహకరించాలని గౌరవ పెద్దలు చెప్పడం జరిగింది. మేము సహకరిస్తాము. కానీ, బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వానికి, కేవలం బీసీలకు మాత్రమే ఇవ్వాలని మేము చెప్పడం జరిగింది. కానీ, ప్రభుత్వం నుండీ ఇంతవరకు సమాధానం రాలేదు. నేను మిగతా వాళ్ల గురించి మాట్లాడదలచుకోలేదు. కానీ, బీసీలకు ఇస్తామన్న 42శాతం కేవలం బీసీలకు మాత్రమే రావాలని కోరుతున్నాను. దాంట్లో మిగతా వర్గాలను కూడా చొప్పించి బీసీలకు రావాల్సిన వాటాను వాళ్లు తీసుకువెళతామంటే బీసీలకు అన్యాయం చేసిన వాళ్లం అవుతామని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు జిహెచ్ఎంసిలో, మున్సిపాలిటీల్లో ఏం జరిగిందో తెలుసు. కాబట్టి, ఈ 42శాతం బీసీలకు మాత్రమే వర్తించాలని, మిగతా వర్గాలను మేము కలపము అనేవిధంగా ప్రభుత్వం స్పష్టం చేయాల్సిందిగా మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ ఫైనాన్స్ కార్పొరేషన్లు, ఈ పెథరేషన్లు, గిన్ని ఫెడరేషన్లు ఇచ్చి ఏమి లాభం అధ్యక్షా. 19 ఫెడరేషన్స్ ఇచ్చారు, కార్పొరేషన్స్ అయితే కులానికొక కార్పొరేషన్. ఇది మోసం కాదా అధ్యక్షా. కాంగ్రెస్, టిఆర్ఎస్ రెండు పార్టీల మోసం కాదా? ఎన్నికలకు ముందు ఒకపక్క మీరు మాకు ఆశలు రేకెత్తిస్తారు. కులానికొక ఫెడరేషన్, కులానికొక కార్పొరేషన్ ఇస్తారు. ఆ కార్పొరేషన్స్‌లో చైర్మన్ కుర్చీ ఒకటి ఉంటుంది తప్ప, ఆ కార్పొరేషన్స్‌కి నిధులుండవు, విధులుండవు. ఆ రకంగా ఉన్నటువంటి కార్పొరేషన్స్ మాకు ఎందుకిస్తారు? ఆ రకంగా మమ్మల్ని మోసం చేస్తూ, ఆ రెండు రాజకీయ పార్టీలు ఏమని అనుకుంటున్నాయని అంటే, ఎన్నికల సమయంలో మేము ఏమి చెప్పినా చెల్లుతుంది, బీసీలకు అర్థం కాకుండా కొన్ని విషయాలను చెప్పి, వేము రాజకీయాలు చేయగలుగుతామని

అనుకుంటాయి. మాకు కూడా అన్ని తెలుస్తాయి. ఒక సమయం కొరకు మేము కూడా వేచి చూస్తున్నాము. బీసీలకు ఈరకంగా మోసం చేస్తే, అది ఏ ప్రభుత్వమైనా వాళ్ల మనుగడకే కష్టం అవుతుంది.

మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, మైనారిటీ కాలేజీలకు సంబంధించినటువంటి ఫీజు రీయింబర్స్‌మెంట్ అంతా బకాయి ఉన్నది, రంజాన్ ఉన్నది కాబట్టి, తప్పకుండా ఆ బకాయిలు అన్నీ కూడా విడుదల చేస్తాం, మీరు సంతోషంగా పండగ చేసుకోండని గౌరవ ముఖ్యమంత్రి గారు అన్నారు. చాలా సంతోషం, నేను దానిని వ్యతిరేకించడం లేదు. అధ్యక్షా, మాకు కూడా ఉగాది పండగ ఉంది కదా. మా వాళ్లు కూడా కాలేజీలు నడుపుతున్నారు కదా. మా వాళ్లకు ఇవ్వరా అధ్యక్షా. మేము మా ఉగాది పండగను సంతోషంగా చేసుకోవద్దా? బీసీలు నడుపుతున్నటువంటి కాలేజీలకు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి కదా. మీరు ఎవరికీ విడుదల చేసినా మమ్మల్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, ఆరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పింది ఏమిటంటే. ఇమాం, మౌజంలకు ఇచ్చేటువంటి మూడు నెలల పెండింగ్ బకాయిలను పండగ కాబట్టి ఇస్తావని చెప్పడం జరిగింది. అదేవిధంగా దేవాలయాలకు అర్చన కొరకు ఇస్తాం కాబట్టి, వాటిని కూడా వెంటనే క్లియర్ చేయడం జరుగుతుంది. దానిపైన ఇక్కడ చర్చించాల్సిన అవసరం లేదు. కాలేజీలకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేదు. అందరిదీ కలిపి ఒకటేసారి వస్తుంది. కాలేజీలకు bifurcation చేసి ఇచ్చేటువంటి స్కోప్ కూడా ఉండదు. ప్రభుత్వం వద్ద ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితిని బట్టి పెండింగ్ పేమెంట్స్ అంతా వస్తాయి. చాలా ఓల్డ్ పేమెంట్స్ ఉన్నాయి. వాటి ప్రకారంగా ఇవ్వడం జరుగుతుంది. వాళ్లకు పండగ ఉంది కాబట్టి ఇస్తామని చెప్పినట్లుగా సభ్యులు మాట్లాడింది అవాస్తవం. అది సత్య దూరమని తెలియజేస్తున్నాను.

శ్రీ పాయల్ శంకర్ :- అధ్యక్షా, నేను ఈ మాట తప్పు మాట్లాడడం లేదు. ఆర్థికశాఖ నుండి నేను లెక్కతీసుకున్నాను. మైనారిటీ కాలేజీలకు స్కాలర్‌షిప్స్ రిలీజ్ చేసినటువంటి ఆధారాలున్నాయి. సభ్యుడి దగ్గర సరైనటువంటి సమాచారం ఉండకపోవచ్చు. కానీ, మంత్రుల దగ్గర సరైనటువంటి సమాచారం ఉండాలి. నేను ప్రభుత్వం వద్దనుండి సమాచారం తీసుకున్నాను. మైనారిటీ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడం జరిగింది. వాళ్లకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడం తప్పు అని అనడం లేదు.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- అధ్యక్షా, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కి సంబంధించి మొన్న ఉప ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పారు. గత సంవత్సర కాలంలో కూడా మేము అన్ని కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం జరిగింది. దాంట్లో భాగంగా మైనారిటీలకు కూడా ఇవ్వడం జరిగింది. వాళ్లు కూడా మనలో భాగం. Definitely, I stand on my words. ఫీజు రీయింబర్స్‌మెంట్ గత సంవత్సరం కూడా వీలున్నంతవరకు చేయడం జరిగింది. కేవలం మైనారిటీల పరంగా అని చెప్పడం సరి కాదు. ఆర్థిక శాఖ మంత్రి గారి ద్వారానో, వెల్ఫేర్ మినిష్టర్ ద్వారానో, ఆర్‌టిఐ ద్వారానో వారు నివేదిక తీసుకొని ఉండవచ్చు. కానీ, మేము కూడా రాష్ట్రప్రభుత్వం తరపున అందరికీ ఇవ్వడం జరిగింది, కేవలం ఒక్కరికే కాదని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పాయల్ శంకర్ :- అధ్యక్షా, ఒకరికీ ఇవ్వడం తప్పని నేను అనడం లేదు, మాకు కూడా ఇవ్వండని అంటున్నాను. వాళ్లకు ఎందుకిచ్చారని నేను అనడం లేదు. బీసీలు కూడా ఈ సమాజంలో మనుషులే కదా. బీసీ విద్యార్థులు కూడా విద్యార్థులే కదా. ఒకరిమీద మీకు ప్రేమ ఎందుకు ఎక్కువున్నది, మరొకరిమీద ప్రేమ ఎందుకు తక్కువున్నది అని మాత్రమే అడుగుతున్నాను. మీరు ఇవ్వండీ, సంతోషం. వాళ్లదాంట్లో పేదలు ఉన్నారు, నేను లేరని అనడం లేదు. కానీ, బీసీలు నిర్వహిస్తున్నటువంటి కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎందుకివ్వరు? పండగలు మాకూ

ఉన్నాయి. ఉగాది పండగ వస్తున్నది మేము కూడా సంతోషంగా చేసుకోవాలి కదా. శ్రీరామ నవమి కూడా ఉన్నది. ఈ పండగలన్నీ మేము కూడా సంతోషంగా చేసుకోవాలంటే ప్రభుత్వం అందరిమీద సమానమైన దృష్టిపెట్టాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎం.ఎస్.ఎం.ఈ.లలో బీసీలకు రిజర్వేషన్స్ కల్పిస్తామని మాకు చాలా ఆశలు పెట్టారు. ప్రభుత్వం ప్రకటన చేయాలి. బీసీలకు ఏ రకమైన రిజర్వేషన్లు పెడతారు? ఎంత పెడతారు? ఎట్ల పెడతారనే విధానాన్ని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటన చేయాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

12.40 మ. అధ్యక్షా, అదేవిధంగా ఈ కార్పొరేషన్లు, ఈ ఫెడరేషన్లు ఏవైతే ఉన్నాయో, మీరు బీసీలకు ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేసి..., వాటిని ఉత్సవ విగ్రహాలు లాగా ఉంచకండి. మీరు చేయగలిగితే ఏమైనా చేయండి, లేకుంటే లేదు. కానీ, 19 కార్పొరేషన్లు, 19 ఫెడరేషన్లు పెట్టి..., మాకొచ్చింది చిల్లిగవ్వ లేదు. కాబట్టి, దానిపైన ప్రభుత్వం సరైనటువంటి దృష్టిసారించాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, పరిశ్రమలు. పరిశ్రమలంటే కేవలం హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో మాత్రమే వస్తున్నాయి. ఈ రాష్ట్రంలో ఈ రెండు జిల్లాలు మాత్రమే లేవు. కేవలం హైదరాబాదు, రంగారెడ్డిలు మాత్రమే ఈ రాష్ట్రం కాదు. ఈ తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్ కూడా ఉన్నది. ఈ తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం కూడా ఉన్నది. మారుమూల ప్రాంతాలలో పరిశ్రమలు రావాలి. మరి, మారుమూల ప్రాంతాలలో పరిశ్రమలు రావాలంటే, వట్టిగనే వస్తాయా? అక్కడ మౌలిక సదుపాయాలు క్రియేట్ చేస్తేనే పరిశ్రమలు వస్తాయి.

అధ్యక్షా, భారత ప్రభుత్వం నాగ్‌పూర్-హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను డిక్లేర్ చేసింది. భారత ప్రభుత్వం, నరేంద్ర మోడీగారు నాగ్‌పూర్-హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ డిక్లేర్ చేసిన తరువాత..., అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ప్రారంభమయ్యేదే నా ఆదిలాబాద్ నుండి. మరి, ఇండస్ట్రియల్ కారిడార్‌గా డిక్లేర్ చేసినప్పుడు, నా ఆదిలాబాద్ నుండి ప్రారంభమయ్యేప్పుడు, ఆదిలాబాద్‌లో పరిశ్రమలు వచ్చేందుకు అక్కడ ఒక్క ఎకరం భూమి కూడా సేకరించలేదు. అక్కడ ల్యాండ్ బ్యాంకు కూడా లేదు. ఒక్క ఎకరం భూమి కూడా సేకరించకుండా, అక్కడ ల్యాండ్ బ్యాంకు కూడా లేకుండా అక్కడికి పరిశ్రమలు ఏరకంగా వస్తాయి? అధ్యక్షా, పరిశ్రమలు వట్టిగనే రావు. ప్రభుత్వం సరియైన రీతిలో వ్యవహారం చేయకుంటే, ఏరకంగా మోసపోతామో! ఒక ప్రాంతం ఏరకంగా అభివృద్ధి చెందదో....! నా ఆదిలాబాద్‌కు జరిగినటువంటి... ఒక ఉదాహరణ చెప్తాను.

అధ్యక్షా, వెనకబడ్డటువంటి నా ఆదిలాబాద్‌ను గొప్పగా అభివృద్ధి చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌ను పెడతామని, 2015లో ఆనాటి రక్షణ శాఖామంత్రి మరియు ఈనాటి ఆర్థిక శాఖామంత్రిగారు అయినటువంటి శ్రీమతి నిర్మలా సీతారామన్ గారు ఆరోజున్నటువంటి రాష్ట్రప్రభుత్వానికి ఒక ఉత్తరం రాశారు. మేము ఆదిలాబాద్‌లో ఒక ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌ను పెడతాం, తద్వారా సివిల్ ఏవియేషన్‌కు కూడా పర్మిషన్ ఇస్తాము, మా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ ద్వారా అక్కడ సంవత్సరానికి 10 వేల మందికి ట్రైనింగ్ ఇస్తాము, రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలి, 2 వేల ఎకరాల భూమికి కూడా నష్టపరిహారం మేమే ఇస్తామనంటే, మేమందరం ఆదిలాబాద్ వాళ్ళు ఏమనుకున్నామంటే, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ వచ్చిన తరువాత ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయి, దానిద్వారా ఆదిలాబాద్ అంతా కూడా బాగవుతది, ఇక్కడ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గొప్పగా మెరుగవుతాయని ఆశపడ్డాం. కానీ, అధ్యక్షా, ఆరోజు కేంద్ర ప్రభుత్వం ఎంత ప్రయత్నం చేసినా, ఇక్కడ ఆరోజున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం సరిగ్గా సహకరించలేదు. నేను ఎందుకు సహకరించలేదు, ఏమయ్యిందని ఆరా తీస్తే, ఆరోజున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ఒక కోరిక కోరిందట. మీకున్నటువంటి ఈ బైసన్‌పోలో గ్రౌండ్‌ని మాకిచ్చేయండి, మేమక్కడ సెక్రటేరియట్ కడతామనంటే, కేంద్ర ప్రభుత్వ నియమనిబంధనలు ఒప్పుకోలేదు... బైసన్‌పోలో గ్రౌండ్‌ని ఇయ్యలేదు. బైసన్‌పోలో గ్రౌండ్‌ని ఇయ్యనందుకు మేము ఎన్.ఓ.సి. ఇవ్వం, తెలంగాణలో మీరు పెట్టేటువంటి ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌కు 2 వేల ఎకరాల ల్యాండ్ ఎక్విజిషన్ చేసి ఇవ్వమని ఆరోజున్న ఆ ప్రభుత్వమంటే,

నిర్మలాసీతారామన్‌గారు మళ్ళీ నాలుగు ఉత్తరాలు రాశారు. ఆరోజున్న ప్రభుత్వం పట్టించుకోలేదు. ఆరోజున్న ప్రభుత్వం పట్టించుకొని ఉంటే, 2018లోపల ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ పూర్తయ్యుండేది, సివిల్ ఏవియేషన్ ఎయిర్‌పోర్టు నిర్మాణం అయి ఉండేది. విమాన రాకపోకలు సాగుతూ ఉండి, నా ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తుండేవి.

నేను అందుకే మీద్వారా గౌరవ పరిశ్రమల శాఖామంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నా. ఇండస్ట్రియల్ కారిడార్ డిక్లేర్ చేసినప్పుడు, నా ఆదిలాబాద్‌లో పరిశ్రమల కొరకు భూములు సేకరించి, ల్యాండ్ బ్యాంకు ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. నేను సభాముఖంగా పరిశ్రమల శాఖామంత్రిగారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అధ్యక్షా, సభాముఖంగా పరిశ్రమల శాఖామంత్రిగారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను, ఎందుకంటే, నేనొక శాసనసభ్యుడిగా వారి దగ్గరికి ఒక విషయం మీద వెళ్ళాను. స్వయానా వారు దిల్లీకి వచ్చారు. స్వయానా వారు దిల్లీకి వచ్చారు, నేను కాదనను. వారు వచ్చి, మంత్రిగారికి కూడా చెప్పారు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తిగా సహకారం అందిస్తామని వారన్నారు. దానికి మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నా ఆదిలాబాద్‌కు పరిశ్రమలు రావాలంటే, అక్కడ ఎయిర్‌పోర్టు నిర్మాణం కావాలి. అక్కడ ముడి సరుకు ఉంది. అక్కడ, భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనటువంటి క్వాలిటీ లైమ్‌స్టోన్ ఉన్నది. అక్కడ మ్యాంగనీస్ ఉన్నది. అక్కడ డోలోమైట్ ఉన్నది. అక్కడ క్వార్జైట్ ఉన్నది. రకరకాల ఖనిజ సంపద ఉన్నటువంటి నా ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు నిర్మాణమైతే, నా ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయి, వెనకబడ్డటువంటి నా ఆదిలాబాద్ బాగుపడుతుంది.

అధ్యక్షా, ఇంకొక్క విషయం చెప్పదలచుకున్నాను. అక్కడ ఎయిర్‌పోర్టు రావడానికి రూపాయి ఖర్చు లేకుండా ఒక అవకాశమున్నది. కేంద్ర ప్రభుత్వం అడుగుతున్నది. ఇప్పటికీ అడుగుతున్నది. మొన్న రక్షణ శాఖామంత్రిగారి వద్దకు నేనూ, మా ఎల్.పి.నాయకుడు మహేశ్వర రెడ్డిగారూ వెళ్ళి మాట్లాడినప్పుడు, రాష్ట్ర ప్రభుత్వంతోటి ఉత్తరం రాయించండి, మేము పూర్తిగా సహకరిస్తామని వాళ్ళు చెప్తున్నారు. ఇప్పటికీ, 5 నుంచి 6 వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కాబట్టి, ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఒక ఉత్తరం రాయాలి. గతంలో ప్రభుత్వం సహకరించలేదేమో గానీ, మీకు అన్నిరకాలుగా సహకరిస్తాం, మేము భూమి సేకరించి ఇస్తామని ఉత్తరం రాస్తే, ఆదిలాబాద్‌లో ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ వస్తుంది. దానిద్వారా సివిల్ ఏవియేషన్‌కు పర్మిషన్‌తోపాటు వాళ్ళే కట్టిస్తారంట. తద్వారా పరిశ్రమలు వచ్చేందుకు అవకాశముంటుంది కాబట్టి, సహకరించవలసిందిగా మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, వ్యవసాయ శాఖామంత్రిగారికి మీద్వారా ఒక విజ్ఞప్తి చేస్తున్నా, వ్యవసాయం మీద ఆధారపడినటువంటిది, ఆదిలాబాద్. అక్కడున్న వ్యవసాయాధారిత పరిశ్రమల్లో నూటికి తొంభై శాతం మూతపడ్డాయి. ఒకప్పుడు పత్తిపంట విషయంలో ఏసియా మార్కెట్‌లోనే రెండవ స్థానంలో ఉన్నటువంటి ఆదిలాబాద్..., ప్రభుత్వాలు సహకరించక, పరిశ్రమలకు సబ్సిడీలు ఇవ్వనటువంటి పరిస్థితులలో పరిశ్రమలన్నీ నూటికి తొంభై శాతం మూతపడ్డాయి. ఆ ఇండస్ట్రీ అంతా కొలాప్స్ అయ్యింది. రైతులు బాగా బాధ పడుతున్నారు. ప్రక్కనున్నటువంటి మహారాష్ట్రాలో నేపియర్ గడ్డితో వాళ్ళు కొన్ని ప్లాంట్స్ ఏర్పాటు చేస్తున్నారు. నేను వ్యవసాయ శాఖామంత్రిగారికి మీద్వారా ఒక విజ్ఞప్తి చేస్తున్నా, ప్రక్కనున్నటువంటి ఆ మహారాష్ట్రాకు రైతులను పంపి, మీ అధికారులనూ పంపి, అటువంటి ఇండస్ట్రీలను ప్రతి జిల్లాకు ఒకనాలుగైదు ఏర్పాటు చేస్తే, తక్కువ ఖర్చుతోనూ అవుతుంది, వేలాది మంది రైతులకూ లాభం కలుగుతుంది కాబట్టి, ఆరకంగా ఆలోచన చేయాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నా, అధ్యక్షా.

అధ్యక్షా, ఎస్సీ వర్గాలకు సంబంధించినటువంటి అంశం. ఏ బాధ చెప్పినా అధ్యక్షా...., ఏమన్నా అంటే ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలు బాధపడుతున్నారు. గతంలో అన్యాయం జరిగిందంటే, గతంలో పాలించినోళ్ళు బాధపడుతున్నారు. ఇంకెవరిని అనగలుగుతాం? పదేళ్ళు పాలించినోళ్ళని అనగలుగుతాం, ఇంకా, 15 నెలలుగా చేస్తామన్న పనులు చేయక ప్రజలని ఇబ్బంది

పెడుతున్నటువంటి వీళ్ళనీ అనాల్సి వస్తుంది. ఈ ఇద్దరినీ కాకుండా మిగతా వాళ్ళెవరిని అనగలుగుతాం?

(అంతరాయం)

ఇవి వాస్తవాలు. జరిగినటువంటి అన్యాయం కదా! జరుగుతున్నటువంటి అన్యాయం కదా! అన్యాయం మీద మాట్లాడేటప్పుడు, మాకు జరిగినటువంటి అన్యాయం గురించి చెప్పేటప్పుడు గతంలో పాలించినటువంటి వాళ్ళనీ, ఈరోజు పరిపాలిస్తున్నటువంటి పార్టీలను అనకుంటే మిగతా వాళ్ళెవరిని అనగలుగుతాం?

అధ్యక్షా, మా దళితులంటే ఈ పార్టీలకు ఎంత ప్రేమంటే....(మైకు కట్ చేయబడింది)

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నటువంటి ఆ ప్రభుత్వాన్నీ, ఇప్పుడు ఉన్నటువంటి ఈ ప్రభుత్వాన్నీ విమర్శించడానికి గౌరవ సభ్యులకు రైట్ ఉంది. అదే సందర్భంలో నిజమైనటువంటి ఆవేదనను వ్యక్తం చేయదలచుకుంటే, 11, 12 సంవత్సరాలుగా కేంద్రం నుంచి ఈ రాష్ట్రానికి ఏవిధంగా అన్యాయం జరుగుతోందీ, ఏవిధంగా మీరు తెలంగాణపై వివక్ష చూపెడుతున్నారో కూడా చెప్తే బాగుంటుంది. అప్పుడేమో మీకొక కారణముండే. కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ప్రధానమంత్రిగారిని కలవరు, మేము నిధులు అడగము.... అన్నటువంటి ఆలోచన అప్పుడు ఉండె కావచ్చు.

కానీ, ఇప్పుడు మేము ఇన్నిసార్లు కలిసి, ఈ రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి కేంద్రంలో గౌరవ ప్రధానమంత్రి గారిని ఫెడరల్ సిస్టమ్‌లో రాష్ట్రాలకు భాగస్వామ్యం ఉంది, అభివృద్ధి చేయమని అడిగితేనేమో, అక్కడికి పోయి నిధులు తెచ్చేటువంటి అవకాశం లేదు. ఇదే సభ తీర్మానం చేసింది. బడ్జెట్‌లో వివక్షకు గురయ్యింది. వరదలు వచ్చి ఖమ్మం మునిగితే, సైలివ్వమంటే కూడా, ప్రక్క రాష్ట్రాలకు అధికారికంగా వాళ్ళు భాగస్వాములు గాబట్టి, వాళ్ళకు ఎక్కువ ఇస్తున్నారు. ఏ ప్రాజెక్టుకు డబ్బులు ఇస్తలేదు, ఇవ్వమంటే, విభజన హామీలు అమలవ్వడం లేదనే మాటకు, ముందుగా పాయల్ శంకర్ గారు గానీ, బీజేపీ నాయకత్వం గానీ జవాబు చెప్తే బాగుంటుంది. దానికి సమాధానం చెప్పి, నిధులు తీసుకొచ్చి ఇచ్చి మీరు మాట్లాడాలి. నిధులు ఇవ్వకుండానే, మీరు అడిగినవి జరుగుతలేదంటే ఎలా? కేంద్రం నుంచి మనకు రావలసిన దానిలో తప్పకుండా మనకు రైట్ ఉంది. ఇదేం భిక్షం కాదు. బాజాప్తా హక్కుగా మీరు ఇవ్వాల్సిన బాధ్యత మీకుంది. అక్కడ కొట్లాడి తీసుకురావడానికి ప్రయత్నం చేయండి. రాష్ట్రానికి సహకరించమని కోరుతున్నాం.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ఈ దేశంలో ఉన్నటువంటి ఏ రాష్ట్రానికైనా పూర్తిగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నది. మూడవసారి భారతీయ జనతా పార్టీ కేంద్రంలో ఎన్నిక కావడమే దానికి నిదర్శనం. రాష్ట్రాలకు సహకరించకుంటే, నరేంద్రమోడీ గారు ముచ్చటగా మూడవసారి దేశ ప్రధానమంత్రిగా కాలేరు. గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్న అంత గొప్పగా చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఎంత గొప్పగా సహాయం చేస్తున్నదో గౌరవ ముఖ్యమంత్రి గారే చెప్పారు కదా!

అంతకన్నా గొప్ప విషయం ఇంకొకటి చెప్తాను అధ్యక్షా, నేను. నేను స్వయానా ప్రత్యక్ష సాక్షిని. వారు ముఖ్యమంత్రిగారైన కొత్తల్లో నా ఆదిలాబాద్‌కు ప్రధానమంత్రి గారిని ఆహ్వానించాను. ఆరోజు ఆదిలాబాద్‌కు ప్రధానమంత్రి గారొచ్చారు. ఆ సభకు బ్యాక్‌సైడ్‌లో..., నేనూ, ప్రధానమంత్రి గారూ, గౌరవ ముఖ్యమంత్రిగారూ... మేము ముగ్గురమే ఉన్నాం. గౌరవ ప్రధానమంత్రిగారు మనస్ఫూర్తిగా మాట్లాడారు. *అచ్ఛా కామ్ కరో, హమ్ హర్ తరీఖే సే సాథ్ దేంగే* అని, నేను స్వయంగా నా చెవులతో విన్నాను అధ్యక్షా, ఆ మాటలని. ఆ అవకాశం నాకొచ్చింది. నరేంద్రమోడీ గారు ఎంత సహాయం చేస్తున్నారో గౌరవ ముఖ్యమంత్రిగారే చెప్పారు.

అధ్యక్షా, భారత ప్రభుత్వం 11 లక్షల కోట్ల రూపాయలను ఈ 11 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిందని గౌరవ కిషన్‌రెడ్డి గారు పుస్తకాల రూపంలో చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఎంత గొప్పగా సహాయం చేసిందో చర్చ చేయాలంటే, మీరు ప్రత్యేకంగా సభను సమావేశపరచండి. పద్దులతో సహా చెప్తాం. ఈరోజుకి కూడా తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో ఏయే పథకాలు నడుస్తున్నాయో మొత్తం కూడా చర్చిద్దాం. అధ్యక్షా,

బాధనిపిస్తుంది. దళితులంటే..., ఉప ఎన్నికలొస్తే మా మీద ప్రేమ ఎట్లా చూపించారంటే..., నా రాష్ట్రంలో ఉన్నటువంటి నా దళితజాతి అంతా కూడా సంతోషపడ్డది. మేము కోరుకున్నాం కూడా, ప్రతి ఉప ఎన్నిక వస్తే, ఇట్లనే పథకాలు వస్తయేమో! ఉప ఎన్నికలతోనే మంచి జరుగుతదేమో! అనుకున్నాం. పోయినసారి ఈ రాష్ట్రంలో ఒక ఉప ఎన్నిక వచ్చింది అధ్యక్షా. దళితబంధు అనే ఒక పథకాన్ని తీసుకొచ్చారు.

12.50 మ. దళిత బంధు అనే పథకం తీసుకువచ్చారు. ఈ రాష్ట్రంలో ఉన్న నా దళితులంతా కూడా సంతోషపడ్డారు. రాష్ట్రంలో ఉన్న అందరికీ దళిత బంధు వస్తుందేమో, ఈ దళిత బంధు ద్వారా మా కుటుంబాలన్నీ బాగుపడుతాయేమో, ఇంటికి పది లక్షల రూపాయలంటే ఇంకేమి కావాలి, బాగుపడ్తామనుకున్నారు. ఏం జరిగింది? ఉప ఎన్నిక జరిగిపోయింది. ఫలితాలు అనుకూలంగా రాలేదు, ఆ పథకం మరుగున పడ్డది. అంటే కేవలం ఉపఎన్నికలు జరిగినప్పుడు మాత్రమే దళితుల సంక్షేమం గురించి మీరు ఆలోచిస్తారా? మిగతా సమయాలలో దళితుల సంక్షేమం గురించి ఆలోచించరా?

ఈరోజు బాధ అనిపిస్తున్నది అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం రాకముందు ఎస్సీ కార్పొరేషన్లు, అక్కడున్నటువంటి బడ్జెటుతో కళకళలాడుతుండే. ఎస్సీ కార్పొరేషన్‌కు ఏ దళిత యువకుడు దరఖాస్తు పట్టుకొని పోయినా లక్షలో,రెండు లక్షల రూపాయల సాయం దొరుకుతుండే. DRDA ద్వారా సబ్సిడీ వస్తుండేది. ఏం పాపం చేస్కున్నాం. ఇవాళ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 9 సంవత్సరాల నుండి ఎస్సీ కార్పొరేషన్‌లు మూతబడ్డాయి. ఎవరి పాపం అధ్యక్షా ఇది? తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్న దానికన్నా ఎక్కువ నిధులు రావాలి కానీ, ఈరోజు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఎస్సీ కార్పొరేషన్‌లు మూతబడితే, దళితులకు ఏ రకంగా న్యాయం జరుగుతుంది? ఒకసారి ప్రభుత్వంలోని పెద్దలు ఆలోచించాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

TSPRIDE లో నా దళిత సోదరులు చాలా మంది లోన్‌లు తీసుకున్నారు. సబ్సిడీ సమయానికి రాని కారణంగా వారికున్నటువంటి సిబిల్ పడిపోయి, బ్యాంకులకు వడ్డీలు కట్టలేక ఈరోజు కాగితాలు పట్టుకొని హైదరాబాదు చుట్టూ తిరుగుతున్నారు కాబట్టి నేను ప్రభుత్వానికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నా, TSPRIDEలో లోన్స్ తీసుకున్నటువంటి యువకులున్నారో, వారందరికీ సబ్సిడీ వెంటనే విడుదల చేసి ఆదుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంక నేను మిగతా విషయాల జోలికి పోదలచుకోలేదు. ఎందుకంటే, ఏమైనా అంటే అక్కడోల్లు, ఇక్కడోల్లు మమ్మల్నంటామా అంటే మమ్మల్నంటావా అనే విధంగా మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు.

ఎన్నికల కంటే ముందు 'అంబేద్కర్ అభయహస్తం'ను పెట్టారు, తరువాత అది రాజీవ్ యువ వికాసంగా మారిందనుకుంటా. నేనేమంటానంటే మీరు పేర్లు మారుస్తున్నారో, ఎట్ల చేస్తున్నారో కానీ, ఆ అంబేద్కర్ అభయహస్తం పేరు మీదు మీరిచ్చినటువంటి హామీలేవైతే ఉన్నాయో, ఒక్కసారి మీ మ్యానిఫెస్టో చూసుకొని, అది వేరుగా కొనసాగిస్తారా? యువ వికాసంలో దానిని కలుపుతారా అనేది మాకు క్లారిటీ లేదు కాబట్టి ప్రభుత్వం దాని మీద రిప్లైలో సమాధానం చెప్పవలసిందిగా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంకొక్క పది నిముషాలు అధ్యక్షా. ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఎస్సీలకు కానీ, ఎస్టీలకు కానీ నిధులు కేటాయించిన తరువాత చట్టం చేసేటప్పుడు ఇక్కడున్నటువంటి సభలో ఆరోజు నేను టీవీలో విన్నాను, పెద్దలు గొప్పగా ప్రసంగం చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను ఏ అధికారైనా ఖర్చు చేయకుంటే, ఆ అధికార్ల మీద అట్రాసిటీస్ కేసు పెట్టే పరిస్థితి వస్తుందని సభలో మాట్లాడారు. ఎక్కడ ఖర్చవుతున్నాయి ఎస్సీ, ఎస్టీ నిధులు? మరి ఎందుకు సరైన రీతీలో ఖర్చు చేయని అధికార్లపై అట్రాసిటీస్ కేసు పెట్టడం లేదు? అది కూడా ఒక రకమైన అట్రాసిటీనే కదా అధ్యక్షా? అట్రాసిటీ అంటే కేవలం కులం పేరున తిడితేనే అట్రాసినీనా? వాళ్ళకు వెళ్ళాల్సిన నిధులలో కోత విధించినా అది ఒక రకమైనటువంటి అట్రాసిటీనే. వాళ్ళకు కేటాయించిన

నిధులను ఖర్చు చేయకపోతే కూడా అది ఒక రకమైన అట్రాసిటీనే. వాళ్ళ సంక్షేమం కోసం బడ్జెట్‌లో ఇంతపెద్ద మొత్తం కేటాయించినప్పుడు, చివరిగా ఆ పద్దు ఖర్చుకానప్పుడు, వాళ్ళ పట్ల ప్రభుత్వం అట్రాసిటీ చేస్తున్నట్లే కాబట్టి, ఆ రకంగా కొద్దిగా ఖర్చయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నా.

చివరిగా ఒక్క మాట చెబుతున్నా. తెలంగాణ రాష్ట్రం రాకముందు అందరికీ ఆశ ఉండే, ఎందుకంటే, ఆ రోజు అన్ని రాజకీయపార్టీలు ఆశలు పుట్టించే విధంగా మాట్లాడాయి. ఈ రాష్ట్రంలో మూడు లక్షల ఉద్యోగులున్నారు, వాళ్ళు వెళ్ళిన తరువాత ఇంకొక మూడు లక్షల ఉద్యోగాలు మనం క్రియేట్ చేసుకుంటాం, ఆ మూడు, ఈ మూడు ఆరవుతుంది. నిజంగా ఆరు లక్షల ఉద్యోగాలొస్తాయనకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రైవేటువి పోనీవండి. కానీ, ఏ ఉద్యోగాలు ఎన్ని వచ్చినా ఏం వచ్చినాయని నేను సంఖ్య జోలికి వెళ్ళను, కానీ, ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ అనే పదం వినిపించకూడదని, ఆ పదం లేకుండా చేస్తానని ఆనాడున్న ప్రభుత్వ పెద్దలు గొప్పగా మాట్లాడారు. ఏకంగా కాంగ్రేస్ పార్టీ టీఆర్ఎస్ కన్నా ఒకడుగు ముందుకు వేసి, ఈ రాష్ట్రంలో 12 యునివర్శిటీలల్లో 20 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నటువంటి దాదాపు 1200 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేస్తామని, కానీ, పక్షంలో ఉద్యోగ భద్రత ఉన్న UGC pay scales ను వర్తింపచేస్తామని చెప్పారు. కానీ, ఇంతవరకూ జరుగలేదు కాబట్టి వాటి గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు పాజిటీవ్‌గా ఆలోచించాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తా ఉన్నా.

విద్యావ్యవస్థలో గొప్పగా సేవలందిస్తునటువంటి సర్వశిక్షా అభియాన్‌కు సంబంధించి 20,000 మందికి మీరిచ్చిన హామీలే అమలు చేయాలని, అదే విధంగా, అంగన్‌వాడీ టీచర్లు పడుతున్నటువంటి బాధలు, ఆశా కార్యకర్తల బాధలు రిసోర్స్ పర్సన్స్‌గా మునిసిపాలిటీలో సేవలు చేస్తున్నటువంటి వాళ్ళు, Home Gaurd లకు అనేకమైన సమస్యలున్నాయి. వారికున్నటువంటి సమస్యలపై కూడా ప్రభుత్వం ఆలోచించవలసిందిగా మీ ద్వారా విజ్ఞప్తిచేస్తున్నాను.

పంచాయతీ రాజ్..ఇది చాలా మూల స్థంభం... గ్రామీణ వ్యవస్థ రాష్ట్రాభివృద్ధికి మూలస్తంభం. గ్రామీణ వ్యవస్థ రాష్ట్రాభివృద్ధికి మూలమైనటువంటి పంచాయతీరాజ్ వ్యవస్థ కుప్పకూలిపోయింది. ఏ గొప్ప ఆలోచనతోనైతే 73, 74వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామ పంచాయతీలను, స్థానిక సంస్థలను గొప్పగా తీర్చిదిద్దుకుంటామని పార్లమెంటులో చట్టమైందో, ఈరోజు గ్రామ పంచాయతీ కూడా కుప్పకూలింది, మున్సిపాలిటీలదీ అదే పరిస్థితి ఉంది. ఘోరమైన పరిస్థితి. గ్రామ పంచాయతీలలో ఎన్నికలు లేవు, చిల్లిగవ్వా లేదు. ఆ గ్రామ పంచాయతీ ఇన్‌చార్జ్‌గా ఉండే ఆఫీసర్లు అంతా కూడా చాలీ చాలని జీతాలతోని వాళ్ళుంటే, వాళ్ళే ఇవాళ ట్రాక్టర్లకు డీజిల్ వేయాల, బల్బులు పెట్టాల.. ఈ రకంగా చిన్న చిన్న రిపేర్లకు కూడా డబ్బులు లేకుండా, చిల్లిగవ్వ లేకుండా, గ్రామ స్వరాజ్యం ఆ రకంగా కొట్టుమిట్టాడుతున్నది. చివరికీ పనులు చేసే మాజీ సర్పంచులు బిల్లులు రాక, చేసిన అప్పులు కట్టలేక అవమానాలు భరించలేక, నాయకుడిగా ఉండి నలుగురికి ధైర్యమిచ్చే సర్పంచే ఆత్మహత్య చేసుకున్నాడంటే ఒకసారి ఆలోచించాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తా ఉన్నాను. వాళ్ళ బాధలు తీర్చాల, చిన్న చిన్న పనులు చేస్తున్నటువంటి అమ్మ ఒడి కావచ్చు, ఈ ప్రభుత్వం కొత్త పేరు పెట్టింది, పాఠశాలల్లో రిపేర్లు, పాఠశాలల్లో పనులు చేస్తే చిన్న చిన్న కాంట్రక్టర్లకు బిల్లు వస్తలేదంటే దాని మీద ప్రభుత్వం ఆలోచించాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

సంక్షేమం గురించి చెప్పేటప్పుడు మీరు పత్తి మీదనే మాట్లాడాల, మిగతా విషయాల మీద మాట్లాడితే పద్దుల మీద డీవియేట్ అవుతే సమయమంతా పోతుందని గౌరవ పెద్దలు చెప్పే ప్రయత్నం చేశారు. నేనెందుకు ఆర్థికం మీద చెప్పినానంటే బడ్జెట్‌లో పెట్టిన పద్దు మీద రాష్ట్రప్రజలకు ఒక రకమైన నమ్మకం ఉంటది. ఎందుకంటే, ప్రభుత్వం మాటిస్తున్నది కాబట్టి ప్రభుత్వం మాట తప్పదేమో అనుకుంటాం. చాలా గొప్పగా చెబుతారు, గతంలో మాట్లాడినవాళ్ళు, ఈరోజు ఇక్కడ ఉన్నవాళ్ళు. ఏమంటారంటే, తెలంగాణ రాష్ట్రాన్ని వేమొక్కడికో తీసుకువెళతామని పది సంవత్సరాలు పరిపాలించిన

వాళంటారు. ఈరోజు మనకున్నటువంటి GSDPలో తెలంగాణ రాష్ట్రం ఈరోజు మనకన్నా గొప్ప ఆర్థిక వ్యవస్థ మహారాష్ట్ర, మనకన్నా గొప్ప ఆర్థిక వ్యవస్థ ఒడిస్సా, గుజరాత్. వాళ్ళకున్నటువంటి GSDP లో 2024-2025లో మహారాష్ట్ర 20 శాతమున్నది, ఒడిస్సా 12 శాతం, గుజరాత్ 15 శాతమున్నది. తెలంగాణ ఎంతున్నదో తెలుసా అధ్యక్షా? 45 శాతం..

ఎట్లుంటది అధ్యక్షా? గొప్పగా చెబుతున్నారు కదా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ప్రయాణింప చేస్తామని, గతంలో పాలించిన వాళ్ళు చెప్పినారు, ఈరోజు పాలిస్తున్న వాళ్ళు చెప్పారు, ఇంత గొప్పగా మీరు పరిపాలిస్తే, భారతదేశంలో ఏ దేశం చేయనటువంటి అప్పు చేస్తున్నారు కదా?

FRBM commonకు తెలువదు. GSDP commonకు తెలువదు. అప్పులు ఏ రకంగా వస్తాయో తెలువదు. ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత మా మంచి గురించి ఆలోచిస్తాదనే విషయం మాత్రమే తెలుసు. FRBM కు సంబంధించి... నాయకుడు తప్పు చేస్తే సవరించడానికి అధికార్లు ఉంటారు. కానీ ఉన్నటువంటి అధికార్లు ఎక్కడికెళ్లి ఎంత అప్పు తెచ్చినా కూడా కిమ్ మనకుండా నేనేదైనా ఎదురు చెబితే నాకు రాపలసిన పోస్టింగ్ రాదేమోనని ఆ రకమైన ఆలోచనతోని భయపడి పనులు చేస్తే, మీరు ప్రభుత్వానికి సరైన రీతిలో సలహాలు, సూచనలెక్కడివ్వగలుగుతారు? FRBM కు సంబంధం లేకుండా... అప్పులు తెచ్చేటప్పుడు కూడా ప్రభుత్వం ఆలోచించాలి. ఈరోజు భారత దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అంత Rate of Interest పెట్టి అప్పులు తీసుకురాలేదు. ప్రభుత్వం తీసుకునే అప్పుకు 11 శాతం వడ్డీ కడతారా? అసలు భారతదేశంలో ఏ రాష్ట్రమన్నా 11 శాతం వడ్డీ పెట్టి అప్పులు తెచ్చినాయా? ఈరోజు అన్నీ అప్పులు చేసి విపరీతమైన వడ్డీలతో అప్పులు చేశారు కాబట్టి రాష్ట్రం ఈ రకంగా తయారైంది. ఈ ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేస్తా ఉన్నాను. (బెల్) మీరు అప్పులు తెచ్చేటప్పుడు...

(అంతరాయంయం)

1.00 మ. అధ్యక్షా, నేను ప్రభుత్వానికి ఏమి విజ్ఞప్తి చేస్తున్నానంటే అప్పులు చేసేటప్పుడు జాగ్రత్తలు వహించాలని చెప్తున్నాను. ప్రభుత్వానికి ఐదు శాతానికే, నాలుగు శాతానికే అప్పు దొరుకుతుంది. పదకొండు శాతం అప్పు ఎట్లా తెస్తారు అధ్యక్షా? మీరు కూడా తక్కువ అప్పులేమీ చేయడం లేదు. మీరు సంవత్సరం తిరగకుండానే లక్షా యాభై, లక్షా అరవై కోట్ల అప్పు చేశారు. మీరు తక్కువ వడ్డీలకు వచ్చేవి చూసుకోండి. రాష్ట్ర ప్రజల మీద భారం వేయకండి. ఈ రకంగా సంక్షేమ పథకాలు అమలు కావాలి అంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుండాలి. అదేరకంగా కాన్సరు స్టేజీలో ఉన్నటువంటి ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ స్టేజీలో ఉన్నదో నిర్ధారించండి. అది మొదటి స్టేజీలో ఉన్నదా? చికిత్సకు అనుకూలంగా ఉన్నదా? అసలు ఈ చికిత్స చేస్తే బ్రతికే పరిస్థితిలో ఉన్నదా? లేదా. ఏ స్టేజీలో ఉన్నదో దాన్ని డిక్లేరు చేయాలి. లేకుంటే రాష్ట్రప్రజలు మిమ్మల్ని క్షమించరు, మీరు చేసిన వాగ్దానాలు నెరవేరాలంటే మీరు సరైన మార్గంలో ప్రయాణించాలని ఈ మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. థాంక్యూ.

SRI AKBARUDDIN OWAISI (FLOOR LEADER - AIMIM): Hon'ble Panel Speaker Sir, I take the opportunity to speak on the second batch of Demands for Grants without knowing whether I will get the complete reply to all the issues that would be raised by me and also without knowing whether I would be getting the chance for a clarification or not, but still I am trying to fulfil my responsibilities in the hope that the Government will also fulfil its responsibility by strengthening the democracy, not only just giving us a chance to raise the issues but the Government would also be brave enough to reply to the issues raised by us, and if any issue which the Government feels is not necessary to be addressed, but the opposition feels that yes, it should have been addressed, so we hope that we would get a chance for a clarification Sir. But unfortunately what we have been witnessing is that we speak and we neither get any reply, nor we get a chance for any clarification. So I think

that this is what the Congress has inherited from the BRS because BRS also did the same thing, and as a true successor of BRS, they continue to function the House in the same way. Sir, the 2nd Batch of these Demands includes Municipal Administration and Urban Development, Panchayat Raj, Rural Development, Industries and Commerce, Information Technology, Electronics and Communications, Social Welfare, Tribal Welfare, Backward Classes Welfare, Minorities Welfare and Women, Child and Disabled Welfare.

Sir, going on the welfare of SCs, STs, BCs, Minorities and Women, for the Social Welfare Department for the year 2024-25, the allocation was Rs. 28,007, 24.53% and the percentage of budget estimate was 9.87%. In 2025-26, the allocation is Rs.35,694.30. If we have to see the percentage, it is 11.70%. For Tribal Welfare, if we have to see, in the year 2024-25, the percentage was 5.19% and in 2025-26, it is 4.98%. For Backward Classes, if we have to see the budget estimate for the year 2024-25, the percentage of allocation for Backward Classes was 3.16%. In the year 2025-26 it is 3.74%. For Minorities Welfare, out of the total budget allocation made, the percentage for the year 2024-25 was 1.03% and in the financial year 2025-26 the allocation now is 1.18%. Sir, for Women, Child and Disabled Welfare, for the year 2024-25 in the total allocation, the percentage was 0.92%. In the year 2025-26, the percentage is the same 0.92%. Sir, if we have to see the total allocation made in the Financial Year 2024-25, the total Welfare Budget for all viz. Social Welfare, Tribal Welfare, Backward Classes Welfare, Minorities Welfare, Women, Child and Disabled Welfare for the year 2024-25 comes to Rs. 58,721.19 crore. This is only 20% of the total State Budget. For the year 2025-26, the total amount for all these Welfare Departments is Rs.68,660.42 crore, that is 22.51%. Sir, last year it was 20.17% and now this year they have made it 22.51%. Sir, apart from all these allocations of Welfare Departments, it together adds up to 75%. If we have to see the total allocation for all these Departments viz. Scheduled Castes Special Development Fund (SDF) of Rs. 40,232 Crore and Scheduled Tribes SDF of Rs.17,169 Crore, the State Budget for 2025-26 earmarks Rs.11,405 Crore for BC Welfare, Rs.3,591 Crore for Minorities Welfare and Rs. 2,862 crore for Women, Child and Disabled Welfare. The allocation for all these Welfare Departments together adds up to Rs. 75,259 crore accounting for almost 25% of the State Budget.

Hon'ble Panel Speaker Sir, I would like the Government to ensure that the allocations meant for Welfare Departments are fully released and spent in every Financial Year so that the benefits of the welfare scheme for SCs, STs, BCs, Minority communities and Women, Child and Disabled reach them in time. Firstly, the allocations are not being released. Allocations are being made and BROs are also released but unfortunately, the expenditure is not being done. Then I would also urge the Government to announce the time frame for implementation of the enhanced BC reservations and SC categorization as the Bills have already been passed by the Telangana Legislature. We have already passed the Bills for the BCs and the SCs. Sir, I urge the Government to announce the time frame for the implementation of the enhanced BC reservations. Sir, when would the recruitment process be resumed on the basis of the enhancement of reservations for BCs and categorization of SCs in the State? Sir, we have already passed the Bills for the BCs and SCs, but it is important that whatever the recruitments that would take place after resumption of the process of recruitment, whether the recruitments would be done as per the enhanced reservations or not? This is very important. Sir, I would also like to reiterate my demand for the implementation of BC Sub Plan and Minorities Sub Plan as promised in the Congress manifesto. Sir, I may recall that after the bifurcation of the State, A.P. has been implementing the BC

Sub Plan since 2019 and Minorities Sub Plan since 2022 by enacting the Legislation in this regard. Sir, giving the example of this which has been implemented in Andhra Pradesh, the AIMIM Party has been making demands and requesting the then previous BRS Government for the same. We have been requesting the Government to kindly implement the Minorities Sub Plan and the BC Sub Plan but unfortunately the BRS Government failed to implement the Minorities Sub Plan and BC Sub Plan. So, now I stand here and I make the same demand requesting the Congress Government to please fulfil the promise made to the people before the elections and implement the BC Sub Plan and Minorities Sub Plan. Sir, the A.P. Government enacted the A.P. BC Sub Plan (Act No.13 of 2019) and the A.P. Minorities Component Act 2022 (Act No. 6 of 2022) to give statutory backing to these Sub Plans.

1.10 మ. Sir, the then BRS Government did not come up with BC Sub-plan and Minorities Sub-plan during its 10 year rule. Though the second Annual Budget has been presented by the Congress Government, there is no word on BCs and Minorities Sub-plan. Sir, it is a very important promise made to the people of the State. I hope that when the Hon'ble Minister is going to reply, will for sure, answer to the important issue of BC Sub-plan and Minorities Sub-plan which has been raised by me and my party, AIMIM. Hon'ble Panel Speaker Sir, I would request the Government to enact legislation on BCs and Minorities Sub-plan and earmark allocation for these two Sub-plans on the lines of SC and ST SDF in the next financial year. Going further ahead Sir, where is this Dalit Bandhu? No Dalit Bandhu is there Sir. The budgetary allocation for Scheduled Castes Development Department is a massive Rs.35,694 crore for the year 2025-26. The previous Government had launched the Dalit Bandhu scheme for providing a grant of Rs.10 lakh to each beneficiary in the financial year 2021-22 and again in the financial year 2021-22, the expenditure on the scheme was Rs.2,000 crore in the year 2022-23. In 2023-24, Rs.17,700 crore were allocated for Dalit Bandhu with a target to cover 1,500 beneficiaries per Assembly Constituency, but the actual expenditure was zero since not a single rupee was disbursed by the BRS and the Congress Government in the last financial year. In the current year, the allocation for Dalit Bandhu, renamed as Ambedkar Abhaya Hastam, was reduced to Rs.2,000 crore for covering 20,000 beneficiaries but the actual expenditure again is zero Sir. Sir, there is a huge shortfall in budgeted expenditure of the SC Development Department as well as SC Special Development Fund year after year. The actual expenditure turns out to be much below the Revised Estimate and the Budget Estimate Sir. Sir, please see the Outcome Budget book of SC Department at Page No.6. When we really see the staff position, working is 56%, 20,335 and vacant is 44%, 1,811 out of 4,146 posts sanctioned Sir. Hon'ble Panel Speaker Sir, I would also request you to see page No.41, Chapter 5 'Review of past performance, physical target and achievement'. it is very clearly mentioned in that Sir. What are the new Corporations for SCs doing? This is one question. The reason why I asked this is that in the Congress manifesto... I am also carrying the Congress manifesto Sir. It is here. In the Congress manifesto, page No.11, in Chevella SC ST Declaration, it has been promised to establish three new SC Corporations and provide grants of Rs.750 crore to each Corporation every year. The three Corporations are Madiga Corporation, Mala Corporation and the other is SC Sub-Caste Corporation. Sir, what are the three new SC Corporations doing?

With regard to the Tribal Welfare, the budgetary allocation for Tribal Welfare Dept. is Rs.15,169 crore in 2025-26 Budget. The Congress Government has formed three separate Corporations including Kumrum Bheem Adivasi Corporation (Finance Corporation), Sant Sevalal Lambada Corporation (Finance Corporation), Ekalavya Corporation (Finance Corporation) in addition to the existing

Telangana Scheduled Tribes Corporation (Finance Corporation) and Girijan Co-operative Corporation. Sir, there is no word in the Tribal Welfare Demand and the Outcome Budget about the functioning of these Corporations and the number of beneficiaries covered under the schemes of these Corporations. Sir, the actual expenditure turns out to be much below the Budget Estimate for the financial year 2023-24 and 2024-25. I request you to please see page No.65, Page No.71 and Page No.76 in the Outcome Budget, 2025 of Tribal Welfare Department Sir. Sir, when we see these Page Nos., the Tribal Welfare, I am talking about Page No.65 Sir. I have already spoken about it. The entire data is here Sir.

All the parties talk and speak about being the champions of the Tribal Welfare Sir. Now when we see RTF scholarships Sir, what was the physical target Sir? It was 1,13,000, the achievement is 50,126 and the percentage is only 38%. Sir, if we see scholarship towards MTF the target was 1,30,000 and the achievement was only 89,000 for the year 2023-24. If we have to come to 2024-25 Sir, 1,31,034 was the target and the achievement was 56,708. This is only 43% Sir. And also for scholarships, for MTF again Sir, the target was 1,31,000 but the achievement was 43% which is 54,544 Sir. The question of SC and ST students for eligibility test for admission in foreign Universities Sir, yes, number of students targeted for the year 2023-24 were 200 and the achievement was 82%. Sir, in the year 2024-25, the target was 200 but the achievement was only 119. This is only 60% Sir. So the thing is that, where are we heading towards and where are we going Sir? Sir, if we turn to the next page, Economic Support System, this is the real and true picture Sir. It is very sad when I see these figures. Nobody is seeing these figures and nobody is talking about them. Sir, Economic Support System Sir, the number of families for the year 2023-24, the physical target, Hon'ble Panel Speaker Sir, you should also listen to this Sir. It is very important. The physical target was 22,000 Sir and the achievement out of 22,000 is only 2,849 which is only 13%. Isn't it sad? Sir, for the year 2024-25, the physical target of Economic Support System is 21,428 and the achievement, now you see Sir, what answer does the Congress Government has for this Sir? The target was 21,428 and the achievement is only 950, which is only 4%. Isn't it sad? These are not my numbers Sir. These are the Demands tabled in this House. Sir, when we go to skill training for STs, here I would say that the number of beneficiaries were 8,000 and the achievement was 5,000. This is very good. For the year 2023-24, the achievement was 71%, but again when we see for the year 2024-25, they have gone beyond the target Sir. Sir, if we see in so many things, promotion of inter-caste marriages, the number of beneficiaries is 200, achievement is zero, that is again 1%. Sir, I am just reading out from the book and the figures which have been given. Sir, now if we have to see the Financial Review also, the amount spent is also far less.

Now coming to Backward Classes Sir, the BCs including among the minorities, constitute more than 56% of the State population as per the Caste Survey but the budgetary allocation for them is Rs.11,405 crore in the Budget for the year 2025-26 Sir. To see the performance of BC Welfare Department schemes, please see the Outcome Budget 2025-26, Booklet of BC Welfare Department, Page Nos.12 to 41 and also please see Page No.51, 'Review of Performance of Autonomous Bodies'. Sir, in a way this is gross injustice to them even though there are 22 Corporations Sir. Sir, if I start reading that, again I am sure it will be a very big embarrassment for the Government. When I have said from the page No.12 to all the pages, the expenditure of BCs is zero, zero and zero Sir. I have always been telling this. In my last speech also, I had mentioned this.

1.20 మ. Sir, there are so many B.C.Corporations. What is the allocation? What is the expenditure? What has been the achievement? What has been spent on the B.Cs. Sir? For so many Corporations the amount has not been

released Sir. It is shown everywhere as Zero, Zero and Zero. Again if we have to see the details, for MTF for Backward Classes, my learned friend from Bharatiya Janata Party was mentioning about the release of the scholarship amount. Yes Sir, I support him and I say that whatever he has mentioned is right. We need to release the scholarships to the BC, SC, ST and Minority students. When we see the details the MTF for 2023-24 and 2024-25 the Budget allocation was Rs.453.53 Crore, and the Budget release was Rs.450.34 Crore. This is what I had said earlier Sir. They allocate the funds and then release the BROs but the amount is not released from the Government Treasury and the expenditure comes down. Now, if we have to see Sir, the Budget release is Rs.450 Crore and the expenditure is Rs.101 Crore. This is only 24% for MTF. For RTF, if we see Sir, the sub-total at Page No.13, in this RTF also for the Financial Year 2024-25 sub-total, the Budget allocation was Rs.1,215.37 Crore, but the Budget release was Rs.1,200 Crore. The expenditure incurred was Rs.251 Crore. When you had released Rs.1,200 Crore, why did the BC Corporation failed to incur the expenditure Sir? They do not give the money. This is the trick and the magic which is being played by the Finance Department with the BC Welfare Corporation Sir. In this book, it is clearly mentioned that the Budget Release is Rs.1,200 Crore but the expenditure is Rs.251 Crore. This comes to only 21%. Sir, EBC RTF, it is the same i.e. 16.40%. The allocations are so less, and again if we have to see MGP Overseas scholarship, it is only 28%. If we have to see the expenditure incurred, it is only 28%. Sir, now again if we have to see Subsidy to B.C. Advocates. We have passed the Advocates' Welfare (Amendment) Bill. In this, subsidy to B.C. Advocates for the Financial Year 2024, the Budget allocation was Rs.1 Crore, the Budget release was Rs.50 Lakh and the expenditure incurred was only Rs.7,000 crore i.e. 7%. Sir, these are not my figures, these are the figures which have been tabled in this House. Does the Government has any answer for this Sir? Just saying that B.Cs. are so much in number and we will give them reservations etc. will not suffice. No Sir, they need the allocations, they need the funds and they need these promises to be fulfilled. Now, if we have to go to Page No.38, Telangana Kummari Shalivahana Co-operative Societies Federation Limited Sir, they were allocated Rs.50.00 Crore, Budget release is Rs.12.40 Crore and the expenditure incurred only zero. Sir, you see zero, zero and again Telangana Medara Finance Corporation, there also it is zero. Telangana Vishwabrahmin Co-operative Societies Corporation Limited, again it is zero Sir. Telangana Munnuru Kapu Corporation, expenditure is zero. Telangana Padmashali Corporation Society, expenditure is zero. Telangana Perika Puragiri Karshakriya Corporation, expenditure zero. Telangana Lingayath Co-operative Society Corporation, expenditure is zero. Telangana Neera Co-operative Society, expenditure is zero. Telangana Ganga Putra Co-operative Society Corporation, expenditure is zero. Special Welfare Board for Economically Backward Classes, expenditure is zero. So, this is the state of affairs of the B.Cs. Welfare Department. It is very sad Sir. It is very sad to talk about the B.Cs. You want the votes of B.Cs., but when we see the expenditure, it is zero, zero and zero. For the last ten years, injustice was done to the BCs, and now also, 15 months have lapsed, but justice is not being done to them even today. There is a need for a strong BC leader in this House who would stand up and raise his voice against the injustice being done to the BCs and give them their due right. Today, I am standing here for the BCs along with the Minorities, and bringing to the attention of the Government by becoming their voice and by bringing before the Government this injustice. I hope that you would not only take the votes of the BCs but would do real justice to them. It is very sad when we see this Sir. This is a gross injustice done even as 22 Corporations, Federations and Co-operative Societies are functioning for different B.C. castes in the State. In the current year despite the budgetary allocation and some releases, the

expenditure by most of these 22 Corporations and Federations is a big zero. The expenditure by 22 Corporations is a big zero. Is it justice Sir? I hope and trust that the B.C. leaders are listening to me, and in particular those B.C. Leaders, those B.C. tall leaders who had made an appeal to the BCs to vote for the Congress and make the Congress win the elections and come to power. I hope these leaders are also listening to me. Those people will also open their eyes and question those people for whom they had appealed to vote for. This is very sad Sir. These Federations and Corporations with zero results include those of Washermen, Nai Brahmins, Vadera, Sagara (Uppara), Kummari Shalivahana, Vishwabrahmin, Medara, Yadava, Kurama, Munurru Kapu, Padmashali, Perika, Lingayath, Neera Ganga Putra apart from Telangana B.C. Co-operative Finance Corporation Special Board and Economically Backward Classes. Only the Toddy Tappers Co-operative Finance Corporation Limited has incurred an expenditure of Rs.34 Crores during the current Financial Year. I would like the Minister for B.C. Welfare, Mr.Ponnam Prabhakar saheb to clarify on the zero result of so many Corporations and Federations as he is a very tall leader of the B.Cs and has come up to this level today where he is sitting, really after a long struggle and a very hard battle fought Sir.

Now, coming to shortfall in Minorities Welfare spending, the Budgetary allocation for 2025-26 is Rs.3,590.77 Crore. The Budget allocated for 2024-2025 was Rs.3,002.69 Crore. Till March 15, 2025 Budgetary release including additional funds amounted to Rs. 2,783.36 Crore but the actual expenditure is only Rs.1,465.28 Crore i.e. 48.80%. Now, when I say this, I say that there is much difference in the target and achievement in the Financial Years 2022-2023, 2023-2024 and 2024-2025 at Page Nos.19 & 20. Sir, again if we have to see the Minorities Outcome Budget, Page No.16 & 17 in Chapter 5 the information is wrongly calculated. This is the state of affairs of the Minorities Welfare Department. Hon'ble Panel Speaker Sir, this is the book Sir, Outcome Budget for the Year 2025-26, Minorities Welfare Department. Sir, I request you to please see the Minorities Outcome Budget, Page No.16 & 17 in Chapter 5 the information is wrongly calculated. The expenditure is shown as Rs,1,676.13 Crore against the actual figures of Rs. 852.25 Crores.

1.30 మ. You see Sir, how can this be? Who are the ones who are preparing these books? How can they give us the wrong figures? Sir, this is the state of affairs of the Minorities Welfare Department.

Now, if we have to see... I will go one by one. MTF, budget allocation is Rs.120 crore, release including additional funds Rs.120 and actual expenditure 74.82. It is 25%. Sir, RTF, it is 24% and Overseas Scholarship, it is 59%. Now, if we have to see Rajiv Yuva Vikasam, Budget allocation is zero, zero and zero and expenditure is also zero. Banking subsidy, the allocation is Rs. 300 crore, release is Rs. 300 crore and the expenditure is only 0.10% which is 0.03%. Shadi Mubarak, the budget allocation is Rs.650 crore which have been released but the real expenditure is only Rs.345 crore which is 53%. Waqf Board 96%, actual is Rs.120 crore, Rs.116 crore have been given to the Waqf Board and I think the major amount is for the honorarium to the Imams and Muazzins.

Sir, now if we have to go to the MSDP Central share, it is 30%, Rs.66.66 crore, but the actual expenditure is only Rs.20.00 crore Sir. Urdu Academy, it is 47%. Mecca Masjid, it is 25% and for Training and Employment it is 4%. The calculations are at page No.70, which I have said Sir. When we see the budget allocation for welfare schemes, coaching, Study Centres, Assistance to CDs, Haj Committee, Iftar Party, Christmas Party, Dairatul Maarif, Osmania University, Urdu Academy, Survey Commissioner, Hostel Diet, Hostel G.I., Cash Grant, CM's Iftar State function, Waqf Tribunal etc. when we have to see all these, the total allocation is Rs. 2,258 crore and when we calculate the

actual expenditure Sir, here in this book it is saying Rs.1,676 crore, and when I calculated, the actual expenditure is only Rs.852.25 crore. This is only 38%. The calculations which have been given here, when we total it, it has to be like this: One plus one is going to be two, two plus one is going to be three, three plus one is going to be four, four plus one is going to be five, five plus one is going to be six and six plus one is going to be seven, but it cannot be eleven or thirteen. Here, in the calculation, the totalling is wrong. The reason why I am saying that the totalling is wrong, you can see at page No. 17, Outcome Budget of Minorities Welfare Department. Sir, I have been demanding this from years and years together. In the Tribal Welfare Department, in the year 2024, the total Government employees were 8,405. Now, today i.e. for the year 2025-26, they have 8,418 employees working there. In the Scheduled Castes Department, in the year 2024-25, the total Government employees were 4,191. Today also they are 4,191. In the Backward Classes Welfare Department, the total Government employees were 2,641 and today also the total employees are 2,641. In Women, Children, Disabled, Senior Citizens Department, the total Government employees were 4,126. Today also they are 4,126. Now you see Sir, in Minorities Welfare Department, the budget is Rs. 3,000 crore. The total Government employees working in Minorities Welfare Department in the year 2024-25 were 238. Today also the number is 238. Hon'ble Panel Speaker Sir, now you have to understand this major problem. The employees there are very less. The employees of the Minorities Welfare Department need to be enhanced. In Tribal Welfare Department, we have 8,405 employees, in Scheduled Castes Department, we have about 4,000 employees, in Backward Classes Welfare Department we have 2,000 employees and in Disabled Welfare Department, we have 4,000 employees, but in Minorities Welfare Department, we have only 238 employees. How will the work be done there Sir? We have been repeatedly saying that if you want to do justice to the Minorities, want to successfully implement the schemes for the Minorities and want to help the Minorities, you kindly increase the strength of the Government employees in the Minorities Welfare Department. Please increase the strength of the Government employees in that Department, which has not been happening and which needs to happen. This is very important Sir.

Sir, Going further ahead, the target and achievement in the financial year 2022-23, 2023-24 and 2024-25, again at page No.19 and 20 in Budget Outcome, the scholarship dues for minorities students, RTF is Rs. 350 crore and MTF is Rs.120 crore. My learned friend from BJP was saying that funds for the Minorities have been released. I would like to say that funds for all the communities viz. SCs, STs, BCs etc. have been released. They have made a demand stating that funds for the BCs are required to be released. I also support them. But now, I want to show them the real details. The dues of Minorities students scholarships, RTF is Rs. 350 crore and MTF is Rs. 120 crore. The Scholarships for the Minorities students are due from the academic year 2019-20 to 2024-25 which are needed to be cleared immediately. There are dues for seven years there Sir. Hon'ble learned friend from BJP was saying that funds for the Minorities have been released. I do not deny this. I am also saying the same thing that neither Minorities have been given nor SCs, STs and BCs have been given. No community is being given. We have to give to all the communities.

Sir, going further ahead, for Overseas scholarships, Rs. 65 crore is pending. When I say payment is done up to Spring 2020-23. Now Fall 2023, Notification for final selection of students, list is announced. I thank you for this Sir. After the issue was raised by us, they have announced this and they are going to do the selection for that. Spring, January, 2024 and Fall, August 2024, applications are received and verification is pending. Why is it pending Sir? When we say that we need to have a job calendar and it is a very good demand which has also been mentioned in the manifesto of the Congress Party that a calendar will be there for the recruitments in the Government employment. This is very good Sir.

Hon'ble Panel Speaker Sir, through you I would like to demand the Government and request them to prepare a calendar. When a student is getting admitted, he completes his Master's course in one year. Most of the Master's courses abroad are of one year duration, or they might be of one and half year. Sir, the students join and complete the course but the scholarship is not released to them. Then how is it benefiting them Sir? At the same time, I have requested and once against I am making the same demand to kindly call for a meeting to discuss and resolve all these issues. There are many corrections which are required to be done in Overseas Scholarships, MTF, RTF, professional courses, fees reimbursement etc. which we should do. The reason why I am demanding this is that I will give only one example. Mr.A's son is seeking an admission in any professional college. Mr.A has to get an Economically Backward Certificate for this year. We have the creamy layer. Sir, this year, my economic status is below that creamy layer and I am eligible for the scholarship. But no one knows what is going to be my economic status for the next year. So, the rule says that every student is supposed to submit the Economically Backward Certificate.

1.40 మ. But at the time of joining the course, the students are submitting the Economically Backward Class Certificate and for the 2nd year, 3rd year and 4th year and 5th year for the professional courses, they are not submitting the Economically Backward Class Certificates and it is being continued like that. This is the correction which needs to be done Sir. This is what I am saying. When I say this, many leaders will not agree with me or many people might say as to what Akbar saheb has said. When I say that we are losing genius brains to other countries, why are we losing them Sir? I am not against this Overseas Scholarship but I would say that when we are giving them Overseas Scholarship to study in USA / UK and are paying them Rs. 20 lakhs towards education fee, hostel fee and air ticket, after completion of the Course, they should come back and serve my State and my Country rather than staying back there. This is very important Sir.

(Applause from the House)

When I am investing money on them, they should come back to my State and serve my people. If not, some interest amount should be levied on them and a special bank account should be created with which if they are staying back abroad, after earning, in 10-20 years, they should return back the money which the State has invested in their education. These are the corrections which are required to be carried out. There are many such corrections.

Sir, when I talk about the MBBS students, an undergraduate gets a stipend of Rs. 25,000-26,000 per month. If we have to take into account Rs. 26,000, at the end of the year what will be the total amount Sir? If we have to calculate Rs. 25,000/- per month, it comes to Rs. 3 lakhs annually. What is the limit for the Creamy Layer Sir? Again, the same student who clears MBBS, becomes eligible for postgraduation also. What is the stipend which is supposed to be paid for a postgraduate student? Rs. 55,000/- approximately per month which comes to more than Rs. 6 lakhs annually. And what is the Creamy Layer? How is he economically backward? These are the corrections which are required to be done. People are scared to raise this issue but I am not scared. I say that the benefits should reach the real beneficiaries and not the false beneficiaries. It should go to the poor and deserving people who really deserve to be helped by the Government; who really need to be helped by the Government, not to such people who have huge buildings.

Sir, I did a survey. Many students are studying in my educational institutions. As you know, the students and we, the politicians say that the Government is not releasing the fees and the educational institutions should not hold the certificates of the students. Fine Sir, the educational institutions should hand over the certificates to the students. The students take back their certificates from the educational

institutions and go away and the Government says that we are coming with a settlement meeting for clearing the dues. If an Institution has a fee due of Rs. 10 crore, let us sit across the table and settle the issue. The Government initiates the settlement and says that from Rs. 10 Crore we will bring it down to Rs.4,5 or 6 crores. Why is the settlement required Sir? I did a survey. I have a team of my research people and I have a political research wing also in my Party which I head. They went and they have done the survey. We took a list of students including BCs, Muslims and all other sections. They joined the institution by submitting Economically Backward Class certificates. My team went and we identified those candidates. One of the student's father is the owner of 500 square yards of land. He has a 4-5 storied building, 1 luxury car and 4-5 motor cycles and again he is economically backward. All the authorities who are issuing the Economically Backward Class Certificates / Economically Weak Certificates, are they not supposed to go and do the enquiry and verification and then issue the certificates? They do not do it. They sit in the offices and go on issuing the certificates. When Institutions and we, the political leaders come up with the issue of pending fees and ask the Government for clearing the dues, they have to release it. I say that yes, if one is poor, if one is deserving and if one is really in need of money, we should help him. But what is happening here Sir? A person who is really not poor, shows himself as poor while depriving the right of another poor person. Sir, we have to look into this. This is not happening. This is why I have been demanding it.

Sir, in UK and USA, education is free; yes, Primary Education is free. Once a student goes to a University, the Government gives him a loan and they do not ask for the reimbursement of the loan till the student completes his education up to Degree or Masters and gets an employment. His bank account is linked with the Government account and the loan account. The moment he gets a job, a part of his salary is deducted and credited to the loan account. We have a technology. Why are we not using the technology? Through you Sir, I would like to make a demand. We need to get the data of all the students whether they are from Minorities, BCs, SCs, STs or Brahmins who are availing the benefits of Overseas Scholarship since last ten years, how many of them have completed their course and came back to our State; and how many have stayed back. We need to get the data and do this correction, whether it is Overseas Scholarship, whether it is MTF / RTF, Pre-Matric Scholarship or Post–Matric Scholarship. The real deserving students are not getting the fees reimbursement because the amount is hiking up. This is why I am making this demand. Going further ahead Sir, almost one year has been completed and the applications received in the Spring – January 2024 and Fall – August 2024 have not been verified. Spring-2025 Notification is still pending. Why hasn't the Spring-2025 notification been released yet? Why is it still pending? Sir, When I talk about the postgraduate studies, in Medicine after MBBS, why don't we see what our neighbouring States like Kerala and Karnatraka are doing? Here, I would like to give an example. After completing the MBBS, I get an admission in a postgraduation course. Postgraduation fees in A Category is Rs. 5 lakhs in some colleges and about Rs. 3-4 lakhs in some other colleges. Sir, now the question which arises is that, Government is giving the total fee reimbursement of Rs. 5 lakhs per annum and Colleges are giving approximately about Rs. 55,000/- per month as stipend every year. If we have to calculate that fee of 5 lakh reimbursed by Government and the stipend of Rs. 55,000/- per month paid by the colleges, it comes to a total of Rs.11 lakhs. When a PG student completes his education, he will have Rs. 33 lakhs in his pocket. Is it fair Sir? What are the other States doing? In Karnataka if the fees is given, the stipend is not being given and if the stipend is given, the fee is not reimbursed. Also, the stipend is paid as per the attendance submitted. In Karnataka, they are saying: "We not give the fee

reimbursement, we pay only the stipend, and the stipend will be subject to the attendance". Sir, the students take admission and do not attend the colleges. These are the corrections which need to be done. People are scared to talk about this but I am not scared to talk about this because what is right or what is true has to be spoken. The required corrections should be done. What is necessary should be done. The necessary help should reach the real needy, the real poor and deserving students. Here, what is happening is that the people who are having money are enjoying and the real poor are suffering.

Going further ahead Sir, all 205 Minorities Residential Schools were upgraded into Minorities Residential Junior Colleges. Out of 205 schools, 107 schools are for boys and 98 schools are for girls from Class V to Class XII. Recently, the Government has enhanced the diet charges by 40% and cosmetic charges for hostel students after 7 years. Sir, earlier also, I have spoken about the diet charges and cosmetic charges.

1.50 మ. **SRI DUDDILLA SRIDHAR BABU:-** Sir, there are the progressive recommendations or suggestions made by our learned friend, Akbar bhai. If the BRS and also the BJP, in fact from our side, if the Members also, would like to travel with the suggestions, Government would also positively come forward and see that the eligible beneficiaries get the scholarship or the stipend or the overseas scholarship. Sir, we are very open for it and everybody has to come forward during this time. I welcome the suggestions given by Akbaruddin Owaisi ji.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Panel Speaker Sir, I thank Mr. Sridhar Babu saheb and I, from my party's side, request the other political parties also to please come forward. There are few corrections which are necessary and an All Party Meeting can be called and all the parties can give their suggestions in this regard, and the Government can finally take a decision. You can also call for an All Party Meeting and I request the BRS, the BJP and the CPI also to kindly support this. We need to have a few corrections. Palla Rajeshwar Reddy saheb, do you want to say something?

SRI PALLA RAJESHWAR REDDY:- Sir, with regard to sanctioning of those things we were very strict and stringent during our 10 years rule by the KCR Government. We have never given benefits based on the recommendations to anyone, whether it is the Ambedkar or Phule Scholarships or scholarships to the Minorities or the Brahmins. All the cases were taken up into the strictest scrutiny and also based on the merit and the economic background of the beneficiaries. By taking those two aspects into consideration, we have selected the beneficiaries and we have given them the benefits. We are ready Sir, we are ready for any progressive things and also those things which we were following. In the same way, we are welcoming these things. At the same time the beneficiaries who have been selected, should be given the scholarship in time. That is the main thing. An already adopted policy is there. You have to implement that, you have to give arrears and also fresh sanctioning of the new thing. That is the important thing.

శ్రీ పెడ్డి రాకేష్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవనీయ అక్బరుద్దీన్ ఓవైసీ గారు చేసిన సజెషన్స్, కరెక్షన్స్ చేసిన దాంట్లో మంత్రులకు మంచి విషయం ఉంది. ఈ యొక్క విషయంలోనే కాదు మేడలు, లగ్జరీ కార్లు , ఐదు బెకులు ఉన్న వారికి కూడా విదేశాలకు వెళ్లడానికి రూ. 20 లక్షల లోన్ ఇచ్చారు. అందులో ఉన్న వాడు పేదవాడిగా క్లేర్ చేసుకుంటే పేద వాళ్లకు అన్యాయం జరుగుతుంది. అధ్యక్షా ఈ పదం సభలో ఉన్నవారందరూ వినాలి. అక్బరుద్దీన్ గారు ఒకమాట అన్నారు. ఎవరెవరెతే అన్నరులో అన్ని స్కీమ్‌లలో గత ప్రభుత్వం కావచ్చు, ఉన్న ప్రభుత్వం కావచ్చు రాబోయే ప్రభుత్వం కావచ్చు, ఇది ఈ అసెంబ్లీ నోట్ చేసుకోవాలి. ఇది అందరూ ఆలోచించాల్సిన విషయం. ఇప్పటికి ఇంకా 21లక్షల మందికి ఉండడానికి ఇళ్లులేవు. ఉన్న వారు పేద వారుగా డిక్లేర్ చేసుకోవడం వల్ల ఈ సమస్య. దయచేసి సీనియర్ నాయకులు , గౌరవ సీతక్కగారు కూడా వినాలి.

ఎందుకుంటే నేను శాసనసభ్యునిగా చెబుతున్నాను. గతంలో మా నియోజకవర్గంలో ట్రాక్టర్లు, రేషన్‌కార్డులు, పెన్షన్లు, ఇళ్లు, అన్ని డబ్బున్న వారికిచ్చారు. ఈ పదం ఒక్కటి అందరు సభ్యులు గుర్తు ఉంచుకోండి, అందరు సహకరించండి. అఖిలపక్ష సమావేశం మీటింగ్‌లో పెట్టి ఏ పథకాలైనా నిజమైన పేద వారికి ఇవ్వాలని కోరుకుంటున్నాను.

శ్రీ కూనంనేని సాంబశివరావు :- అక్బర్ గారు చెప్పింది ప్రాక్టికల్ గా బాగుంది కానీ ఆచరణకు వచ్చేసరికి చాలా ఇబ్బందులు అవుతాయి. ఏ స్కీం ప్రారంభించినా గానీ కొన్ని నియమ, నిబంధనలు పెడుతారు వారు పేదవారై ఉండాలని చెప్పి ప్రాక్టికల్‌కు వచ్చేసరికి పేదవారు ధనవంతులు అవుతారు, ధనవంతులు పేదవారిగా చూపిస్తారు. అందువల్ల ఇప్పటికిప్పుడు స్పాంటేనియస్‌గా అనుకోకుండా ఏదైనా అఖిలపక్షంగా కూర్చొని అక్బర్ గారు చెప్పిన నియమ నిబంధనలు వంద శాతం..100% and whatever suggestions he has made, every suggestion is there in the rules but by violating the rules, some uneligible persons are getting loans and other benefits. That is there. We need a comprehensive discussion to correct that. It is better to call an All Party Meeting for that purpose. Why because, already I have been receiving several phone calls from the students who have been staying abroad. So for this kind of overseas Pensions and Scholarships which the Government has earlier promised.. అందులో ఇప్పుడు ట్రంప్ వచ్చిన తరువాత చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందులోఇక్కడఒక కారు ఉండేవాడు ఉండొచ్చు లేకపోతే మోటర్‌సెకైల్ ఉండేవారు ఉండొచ్చు కానీ వాస్తవంగా అంత చదువగలిగేశక్తి అయితే ఉండదు ఎదో బెన్‌ఫిట్ వారికి వచ్చింది వెళ్లారు కానీ వెళ్లాక అక్కడ చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందులోఎస్సీలు, ఎస్టీలు, బీసిలు అందరూ కూడా ఉన్నారు. సీరియల్ గాఆలోచన చేయాలి. How to segregate that, how to make sure that eligible persons get whatever kind of help that the Government is giving and how the eligible persons get the benefits, we should think about it very seriously. I agree with Akbar garu but at the same time we should very carefully think over the practical problems with regard to this. Anyway this discussion has started. I appeal to the Government through you... ఎవరెవరు ఉన్నారు ఎంతమంది ఉన్నారు ఓవర్సీస్‌లోరోజు ఫోన్స్ వస్తుంటాయి. నాకు కూడాఎక్కువమంది ఎస్సీలు,ఎస్టీలు, బీసిలు ఫీజులు లేని ఇక్కడి నుండి డబ్బులు అందక అక్కడ ఉండలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. దాని పైన ఈ అంశాల పైన ఓవర్సీస్ మీరే ఎక్కువ చూసేవారు. నేను మొదటిసారి ఎమ్మేలే అయినప్పుడు కొత్తగూడెం చెందినవారు ఒకరు మిస్ అయినారు. అప్పుడు మేము ఆ అంశాన్ని రిప్రజెంటేషన్ ఇస్తే మీరు కమిటీ వేశారు. ఓవర్సీస్‌లో చనిపోయినా లేకవారు ఇబ్బందులు పడ్డా వెంటనే సమస్య సాల్వ్ చేయడానికి మీ ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పాటైంది నాకు గుర్తు ఉంది. Ultimately the person who was lost, was traced because of your good efforts. అందుకని నేను మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరేదేమంటే ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లను నమ్మి ఉన్న వారెవరు నాకు తెలిసి అక్బరు గారు చెప్పినట్లు ఎవరో ఒకరిద్దరు ఉండి ఉంటారు. ఎక్కువగాఎలిజబుల్ పర్సన్స్ ఉన్నారు వారికి న్యాయం చేయడానికి ప్రయత్నం చేయాలని ఈ అంశం ఆధారంగా న్యాయం చేయాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Panel Speaker Sir, I thank all the political parties' leaders for agreeing for the corrections which are required to be done in this regard. Sir, at the same time people might again misunderstand or take it wrong that we are snatching and taking away the rights from the deserving students. No, we want the rights to be given to the rightful people and the people who are really deserving. I am standing here for protecting the rights of the poorest of the poor people and I am sure that every political party stands here to protect the rights of the poorest of the poor people first, and we and the Government will also protect the rights of the poor students. We will not take away the rights of the poor students. This doesn't mean that the overseas scholarships will come down. This means that more deserving, needy and poor students will get the benefits of going abroad and studying and

more poor, needy and the real deserving students will get the MTF and RTF.

2.00 మ. Sir, let me come on record and say that yes, there are many things which I criticized, but in the last ten years, a wonderful work has been done by the BRS Government where the Muslim minority population as per the latest Caste Survey is less than 50 lakhs but only the MTF, RTF and Overseas Scholarships... I am talking only about the scholarships. Sir, about 27 lakh Muslim students were benefitted Sir. It is a wonderful work which has been done by the BRS then. I am not denying that, but there are some corrections which are required Sir and I thank all the political parties for agreeing to it. Once again, I would like to say about the Media people that they misunderstand our saying many times. We are not standing here and speaking about snatching the rights of the poor but speaking about giving the rights to them. Kindly ensure this Sir. This is very important Sir.

Sir, with regard to the issues of the Minorities, firstly before going into that, for the Diet charges the allocation has been increased to Rs. 40 crore compared to 2024-25 which amount is not sufficient Sir. Sir, with regard to the TGMREIS, 7 months rent is pending to be paid to the owners of the Minorities Residential School buildings. I hope that the Government would pay the said rent to the owners of the buildings who are facing much trouble. Sir, the Department is also paying almost Rs.7 crore towards rents of these buildings and about Rs.49 crore rents are due to be paid to the owners. Sir, when I talk about the Minorities, in my speech on the Motion of Thanks on Address by the Governor and I had also mentioned in my speech on the General Discussion on the Budget for 2025-26 about the Minorities, when I had initiated, I said: "I rise to speak on these Demands not knowing whether I will get a reply and not knowing whether I will get a chance for the clarification." Sir, in my speech on the Motion of Thanks on Address by the Governor, I had also spoken about the Red Hills fire incident. My learned friend, Nampally MLA is here Sir. In this House, the Finance Minister saheb had promised to pay compensation to the family members of all the victims of that fire incident. Sir what is this sanctity of this House? If an announcement and a promise is made in this House, if that is also not fulfilled, where shall we go Sir? Sir, it is very important. Sir, you kindly fulfil this promise.

Again Sir, while going further ahead, with regard to the Central scheme MSDP, now PMJVK, the share of the Central Government and the State Government is in the ratio of 60:40. The Government of India has sanctioned an amount of Rs.1,170.33 crore. The Central share is Rs.712.81 crore and State share is Rs.457 crore Sir. For the amount which has been received from the Central Government for Minorities Residential Schools, the State Government has withheld Rs.160 crore in its treasury and has spent it somewhere else. I would like to say that the Central Government has released the amount for the Minorities Residential Schools and the said amount has been credited into our account. You kindly give the share of the Minorities Residential Schools to the Minorities, the share of the BC Residential Schools to the BCs and the share of the SC Residential Schools to the SCs. But what is happening here is that the State Government is not releasing the same. First of all, the Government of India is not releasing us the entire amount. But whatever it is releasing to us, we are being deprived of our rights. But if you withhold the amount from that also, how can justice be done? Sir, if you release the money, construction of 30 Minorities Residential Schools will be completed. Construction has stopped. If they get Rs.60 crore, Minorities Residential Schools will be completed.

Sir, we are talking about Integrated Educational Campus and giving of Rs.200 crore. A poet has rightly said: "*Aah ko chaahie ek umr asar hote tak, kaon jeeta hae teri zulf ke sar*

hote tak." (A sign requires a lifetime to have an impact. Who lives until the moment your tresses are untied?) It is not known as to when that Rs.200 crore will be received and when the construction of the building will be completed. Sir, you kindly release this Rs.60 crore, we will salute you 200 times for Rs.200 crore, the amount which has already been received. I hope that the State Government will release the amount which has been received from the Central Government.

Sir, I would also like to say about the allocation of Rs.840 crore for the new Rajiv Yuva Vikasam scheme to the Minorities Finance Corporation for implementation in 2025-26. Sir, I may point out that for the Rajiv Yuva Vikasam scheme, the allocations for SCs, STs, BCs, Minorities and EBCs are made by the respective Departments. However, the Minorities Finance Corporation faces severe shortage of staff as most of the senior staff is retiring. Sir, this scheme also cannot be implemented successfully due to shortage of staff. Sir, I had spoken about this Rajiv Yuva Vikasam scheme, but no reply has been given. Sir, I had spoken on this and requested you to kindly do something in it. You have stated that you will select the beneficiaries in June, 2025. Okay, you may select them. It is very good. But a person who does not have a Ration Card, how should he apply Sir? And in the BRS Government's time, one individual was sanctioned a loan, cheque was issued to him and the amount was not released to him but it is now being shown that he is not eligible to apply. Sir, I was sanctioned, but I did not receive the amount. Now when I want to apply in this scheme, I am being shown as 'ineligible'. People are not having Ration Cards. So, how will the work be done? Sir, these are the corrections which are required to be done. Sir, everybody always talks about the six guarantees. Yes, I also spoke about the six guarantees Sir, and I will be speaking about the six guarantees till the time the Government fulfils all those promises. 420 promises were made and 360 promises are to be fulfilled every day. We will constantly pursue with the Government till the time the promises are fulfilled, and after 5 years, the people will decide accordingly. But you kindly do justice in these things. Works will be done at the time of their execution. It has been such that if you want to come to power you have to make all promises, promises and promises! We would give this also and that also and we would do this also and that also by getting funds from various sources.

Sir, just for a lighter moment, a lighter moment, nobody should feel very bad about it. Earlier, I had told a story in the Assembly with regard to pleasing of the ears. Now, I would like to tell another story. There were two very big *phekus* (persons always telling lies) as it is said in our Deccani language in Hyderabad. Both of them became very famous for telling lies. One day, both of them met at some place and thought as to how to tell lies to each other. Hon'ble Panel Speaker, the first *pheku* started saying that we have a very vast extent of ancestral land that when we start sowing seeds from one corner of our field to the other and when we come back at the starting point, the yield or the crop gets ready. The second *pheku* said that we have an ancestral lengthy bamboo through which we can shift the stars in the sky from one place to another. On hearing this, the first *pheku* enquired as to where do they keep the said lengthy bamboo. Replying to the same, the second *pheku* said: "In your father's field".

Hon'ble Panel Speaker Sir, I would like to tell that we need the works to be done by the Government instead of just making promises. The Government promises many things such as giving of gold, employment, free bus travel etc. Sir, if everything is given to the people, what will be left in the Government Treasury?

2.10 మ. Sir, I was just telling a story, nobody should feel offended as it was only for a lighter moment. I never wanted to target anybody. But I am standing here to say that I neither have such a vast extent of land nor such a lengthy bamboo. On the one side, there is the vast extent of land and on the other side there is a lengthy

bamboo and I am stuck up in the middle. I would only like to tell you to please do our works.

I would also like to tell about the welfare of the Minorities. I have always been demanding the same. Everybody is just making the promises. Sir, about the Study Centres, I have requested that every Minority dominated District should have a Study Centre. Sir, we have only one Study Centre in Nizam College. When I was reading in the Demands, it is mentioned that one more Study Centre has been approved in Nizamabad. There should also be one Study Centre in Karimnagar, Nalgonda, Khammam and in all the Districts. If we do not have a place, we have many Minorities Residential Schools and Colleges. There we can start a Study Centre for the students where we can give a training for NEET, Eamcet, Lawcet, IIT, JEE–mains etc., but it is not known as to why this is not being done. Sir, while going further ahead, I would also like to say that Rs.3,000 crore was promised for the Minorities, but what is the expenditure Sir? Not even Rs.1,500 crore has been spent. Sir, I have all the details. Sir, when we see the details of the Minorities, more than Rs.700 Crore have been spent only on TGMREIS. Sir, I had also spoken about the Haj Committee but nobody has replied for that. When the BRS Government was there, all arrangements had been made for the intending Haj pilgrims prior to their departure to the Kingdom of Saudia Arabia, but the Supplying Company has not been paid the amount of Rs.3.00 crore, as a result of which the Supplying Company man is not vacating from the Haj House. Not even the money towards supply of food has been paid till date. KCR saheb was a generous Chief Minister who had done a lot of work for the Muslims during his regime. In the month of Ramzan, saries and clothes used to be given, but now, Muslims are not getting anything in the month of Ramzan. Now, there is only one Iftar Party by the Chief Minister wherein Muslims are invited. What is required is that the funds that are due may kindly be paid. All the things are there such as Study Centre, Assistance to CEDM, Haj Committee, Iftar Party etc. including Computer Centres of Urdu Academy. Computer Operators were appointed for the Computer Centres of Urdu Academy. Even today, they are working there for a salary of only Rs.5,000/- per month. Sir, who will work for a salary of Rs.5,000/- today? The BRS Government wanted to actually remove them because the Computer Centres were not operational and were not functional. So, on the demand of AIMIM party, which said: "Do not take them out, at least take them in the Minorities Welfare Department", they were not removed. When they have been appointed, they should be given a good salary. Sir, we have been seeing that injustice is being done to the Minorities. With regard to the Training & Employment under Minorities Finance Corporation, the target is 0.8%. Scholarship to minorities, MTF is 37% and RTF is 31%, Own your Cab scheme 10%. Now, you have stated about giving sewing machines. To whom and when are you giving the sewing machines? This is now known to us. And if we have to see the Coaching for Telangana students, it is in a very bad state. Sir, I will take some time. Panel Speaker Sir, as there are many Demands, I request you to kindly give me some time. Sir, allow us to speak. We do not get any reply for our demands. I have also to go to the Demands for Municipal Administration & Urban Development. Sir, I have been repeatedly speaking about the building beside the Haj House and demanding that the construction of the said building should be completed and all offices under the control of the Minorities Welfare Department may be shifted there, but till now nothing has happened. Recently, in Nizamabad, an incident took place where a Muslim Government employee observing fasting in the month of Ramzan was beaten up. What was his sin? He was taking official papers in a saffron coloured cloth. Sir, we do not like the hatred. We do not want the division. We intend that there should be love and *Ganga Jamuni Tehzeeb* here. Hindus should love the Muslims, but today people are being divided on the basis of hatred. Sir, regarding the Alair encounter, we had seen how

Muslim youth were killed in police custody. Even today, their family members are waiting for justice to be done to them and are hoping that punishment would be given to the accused police personnel who had killed their dear ones in police custody. But nothing has happened till today. Sir, with regard to the protection of Waqf properties, on our demand, CB CID Enquiry was ordered. What is the report of CB CID? What is happening Sir? Nothing is happening. A Committee was also constituted to enquire into the Alair police encounter issue. That report is also required to be brought before us and tabled here Sir. After the Congress coming to power, 2-3 Masjids have been attacked. One Masjid was demolished at Shamshabad. We are standing with you only because we do not intend the communal forces to get courage to move ahead. We are standing with you to stop the feet of the communal forces moving ahead. We are standing with you to protect the Constitution and Secularism. But if you do not do the works, and do not pay attention to the issues of Muslims, nothing will be done. The Report of the Second Survey of the Waqf properties came, but the same has not been implemented till date. I hope that Gazette Notification would be issued for the Second Survey of Waqf properties. Sir, an amount of Rs.361 Crore is due to the Waqf Board from the Government towards the road widening. Waqf lands were acquired by the Government for the purpose of road widening. I hope that the Government would pay the amount of Rs.361 Crores to the Waqf Board. Sir, I have repeatedly said and today also, I would like to say that you have made a promise in the Minorities Declaration to provide Rs. 1,000 crore subsidized loan annually to the jobless Minority youth. Sir, you have also started Rajiv Yuva Vikasam scheme. I hope that you would successfully implement the scheme. You have made several promises such as Minorities Sub-Plan etc. I would like to demand you to kindly fulfil the promises. You have promised to raise the honorarium for the Imams and Muazzins from Rs.5,000/- to Rs.12,000/-. I would like to know as to when you would raise this amount? And also about the Shadi Mubarak scheme for Muslims and the Kalyana Lakshmi scheme for SCs, STs, BCs and EBCs, payments are made from the budgetary grants of the respective Departments of these communities. The Congress manifesto has promised to provide Rs.1 Lakh and 10 Grams of Gold as Indiramma Gift to Hindu Girls and Rs.1.6 lakh to Minority Girls at the time of their marriage. I would like to know as to when the assistance will be raised under the Shadi Mubarak and the provision of one Tola of Gold will be taken up under the Kalyana Laxmi scheme.

Sir, coming to Panchayat Raj, all the Rural and Urban Local Bodies except the GHMC and a few Municipal Corporations and Municipalities are functioning under Special Officers as the term of their Elected Bodies has expired. I urge the Government to announce the schedule before the conduct of the elections to Gram Panchayats, MPTCs, ZPTCs, Municipalities and Municipal Corporations in the State without further delay.

When we talk about the pension Sir, I am forgetting one most important thing. Three years ago, covid had struck us, the entire world came to a stand still on account of covid and many people lost their lives.

2.20 మ. Sir, you have given the pension. I have been demanding this since a long time. I want to make the same demand to the Congress Government. Sir, in Covid, many of the health staff viz. Doctors, Nurses etc., lost their lives while treating the Covid patients. The State Government has not given even a single rupee to all those Doctors, Nurses, Technicians and other health staff etc., who were part of the Covid force which was treating the Covid patients. Sir, not only this, when I talk about the Aasara Pensions, many children have lost their parents in Covid. Panel Speaker Sir, through you I would appeal to the Government and demand to give some pension to the children whose father or mother had died due to Covid during that period. You kindly establish some centres for them and help them. There are many such children who have lost their parents in Covid Sir. Similar is the case of many Doctors etc.

Sir, there was one Muslim lady Doctor who lost her life while treating the Covid patients in Gandhi Hospital. She lost her life. Not even a single paisa was given by the Government to the kin of that Muslim lady Doctor who lost her life.

Sir, it is moreover so sad that one Hospital was converted for the Covid treatment but Covid was not treated under Aarogyasri. If Covid would have been included under Aarogyasri, certainly many of the lives would have been saved and many of the households would have been saved from destruction, but even after our repeated requests, Covid was not included under Aarogyasri. We have done several mistakes. I hope that these mistakes would not recur in future.

Sir, among the major schemes implemented by the Rural Development Department are Aasara, now renamed as Cheyutha Pension. Besides financial assistance to women, Self-help and Dwacra groups etc., the Congress has promised to enhance the monthly pension to Rs. 4,000/- for the senior citizens, widows, single women, beedi workers, toddy tappers, weavers and aids, filaria and kidney patients and Rs.6,000/- to the disabled persons. Currently these pensions are paid on the existing rates only and lakhs of fresh applications are yet to be processed and sanctioned.

Sir, many of the fresh applicants intend to apply for the same. The case of the Pensions is similar to that of the Ration Cards. Through you, I would like to appeal to the Government to kindly release the Pensions. Many deserving people are not getting the pension Sir. I would like to say that there are a few corrections which are needed to be done in the pensions also. We need to see whether the beneficiaries are the real, eligible and true beneficiaries or not. Because what is happening is that the real and true beneficiaries are not getting the benefits. The Outcome Budget for the year 2025-26 also points out the rate of pension of Rs. 2,016/- per pensioner per month in respect of all categories of pensioners and Rs. 4,016/- per pensioner per month for a disabled person under the scheme. This means that the pension amount under Cheyutha will not be enhanced in the next financial year also. It appears that this will not be done in the next financial year too.

Sir, I would like the Rural Development Minister, Seethakka Madam to clarify on these pensions.

Sir, the Telangana Government has targeted to empower one crore women and make them entrepreneurs under Indira Mahila Shakti Scheme and arrange for them an assistance of Rs. 1 lakh crore through banks over a five year period. I would like the Minister sahiba to provide details on the disbursement of interest free loans of Rs.21,632 crore to the beneficiaries after the scheme was launched earlier this month. Sir, you have launched the scheme and brought forward the cheque for Rs.21,632 crores. Sir, I am not that learned to understand what exactly did that cheque meant. Have we cleared Rs. 21,000 crore?

SMT. DANSARI ANASUYA SEETHAKKA (Without mike):- Yes, we have cleared it.

SRI AKBARUDDIN OWAISI:- Okay Madam. Thank you. I was thinking that you would do this in future.

Sir, Indiramma Aathmeeya Bharosa scheme has also been assigned to the Rural Development Department for implementation. Under the scheme financial assistance of Rs. 12,000/- per annum will be released in two spells of Rs. 6000/- to landless agricultural labourers. However, an allocation of Rs. 413.52 crore has been made for this scheme in the next year's budget and the amount will cover only 3,44,600 households. Apparently, the scheme is being restricted to households of landless labourers who secured only 20% wages under MNREGA programme in 2023-24. I request the Minister sahiba to clarify on this also.

Sir, finally, I am coming to Municipal Administration & Urban Development. In the Budget Speech, the Finance Minister saheb talks about the Mega Master Plan, 2050 to achieve widespread industrial growth across Telangana

by 2050. The core objective of this policy is to decentralise industrial development by showing that Hyderabad is not the sole hub of industrial progress but that all regions of the State experience balance in substantial growth. However, the recent decision of the Government to expand the urban spread outside GHMC under the Outer Ring Road limits, 2,053 sq. kilometres and extend the boundaries of the Hyderabad Metropolitan Authority to propose Regional Ring Road, 10,417 kilometres excluding the 765 kilometres under the purpose of Future City Development Authority seems to be countered at the Mega Master Plan. The Government claims that these changes have been effected in view of the rapid growth of the development of the areas beyond GHMC up to ORR and between ORR. In the recent times Ministers have hinted that the GHMC will expand up to ORR. Media reports quoting official sources have even claimed that the GHMC will be extended to beyond ORR and even up to boundaries of RRR.

MR. PANEL SPEAKER:- Akbar saheb, you have already taken 90 minutes. Please conclude.

SRI AKBARUDDIN OWAISI:- Sir, this is very important. How can we cover all the Demands in such a short time? Sir, I need 15 minutes. I request you to please give me 15 minutes. Once again I say that I am speaking about all these issues without knowing whether I will get a reply or not and without knowing whether I will be getting an opportunity for clarification or not, I do not know. Sir, some Ministers have also claimed that the Government is contemplating to form three or four Corporations by splitting the GHMC and adding the adjoining Municipalities and Corporations near the ORR into the new Municipal Corporations. I would like the Hon'ble Chief Minister saheb to clarify on this issue Sir. I would also request the Government to take the opposition parties into confidence and call an All Party Meeting to discuss important proposals such as Master Plan 2050. Budgetary demand for Municipal Administration & Urban Development for the next financial year is Rs. 16,437 crore. However, I may point out a word of caution here that in the current financial year, the release and expenditure under the budgetary allocation for GHMC, Hyderabad Metropolitan Water Supply & Sewerage Board, HMDA and HMR have shown a huge shortfall. Sir, when I talk about the Municipalities, again it is the same. The allocation for GHMC for H-CITI Scheme (Hyderabad City Innovation & Transformative Infrastructure) in 2024-25 is Rs. 2,654 crore, but the actual expenditure during the year as shown in the Outcome Budget is zero. So, I would like to understand this. Sir, here it is zero. Sir, again you would say that I am taking more time. Hence, I am not reading this but only showing it to you.

Sir, Hyderabad Metropolitan Water Supply & Sewerage Board is allocated Rs. 3,385 crore in the current year but the expenditure is only Rs. 1,222 crore. You can see this at page No. 99. Hyderabad Metro Rail is allocated Rs.1,150 crore but the actual expenditure is Rs. 750 crore which is at page No. 100. Sir, I am speaking as per this Book. The figures are not matching at all. You say one thing, but the allocations are different from it. You are saying that the allocation for Hyderabad Metropolitan Water Supply & Sewerage Board is Rs.3,385 crore. Out of that you have given it only Rs.1,222 crore. For Hyderabad Metro Rail the allocation is Rs.1,150 crore but the actual expenditure is only Rs. 750 crore.

Now coming to metro connectivity in the Old City of Hyderabad. An allocation of Rs. 500 crore has been given and surprisingly, the expenditure is shown as Rs. 500 crore only. It is said that the work has been done.

However, expenditure on airport metro connectivity is zero, compared to an allocation of Rs. 100 crore. Sir, I am not saying this from my own. Again it is there at page No.100. Similarly, the allocation for MMTS is Rs. 50 crore, but the expenditure is zero. See page No.100. Sir, you go on making announcements but the same is not reflecting here. So, how is this Sir?

Going further ahead Sir, for HMDA as against the allocation of Rs.710 crore, the expenditure is only Rs. 121 crore.

2.30 మ. That is also there at Page No.100. I would like to know the reason for this huge shortfall in the expenditure compared to the huge Budgetary allocation for GHMC, HMDA, HMWS&SB and Hyderabad Metro Rail. When I talk about HMWS&SB, we have spoken about the Summer Contingency Plan. Every year we used to speak about it. There used to be a Summer Contingency Plan for GHMC area. Sir, today this Summer Contingency Plan is not there. I want to know about this Sir. We had much rainfall, there were floods, gates of the Srisailam Dam were kept open and water was there in the Godavari river. As there was much of water, the gates were kept open till two months and flood waters were released. But today, there is no drinking water in the city. Today, farmers are facing inconvenience due to shortage of water in the villages. Cultivation of the farmers is being damaged. So the question which arises is that why is there shortage of water today. It is very sad Sir. We are saying that they are not maintaining the levels. There are many un-served areas in Hyderabad city and these un-served areas are not even served with tankers. No Summer Contingency Plan is there. We have Osman Sagar, Himayat Sagar, Singur, Godavari etc. Sir, one thing, again I would say that correction is required in the decision of supplying the water free. I do not know why the BRS Government took this decision. There might have been some reason for taking this decision of supplying the water free. There are expensive apartments costing Rs.5-20 crore and they get the free water. Sir, kindly give free water to the poor people. Why are you giving free water to these affluent persons? There are huge apartments in Hi-Tech City, Gachibowli etc., which are being supplied free water. This might have probably been to lift the real estate business. I do not know the real fact about it. I would certainly say that correction is required to be done therein. I would also like to say that the real estate in Hyderabad has finished. There is nothing there in the market. Thanks to the demolition of the houses under the Musi River Project or the HYDRAA etc., but real estate has totally collapsed. I do not know how you are going to rescue this collapsed real estate. Many people are dependent on that. GHMC is facing severe resource crunch and is unable to complete the ongoing works including construction of flyovers, road widening works, sky ways, foot over bridges, model markets etc. Sir, only a few model markets were constructed while the rest of them were stopped midway. Sanctions were given by the GHMC for Shadi Khanas for the purpose of performing marriages of poor people at Chandrayangutta and elsewhere in the city, but construction of the same is not being done. Similarly, sanctions for Kalyana Mandapams were given, but the construction of same is also not being done. Sanctions for markets have also been given, but the works are not being done. Sir, I have spoken about the Charminar Pedestrianization Project. It is not known as to when it will be completed. It is also not known as to when the works pertaining to Mandi Mir Alam, Murghi Chowk, Patthargatti Road and Bridges for Hawkers at Nayapul will be taken up. We are waiting for the same. Sir, we have been repeatedly speaking about the developmental works to be taken up in the Old City of Hyderabad. But, what is happening today Sir? There is a Hawkers' Policy. The Hon'ble Supreme Court has given its judgment on Hawkers Policy. Sir, you are removing all the hawkers in the city and snatching their livelihood. Sir, as per a survey done during the BRS regime, there are more than 20 lakh families dependent on street vending. If you remove them, how will the work be done? When Hawkers' Policy is there, implement it. Sir, we see in the Muslim localities in the month of Ramzan, a person observing fasting is going to break his fast, the traffic police personnel, instead of regulating the traffic, are putting barricades on every crossroads and checking the Driving Licences etc. Let a person observing the fast break his fast. Photographs are being taken and the people observing fasting are

being troubled. Sir, is this right? Is it good? Will you get a good name due to this? If something is required to be done, the Traffic Police should check the people who drive the vehicles without a licence. I am talking about the children aged about 12-14 years who are driving bikes. Today, the police do not catch hold of these children. We should catch hold of these youngsters and their parents. But this is not being done.

Sir, I would like to say that developmental works such as Patthargatti Pedestrianization, restoration of Sardar Mahal, Murghi Chowk etc. have been given to Quli Qutub Shah Urban Development Authority (QQSUDA). It is not known as to when the works will be completed. The budget of QQSUDA is only Rs. 63.38 Crores which is not enough even to pay the salaries. So, how would these works be completed Sir?

I would also like to know the status of old city Metro Rail connectivity from MGBS to Chandrayangutta covering 7.5 km. stretch which is estimated to Rs.2,741 crore. I would also like to know when the old city connectivity will be completed and Metro Rail will start. Hon'ble Chief Minister saheb has said: "Akbar saheb, before the completion of our five years, we will travel in the Metro Rail from MGBS to Chandrayangutta." I hope that the work will be done.

One more important thing is about the hike in property tax which really worries me. In my last year's speech, when the issue was raised on geo-mapping for property tax assessment, I had told: "Please don't do geo-mapping". This work has not been done in the Old City of Hyderabad but works such as geo-mapping, tagging etc. have been done in the new city of Hyderabad. They have said that there will not be any new taxes. But the fact is that, if one house used to get a property tax of Rs. 600, the same house is now getting Rs. 6,000 property tax. They are also demanding the arrears to be paid. On the one hand, you say that you will not enhance the taxes, but on the other hand you are enhancing the taxes and issuing Notices accordingly. You are causing inconvenience to the people without taking up any developmental works. The survey using drone technology and detailed field survey was taken up initially in some areas and later extended to other areas. I had expressed my apprehensions then itself and now the same is happening in Toli Chowki area where taxes have been increased at the rate of 300-400%.

Sir, now coming to HYDRAA, I may recall that when Dy.Chief Minister saheb had announced the formation of high sounded HYDRAA - Hyderabad Disaster Relief and Asset Protection Agency, I had expressed my misgivings as it reminded the EVDM – Enforcement, Vigilance and Disaster Management Wing that functions under GHMC. Though there is no provision for EVDM Wing in GHMC Act, this Wing functions as an independent department wing headed by an IPS Officer with a separate office, vehicles and personnel. The EVDM had played havoc in GHMC area for several years. Now HYDRAA is created as a super agency with its Governing Body chaired by the Hon'ble Chief Minister saheb. Its jurisdiction is spread over the urban core region comprising of GHMC and other areas of Hyderabad, Ranga Reddy, Medchal, Malkajgiri and Sangareddy up to ORR. I had warned that this agency would prove counter-productive for the Government if it is assigned sweeping powers with regard to penal and regulatory powers and authority vested in its jurisdiction.

I would like to say that HYDRAA is also one of the major reasons for the collapse of real estate in Hyderabad and in the State of Telangana. Real estate has collapsed Sir. There are no buyers. We are saying that we are getting investment. But, I don't understand why the Government is not acting on this and why it is not trying to revive this.

Sir, I know that our IT Minister saheb is a very learned person. Sir, there are forest areas at Gachibowli and elsewhere. You are speaking about selling 400 acres of such land. See the social media how the youngsters are opposing

that move. They do not want those two lakes to disappear from there. They do not want the beautiful rocks to disappear. They do not want a concrete jungle to come over there. They want that land to be protected. Kindly look into that. It is very important. We have one park over there.

SRI D.SRIDHAR BABU:- Sir, Government is also seriously interested in safeguarding the Hyderabad Central University land. Reacting to the Hon'ble Member, the lone member, who is well versed with the facts, Mr. Akbaruddin Owaisi saheb, I would like to mention one or two points in terms of HYDRAA also before moving on to the Hyderabad Central University land.

Sir, we have to look at the perception which has been created by our Opposition parties. Why HYDRAA has been created? What is the purpose and objective of the HYDRAA? Contrary to the perception created by the vested interests through social media, I would like to mention on record that there is huge response in terms of Prajavani and in terms of public grievances received by the organization named HYDRAA.

2.40 మ. I would like to mention. I would like to come on record that 9,078 complaints have been received. The petitions have come especially from the poorest of the poor people and the lower middle class people. I would like to mention this. Out of 9,078 complaints or petitions which were received by the HYDRAA, 7,249 complaints were attended and disposed of. Just see the happiness in the poor people and the lower middle class people when they got the justice. Sir, early morning if you see at 6:00 AM in the HYDRAA Office, there are hundreds and thousands of the people waiting for the justice for all these years. I am not blaming this Government or that Government, over a period of three to four decades or five decades, because of some incompetency or non compliance of the rules and procedures, many people with vested interests have occupied the public spaces, and this has led to the creation of HYDRAA. Sir, you have to appreciate that there is no relation between the action of HYDRAA in comparison to what you are saying about the real estate collapse. The real estate is at a slump. Sir, I would like to mention while giving the answer that real estate is a slump everywhere in Mumbai, in Karnataka, in Bangalore, in Delhi, in Pune etc. I will definitely give you the statistics of all those cities over a period of one year. I will mention it here Sir.

The second thing is that while coming down to Hyderabad Central University land Sir, we have never touched an inch of that land. We have also a very big concern because I hail from that University and in fact our Deputy Chief Minister also hails from that University. We have utmost responsibility to safeguard that land. We have been very clear to the University officials also. In recent times the Vice Chancellor and the Registrar of the University have visited us and they have also told that the land doesn't belong to them. With regard to the concern of the 2 lakes and the rocks which the youngsters have been trying to put it, and we also know that somebody is behind that to really evoke that sort of responses. Specially the people, you know, they do it from Delhi Sir that they pretend that they are doing it from here. I would like to assure from the Floor of this Assembly to our Hon'ble Member, Akbaruddin Owaisi saheb and all the Hon'ble Members that we will never be touching the two lakes and also the rocks which are the part and parcel of the HCU and we do not want to claim a single inch of land from HCU. I would like to give the assurance on behalf of our Chief Minister too.

MR. SPEAKER:- Akbar saheb, it has been 20 minutes.

SRI AKBARUDDIN OWAISI:- Sir, last two pages, I am just finishing it. Thank you Sir. Thank you very much. Hon'ble Panel Speaker Sir, I thank the Hon'ble Minister for Legislative Affairs and the Minister for I.T., Sridhar Babu saheb for giving a clarification to the issues raised by me. Sir, in this I would certainly say that whatever are the reasons therein, I might be wrong Sir. It's not that whatever I say is perfect and right but I try to be

perfect and right in whatever research I do a little bit, but at the same time I am also a human being and I can also go wrong, and wherever I have gone wrong, I will never hesitate to accept my wrong and I will really never hesitate and I would appreciate if I am corrected for my wrongs. Hon'ble Minister for Legislative Affairs has been kind enough in correcting me, clarifying and giving replies to the issues which I have raised, but it is a fact that the real estate needs to be protected, given the confidence and also needs to be lifted. Sir, this is very important. So I hope that the Government would take the necessary steps, initiatives and measures to see that the real estate grows.

Sir, the lakes and other water bodies in HMDA area, especially in the GHMC area and peripheral Municipalities and Municipal Corporations, are not covered under Mission Kakatiya. The HMDA has been assigned the task for protection and rejuvenation of the lakes in the jurisdiction of GHMC area. GHMC has taken care of lakes in its jurisdiction and the Lakes Protection Committee, HMDA has notified as many as 2,857 water bodies, lakes and minor tanks including 23 in Hyderabad District and remaining at adjoining districts. Similarly, GHMC has notified 185 lakes in 24 Mandals in its jurisdiction. Neither the HMDA nor the GHMC are providing funds needed to take up the protection, rejuvenation and beautification of lakes and other water bodies in their jurisdiction. The Government should provide funds and personnel to the HMDA Lakes Protection Committee to perform its tasks.

Sir, in my constituency, Chandrayangutta, there are 3-4 lakes out of which one lake was taken up for development, but that has also not been completed. Through you, I would like to demand that the same may be completed. Mir Alam Tank was also taken up for beautification. Through you, I would also like to demand the Government to complete it.

Sir, the most important thing which all my GHMC area City Legislators would really agree is that the street lights are not being maintained in GHMC areas on account of non-payment of the money to the Contractors who are maintaining the street lights. They are facing a lot of inconvenience and are unable to pay the school fees of their children. Sir, I request you to kindly address this issue which I have been mentioning.

Sir, the second major issue is about the Garbage Dumping. It was promised to make the city Bin Free. Bins were removed due to which the people are dumping garbage on the roads and the garbage is not being lifted. We have also spoken about the work of Ganga Nagar Nala at Yakutpura which has not been done till today.

Hon'ble Panel Speaker Sir, we had several meetings. Earlier also I have discussed about this important issue. The GHMC has to give an NOC for establishment of a hundred bedded hospital at Yakutpura, but till now it has not given it.

Sir, the Water Works Department has to give an NOC for establishment of a hundred bedded hospital at Bandlaguda. This also has not been given till now. So, I don't know why they don't do it.

Sir, with regard to the record investment in Telangana, I congratulate the CM saheb for mobilising the investment of Rs.1,92,900 Crore from World Economic Forum Summit at Davos in 2024 and 2025 as well as from the United States, South Korea and Singapore. I also congratulate my learned friend, Sridhar Babu saheb for getting such a huge investment. At the same time Sir, I would like to know how many investment agreements have been implemented so far. Sir, the Congress Government's pet project seems to be net zero Future City. The Future City will also house specialised zones such as AICT, Pharma Hub, Sports City, Clean Energy Innovation Zone etc. I would like the Government to share all the details with the opposition parties on the major proposals such as Future City. Sir, IT Tower was brought in at Malakpet. I would like to demand for expediting

it. We had also demanded for an IT Tower at Maheshwaram, but that also has not been done. We had also demanded for providing of benefit to the Minorities under TS-Prime on the lines of TS Pride. We had also demanded for a Centre for incubators and startups in the Old City of Hyderabad, but that also has not been done.

Sir, I may recall that soon after the formation of Telangana State in 2014 the Government announced Industrial Incentive Scheme T-Idea for the general category of entrepreneurs and TS-Pride (Telangana State Programme for Rapid Incubation of Dalit Entrepreneurs). Responding to the demand of AIMIM, the then Chief Ministr, KCR saheb had announced TS-Prime (Telangana State Programme for Rapid Incubation of Minority Entrepreneurs). However, till now even after 11 years this scheme has remained a non-starter. I would request the Government to implement this scheme by fixing targets and conducting campaigns for identification of potential entrepreneurs among Minorities in the next Financial Year.

T-HUB and V-HUB for Southern Hyderabad: The State has set up T-HUB and V-HUB for promoting the young entrepreneurs and the women entrepreneurs. I would request the IT Minister, Sridhar Babu saheb to sanction T-HUB and V-HUB units in southern part of Hyderabad adjoining the Old City. Sir, on the representation of AIMIM, the previous Government had sanctioned an IT Tower with an estimated outlay of Rs.1,030 Crore in Public Private Partnership on 10 acres of land at Malakpet. Sir, I request the IT Minister to take steps to expedite the work of this IT Tower.

Women, Child and Disabled Welfare: I have spoken about it. Sir, I thank the Hon'ble Panel Speaker for giving me this opportunity. Lastly Sir, I would like to mention about an important issue. In Hyderabad, we have many flyovers but they are not being checked. Many flyovers have become weak due to non-maintenance of the same and we do not know when they will fall down, like what is happening in Bihar where bridges are falling down. For God's sake, such incidents should not happen in Hyderabad. Sir, lastly I request you to please give necessary instructions that all the flyovers should be checked and the funds required for their maintenance should be released. There is the issue of shortage of drinking water. Strike of the Electricity Department's staff is going on. I hope that all the promises made to the SCs, STs, BC and Minorities in the Congress manifesto, would be fulfilled. I also hope that the trust put by the SCs, STs, BC and minorities in this Government will not be broken and justice will be done not only to the Muslims but to all the communities.

I thank you very much for giving me this opportunity Sir. Thank you very much Sir.

2.50 మ. **మిస్టర్ స్పీకర్**:- 15 మినిట్స్ జీరో అవర్ మెన్షన్స్ తీసుకుంటాను. దయచేసి సూటిగా, స్పష్టంగా ఒక్క ప్రశ్నకు పరిమితమై అడగవలసిందిగా కోరుతున్నాను. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు..,

(ఈ సందర్భంగా శ్రీ కూనంనేని సాంబశివరావుగారు.. పరిశ్రమల పద్దు మీద మాట్లాడడానికి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు)

శ్రీ కూనంనేని సాంబశివరావు (కొత్తగూడెం) :- ధన్యవాదాలు అధ్యక్షా. ముందుగా పరిశ్రమలకు సంబంధించిన అంశాల విషయానికి వస్తే, హెదరాబాదు నగరం మీదనే ఎక్కువ శ్రద్ధ పెడుతున్నందున తెలంగాణ రాష్ట్రానికి ఒక స్పష్టమైన ఇండస్ట్రియల్ పాలసీని ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే ఖనిజాలు, పంటల ఆధారంగా ఏర్పాటు చేసే ఎంఎస్ఎంఈ ల్లాంటి చిన్న చిన్న దేశీయ పరిశ్రమలను ఏర్పాటు చేసుకునే అవకాశమున్నందున దానిపై అధ్యయనం చేయాలని, లేకపోతే చాలా ప్రాంతాలలో ఆ వనరులన్ని వృధా అవుతున్నాయని మీద్వారా ప్రభుత్వాన్ని, పెద్దలు శ్రీధర్ బాబు గారికి అప్పీలు చేస్తున్నాను.

మా జిల్లాలో granites, garments, quartz, coal, copper and everything is available. దొరకనటువంటి

వనరులుండవు. వీటిని బేస్ చేసుకొని in the case of industries, I think our Kothagudem district will come next to Hyderabad. Genco is also available. కానీ దానిపైన కోల్ మైన్స్ ఒక్కొక్కటి deplete అయిపోతున్నాయి. I think they are all part of Industrial sector including coal and other things. రావలసిన వాటి మీద శ్రద్ధ పెట్టాలని వారిని కోరుతున్నాను. మా దగ్గర National Mineral Development Corporation (NMDC) ఉంటుంది. ఎన్ఎమ్డిసీ అంటే Earlier it was called as Sponge Iron India Limited. Sponge Iron India Limited was a unit sector. Earlier it was the only one in the entire Asian countries. ఎకరాల నుండి 500 ఎకరాల వరకు స్పాంజ్ ఐరన్ ఉంటుంది. దీని విషయంలో కొట్టుమిట్టాడుతున్న విషయాన్ని గౌరవ మంత్రిగారి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. That was taken up by the NMDC. Earlier it was Sponge Iron India Limited. వాటి మీద ఎక్కువ శ్రద్ధ పెడితే ఎక్కువ ఉపయోగాలుంటాయి. బయ్యారం గురించి మనందరికీ తెలుసు. దీనిలో ఐరన్ ఓర్ లేదా ఇతర అన్ని రకాల ఖనిజాలు చాలా ప్రసిద్ధి చెందిన ప్రాంతమది. దీనిపై చర్చలు, గొడవలు, ఆందోళనలు జరిగాయి. గత 2009-14 మధ్యకాలంలో గౌరవ రోశయ్యగారు ముఖ్యమంత్రిగా, కిరణ్ కుమార్ రెడ్డిగారు స్పీకర్‌గా ఉన్న సమయంలో 3,4 గంటలపాటు ప్రశ్నోత్తరాల సమయంలో చర్చ జరిగింది. Ultimately that issue had been referred to the Central Government. In turn the Central Government have taken a decision and also it was incorporated in the Bifurcation Act that Bayyaram should be taken as a Steel Plant. ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో రాయలసీమ స్టీల్ ప్లాంటు, తెలంగాణాకు బయ్యారం వీటి గురించి మర్చిపోయాము. That is there in the Bifurcation Act, still దీని గురించి స్టేట్ గవర్నమెంట్ అనేకమార్లు సెంట్రల్ గవర్నమెంటును అడిగినప్పుడు ఒకసారి నా దగ్గరికికేంద్ర మంత్రి బీరేందర్‌సింగ్ వచ్చి దీనికి అన్ని రకాలుగా అర్హతలున్నాయని చెప్పారు గానీ దాని గురించి పట్టించుకోలేదు. దీని గురించి రకరకాల ఆర్గ్యుమెంట్స్ చెపుతున్నారు. ఏదేమైనా మా దగ్గర ఐరన్ ఓర్ బయ్యారం దగ్గర ఉన్నదానిని ఎన్ఎమ్డీసీకి లింక్‌అప్ చేస్తారా? దీనిలో మీరు అనుకున్నంత నాణ్యత ఉందా? లేదా? జియోలాజికల్ రిపోర్ట్.., అప్పుడు అథంటిక్‌గా ఉన్న రిపోర్టును చూపించి ప్రధానంగా నాతోపాటు ముఖ్య మంత్రిగారు బయ్యారంను ఏ విధంగా చేస్తారని మాట్లాడాము. The entire property will go waste. మనకు ఉన్నటువంటి the value of some lakhs and lakhs of crores will go waste. దానిని ఏ విధంగా చేస్తారో చూడవలసిన అవసరం ఉంది.

మా దగ్గర యూనివర్సిటీ రావడానికి కావలసిన 5 వందల ఎకరాల స్థలం, ఇతర అంశాలు అన్ని మైనింగ్ కాలేజీ పేరుతో ఉన్నప్పటికీ, యూనివర్సిటీ వస్తుందనుకుంటే అది వేరే ప్లేసుకు వెళ్లింది. ప్రస్తుతం తుమ్మల గారు దీనికిసంబంధించి ఎర్త్ యూనివర్సిటీ అనే ఒక ప్రతిపాదన చేశారు. It's a good proposal, ఎర్త్ యూనివర్సిటీ అంటే it is related to all kinds of minerals because all kinds of minerals are available in Kothagudem and neighbouring areas. దానిని వెంటనే యూనివర్సిటీగా టేకప్ చేయాలని కోరుతూ, ఇండస్ట్రియల్ పాలసీ గురించి ఒకప్పుడు యూనిక్‌గా ఉన్న ఎన్ఎమ్డీసీని బాగుచేయాలని, బయ్యారంని ఏవిధంగా చేస్తారు? ఎర్త్ యూనివర్సిటీని లింక్‌అప్‌కి సంబంధించినది కాబట్టి, ఈ మూడు అంశాల మీద శ్రద్ధ పెట్టాలని కోరుతున్నాను.

నియోజకవర్గాలలో మినీ పార్కులు, ఇండస్ట్రియల్ పార్కులను అక్కడ లభ్యమయ్యే వనరులను బేస్ చేసుకొని చేయవలసిన అవసరం ఉందని మీద్వారా తెలియజేస్తున్నాను. పరిశ్రమలకు సంబంధించిన అతి ప్రధానమైన అంశం సాఫ్ట్‌వేర్ కంపెనీలలో ఎంత మంది ఉద్యోగస్తులున్నారు? వీరికి కార్మిక చట్టాలు అమలవుతాయా? వారు రోజుకు ఎన్ని గంటలు పని చేస్తారు? వారికి ఉద్యోగ విరమణ వయస్సు ఉంటుందా? పదవీ విరమణ తరువాత బెనిఫిట్స్ ఉంటాయి? చట్టబద్ధంగా ఏమన్నా సౌకర్యాలున్నాయా? ఇవన్నీ There are lot of questions for you to be answered, why because

శ్రమ దోపిడీ ఎక్కడో జరగడం లేదు మన కళ్ల ముందే జరుగుతుంది. ఆ పిల్లలు తమ యవ్వనాన్ని, శక్తిని, మేధస్సును మొత్తం కరిగించి 50 ఏండ్లకే వృద్ధులవుతున్నారు. వీరికి తల్లిదండ్రులతో సంబంధాలుండవు. భార్యాభర్తలు సంతోషంగా ఒకరోజు సినిమాకెళ్లే పరిస్థితి కానీ, పిల్లలతో సరదాగా సమయం గడిపే పరిస్థితి కానీ ఉండదు. నైట్ డ్యూటీ, డే డ్యూటీ ఏంటో తెలియకుండా పని చేస్తూ ఒక మాయ లోకంలో పని చేస్తున్నారు. వారానికి రెండు రోజులు సెలవు దినాలొచ్చినా పండుకున్నవారు లేవరు. 24 గంటలు వ్యవసాయపనులు చేసుకున్నా బాగుంటారు కానీ.., ఇది మేధో దోపిడి. On this there must be a regulation and there must be a control, so labour laws must be applied to them. అవేమి జరగడం లేదు. వీరందరికీ నడుం నొప్పులు, కాళ్ల నొప్పులు, 50 సంవత్సరాలకే ఒక్క పని కూడా చేయలేని పరిస్థితి కాబట్టి దీనిపై శ్రద్ధ పెట్టవలసిందిగా కోరుతూ, శ్రమించేది వీరు, లక్షల కోట్లు వారికి కాబట్టి, వీరికి సంబంధించిన చట్టాలు తీసుకురావాలి. మేము సాఫ్ట్‌వేర్ కంపెనీలను తప్పుపట్టడం లేదు.

3.00 సా. కానీ, మొదట్లో సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఆకర్షణగా ఉండేవి. రాను రాను సాఫ్ట్‌వేర్ అనేది, వారికున్న శ్రమను, మేధస్సును, శక్తిని, యుక్తిని అన్నింటిని కూడా దోపిడి చేయడానికి సాధనంగా తయారైందని దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటే మంచిదని తమద్వారా తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యుడు తాను వెళతానని, త్వరగా ముగించాలని సైగ చేయడం జరిగింది.)

డా. పాల్వాయి హరీష్ బాబు:- (మైక్ లేకుండా) జీరో అవర్ ఉంది.

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- వెళ్ళిపోతారా? నేను మాట్లాడాలి. ఎందుకంటే, మీరందరూ కలిసి ఎంతసేపు మాట్లాడతారో నా ఒక్కరికే అంత సమయమివ్వాలి. ఎందుకంటే, నేను ఒక్కడినే అందరి సమస్యలు మాట్లాడాలి కదా! గతంలో బీఆర్ఎస్ పార్టీ వారు ఒక్కరోజు కూడా మాట్లాడనిచ్చే వారు కాదు. తీసుకెళ్ళి బయట వేసేవాళ్ళు.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- (మైక్ లేకుండా) మీరు మిత్ర పక్షం కదా!

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- మిత్ర పక్షం ఉన్నా మీరు మాట్లాడనివ్వరు.

మిస్టర్ స్పీకర్:- సాంబశివరావు గారూ, మీరు డిస్టర్బ్ కాకండి. మీరు మాట్లాడండి.

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- అలాగే సార్. ఇది ఇండస్ట్రీస్‌కు సంబంధించింది. బీసీలకు ఆత్మగౌరవ భవనాల పేరు పెట్టడం నేను చూశాను. ఈ 3 జిల్లాల్లోనే కులానికి సంబంధించి ఉన్నాయి. అసలు బీసీ కులాలు చాలా ఉన్నాయి. యాదవులు, కురుమలు, ఆరికటికల, పెరిక, ఉప్పర, మాదిగ, కుమ్మరి, నక్కల, మేదరి, మేర, వడ్డెర, వంజరి, బట్రాజులు, ముదిరాజులు, మున్నూరుకాపులు, నాయిబ్రాహ్మణులు, గౌండ్ల, గొల్ల, యాదవ, పద్మశాలి, విశ్వబ్రాహ్మణ, గంగపుత్ర, చాకలి వంటివి అనేకం ఉన్నాయి. వీరందరికి ఆత్మగౌరవ భవనాలున్నాయి. నేను కోరుతున్నదేమంటే, వారందరూ వచ్చి ఇక్కడ ఉండరు. ఇక్కడ ఉన్నవారికి ఉపయోగపడతాయి. ప్రతి ఊరిలో కుల చైతన్యం పెరిగింది. మా కులాల వారు ఆఫీస్ పెట్టుకోవడానికి స్థలం ఇవ్వండని ఎమ్మెల్యేలను అడుగుతున్నారు. ఎలాగైనా ఇంత డబ్బులు ఖర్చు పెడుతున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఆయా కులాలకు కొంత స్థలం చూపెడితే బాగుంటుంది. బీసీలకు ఆత్మగౌరవ భవనాలు వారు ఉన్న చోటే ఇస్తే, వారికి ఆత్మ గౌరవం ఉంటుందని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా, ఇంతకు ముందే ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ గురించి అనుకున్నాము. ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ త్వరితగతిన చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా గీత కార్మికులకు సంబంధించి కొన్ని నిబంధనలున్నాయి. ఈత చెట్లు వంటి వాటికి ఇస్తున్న లబ్ధి ఇవ్వాలి. మా ప్రాంతం షెడ్యూల్డు ఏర్గాలు చెందిన ప్రాంతం. గీత కార్మికులు ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి క్రింద పడితే, వారికి ఎటువంటి బెనిఫిట్స్ ఉండవు. చెట్టు కోయడానికి కూడా వారికి హక్కు లేదని, కొన్ని గిరిజనుల మధ్య తగువులు ఏర్పడుతున్నాయి. వీరిపై దృష్టి సారించి

ట్రైబల్ ఏరియాలో ఉన్న వారికి న్యాయం జరిగే విధంగా చూడాలని కోరుతున్నాను.

అదేవిధంగా, బీసీలపై అంశం వచ్చింది కాబట్టి, ప్రధానమైన అంశం మీ దృష్టికి తీసుకురావాలి. ఈ 70, 80 ఏళ్ళ కాలంలో బీసీల గౌరవానికి ప్రతీక బొమ్మగాని ధర్మ బిక్షం గారు నల్గొండ జిల్లాలో.., అంటే భీం రెడ్డి నర్సింహా రెడ్డి గారు, చుక్కా రామయ్య గారు, దొడ్డ నర్సయ్య గారు, ఉప్పునూతల పురుషోత్తం గారు, సినిమా యాక్టర్లందరికీ ఆయన ప్రేరణగా నిలిచారు. తెలంగాణ సాయుధ పోరాటానికి కేంద్రం నల్గొండ అయితే, ఆ సాయుధ పోరాటానికి ప్రేరణ ఎవరని అంటే ధర్మ బిక్షం గారు. ఏ పార్టీలో ఉన్నా కూడా మేము వారితో తిరిగాము. సూర్యాపేట నుండి, నల్గొండ నుండి, నకిరేకల్ నుండి 2 సార్లు ఎంపీగా, 3 సార్లు ఎమ్మెల్యేగా ఈవిధంగా ఎక్కడ పోటీ చేస్తే అక్కడ గెలిచిన గొప్ప వ్యక్తి వారు. అసలు పేరు ధర్మ బిక్షం కాదు, బిక్షమే. రాజాబహదూర్ వెంకట రామిరెడ్డి అనే ఆయన రెడ్డి హాస్టల్ నడిపించిన దానిని బేస్ చేసుకొని నల్గొండలో నడిపాడు. అంశం వచ్చింది కాబట్టి, చెబుతున్నాను. సూర్యాపేట జిల్లాకు ఆయన పేరు పెట్టడమా లేదా ప్రాజెక్టు పెట్టడమా లేదా వేరే ఎక్కడైన కాలేజ్ పెడితే బాగుంటుంది. ఆయన స్కూల్స్ పెట్టి చుక్కా రామయ్య లాంటి వాళ్ళనే డెవలప్ చేశారు. అందువల్ల ఈ అంశంపై దృష్టిపెట్టాలని కోరుతున్నాను.

మున్సిపల్ రంగానికి సంబంధించి ఇది మూడవ డిమాండ్. నేను బ్రీఫ్‌గానే పూర్తి చేస్తాను. ఎల్ఆర్ఎస్‌లు, బీఆర్ఎస్‌లను సీరియస్‌గా తీసుకోకపోతే ఇబ్బంది ఏర్పడుతుంది. ఎందుకంటే, మా దగ్గర కొత్తగూడెంలో, పాల్వంచలో సింగరేణికి అప్లై చేసే 76 జీఓను టేకప్ చేయకుండా ఉంటే, ప్రభుత్వానికి ఆదాయం రాకపోగా, అక్కడ ఉండే వారికి ఇబ్బంది అవుతుంది. ఎందుకంటే వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడు 76 జీఓను తెచ్చి పెట్టారు. ఇంతవరకు దానిని అమలు చేయలేదు. మా శ్రీనివాస్ రెడ్డి గారికి చాలాసార్లు చెప్పాను. అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్ళాను. దీనిపై సీరియస్‌గా ఫోకస్ పెట్టాలని మీద్వారా కోరుతున్నాను. అలాగే ఇందులో పనిచేసే కార్మికులకు కేవలం రూ.12 వేలు మాత్రమే ఇస్తున్నారు. గతంలో ఔట్‌సోర్సింగ్ వాళ్ళు చనిపోతే కర్మకాండలకు డబ్బులు ఇచ్చేవారు. ఇప్పుడు ఆ డబ్బులు కూడా ఇవ్వడం లేదు. ఇటువంటి వాటిపై జాగ్రత్తగా ఆలోచించాలని తెలుపుతున్నాను.

హైదరాబాద్‌లో గానీ, మరెక్కడైనా గానీ స్లమ్ ఏరియాస్‌కు సంబంధించి స్పష్టమైన విధానాన్ని ప్రభుత్వం తీసుకొని, ఎన్ని స్లమ్ ఏరియాస్ ఉన్నాయో గుర్తించి స్పెషల్ ఫండ్ కేటాయిస్తే బాగుంటుంది. ఎందుకంటే అక్కడ దళితులు, పేదలు ఉంటారు. వాటికి సంబంధించి ప్రత్యేక నిధులు కేటాయించి, స్పెషల్ ఫోకస్ పెట్టి బాగుపరచాల్సిన అవసరం ఉందని తమద్వారా ప్రభుత్వానికి తెలుపుతున్నాను.

గ్రామాల్లో ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్ (ఈజీఎస్) పనులు ఉన్నాయి. పట్టణ పేదలకు మక్కా వంటివి ఉన్నాయి కానీ, ఇది అంత ఉపయోగదాయకమైనది.., కొద్దిగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు పనికి వస్తాయి. కానీ, పట్టణ పేదలకు సంబంధించి ఏ రాష్ట్రంలో లేదు. ఏదో ఒక పద్ధతిలో బహుశా వారికి ఒక స్కీమ్ పెట్టి పట్టణ పేదలకు కూడా ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందని తమద్వారా కోరుతున్నాను.

మాది కూడా ఇవాళ సాయంత్రం బిల్లు పాస్ అవుతుందని అనుకుంటాను. కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీ కార్పొరేషన్ చేస్తున్నందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. అలాగే తుమ్మల గారికి, భట్టి గారికి, శ్రీనివాస్ రెడ్డి గారికి, ఇతర మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇందులో ఒక ఇబ్బంది వస్తుంది. సీతక్క గారి నియోజవర్గమైన ములుగులో కూడా అదే సమస్య ఉంది. గ్రామాలను మున్సిపాలిటీలో కలుపుతున్నారు. సహజంగా కలపకపోతే మున్సిపాలిటీ అవదు, మున్సిపల్ కార్పొరేషన్ అవదు. అక్కడి రైతులకు వ్యవసాయ భూములున్నాయి. ఇప్పటివరకు ఉపాధి హామీ పేరుతో ఎంతో కొంత వస్తుంది. అటువంటి వాటిపై పాలసీ తీసుకొని ఉపాధి హామీ వంటి పథకాలు గానీ లేదా మరో పద్ధతిలో ఆ గ్రామాల్లో, పట్టణాల్లో ఉన్న వారికి ఏర్పాటు చేయాలని తమద్వారా కోరుతున్నాను.

3.10 సా. అటువంటి వాటికి ఉపాధి హామీనా, ఇంకేదైనా పద్ధతా అని ఆలోచించి గ్రామాల్లో వాటికి ఒక పాలసీని తీసుకురావాలి. అలాగే పట్టణంలో పేదలకు కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నదని నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇంకొక అంశాన్ని చెప్పి నేను ముగిస్తాను.

ముఖ్యంగా మున్సిపాలిటీలకు ఫండ్ అనేది లేదు. గతంలో వాళ్ళ ఫండ్‌ను వాళ్ళు ఉపయోగించుకునే వాళ్ళు. తరువాత ఈ పది సంవత్సరాల కాలంలో వాళ్ళు పన్నులు వసూలు చేస్తే, లేకపోతే వాళ్ళకు వచ్చే డబ్బులు అక్కడ కాకుండా ట్రెజరీ పేరుతో స్టేట్‌కు తెప్పించుకునేవాళ్ళు. సార్, శ్రీధర్ బాబు గారూ, కొద్దిగా వినండి. మున్సిపాలిటీల్లో, గ్రామాల్లో వాళ్ళకు డబ్బులు ఇవ్వాల్సింది పోయి వాళ్ళ డబ్బులు వాళ్ళు వసూలు చేసుకుంటే ఆ డబ్బులు ట్రెజరీ పేరుతో స్టేట్‌లోకి వస్తాయి. స్టేట్‌లో వస్తే వాళ్ళు వాటిని వేరే వాటికి ఖర్చు పెట్టుకుంటున్నారు. అందువల్ల ఐదారు నెలలైనా జీతాలివ్వలేని పరిస్థితి ఉన్నది. జీతాలు వీళ్ళు కాదు ఇచ్చేది. జీతాల గ్రాంట్ వాళ్ళ నుంచి వాళ్ళే చూసుకుంటారు. వారికి ప్రభుత్వం జీతాలివ్వదు. పూర్వం ఇచ్చే వాళ్ళు. లైట్లకు కూడా ఇచ్చేవాళ్ళు. ఇప్పుడు అది కూడా లేదు. చట్టంలో ఉన్న స్థానిక ప్రభుత్వాలు అన్న పేరును అడ్డం పెట్టుకొని, మున్సిపాలిటీలు అంటే స్థానిక ప్రభుత్వాలు, పంచాయితీలు అంటే స్థానిక ప్రభుత్వాలు, ఆ ప్రభుత్వాల సొమ్మును మనం తీసుకొచ్చి మనం వాడుకుంటూ తిరిగి వారికి ఇవ్వకపోవడం చాలా అన్యాయం. అందువల్లే ఐదారు నెలలైనా జీతాలివ్వలేని పరిస్థితి వస్తుంది. అందువల్ల డైరక్ట్‌గా వాళ్ళు వసూలు చేసే పన్నులు వాళ్ళకే ఉండాలి. వాళ్ళ దగ్గరే ఉండాలి. లేకపోతే బల్బ్ పెట్టడానికి కూడా డబ్బులు లేవు అధ్యక్షా. అక్కడి నుంచి వచ్చేదే. నేననేది ఇది గత పది సంవత్సరాల నుంచి జరుగుతోంది. నేను అనేది ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం అని కాదు, సిస్టం మార్చాలని నేను అడుగుతున్నాను. మనం ఏమి అదనంగా ఇవ్వలేకపోతున్నాం. వాళ్ళవి వాళ్ళు తెచ్చుకోవాలి. వాళ్ళవి వాళ్ళన్న వాడుకోవాలి కదా.

అదేవిధంగా, నేను మొన్న చెప్పాను. కొంచెం ఆర్థిక వెసులుబాటు ఉన్న చోట ఎక్కువ జీతాలిచ్చేవాళ్ళం. అంత ఇవ్వడానికి వీలులేదు, అందరికీ సమానంగా ఉండాలని తగ్గించారు. అది సరి చేయమని నేను చాలా సార్లు చెప్పాను. ఆ విధంగా కొంత జాగ్రత్తగా ఉండాలని చెప్పి నేను మీ ద్వారా కోరుతున్నాను.

అదేవిధంగా, ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులకు సంబంధించి పేపర్‌లో వచ్చింది. నిజం ఏంటో నాకు తెలియదు. ఇప్పుడు బీసీల గురించి, గ్రామీణాభివృద్ధి గురించి, పట్టణాల గురించి, ఎస్సీల గురించి, అన్నింటికీ సంబంధించి మాట్లాడుకుంటున్నాం. వీటన్నింటిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులు ఉన్నారు. మరి 1లక్ష 20వేల మందిని తీసేస్తామని అంటున్నారు. ఇది పుకార్లా? నిజమా? నాకు తెలియదు. వారిని అట్లా తీసేయకుండా, వారికి ఇంకా ఏదైనా ఆసరా కల్పించాలని మనల్ని కోరుతుంటే, అసలుకే తీసివేస్తే మాత్రం ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. కాబట్టి, జాగ్రత్తగా ఉండాల్సిందిగా నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గిరిజనులకు సంబంధించి, వారు సాగు చేసుకుంటున్న భూములపైన గిరిజన ప్రాంతాల్లో కూడా వాళ్ళకు పట్టాలు లేవు. మా సీతక్క గారికి బాగా తెలుసు. ఎందువల్ల అంటే అటు పోడు భూములు కానీ, పూర్వం ఎప్పుడో పట్టేదారు అనే వేరే పేర్లతో కానీ, వాళ్ళకి పట్టాలు లేవు. వాళ్ళకి పట్టాలు లేకపోవడం వల్ల రైతు భరోసా రావడం లేదు. పట్టాలు లేకపోవడం వల్ల రైతు బీమా రావడం లేదు. రైతు బంధు కూడా పట్టాదారుల పేరుతో జమీందార్లు, జాగీర్దార్లు తినేశారు. అందువల్ల దాన్ని వెంటనే సరిచేసి, ఆయా ప్రాంతాల్లో ఉన్న గిరిజనులకి పట్టాలు వచ్చే విధంగా, కొత్తగా రెవెన్యూ దానిలో, కాస్తు కాలంలో వాళ్ళందరి పేర్లు, ఎవరి స్వాధీనంలో ఉన్నాయో వారి పేర్లు వచ్చే విధంగా చేయాలి. మా దగ్గర కూడా అంబసత్రం లాంటి చోట ట్రైబల్స్ వ్యవసాయం చేసుకుంటుంటే వాళ్ళకి ఏ విధమైన హక్కు లేకుండా ఉంది. అన్ని సంవత్సరాల నుంచి చేసుకుంటున్నారు. దేవాలయ భూమి అన్న పేరుతో వారికి ఏ హక్కు లేకుండా ఉంది. మధ్యలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వాళ్ళందరికి బ్యాంకు రుణాలను ఇప్పించగలిగాము. మళ్ళీ రద్దు చేశారు. అవన్నీ ఇప్పుడు

చేయాల్సిన అవసరమున్నదని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా గిరిజనుల్లో ఏ,బి,సి,డి అని వర్గీకరణకు సంబంధించి అది జస్ట్ డిస్కషన్‌లో ఉంది. అది ఎంత మేరకు సాధ్యం అవుతుందో.., గిరిజనులంటే అందరూ గిరిజనులే. అందులో కూడా కోయ వంటి వాళ్ళు కొద్దిగా వెనకబడి ఉన్నారు. ఏమైనా అవకాశముంటే, ఒక ఆలోచన చేయాలని వారు నన్ను అడగమన్నారు. నేను అడుగుతున్నాను. అదే విధంగా ఇంకా గిరిజనులకు సంబంధించిన అనేక అంశాలున్నాయి. కానీ టైం లేకపోవడం వల్ల..., జీరో అవర్ పోతుందని సభ్యులు తొందరపడుతున్నారు, మీ కోసమే తొందరగా ముగిస్తున్నాను.

గ్రామీణాభివృద్ధికి సంబంధించి ఇంతకు ముందే నేను ప్రస్తావన చేసినట్లుగా పింఛన్ అనేది ఒకటి ఉంది. ఇందులో మనకు నాకు తెలిసి వృద్ధాప్య పింఛన్, వికలాంగుల పింఛన్‌లు ఉన్నాయి. జబ్బులకు పింఛన్లు లేవు. క్యాన్సర్ వస్తుంది, పింఛన్ లేదు, కిడ్నీలు పోతాయి పింఛన్ లేదు,

(అధికార పార్టీ సభ్యులు .. డయాలసిస్ పేషంట్స్‌కు కూడా ప్రభుత్వం పెన్షన్ ఇస్తోందన్నారు.)

సరే. కానీ, క్యాన్సర్ పేషంట్లకు లేదు. జబ్బుతో ఉన్నవాళ్ళు, అశక్తులుగా ఉన్న వాళ్ళకి కూడా పింఛన్ సౌకర్యం కల్పిస్తే న్యాయంగా ఉంటుందని నేను మీ ద్వారా కోరుతున్నాను. దానిలో 50 శాతానికి పైగా ఉన్న వాళ్ళకు అనే ఒక కండిషన్ పెట్టారు. 50 శాతం అంటే మేము ఏమనుకున్నామంటే ఒక్క కన్ను పోయి ఇంకొక కన్ను ఉంటే వస్తుందిలే అనుకున్నాము. కానీ ఒక్క కన్ను పోయి ఒక్క కన్నుంటే 50% పోయినట్టు కాదంట. అందుకని వాళ్ళకి అసలు రాదు. దొంగ దారిలో తెచ్చుకునే వాళ్ళుంటారు. నేను అనేది ఏంటంటే ఎంత శాతం అంగవైకల్యముంటే, అంతమేరకు పింఛన్ సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ఉదాహరణకు 20% వచ్చిందనుకోండి, 20% పింఛన్‌ను కల్పించాలి. ఆ వైపుగా మీరు ఆలోచన చేయమని నేను కోరుతున్నాను.

అలాగే గ్రామీణాభివృద్ధికి సంబంధించి, గ్రామాల్లో శ్మశానవాటికలు కట్టడానికి బీఆర్ఎస్ ఉన్నప్పుడు కొంత కృషిజరిగింది.

(బీఆర్ఎస్ సభ్యులు శ్రీ పల్లా రాజేశ్వరరెడ్డిగారు .. మొత్తం 12,750 గ్రామాల్లో కట్టామని అన్నారు)

ఏమో ఇప్పుడు లేవు మరి. లేవు కాబట్టే నేను చెబుతున్నాను సార్. మీరు చేసింది నేను కాదనడం లేదు. అదే సమయంలో ఇంకా మిగిలినవి చేయాలి కాబట్టి నేను రాసుకొని వచ్చి చెబుతున్నాను. వాటిని వెంటనే చేయాలని మిమ్మల్ని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రత్యేకంగా క్రిస్టియన్స్‌కు స్మశానవాటికలు లేవు. మాకేమున్నా స్థలం చూపించమని వాళ్ళు రోజూ గొడవ చేస్తున్నారు. మేము చూపించాలంటేపై నుంచి పర్మిషన్ కావాలి. అందుకని స్మశానవాటిక మాత్రం it is very much needed. దాని మీద ప్రభుత్వం ఒక పాలసీ తీసుకొని ఏఏ గ్రామాల్లో స్మశానవాటికలు లేవో దాన్ని లిస్టౌట్ చేసి వాళ్ళకి స్మశానవాటికలు, ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా కులాల వారిగా ఆత్మ గౌరవ భవనాలు ఇవ్వాలని తెలియజేస్తున్నాను.

అదే విధంగా పంచాయితీ రాజ్‌కు సంబంధించి ముఖ్యంగా గ్రామ సిబ్బంది గురించి ఇంతకు ముందు డిస్కషన్‌లో చెప్పాను. వాళ్ళ డబ్బులు ..,

(వాళ్ళకు జీతాలు పడ్డాయని గౌరవ మంత్రివర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క అన్నారు)

లేదు, వారికి ఐదు నెలల నుంచి పడలేదు. నిన్ననే నేను వారితో మాట్లాడాను. నిన్న వారికి జీతాలు వేస్తే నాకూ సంతోషం. నాకూ సంతోషమే కదా, నేనూ మీ స్నేహితుడినే కదా.

(మా స్నేహితుడివి కాదు, మా అన్నవి అని గౌరవ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క అన్నారు)

పార్టీ పరంగా స్నేహితుడిని అని అంటున్నాను.

3.20 సా. అక్కడ కూడా కనీస వేతనం.. సావు వచ్చినా, పెళ్లి వచ్చినా, మురికి కాలువలు, ఇలాంటివన్ని మల్టీపర్పస్ వర్కర్స్ అని చెప్పి అన్ని పనులు వాళ్లతోనే చేపించుకుంటూ వారికి ఎనిమిదిన్నర వేల రూపాయలను ఇవ్వడం జరుగుతుంది. ఇది చాలా అన్యాయం కాబట్టి వారికి ఏ పద్ధతిలో పెంచుతారో పెంచాలని కోరుతున్నాను. అదేవిధంగా మంచినీళ్ల ట్యాంకులు కట్టిస్తున్నారు కానీ అవి కడుగుతున్నారో లేదో కూడా చూడడం లేదు. మురికి కాలువలు కట్టిస్తారు,

కట్టించిన మురికి కాలువ ఏవిధంగా ఉన్నాయని కూడా చూడరు. మురికి కాలువ కట్టిస్తే వాటి అమరిక ఎలా ఉందని కూడా మొదటి నుండి చూడరు. కొత్తగా మురికి కాలువ కట్టిస్తే కొత్తగా జబ్బులు వచ్చినట్టే ఇప్పుడున్న అలవాటు కాదు, అది మొదటి నుండి ఈవిధంగా జరుగుతుంది. ఆ డ్రెయిన్ వాటర్ ఫ్లో అవుతుందా లేదా అనేది కూడా చూడరు . అంతకుముందు వర్షపు నీరు వస్తే నీళ్లు ఉండేవి, లేకపోతే మంచి నీళ్లు మాత్రమే ఉండేవి. ఇప్పుడు ఎప్పుడు నీళ్లు స్టాక్ ఉండడం వల్ల చిన్న చిన్న పురుగులు తయారు అవుతున్నాయి. వాటర్ ట్యాంక్‌లు కట్టి వాటికి రక్షిత మంచి నీరు అని పేరు పెట్టారు. రక్షిత మంచి నీటి స్కీం అని పేరు పెట్టారు, అది రక్షిత కాదు అరక్షిత, ప్రాణహాణితో కూడిన మంచినీటి ట్యాంకులు అవుతున్నాయి. ఎందుకంటే ఆ ట్యాంకులను కడిగేవారు లేరు, కడక్కపోతే ఆ నీళ్లలో పురుగులు వస్తున్నాయి. ఈ ట్యాంకులు లేనప్పుడైనా విడిగా ఎవరికి వారు జాగ్రత్త పడేవారు. కాబట్టి ఇప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

అదేవిధంగా షెడ్యూల్డ్ కులాలకు సంబంధించి.. షెడ్యూల్డ్ ప్రాంతాలలోని గ్రామపంచాయితీలలో ఎస్సీ రిజర్వేషన్లు లేవు. పూర్వ కాలంలో ఉండేవి, ఈ మధ్య తీసేశారు. షెడ్యూల్డ్ కులాలకు సర్పంచ్ వరకు ఉన్నాయి. కానీ జడ్పీటీసి, ఎమ్పీటిసి, వార్డు మెంబరుగా ఎస్సీలకు ఉండేది, ఇప్పుడు తీసేశారు. కాబట్టి ఆలోచించి వెనుకటిలాగా పెట్టండి. ఎందుకంటే ఏ రిజర్వేషన్ లేకుంటే జనరల్ వారితో పోటీ చేయాల్సి వస్తుంది. జనరల్ వారితో ఎస్సీలు ఎలా పోటీ చేయగల్గుతారు, బీసిలు ఎలా పోటీ చేయగల్గుతారు? అదేవిధంగా ఎస్సీల సబ్‌ప్లాన్ మాత్రం పకడ్బందీగా చేయాలని కోరుతున్నాను. ఎస్సీలకు సంబంధించిన హాస్టళ్లను సాధికారిత కేంద్రాలుగా స్పెషల్ ఫోకస్ చేయండి. ఒక ఐఏఎస్‌ను సజెస్ట్ చేస్తున్నాను. మీరు సీరియస్‌గా ఆలోచించండి.

ఎడ్యుకేషన్ సంబంధించి స్పెషల్‌గా ఒక ఐఏఎస్ ఆఫీసర్ టోటల్‌గా ఉంటే ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఆయనే మొత్తం చూసుకుంటే ఎడ్యుకేషన్ పకడ్బందీగా ఉంటుంది. అదేవిధంగా హెల్త్‌కు కూడా ఒక ఐఏఎస్ ఆఫీసర్ ఉండాలి. ఈవిధంగా ఉంటే ఆ రంగం పూర్తి స్థాయిలో పటిష్టంగా తయారుకావడానికి అవకాశం ఉంటుంది. లిడ్‌క్యాప్‌లు కూడా అడుగుతున్నారు. అవి కూడా ఏర్పాటు చేయాలి. మొన్న మనం ఓపెన్ చేసిన రాజీవ్ వికాస్ పథకంలో ఇది మీదృష్టికి వచ్చి ఉంటుంది, మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. ఎందుకంటే పాత గవర్నమెంట్ టైమ్‌లో అప్లికేషన్ పెట్టి ఉంటే లోన్ రాకపోయినా సరే ఇప్పుడు పెట్టింది కూడా ఎంట్రీ తీసుకోవడం లేదు. టైమ్ కూడా 5 వతారీఖు వరకు పెట్టారు. కాబట్టి కొంచెం ఆలోచన చేసి టైమ్ పొడిగించాలి, అప్పుడు అప్లికేషన్ పెట్టినా లోన్ రాని వారు ఎవరైనా ఉంటే ఫిజికల్‌గా వెరిఫికేషన్ చేసి వారికి న్యాయం చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా మైనారిటీ సంబంధించి వక్ఫ్ బోర్డ్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చట్టం మార్చింది. దానివల్ల మైనారిటీలు మాకు ఏదో అన్యాయం జరుగుతుందనే భావనతో మానసికంగా బాధతో ఉన్నారు. దీని మీద కూడా నాకు ప్రతిచోట నుండి రిప్రజెంటేషన్‌లు వస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలలో వక్ఫ్‌బోర్డును అమలు చేయమని సెంట్రల్ గవర్నమెంట్ చేసిన చట్టాన్ని నాలుగైదు రాష్ట్రాలలో తీర్మానం చేసింది. మళ్లీ దాన్ని అమలు చేస్తే ఎందుకంటే ఉన్న చట్టాలను పటిష్టం చేసుకోవాలి గానీ ఉన్న హక్కులను తీసివేసే విధంగా చేయకూడదనేది వారి దృష్టికి తీసుకు వెళుతున్నాను. ఇంకా చాలా సమస్యలున్నాయి ప్రధానమైన సమస్యలు మీముందు పెట్టాను.

క్రిస్టియన్స్‌లో క్రిస్టియన్ దళిత్స్ ఉంటారు. వారు ఏదో ఏసును నమ్ముకుంటేనైనా న్యాయం జరుగుతుందని, వెళ్లారు తప్ప వాళ్లు మాల, మాదిగలుగా పేదవారిగానే ఉంటారు. వారు క్రిస్టియన్‌లు కాబట్టి బీసీల కిందకు వస్తారు . ఆ ఏరియాలోనే వాళ్ల వారితోనే ఉంటారు పెళ్లిల్లు అన్ని అక్కడే నార్మల్‌గానే అవుతాయి. ఇళ్లలో మాత్రం జీసస్ బొమ్మ పెట్టుకుంటారు ఒకవేళ పెట్టుకోకపోయినా గానీ క్రిస్టియన్‌గా పేరు వచ్చి ఉంటుంది. అటువంటి వారికి న్యాయం చేయాల్సిందిగా కోరుతూ ఇంకా చాలా విషయాలు ఉన్నాయి కాని మీకు ఇబ్బంది పెట్టకుండా అందరూ నన్ను తిట్టుకోకుండా ఉండడం కోసం ముగిస్తున్నాను. అవకాశం ఇచ్చినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

జీరో అవర్

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి :- ధన్యవాదాలు అధ్యక్షా, మొదటిసారి ఈ సెషన్‌లో జీరో అవర్‌లో నేను చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. నా ప్రయత్నం ఈ రోజు ఫలింప చేసినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు. మా నియోజకవర్గానికి సంబంధించి రెండు మూడు సమస్యలు. ఒకటి ముందుగా సాగు దేవాదుల కింద మా జనగాం నియోజకవర్గంలో ఉంటుంది. తపాసుపల్లి రిజర్వాయర్, బొమ్మకూరు రిజర్వాయర్ అని ఉంటుంది దానికింద మళ్లీ ఐదారు రిజర్వాయర్‌లు ఉంటాయి లాడ్నూరు, కన్నెబోయిన గూడెం, చీటకోడూరు, పైన గండిరామవరం, వెల్దండ ఈ రిజర్వాయర్‌లు అన్ని మొత్తం కూడా దేవాదుల భాగంగా కట్టబడి ఉన్నాయి. దాదాపు 1లక్ష 60 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. ఇంకా 20 శాతానికి కూడా భూసేకరణ కోసం డబ్బులు కొంత రిలీజ్ చేసి ఇంకా కొంత చేయాల్సిన అవసరం ఉంది. ఇక్కడ మూడు రకాల సమస్యలున్నాయి. ఒకటి ఈ సంవత్సరం మొట్ట మొదటిసారి పది సంవత్సరాలలో తపాసుపల్లి గానీ, బొమ్మకూరుగానీ మిగతా రిజర్వాయర్‌లు కూడా నిండి రెండు పంటలు సమృద్ధిగా పండినాయి. మొట్టమొదటి సారి ఇప్పడు 50 శాతం ఎండిపోయినవి మిగతా 50 శాతం పంటలు కూడా పండుతాయా లేదా నమ్మకం లేదు. ఇక్కడ మాకు నమ్మక్క సాగర్ నుండి మొదలు పెడితే బీమ్‌ఘన్‌పూర్ నుండి చలివాగు ద్వారా ధర్మసాగర్‌కు వచ్చి ధర్మసాగర్ నుండి మాకు నాలుగు పంపుల నీరు ద్వారా వస్తాయి. నాలుగు పంపులలో ఏ రోజు కూడా ఒక్క పంపు కంటే ఎక్కుడ ఆన్ చేయలేదు. అందుకే యాభైశాతం పంటలు ఎండిపోయాయి. కాబట్టి ధర్మసాగర్ నుండి వచ్చే నాలుగు పంపులను నాలుగుకు నాలుగు ఆన్ చేస్తే మిగిలిపోయిన యాభైశాతం పంటలు రక్షించబడుతాయని మీద్వారా గౌరవ ఇరిగేషన్ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను

3.30 సా. అదే పంపులు ధర్మసాగర్‌కి అడిషనల్‌గా ఇంతకు ముందున్న ఫేజ్-1, ఫేజ్-2 కాకుండా ఫేజ్-3 కింద కూడా 1800 క్యూసెక్కుల నీరు వచ్చేట్లుగా మూడు పంపులు ఆన్‌చేయాలని చెప్పి గతంలో రూ. 1550 కోట్లు విడుదల చేయడం జరిగింది. అన్ని అయిపోయాయి, రామప్ప దగ్గర నుండి దేవన్నపేటకు దాదాపు 46 కిలోమీటర్ల టన్నెల్ అయిపోయింది. ఆస్ట్రియా వాళ్లు మూడు పంపులు తీసుకువచ్చి ఫిక్స్ చేశారు. దానిని ఆన్ చేయడానికి ఆరు నెలల నుండి ప్రయత్నం చేస్తున్నారు. ఒక నెల నుండి కష్టపడుతున్నప్పటికీ కావడం లేదు. ఈరోజో, రేపో చేస్తామని చెప్పి చెప్పారు. నిన్ననే నేను అక్కడికి వెళ్లాను. నాకు రెండువందల మంది పోలీసులు అడ్డుపడ్డా కూడా అక్కడికి వెళ్లి సందర్శిస్తే అక్కడి వాళ్లు ఇవాళ్ల ఒకటి, మరోటి వారం, పదిహేను రోజుల్లోనో చేసే అవకాశం ఉందన్నారు.

పాత పంపుల్ని ఆన్ చేస్తూ, కొత్త వాటిల్లో ఒకటి వెంటనే చేస్తూ, ఇంకోదాన్ని పది, పదిహేను రోజుల్లో చేస్తే మొత్తం దేవాదుల కింద ఉన్నటువంటి స్టేషన్ ఘన్‌పూర్ గానీ, పాలకుర్తి గానీ, నా నియోజకవర్గంలోని ప్రాంతం మేజర్ అధ్యక్షా. కాబట్టి వెంటనే ఎందుకంటే అది బర్నింగ్ ప్రాబ్లమ్‌గా ఉంది. ప్రతిరోజు, ప్రతి గ్రామాల్లో ఎక్కడో ఒకచోట ధర్నాలు జరుగుతున్నాయి. నన్ను రమ్మంటున్నారు, నేను పోయి ఏమి చేయగలుగుతా అధ్యక్షా. మా అంటే అధికారులను కోరగలుగుతాను, ప్రభుత్వం మాది కాదు. రూ.6కోట్లు ఇప్పించుకోలేక పోయాం. 34 రోజులు పంపులు బంద్ అయ్యాయి. చాలా బాధాకరం. 34 రోజులకి, ఓ అండ్ ఎంకి రూ. 6 కోట్లు ఇవ్వలేకుండా 34 రోజులు బంద్ ఉన్నది. ఇంతవరకు భారతదేశ చరిత్రలో గానీ, మన రాష్ట్రంలో గానీ ఎక్కడ కూడా లేదు ఇటువంటి సంఘటన. ఎందుకంటే పంపులు ఉండి, మోటర్లు ఉండి, నీళ్లు ఉండి, రిజర్వాయర్లు ఉండి మొత్తం ఉన్న తరువాత పంపులు బంద్ చేసుకోవడం అనేది ఎక్కడా జరగలేదు, ఇక్కడే జరిగింది. కాబట్టి, వెంటనే ఆన్ చేయాలని చెప్పి మీద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే, తపాస్‌పల్లికి పైన మల్లన్నసాగర్ ఉంటుంది. దానికి రూ. 350 కోట్లు ఇచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చినాక ఆ పనులు ఆపేశారు. దగ్గర, దగ్గర పావు వంతు పని అయింది. మల్లన్నసాగర్ కుండలాగ ఉంటుంది. దాని పక్కనే తపాసుపల్లికి గ్రావిటీ ద్వారా వస్తాయి. అది వచ్చినట్లయితే మాకు ఈ పంపులు రాకున్నా అవుతది.

కాబట్టి, వెంటనే మల్లన్నసాగర్ పనులు కొనసాగాలని, ఈ నీళ్లు ఇవ్వాలని కోరుతున్నాను. ఒకవేళ ఇవ్వలేని పక్షంలో వాటికి ఎకరానికి రూ.25,000/- చొప్పున నష్ట పరిహారం రైతులకు ఇవ్వాలని కోరుతున్నాను.

అలాగే మాకు చేర్యాల, జనగామలో రెండు ఆసుపత్రులు ఉంటే అందులో చేర్యాల ఆసుపత్రి పనులు మరియు ఇతర integrated office complex పనులన్నీ ఆగిపోయాయి. 90శాతం పనులు పూర్తయి, పది శాతం పనులు కాకుండా మిగిలిపోయి ఉన్నాయి. వాటికి ఆ నిధులు విడుదల చేసినట్లయితే ఆ రెండు పనులు అవుతాయి. జనగామ ఆసుపత్రిలో సి.టి. స్కాన్ లేదని, దానిని మంజూరు చేయాలని ఇప్పటికే మూడుసార్లు ఇక్కడనే రిక్వెస్ట్ చేయడం జరిగింది. అక్కడ ఆ సి.టి. స్కాన్ లేకపోవడం వల్ల సి.టి. స్కాన్ గురించి వెళ్తే వరంగల్‌కి వెళ్లాలి, లేదంటే హైదరాబాద్‌కి రావాలి. అది జిల్లా ఆసుపత్రి అయినప్పటికీ మందులు లేకుండా ఉంది. Equipment లేదు, personnel లేరు. కాబట్టి, వాటిని వెంటనే ఇప్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ :- అధ్యక్షా, సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది.

SRI AHMED BIN ABDULLAH BALALA:- Speaker Sir, through you, I would like to bring to the notice of the Government that two days ago there was rainfall with lightning for about 5-10 minutes in the night as a result of which feeders of the city were shut down. People had to remain without electricity the entire night and had to face inconvenience on account of mosquitoes which are there in large numbers in the entire Hyderabad city and particularly in my Malakpet Assembly Constituency. A bridge is being constructed at Musarambagh. Because of the construction of that bridge, the Musi river water which flows, is being stopped owing to which mosquitoes are being breeded mostly in my constituency. Through you, I would like to tell the Government to give instructions to let that water flow, because if the water flows continuously, there will not be any breeding of the mosquitoes.

In addition to this, I would also like to say that as the GHMC has waived off 90% interest of the property tax till 31.03.2025, in the same way, standing orders should be given to all the Corporations in Telangana to waive off 90% interest of the property tax on par with the GHMC.

Apart from this, SC Certificates are not being issued to Makkalapittalulus. Sir, you are required to only say "Noted" and not required to do anything. So, through you, I would like to say that Makkalapittalulus are not being given SC Certificates and injustice is being done to them. Through you, I would like to tell the Government to issue them the SC Certificates so that they may also get their right.

I have brought to your notice these two to three things. I request that implementation is done on the same and the number of mosquitoes is reduced. Traffic jam is being experienced considerably on account of the ongoing construction of the steel bridge at Malakpet, for which work is going on in a very slow pace. The Principal Secretrary, MA&UD assured us at the time of giving double bedroom houses to the beneficiaries, that they will release funds to the Contractors soon so that the works are expedited. As the work is moving very slow, there is the problem of traffic jams there. Through you, I would request the Government to take up all these works accordingly. Thank you.

శ్రీమతి కొండా సురేఖ :- అధ్యక్షా, సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ గండ్ర సత్యనారాయణరావు :- కాకతీయులు నిర్మించిన ఘనపసముద్రం చెరువు ఉంది. ఆ చెరువులో ప్రతి సంవత్సరం ఎనిమిది లక్షల చేప పిల్లలను పోశారు. గత పది సంవత్సరాలుగా చేప పిల్లలను పోసినట్లుగా దోపిడీ చేశారు కాంట్రాక్టర్లు. ఈ సంవత్సరం కూడా గౌరవ మంత్రివర్యులు సీతక్క గారు, నేను అక్కడికి పోయి చేపపిల్లలను పోశాము 80,000 మాత్రమే వచ్చాయి. 8లక్షల బదులు, 1,30,000 చేప పిల్లలను పోసి 8లక్షలు పోసినట్లుగా అధికారులతో కుమ్మక్కయ్యారు. ఆ అంశం విషయంలో నేను రిటెన్‌గా వ్రాసి ఇచ్చాను. రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఇదే రకంగా దోపిడీ జరుగుతోంది. సంబంధిత కాంట్రాక్ట్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా, మా నియోజకవర్గంలో అటవీ భూములున్నాయి. నాగారం తదితర గ్రామాలల్లో కాస్తు చేసేటువంటి భూములపై అటవీ అధికారులు ఇబ్బంది పెడుతున్నారు. అందులో రోడ్లు వేయనివ్వకుండా, బోర్లు వేయనివ్వకుండా, కరెంట్ కనెక్షన్ తీకుకోనివ్వకుండా ఇబ్బంది పెడుతూ, గత 60, 70 సంవత్సరాల నుండి అక్కడున్నటువంటి రోడ్లకు రెన్యువల్ చేయడం లేదు. వాటిపై తగు చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ :- సభ్యులు ప్రస్తావించిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి :- అధ్యక్షా, 90% tax rebate on interest of property tax మీద ఒక హైదరాబాద్ మట్టుకే జి.ఓ. నెంబర్ 109 విడుదల చేయడం జరిగింది. దానిని వరంగల్ కార్పొరేషన్‌కు కూడా వర్తింపజేస్తే బాగుంటుంది. మొత్తం రాష్ట్రమంతా వర్తింపజేస్తే ఇంకా బాగుంటుందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గత పదేండ్ల కాలంలో ఎన్నో భయంకరమైన కేసులు మనమీద పెట్టి వేధించిన సందర్భాలు టి.వి.లల్లో, పేపర్‌లల్లో చూడడం జరిగింది. ఇప్పుడు ఏదైనా పదవి కావాలంటే మీమీద కేసులున్నాయి, మీకు ఇవ్వరాదనే కాడికి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలని వేధించి కేసులు పెట్టినటువంటివి, ఉత్తుత్తగా కావాలని పెట్టినటువంటివి అవి. వాటిని తీసివేయాల్సిందిగా మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఎందుకంటే, పదవులు రాకుండా అప్పుడు పదేండ్లు కష్టపడి, ఇప్పుడు కూడా పదవులు రాకుండా కష్టపడుతున్న పరిస్థితి ఉంది. ఎవరిమీదనో ఎందుకు అధ్యక్షా. నామీదనే మర్డర్ కేసులు పెట్టడం జరిగింది. నేను కోర్టుకు వెళ్లడంతో భగవంతుని దయవల్ల కేసులు తొలగించడం జరిగింది. అలా నాలాంటి వాళ్ల మీద కూడా కేసులు పెట్టి వేధించిన సందర్భాలు గతంలో ఉన్నాయి.

3.40 సా. మరి నిన్నా, మొన్నా చూశాం అధ్యక్షా. లాండ్‌లు అమ్ముతున్నారు, లాండ్స్ పోతున్నాయి, అవి పోతున్నాయి, ఇవి పోతున్నాయి, అనిచెప్పి గతంలో జరిగినవన్నీ చూసినం. మరి ఇక్కడికొస్తే, అసెంబ్లీలో మాట్లాడే విధానాలు చూస్తే, సీనియర్లు, పెద్దలు గౌరవించాలి అనుకుంటాం గానీ, ఇక్కడ పొద్దుగాల ఒకటి సాయంత్రం ఒకటి మాట్లాడుతున్నారు. మా పరిస్థితి ఏందంటే, మేము కొత్తగా వచ్చిన సభ్యులం ఎవర్ని ఫాలో కావాలో కూడా అర్థం కాని పరిస్థితి ఉన్నది. కాబట్టి, మేము ఒక్కటే అడుగుతున్నాం. ఆ కష్టకాలంలో ఉన్నప్పుడు చేసిన పాపాలన్నీ కూడా ఇప్పుడు మీద పడుతుంటే, వాటిని మోయలేక పథకాలు కొద్దిగా లేటయినయని, 15 నెలలకే ఒకరోజు ఒకదిక్కు మాట్లాడుతున్నారు, ఇంకోరోజు ఇంకోదిక్కు మాట్లాడుతున్నారు..., మధ్యలో కూర్చొని. సరే, ఏదేదైనా కానియ్యండి.

మేమడిగేది, ల్యాండ్స్..., గతంలో కబ్జాలు పెట్టినవి బయటికి తియ్యండని. గతంలో కూడా నేను మాట్లాడాను. నేను తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. పార్టీ కార్యాలయాల కోసము కబ్జాలు పెట్టి, సుమారు ఎనిమిది నుండి తొమ్మిదేళ్ళకెల్లి హౌస్ ట్యాక్స్ కూడా కట్టకుండా, ఆక్యుపై చేసుకొని ఇల్లీగల్‌గా ఇంటి నెంబరు లేదు, కరెంటు బిల్లు లేదు, ఏదీ లేకుండా కబ్జాలు పెట్టి, ఇప్పుడంటే ల్యాండ్స్ అమ్ముతాను, గవర్నమెంటు చేసిన అప్పులనో గిప్పులనో కట్టడానికో, ప్రభుత్వానికి ఉపయోగపడే విధంగా ఏదో చేద్దామని మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేస్తుంటే, దాన్ని తప్పుగా చూపించుకుంటూ..., కబ్జాలు పెట్టినవి చేస్తే చాలు అధ్యక్షా, ఇప్పుడు. ఈ అప్పులు క్లియర్ అవుతాయి. అన్ని కబ్జాలున్నాయి. వాటిని బయటికి తీయమని మీద్వారా అడుగుతున్నాం. ఎంత భయంకరమైన నిజాలున్నాయనంటే, కన్సూమర్ నేమ్...

(బీఆర్ఎస్ పార్టీ నుండి అంతరాయం)

ఆ...., కబ్జాలు పెట్టినవి తీయమని అడుగుతున్నది మీ దగ్గరనే, ఎక్కడినుంచో కాదు. మేము అడిగేది ఒక్కటే అధ్యక్షా, కన్సూమర్ నేమ్ బీఆర్ఎస్, ఫాదర్ నేమ్ టిఆర్ఎస్. ఇదేంది అధ్యక్షా? ఇన్ని పెట్టినవి, ఎంక్వైరీ చేసి తీయమంటే, ఎందుకు తీయలేకపోతున్నారు?

(ఇది జీరో అవర్ అంటూ బీఆర్ఎస్ పార్టీ నుండి అంతరాయం)

జీరో అవర్ అనే అడుగుతున్నాం. జీరో అవర్‌లో అన్నింటికీ అడగొచ్చు. ఆమాత్రం తెలియకపోతే ఎలా? మేము అడిగేది ఒక్కటే. ఈ కబ్జాలు పెట్టినవాటిని బయటకి తీయమని అడుగుతున్నాం.

మిస్టర్ స్పీకర్:- కంక్లూడ్ చేయండి.

శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి:- అధ్యక్షా, కంక్లూడ్ చేస్తాను. రెండు నిమిషాలు. కాంగ్రెస్ పార్టీకి 125 ఏళ్ళ చరిత్ర ఉన్నది. ఇన్నేళ్ళు ఏం చేసింది? ఏం చేసిందని అంటున్నారు. మాకో పేపర్ లేదు. మాకు ఛానెల్ లేదు. మేము కబ్జాలు పెడితే మేమూ పేపర్లూ, ఛానళ్ళూ పెట్టుకునేటోళ్ళం. మా ఖర్మ అది. మేము ఆ పనులు చేయలేదు. అధ్యక్షా, నిన్నా, మొన్నా వచ్చిన పార్టీలకు కూడా పేపర్లూ, ఛానెళ్ళూ ఇవన్నీ ఉన్నాయి. మాకు లేవు అనంటే, మా దౌర్భాగ్యమది.

మేము ఇంకొకటి అడుగుతున్నాం. ఈ బెట్టింగ్ యాప్స్ కానియ్యండి, వరంగల్‌లో చిట్‌ఫండ్స్ కానియ్యండి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిట్‌ఫండ్స్ కానియ్యండి, గతంలో వెలిసినటువంటి దుకాణాలు కానివ్వండి, వాటిని రూపుమాపడానికి చర్యలు తీసుకుంటున్నారు గానీ, ఇంకా డెప్త్‌గా తీసుకోవాల్సిన అవసరముంది అధ్యక్షా. ఎన్నో కుటుంబాలు, ఎన్నో ఆత్మహత్యలు చేసుకుంటున్నాయి. వాటిమీద వీళ్ళందరూ.. మళ్ళా వీళ్ళే మాట్లాడతారు, వీళ్ళే చేస్తారు. బొంగులే పెద్దగున్నాయంటారు, జాగా పెద్దగుందంటారు. ఆయనకే ఉన్నయాడ. మాకెక్కడున్నాయి అధ్యక్షా. బొంగులున్నోళ్ళు, జాగలున్నోళ్ళు... మాకేడ పెట్టుకోవాలంటే...., మేమేడపెట్టుకోవాలి అధ్యక్షా. ఇవన్నీ..., చేసిన పాపాలని మేమడుగుతున్నాం. మేమెక్కడనో, వాళ్ళనో వీళ్ళనో అభియోగించాలనో, లేకపోతే ఒకళ్ళ మీద వ్యక్తిగతంగా మాట్లాడాలనో కాదు అధ్యక్షా. ఇవి మాకు వాస్తవాలు జరిగిన వాటిని మాట్లాడితే, మాట్లాడనీయకుండా లొడ లొడ లొడ లొడ మాట్లాడుతున్నారు. అదే మేము కామ్‌గా కూర్చోలేదా! వాళ్ళు మాట్లాడుతున్నప్పుడు. వినే ఓపిక లేదు. మీకేదైనా ఉంటే...

అధ్యక్షా, ఒక్కటే. నేను రేపు పొద్దుగాల ఇన్ఫర్మేషన్ యాక్ట్‌లో వాళ్ళ గవర్నమెంట్ ఉన్నప్పుడు పట్టుకొచ్చినవి మీ ముందు, ఆడ పెడతా. ఒకవేళ ఈ కబ్జాలు జరగలేదంటే, ముక్కు నేలకు రాసి, రేపొద్దుగాల రాజీనామా చేసి పోతా. వాళ్ళు దానికి కట్టుబడి ఉంటారా అడగండి. కట్టుబడి ఉంటారా అడగండి. దానికి జవాబు దొరకదు. నేను లాస్ట్ టైమ్ కూడా అడిగాను. మా రెవిన్యూ మినిస్టరు గారి దృష్టికి తీసుకొస్తే, చర్యలు తీసుకుంటే వాళ్ళు సింపథీ పొందుతారు, ఇంకేదో పొందుతారని అన్నారు. ఇంకెన్ని రోజులు భయపడతాం అధ్యక్షా? దయచేసి, మేము ఇప్పుడు అడిగిన వాటిని ఏదో ఇది అని కాకుండా, గవర్నమెంటు కబ్జా చేసిన వాటిని పొజిషన్‌లోకి తీసుకోవాలి. లేదా, వాటిని డిస్‌మ్యాంటిల్ చేయాలి. వీళ్ళేదో ఇది చేస్తారు, అది చేస్తారని భయపడుతుంటే, మామీద పెట్టిన కేసులకు...,

(బీఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ పాడి కౌశిక్ రెడ్డి గారి నుండి అంతరాయం)

అదిగో, సరిగ్గా మైకిస్తే ఏం మాట్లాడాలో కూడా తెల్వదు. ఓ... అంటూ ఒర్లుతుంటాడు.

అధ్యక్షా, మేము ఒక్కటే అడుగుతున్నాం. ఈ కబ్జాలు పెట్టినవి ఎప్పటిలోగా ఆక్యుపై చేసుకుంటారు? రెండవది, వాటిమీద చర్యలు ఎప్పుడు తీసుకుంటారు? లేదంటారా, మీకు పొద్దుగాల డాక్యుమెంట్ సబ్మిట్ చేస్తా. విత్ ఎవిడెన్సెస్, విత్ ఇన్ఫర్మేషన్ యాక్ట్... వాళ్ళ గవర్నమెంటువే. దానిమీద యాక్షన్ తీసుకోమని చెప్తున్నాను.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాలన్నీ కూడా నోట్ చేసుకోవడం జరిగింది.

డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు:- అధ్యక్షా, ధన్యవాదాలు. ఈరోజు జీరో అవర్‌లో నా అంశం – అటవీ శాఖకు సంబంధించినది. గౌరవ మంత్రిగారు కూడా సభలోనే ఉన్నారు.

అధ్యక్షా, ఎండాకాలం వచ్చిందంటే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పోడు రైతులకు మళ్ళీ ఒక భయాందోళన మొదలవుతుంది. ఇంతకుముందే ఖానాపూర్ శాసనసభ్యులు చెప్పారు. ఇవాళ గండ్ర సత్యన్నగారు చెప్పారు. మీ

శాసనసభ్యులు జి.వినోద్ గారు నిన్న చెప్పారు. చెన్నూరు, ఆసిఫాబాద్, ఖానాపూర్, బోథ్, ఆదిలాబాద్... ఈ అన్ని నియోజకవర్గాల్లో అటవీ భూములు పెద్ద ఎత్తున 30, 40 సంవత్సరాలుగా, 50 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నారు.

ఎండాకాలం వచ్చిందంటే వాళ్ళెంటబడడం, ఫారెస్ట్ అధికారులు ఊర్లమీదపడి, వాళ్ళందరినీ ఇబ్బంది పెట్టే కార్యక్రమం. పత్తిచేళ్లకి సంబంధించి ఇప్పుడు కట్టె పీకే సమయం. వాళ్ళను కట్టె పీకొద్దు అని చెప్పి కందకాలను త్రవ్వే కార్యక్రమం పెద్ద ఎత్తున చేస్తున్నారు. దానివలన పోడు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పది సంవత్సరాలు వాళ్ళు చాలా ఇబ్బంది పడ్డారు. దానిమీద పెద్ద ఎత్తున రైతులు ఆందోళన చేసి, ఆ ప్రభుత్వాన్ని గద్దె దించితే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏదైనా రిలీఫ్ దొరుకతదేమో అంటే, అదే ఒరవడి కొనసాగిస్తున్నారు.

కనీసం జాయింట్ సర్వే..., రెవిన్యూ మరియు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్స్ మధ్య జాయింట్ సర్వేకి కూడా ఫారెస్టు అధికారులు ఒప్పుకుంటలేరు. ఇది మాదంటే మాదే..., ఎట్ల మీదైతదండీ? మా దగ్గర ఎన్నో సర్వే నంబర్లు, రెండింటి మధ్యన డిస్ప్యూటబుల్ ల్యాండ్స్ ఉన్నాయి. కాబట్టి, దయచేసి మంత్రిగారు ఈ విషయంలో ఆలోచన చేయాలి. వీళ్ళ అత్యుత్సాహం.... ఒక్క మా నియోజకవర్గంలోనే కాదు, మొత్తం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఈ సమస్య ఉన్నది. మా ఆసిఫాబాద్ డి.ఎఫ్.ఓ. గారైతే.... ఇక ఆయన గురించి చెప్పడం చాలా ఇబ్బంది. వాళ్ళు రైతుల్ని ఎంత ఇబ్బందంటే, థర్డ్ డిగ్రీ..., పోలీసులు మరచిపోయిన థర్డ్ డిగ్రీని ఫారెస్ట్ అధికారులు ఉపయోగించారు. నేను రెండు రోజులు సిర్పూరు ఫారెస్టు రేంజ్ ఆఫీసు ముంగట నిరాహారదీక్షకు కూర్చుంటే, శ్రీధర్‌బాబు గారే ఫోన్ చేసి, నేను సమస్య పరిష్కరిస్తా అని చెప్పి, తనే విరమింపజేసిన్రు.

కానీ, ఎందుకు ఈ ఫారెస్ట్ అధికారులను వాళ్ళు కాపాడుతున్నారు? హెలీ కరెప్ట్ అండ్ ఇనెఫిషియంట్. ఎన్నో వందలాది టేకు చెట్లను స్మగ్లర్లు ఎత్తుకు పోతుంటే, వాళ్ళ మీద చర్యలు లేవండి. పోడు రైతుల మీద వాళ్ళ దౌర్జన్యాలూ, దాష్టీకాలూ. ఇంత థర్డ్ డిగ్రీ ప్రయోగించి, వాళ్ళను అడ్డగోలుగా హింసిస్తూ ఉంటే సీనియర్ ఫారెస్ట్ అధికారులెవ్వరూ కూడా మందలించిన పాపాన పోవడం లేదు.

ఎంత దారుణమంటే, హైదరాబాద్ చుట్టుప్రక్కలా ఎంతమంది సీనియర్ ఫారెస్ట్ అధికారులున్నారో ఒకసారి మీరు అంచనా వేయండి అధ్యక్షా. మొత్తం సీనియర్ ఫారెస్ట్ అధికారులు మొత్తం హైదరాబాద్ చుట్టే ఉన్నారు. ఎవ్వరూ కూడా ఫీల్డ్‌లోకి పోతలేదు. ఓన్లీ జూనియర్ ఆఫీసర్స్ ఆర్ ఇన్ ద ఫీల్డ్. వాళ్ళ మీద పర్యవేక్షణ లేదు. వాళ్ళకు భయం లేదు, భక్తి లేదు, జవాబుదారీతనం లేదు.

మాదగ్గర కర్జెల్లి రేంజ్ అని ఉన్నది. 600ల టేకు చెట్లు కొట్టేశారు. మేము మొత్తం ఫోటోలతో సహా డి.ఎఫ్.ఓ. గారికీ, డి.సి.సి.ఎఫ్. గారికి కూడా ఇచ్చినం. ఒక్కరి మీద కూడా యాక్షన్ లేదు. ఒక్క మాఫియాలాగా నడుంపుతున్నారు. దీన్ని అరికట్టాల్సిన అవసరమున్నది. ఇదొక్కటే కాదు, అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకోవడం, నక్సలైట్ల ప్రాబల్యం ఉన్న రోజు వాళ్ళడ్డుకున్నారు. ఇవాళ వాళ్ళ పాత్రను ఫారెస్ట్ అధికారులు పోషిస్తున్నారు. ఇదెక్కడి న్యాయం.

3.5 మీటర్ల రోడ్డు ఉన్నది. గతంలో వేసిన రోడ్డు. 40 ఏండ్ల క్రితం వేసిన రోడ్డుకి బి.టి. రెన్యువల్‌కు అడ్డుకుంటున్నారు... ఫారెస్ట్ కన్సర్వేషన్ యాక్ట్. మా దగ్గర ఇంకా వైల్డ్ లైఫ్ యాక్ట్. ఎందుకంటే, టైగర్ కారిడార్ మాది. ఎన్ని రకాలుగా ఇబ్బంది పెడుతున్నారంటే, ఇప్పుడే సత్యన్న గారు చెప్పినట్లు, బోరింగ్ వేయనిస్తలేరు, ఏదీ... చిన్న కరెంటు తీగ కూడా గుంజనిచ్చే పరిస్థితి లేదు. మాలఫైడ్ ఇన్టెన్షన్‌తోటి చేస్తునారు అధ్యక్షా. ఇది కావాలని చేస్తున్నారనే నా అనుమానం. ఎందుకంటే, గతంలో 40, 50 సంవత్సరాల క్రితం వేసిన రోడ్డుకి బి.టి.రోడ్డు వేసేందుకు మళ్ళీ ఎందుకు అటవీ రెన్యువల్ కావాలి అధ్యక్షా. సేమ్, షోల్డర్స్ కూడా ఇంక్రీజ్ చేయం. సేమ్ విడ్త్, మూడున్నర మీటర్ల మీద నుంచే పోతామని చెప్పినాం. అదే బి.టి. రెన్యువల్‌కి కూడా ఒప్పుకుంటలేరంటే, అదే రోడ్డు నుంచి ఫారెస్ట్ అధికారులు పోతారు. రోజూ వాళ్ళకి ఆ రోడ్డు అక్కరకి వస్తుంది గానీ, బి.టి. రెన్యువల్ చేస్తాము, ఆ రోడ్డేస్తామంటే మమ్మల్ని అడ్డుకునే పరిస్థితి ఉంది. కాబట్టి, తప్పకుండా దీనిమీద చర్యలు తీసుకోవాలి.

మా ప్రాంతంలో పెద్ద పులులు తిరుగుతున్నాయి. ఇద్దరిని మూడు నెలల క్రితం చంపేశాయి. ఇద్దరిని నోట కరుచుకొని తీసుకుపోయి వాళ్ళిద్దరినీ చంపాయి. రెండు పులులను మనుషులు ఉచ్చులు బిగించి చంపారు. మనుషులేమో పులులను చంపుతారు, పులులేమో మనుషులను చంపుతాయి. ఈ ఉపద్రవంలో... ఎవరికి ఎవరు సమాధానం చెప్పాలో ఒకసారి ఆలోచన చేయండి.

యానిమల్–హ్యూమన్ కాన్ఫ్లిక్ట్ చాలా పెద్ద ఎత్తున జరుగుతోంది. దీన్ని అరికట్టాల్సిన అవసరమున్నది. గౌరవ మంత్రిగారు శాసనసభకు స్పష్టమైన హామీ ఇవ్వాలి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజాప్రతినిధుల తరఫున నేను అడుగుతున్నాను. మీరు ఆదేశాలివ్వలేదనేది మాకు నోటి మాటగా చెప్తున్నారుగానీ, అధికారుల వ్యవహారశైలి పూర్తి భిన్నంగా ఉన్నది. దీనికి సమాధానం చెప్పండి. పోడు రైతులను ఆదుకోండి. వెనకబడ్డ ప్రాంతం. ఇంకా వెనక్కి నెట్టివేయబడితే ఇంక మేము బ్రతికే పరిస్థితి ఉండదు. ఆ ప్రాంతం ఖాళీ చేయాల్సిన పరిస్థితి వస్తుంది. లేకపోతే, వేరే ప్రాంతానికి పోవాల్సిన పరిస్థితి వస్తుంది. కాబట్టి, దయచేసి, మంత్రిగారు స్పష్టమైన హామీ ఇస్తారని ఆశిస్తూ, సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, సభ్యులు చెప్పిన వివరాలన్నీ కూడా నోట్ చేసుకోవడం జరిగింది.

3.50 సా. **శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి**:- అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. నా యొక్క ప్రశ్న రెవెన్యూ మంత్రిత్వ శాఖకి. ఎందుకంటే, మా ఏరియా విపరీతంగా ల్యాండ్ కబ్జాలకు గురవుతోంది. Particularగా సర్వే నెంలు.582, 583. అల్వాల్‌లో ULC ల్యాండ్ ఉంది, దీనికి సంబంధించి డబుల్ బెంచ్ సెప్టెంబర్, 2023లో కలెక్టర్‌గారికి ఒక డైరెక్షన్ ఇచ్చింది. దాంట్లో ఎంత వరకు కబ్జా అయింది? ఏమైంది అనే దాని మీద చర్యలు తీసుకోవాలి. దాని ఎంక్వైరీ చేయమంటే, నేను కూడా నాలుగు సార్లు కలెక్టర్‌గారికి లెటర్లు ఇచ్చినా ఉపయోగం లేకుండా ఉంది..

అదే విధంగా, మొన్నటికి మొన్న హిందూ గ్రేవ్ యార్డ్‌లో ఒక temporary dumping yardని ఏర్పాటు చేశారు. ఇది సర్వే నెంలు. 198,199లో ఉంది. దీనిలో కార్గిల్ వార్ హీరో రామ్‌చందర్‌గారి సిమెట్రీ కూడా ఉంది. దీంట్లో పెద్దయెత్తున రాంకీ సంస్థ ప్లాస్టిక్ దందా చేస్తుంది. సార్టింగ్ అక్కడ చేయద్దు, సోర్స్‌లోనే చేయాలన్నది పట్టించుకోకుండా వాళ్లు అక్కడ మొత్తం ప్లాస్టిక్ దందాకు తెరలేపారు. సర్వే నెం. 274, నేరెడ్‌మెట్‌లో ప్రభుత్వ భూమిని కూడా చొరబట్టారు. మా దగ్గర ఎక్కడ బ్లూ షీట్లు వేసి ఉన్నాయంటే అక్కడ ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతోందని మనం అనుకోవచ్చు. అదే విధంగా, భూదాన్ ల్యాండ్లు సర్వే నెంలు. 538, 539,540,541లలో ఇసుక వ్యాపారం చేస్తున్నారు. ఇక్కడ బస్సులు ఆపుకుంటారు. ఈ భూదాన్ ల్యాండ్‌ను ప్లే గ్రౌండ్ కోసం ఇవ్వమంటే కూడా మాకు ఇవ్వడం లేదు.

అదే విధంగా, సర్వే నెం. 844, ఇది interesting Survey number. ఎందుకంటే, ఇది హైదరాబాదుకు మరియు మా మల్కాజ్‌గిరి జిల్లాల మధ్యలో ఉన్న సర్వే నంబర్. ఇక్కడ సర్వే చేయమని చెప్పి కలెక్టర్‌కి కాళ్లు మొక్కడం ఒక్కటే తక్కువుండే. ఎందుకంటే, ఈ ఎమ్మార్వో, మల్కాజ్‌గిరి, ఎమ్మార్వో.. మారెడ్‌పల్లి మధ్యలో ఇది ఉంటది. అంటే ప్రభుత్వ భూమిని ఎలా కబ్జా పెడుతున్నారంటే మొత్తం సొంత భూములెక్క అనుకుంటున్నారు. ఇంతకు ముందు శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ హైడ్రాను వెనుకేసుకువచ్చారు. అంటే, తప్పులేదు.. ఇన్నేండ్ల నుంచి అరాచకాలు జరుగుతూ ఉన్నాయి, వాటిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది, కానీ, ఒక్క విషయం నేను చెప్పాలనుకుంటున్నదేమిటంటే ఆ హైడ్రా మా దగ్గర పని చేయదా? హైడ్రా ఒట్టి ఎవరి మీదో చెప్పిన వాళ్ళ మీద పని చేస్తుంది కానీ, మా పేదల మీద పని చేస్తుంది కానీ, ఇక్కడ కబ్జాలకు గురవుతున్నాయని హైడ్రా అధికార్లకు చెప్పినా, కలెక్టర్‌కు చెప్పినా ఇంకా ఎవరికి చెప్పినా కానీ పని చేయదా?

ఇంకొక విషయం, మా దగ్గర ఒక వక్ఫ్ ల్యాండ్ ఉంది. 384 ఎకరాల వక్ఫ్ ల్యాండ్ ఇనాళ 22– AA క్రింద రిజిస్ట్రేషన్ శాఖ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో లావాదేవీలను నిషేధించింది.

గత 30 సంవత్సరాల నుంచి ఈ భూములల్లో కనీసం మినిమమ్ 16,569 ప్రాపర్టీ ట్యాక్స్ ఐడెంటిఫికేషన్ నెంబర్స్‌తోటి ఇవాళ ఇండ్లున్నాయి. దీనిలో ఈ రకమైన చర్యలు వారు చేపట్టారు. దీని లావాదేవీలు జరుపుకునేటట్లయితే కొంచెం ఓపెన్ చేయాలని అడుగుతున్నాం. ఎందుకంటే, 40 కాలనీలు వంద సర్వే నెంబర్ల మీద వున్నాయి. ఇందులో ఖాళీ ఉన్న ఒక్కటే జాగా 398,399లో 20 ఎకరాలు ఇదే వక్ఫ్ ప్రాపర్టీ నోటీస్ ఉంది. దానికి రీసెంట్లీ పోలీస్ అధికార్లు మొత్తం పోయి దాన్ని కబ్జా చేసి వేరేవాళ్ళకిప్పించారు. దాని కింద CEO, Waqf Board ను అడిగి అయ్యా, దీనిమీద 52– A క్రింద నోటీస్ ఇవ్వండని అంటే, వాళ్ళసలు పట్టించుకోవట్లేదు. నేనెందుకు చెబుతున్నానంటే మాకు కలెక్టర్‌ను అడిగి, ఒక నాలుగు సార్లు లెటర్లు రాసి ఇప్పుడు యాక్షన్ టేకన్ రిపోర్ట్‌కి నేను కలెక్టర్‌కి ఆర్.టి.ఐ. క్రింద పెట్టాల్సి వచ్చింది, ఏం యాక్షన్ తీసుకుంటున్నారు ఈ కబ్జాల మీద అని అడగడానికి. ఎందుకంటే, మాకు UPHCs 6 శాంక్షన్ అయి ఉన్నాయి. దానికి ల్యాండ్ ఇవ్వట్లేదు, రెండు లైబ్రరీలకు సెస్ రూపంలో డబ్బులు పడి ఉన్నాయి. ల్యాండ్ ఇవ్వమంటే కలెక్టర్ ఏమంటారంటే మీరే ల్యాండ్ వెతుక్కోండి, ఎక్కడుందో మాకు ల్యాండ్ చెప్పండి, మేమిస్తాం అంటున్నారు. కబ్జాలకు గురవుతున్న ల్యాండ్ మీదైతే చర్యలు తీసుకోరు కానీ మాకేమీ లేదు, ఒక ఫైర్ స్టేషన్‌కు అడుగుతున్నాం. అదే విధంగా, ఇంతవరకూ నాకు ఒక ఎమ్మెల్యే ఆఫీస్ లేదు, ఒక PA ను కూడా ఇంతవరకూ ఇవ్వలేదు.

అదే విధంగా, మా దగ్గర ముస్లిమ్స్, క్రిస్టియన్లకు గ్రేవ్‌యార్డ్ సమస్య అధికంగా ఉంది. ఈ ల్యాండ్లను వాళ్ళకివ్వండంటే కూడా వాళ్ళకు ఇవ్వడం లేదు. అంగన్‌వాడీలు...(మైక్ కట్ చేయబడింది)

(అంతరాయం)

శ్రీమతి కొండా సురేఖ:- సభ్యులు చెప్పిన వివరాలు నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

శ్రీ శ్రీగణేశ్:- మా కంటోన్మెంట్ ప్రజల సమస్యల మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు చెబుతున్నాను. ప్రతి పేదవాని కల వానికి సొంత ఇల్లు ఉండాలి, సొంత ఇల్లు ఉన్నవారికి అన్ని మౌలిక వసతులు కలిగి ఉండాలని ప్రతి పేదవాడు కోరుకుంటారు. అదే మాదిరిగా మా నియోజకవర్గంలో సుమారు 11,000 మంది కుటుంబాలు defence landలో, civil aviation land లో నివసిస్తున్నారు. నివసిస్తున్నవారికి కనీస మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. అందులో defence land అయిన సాయిబాబా హట్స్, చిన్న కమేలా, మడ్‌ఫోర్ట్ హట్స్, 108 బజార్‌వారు, నందమూరినగర్, సెంట్రల్ బ్యాట్రీ, రెడ్డీ కాంపౌండ్‌లో డిఫెన్స్ ల్యాండ్స్ సార్. అదే మాదిరిగా సివిల్ ఏవియేషన్ ల్యాండ్‌లో ఉన్నవారు అన్నానగర్, రసూల్‌పురా, ఇందిరమ్మనగర్, శ్రీరంగ బస్తీవాళ్ళకు కనీసం మౌలిక వసతులు లేవు. త్రాగునీటి సమస్య, వాడుకునే నీటి సమస్య, సివరేజ్ లైన్ లేక, రోడ్లు కూడా సరిగా లేక కనీసం కొన్ని డిఫెన్స్ ఏరియాలలో బస్తీలల్లో టాయిలెట్స్ కూడా లేవు. వాళ్ళప్పటికీ మహిళలకు కూడా కాలకృత్యాలు తీర్చుకోడానికి కొండల దగ్గర,గుట్టలలోకి వెళ్లాల్సి వస్తుంది. మనం మహిళల ఆత్మగౌరవం గురించి మాట్లాడుతాం, మా కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఈ డిఫెన్స్ ల్యాండ్‌లో ఉన్న వాళ్ళకి ఇప్పటికీ ఆత్మగౌరవం చంపుకోని వారు బయటకు వెళ్ళే పరిస్థితి. వీళందరూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే వీరి సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశించారు కానీ, గత పది సంవత్సరాల్లో ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోకుండా పది సంవత్సరాలైంది, ఇప్పటివరకూ ఈ సమస్య పరిష్కారం కాలేదు. ఈ సమస్యను పరిష్కరించడానికి defence landలో, civil aviation land లో ఉన్నవాళ్ళకి exchange of land చేసిచ్చి, వాళ్ళకు సొంత ఇల్లు ఇచ్చి అన్ని మౌలిక వసతులు కల్పించాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రాసెస్ లేట్ అయితే వారికి డిఫెన్స్ వారితో మాట్లాడి ఈ టాయిలెట్స్, మౌలిక వసతులన్నీ కల్పించే విధంగా చూడాలని కోరుతున్నాను. ఈ అవకాశమిచ్చిన తమరికి ధన్యవాదాలు.

శ్రీమతి కొండా సురేఖ:- సభ్యులు చెప్పిన వివరాలు నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- గౌరవ స్పీకర్‌గారి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను, చాలా మంది సభ్యులు మాట్లాడాల్సి ఉంది. Let them restrict to one subject. ఏదైనా పార్టీ పరంగానే.. ఎందుకంటే, రాజేశ్వర్ రెడ్డిగారు 15 నిముషాలు మాట్లాడితే వారి సభ్యులదంతా అవకాశం పోతుంది.

(అంతరాయం)

నేను ఉదాహరణకు చెబుతున్నాను. నేను అందరూ కూడా సహకరించమని కోరుతూ ఉన్నాను. One Subject, specify the Department, ఒక సబ్జెక్ట్ చెబితే అందరికీ అవకాశం వస్తుంది. దయచేసి అందరూ కూడా ఛైర్‌కు సహకరించమని కోరుతూ ఉన్నాను.

శ్రీమతి మట్టా రాగమయి:- ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు నేను ఇరిగేషన్ గురించి మాట్లాడుతున్నాను. మాకు సత్తుపల్లి నియోజకవర్గంలో కల్లూరు మండలం దగ్గర NSP క్రింద పులేబంజర్ మేజర్–2 ఉంది. గతంలో ఎప్పుడో శాంక్షన్ అయింది. కాకపోతే కాల్వ నిర్మించకుండా ఒక తూము ఒక్కటి కట్టి వదిలేశారు. దాని వల్ల రెండు విధాలుగా నష్టం జరుగుతోంది. అక్కడ తూము ద్వారా వచ్చే నీళ్ళతో ఆ పక్కన రైతుల పొలాలు ముంపుకు గురై నష్టమవుతుంది. అలాగే, ఆ కాల్వ నిర్మించకపోవడం వల్ల వేయి ఎకరాల ఆయకట్టుకు నీరందట్లేదు, వాళ్ళు ప్రైవేటుగా మోటర్లు పెట్టుకొని నీళ్ళు తోడుకోవాల్సి వస్తోంది. కనుక సత్వరమే కాల్వ నిర్మాణానికి మీరు అనుమతిని మంజూరు చేయించి, రైతులకు న్యాయం చేకూర్చాలని నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. Thank you.

శ్రీమతి కొండా సురేఖ:- సభ్యురాలు చెప్పిన వివరాలు నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

4.00 సా. **శ్రీ పాడి కౌశిక్ రెడ్డి**:- అధ్యక్షా ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. నేను రెండు నిమిషాలే మాట్లాడతాను. మా హుజూరాబాద్ నియోజకవర్గంలో ఒక స్పోర్ట్స్ గ్రౌండు ఉంది. ఆ గ్రౌండు అభివృద్ధికి పదికోట్ల రూపాయలు శాంక్షను అయి ఉంది. 20 శాతం పనులు పూర్తయ్యాయి. ఇది ప్రొసీడింగ్ కాపీ (కాపీని స్పీకరుగారికి చూపిస్తూ). దయచేసి అది పూర్తిచేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మా రవాణాశాఖ మంత్రిగారు ఇక్కడనే ఉన్నారు. మా కమలాపూర్ మండలంలో రూ. 1 కోటి 75 లక్షలతో బస్టాండును నిర్మించాము. ఇంకొక కోటి రూపాయలు అయితే పూర్తి స్థాయిలో దాని నిర్మాణం పూర్తవుతుంది. తమరిని కూడా రిక్వెస్టు చేశాను. అది కూడా పూర్తి చేస్తే అయిపోతుంది అధ్యక్షా.

అధ్యక్షా, మా ఉప్పల్‌లో 45 కోట్ల రూపాయలతో బ్రిడ్జి కట్టాము. ఆ బ్రిడ్జి స్టేట్‌వైడ్ ఇస్యూగా అయిపోయింది. ఈ రోజు కరీంనగర్ జిల్లాలో ఉన్న పార్లమెంటు సభ్యుడు బి.జె.పి పార్లమెంటు సభ్యుడు. ఇప్పటిదాకా ఉన్న బండి సంజయ్ గారు, సోకాల్డ్ మంత్రిగారిని ఇప్పటిదాకా రెండుసార్లు గెలిపించారు. మా హుజూరాబాద్ నియోజకవర్గం ప్రజలు వారికి ఓట్లు వేశారు. బ్రిడ్జి పూర్తి చేయడానికి.. ఏదైతే రైల్ వే మీద కట్టాలో, ఆ బ్రిడ్జి కట్టలేదు. కానీ బయట మాత్రం పెద్దపెద్ద మాటలు మాట్లాడుతుంటారు. మా హుజూరాబాద్ నియోజకవర్గం ప్రజలు ఆయనకి ఓటు వేశారు. సెంట్రల్ ఫండ్లు తెచ్చి పనులు పూర్తి చేయకుండా నాలుగు సంవత్సరాలు అవుతుంది అధ్యక్షా.

ఇంకొకటి అధ్యక్షా, నేను క్రికెటర్‌గా శ్రీధరన్నను అడుగుతున్నాను. శ్రీధర్‌బాబు గారికి కూడా క్రికెట్ అంటే చాలా ఇష్టం. మన రాష్ట్రంలో ఇద్దరు ఉమెన్ క్రికెటర్లు అండర్ –19 ఇండియా వరల్డ్ కప్‌కి సెలెక్టు అయ్యారు. ఒకరిపేరు త్రిష, ఇంకొకరి పేరు ధృతి. గవర్నమెంటు కూడా వారికి చాలా సపోర్టు చేసింది. త్రిష గారికి ఒక కోటి రూపాయలు ఇచ్చారు. కానీ ధృతికి కేవలం పది లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చారు. కానీ వారిద్దరూ 15 మెంబర్ల స్క్వాడ్ టీంలో ఉన్నారు. ఇద్దరికీ కూడా కోటి రూపాయలు ఇవ్వాలి. మీరు త్రిషకి ఇచ్చారు, ధృతికి కూడా కోటి రూపాయలు ఇవ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే మొన్న మనం ఛాంపియన్ ట్రోఫీ గెలిచాము. ఆ ఛాంపియన్ ట్రోఫీ గెలిచినపుడు ఇండియన్ టీంకి 15 స్క్వాడ్‌లో ఉంటే బిసిసిఐ ఒక్కొక్కరికి మూడు కోట్ల చొప్పున 15 మందికి రూ. 45 కోట్లు ఇచ్చింది. కాబట్టి ఇక్కడ ప్రభుత్వం త్రిషకి ఒక కోటి రూపాయలు ఇచ్చినపుడు, ధృతికి పది లక్షలే ఇచ్చారు. దయచేసి తనకి కూడా కోటి

రూపాయలు ఇవ్వాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాలన్నీ నోట్ చేసుకున్నాను.

శ్రీ కాటిపల్లి వెంకటరమణా రెడ్డి:- అధ్యక్షా, ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగుల గురించి మాట్లాడి, ఆ సమస్యని మీ ద్వారా పరిష్కరించాలని విన్నవించుకుంటున్నాను. ప్రభుత్వ ఉద్యోగులకు రావలసినటువంటి టి.ఏ, డి.ఏ, సరెండర్ లీవ్స్, పి.ఎఫ్, పి.ఆర్.సి, పి.ఆర్.సి ఎరియర్స్, డి.ఏ ఎరియర్స్.. ఇవన్నీ కూడా రావలసి ఉన్నాయి. రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ క్రింద నేను పెడితే ఒక్క పోలీసు డిపార్టుమెంటు వారికే 352 కోట్ల రూపాయలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈరోజు ఉద్యోగస్తులందరికీ పేమెంటు ఇవ్వమని అంటే.. ముఖ్యమంత్రిగారు నాలుగైదురోజుల క్రింద ఒక సమావేశంలో ఏమి మాట్లాడారు అంటే ప్రభుత్వానికి ఇచ్చే పరిస్థితి లేదు, ఇంకా సమయం పడుతుంది, మీరు ధర్నాలు, స్ట్రైక్‌లు చేయకుండా ఓవర్ టైం వర్కు చేయండి, అవసరమైతే ఇంకా మూడునాలుగు గంటలు ఎక్కువ పనిచేయండని ఉద్యోగస్తులకు చెప్పడం జరిగింది. నిజంగా అలా పనిచేస్తే సంతోషమే. కానీ, ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ గానీ, రిటైర్మెంటు అయిన వాళ్ళకి ఒక్క రూపాయి అయినా చెందలేదు వాళ్ళు రిటైర్ అయ్యి సంవత్సరం అవుతున్నా గానీ. ఇప్పటి వరకు అదే సమస్య కంటిన్యూ అవుతున్నది. ప్రతి నెలా పందలమంది రిటైర్ అవుతున్నారు. వారికి ఇవ్వాల్సినటువంటి బెనిఫిట్లు ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందిపడుతున్నారని చెపుతున్నాను. దీనివల్ల ప్రజలకు సేవ చేస్తున్నటువంటి అధికారులు రేపు తప్పుదారిన పోయే అవకాశం ఉంటుందని నేను మీకు తెలియజేస్తున్నాను. కాబట్టి ఎట్టి పరిస్థితులల్లో ప్రభుత్వం ఈ సమస్యను తొందరగా పరిష్కరించాలి. లేకపోతే గతంలో ఉద్యోగులకు వ్యతిరేకంగా పోవడం వల్ల, ఉద్యోగులకు ఇబ్బంది కావడం వల్ల రెండు ప్రభుత్వాలూ కూలిపోయాయి. గత చరిత్రలు చెప్తున్నాయి. మీరు అది ఒకసారి దృష్టిలో ఉంచుకుని ఉద్యోగస్తులకు, పోలీస్ డిపార్టుమెంట్‌కు టి.ఏ, డి.ఏలు అన్నీ కూడా క్లియరు చేయాలని కోరుకుంటూ, ఇలాంటివి మరొక్కసారి డిలే కావద్దని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేసుకుంటున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు దీనిమీద సరైన నిర్ణయం తీసుకోవాలి. పేపరు యాడ్లు కానీ, వివిధ కార్యక్రమాలకు కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. కానీ ఉద్యోగస్తులకు ఇవ్వకపోవడం వల్ల ఉద్యోగస్తుల ఆలోచన ఇబ్బందికరంగా మారినపుడు ప్రజలకు సేవచేసే పరిస్థితి తగ్గుతుంది. ప్రజలకు ఇబ్బంది మొదలవుతుంది. కాబట్టి ఖచ్చితంగా ఉద్యోగస్తులకు త్వరలోనే ఈ బకాయిలన్నీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ బి.జె.పి సభ్యులు చెప్పిన అంశాలన్నీ నోట్ చేసుకున్నాను.

SRI MOHAMMED MUBEEN:- Thank you Speaker Sir. In my Bahadurpura Assembly Constituency, works of Nala widening are pending since last two years. One Nala runs from the Slaughter House, Bahadurpura to Akbar Hussain Hospital while the other Nala runs from Majid Kirana Store to Musi River. The works have not yet been started. We frequently speak with the concerned Officers who always say that Contractors are not getting their money as a result of which they have kept the works pending. Similarly, one more Nala runs from Mohammedia Colony to Teegalkunta. Work has been done only till Mustafa Nagar and the remaining work has not been done. That Nala has also not been completed. In the same way, a box drain near Guntal Shah Baba Dargah has been constructed. 75% of the Nala work has been completed while the remaining 25% work has to be completed. That work is also required to be completed. No Contractors are taking up the SNDP Nala works. I would be grateful if the SNDP Phase-II works are sanctioned. This is the month of March. After two months of April and May, rainy season will start from June wherein there is every likelihood of the flood waters entering the houses. In Bahadurpura Assembly Constituency, Nala work near Masjid-e-Bilal is certainly required to be done as in the event of rainfall, rain water gets stagnated at the X Roads and traffic jam is

experienced. So, through you, I would like to request the Government to get the above mentioned works done as early as possible for which I shall be thankful. Thank you.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ మైనారిటీ సభ్యులు చెప్పిన అంశాలన్నీ నోట్ చేసుకున్నాను.

శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి:- అధ్యక్షా, జూరాల ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌తో మా నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం దగ్గర దగ్గర రెండు లక్షల ఎకరాలకి నీరు అందించే పథకం. గత రెండు సంవత్సరాలుగా రేలంపాడు అనే రిజర్వాయర్.. రాజశేఖరరెడ్డిగారి హయాంలో ఆ ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. 4 టిఎంసిల కెపాసిటీగల రిజర్వాయర్ 2 టిఎంసి దగ్గర లీకేజీలు రావడం వల్ల రెండు లక్షల ఎకరాలకి అంటే 13 టిఎంసిలు నింపే ఆ ఎత్తిపోతల పథకం ద్వారా రెండు లక్షల ఎకరాల పంట ప్రశ్నార్థకం అయింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కూడా 14-15 నెలలు అవుతుంది. చాలా సందర్భాలలో ముఖ్యమంత్రిగారిని అదేవిధంగా నీటిపారుదల శాఖా మంత్రిగారిని కలిసి విన్నవించుకున్నాం. ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం లభించలేదు. దయచేసి ప్రభుత్వం మరొక్కసారి పునరాలోచించి ఆ లీకేజీని అరెస్టు చేయాలని కోరుకుంటున్నాను. ఎన్నిసార్లు చెప్పినా కూడా.. గతంలో ముఖ్యమంత్రిగారు మా జిల్లా పర్యటనకు వచ్చినపుడు చెప్పడం జరిగింది. చాలాసార్లు జీరో అవర్‌లో చెప్పినా కానీ, మంత్రిగారు రాసుకుంటున్నారు తప్ప ప్రయోజనం కలగట్లేదు. ఒక శాసన సభ్యునిగా మాకు జీరో అవర్‌లోనే అవకాశం వస్తుంది. జీరోఅవర్లో వచ్చిన అవకాశాన్ని కూడా.. ఎక్కడ ప్రశ్నలు ఇచ్చినా వాటికి జవాబులు కూడా రావడం లేదు. ఊరికే మంత్రులు రాసుకుంటున్నాము అని చెప్తున్నారు, కానీ దానికి సంబంధించిన జవాబు మాకు రావాలి కదా? ఇది ఇప్పటికీ నేను నాలుగు సార్లు అడిగాను. ఇప్పటివరకు ఎటువంటి ప్రయోజనం కలగలేదు. దయచేసి ఒక్కసారి ఆలోచించాలని కోరుకుంటున్నాను.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన వివరాలను నోట్ చేసుకోవడం జరిగింది.

4.10 సా. **శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి**:- ధన్యవాదాలు అధ్యక్షా. నిన్న కాక మొన్న, 22.3.2025 రోజున అకాల వర్షాలు పడడం ద్వారా మా మాడుగుల మండలం, కల్వకుర్తి నియోజక వర్గంలో దాదాపుగా 4 వేల ఎకరాల్లో మక్కజొన్న పంట ఈదురు గాలులు రావడం ద్వారా పడిపోయినాయి. ఇక్కడనే గౌరవ వ్యవసాయ శాఖ మంత్రిగారు ఉన్నారు. వ్యవసాయ శాఖ అధికారులకు ఈ విషయంలో ఆదేశాలు ఇచ్చినట్లుగా ఇక్కడికి వస్తున్నప్పుడు మాకు తెలిసింది. మరి పంట నష్టం ఏదైతే జరిగిందో, తక్షణమే వారికి పరిహారం ఇప్పించే విధంగా ప్రభుత్వాన్ని, ముఖ్యంగా వ్యవసాయ శాఖామాత్యులను కోరుతున్నాను. అదే విధంగా కరెంటు స్తంభాలు కూడా చాలా పడిపోయినాయి. దాదాపు 8 గంటలు కరెంటు కూడా లేదు. పడిపోయిన స్తంభాలను రిస్టోర్ చేయలేదు. ప్రభుత్వం సంబంధిత శాఖ అధికారులకు చెప్పి, తగు చర్యలు తీసుకోవాలని గుర్తు చేస్తున్నాను.

ఇరిగేషన్ డిపార్టుమెంటు వారు గత ప్రభుత్వ కాలంలో కాలువలు తవ్వినారు, ముఖ్యంగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం చాలా సంవత్సరాల నుండి జరుగుతూ ఉంది. అది ఇప్పటికీ ఇంకా పూర్తి కాలేదు. ఇంజనీర్లతో మాట్లాడుతున్నప్పుడు అయిపోతుందని చెబుతున్నారు కాని ఇంకా పెండింగ్‌లోనే ఉంది. అందులో ముఖ్యమైనది వర్షాలు వచ్చినప్పుడు ఈ కాలువలు కొట్టుకొని పోతున్నాయి. ఎక్కడికక్కడ గండ్లు పడుతున్నాయి. నేను కూడా ఒక ఇంజనీరునే కాబట్టి, అక్కడి ఇంజనీర్లకు ఒక సూచన చేశాను. అక్కడ డైవర్షన్స్ పెట్టవలసిన అవసరం ఉంది. వర్షాలు బాగా వచ్చినప్పుడు, గండ్లు పడుతున్నాయి. ప్రభుత్వం ఎన్నో వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఈ రకంగా గండ్లు పడినట్లయితే, వేలాది ఎకరాలు మట్టి, ఇసుకతో నిండిపోతుంది, నీళ్లు ఎక్కడికో వెళ్లిపోతున్నాయి. ఈ కొనకు tail end అయినటువంటి కల్వకుర్తి వరకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. నేను ప్రభుత్వానికి, ముఖ్యంగా ఇరిగేషన్ శాఖ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. వర్షాకాలంలో డైవర్షన్స్ అవసరము. అదే విధంగా ఈ కాలువలకు గేట్ వాల్వ్స్ కూడా పెట్టవలసిన అవసరం ఉంది. లాస్ట్ వరకు నీళ్లు రావు. వందల కిలోమీటర్ల

వరకు తవ్వినాము కాని అక్కడ నీళ్లు వచ్చేటటువంటి పరిస్థితి లేదు. వర్షాలకు నీళ్లు పోతున్నాయి, తరువాత మోటర్లు ఆన్ చేస్తే, ఒకే దగ్గరకు నీళ్లు వెళ్లిపోతున్నాయి, మిగతా పొలాలకు వచ్చే పరిస్థితి లేదు. అందుకని ఈ ఎండాకాలంలో, మళ్లీ వరదలు వచ్చే లోపల ఈ గేట్ వాల్వ్స్ మరియు డైవర్షన్స్ దానికి బిగించాల్సిన అవసరం ఉందని మీ ద్వారా ఇరిగేషన్ శాఖామంత్రిగారికి నేను గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా మొన్న కురిసిన వర్షాలకు 3 చెరువులు తెగిపోయినాయి. తలకొండపల్లి మండలం. ఇప్పటి వరకు రిక్వెస్ట్ చేస్తూనే ఉన్నాం. ఆ కట్టలు మాత్రం ఇప్పటివరకు వేయించలేదు. మహమ్మద్ ఖాన్ చెరువు, అలాగే పండుగొని చెరువు దాని అలుగంతా పోయింది. ఈ వచ్చే వర్షాకాలం వరకు అది చేయకపోతే రైతులకు ఉపయోగం ఉండకుండా పోతుంది. గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను. అక్కడ 3 చెరువులు పోయినాయి. వాటికి మరమ్మతులు చేయించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. మేము ఆ ప్రాంతానికి వెళితే ప్రజలు అడుగుతున్నారు, ఈ ఎండాకాలంలో వీటిని పూర్తి చేస్తారా, లేదా, వర్షాకాలం రాబోతున్నది అక్కడున్న ప్రజలు, ముఖ్యంగా రైతులు రిక్వెస్ట్ చేస్తున్నారు, డిమాండ్ చేస్తున్నారు.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- గౌరవ సభ్యులు పంట నష్టానికి సంబంధించి చెప్పారు. అందరి సభ్యుల ఆందోళన కూడా ఉంది. అందరూ ఆ విషయం కోసమే మిమ్మల్ని అవకాశం కోసం అడుగుతున్నారు. మేము ముఖ్యమంత్రిగారికి విషయం చెప్పాము, వారు ఆదేశాలిచ్చారు. ఈ రోజు నుండి అసెస్‌మెంట్ జరుగుతుంది. అధికారులకు ఆదేశాలిచ్చాము. తప్పకుండా మొన్న వచ్చిన అకాల వర్షాల వలన జరిగిన నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని, పరిహారం చెల్లించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ అనిల్ జాదవ్:- ధన్యవాదాలు అధ్యక్షా. మా బోథ్ నియోజకవర్గం చాలా మారుమూల ప్రాంతం. ఆసుపత్రి అవసరాలకు ఇటు నిర్మల్ పోవాలన్నా, అటు ఆదిలాబాద్ పోవాలన్నా 70 కిలోమీటర్లు పోవాలి. మా నియోజకవర్గ ప్రజలందరూ చాలా ఇబ్బంది పడుతున్నారు దగ్గరలో ఆసుపత్రులు లేకపోవడం వలన. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కమ్యూనిటి హెల్త్ సెంటర్, వంద పడకల ఆసుపత్రిగా చేయాలని చెప్పి జీ.ఓ. 431, తేదీ 3.8.2023 నాడు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఆ జీ.ఓ.తో పాటు సివిల్ వర్క్స్ కొరకు రూ. 18 కోట్లు కూడా మంజూరు చేయడం జరిగింది. కాని టెండర్ ప్రక్రియ కొంచెం ఆగి ఉంది.

కాబట్టి నేను ప్రభుత్వాన్ని, మా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్కగారిని కోరుతా ఉన్నాను, టెండర్ల ప్రక్రియను తొందరగా పూర్తి చేసి, మా నియోజకవర్గ ప్రజల ఆకాంక్షని పూర్తి చేయాలని కోరుతున్నాను. అలాగే మా నియోజకవర్గకేంద్రంలో ఇప్పటివరకు జనరల్ డిగ్రీ కళాశాల లేదు. మా పిల్లలు చదువుకోవాలంటే ఇదే అరువై, డైబ్భెకిలోమీటర్లు పోవాలి. నిర్మల్ పోవాలన్నా, ఆదిలాబాద్ పోవాలన్నా 70 కిలోమీటర్లు పోవాలి. రోడ్లు సరిగా లేవు, బస్సుల్లో పోవాలన్నా ఇబ్బంది. 70, 70 కిలోమీటర్లు ఎక్కడ్నుంచి పోవాలి అధ్యక్షా? కాబట్టి తక్షణమే డిగ్రీ కాలేజీ మంజూరు చేయాలి. మాకు ఇచ్చిన మూడు కొత్త మండలాలు సిరికొండగాని, బీంపూర్‌గాని, అదే విధంగా సొనాల గాని. మూడూ కొత్త మండలాలు అయినాయి కాబట్టి వీటికి కొత్త భవనాలు నిర్మాణం చేసి ఇవ్వాలి. ఈ మూడు కొత్త మండలాలకు మూడు జూనియర్ కాలేజీలు మంజూరు చేయాలని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను.

అలాగే ఖానాపూర్ శాసన సభ్యులు ఇంతకుముందు చెప్పారు. మాది మారుమూల అటవీ ప్రాంతం. మొత్తం అటవీ హక్కుల చట్టం క్రింద భూములు ఉంటాయి. గతంలో కూడా Three Phase కరెంటు ఏదైతే ఇచ్చారో, ఆ Three phase కరెంటు వైర్లు కూడా ఇప్పుడు తీసేస్తున్నారు. ఎంత ఘోరమైన పరిస్థితి అంటే, ఫారెస్ట్ వాళ్లని అడుగుతా ఉంటే టైగర్ జోన్ ఉందని ఒకరు, ఫారెస్ట్ జోన్ ఉందని ఒకరు చెబుతున్నారు. అనుమతులన్నా ఇవ్వండి లేకుంటే టైగర్ జోన్ అన్నా ఎత్తి పడేయండి. ఇటు ఫారెస్ట్ అనుమతులివ్వరు, మరోపక్క రోడ్లు వేయరు, బోర్లు వేయరు, కరెంటు ఇవ్వరు. చాలా ఘోరమైన పరిస్థితి కాబట్టి దీని మీద కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

మరొక అంశం ఏమిటంటే భూగర్భ జలాలు అడుగంటి పోయినాయి. పంటలు మొత్తం ఎండిపోతున్నాయి. వ్యవసాయశాఖ మంత్రిగారేమో వడగళ్ల వానకే నష్టపరిహారం ఇస్తామంటున్నారు. మరి పంటలు ఎండిపోతున్న వాళ్లకి కూడా ఈ నష్టపరిహారం ఇవ్వాలి. ఎందుకంటే నిన్ననే కుమ్మరి లింగన్న అనే ఒక రైతు తలమడుగు మండలం, కుప్పి గ్రామం, చెట్టుకి ఉరివేసుకుని చనిపోయాడు. ఆయన ఆరు ఎకరాల భూమిలో పంట కొరకు, దళారీల దగ్గర నాలుగు లక్షల రూపాయలకు బాకీ పడ్డాడు. పంటలు ఎండిపోయినాయి కాబట్టి ఆయన అప్పులు కట్టలేక, ఆత్మహత్య చేసుకున్నాడు కాబట్టి తక్షణమే నష్టపరిహారం అందించాలి, కరువు ప్రాంతంగా ప్రకటించాలని చెప్పి కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాము.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. నిర్మల్‌కి సంబంధించిన ఒక ఇష్యూని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. నిర్మల్‌లో ఇథనాల్ ఫ్యాక్టరీకి గత ప్రభుత్వంలో మంజూరై, అది ఇండస్ట్రియల్ ఏరియాలో కాకుండా, పచ్చటి పంట పొలాల మధ్య దానికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. అక్కడి గ్రామస్తులు, మండలంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేయడంతో, అప్పుడు రాష్ట్రప్రభుత్వం ఉద్యమకారుల మీద, ముఖ్యంగా మహిళల మీద కేసులు పెట్టారు అధ్యక్షా. చివరికి ప్రభుత్వం దిగివచ్చి,ఆ ఫ్యాక్టరీకి అనుమతులు నిలిపివేశారు. ఆ ఇథనాల్ ఫ్యాక్టరీకి పర్మిషన్ రద్దు చేశారు. ఆ ప్రకటన వలన ఉద్యమం ఆగిపోయింది గాని, మహిళా రైతులు, గ్రామస్తుల మీద పెట్టిన కేసులను ఇంకా విత్‌డ్రా చెయ్యలేదు. తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ ఉన్నాను దయచేసి ఆ కేసులన్నీ విత్‌డ్రా చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

4.20 సా. **శ్రీ కె.శంకరయ్య**:- ధన్యవాదాలు అధ్యక్షా, మా షాద్‌నగర్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీ పరిధిలో రెండు రైల్వే గేట్లు ఉన్నాయి. చటాన్‌పల్లి రైల్వే గేటుకు ROB పది సంవత్సరాల క్రిందట శాంక్షన్ అయినది కానీ, టెక్నికల్‌గా దానికి 3 ఆర్మ్స్ శాంక్షన్ చేయవలసి ఉంటే ఒకే ఆర్మ్ శాంక్షన్ చేశారు. అది Y జంక్షన్‌గా ఉంటుంది. రద్దీ బాగా ఉండడం వల్ల ప్రయాణీకులు చాలా ఇబ్బంది పడుతున్నారు. స్టేట్ గవర్నమెంట్ కొన్ని నిధులను కేటాయిస్తే ఆ పని పూర్తి అవుతుందని తెలియజేస్తున్నాను.

మా ప్రాంతంలో మల్టీనేషనల్, ఇంటర్నేషనల్ కంపెనీలొచ్చాయి. వాటికి తగినట్లుగా స్టేట్ గవర్నమెంట్ అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది గానీ, స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించబడడం లేదు. అదే విధంగా సిఎస్ఆర్ ఫండ్స్‌ను కూడా ఆ ప్రాంతానికి ఇవ్వడం లేదు. ఎవరు అధికారంలో ఉంటే వారే దండుకుపోతున్నారు. వీటిని ఆ ప్రాంతానికే కేటాయిస్తే వసతి కల్పించినవారమవుతాము.

తెలంగాణ ప్రాంతంలోని పవిత్రమైన జే.పి. దర్గాకు కోస వసతులు లేక వచ్చే యాత్రీకులు చాలా ఇబ్బందులు పడుతున్నందన గత మాజీ ముఖ్యమంత్రి మ్యాప్ చేసి వంద కోట్లు ఇస్తామని పదే పదే చెప్పడం జరిగింది. దాని అభివృద్ధి కూడా కుంటుపడింది కాబట్టి, ఈ దర్గా కోసం కొన్ని నిధులు కేటాయించాలని మీ ద్వారా కోరుతున్నాను.

మా ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు వ్యవసాయం మీద ఆధారపడకుండా పశువుల మీద ఆధారపడినందున పాల ఉత్పత్తిదారులు ఎక్కువగా ఉండి పశు సంపద ఎక్కువగా ఉంటుంది. వీటికి తగినట్లుగా వెటర్నరీ ఆసుపత్రులు ఎక్కువగా లేవు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా రైతుల మీద నిర్లక్ష్యంతోనో, నియామకాలు జరగకపోవడం వల్లనో వెటర్నరీ డాక్టర్లు లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా రిక్రూట్‌మెంట్‌ను చేపట్టి మాప్రాంతంలో వెటర్నరీ డాక్టర్ల కొరత లేకుండా చూడాలని మీ ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను.

శ్రీ బీర్ల అయిలయ్య:- ధన్యవాదాలు అధ్యక్షా. మా ఆలేరు నియోజకవర్గమంతా వెనుకబడిన, కరువు, బీద ప్రాంతం అధ్యక్షా. ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక వ్యవసాయం మీద ఆధారపడి వెనుకబడిన కరవు ప్రాంతం అధ్యక్షా. గతంలో కాంగ్రెస్ పార్టీ మా ప్రక్కన ఉన్నటువంటి

తపాస్‌పల్లి, నూబ్‌పేట రిజర్వాయర్ కట్టినందువల్ల ఆ ప్రాంతం రాజపేట, గుండాల మండలం రెండు సస్యశ్యామలం అయినా గానీ, గత 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అక్కడ నిండిపోయిన సిల్ట్ గానీ, తుంగ తీయకపోవడం వల్ల 50 శాతం పంటలు పూర్తిగా ఎండిపోయాయి. దయచేసి మీ ద్వారా కోరేదేమంటే కాంగ్రెస్ ప్రభుత్వం మా ఇరిగేషన్ శాఖ మంత్రిగారైన ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సహకారంతో మొన్న మూడు, నాలుగు మండలాలు సుమారు 100 చెరువులు నింపగలిగాము కానీ, నవాబ్ పేట, తపాస్‌పల్లి, రిజర్వాయర్ నుండి కాలువలను పునరుద్ధరించి మా ఆలేరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయవలసిందిగా కోరుతున్నాను. గౌరవ మంత్రులు గంధమలకు మంత్రివర్గ తీర్మానం చేసిన దానికి నిధులు కేటాయించి గంధమల అయితే అక్కడున్న రాజంపేటలోని 20 మండలాలు సస్యశ్యామలమవుతాయి. ప్రక్కనే ఉన్న మల్లన్న సాగర్ ఒక 8 కిలోమీటర్లు కెనాల్ మిగిలిపోవడం వల్ల 20 గ్రామాలకు నీళ్లు అందడం లేనందున త్రాగునీటికి, సాగునీటికి ఇబ్బంది అవుతున్నందున మీ ద్వారా కోరుతున్నాను.

మొన్న జరిగిన ఎన్నికలలో రాష్ట్రంలోని రేషన్ డీలర్లు అందరూ కాంగ్రెస్ పార్టీకి చాలా సపోర్ట్ చేశారు. గత కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 9 రకాల సరుకులు సరఫరా చేసేవాళ్లం, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దొడ్డు బియ్యం ఇస్తున్నందున నేను మా ఇరిగేషన్ మంత్రిగారికి ఉగాది నుండి సన్నబియ్యం ఇస్తామన్న వార్త చెప్పినప్పటి నుండి ప్రజలంతా సంతోషిస్తున్నారు. అదే విధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి 17,200 మంది రేషన్ డీలర్స్‌కు నెలవారీగా రూ.5వేలు, క్వింటాకు రూ.300 కమీషన్ ఇచ్చి వారిని ఆదుకుంటామని గత మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వారిని ఆదుకుంటే భవిష్యత్‌లో కూడా అన్ని గ్రామాలలో వారి సేవలుంటాయి కాబట్టి, వారిని ఆదుకోవాలని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను.

శ్రీ జి.మధుసూదన్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా, మా దగ్గర ఉన్న రెండు మండలాల్లో గత రెండు రోజుల నుండి వడగండ్లతో కూడిన వర్షాలు పడడం వల్ల పెద్ద ఎత్తున పంట నష్టం జరిగింది. ముఖ్యంగా మూసాపేట మండలం వేముల గ్రామంలో 223 ఎకరాలు, చక్రాపూర్ గ్రామంలో 82 ఎకరాలు, జానం పేట గ్రామంలో 20 ఎకరాలు, దుసరిపల్లిలో 65 ఎకరాలు, తుంకినిపూర్‌లో 32 ఎకరాలు, మూసాపేట్‌లో 422 ఎకరాలు, భూత్‌పూర్ మండలంలో కర్వెన, మద్ధిగట్ల, ఎల్కిచర్ల గ్రామాలలో గత రెండు రోజుల నుండి కురిసిన వడగండ్ల వాన వల్ల పంట చేతికి వచ్చే సమయంలో పెద్ద ఎత్తున నష్టం జరిగింది. ఈ విషయాన్ని ఇప్పుడే గౌరవ మంత్రిగారు కూడా సభలో చెప్పడం జరిగింది. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు పంటలు పండించుకుంటున్నందున వారు నష్టపోకుండా తక్షణమే తప్పకుండా నష్టపరిహారం చెల్లించాలని మీద్వారా వ్యవసాయ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను.

శ్రీ బి.మనోహర్ రెడ్డి:- అధ్యక్షా, మొట్టమొదటగా తాండూరు నియోజక వర్గ ప్రజల తరఫున మాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. తాండూరు మున్సిపాలిటీ నాకు గుండెకాయ లాంటిది. తాండూరు మున్సిపాలిటీకి ఒక ప్రత్యేకత కూడా ఉంది. మీరు పుట్టిన గడ్డ తాండూరు. 1953లో ఉమ్మడి హైదరాబాద్ జిల్లాలో మూడు, నాలుగు వేల ఓటర్లతో ప్రారంభమైన మున్సిపాలిటీ నేడు 36 వార్డులతో 70 వేల మంది ఓటర్లతో ఉంది. అక్కడ మూడు సిమెంట్ పరిశ్రమలు, మైనింగ్ ఏరియా, ల్యాండెడ్ సుద్ధ ఉన్నది. ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన మైగ్రేట్స్, మన ప్రాతిపదికనే 70 వేల మంది ఓటర్ల సంఖ్యనే మనం లెక్కలోకి తీసుకొని మిషన్ భగీరథ పథకం ద్వారా నీటిసరఫరా జరుగుతోంది. ఒక లక్ష మందికిపైగా అక్కడ మైగ్రేట్స్ ఉన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని నాగర్‌కర్నూల్ నుండి ఈ రోజు మిషన్ భగీరథ ఎక్కడ కొద్దిగా ఇబ్బంది ఉన్నా నీళ్లు లేవు. బార్డర్‌లో ఉన్నది తాండూరు ప్రాంతం. డ్రింకింగ్ వాటర్‌కి చాలా ఇబ్బంది అవుతుంది. అది పెద్దటౌన్. ఇంకొక రెండు

సంవత్సరాలు అయితే 75 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతుంది. కాబట్టి ఇప్పుడున్న లెక్కలతో కాకుండా అధిక జనాభా ఉన్నందున దానిని దృష్టిలో పెట్టుకొని.., మన దగ్గర కాగ్నా రివర్‌కి 1965లో ఒక పైప్‌లైన్‌ను వేయడం వలన పైపులైన్లు, పంపులు, మోటర్లు ఇప్పుడు మొత్తం శిథిలావస్థకు చేరుకున్నాయి. వీటికి కావలసిన స్పేర్‌పార్ట్స్, బేరింగులు పోతే మన తెలంగాణలో దొరకవు, అవి భూపాల్, ఢిల్లీలో దొరుకుతాయి, ఒక శ్యాప్ పోతే కూడా హర్యానా లేదా పంజాబ్‌కు వెళ్లి తెచ్చుకోవలసి వస్తుంది. తక్షణమే గౌరవ ముఖ్యమంత్రిగారికి, మున్సిపాలిటీ శాఖ మంత్రిగారికి తెలియజేసేదేమంటే ఆ పైపులైన్లను,మోటర్లను కూడా కొత్తవి ఇచ్చి తక్షణమే కాగ్నా పైపులైనును పునరుద్ధరించి పాత మోటర్లను మరమత్తులు గావించాలని కోరుతున్నాను.

సాయిపూర్, శాంతి నగర్ వంటి మొత్తం 10 కాలనీలల్లో చిన్న వర్షం పడినా జలమయమవుతున్నందున వర్షపు నీరు పోయే విధంగా, హైదరాబాద్, చెంచల్‌రోడ్‌లో కూడా రోడ్ మొత్తం జాము అవుతున్నాయి. గత పాలకులు చేసిన తప్పిదాల వల్ల, మున్సిపాలిటీలను డెవలప్ చేయకుండా ఉండడం వల్ల చిన్న వర్షానికే ట్రాఫిక్ జామ్ అయ్యి వాహనాలు ఎక్కడికి అక్కడ ఆగిపోతున్నాయి. మొన్న ప్రత్యక్షంగా చూశాను వాళ్లు వస్తామన్నా చూపిస్తాను. మీకు తెలుసు అధ్యక్షా, మీరు ప్రత్యేకంగా చూస్తున్నారు. దయచేసి ఆ వర్షపు నీరు పోవడానికి చిలకవాగుని తక్షణమే బాగు చేయాలని తమద్వారా అధికారులకు తెలుపుతున్నాను. జనాభా ఎక్కువగా ఉన్నందున మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీరు సరిపోవడం లేదు. ఖచ్చితంగా కాగ్నా పైప్‌లైన్‌ను పునరుద్ధరించి అక్కడున్న పాత మోటార్లను తీసేసి కొత్తవి రీప్లేస్ చేసి వాటర్ ఫిల్టర్, వాటర్ బెడ్ చేసి తాండూరుకు మంచినీటిని అందించాల్సిందిగా తమద్వారా కోరుతూ, ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన వివరాలను నోట్ చేసుకోవడం జరిగింది.

4.30 సా. **డా. భూక్యా మురళీ నాయక్**:-మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల తరఫున మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. 2011లో మా మహబూబాబాద్ మున్సిపాలిటీ ఏర్పడింది. 2011లో గ్రేడ్–2 మున్సిపాలిటీగా ఏర్పడి దాదాపు 66 వేల మంది జనాభా ఉన్న పట్టణం ఇప్పుడు దాదాపు 80 వేల మంది జనాభా కలిగి ఉంది. అక్కడ Urban Infrastructure Development ద్వారా underground drainage ను ఏర్పాటు చేయగలిగితే 220 కి.మీ.. 14 ఎమ్ఎల్‌డీలు Sewage treatment plant ఇప్పుడే రూ.13 వేల కోట్లతో 8 ఎమ్ఎల్‌డీలు శాంక్షన్ అయ్యింది. దానికి తోడు ఇంకొక రూ.236 కోట్లు శాంక్షన్ చేయగలిగితే బాగుంటుంది. మహబూబాబాద్ పట్టణం అతిపురాతనమైనది. అది చాలా రద్దీగా ఉండే ప్రాంతం కాబట్టి, అక్కడ Underground sewage treatment plants and drainage system ఉంటే బాగుంటుందని తమద్వారా కోరుతున్నాను. మహబూబాబాద్ నియోజకవర్గం జిల్లా హెడ్ క్వార్టర్‌లో ఉండే దాదాపు 20 వేల మంది మహిళలు దసరా ఉత్సవాల్లో చాలా చురుకుగా పాల్గొని బతుకమ్మలను పేర్చి నిమజ్జనం చేస్తారు.

అదేవిధంగా యువకులు ప్రతి గల్లీ నుండి 2 నుండి 3 వినాయక విగ్రహాలను కూర్చోబెడతారు. వినాయక ఉత్సవాలను ఘనంగా జరుపుకున్న అనంతరం గతంలో మున్నేరు వాగులో బతుకమ్మలను, వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేవారు. కానీ, 2021లో క్రేన్ ద్వారా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడంతో అక్కడ ఉన్న ప్లాట్‌ఫాం కుంగిపోవడంతో క్రేన్ నీటిలో పడిపోయి కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయి. అందుకే మున్నేరు వాగు సరికాదని మహబూబాబాద్ నడిబోడ్డులో ఉన్న నిజాం చెరువులో నిమజ్జనం చేస్తున్నారు. ఈ మధ్య వినాయక విగ్రహాలను bio-degradable material తో చేయడం లేదు. మొత్తం synthetic material తో చేస్తున్నారు కాబట్టి, పట్టణం నడిబొడ్డులో ఉన్న నిజాం చెరువు కాలుష్యంగా తయారవుతోంది. అందుకే రూ.5 కోట్లతో మున్నేరు వాగు అంచునా ప్లాట్‌ఫాంను పునరుద్ధరిస్తే, మహిళలు బతుకమ్మ ఆడుకుంటారు, నిమజ్జనానికి అనుకూలంగా ఉండడంతోపాటు, టూరిస్ట్ ప్రాంతంగా కూడా ఏర్పాటు

చేయవచ్చని నేను తమ ద్వారా ప్రభుత్వానికి తెలుపుతున్నాను. 2021లో మహబూబాబాద్ మున్సిపాలిటీ బిల్డింగ్ శాంక్షన్ అయ్యింది. దానికి రూ.5 కోట్లతో జీఓ జారీ చేశారు కాని, ఇప్పటి వరకు రూపాయి కూడా ఇవ్వలేదు. దాదాపు రెండున్నర కోట్ల రూపాయలు వరకు నిధుల విడుదల చేసినట్లైతే బిల్డింగును పూర్తి చేయవచ్చని దయచేసి తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన వివరాలను నోట్ చేసుకోవడం జరిగింది.

డా. కల్వకుంట్ల సంజయ్:- ధన్యవాదాలు అధ్యక్షా, నేను 2, 3 అంశాలను తమద్వారా తెలుపుతున్నాను. నేను ప్రతిసారి చెబుతూనే ఉన్నాను. ఒకటి మా పాఠశాలలు, ఆసుపత్రుల గురించి వివరిస్తాను. ఎప్పుడు లేచి మాట్లాడినా పాఠశాలలు, ఆసుపత్రులని అంటుంటావని నిజంగా నన్ను చూసి చాలామంది నవ్వుతున్నారు అధ్యక్షా. అయినా మరొక్కసారి ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. దయచేసి మెట్‌పల్లి హైస్కూల్, ఉర్దూ మీడియం స్కూల్ పనులు సగంలో ఆగిపోయాయి. రెండు హాస్పిటల్స్ పనులు సగంలోనే ఆగిపోయాయని నిన్న కూడా చెప్పడం జరిగింది. కోరుట్ల, మెట్‌పల్లి టౌన్ రెండు చోట్ల ఇంటిగ్రేటిడ్ మార్కెట్స్ 80% పూర్తయ్యాయి. కానీ, 20% మిగిలిపోయి ఉన్న వాటిని పూర్తి చేయాలని తమద్వారా కోరుతున్నాను. అదేవిధంగా గత ప్రభుత్వం రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి కోరుట్ల, మెట్‌పల్లిలో జర్నలిస్టులకు ఇండ్లు కట్టిస్తడం జరిగింది, కానీ అలాట్‌మెంట్ చేయలేదు. వెంటనే వాటిని అలాట్‌మెంట్ చేయాలని మీద్వారా రెవెన్యూ శాఖా మంత్రి గారిని కోరుతున్నాను. ఈ ఉర్దూ మీడియం కోసం 59 జూనియర్ లెక్చరర్ల పోస్టులు ఖాళీలున్నాయి. Under Rule 22-H2 లో రిజర్వ్ అయిన సీట్లను డీరిజర్వ్ చేస్తే బాగుంటుంది. ఎందుకంటే ఎవరు రావట్లేదు. వాటిని డీరిజర్వ్ చేస్తే, ఓపెన్ కేటగిరిలో మైనారిటీ సోదరులకే సహాయపడుతుందని నేను కోరుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన వివరాలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీమతి కోవా లక్ష్మి:- అధ్యక్షా, మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. మా కొమురం భీం జిల్లాలో 119 నియోజకవర్గాలలో ఆసిఫాబాద్ నియోజకవర్గం చాలా వెనకబడి ఉంది. మారుమూల ప్రాంతాల్లో ఆదివాసి గూడేలు, తండాలు ఉన్నాయి. ఇక్కడ సరైన రోడ్డు సౌకర్యం లేదు. గత ప్రభుత్వంలో ట్రైబల్ వెల్ఫేర్ నుండి దాదాపు రూ.135 కోట్ల 65 లక్షలు మంజూరై టెండర్ కూడా పూర్తి అయ్యింది. టెండర్ పూర్తి అయినప్పటికీ పనులు చేయడం లేదు. మా గౌరవ మంత్రి సీతక్కగారు ఎక్కువ శాతం మా జిల్లాకు వస్తుంటారు. గతంలో అప్పాపల్లి బ్రిడ్జ్ కోటి ఎనభై లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఆ రోజు మంత్రిగారు వచ్చి సందర్శించడం జరిగింది. బ్రిడ్జ్ శాంక్షన్ అయ్యింది కాని, రోడ్డు కాలేదు. ఆ రోజు మంత్రిగారికి అక్కా రోడ్డు శాంక్షన్ చేయించండని అడిగితే, సరే చేద్దామని చెప్పడం జరిగింది. ఆ బ్రిడ్జ్‌ను మంత్రిగారు వచ్చి సందర్శించి వెళ్ళిన తరువాత కూడా అప్పటికే పిల్లర్స్ పనులు ప్రారంభించారు. కానీ, కాంట్రాక్టర్ నెల రోజులు ముందు మెటీరియల్ తీసుకుపోయి పని బంద్ చేసి వెళ్ళిపోయారు. మంగీ, గుండాల వంటి మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసి గూడెంలో ఉన్న గర్భవతులను హాస్పిటల్‌కి తీసుకెళ్ళాలంటే టూ వీలర్ కాదు సార్, కనీసం బండి కూడా పోదు, కచారాలో తీసుకొస్తుంటాము. కాబట్టి శాంక్షన్ అయిన రోడ్లను ఈసారి కేటాయించిన బడ్జెట్ నిధులను విడుదల చేసి వీటిన్నింటిని పూర్తి చేయాలని కోరుతున్నాను.

గతంలో వర్షాలు ఎక్కువగా కురవడంతో కొమురం భీం జిల్లాకు పంచాయతీ రాజ్ కమిషనర్ గారిని పంపివ్వడం జరిగింది. ఆరోజు కలెక్టర్ గారు, నేను, కమిషనర్ గారు ముగ్గురం కలిసి తుంపల్లి వాగు అని చాలా పెద్ద వాగు ఉంది. అటు పెరపలి మండలం మరియు ఆసిఫాబాద్ మండలాల మధ్యలో పెద్ద వాగు ఉంది. అది లోతట్టు బ్రిడ్జ్ ఉంది. ఆ రోజు సందర్శించి వచ్చిన గంటలోపే 5వ తరగతి అబ్బాయి నీటిలో పడి కొట్టుకొని పోతుంటే, అది చూసిన ఒక పెద్దాయన కాపాడాలని నీటిలో దూకితే ఇద్దరు చనిపోయారు. ఇప్పటి వరకు వారి శవాలు దొరకలేదు. కాబట్టి, లోతట్టు బ్రిడ్జ్ ఉంది

కాబట్టి, హైలెవల్ బ్రిడ్జ్‌ని శాంక్షన్ చేయాలని ఈ సందర్భంగా తెలుపుతున్నాను. మా ఆదివాసి ప్రాంతాలకు రోడ్లు, ఇండ్లు, మంచినీరు కొన్ని కొన్ని ప్రాంతాలకు మిషన్ భగీరథ నీరు వెళుతున్నాయి. కానీ, కొన్ని సమస్యల మెట్ట ప్రాంతాలకు అందడం లేదు. కొంతమంది బోర్లు కావాలని, మోటార్లు కావాలని అడుగుతున్నారు. కనీసం ఈ బడ్జెట్‌లో సీడీపీ నిధులు మంజూర్ చేస్తే బాగుంటుంది. ఎందుకంటే, వారు చిన్న చిన్న సమస్యల గురించి మా వద్దకు వచ్చినప్పుడు మేము ఉత్సవ విగ్రహాల లాగా ఉండడం అనేది మంచిది కాదని, ప్రతిపక్షం వారిని గానీ, అధికార పక్షం వారిని గానీ ఎవరినైనా సమానంగా చూడాలని, అందరిని ప్రజలు ఓటు వేసి గెలిపించారని ఖచ్చితంగా మాకు కూడా న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన వివరాలను నోట్ చేసుకోవడం జరిగింది.

4.40 సా. **శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ**:- ధన్యవాదాలు అధ్యక్షా, మొన్న మీరు చెప్పినట్లు ఒకటి రాష్ట్రానికి సంబంధించింది, ఆ తరువాత లోకల్ ఇష్యూ మాట్లాడుతాను. ఈ రోజు తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ మాఫియా విస్తృతంగా పెరిగింది. అనేక మంది మధ్య తరగతి యువత ఈజీ మనీకి అలవాటు పడి ఈ బెట్టింగ్ ఊబిలో చిక్కుకొని తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఎందరో యువకులు ఈ యాప్స్ ద్వారా పెద్ద మొత్తంలో డబ్బులు కోల్పోయి ఆర్థికంగా, మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దాని కారణంగా వారి కుటుంబాలు బజారున పడతాయి. మొన్న ఒక మీడియా పత్రికలో ప్రచురించారు. ఒక మాజీ మంత్రి గారి ప్రమేయంతో ఈ యాప్స్ నిర్వహణ జరిగిందని దానిలో తెలియజేయడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం కొందరి ప్రమోటర్లకు నోటీసులు పంపడం, కేసులు బుక్‌చేసి చేతులు దులుపుకోవడానికి పరిమితం కాకుండా అసలైన దోషులను గుర్తించి, ముఖ్యంగా యాప్ ఓనర్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అసలైన దోషులను వదిలేస్తే వేల కుటుంబాలు రోడ్డున పడే అవకాశముంది. గతంలో డ్రగ్స్ కేసును నీరు కార్చినట్లుగా కాకుండా ఈ బెట్టింగ్ యాప్స్ మాఫియాపై పూర్తిస్థాయి విచారణ జరపాలని, దోషులు ఎంతటి వారైనా కానీ ఉపేక్షించకుండా కఠినమైన శిక్ష విధించాలని కోరుకుంటున్నాను.

అలాగే నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లా వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌లా అంటే 90శాతం ఇంట్రెస్ట్ మాఫీ చేస్తున్నారు. ఇతర మున్సిపల్ కార్పొరేషన్లలో ఇటువంటి సౌలభ్యం ఇవ్వలేదు. అంటే వడ్డీ మాఫీ ఇవ్వడం లేదు. ప్రతి సంవత్సరం ఇచ్చేది ఈ సంవత్సరం ఇవ్వకపోవడం వల్ల ప్రజలు ఎదురుచూస్తున్నారు. మరి ఈ సంవత్సరం ఇవ్వకపోవడం వల్ల కలెక్షన్స్ తక్కువ అవుతున్నాయి. కలెక్షన్స్ తక్కువ అయితే కార్పొరేషన్ అభివృద్ధికి ఆటంకం అవుతుంది. ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు. ఇప్పుడైనా కానీ ఇంట్రస్ట్ వేవర్ డిక్లేర్ చేయాలని నేను కోరుకుంటున్నాను. అదే విధంగా స్ట్రీట్ లైట్స్..

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన వివరాలు నోట్ చేసుకోవడం జరిగింది.

డా. తెల్లం వెంకటరావు:- అధ్యక్షా, ఓటర్‌వైజ్ నా భద్రాచలం నియోజకవర్గం చాలా చిన్నది. కానీ అది పొడవు మాత్రం దాదాపు 150 కిలోమీటర్లు ఉంటుంది. అటు ఛత్తీస్‌ఘడ్ బార్డర్ ఇటు గోదావరి ఉంటుంది. వెంకటాపురం నుంచి చర్ల వరకు 50 కిలోమీటర్ల రోడ్డు ఉంటుంది. అది నాలుగు సంవత్సరాల నుంచి 30 కోట్లకు టెండర్ అయి, కాంట్రాక్టర్‌కి ఇచ్చారు. కాంట్రాక్ట్ మొదలు పెట్టారు. మొదలు పెట్టిన దగ్గర నుంచి నేను అడుగుతున్నాను కానీ అది ఇంత వరకు పూర్తి కాలేదు. చాలా వరకు శాండ్ లారీలు తిరుగుతున్నాయి. పంటలు గానీ, ఇళ్ళ వద్దకు ఒక స్మోక్ వచ్చినట్లుగా పెద్ద పొగతో ఉండడం వల్ల అనేక ఊపిరితిత్తుల వ్యాధులు వస్తున్నాయి. పంట నష్టం జరుగుతుంది. కనీసం నేను నియోజకవర్గానికి వెళ్ళడానికి కూడా అటు సీతక్క గారి నియోజకవర్గం, ఇటు పాయం వెంకటేశ్వర్లు గారి నియోజకవర్గం నుండి వెళ్ళవలసి వస్తుంది. ఇది తక్షణమే పూర్తి చేయడానికి కాంట్రాక్టర్‌ను కోరవల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన వివరాలు నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ వట్లోళ్ల సంజీవ రెడ్డి:- అధ్యక్షా, ధన్యవాదాలు. నా నియోజకవర్గంలో టీచర్ల కొరత చాలా ఉండేది. మన గౌరవ ముఖ్యమంత్రి గారు, మన ప్రభుత్వం టీచర్ల రిక్రూట్‌మెంట్ చేసిన తరువాత చాలా వరకు అన్నీ ఖాళీలు భర్తీ కావడం జరిగింది. అయినా కూడా అధికారుల వత్తిడి వల్లనో ఏమో తెలియదు కానీ, చాలా వరకు మళ్ళీ డెప్యుటేషన్స్ వేసుకొని సిటీ చుట్టుప్రక్కలకు వస్తున్నారు. కాబట్టి, డెప్యూటేషన్స్ అన్నీ క్యాన్సిల్ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక్కడ సబ్జెక్ట్ టీచర్స్ కొరత చాలా ఉంటుంది. ఉన్న ఒక్కసబ్జెక్టు టీచర్ వేరే దగ్గరకు ట్రాన్స్‌ఫర్ అయి వెళ్ళిపోతే విద్యార్థులకు చాలా ఇబ్బంది కలుగుతుంది.

అలాగే చాలా స్కూల్స్ అప్‌గ్రెడేషన్‌కు ఉన్నాయి. చాలా మంది ప్రభుత్వ పాఠశాలల్లో స్ట్రెంగ్త్ తగ్గిపోతుందని అంటుంటే, కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్ట్రెంగ్త్ చాలా ఎక్కువగా ఉంది. అక్కడ మనకు అప్‌గ్రెడేషన్‌కు చాలా స్కోప్ ఉంది. ఒక హైస్కూల్‌కి మరొక హైస్కూల్‌కి మధ్యన ఐదు కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉండాలని కండిషన్ ఉంది. కానీ మూడు కిలోమీటర్ల దూరంలో కూడా అక్కడ అప్‌గ్రెడేషన్‌కు స్కోప్ ఉంది, స్ట్రెంగ్త్ ఎక్కువ ఉంది కాబట్టి అది రిలాక్స్ చేసి అక్కడ కూడా మనకు అప్‌గ్రెడేషన్ కల్పించాలని కోరుతున్నాను.

ఇంకొక విషయం, మన వ్యవసాయశాఖా మంత్రి గారు ఇక్కడే ఉన్నారు. మాది చాలా వెనకబడ్డ ప్రాంతం, డ్రై ల్యాండ్స్ ఎక్కువగా ఉంటాయి. అక్కడ జొన్నలు పండిస్తారు. ఇప్పుడు ప్రాజెక్టులో నీళ్ళు సరిపోనందువల్ల, గ్రౌండ్ వాటర్ లేనందు వల్ల ఆరుతడి పంటలని చెప్పి అక్కడ జొన్నలు వేసుకుంటున్నారు. గతంలో కూడా ప్రభుత్వం జొన్నలు కొనుగోలు కేంద్రాలు పెట్టింది. మంచి సపోర్టింగ్ ప్రైస్ ఇవ్వడం జరిగింది. కాకపోతే, కేవలం ఎకరాకు ఆరు క్వింటాళ్ళ వరకే ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. కానీ ఒక్కొక్క రైతు ఒక్క ఎకరానికి దాదాపు ఇరవై నుంచి ఇరవై ఐదు క్వింటాళ్ళ వరకు పండిస్తున్నారు. కనీసం ఇరవై క్వింటాళ్ళన్న మనకు కొనుగోలు చేయాలని తమరి ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకుపోతున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన వివరాలు నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ తోట లక్ష్మీకాంతారావు:- అధ్యక్షా, విద్యా మరియు సముచిత ఉపాధి కల్పించాలనే దిశగా రాకెట్ స్పీడ్‌తో మన ప్రభుత్వం ముందుకెళ్తున్న ఈ తరుణంలో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కిల్స్ యూనివర్శిటీ' మరియు 'యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్'తో బాటుగా ఇంటిగ్రేటెడ్ ఫిషరీస్ యూనివర్శిటి ఒకటి ఏర్పాటు చేయాలని చెప్పి నేను మత్స్య శాఖామంత్రివర్యులకు విన్నవించుకుంటున్నాను.

అధ్యక్షా, తెలంగాణ ఏర్పాటులో అంతర్భాగమైన విద్యా, ఉపాధి అనే అంశాలను గత ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం చేసిందో మనందరికీ తెలిసిన విషయమే. మన ప్రభుత్వం ప్రస్తుతం నాణ్యమైన అంతర్జాతీయ స్థాయి విద్యను అందించి తద్వారా అందరికీ ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్న తరుణంలో నా నియోజకవర్గం జుక్కల్‌లో ఈ ఫిషరీస్ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

జుక్కల్‌లో నిజాంసాగర్ చారిత్రాత్మక ఆనకట్ట ఉంది. కాబట్టి అక్కడ ఫిషరీస్ సీడింగ్ కేంద్రం కూడా ఉంది. కాబట్టి జుక్కల్ నియోజకవర్గంలో ఫిషరీస్ యూనివర్శిటీని ఏర్పాటు చేసినట్లైతే జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు చేసినట్లుగా ఉంటుంది.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన వివరాలు నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు:- అధ్యక్షా, పినపాక నియోజకవర్గంలో 2016వ సంవత్సరంలో ఆళ్ళపల్లి మరియు కరకగూడెం అనే రెండు కొత్త మండలాలను ఏర్పాటు చేయడం జరిగింది. 2016లో కొత్తగా ఏర్పాటు చేసిన రెండు మండలాల్లో గత పాలకులు పరిపాలనను గాలికి వదిలేశారు. పరిపాలన చేయాలంటే సరైన బిల్డింగ్స్ లేక, గదులు లేక చాలీచాలని గదుల్లో సమస్యలతో పరిపాలన కొనసాగుతోంది. ఈ యొక్క ఆళ్ళపల్లి మరియు కరకగూడెం మండలాల్లో

సమీకృత రెవెన్యూ కార్యాలయాలను ఏర్పాటు చేసినట్లైతే పరిపాలన సజావుగా సాగుతుంది. కొత్తగా ఈ రెండు మండలాల్లో సమీకృత రెవెన్యూ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఈ రెండు కొత్త మండలాల్లో ప్రాథమిక పాఠశాలలు, హైస్కూల్స్, కేజీబీవీలు, ఆశ్రమ గురుకుల పాఠశాలలున్నాయి కానీ, జూనియర్ కాలేజీలు లేవు. ఆళ్ళపల్లి మరియు కరకగూడెం మండలాల్లో రెండు కొత్త జూనియర్ కాలేజీలను మంజూరు చేయాలని కోరుతున్నాను.

మూడవది.. కొత్తగా ఏర్పడిన ఆళ్ళపల్లి మండలం నా పినపాక నియోజకవర్గం, ఇల్లందు నియోజకవర్గం, కొత్తగూడెం నియోజకవర్గానికి ముప్పై కిలోమీటర్ల వరకు సింగిల్ బి.టి రోడ్డు ఉంది. కాబట్టి ఆళ్ళపల్లి మండల కేంద్రం నుంచి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి డబుల్ బి.టి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

చివరిగా, ఉమ్మడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం. ఈ జిల్లాలో అపారమైన ఖనిజ సంపద ఉంది. ఈ జిల్లాలో చూసినప్పుడు నవభారత్, కేటీపీఎస్, నా నియోజకవర్గంలో పేపర్ బోర్డు, భారజల కార్మాగారం, సింగరేణి బొగ్గు బావులు, వీటిపిఎస్ వంటి పరిశ్రమలున్నాయి. ఈ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో యూనివర్శిటీలు లేవు. అక్కడ కూడా ఖనిజాలు ఎక్కువగా ఉన్నాయి. బొగ్గు, రాగి వంటి అన్ని రకాల ప్రకృతిచ్చిన ఖనిజ సంపద ఉంది కాబట్టి, ఆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 'ఎర్త్ సైన్స్ యూనివర్శిటీ' ని కూడా ఏర్పాటు చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన వివరాలు నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ రేకులపల్లి భూపతి రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా, గత రెండు రోజుల నుండి అకాల వర్షాల వల్ల మా దగ్గర ఒక వెయ్యి ఎకరాలు పంట నష్టం జరిగింది. దానికి నిన్ననే నేను నియోజకవర్గానికి వెళ్ళి గ్రామాలను కూడా పరిశీలించి రైతులకు భరోసా ఇవ్వడం జరిగింది. ఇంతకు ముందే మంత్రి గారు రైతులను ఆదుకుంటాం, తప్పకుండా దాని మీద నిర్ణయం తీసుకుంటామని చెప్పినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మా దగ్గర గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ జక్రాన్‌పల్లి మండలం, ఆర్మూర్, బాల్కొండ ఏరియాల్లో పసుపు రైతుల మరియు, ఎర్ర జొన్న రైతుల మీద కేసులు అయ్యాయి. సపోర్టింగ్ ప్రైజ్ రాకపోవడం వల్ల వాళ్ళు రోడ్ల మీద ధర్నాలు చేయడం, ఎజిటేషన్ చేస్తే ఒక్కొక్క రైతు మీద ఐదారు కేసులు ఉన్నందున వారు వారానికి ఒకసారి కోర్టుకు పోవాల్సి వస్తుంది.

అదేవిధంగా, మా దగ్గర మంచిబాబాద్ ప్రాంతంలో ముప్పు ప్రాంతంలో ప్రాణహిత-చెవెళ్ళ 21ప్యాకేజీ క్రింద రైతులపైన గత ప్రభుత్వంలో కేసులు పెట్టింది. ఆ రైతుల మీద కేసులు ఎత్తివేస్తామని చెప్పి ముఖ్యమంత్రి గారు మా జిల్లాకు వచ్చినప్పుడు చెప్పడం జరిగింది. ఇప్పుడు రిప్రజెంటేషన్ ఇచ్చాము. హోం మంత్రిగా ముఖ్యమంత్రి గారే ఉన్నారు కాబట్టి మేము మరొకసారి మీ ద్వారా రైతులకు ఇబ్బంది కాకుండా కేసులు ఎత్తివేయడానికి పోలీస్ శాఖకు సూచించాలని కోరుతున్నాను.

4.50 సా. అదేవిధంగా మాది పూర్తిగా వ్యవసాయ ఆధారిత జిల్లా . అన్ని జిల్లాలలో వ్యవసాయానికి సంబంధించిన అగ్రికల్చర్ కాలేజీలున్నాయి. మా నిజామాబాద్ జిల్లా ఐదున్నర నియోజకవర్గాలున్న జిల్లా. మా జిల్లాలో కూడా అగ్రికల్చర్ యూనివర్సిటి కానీ, అగ్రికల్చర్ కాలేజీలు ఏర్పాటు చేయాలని కోరుతూ, దానికి తగినంత భూమిని ఒక నాలుగు వందల ఎకరాల భూమి ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నామని, మా నియోజకవర్గంలో యూనివర్సిటిని ఏర్పాటు చేయాలని గౌరవ వ్యవసాయ శాఖా మంత్రి గారిని ప్రత్యేకంగా కోరుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకోడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- zero hour is over. వాయిదా ప్రతిపాదనలు..

వాయిదా ప్రతిపాదనలు

శ్రీ తన్నీరు హరీష్ రావు గారు మరియు ఇతరులు.. రాష్ట్రంలోని రైతులకు రెండు లక్షల రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని ఇచ్చిన ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు మరియు శ్రీ పాయల్ శంకర్ గార్లు .. రాష్ట్రంలో వడగండ్లు మరియు అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

శ్రీ కూనంనేని సాంబశివరావు గారు.. రాష్ట్రంలోని జర్నలిస్టుల వివిధ సమస్యలను పరిష్కరించాలని, వారికి సంక్షేమ చర్యలు చేపట్టాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది. House is adjourned for tea break.

(The House then adjourned at 4.53 P.M. for tea break.)

****

5.30 సా.

(The House re-assembled at 5.30 P.M with the Hon'ble Speaker in the Chair)

GOVERNMENT RESOLUTION

MR. SPEAKER:- Now, I request the Minister for Health, Medical & Family Welfare to move the Resolution.

SRI C.DAMODAR RAJANARSIMHA (MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE AND SCIENCE & TECHNOLOGY):- Speaker Sir, with your permission, I beg to move:

"That this House resolves the transplantation of Human Organs and Tissues Act, 1994 (Central Act. No. 42 of 1994) (hereinafter referred to as "the Central Act") was enacted by the Parliament of India on 08th July, 1994. The Central Act came into force with effect from 4th February, 1995 in the States of Goa, Himachal Pradesh, Maharashtra and all the Union Territories. Thereafter, it has been adopted by several States except the States of Jammu & Kashmir and Andhra Pradesh which have enacted their own legislation to regulate transplantation of human organs vide Notification No.S.O.80(E), dated the 4th February, 1995, vide Gazette of India, Extraordinary, Part II, sec 3(ii). The main purpose of the Act is to regulate the removal, storage and transplantation of human organs for therapeutic purposes and to prevent commercial dealings in human organs.

AND WHEREAS, the Telangana Transplantation of Human Organs Act, 1995 (Act No.24 of 1995) is in force in the State of Telangana for the regulation of removal, storage and transplantation of human organs for therapeutic purposes and for the prevention of commercial dealings on human organs made on the similar lines of the Transplantation of Human Organs Act, 1994 (Central Act. No. 42 of 1994)

AND WHEREAS, the Central Act was further amended in 2011 regulating the transplantation of tissues of the human body which now comprehensively addresses various aspects.

AND WHEREAS, the Central Act has not been adopted by the State of Telangana.

AND WHEREAS, it is expedient to adopt the Central Act in its entirety for the purpose of curbing commercial transactions in organ transplantation in the State.

NOW, THEREFORE, this Legislative Assembly resolves that:

1. The Transplantation of Human Organs and Tissues Act, 1994 (Central Act No.42 of 1994) be adopted in its entirety in its application to the State of Telangana under Clause (1) of Article 252 of the Constitution of India.

2. The Provisions of the Central Act shall come into force in the State of Telangana from the date of publication in Telangana Gazette.

3. The State Government shall take all necessary steps to give effect to the provisions of the Central Act in the State of Telangana.

4. The State Government shall also take all necessary steps to ensure that the provisions of

the Central Act are complied with by all concerned in the State of Telangana."

This resolution be forwarded to the Government of India, Ministry of Health and Family Welfare, New Delhi for taking necessary action.

MR.SPEAKER:- గౌరవ సభ్యులు ఎవరైనా దీనిపైన మాట్లాడదలచుకున్నారా?

Resolution moved. The question is :

"That this House resolves the Transplantation of Human Organs and Tissues Act, 1994 (Central Act. No. 42 of 1994) (hereinafter referred to as "the Central Act") which was enacted by the Parliament of India on 08th July, 1994. The Central Act came into force with effect from 4th February, 1995 in the States of Goa, Himachal Pradesh, Maharashtra and all the Union Territories. Thereafter, it has been adopted by several States except the States of Jammu & Kashmir and Andhra Pradesh which have enacted their own legislation to regulate transplantation of human organs vide Notification No.S.O.80(E), dated the 4th February, 1995 vide Gazette of India, Extraordinary, Part II, sec 3(ii). The main purpose of the Act is to regulate the removal, storage and transplantation of human organs for therapeutic purposes and to prevent commercial dealings in human organs.

AND WHEREAS, the Telangana Transplantation of Human Organs Act, 1995 (Act No.24 of 1995) is in force in the State of Telangana for the regulation of removal, storage and transplantation of human organs for therapeutic purposes and for the prevention of commercial dealings on human organs made on the similar lines of the Transplantation of Human Organs Act, 1994 (Central Act. No. 42 of 1994)

AND WHEREAS, the Central Act was further amended in 2011 regulating the transplantation of tissues of the human body which now comprehensively addresses various aspects.

AND WHEREAS, the Central Act has not been adopted by the State of Telangana.

AND WHEREAS, it is expedient to adopt the Central Act in its entirety, for the purpose of curbing commercial transactions in organ transplantation in the State.

NOW, THEREFORE, this Legislative Assembly resolves that:

5. The Transplantation of Human Organs and Tissues Act, 1994 (Central Act No.42 of 1994) be adopted in its entirety, in its application to the State of Telangana under Clause (1) of Article 252 of the Constitution of India.

6. The Provisions of the Central Act shall come into force in the State of Telangana from the date of publication in Telangana Gazette.

7. The State Government shall take all necessary steps to give effect to the provisions of the Central Act in the State of Telangana.

8. The State Government shall also take all necessary steps to ensure that the provisions of the Central Act are complied with by all concerned in the State of Telangana."

This resolution be forwarded to the Government of India, Ministry of Health and Family Welfare, New Delhi for taking necessary action.

is before the House:

Those who are for the Resolution, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes have it, 'Ayes' have it,

The Resolution is adopted.

GOVERNMENT BILLS:

THE TELANGANA MUNICIPALITIES (AMENDMENT) BILL, 2025.

MR.SPEAKER:- Now, we will take up Government Bills. I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the motion for taking into consideration of the Telangana Municipalities (Amendment) Bill, 2025.

SRI D.SRIDHAR BABU:- (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES &

COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Municipalities (Amendment) Bill, 2025 be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. I request the Minister to explain the salient features of the Bill.

శ్రీ డి. శ్రీధర్ బాబు (గౌరవ సాంకేతిక సమాచార, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు & వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు):- అధ్యక్షా, అందరికీ కూడా ఉపయోగపడే విధంగా ఈ చట్టానికి సంబంధించిన కొన్ని సవరణలు చేయాలనుకుంటుంది ఈ ప్రభుత్వం. సెక్షన్-20కి సంబంధించి రాజ్యసభ సభ్యులకి ఛైర్మన్, మేయర్ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించడం. అదేవిధంగా సెక్షన్-200కి సంబంధించి ప్రైవేట్ ఆస్తులను ఎన్నికల కోసం వినియోగించుకోవడానికి వెసులుబాటు. అదేవిధంగా మూడవ ప్రధానమైన అంశం – మున్సిపల్ పరిధిలోంచి కొన్ని ప్రాంతాలను తొలగింపజేస్తూ, అదేవిధంగా మున్సిపాలిటీల్లో అదనపు ప్రాంతాల చేరిక. దాంతోపాటు కొన్ని కొత్త మున్సిపాలిటీల ఏర్పాటు. అదేవిధంగా ఒక కొత్త నగరపాలక కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి సవరణలు చేశాం.

ఇందులో భాగంగానే మున్సిపల్ పరిధిలోంచి తొలగింపు దాంట్లో నర్సంపేట మున్సిపాలిటీ నుండి రాజుపేట గ్రామ పంచాయతీని తొలగిస్తూ, హాలియా మున్సిపాలిటీలోని ఇబ్రహీంపేట గ్రామ పరిధి నుండి సర్వే నెంబర్ 1 నుండి 260, 320 నుండి 540 వరకు ఆ పరిధిని తొలగింప జేయడం. అదేవిధంగా అదనపు మున్సిపాలిటీ ప్రాంతాలు చేరికకు సంబంధించి పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో సాయి నగర్ గ్రామ పంచాయితీని కలపడం. జగిత్యాల మున్సిపాలిటీలో 2BHK ప్రాంతాన్ని కలపడం. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని వడకపల్లి మరియు జానకంపేట గ్రామ పంచాయితీలు కలపడం. మద్దూర్ మున్సిపాలిటీలోని నాగంపల్లి, భీంపూర్, చాపం చెరువు తాండా, ఎర్రగుట్ట తాండా నాలుగు గ్రామ పంచాయతీలు కలపడం. రామగుండం కార్పొరేషన్‌లో FCI Gate, ఎలుకల పల్లి, వెంకట్రావు పల్లె మరియు అక్బర్ నగర్‌ను కలపడం. మొయినాబాద్ మున్సిపాలిటీలో అప్పోజిగూడ కలపడం. చేవెళ్ల మున్సిపాలిటీలో మల్లారెడ్డిగూడ, గందూడ, మాల్‌గుట్ట, అమీన కలయిక చేయడం.

కొత్త మున్సిపాలిటీలకు వచ్చేవరకు ములుగును కొత్తగా ములుగు మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం. ఖమ్మంలో కల్లూరుని కొత్త మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం. మేడ్చెల్ జిల్లాలోని ఆలియాబాద్ మున్సిపాలిటీని, మేడ్చెల్ జిల్లాలోని మూడు చింతలపల్లి, అదేవిధంగా మేడ్చెల్ జిల్లాకు సంబంధించిన ఎల్లంపేట మున్సిపాలిటీ, కామారెడ్డి జిల్లాలో బిచ్‌కొండ మున్సిపాలిటీని కొత్తగా ఈ ఆరు మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం.

అదేవిధంగా కొత్త నగర పాలక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయడానికి కొత్తగూడెం, పాల్వంచ మరియు సమీప 7 గ్రామ పంచాయతీల కలయికతో కొత్తగూడెం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ బిల్లుకు సంబంధించి కొన్ని చట్ట సవరణలు చేయడం జరిగింది. ఎవరికీ కూడా అభిప్రాయ భేదాలు కనబడతలేవు. మల్లారెడ్డి గారు ఆల్‌రెడీ చెప్పారు. వారి పార్టీ తరఫున చప్పట్లు కొట్టారు. ఈ బిల్లు ఆమోదించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

5.40 సా.

మిస్టర్ స్పీకర్: మల్లారెడ్డి గారూ,మాట్లాడతారా? మాట్లాడండి.

శ్రీ చామకూర మల్లారెడ్డి (మేడ్చల్) :- అధ్యక్షా, నాకు సమయమిచ్చినందుకు తమరికి ధన్యవాదాలు. చిన్న రిక్వెస్ట్ సార్. మీద్వారా మా శ్రీధర్‌బాబు గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. గ్రామాలను మునిసిపాలిటీలుగా చేసినందుకు చాలా చాలా ధన్యవాదాలు. కానీ, సేమ్‌టైమ్, మా మేడ్చల్ ప్రజలంతా కూడా భయపడుతున్నారు సార్. ఎందుకంటే, నాతాన 61 గ్రామాలుండేవి. ఈ 61 గ్రామాలను తీసుకొచ్చి మునిసిపాలిటీలలో కలిపేశారు. ఇప్పుడు నాతాన ఎంపీటీసీల్లేవు, సర్పంచుల్లేవు, జెడ్పీటీసీల్లేవు. దానికి ధన్యవాదాలు చెప్తున్నా.

కానీ, సేవ్‌ఎట్‌వేవ్, రింగురోడ్డు లోపలున్న ఈ మునిసిపాలిటీలన్నింటినీ జీహెచ్ఎంసీ ఎన్నికలల్లో... జీహెచ్ఎంసీలో కలుపుతారని భయపడుతున్నారు సార్. అదొక్కటి, మీద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను. మా శ్రీధర్‌బాబు గారిని ఒక్కమాటియ్యమనండి సార్, జీహెచ్ఎంసీలో కలపం అని. ఇదే మునిసిపాలిటీలో ఉంటాయని చెప్పమనండి సార్. ప్లీజ్..., దయచేసి..., లేకపోతే ప్రజలంతా భయపడుతున్నారు, సార్. వాటన్నింటినీ గ్రామాల నుంచి మునిసిపాలిటీలు చేసిన్రు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో జీహెచ్ఎంసీ ఎన్నికలతోపాటు మళ్ళా జీహెచ్ఎంసీలో కలుపుతారని భయపడుతున్నారు సార్. అదొక్కమాటియ్యండి సార్. మీద్వారా రిక్వెస్ట్ చేస్తున్నా సార్, మా ప్రజల తరఫున. ప్లీజ్...

శ్రీ కె.పి. వివేకానంద్ (కుత్బుల్లాపూర్):- అధ్యక్షా, సహచర సీనియర్ సభ్యులు మల్లారెడ్డిగారు చెప్పిన విషయం వాస్తవం అధ్యక్షా. ఈ ప్రాసెస్‌లో ఏమవుతుందంటే, గతంలో కూడా..., మన శ్రీధర్‌బాబు గారికి బాగా తెలుసు. వారు గతంలో 1990ల నుంచి కూడా మంత్రిగా పనిచేసి ఉన్నారు. పెద్దలు శ్రీపాదరావు గారు కూడా ఇక్కడ స్పీకర్‌గా పనిచేశారు. ఈ చుట్టుప్రక్కలున్నటువంటి గ్రామపంచాయతీలన్నీ కూడా కొత్తగా, 1980లలో ఎన్టీరామారావుగారున్నప్పుడు మునిసిపాలిటీలుగా చేశారు. అయితే, అవి మునిసిపాలిటీలు అయిన తరువాత 2015, 2016 వరకూ.... అంటే దాదాపు 20 సంవత్సరాలపాటు చాలా ఇబ్బందికరమైన పరిస్థితిలో అవి ఉండేవి. అంటే, గ్రామపంచాయతీలు సడెన్‌గా మునిసిపాలిటీలు కావడం, ఆ మునిసిపాలిటీలు అప్పుడప్పుడే సెట్ అవుతున్న తరుణంలో, అప్పటికి రెండు, మూడు సార్లు ఎన్నికలైన తరువాత, వీటిని తీసుకొచ్చి.... 2007లో, రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ చేశారు. దాని తరువాత మళ్ళీ కార్పొరేషన్‌లో సెట్ కావడానికి ఒక దశాబ్దకాలం... అంటే, దాదాపు 11 ఏళ్ళు పట్టింది. నేను ఏమి చెప్పే ప్రయత్నం చేస్తున్నానంటే, లెట్ ద మునిసిపాలిటీస్ గెట్ సెటిల్‌డౌన్. మల్లారెడ్డి గారు చెప్పినదాంట్లో ఏముందంటే, ఈ మునిసిపాలిటీలలో మౌలిక సదుపాయాలు కల్పించిన తరువాత, అక్కడ ప్రజలలో.... అంటే, వాళ్ళ క్వాలిటీ ఆఫ్ లైఫ్ కానియ్యండి, వాళ్ళ స్టాండర్డ్స్ పెరిగిన తరువాత , వాళ్ళ ఇన్‌కమ్స్ పెరిగిన తరువాత, అప్పుడు, కార్పొరేషన్ చేస్తే బాగుంటుంది తప్ప..., గ్రామపంచాయతీల నుంచి మునిసిపాలిటీలను చేసి..., మళ్ళీ వాటిని జీహెచ్ఎంసీలో విలీనం చేస్తే, ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. అధ్యక్షా, ఎందుకీ అనుమానం వస్తుందంటే, ఒక మెమో కాపీని గతంలో నేను చదివి వినిపించాను. యూనిఫైడ్ కార్పొరేషన్... హైదరాబాద్‌ను యూనిఫైడ్ కార్పొరేషన్‌గా చేయాలనే ఒక ఆలోచనతో ప్రభుత్వం ఉంది, దీనికై స్టడీ చేయండని ఒక మెమో అధికారులకు జారీ చేయడం చూశాం. అయితే, అది ఇబ్బందికరమైన పరిస్థితి.

మనకు జపాన్, టోకియో వంటి మహానగరాల్లో కూడా దగ్గర దగ్గర 22 కార్పొరేషన్లు ఉన్నాయి. ముంబయి నగరంలో కూడా, ముంబయి మునిసిపల్ కార్పొరేషన్ తరువాత చుట్టుప్రక్కల కూడా చాలా కార్పొరేషన్లు ఉన్నాయి. ఇప్పటికీ కూడా, అవి అభివృద్ధి చెందినా, శాచ్యురేషన్ పాయింట్‌కి రీచ్ అయినా, అక్కడి నగర పంచాయతీలను వాళ్ళు కార్పొరేషన్‌లో కలపలేదు. కాబట్టి, నేను ప్రభుత్వాన్ని కోరుతున్నా..., హైదరాబాద్ నగరంలో..., సరే, అక్కడ ధరలు పెరిగుండొచ్చుగానీ, ఒకటేసారి...., మనకి సిస్టమ్ సెట్ కానప్పుడే..., ఇప్పటికే ఓఆర్ఆర్ వరకు హెచ్ఎండబ్ల్యూఎస్‌ని విస్తరిస్తాం అని చెప్పారు. కానీ, స్టాఫ్ లేరు.

మేము పొద్దున్న కూడా చెప్పడానికి ప్రయత్నం చేశాం. హెచ్ఎండీఏను చాలా పెద్ద ఎత్తున విస్తరించినాం. అప్పుడు, ఓన్లీ 100 నుండి 120 స్క్వేర్ కిలోమీటర్లు ఉన్నటువంటి ఎంసిహెచ్...., ఆ తరువాత జీహెచ్ఎంసీగా 625 స్క్వేర్ కిలోమీటర్లతో అయ్యింది. ఇప్పుడు 625 స్క్వేర్ కిలోమీటర్లు నియర్లీ ఎబౌట్ 1400 స్క్వేర్ కిలోమీటర్లు అయ్యింది. ఒక 10% అటూ, ఇటూ ఉంటుంది. ఇంత పెద్ద ఏరియాకి మనకి స్టాఫ్ గానీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కానియ్యండి...., అంటే మనకి ఒక సిస్టమ్.. సెట్ కాకుండా..., ఒక యూనిఫైడ్ అనేది తీసుకొస్తే, ప్రమాదము... ప్రజలందరికీ, నాయకులకి, ఎస్పెషల్లీ ప్రజా ప్రతినిధులకి, ఎమ్మెల్యేలకు గానీ, అక్కడున్న నాయకులకి గానీ ఇబ్బంది అవుతుంది. కాబట్టి, దయచేసి...

సరే, ఇప్పుడు చేసిన మునిసిపాలిటీ బిల్లుని స్వాగతిస్తున్నాం. ఈ బిల్లుని ఖచ్చితంగా, ఎవ్రీ వన్ హాజ్ టు వెల్‌కమ్ ఇట్. వియ్ వెల్‌కమ్ ఇట్. ఎట్ ద సేమ్ టైమ్...., దీన్ని మీరు భవిష్యత్తులో కార్పొరేషన్ చేసే ప్రయత్నం.... అంటే, ప్రయత్నం చేస్తలేరు.... కానీ, అదే మాట ఇయ్యండని అడుగుతున్నాం. శ్రీధర్‌బాబు గారికి అన్నింటిపైనా అవగాహన ఉంది. సుమారుగా వారు మూడు, నాలుగు దశాబ్దాలుగా... వారికి మంత్రిగా పనిచేసిన అనుభవం కూడా ఉంది. దానికితోడు గతంలో వారు రంగారెడ్డి జిల్లాకి ఇన్‌ఛార్జ్ మినిస్టరుగా పనిచేశారు. ఇప్పుడు కూడా ఇన్‌ఛార్జ్ మంత్రిగా పనిచేస్తున్నారు. వీలీన గ్రామాలు.... ఇవన్నీ కూడా ఉన్నాయి కాబట్టి, దీనిపై ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆలోచన చేసి, స్టేక్ హోల్డర్స్ అభిప్రాయం తీసుకున్నా, అది మామూలుగానే తీసుకుంటారు గానీ, చెప్పకనే చేస్తున్నారు కాబట్టి, యూనిఫైడ్ కార్పొరేషన్ విషయంలో దయచేసి ముందుకు పోవద్దు. దయచేసి ఆవిధంగా మాటివ్వవలసిందిగా మేము కూడా మా మల్లారెడ్డి గారు కోరినట్లు తమరిద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాం అధ్యక్షా. థ్యాంక్యూ.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (ఇబ్రహీంపట్నం):- అధ్యక్షా, మంత్రిగారు తీసుకున్నటువంటి నిర్ణయాన్ని మేమేమీ వ్యతిరేకించడం లేదు. కానీ, ఒకసారి మునిసిపాలిటీ అయినాక మౌలిక సదుపాయాల కోసం..., గ్రామ పంచాయతీలుగా ఉన్నప్పుడు, గ్రామాలలో ఉన్నటువంటి సర్పంచో, మెంబర్లో... అతి దగ్గరలో దొరికేవారు.

మునిసిపాలిటీలకు వచ్చేవరకు ఇబ్బంది ఏమి జరుగుతోందంటే, అక్కడ రోజు రోజుకూ పెరుగుతున్నటువంటి కాలనీలు, చిన్న గ్రామాలన్నీ కలిపి ఒక మునిసిపాలిటీ చేసినప్పుడు, అక్కడ సరిపోయేటువంటి స్టాఫ్... ఇంజనీరింగ్ సెక్షన్ కావచ్చు, టౌన్‌ప్లానింగ్ కావచ్చు, లేకపోతే అక్కడ మునిసిపాలిటీలలో ఉండేటువంటి పరిపాలనకు సంబంధించినటువంటి వ్యక్తులు కూడా.... ఆదరాబాదరాగా గతంలో చేశారు. ఇప్పుడలా చేయకుండా, గత ప్రభుత్వం చేసిన తప్పులను అన్నింటినీ గుర్తించి, మంత్రిగారు ఇప్పుడు ముళ్ళా అక్కడ ఆ ఇబ్బందులు ఏవైతే ఉన్నాయో, ఆ ఇబ్బందులు ఇక్కడ లేకుండా ఈ బిల్లును ఆమోదించడానికి ఏమాత్రం అబ్జెక్షన్ లేదు. కానీ, ఈ మౌలిక సదుపాయాల మీద మంత్రిగారిని... ఎందుకంటే వారు మా జిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రి, కాబట్టి, వారు చెప్తారని ఆశిస్తున్నాను.

శ్రీ తోట లక్ష్మీకాంతారావు:- ధన్యవాదాలు అధ్యక్షా, పూర్తి తెలంగాణాలోనే ఒక్కటంటే ఒక్క మునిసిపాలిటీ కూడా లేనటువంటి జుక్కల్ నియోజకవర్గంలో బిచ్‌కుందను మునిసిపాలిటీగా చేసినందుకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇది జుక్కల్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష. జుక్కల్ నియోజకవర్గంలో బిచ్‌కుందను మునిసిపాలిటీగా చేసిన సందర్భంగా, బిచ్‌కుంద ఇంకా అభివృద్ధి చెందాలని, ప్రగతిపథంలో నడవాలని కోరుకుంటూ, ధన్యవాదాలు.

శ్రీ కె.ఆర్. నాగరాజు కె.:- ధన్యవాదాలు అధ్యక్షా, గతంలో వర్ధన్నపేటను మునిసిపాలిటీగా గత ప్రభుత్వం చేసింది. అందులో తాండాలు ఎక్కువున్నాయి. ఆ తాండావాసులందరూ కూడా వద్దని రిప్రజెంటేషన్ చేస్తే, గౌరవ మంత్రివర్యులకు మరియు ఇన్‌ఛార్జ్ మినిస్టరు గారికి నేను కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగింది, అధ్యక్షా. వారు నిన్న కూడా వచ్చి ఇంటి దగ్గర ధర్నా చేశారు. దయచేసి, దృష్టిసారించి దానిపైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డాక్టర్ జాటోత్ రామ్‌చందర్ నాయక్:- థ్యాంక్యూ, స్పీకర్ సార్. గతంలో గత ప్రభుత్వం అక్కడి నాయకుడికి రాజకీయంగా లబ్ధి చేకూర్చాలన్న ఉద్దేశంతోని మరిపెడ, డోర్నకల్‌లను మునిసిపాలిటీలుగా మార్చడం జరిగింది. కేవలం పది, పన్నెండు వేల ఓటర్లే. చుట్టుప్రక్కలున్న తాండాలన్నింటినీ దానిలో కలిపేసి మునిసిపాలిటీ ప్రకటించారు గానీ, వాస్తవంగా అక్కడ స్టాఫ్ గానీ, ఇతర వసతులు గానీ కల్పించలేదు. కానీ, ఈ థర్డ్ గ్రేడ్ మునిసిపాలిటీలలో ట్యాక్స్‌లు..., మామూలుగా గతంలో ఏర్పడిన మునిసిపాలిటీలలో రెంటల్ బేస్ మీద ట్యాక్స్‌లు వేసేవారు. కానీ, ఇప్పుడు ఈ థర్డ్ గ్రేడ్ మునిసిపాలిటీలలో ప్రాపర్టీ వ్యాల్యూ మీద ట్యాక్స్‌లు అత్యధికంగా వేయడం వలన ప్రజల మీద భారం పడుతోంది. వాటిని తప్పకుండా సవరించి ప్రజలకు కొంచెం మేలు కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అదేవిధంగా, మా మునిసిపాలిటీలో 460 సర్వే నెంబరులో వెయ్యి ఇండ్లు కట్టుకున్నారు. వాటిని కూడా రెగ్యులరైజ్ చేసి, ఇంటి నెంబరు కేటాయిస్తే కొంత ప్రభుత్వానికి ఆదాయం కూడా చేకూరే అవకాశముంది. ఈ రెండు అంశాలని తప్పకుండా పరిగణనలోనికి తీసుకుంటారని కోరుకుంటున్నాను.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- థ్యాంక్యూ, స్పీకర్ సార్. మా కొత్తగూడెం మరియు పాల్వంచ మునిసిపాలిటీలనూ, అలాగే ఏడు గ్రామపంచాయతీలను కలిపి కార్పొరేషన్ చేసినందుకు మీద్వారా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా పాల్వంచ అనే చోట గత పాతిక సంవత్సరాల నుంచి ఎన్నికలు లేవు. ఈ పేరుతో పాల్వంచకు ఎన్నికలు రావడమనేది, అక్కడున్న ఆ ప్రాంతవాసులందరికీ కూడా చాలా సంతోషం.

ఈ సందర్భంగా నాకు మొదటి సలహా ఇచ్చిన మా తుమ్మల గారికీ, అలాగే మాటిచ్చి చేస్తానని చెప్పి మాట నిలబెట్టుకున్నటువంటి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారికీ, అలాగే మా జిల్లా మంత్రులు భట్టి గారు, శ్రీనివాస రెడ్డి గారు, మా ఇన్‌ఛార్జ్ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, అలాగే సహకరించినటువంటి శ్రీధరబాబు గారు, ఉత్తమకుమార్ రెడ్డి గారు, సీతక్క గారు, మొత్తం మంత్రిమండలికీ..., అదేవిధంగా అధికారులు... దానకిషోర్ గారు, ప్రిన్సిపల్ సెక్రటరీ గారు, శ్రీదేవి గారు, గౌతమ్ గారు, మా జిల్లా కలెక్టరు జితేష్ పాటిల్ గారు, ముఖ్యంగా దీని సత్వర ఆమోదంలో క్రియాశీలక పాత్రవహించిన మీకూ...., అందరికీ పేరుపేరునా మా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల తరఫున, మా కొత్తగూడెం జిల్లా ప్రజల తరఫున ధన్యవాదాలు.

5.50 సా. **డా. వల్లా రాజేశ్వర్ రెడ్డి**:- దీనిని మేము అహ్వానిస్తున్నాం. చాలా సమస్యలున్నాయి. ఇంతకు ముందు కూడా 141 మున్సిపాలిటీస్ అయినప్పుడు, విలీన గ్రామాలు వచ్చినప్పుడు, మూడు సమస్యలొచ్చినాయి. ఒకటి, ఆ గ్రామాలలో ఉండే వ్యవసాయ కూలీలకు నరేగా పనులకు ఆస్కారం ఉండదు కాబట్టి అదొకటి నష్టం జరుగుతుంది. రెండవది, ఈ గ్రామాలన్నీ అక్కడికి పోయేసరికి ఆ గ్రామాల్లో ఉండే ఇండ్లకి కూడా ట్యాక్సెస్ ఏవైతే ఉన్నాయో అవి చాలా ఎక్కువగా పడుతున్నాయి. మూడవది, నిధుల కేటాయింపులో ఇదే వార్డులకని అంటే, ఇదే వార్డులోకి వెళుతుందని చెప్పి చేస్తున్నారు. కాకున్నా, విలీన గ్రామాలు నష్టపోయి, వాళ్ళ ట్యాక్స్ పెరుగుతున్న సందర్భంగా ఆ ఇచ్చిన నిధులు సరిపోక మేము అప్పులు చేసి, గత ప్రభుత్వంలోనే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులకు, ఆ నాటి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి, స్పెషల్‌గా ఏదైతే విలీన గ్రామాలున్నాయో, విలీన గ్రామాలకు ఆ రోడ్ నెట్‌వర్క్‌కాని, infrastructure development కానీ, మిగతా మున్సిపాలిటీలకంటే ఎక్కువ నిధులు ఇవ్వాల్సిన అవసరముంటుంది. వాళ్ళకి కూడా MEPMAలో ఏవైతే చేయాలో కొంత ఎక్కువ శ్రద్ధతీసుకొని చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి:- మీ ద్వారా మంత్రిగారిని చిన్న క్లారిఫికేషన్ అడుగుతున్నాను. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మా దుబ్బాక నియోజకవర్గం వద్ద చేగుంట అనే కొత్త మున్సిపాలిటీ అయింది. కొన్ని పొలిటికల్ ఇష్యూస్‌తోటి మళ్ళీ అది క్యాన్సల్ అయింది. కొత్తగా మళ్ళీ ఇప్పుడు గెజిట్ పాస్ చేస్తున్నారు కదా కొత్త మున్సిపాలిటీలకు, దానిలో ఏమైనా మళ్ళీ పొందుపరచడానికి అవకాశముందా అనే దాని మీద మంత్రిగారు క్లారిఫికేషన్ కావాలి. ఇప్పుడు ఇస్తున్న దానిలో పెడుతారా, లేదా నెక్స్ట్‌దానిలో పెట్టాల్సిన అవసరం ఉంటుందా?

శ్రీ మందుల సామేల్:- నాకే అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు. మా దగ్గర నా నియోజకవర్గంలో తిరుమలగిరి, మోత్కూరు మున్సిపాలిటీస్ ఉన్నాయి. ఆ మున్సిపాలిటీస్‌లో ఎక్కడ చూసినా గందరగోళం. రోడ్డు వేయకనే డివైడర్ వేశారు. నేను గెలిచినప్పుడు రోడ్ల మీద దుమ్ము కొడుతుండే, ఎన్నికల ప్రచారం చేయనికి పోయేటప్పుడు కూడా ఆగమాగమైన పరిస్థితి. ఏమి చేయాలని చెప్పి కమిషనర్‌ను అడిగితే ఏం చేయాలి ఆనాడు కమిషన్ల కోసం కక్కుర్తిపడి ఇలా చేశారు. ఇప్పటికీ దాన కిషోర్‌గారికి ధన్యవాదాలు. నేను వచ్చిన తరువాత వారు వెంటపడి మోత్కూర్ మున్సిపాలిటీకి రూ.25 కోట్లు ఇవ్వండంటే రూ.25 కోటు ఇచ్చారు. దానికి

డిపార్ట్‌మెంట్‌కి కూడా ధన్యవాదాలు తెలియజేస్తా ఉన్నాను. ఇంకొక్కపది, పదిహేను కోట్లు తిరుమల మున్సిపాలిటీకి ఇప్పిస్తే చాలా డెవలప్ చేసుకునే అవకాశముంటుంది.

మున్సిపాలిటీ వర్కర్స్ ఎవరైతే ఉన్నారో, వారందరు కూడా 90 శాతం మాదిగోళ్లే. ఇక్కడ కానీ, ఆడ గానీ ఊడ్చేది వాడే, తుడిచేది వాడే, నస్తే మోసుకుపోయేది వాడే, కానీ, వాళ్ళ జీతాలు టైంకి అందుతలేవు. వాళ్ళు నస్తే కూడా పలుకరించే నాధుడు లేడు. అందుకోసం, దయచేసి ఆ మున్సిపల్ వర్కర్స్‌ను పరిగణనలోకి తీసుకోవాలి. 60 ఏండ్లు గ్రామ పంచాయతీలో ఉన్న నాడు, వారు వారసత్వంగా మోరీలు తీశారు, వాళ్ళ తల్లిదండ్రులు తీస్తా ఉన్నారు. నా భూమి నాకు కావాలి, తల్లి వృద్ధురాలైంది, అది నాకు అవకాశమివ్వాలని ఆ బిడ్డలు కొట్లాడుతా ఉన్నారు. అలాంటి వెసులుబాటు ఉంటే కూడా మీరు సాయం చేయాలి. ఎందుకంటే, చిన్న చిన్న మున్సిపాలిటీలు, ముఖ్యంగా మోత్కూరు మున్సిపాలిటీ కోసం గౌరవ డిపార్ట్‌మెంట్ మినిస్టర్‌గారికి, తిరుమలగిరి మున్సిపాలిటీకి ఒక స్టేడియం కావాలని అడిగినాం. ఇంతకు ముందు కూడా మంత్రిగారికి అపీల్ చేసినాం. కనుక దానిని కూడా దృష్టిలో పెట్టుకొని, ఆ కార్మికులను దృష్టిలో పెట్టుకొని ఆ రెండు మున్సిపాలిటీల డెవలప్‌మెంట్ కోసం నిధులు కేటాయించాలని చెప్పి, ఇప్పటి వరకు చేసిన దానికి కూడా కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- గౌరవ సభ్యులు మల్లారెడ్డిగారు, సోదరులు వివేకానంద్‌గారు, రామచంద్రనాయక్‌గారు,రాజేశ్వర్ రెడ్డిగారు, పెద్దలు సాంబశివరావు గారు, కె.ప్రభాకర్ రెడ్డిగారు, శామ్యూల్ గారు కొన్ని ప్రస్తావన చేయడం జరిగింది. సూచనలు కూడా వారు చేయడం జరిగింది. మల్లారెడ్డిగారు, సోదరులు వివేకానంద్‌గారు చెబుతూ ORR లోపల మున్సిపాలిటీలన్నింటిని కూడా జిహెచ్ఎంసిలో కలపడం విషయంలో ఒక స్పష్టత ఉండాలని చెప్పారు. తప్పకుండా...ఈరోజు ప్రభుత్వం ఏమి తీసుకున్నా, రేషనల్ బేసిస్ మీద నిర్ణయం తీసుకుంటుంది. స్టేక్‌హోల్డర్స్‌తోని కూడా సంప్రదింపులు చేసే ఒక నిర్ణయాన్ని తీసుకుంటాం. మీరు చెప్పిన సూచనలు దృష్టిలో పెట్టుకొని, సమగ్రంగా అధ్యయనం చేసి తరువాతనే పరిశీలించి ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, గౌరవ సభ్యులకు తెలియజేస్తా ఉన్నాను.

మా సోదరులు రామచంద్రానాయక్‌గారు ప్రాపర్టీ ట్యాక్స్‌కు సంబంధించిన అంశం ప్రస్తావనకు తీసుకువచ్చారు. రేషనల్‌గా లేదు, దాని విషయంలో పరిశీలన చేయమని కోరాం, తప్పకుండా పరిశీలన చేస్తాం. అదే విధంగా, కొత్త మున్సిపాలిటీలైన తరుణంలో సాంబశివరావుగారు కృతజ్ఞతలు చెప్పారు, డాక్టర్‌గారు కృతజ్ఞతలు చెప్పారు. రాజేశ్వర్ రెడ్డిగారు నరేగావలన కొన్ని ఇబ్బందులు జరిగినాయి, నష్టం వాటిల్లింది, వాళ్ళకందరికీ కూడా ఉపాధి కోల్పోవడం జరిగింది, ఆ నగరాభివృద్ధి కార్యక్రమం మేమేదైతే పెట్టామో, ఈరోజు కొత్త మున్సిపాలిటీలో మరియు మెర్జ్ అయిన గ్రామాలకి, నగరాభివృద్ధి అని ఒక పథకం పెట్టాం. దాని కింద అదనపు నిధులు కూడా ఇచ్చి, నగరాభివృద్ధికి సంబంధించి, ఎక్కడైతే ఈ ప్రాంతాలు నష్టపోతున్నాయో, వాటన్నింటికీ ఏదో విధంగా పూరించాలని బడ్జెట్‌లో కూడా శాంక్షన్ చేయడం జరిగింది.

పెద్దలు ప్రభాకర్ రెడ్డిగారు చేగుంటకు సంబంధించి కొత్త మున్సిపల్‌పై పరిశీలన చేయమని కోరారు. దీనిలోనైతే ఇప్పుడు తీసుకువచ్చిన దానిలో కలపడం కుదరదు, ఎందుకంటే ఇది పూర్తి స్థాయిలో కింద నుంచి అధ్యయనం చేయాలి. గ్రామ పంచాయతీలను ఎన్ని విలీనం చేయాలి? ఎంతవరకు విలీనం చేయాలి. మున్సిపాలిటీలకు సంబంధించి ఏ విధంగా చేయాలనేది మీరు పరిశీలన చేయమని రిప్రజెంటేషన్ వేస్తే, తప్పకుండా దానిని దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తాం. శామ్యూల్‌గారు కూడా మున్సిపాలిటీకి సంబంధించిన కొన్ని అంశాలు ప్రస్తావన చేశారు, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని, మేము ఈ కొత్త మున్సిపాలిటీస్‌ను కార్పొరేషన్స్‌కు సంబంధించి మా సీతక్కగారు అనేక సందర్భాలలో చాలా సంవత్సరాలుగా ఆ ప్రాంతవాసుల గురించి, మునిసిపాలిటీ చేయాలని ఆ ప్రాంతవాసులు కోరితే, అనేక సంవత్సరాలుగా రెయిజ్ చేస్తున్న వారి ప్రాంత ప్రజల డిమాండ్ ములుగు గ్రామాన్ని ములుగు మున్సిపాలిటీగా, అంటే, మారుమూల ప్రాంతంలో Urban Infrastructureను create చేయాలని కోరిన నేపథ్యంలో

ములుగుని కూడా మున్సిపాలిటీ చేయడం జరిగింది. వీటన్నింటిని కూడా ఒక మంచి ఆలోచనా దృక్పథంతో ముందుకు వెళ్తా ఉన్నాం.

గౌరవ సభ్యులందరినీ కూడా ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాం.

THE TELANGANA MUNICIPALITIES (AMENDMENT) BILL, 2025.

MR. SPEAKER:- The question is:

That "The Telangana Municipalities (Amendment) Bill, 2025," be taken into consideration.

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The motion is carried and the Bill is considered.

CLAUSES 2 TO 4

MR.SPEAKER:- I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 4 and they are before the House.

The question is that:

Those who are for Clauses 2 to 4,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"Clauses 2 to 4 do stand part of the Bill."

CLAUSE 5

MR.SPEAKER:- There is one Official Amendment.

The question is, that the amendment given notice of by Sri A. Revanth Reddy, Hon'ble Chief Minister:

In Schedule – II, the existing sub-clause (1) of Clause 5, the following shall be substituted namely,

(3)	(4)
Ramagundam (by including Lingapoor, FCI Elkalapalli Gate, Venkatraopalli and Akbarnagar of Kundanpally Gram Panchayats consisting Survey Nos. 100,103, 104,105 and 108-113.)	60"

is before the House.

The question is that:

Those who are for the Amendment,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The Amendment is carried."

MR.SPEAKER:-

The question is that:

Clause 5 as amended do stand part of the Bill.

Those who are for Clause 5 as amended,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"Clause 5 as amended do stand part of the Bill."

CLAUSE 6, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clause 6, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is that:

Those who are for Clause 6, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"Clause 6, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

MR. SPEAKER:- I shall now request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the motion for passing the Bill.

SRI D.SRIDHAR BABU:- (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker, on behalf of the Hon'ble Chief Minister Sir, I beg to move:

That "The Telangana Municipalities (Amendment) Bill, 2025," be passed.

MR. SPEAKER:- Motion moved. The question is:

That "The Telangana Municipalities (Amendment) Bill, 2025" be passed.

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The motion is carried and the Bill is passed.

THE TELANGANA PANCHAYAT RAJ (AMENDMENT) BILL, 2025.

MR. SPEAKER:- I request the Minister for Panchayat Raj to move the motion for taking into consideration of "The Telangana Panchayat Raj (Amendment) Bill, 2025".

SMT. D. ANASUAYA SEETHAKKA: (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (INCLUDING RURAL WATER SUPPLY) WOMEN & CHILD WELFARE):- Hon'ble Speaker Sir, I beg to move:

That "The Telangana Panchayat Raj (Amendment) Bill, 2025" be taken into consideration.

MR.SPEAKER:- Motion moved. I request the Minister for Panchayat Raj to explain the aims and objects and salient features of the Bill.

6.00 సా. **శ్రీమతి దనసరి అనసూయ సీతక్క (గౌరవ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖామాత్యులు):-** అధ్యక్షా, తెలంగాణ పంచాయతీరాజ్ సవరణ బిల్లు 2024-25 ని దృష్టిలో పెట్టుకుని ఈ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 12,248 గ్రామపంచాయితీలలో ఈ బిల్లు ద్వారా రాష్ట్రంలోని 79 గ్రామ పంచాయతీలు షెడ్యూల్ - 8 నుంచి తొలగించి పురపాలికలో విలీనం చేయుటకు ప్రతిపాదించడం జరిగింది. ఈ 79 గ్రామపంచాయతీలు భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, ఖమ్మం, మేడ్చెల్ మల్కాజ్‌గిరి, ములుగు, నారాయణపేట్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట్, వరంగల్ మరియు యాదాద్రి భువనగిరి జిల్లాలకు సంబంధించినవి అధ్యక్షా. సిద్దిపేట జిల్లాలో రెండు, ఆదిలాబాద్ జిల్లాలో ఒక గ్రామ పంచాయతీలు ఒక మండలం నుంచి ఇంకొక మండలానికి మార్చుటకు ప్రతిపాదించడం జరిగింది అధ్యక్షా. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్నటువంటి రెండు గ్రామపంచాయితీలను మునిసిపాలిటీ నుంచి తిరిగి గ్రామపంచాయతీలుగా షెడ్యూల్-8లో చేర్చుటకు ప్రతిపాదించడం జరిగింది. ఖమ్మం, నాగర్‌కర్నూల్ మరియు వికారాబాద్ జిల్లాలోని కొన్ని గ్రామపంచాయతీల పేర్ల మార్పునకు ప్రతిపాదించడం జరిగింది అధ్యక్షా.

MR. SPEAKER:- Now, the Discussion on consideration of the Bill.

డా. పల్లా రాజేశ్వరరెడ్డి:- అధ్యక్షా, మా జనగాం నియోజకవర్గానికి సంబంధించినది. మద్దూరు మండలంలో ఉన్న రెండు గ్రామాలు అర్జున్‌బట్ల, కమలాపల్లి,. ఈ రెండు గ్రామాలని చేర్యాల మండలానికి మార్చుతున్నట్లు మీరు చెప్పారు. మంత్రిగారు మరి చదవలేదు. సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలో ఉన్న రెండు గ్రామాలు. ఇవి రెండు గ్రామాలను ఇంతకుముందు చేర్యాల మండలంలో చేర్చడం జరిగింది గత ప్రభుత్వంలో. సమస్య ఏమిటంటే రెవెన్యూ పరంగా ఆ గ్రామాలు చేర్యాల మండలానికి వెళ్ళి, ఎం.పి.డి.ఒ పరిధి మాత్రం ఈ మద్దూరు మండల పరిధిలోనే ఉండిపోయింది. కాబట్టి అన్ని విధాలుగా, అంటే ఒక్క రెవెన్యూనే కాకుండా పంచాయతీరాజ్ పరంగా కూడా ఇది చేర్యాల రెవెన్యూ డివిజన్‌కి మార్చడం కోసం మీరు పెట్టిన దాన్ని మేము ఆహ్వానిస్తున్నాము. రెండవ అంశం.. ఈ రెండు గ్రామాలకు సంబంధించిన ఎం.పి.డి.సి ఏదైతే ఇప్పుడు మద్దూరు మండలంలో ఉందో ఆ రెండు గ్రామాలకు సంబంధించిన

ఎం.పి.డి.సిలు చేర్యాల మండలంలోకి రావాలి దీని ద్వారా. అది వస్తదా?రాదా? అని చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి వాకిటి సునీతాలక్ష్మా రెడ్డి:- థాంక్యు అధ్యక్షా. మా నియోజకవర్గంలోని హత్నూరా మండలంలోని రేవులపల్లి, నాగారం, షేర్‌ఖాన్‌పల్లి, అక్వంచగూడ గ్రామాలని జిల్లాల మండలాలలోకి కలపాలని ఇంతకు ముందు ఒక ప్రతిపాదన పంపించడం జరిగింది అధ్యక్షా. ఎందుకంటే అవి జిల్లాలో మండలానికి ఒక మూడు నాలుగు కిలోమీటర్ల దూరంలోనే ఉంటాయి. మండలం హెడ్‌క్వార్టర్‌కి రావాలంటే కనీసం 20 కిలోమీటర్ల పైన రావాల్సి వస్తుంది. కరెంటు సప్లై అవన్నీ కూడా వాళ్ళు అక్కడ నుంచే ఇస్తున్నారు కాబట్టి ఈ గ్రామాలను ఆ జిల్లాలోని మండలానికి కలపాలని మీద్వారా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీ గండ్ర సత్యనారాయణ రావు :- అధ్యక్షా, చిట్యాల మండలంలోని పెద్దముత్తారం, కామేపల్లి ఈ రెండు గ్రామపంచాయతీలను టేకుమట్ల మండలంలో కలపాలని గత ప్రభుత్వంలో ప్రతిపాదన పెట్టారు. ఆ రెండు గ్రామపంచాయతీలు కూడా టేకుమట్ల మండలం మీదకెళ్లి చిట్యాలకు పోవాలి. వాటి ఎం.పి.టి.సి పరిధి, గ్రామపంచాయతీని టేకుమట్ల మండలంలో కలిపే విధంగా ప్రతిపాదనలు ఉన్నాయి. దాన్ని అమలు చేయాలని మీద్వారా మంత్రిగారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. భూక్యా మురళీనాయక్ :- ధన్యవాదాలు అధ్యక్షా. నూతనంగా ఏర్పడినటువంటి ఇనుగుర్తి మండలం కేవలం 15 వేల ఓట్లతోనే ఆ మండలం ఏర్పడింది. ప్రక్కనే ఉన్నటువంటి మేచిరాజపల్లి గ్రామం ఇంచుమించు ఐదువేల జనాభా కలిగివుంటుంది. ఈ మేచిరాజపల్లి గ్రామాన్ని ఇనుగుర్తి మండలంలో కలిపితే అది కేవలం మూడు నుంచి మూడున్నర కిలోమీటర్ల దూరంలోనే ఉంది కాబట్టి మేచిరాజపల్లి గ్రామాన్ని ఇనుగుర్తి గ్రామంలో కలపవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా నెల్లికుదురు మండలంలో ఉన్న రామానుజాపురం. అది పెద్ద గ్రామం అధ్యక్షా. ఎస్.సి గ్రామం. ఐదువందల పైగా జనాభా కలిగినటువంటి రామానుజాపురాన్ని ఎలకలగూడ నుంచి విడదీసి, దానిని కొత్త గ్రామపంచాయితీగా చేయాల్సిందిగా కోరుతున్నాను. మహబూబాబాద్ మండలంలో సింగారం గ్రామపంచాయితీలో ఉన్నటువంటి వెంకట్రావుతండాను సపరేట్ గ్రామపంచాయితీగా చేయాలి. అదేవిధంగా అయోధ్య నుంచి భజన తండాను వేరు చేసి సపరేట్ గ్రామపంచాయితీగా చేయాల్సిందిగా ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాము అధ్యక్షా. దాన్ని తొందరగా గ్రామపంచాయితీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. థాంక్యు.

శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ (గవర్నమెంట్ విప్):- ధన్యవాదాలు అధ్యక్షా. మా ధర్మపురి మండలంలో నేరేళ్ళ గ్రామపంచాయితీ. గత ప్రభుత్వం ఆ నేరెళ్ళ గ్రామపంచాయితీ నుంచి దేవునిపల్లిని సపరేట్ గ్రామపంచాయితీగా ప్రకటించారు. ఆ గ్రామాలను తరలించే సందర్భంలో అక్కడ రెండు వాడలు ఉంటాయి. రెండు వార్డ్స్. ఆ రెండు వార్డు మెంబర్లు కూడా మేము దేవులపల్లి గ్రామపంచాయితీలో కలవము, మేము నేరెళ్ళ గ్రామపంచాయితీ పరిధిలోనే ఉంటామని వ్యతిరేకిస్తున్నారు. చాలా పర్యాయాలు వాళ్ళు స్థానిక కలెక్టరు గారికి, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకోవడం జరిగింది. మొన్న జరిగిన ఎన్నికలు కూడా నేరెళ్ళ గ్రామపంచాయితీలోనే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు జరిగాయి అధ్యక్షా. కాబట్టి ఆ వార్డు ప్రజల యొక్క రిక్వెస్టుని పరిగణనలోనికి తీసుకుని నేరెళ్ళ గ్రామపంచాయితీలోనే విలీనం చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ వెడ్మ బొజ్జు:- ధన్యవాదాలు అధ్యక్షా. సీతక్క గారికి ప్రత్యేకంగా ధన్యవాదలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఇంద్రవెల్లి మండలంలో మల్లాపూర్ గ్రామాన్ని చేర్చారు. అయితే సిరికొండ మండలాన్ని నూతన మండలంగా తీసుకురావడం జరిగింది. సిరికొండ మండలాన్ని ఇంద్రవెల్లి మండలంలోకి తీసుకురావాలని గతంలో వాళ్ళు అనేక సందర్భాలలో రాస్తారోకోలు, ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. వాళ్ళు ఆ గ్రామాన్ని ప్రక్కన పెట్టి.. గతంలో కలెక్టరు గారికి తీర్మానం చేసి పంపాము. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాని ప్రతిపాదనలు చేసి పంపించడం జరిగింది. సిరికొండ

మండలాన్ని ఇంద్రవెల్లి మండలానికి మార్చడానికి ప్రతిపాదన పెట్టడం జరిగింది. దానితోపాటూ ఉట్నూరు మండలం సాకిరాజె గ్రామపంచాయితీ. అది వాస్తవంగా దాని పేరు. కానీ తప్పుగా జామర్ తాండా అని పడింది. దానిని కూడా మార్చాలని ప్రతిపాదనలు పెట్టడం జరిగింది. కాబట్టి ప్రత్యేకంగా సీతక్క గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, మల్లాపూర్ గ్రామాన్ని ఇంద్రవెల్లి మండలానికి మార్చినందుకు అదేవిధంగా జామల్ తాండాని సాకిరాజెగా మార్చాలని కోరుతూ ప్రత్యేకంగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. థాంక్యు.

శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి:- సార్, చేగుంట మండలం గతంలో ఉమ్మడి మండలంగా ఉండేది. ఇప్పుడు రెండు మండలాలు అయిన తరువాత వల్లభాపూర్ అనే గ్రామం, నార్సింగ్ మండలంలో ఉండాల్సింది టెక్నికల్ ఎర్రర్‌తో చేగుంట మండలంలోనే ఉండిపోయింది సార్. ఎన్నో సందర్భాలలో మేము కలెక్టరుగారికి విన్నవించుకున్నా అది కాలేదు. ఇంకొకటి భీమ్‌రావుపల్లి అనే గ్రామం ఉంటుంది. ఆ గ్రామం నార్సింగ్ మండలంలో ఉన్నది. ఇక్కడది అక్కడ అక్కడది ఇక్కడ టెక్నికల్ మిస్టేక్ అయింది. ఆ రెండిటినీ సరిచేసి రెండు మండలాలకు షిఫ్ట్ చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. థాంక్యు.

6.10 సా. **శ్రీ అనిల్ జాదవ్**:- ధన్యవాదాలు అధ్యక్షా. మా బోథ్ మండలంలో లంబాడీ తాండ అనే పేరు తప్పుగా పడింది. వేవము కోరిన వెంటనే దానిని సరిచేసినందుకు వుంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అదే విధంగా టోకిగుడాని గ్రామపంచాయతీగా చేయాలని కోరుకుంటున్నాను. ఎక్కడికి వెళ్లాలన్నా 20 కిలోమీటర్ల దూరం వెళ్లవలసి వస్తుంది. కాబట్టి దీన్ని గ్రామపంచాయతీ చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి కోవా లక్ష్మి:- ధన్యవాదాలు అధ్యక్షా. మా నియోజక వర్గంలో జైనూరు వుండలం ఉంది. ఈ మండలానికి చాలా దూరంగా ఉన్న రెండు గ్రామాలను కెరిమెరి మండలంలో కలిపితే బాగుంటుంది. మూడు,నాలుగు కొత్త గ్రామపంచాయతీల ఏర్పాటుకు మేము ప్రతిపాదనలు పంపించాము. కొత్తగా మూడు గ్రామ పంచాయతీలకు మేము కూడా ప్రతిపాదనలు ఇచ్చాం. జైనూరు మండలం నుండి ఒక గ్రామపంచాయతీని కెరిమెరి మండలంలో కలపాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. సంజీవరెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. ప్రభుత్వం ప్రజా పరిపాలనలో భాగంగా అనేక మార్పులు, చేర్పులు చేస్తా ఉంది. కనీసం ఒక 4,5 గ్రామపంచాయతీలను కలుపుకుని ఒక మండలంగా ఏర్పాటుచేయడం జరిగింది. మా నియోజకవర్గంలో చాలా రోజుల నుండి డిమాండ్ ఉంది. తడికెల్ మండలంలో 14,15 గ్రామపంచాయతీలున్నాయి. గతంలో రెవెన్యూ మంత్రిగారు కూడా హామీ ఇవ్వడం జరిగింది. ఇది మాకు చాలా అవసరం ఉంది. తడికల్ మండలం ఏర్పాటు చేయడము. కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కె.ఆర్. నాగరాజ్ కె.:- ధన్యవాదాలు అధ్యక్షా. మా వర్ధన్నపేట నియోజక వర్గంలో బొక్కలగూడెం అని ఒక గ్రామం ఉంది. అక్కగారికి విన్నవించగానే దాని పేరు వెంకటరావుపల్లి అని మార్చారు. అందుకు అక్కగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అలాగే అయినవల్లి మండలంలో ఒంటిమామిడిపల్లి అనే గ్రామం ఉంది. దానిని కూడా గ్రామ పంచాయతీ చేయమని ప్రతిపాదన ఇచ్చావు. అక్కగారు దానిని చూసి, గ్రామపంచాయతీగా డిక్లేర్ చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క:- అధ్యక్షా, ఈ రోజు గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటికి మార్చే క్రమంలో చాలామంది సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు, సునీతా లక్ష్మారెడ్డిగారు, గంద్ర సత్యనారాయణ గారు, లక్ష్మణ్‌గారు, కొత్త ప్రభాకర్ రెడ్డిగారు, అనిల్ జాదవ్‌గారు, కోవా లక్ష్మిగారు, సంజీవరెడ్డిగారు, నాగరాజు గారు, మందుల సామేల్‌గారు వుఖ్యంగా మార్పులు, చేర్పులు, గ్రామపంచాయతీల గురించి వారు అనేక విషయాలు చెప్పడం జరిగింది. రాజేశ్వర్‌రెడ్డి గారు రెండు గ్రామ పంచాయతీల గురించి చెప్పారు. వారు కోరుకున్న విధంగా ఈ బిల్లులో పొందుపరిచి, మార్చడం జరిగింది. ఎన్నుకోబడిన

ఎంపిటీసీలు, సర్పంచ్‌ల టర్మ్ అయిపోయింది కాబట్టి, మార్పుకి అవకాశం ఉందని తెలియజేస్తున్నాను. అదే విధంగా కొత్త గ్రామ పంచాయతీల డిమాండ్ కూడా ఉంది. కాబట్టి దాన్ని కూడా పరిశీలించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈ రోజు బిల్లులో ఉన్న వాటికే నేను క్లారిఫికేషన్ ఇవ్వగలుగుతా. మీ ప్రతిపాదనలు ఏవన్నా ఉంటే, proper way లో వస్తే, వాటిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

THE TELANGANA PANCHAYAT RAJ (AMENDMENT) BILL, 2025

MR.SPEAKER:- The question is:

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2025 be taken into consideration."

Those who are for the Motion,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is considered.

CLAUSE 2

MR.SPEAKER:- I shall now put the Clauses to vote. There is one Non-Official amendment to Clause 2. The question is:

"That the amendment given notice of by Smt. Dansari Anasuya Seethakka."

"In sub-clause (10), in item (i) of Clause 2, for 79A and 198A, read "79A, 198A, 212(a) (Part) and 212B"

is before the House.

MR. SPEAKER:- The question is:

Those who are for the amendment,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The amendment is carried.

MR. SPEAKER:- The question is:

"That Clause 2 as amended do stand part of the Bill."

Those who are for Clause 2 as amended,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

Clause 2 as amended do stand part of the Bill.

CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER:- There are no amendments to Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

MR. SPEAKER:- I shall now request the Minister for Panchayat Raj to move the motion for passing the Bill.

SMT DANSARI ANASUYA SEETHAKKA (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (INCLUDING RURAL WATER SUPPLY), WOMEN & CHILD WELFARE):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2025 be passed."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2025 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The motion is carried and the Bill is passed.

MR. SPEAKER:- Now discussion on the Demands for Grants. ప్రతి సభ్యుడికి ఐదు నిమిషాలు సమయం కేటాయించబడింది. దయచేసి వారి ప్రసంగాన్ని ఆ వ్యవధిలో ముగించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె. అనిరుధ్ రెడ్డి (జడ్చర్ల):- ధన్యవాదాలు అధ్యక్షా. నేను ఐదారు నిమిషాల్లోనే కంప్లీట్ చేస్తాను. నేను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ ఇండస్ట్రీస్ గురించి మాట్లాడాలను కుంటున్నాను. దానికంటే ముందు, బడ్జెట్ సమావేశాలు ముగిసే ముందు cultural events జరిగేవి అధ్యక్షా, గతంలో. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సమయంలో. మన పక్క రాష్ట్రంలో మొన్న వారు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. మన దగ్గర కూడా వచ్చే సెషన్‌కి పెట్టాలని కోరుకుంటున్నాను.

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిమాండ్స్ గురించి అధ్యక్షా. 2014కి ముందు 62 మున్సిపాలిటీలు ఉండేవి. తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 152 మున్సిపాలిటీలు చేశారు. ఇప్పుడు మరి కొన్ని కొత్త మున్సిపాలిటీలు వచ్చాయి. అయితే అందుకు తగిన సిబ్బంది మాత్రం రిక్రూట్ కాలేదు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత 165 Town Planning Officers ని నియమించడం జరిగింది. ఈ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు లేకపోతే, మున్సిపాలిటిల్లో మనం ఏమీ పనులు చేసుకోలేకపోతున్నాము. Shortage of engineering staff. 2014 కి ముందు కిరణ్‌కుమార్ రెడ్డిగారి ప్రభుత్వం ఉన్నప్పుడు ఆనాడు రిక్రూట్ చేసిన ఇంజనీర్లే ఇప్పటివరకు వాళ్లే ఈ 152 మున్సిపాలిటీల్లో పనిచేస్తున్నారు, ఈ షార్టేజి వలన. ఉదాహరణకి మా జడ్చర్ల నియోజకవర్గంలో చూస్తే, లక్షమంది జనాభా ఉంది. కాని మాకొక Executive Engineer లేడు, Divisional Engineer లేడు, కనీసం Assistant Engineer కూడా లేడు అధ్యక్షా. దీని వలన వెనుకబడి పోయాము. అభివృద్ధి చేసుకోలేక పోయాము, ఎందుకంటే ప్లానింగ్ సరిగా లేక. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో 21 మున్సిపాలిటిలు ఉంటే, ఒక్క E.E. for entire district ఉన్నాడు. అందుకే ఈ shortage వలన చాలా ఇబ్బందులు పడుతున్నాము. అయితే పంచాయతీ రాజ్ నుండి కొన్ని గ్రామాలు మున్సిపాలిటీలకి వస్తున్నాయి. దీని వలన పంచాయతీ రాజ్, రూరల్ వాటర్ సప్లైకి పని వత్తిడి తగ్గింది కాబట్టి, గ్రామాలు మున్సిపాలిటీల్లో యాడ్ అయినాయి కాబట్టి, అక్కడ నుండి A.Es. and D.Es. ని మున్సిపాలిటీలకి shift చేసుకుంటే we can develop the Municipalities అని కోరుకుంటున్నాను.

అలాగే Integrated Vegetable and Non-Vegetable Markets.. నేను మా నియోజక వర్గంలో వెళుతుంటే పాపం, మటన్ అమ్ముకునే వాళ్లు రోడ్ మీద మటన్ అమ్ముకుంటూ నాకు చెయ్యి ఊపుతుంటారు.

6.20 సా. అదే విధంగా integrated vegetable and non-vegetable markets విషయానికి వస్తే, మా నియోజక వర్గంలో నేను వెళుతుంటే మటన్ షాప్ వాళ్లు చెయ్యి ఊపితే నేను కూడా ఊపుతాను, ఈయన ఎమ్మెల్యే అయినందున ఇంటిగ్రేటెడ్ మటన్ మార్కెట్ రిక్వైర్‌మెంట్స్ పూర్తి కానందున వాటిని చేపిస్తారని వాళ్లు అనుకుంటారు. నేను ఎమ్మెల్యే అయిన తరువాత ఆగి మటన్ కొనుక్కొని పోతే ఎవరన్నా నవ్వుతారు కదా అని నేను అనుకుంటాను. కాబట్టి, ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ అండ్ నాన్ వెజిటేబుల్ మార్కెట్‌ను పూర్తి చేయడానికి నిధులను విడుదల చేయాలని మీద్వారా కోరుకుంటున్నాను.

త్రాగునీటికి సంబంధించిన సమస్యలున్నాయి. అమృత్ స్కీమ్ అక్టోబర్ 2023న ప్రారంభించిన దీనిని 2025లో పూర్తి కావాలి. కానీ వీటిలో ఇంకా పూర్తి కాని వర్క్స్ ఉన్నందున వాటిని ప్రభుత్వం పూర్తి చేయించాలని కోరుతున్నాను.

జడ్చర్ల, దేవరకద్ర, మహబూబ్‌నగర్ కలిపి మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ముడా ఏర్పడింది. జడ్చర్ల మాత్రమే ఎక్కువ శాతం పన్నులను వసూలు చేస్తుంది. గత ప్రభుత్వంలో దాదాపు రూ.30కోట్లు జడ్చర్ల నుండి ముడకి వస్తే, గత ప్రభుత్వ ఎమ్మెల్యే సంతకం పెట్టి ఆ సొమ్మును మహబూబ్‌నగర్‌కి ఇచ్చాడు గానీ జడ్చర్లకు ఒక్క రూపాయి కూడా రాలేదు. మా కారంపేట బ్రిడ్జి క్రింద జామకాయలు అమ్ముకునే వారి వెనకాల పెయింటింగ్స్ వేయడానికి రూ. 50 లక్షలు ఖర్చు పెట్టారు. అంటే గత ప్రభుత్వంలో ఎంత అనినీతి

జరిగిందని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. ఈ ముడా వచ్చిన తరువాత మినరల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ అంటే ఒక గ్రామం నుండి మినరల్ వస్తే ఆ గ్రామానికి 25 శాతం రెవెన్యూ, మండల పరిషత్తుకు 50 శాతం రెవెన్యూ, జిల్లా పరిషత్తుకు 25 శాతం రెవెన్యూ ప్రకారం డివైడ్ అవుతుంది. అయితే మా జడ్చర్ల నియోజక వర్గం నుండి మూడు నియోజక వర్గాలున్నందున ఏ ప్రాంతం నుండి ఎక్కువ నిధులు వస్తే ఆ ప్రాంతానికి ఎక్కువ నిధులు ఇచ్చేలా చూడాలని కోరుతున్నాను.

పరిశ్రమల విషయానికి వస్తే, మన రాష్ట్రానికి పరిశ్రమలు రావాలని, వాటి ద్వారా ఉద్యోగాలు వస్తాయని ఈ విషయంలో మన ప్రభుత్వం కట్టుబడి ఉంది. తెలంగాణలో అన్ని గ్రామాలకు కలిపి రోడ్ కనెక్టివిటీని ఏర్పాటు చేస్తే మౌలిక సదుపాయాలు పెరుగుతాయి. ఎందుకంటే Telangana is a brand, we don't need to create a brand, we ourselves are a brand అని తెలియజేస్తున్నాను.

పవర్ సరఫరా విషయానికి వస్తే, తెలంగాణకు మహారాష్ట్ర చూసుకుంటే 133 కేవీలైన్ large scale industries మనం మహారాష్ట్రకన్నా 0.50 పైసలు తక్కువకు కరెంట్‌ను ఇవ్వడం జరుగుతుంది. తెలంగాణలో వాతావరణం సానుకూలంగా ఉండడంతోపాటు ప్రజలు కూడా ఫ్రెండ్లీగా ఉంటారని తెలియజేస్తున్నాను. And coming to logistic hubs, the Government of Telangana is planning to develop a Dry Port facility in Telangana and connecting it to Machilipatnam Port in Andhra Pradesh to boost logistic services and facilitate exports and project plan. The present Hon'ble CM Revanth Reddy garu has negotiated with Andhra Pradesh Government for taking two berths and some land in Machilipatnam Port exclusively for Telangana.

ఇక్కడ పరిశ్రమల శాఖ మంత్రిగారు కూడా ఉన్నారు. కోదాడ దగ్గర డ్రైపోర్టు కోసం ప్లాన్ చేసినట్లుగా అది వస్తే కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు మంత్రిగారైనప్పటి నుండి రీజనల్ రింగ్ రోడ్‌ను ఎప్పుడు పూర్తి చేయాలని.., ఈ రింగ్ రోడ్ వస్తే అన్ని పరిశ్రమలకు కూడా డ్రైపోర్టు నుండి మచిలీ పట్నం పోర్టుకు తొందరగా ఎగుమతులు చేయవచ్చని తెలియజేస్తున్నాను. We have SEZs and green industrial parks Sir. పార్కులను అభివృద్ధి చేయడానికి భూముల ధరలు చూస్తే వ్యవసాయ భూముల ధరలు కన్నా చాలా ఎక్కువగా ఉన్నాయి.పరిశ్రమలను స్థాపించుకునేవారు భూములు తక్కువకు వస్తాయని గ్రామాలకు దగ్గరలో భూములను కొనడం వల్ల పొల్యూషన్‌కు సంబంధించిన సమస్యలొస్తున్నాయి. మనం అభివృద్ధి చేసిన ప్రాంతాలలో రేటును కొంచెం తగ్గించి ఇస్తే పరిశ్రమలు ఖచ్చితంగా అక్కడికి వస్తాయని తెలియజేస్తున్నాను.

ఫార్మా విషయానికి వస్తే we are No.1 in India ఇండియా మొదటి స్థానంలో ఉంది. Pharma contributes 35% to 40% of the India's total production. Hyderabad is responsible for over 50% of India's bulk drug exports. Telangana supplies 1/3rd of the global vaccine demand making it a key player in vaccine production. ఫార్మా పరిశ్రమల దగ్గర SEZ, ఇండస్ట్రీయల్ పార్కులు వస్తాయి. Common Effluent Treatment Plants (CETPs) నా నియోజకవర్గమైన జడ్చర్లలో చూసాను, గానీ, గత 20 సంవత్సరాలలో ఎక్కడా పెట్టలేదు. Common Effluent Treatment Plant ఇండస్ట్రీయల్ పార్కు డెవలప్ చేసేటప్పుడు అవి పెడితే ఖచ్చితంగా పొల్యూషన్ రాదు, లోకల్ ఇష్యూస్ ఉండవు మరియు సపోర్టు కూడా ఉంటుందని తెలియజేస్తున్నాను. And also Green energy, endowment lands ఉన్నాయి. దేవాదాయ భూముల్లో renewable energies like Green energy, సోలార్ ఎనర్జీలను ఏర్పాటు చేసినట్లైతే ఖచ్చితంగా విజయం సాధించవచ్చు.

Investment subsidies విషయానికి వస్తే, గత ప్రభుత్వం 2015-16 నుండి ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీలను ఇవ్వలేదు. I should really thank our Government and even our Minister for Industries, ఎందుకంటే మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత for every quarter they are releasing the investment subsidies స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ వాళ్లు సబ్సిడీలు వస్తాయని పెట్టుకుంటే గత ప్రభుత్వం వారికి సబ్సిడీలను ఇవ్వనందున

కొన్ని పరిశ్రమలు కూడా మూతపడ్డాయి. I am also requesting the Government to go for Public Private Partnership. For example in Chennai the Mahindra has established significant Industrial Parks in Tamil Nadu. అంటే గవర్నమెంట్ భూమి ఇస్తే మొత్తం డెవలప్ చేసి వాళ్లే పరిశ్రమలను తీసుకోవచ్చు. శ్రీ సిటీని ఇంకొక ఉదాహరణగా తీసుకుంటే రాజశేఖర్ రెడ్డిగారి హయాంలో నెల్లురు దగ్గర ఈ శ్రీ సిటీని తీసుకొచ్చారు. వాళ్లే I think that the Managing Director Dr. Ravindra Sannareddy మొత్తం అభివృద్ధి చేసి they have got all Japanese industries and all నా విన్నపం ఏమిటంటే తెలంగాణలో కూడా if we go with this Sri City, శ్రీసిటీలాంటి వాటిని ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తే they will call and bring the global investors into this. మనం వెళ్లి అందరినీ అడగనవసరం లేకుండా వాళ్లే పరిశ్రమలన్నింటిని తీసుకొస్తారు. మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తే ఖచ్చితంగా పరిశ్రమలు మన దగ్గరికి వస్తాయని మీకు తెలియజేస్తున్నాను.

Skill Development విషయానికి వస్తే, Skill development will be No.1. There is no doubt about it, our Government is moving the way forward నేను కూడా ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగినే. అందరూ కూడా రెండు నెలల అనుభవం రాగానే వేరొక కంపెనీకి, మరలా రెండు నెలల అనుభవం రాగానే నాలుగు సంవత్సరాల అనుభవం ఉందని ఇంకొక కంపెనీకి వెళతారు. పాలిటిక్స్‌లో, ఇతర రంగాలలో కూడా ఆ విధంగానే జరుగుతుంది. 10 సంవత్సరాల అనుభవం ఉందని ఉద్యోగాలు పోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో స్కిల్స్ డెవలప్‌మెంట్‌ను ఏర్పాటు చేసి కొన్ని కంపెనీలతో, పరిశ్రమలతో టైఅప్ చేసుకొని అక్కడే చదువుకొని, అక్కడే ఉద్యోగాలు పొంది ఖచ్చితంగా 5 సంవత్సరాల అనుభవం వస్తే.., అందరూ జీతాన్నే చూస్తారు గానీ దానికంటే ముఖ్యమైనది స్కిల్‌ను డెవలప్ చేసుకోవాలి. వారికి 5 నుండి 10 సంవత్సరాలు డెవలప్ చేసుకుంటే రాబోయే కాలంలో ఏ కంపెనీ అయినా మంచి జీతాలు ఇచ్చే ఉద్యోగాలు దొరుకుతాయని తెలియజేస్తున్నాను.

మా పరిశ్రమల మంత్రిగారికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను చేసే విన్నపం ఏమిటంటే స్కిల్ డెవలప్‌మెంట్ గురించి మీరు తీసుకొచ్చిన పాలసీలు తెలంగాణలో ఉద్యోగాలు రావడానికి నిజంగా ఉపయోగపడతాయని తెలియజేస్తూ, సెలవుతీసుకుంటున్నాను అధ్యక్షా.

6.30 సా. | శ్రీ మంద్రి రాజశేఖర్‌రెడ్డి (మల్కాజ్‌గిరి):- ధన్యవాదాలు అధ్యక్షా. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూలో హైదరాబాద్ నగరం నుండి సగభాగం మన రాష్ట్ర ఖజానాకు సమకూరుతుంది. కానీ, మొత్తం బడ్జెట్‌లో హైదరాబాద్‌కు కేవలం 3% మాత్రమే ఇవ్వడం జరిగింది. రూ. 9,560 కోట్లు మాత్రమే ఇచ్చారు. HMWS&SB కి రూ. 3,385 కోట్లు HMDAకి రూ. 710 కోట్లు, GHMCకి రూ. 2,694 కోట్లు, మూసికి రూ. 1500 కోట్లు, హైదరాబాద్ మెట్రోకి రూ.1,150, హైడ్రాకి రూ. 121 కోట్లు, ల్యాండ్ అక్విజీషన్‌కి రూ.18 కోట్లు ఇచ్చారు. ఇది ఏ మాత్రం సరిపోదని తమద్వారా తెలుపుతున్నాను. ఎందుకంటే, HMWS&SB ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. వారికిచ్చిన రూ. 3,385 కోట్లలో హడ్కో లోన్‌కి రూ.650 కోట్లు, సుంకిశాలకు రూ. 1000 కోట్లు పోతుంది. ఎక్స్‌టెండెడ్ ఏరియా డెవలప్‌మెంట్‌కి వారి దగ్గర ఎటువంటి నిధులు ఉండడం లేదు. ఎండీగారిని ఎన్నిసార్లు వెళ్ళి అడిగినా, మా దగ్గర రూపాయి కూడా లేదని సమాధానమిస్తున్నారు. ఎందుకు చెబుతున్నానంటే, మనం అనేక ఏరియాల్లో అడిషనల్ రిజర్వాయర్లను నిర్మించుకోవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు మా మహేంద్ర హిల్స్‌లో 5 MLD రిజర్వాయర్ నిర్మించుకోవలసిన అవసరం ఉంది. అదేవిధంగా, 15 ఏండ్ల క్రితం నాటి పంపులుండడంతో వాటి డిస్చార్జ్ కెపాసిటీ పడిపోయింది. మా అల్వాల్ ప్రాంతంలో 2 ఎమర్జెన్సీ పంపులు పాడైపోతే, వాటిని బాగు చేయించడానికి 2 నెలల సమయం పట్టింది. అక్కడి ప్రజలు ఇబ్బంది పడ్డారనే విషయాన్ని కూడా తమరికి చెప్పడం జరిగింది. 550 million gallons మంచినీటి సరఫరా జరుగుతుంది. కానీ, మనకు 609 million gallons మంచినీటి సరఫరా అవసరం ఉంది. రోజుకి 59 million gallons నీటిని ఇవ్వాల్సిన అవసరం ఉంది కాబట్టి, వీటిపై పెట్టుబడి పెడితే బాగుంటుంది.

అలాగే, ఇంకొక విషయం ఏమిటంటే, ప్రభుత్వం జీహెచ్ఎంసీ నుండి ప్రతినెల రూ. 8.32 కోట్లు ఇవ్వడం లేదు. ఇప్పుడు రూ. 102 కోట్లు HMWS&SBకి బకాయిలున్నాయి. అదేవిధంగా వారికి రూ.900 కోట్లు 15% ప్రాపర్టీ ట్యాక్స్ క్రింద ఇవ్వాలి. డబూల్ బెడ్‌రూం క్రింద డెవలప్ చేసిన వాటికి జీహెచ్ఎంసీ ఇవ్వడం లేదు. గవర్నమెంట్ కూడా ఇవ్వడం లేదు కాబట్టి దయచేసి వారికొక రూ.1500 కోట్లు అడీషనల్ ఏరియా నీటి సరఫరాకి, మురుగు నీటి అభివృద్ధికి ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకు చెబుతున్నానంటే, ఈ పిక్చర్ చూడాల్సిందిగా మా గౌరవ ముఖ్యమంత్రి గారిని, శ్రీధర్ బాబు గారిని కోరుతున్నాను.

(ఈ సందర్భంగా ఒక పేపర్ క్లిప్‌ను చూపించారు.)

అనేక high rise buildingలకు పర్మిషన్లు ఇస్తున్నారు. కానీ, అక్కడ కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని పరిస్థితి ఉంది. కాబట్టి దీనిపై దృష్టిపెట్టాలని నేను కోరుకుంటున్నాను. అదేవిధంగా, RUBs, ROBలు మల్కాజ్‌గిరి నియోజకవర్గం రైల్వే చక్రబంధం, డిఫెన్స్ చక్రబంధంలో ఉంది. వాటి చుట్టుప్రక్కల ఎక్కడ పోయినా గానీ, రైల్వే క్రాసింగ్ దాటాల్సిన పరిస్థితి ఉంది. రైల్వే బోర్డు తీసుకున్న మంచి నిర్ణయం ఏమిటంటే, 2022 సెప్టెంబర్‌లో any level crossingని సొంత నిధులతో చేస్తామన్నారు. కాబట్టి, ఈ విషయాన్ని ప్రభుత్వం నోట్ చేసుకొని సమన్వయంగా పనిచేసుకుంటూ పోవాలి. ఎందుకంటే, యూటిలిటీస్, రెవెన్యూ నుండి ఎన్ఓసీ తీసుకొని సబ్‌మిట్ చేయాల్సిన పరిస్థితి ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఎన్ఓసీ తీసుకొని వారికి 4 బ్రిడ్జీల నిర్మాణం కోసం రైల్వే బోర్డులకు కూడా పంపివ్వడం జరిగింది. మీ నుండి ప్రభుత్వానికి చెబితే సమన్వయం చేసుకోవడానికి రైల్వే నుండి అధిక నిధులు తెచ్చుకునే అవకాశం ఉంటుంది.

అదేవిధంగా మార్చి 7, 2024 నాడు స్కైవేడైజ్ సర్కిల్ నుండి మేడ్చల్ వరకు, జేబీఎస్ నుండి శామీర్‌పేట వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి గౌరవ ముఖ్యమంత్రి గారు శంఖుస్థాపన చేశారు. మా మల్కాజ్‌గిరి ప్రాంత ప్రజలు ఆయనకు మరో రాజకీయ జన్మను ఇచ్చినందుకు మాకు పెద్ద పని చేసి పెడుతున్నారని అనుకున్నారు. దీనికి రూ.2232 కోట్లు బడ్జెట్ కూడా కేటాయించడం జరిగింది. But unfortunately, ఈ బడ్జెట్ ఎక్కడా ఇచ్చినట్లు కనిపించలేదు. అదేవిధంగా రూ. 303 కోట్ల పరిహారాన్ని మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్‌కు కూడా ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది. ఎందుకంటే వారి ల్యాండ్‌ను మనం తీసుకొని నష్టపరిహారం ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది. కానీ, బడ్జెట్‌లో కేవలం రూ.18 కోట్లు మాత్రమే కేటాయించారు. రూ. 303 కోట్లు కూడా మా కంటోన్మెంట్ బోర్డుకి ఇస్తామన్నారు. అక్కడ నాలాల డెవలప్‌మెంట్ అంటే Main Trunk line నిర్మించడానికి ఇస్తామన్నారు. బడ్జెట్‌లో కేవలం రూ. 18 కోట్లు మాత్రమే కేటాయించారు. దీనిపై ప్రభుత్వం స్పందించి సవరణలు చేసి ముందుకు తీసుకెళ్ళాలని కోరుకుంటున్నాను.

మా మల్కాజ్‌గిరి ఏరియాకి మెట్రో లైన్ ఇవ్వాల్సిందిగా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఎందుకంటే ఫోర్త్ సిటీకి ఇస్తున్నారు. అక్కడ ఓట్లు వేయడానికి ప్రజలు లేరు. కానీ మా మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో నార్త్ సిటీకి మెట్రో లైన్ ఇస్తే తప్పకుండా ప్రజలు మివ్మల్ని గుర్తుపెట్టుకుంటారని, దయచేసి ఈ అంశాన్ని ముఖ్యమంత్రి గారు గమనించవలసిందిగా కోరుతున్నాను.

అదేవిధంగా ఎంఎంటీఎస్‌లో రాష్ట్రప్రభుత్వం వాటా క్రింద రూ. 254 కోట్లు చెల్లించాల్సి ఉంది. దానిలో కేవలం రూ.50 కోట్లు మాత్రమే కేటాయించారు. రైల్వే శాఖ వారి పేర్ క్రింద రైల్వే లైన్‌ని, రైల్వే స్టేషన్స్‌ని, సిగ్నలింగ్ వ్యవస్థను పూర్తి చేయడం జరిగింది. ఎందుకంటే, ఆ ప్రాంతాల నుండి ఫేజ్-2 ఎంఎంటీఎస్ మౌలాలి నుండి సనత్‌నగర్, సికింద్రాబాద్ నుండి మేడ్చల్‌కు వెళతాయి. మల్కాజ్‌గిరి నుండి హైటెక్ సిటీకి త్వరగా వెళ్ళడానికి ఎంతో మంది ఐటీ ఉద్యోగులున్న వారందరికీ వెసులుబాటు జరుగుతుంది. కాబట్టి అడిషనల్ ర్యాక్స్ మొత్తం ఇస్తే బాగుంటుంది. ఎందుకంటే, రైల్వే వారు అడిషనల్ ర్యాక్స్ ప్రొక్యూర్ చేయడం లేదు. స్టేట్ గవర్నమెంట్ ఇస్తే మేము ఈ కోచెస్ పెడతామని చెబుతున్నారు కాబట్టి దయచేసి దీనిపై దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నాను.

అదేవిధంగా ఏఓసీ సెంటర్‌లో 42 ఎకరాల భూమిని మన రాష్ట్రప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్‌తో మాట్లాడి అక్వైర్ చేయడానికి ప్రపోజల్ ఇచ్చింది. వారు ఒప్పుకున్నారు. కానీ,

దాని కోసం రూ.442 కోట్లు ఇవ్వాలని, లేదా ఇక్వలెంట్ ల్యాండ్ అయినా ఇవ్వండని అంటున్నారు. ఈ ల్యాండ్ అక్విజీషన్‌కి కూడా ప్రభుత్వం ఏమి చేస్తున్నట్లు లేదు. ఎందుకంటే, మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని ఉత్తమ్ నగర్ నుండి ఏఓసీ సెంటర్‌కి అడిషనల్ రోడ్ల వలన మా ప్రాంతం, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధి నూచికలుగా ఉంటాయని తెలియజేసుకుంటున్నాను.

అదేవిధంగా కౌకుర్ ప్రాంతంలో 15, 16 అంతస్థుల high rise buildingలు ఇస్తున్నారు. ఇంతకుముందు నేను ఫోటో చూపించనట్లు, ఎక్కడా కూడా ఒక ప్రాపర్‌గా స్టడీ చేసినట్లు కనిపించడం లేదు. ఉదాహరణకు.., అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చిన ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు. మాకు 210 కోట్లకు రామకృష్ణాపూరం ఫ్లైఓవర్‌కి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చారు. కానీ, ఇప్పుడు పెడుతున్నారా లేదా తెలియదు. అది కేవలం 2 లైన్‌కి మాత్రమే ఉంది. దానిలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ట్రాఫిక్

(బెల్) (ఈ సందర్భంగా సభలో కొంతమంది సభ్యులు మైకు ఇవ్వాలని కోరారు.)

సార్ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌కి నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే high rise buildingలకు పర్మిషన్లు ఇచ్చాక మనం చేయలేకపోతే ఇబ్బంది పడతామని నా యొక్క అభిప్రాయం అధ్యక్షా.

అదేవిధంగా భూదాన్, యుఎల్‌సీ ఉన్న ల్యాండ్స్‌ను రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, ఎన్నో ఏండ్ల నుండి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై ప్రభుత్వానికి గత ప్రభుత్వం 118 జీఓ ప్రకారం రెగ్యులరైజ్ చేసింది. వీరిని బంధ విముక్తులను చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా సీఎస్ఆర్ ఫండ్స్‌కు స్పష్టమైన విధానం తీసుకొస్తే బాగుంటుంది.. ఉదాహరణకు రాంకీ సంస్థకి జీహెచ్ఎంసీ ద్వారా టిఫ్ ఇన్ ఫీజ్ క్రింద రూ.702 కోట్లు చెల్లిస్తున్నాము. వారు ఇన్‌కం ట్యాక్స్ రూ.40 కోట్ల సీఎస్ఆర్‌ని చూపించారు. కేవలం రూ.20 లక్షలు మాత్రమే హైదరాబాద్‌లో ఖర్చు పెట్టారు. మిగతాది ఆంధ్రప్రదేశ్‌కు ఖర్చు పెట్టారు. పెద్ద పెద్ద సంస్థలు ముఖ్యమంత్రి గారితో చర్చించి సీఎస్ఆర్ ఫండ్స్‌ను ఎక్కడెక్కడ ఖర్చు పెడతారో, అక్కడ ఖర్చు పెట్టిస్తే బాగుంటుంది. జీహెచ్ఎంసీలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహించడానికి రూ.38 కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఈ నిధులను వారికి అప్పగిస్తే పబ్లిక్ టాయిలెట్లు బాగుంటాయి. ఇంకొక విషయం కౌకూరు సర్వే నంబర్ 34, 50 మాస్టర్ ప్లాన్‌లో పెద్ద రోడ్డు ఉంది. కానీ 95 శాతం ఇండ్లు అయ్యాయి. అక్కడ ప్లాట్ కొనుకున్న వాళ్ళు ఇండ్లు కట్టుకోవాలని అనుకుంటే మాస్టర్ ప్లాన్ ఉందని., దీనిపై దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

6.40 సా. అదే విధంగా, మిర్జాలగూడలో ఒక అరవైఫీట్ల రోడ్డును మాస్టర్ ప్లాన్‌లో పెట్టడం జరిగింది. ముప్పై సంవత్సరాల నుంచి అక్కడ ఇండ్లు ఉన్నాయి. Unfortunately, అక్కడ హైడ్రా పేరు చెప్పి బ్లాక్‌మెయిల్ చేయడం కూడా జరుగుతుంది. కాబట్టి ఈ యొక్క విషయాన్ని చూడాలని కోరుతున్నాను. అలాగే, ఇక్కడ కొత్త మున్సిపాలిటీలు ఉంటే కొన్ని గ్రామాలను మున్సిపాలిటీల్లో కలుపుతున్నారు. వారికి NREGA ద్వారా ఏ విధంగా compensate చేస్తారో చూడాలి.

ఇంకొక విషయం ఏంటంటే అధ్యక్షా, మన మున్సిపాలిటీల్లో ట్యాక్స్ కట్టకపోతే రెండు మూడు నెలలు చూసి 2% వడ్డి వేస్తారు. దాన్ని అక్కడ వేయద్దని కోరుతున్నాను. ఆన్‌గోయింగ్ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటి వరకు కుత్బుల్లాపూర్‌లో, ఉదాహరణకు మా కాలేజీ ఉన్న ప్రాంతం మున్సిపాలిటీ అయి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుంది. అయినా కానీ, పంచాయితీ రాజ్ శాఖ వారు ఇంకా రోడ్లు వేస్తున్నారు. అటువంటివి మొన్న మంత్రివర్యులు సీతక్క గారికి కూడా చెప్పడం జరిగింది. ఇంకా అది వాళ్ళ కంట్రోల్‌లోనే ఉంది. ఈ విషయంలో ఏ విధంగా ముందుకుపోతారని తెలియజేయాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా, జిహెచ్ఎంసీలో చిన్న కాంట్రాక్టర్స్‌కు దాదాపు 1100కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయి. సిఆర్ఎంపి కాంట్రాక్టర్, పెద్ద, పెద్ద కాంట్రాక్టర్లు, మెగా, నర్సింహారెడ్డి, కేఆర్ఎన్ వంటి కాంట్రాక్టర్లకు మాత్రం రూపాయి లేకుండా ఇచ్చేశారు. వీళ్ళకు మాత్రం ఇవ్వడం లేదు. దీంతో

అభివృద్ధి కుంటు పడుతుంది. కాబట్టి తమరి ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరేదేమంటే మా యొక్క చిన్న కాంట్రాక్టర్ల సొమ్మును త్వరగా చెల్లించాలి. మా నియోజకవర్గం మల్కాజ్‌గిరి నుంచి కాంట్రాక్టర్లకు 50కోట్ల రూపాయలు రావాల్సి ఉంది. ఇవన్నీంటికీ కూడా దయచేసి చెల్లించాలని కోరుతున్నాను. Engineering Staff College of India లాంటి సంస్థలు ఉన్నాయి. మనవి ఎప్పుడూ పెరుగుతూనే ఉన్నాయి. కాబట్టి వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని వీళ్ళతో ఒక కంప్రీహెన్సివ్ స్టడీ చేయించి ఈ స్టడీ ప్రకారంగా, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తే బాగుంటుందని నేను ముఖ్యమంత్రి గారిని కోరుకుంటున్నాను.

డా. జి. వివేక్ వెంకట స్వామి (చెన్నూరు):- అధ్యక్షా, ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు. నేను కొంచెం ఇండస్ట్రీస్ గురించి మాట్లాడుతాను. మొదట ఈ దేశ Industrial Revolution అప్పుడు ఫైనాన్స్ మినిస్టర్‌గా మన్మోహన్‌సింగ్‌గారు ఉన్నప్పుడు decentralization, de-licencing చేసి economic reforms తేవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంది. ఆ రోజుల్లో అందరికీ తెలిసిన విషయమే. అప్పుడు మూడు వారాలకు Foreign Exchange ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ గారు అనేక reforms introduce చేసి ఈ దేశాన్ని ఒక అభివృద్ధి బాటలో తీసుకుపోవడం జరిగింది. వారున్నప్పుడు UPA-1 and UPA-2 లో జిడిపి గ్రోత్ రేట్ 8 నుండి 10 శాతం ఉంది. అంటే దేశంలో హయస్ట్ గ్రోత్ రేట్స్ ఆ కాంగ్రెస్ పిరియడ్‌లో కావడం జరిగింది.

అధ్యక్షా, జిడిపి గ్రోత్ రేట్ అంటే ఏంటంటే, ఎక్కువ జిడిపి గ్రోత్ రేట్ ఉన్నప్పుడు ఎక్కువ ఉద్యోగాలొస్తాయి, ప్రభుత్వానికి ఎక్కువ ట్యాక్స్‌లు వస్తాయి, ఇంకా ఎక్కువ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్స్ చేయవచ్చు, ఈ అన్ని అడ్వాంటేజస్ మన మన్మోహన్ సింగ్‌గారు చేసిన రిఫామ్స్ వల్ల మన దేశానికి రావడం జరిగింది. ఆ రోజుల్లో మూడు వారాల ఫారెన్ ఎక్స్‌ఛేంజ్ ఎదైతే ఉందో అది 320 బిలియన్ డాలర్స్‌కు తీసుకువెళ్ళడం జరిగింది. ఇవన్నీ కూడా దేశం అభివృద్ధి కావడంలో కీలకపాత్ర వహిస్తాయి. ఈ రోజు మన భారతదేశం 4th largest economic power in the world, 5th largest 4 Trillion Dollars. ఇది మన ఎకానమిక్ గ్రోత్ అన్నమాట. వచ్చే పది సంవత్సరాల్లో ఇది ఖచ్చితంగా 3వ స్థానానికి వచ్చే అవకాశాలున్నాయి.

మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, మన ఇండస్ట్రీస్ మినిస్టర్ శ్రీధర్ బాబు గారిద్దరికి కూడా ఒక విజన్ ఉంది. ఖచ్చితంగా మన తెలంగాణను కూడా ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేయాలనే ఆలోచనతో పని చేస్తున్నారు. ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీ అంటే మన రాష్ట్రానికి ఎక్కువ ట్యాక్స్‌లు వస్తాయి, ఇంకా ఎక్కువ ఉద్యోగావకాశాలు కల్పిస్తారు. అదే దృష్టిలో పెట్టుకొని మొన్న దావోస్‌కు వెళ్ళినప్పుడు మొదటి విజిట్‌లో సుమారు 45వేల కోట్ల ఇన్వెస్ట్‌మెంట్స్‌ను మన రాష్ట్రానికి తేవడం జరిగింది.

అంతకు ముందు టిఆర్ఎస్ ప్రభుత్వమున్నప్పుడు కేవలం 24వేల కోట్ల ఇన్వెస్ట్‌మెంట్స్ రావడం జరిగింది. ఇప్పుడు చాలా మంది విమర్శలు చేస్తున్నారు. ఈ 45వేల కోట్లలో నిజంగా ఎన్ని ఇన్వెస్ట్‌మెంట్స్ వచ్చాయి, ఎంప్లాయిమెంట్ వచ్చిందా లేదా అని చాలా మంది బయట మాట్లాడుకున్నారు. కానీ సర్వే చేసినప్పుడు అఫిషియల్ రికార్డ్స్ తీసుకున్నప్పుడు సుమారు తొంభై శాతం ఆ ఇన్వెస్ట్‌మెంట్స్ మనకు రాష్ట్రానికి రావడం జరిగింది. అన్ని రంగాల్లో ఎంప్లాయిమెంట్ కూడా తీసుకురావడం జరిగింది. మొన్న ముఖ్యమంత్రి గారు వెళ్ళినప్పుడు శ్రీధర్ బాబు గారు కూడా ఉన్నారు. అప్పుడు లక్ష 73వేల కోట్ల ఇన్వెస్ట్‌మెంట్స్ తేవడం జరిగింది. సుమారు 50వేల ఉద్యోగాలు కల్పించాలనే మంచి విజన్‌తో ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నది. కానీ ఇంత ఇన్వెస్ట్‌మెంట్స్ రావాలంటే మనకు స్కిల్స్ అవసరం. ఎందుకంటే చాలా చోట్ల కూడా ఇండియన్ ఇంటలెక్చువల్స్ చాలా బాగున్నారు. కానీ స్కిల్స్ సరిగా లేవని చాలా మంది బయట దేశాల నుంచి ఇన్వెస్ట్‌మెంట్స్ చేసినప్పుడు ఇదే ఆలోచన ఉంటుంది. కానీ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీ ఎవరూ కూడా ఆలోచించలేదు. ఈ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు మహేంద్రా గారిని ఛైర్మన్ చేసి, ఒక ప్రొఫెషనల్ వేలో మన రాష్ట్రానికి తేవడము, ఈ సెంటర్ ద్వారా చాలా మంది స్కిల్స్ డెవలప్ చేసుకుంటే ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఇంకా ఎక్కువ అవుతాయి. నిజంగానే రాష్ట్ర ప్రభుత్వానికి ఈ స్కిల్

డెవలప్‌మెంట్ సెంటర్ స్థాపించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

అలాగే, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఉంటేనే సరిపోదు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ కూడా బాగా బిల్ట్ చేయాలని RRR కాన్సెప్ట్ కూడా తీసుకురావడం జరిగింది. ఈ RRR కాన్సెప్ట్ తీసుకురావడం వల్ల దగ్గరున్న ఇండస్ట్రీస్ దూరం పోతున్నాయి. కానీ ఆ ఇన్వెస్ట్‌మెంట్ ప్రపోజల్స్ కూడా ఈ RRR రావడం వల్ల ఇతర ప్రాంతాలకు లాజిస్టిక్స్ పోవడం, గూడ్స్ పోవడం, సెల్స్ చేయడం వంటివి చాలా ఈజీగా అవడానికి ఈ RRR ఉపయోగపడుతుంది. ఇప్పుడే అనిరుధ్ రెడ్డి గారు కూడా చెప్పారు. మనకు మెట్రో రైళ్ళను కూడా ఎక్స్‌పాండ్ చేస్తున్నారు. ఈ ఎక్స్‌పాన్షన్ ద్వారా లాజిస్టిక్స్ కాస్ట్ తక్కువవడం వల్ల బయట నుంచి ఎక్కువ ఇండస్ట్రీస్ వచ్చే అవకాశాలు కూడా ఉంటాయి.

ఇంతకుముందు అనిరుధ్ రెడ్డిగారు చెప్పినట్టు నిజంగానే మన శ్రీధర్ బాబు గారు ఇండస్ట్రీస్ మంత్రిగా అయిన తరువాత.., చాలా సంవత్సరాల నుంచి ఈ ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ రావడం లేదు. ఇండస్ట్రీస్‌కి సబ్సిడీ చాలా అవసరం. చాలా మంది ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్‌కు వెళ్ళి, మా సబ్సిడీ రావడం లేదు, ప్రత్యేకంగా SC Entrepreneursకు సబ్సిడీ రాకపోవడం వల్ల చాలా ఇండస్ట్రీస్ కూడా మూత పడడం జరిగింది. కానీ మొన్న వెయ్యి కోట్ల రూపాయలు రిలీజ్ చేశారు. 500 కోట్ల రూపాయలు ఇండస్ట్రీస్‌కు, 500 కోట్ల రూపాయలు SC, ST Entrepreneurs కు కూడా రిలీజ్ చేయడం జరిగింది. ఇంత చక్కటి నిర్ణయం తీసుకున్నందుకు ఇండస్ట్రీస్ మినిస్టర్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఒక వంద కోట్ల రూపాయలు కార్పస్ ఫండ్ క్రియేట్ చేసి SC Entrepreneurs కు కొల్లేటరల్ లేకుండా ఈ లోన్స్ కూడా ఇప్పిస్తే ఇంకా వీకర్ సెక్షన్స్‌కు ఎక్కువ ఇండస్ట్రీస్ పెట్టడానికి కూడా చక్కటి అవకాశముంటుందని చెప్పి మిమ్మల్ని కోరడం జరుగుతుంది.

దానితోపాటు మన రాష్ట్రప్రభుత్వంలో ఉన్న కాంట్రాక్ట్స్‌లో పది శాతం వీకర్ సెక్షన్స్ Entrepreneursకు ఇవ్వాలి. వారికి కూడా ఒక అవకాశమిస్తే చాలా బాగుంటుందని చెప్పి మిమ్మల్ని కోరడం జరుగుతుంది. చాలా దేశాల్లో affirmative action, ఇది చాలా ముఖ్యం. ఈ affirmative action లో ఆర్థిక పరంగా వీక్ ఉన్న వారందరినీ కూడా encourage చేయడానికి ఈ affirmative action activity లో హెల్ప్ చేసే అవకాశాలుంటాయి. ఎందుకంటే రాష్ట్రప్రభుత్వం వారికి ల్యాండ్ ఇవ్వడం, విద్యుత్తు ఇవ్వడం వంటి అన్నింటిలో ఒక కీలక పాత్ర వహిస్తుంది. వారు కూడా affirmative action లో వీకర్ Industrial Entrepreneurs ఎవరైతే ఉన్నారో, buying capacity ఉన్న పెద్ద కంపెనీలు వారి నుండి కొన్ని కొంటే బాగుంటుందని చెప్పి, ప్రపంచంలో ఉన్న ఈ affirmative actionను కూడా ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుందని మంత్రిగారిని కోరడం జరుగుతుంది. దానితోబాటు LIDCAP కి చాలా పెద్ద Land Bank ఉంది. ఈ Land Bankను సరిగ్గా monitorize చేస్తూ ఈ ఇండస్ట్రీస్‌లను కూడా రివైవ్ చేస్తే చాలా మందికి ఉద్యోగాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం సక్సెస్ అవుతుందని తెలియజేస్తున్నాను.

6.50 సా. అధ్యక్షా, నేను ఇంతకుముందు కూడా మున్సిపల్ సెక్రటరీ గారిని కోరడం జరిగింది. మాదగ్గర అన్నిచోట్ల అమృత్ స్కీమ్ ఇంప్లిమెంట్ అవుతుంది కానీ ఈ రాష్ట్రంలో బిగ్గెస్ట్ స్కామ్ ఏదైతే ఉందో అది మిషన్ భగిరథ స్కీమ్. ఎక్కడ వెళ్లినా గానీ ఈ మిషన్ భగిరథ సరిగా పని చేయడం లేదు, పైపులైన్ వేశారు దాన్ని రిపేరు చేయడానికి బడ్జెట్ లేదు అంటారు. నేను నిన్న కూడా నా నియోజకవర్గానికి వెళ్లినప్పుడు చాలా మంది మంచినీటి కరువు ఉంది, ఈ మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు, వచ్చిన నీళ్లు కూడా వాసన వస్తున్నాయి కాబట్టి మీరు బోర్లు అయినా వేయించండని చాలా చోట్ల అడగడం జరిగింది. మీ ద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నదేమంటే మిషన్ భగీరథ మీద ఒక ఎంక్వయిరీ వేయాలి. కాంట్రాక్టర్లు ఎన్ని కోట్ల రూపాయలు దోచుకున్నారు, నిజంగా ఏమైంది, అసలు 42వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన తరువాత మిషన్ భగీరథ ఎందుకు ఫెయిల్ అయ్యింది. ఎందుకంటే రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎవరికి నీళ్లు సరిగా రావడం లేదు, ఎవరికి ఉపయోగం లేదు. దీని మీద ఎంక్వయిరీ చేయాల్సిన అవసరం ఉంది. కాంట్రాక్టర్లు పైసలు

సంపాదించుకుంటున్నారు కానీ ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించడం లేదు. మా చెన్నూర్‌లో కూడా 30కోట్ల రూపాయల అమృత్ స్కీం నడుస్తుంది కానీ అక్కడ చూస్తే చాలా గ్యాప్‌లున్నాయి. మిషన్ భగీరథ పైపులన్ని క్లబ్ చేసి ఈ స్కీం సక్సెస్ చేయాలని చూస్తున్నారు. చాలా చోట్ల వాటర్ సోర్సెస్ లేవు. నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నదేమంటే మా చెన్నూరు నియోజకవర్గానికి 40కోట్ల రూపాయలతో ఒక వాటర్‌సోర్స్‌ను గోదావరి నుండి చెన్నూరుకు తీసుకురావల్సిన అవసరం ఉంది. అంతేగాక మా చెన్నూరు నియోజకవర్గంలో వాటర్ లెవల్స్ మొత్తం తగ్గిపోయాయి. బోర్‌వెల్స్ వేయడం సమస్యకు పరిష్కారం కాదు మిషన్ భగీరథ ఫెయిల్ అయింది కాబట్టి దీనికి ఆల్టర్‌నేటివ్‌గా వేరే స్కీమ్ తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో మొత్తం ఇదే సమస్య ఉంది కాబట్టి మనం కాంప్రహెన్సివ్ యాక్షన్ ప్లాన్ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చాలా మంది క్రిటిసిజమ్ చేశారు. వివేక్ వెంకటస్వామి గారు ఇండస్ట్రీస్‌కు ఏం చేశారని ప్రత్యేకంగా టీఆర్ఎస్ అధినేత కేటిఆర్ గారు నిన్న ఎక్కడో చెప్పారంట. వెంకటస్వామి గారు ఈ రాష్ట్రానికి ఏం చేశారని అందరూ ఒక విషయం మరచిపోతున్నారు. వెంకటస్వామి గారు కేంద్రంలో మంత్రిగా ఉన్నప్పుడు సింగరేణి సంస్థ BIFRలో వెళ్లి మూతపడే సమయంలో వారే ప్రధానమంత్రి గారితో మాట్లాడి 400 కోట్ల రూపాయలు NTPC నుంచి సింగరేణి సంస్థకు లోన్ ఇప్పించి సంస్థను రివైవ్ చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈరోజు ఇన్ని వేల కోట్ల రూపాయలతో తెలంగాణలో బెస్ట్ ఇండస్ట్రీ ఏదైనా ఉందంటే అది సింగరేణి సంస్థ. ఆ రోజులలో లక్ష ఉద్యోగాలున్న సింగరేణి సంస్థను కాపాడడం వల్ల ఈరోజు సింగరేణి సంస్థ ద్వారా ఇన్ని వేల కోట్ల రూపాయలు, కొత్త బొగ్గు గనులు ఒరిస్సా మరియు ఇతర ప్రాంతాలలో కూడా సింగరేణి సంస్థ ఓపెన్ చేయడం జరుగుతుంది. మా నియోజకవర్గంలో కూడా DMFTఫండ్స్ సింగరేణి సంస్థ ద్వారా మంథని, రామగుండం ఈ ప్రాంతాలలో ఫండ్స్ రావడం వల్ల మాకు పనులు సులువుగా జరుగుతున్నాయి. అంతే కాకుండా సింగరేణి ఫ్లవర్ ప్లాంట్ కూడా వెంకటస్వామి గారు మంత్రిగా ఉన్నప్పుడు వినోద్ గారు అక్కడ చెన్నూర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వారిద్దరు మన్మోహన్‌సింగ్ గారితో కొట్లాడి జైపూర్‌లో ఉన్న పవర్‌ప్లాంట్‌ను సాంక్షన్ చేసి తీసుకురావడం జరిగింది. వంశీ నేను వున ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. ఇంకో 850 మెగావాట్ల ఎక్స్‌పాన్షన్ చేసేది ఉంది ముఖ్యంగా ఇందులో భూమి పూజ చేసి ఈ ఫ్లవర్‌ప్లాంట్ హోల్స్ తొందరగా స్టార్ట్ చేయాలని కోరుతూ మరొక్కసారి తెలంగాణలో ఉన్న ఇండస్ట్రియల్‌క్లైమేట్ ఇంకా ఎక్కువ మంచి సబ్సిడీ, Ease of doing business, బిజినెస్ చేస్తూ ఈ రాష్ట్రానికి ఎక్కువ ఇన్‌వెస్ట్‌మెంట్స్ తీసుకువస్తే ఉద్యోగాలు ఎక్కువ వస్తాయి. ఆల్‌రెడీ రాష్ట్రప్రభుత్వం 55వేల ఉద్యోగాలను ఒక్క సంవత్సరంలో ఇవ్వడం చాలా మంచి విషయం.

బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి ఫర్దర్‌గా ఏం చేయలేదు. రిక్రూట్‌మెంట్ అనేది ముఖ్యమైనది, రిక్రూట్‌మెంట్ మా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగింది కాబట్టి గౌరవ ప్రతిపక్ష పార్టీ సభ్యులు దాని క్రెడిట్ తీసుకోకండి, ఎందుకంటే అందులో మీరు కాంట్రిబ్యూషన్ చేయలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఖాళీ నోటిఫికేషన్ ఇచ్చి ప్రజలను మభ్య పెట్టింది.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి (బీజేపీ ఫ్లోర్‌లీడర్):- అధ్యక్షా ఈరోజు డిమాండ్స్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ముందుగా నేను ఇండస్ట్రీస్ గురించి మాట్లాడుతాను, ఎందుకంటే ఇండస్ట్రీస్ మంత్రిగారు ఇక్కడే ఉన్నారు కాబట్టి అదే అంశాన్ని మాట్లాడుతాను. గతంలో ఉన్న TSIIC పేరు మార్చి TGIIC అని మార్చారు. TGIIC కేవలం ఒక రియల్ ఎస్టేట్ కంపెనీలా పనిచేస్తున్నట్టుగా కనిపిస్తుంది. ఇండస్ట్రీస్‌ను ప్రమోట్ చేసే అంశం కన్నా భూములు ప్రభుత్వం ద్వారా తీసుకోవడం, వాటిని రియల్ ఎస్టేట్‌కు కన్వర్ట్ చేసుకొని కార్పోరేషన్‌లకు ఇవ్వడం తప్ప టీజీఐఐసి చేసేది ప్రధానమైనదిగా కనబడటం లేదు. 2021లో Telangana State Industrial Infrastructure Corporation acquired 1,145 acres of land in Seetha Ramachandra Swamy Devasthanam in Survey No.1663 to 1672, ఈ సీతారామపురం దేవాదాయ భూములు రాముల వారికి సంబంధించి

నటువంటి, దాదాపు 1,148 ఎకరాల భూమిని గత ప్రభుత్వం అక్వైర్ చేసి అక్కడ ఉన్న టెనెంట్స్‌కి కేవలం 11లక్షల రూపాయలు ఇచ్చి అక్వైర్‌చేసి ఎకరం రెండు మూడు కోట్ల రూపాయల విలువ చేసే భూములను తీసుకోవడం జరిగింది, అవి మీ జిల్లాలోనే ఉన్నందున మీ దృష్టికి కూడా వచ్చి ఉంటుంది. 2021లో గత ప్రభుత్వం ఈ భూములు దేవాదాయ భూములైనప్పటికీ ఆలోచన చేయకుండా అప్రూవ్ చేసి ఆ భూములకు 11 లక్షల రూపాయలు టెనెంట్స్‌కు అప్పజెప్పి అక్వైర్ చేసి 20 లక్షల రూపాయలకు నామినల్ చేసి ఒక్కొక్క కంపెనీకి వందల ఎకరాలు దారాదత్తం చేశారు. పెద్దఎత్తున స్కాం జరిగినట్లు ఆరోపణలు ఉన్నప్పటికీ పెద్దఎత్తున వందల కోట్ల రూపాయల ముడుపులు తీసుకొని 20 లక్షల వరకు భూములను ఇచ్చి ఎండోమెంట్ భూములను ఏ రకంగా ఇచ్చారో, ఎండోమెంట్ భూములను ఎలా అక్వైర్ చేశారనేది ఆలోచించాలి. అదే వక్ఫ్ బోర్డ్ భూములను అక్వైర్ చేసే ధైర్యం వారికి లేదు. కానీ అప్పనంగా వందల కోట్ల విలువ చేసే ఎండోమెంట్ భూములను భూసేకరణ పేరుతో ఇండస్ట్రీస్‌కు దారాత్తం చేయడమనేది చాలా బాధాకరం. గత TSIIC చేసినా అదే భూములను ఈరోజు TGIIC కూడా దాంట్లో మిగిలిన భూములను కంపెనీస్‌కు ఇవ్వడం చాలా బాధాకరం. ఈ భూములు తిరిగి దేవాదాయ శాఖకు అప్పజెప్పాలని డిమాండు చేస్తున్నాను. అది ఒక్కటే కాదు, 1,022ఎకరాల భూమి రంగారెడ్డి జిల్లా TGIIC ఇది యాచారం మండలం టెనెంట్స్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. డబ్బులు ఇవ్వకుండానే భూములను అక్వైర్ చేసి అదే నామినల్ ప్రైస్‌కి పెద్ద ఎత్తున ఇండస్ట్రీస్‌కు, కార్పోరేషన్ కంపెనీలకు ఇచ్చి ముడుపులు తీసుకోవడానికి ఈ దేవాదాయ భూములను ఉపయోగించుకున్నారు. కోర్టు కూడా మీరు ఏ చట్టం ప్రకారం చేశారని అడిగినప్పటికీ వారు పట్టించుకోకుండా ఈ రకంగా దేవాదాయ శాఖ భూములను ప్రభుత్వం భూసేకరణ చేసి కంపెనీలకు ఇవ్వడం చాలా బాధాకరం. అక్కడి స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లినా వారు దీని మీద ఎలాంటి చర్య తీసుకోలేదు. గౌరవ మంత్రి శ్రీధర్ బాబు గారు ఇదే సభలో ఉన్నారు కాబట్టి ఏరకంగా నిర్ణయం తీసుకుంటారు, దేవాదాయ భూములను రిటర్న్ చేసి దేవాదాయ శాఖకు అప్పజెప్పుతారా వీరు కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం బాటలో నడిచి భూములను అక్వైర్ చేసి ఇండస్ట్రీస్‌కు, కార్పోరేట్ కంపెనీలకు ఇస్తారా అనేది తెలియజేయాల్సిన అవసరం ఉన్నది.

7.00 రా. అధ్యక్షా, ఎందుకంటే అదే భూమి నుండి మొన్ననే ఒక కంపెనీకి 40 ఎకరాల భూమిని ఇచ్చినట్లుగా నాదగ్గర ఆధారాలు ఉన్నాయి. వీళ్లు ఈ భూముల ద్వారా కేవలం వ్యాపారం చేస్తున్నారు. టి.జి.ఐ.ఐ.సి. ఒక వ్యాపార సంస్థగా మారింది. కానీ, నిజంగా కూడా industrial promotionకి ఇది పనికి రావడం లేదు. వీరు వంచిన ఈ భూమిలో ఒక్క ఎకరంలో కూడా ఇంకా పని మొదలు కాలేదు. ఎలాంటి సంస్థలు ప్రారంభించ కుండానే వారి దగ్గర వందల ఎకరాలు పెట్టుకోవడం అనేది చాలా బాధాకరం.

అలాగే, లక్షలాదిమంది ఎదురు చూస్తున్నటువంటి కొత్త పింఛన్లు ఎప్పుడు ఇస్తారో తెలియజేయాల్సినటువంటి అవసరం ఉంది. కొత్త పింఛన్ల కొరకు రాష్ట్రప్రజలంతా ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో ప్రకారం రూ.2,400/- చేస్తామన్న కొత్త పింఛను గురించి ప్రజలంతా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా ఒంటరి మహిళలు, వృద్ధులు, వితంతువులు, చేనేత కార్మికులు, గౌడలు, బీడీ కార్మికులు, హెఐవి, బోధకాల బాధితులు, డయాలసిస్ రోగులు అందరు కూడా కొత్త పింఛన్లు ఎప్పుడు వస్తాయో అని ఎదురు చూస్తున్నారు. దీనిమీద మంత్రిగారు కూడా సభకు ఒక క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను.

Rural drinking water విషయంలో కూడా చాలా క్రిటికల్ గ్యాప్స్ ఉన్నాయి. వేసవి కాలం వస్తుందీ, ఆదీలాబాద్ లాంటి జిల్లాల్లో డ్రౌట్ ఎక్కువగా ఉన్నది. ఎందుకంటే, మిషన్ భగీరథ నీళ్లు ఎలాగూ త్రాగడం లేదు. అవి కూడా ముందులాగా సరఫరా కావడం లేదు. Alternative measures ఏమి తీసుకుంటారో, మంచినీళ్ల సమస్యను ఏవిధంగా పరిష్కరిస్తారో తెలియజేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. State Finance Commission నుండి గ్రామాలకు నిధులు రావడం లేదు. ఒక్క నియోజకవర్గమే కాదు, రాష్ట్రంలో ఉన్నటువంటి 119 నియోజకవర్గాల్లో ఇదే

పరిస్థితి కనబడుతోంది. 15 నెలల్లో ఎప్పుడూ ఎస్ఎఫ్సి నుండి నిధులు ఇచ్చినటువంటి పరిస్థితి లేదు. గ్రామాల్లో కొత్త సర్పంచ్లు, ఎంపిటిసీలు, జెడ్పిటిసిలు లేక అక్కడున్నటువంటి స్పెషల్ ఆఫీసర్స్తో ఈరోజు ఈరాష్ట్రంలో గ్రామ పంచాయతీలు నడుస్తుంటే, ఇది ఏరకంగా ప్రజాస్వామ్య స్ఫూర్తో తెలియజేయాల్సిన అవసరం ఉంది. గ్రామ పంచాయతీల బిల్లుల కొరకు మాజీ సర్పంచ్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేల తిరుగుతున్నారు. సర్పంచ్లకు ఆత్మహత్య చేసుకునేటువంటి పరిస్థితి ఉందంటే, పరిస్థితులు ఏరకంగా ఉన్నాయో ఒకసారి గమనించాలని కోరుతున్నాను. వాళ్లు ఏదో అభివృద్ధి చేయాలనే ఆశతోని చేసినటువంటి పనులకు బిల్లులు రాకా, బిల్లుల కోసం ఎదురుచూస్తా ఉంటే, ప్రభుత్వం కనీసం వారిమీద కనికరం చూపించకపోవడం చాలా బాధాకరం. మాజీ సర్పంచ్ల బిల్లులు ఎప్పటిలోగా క్లియర్ చేస్తారో తెలియజేయాలి. కేవలం పర్సంటేజీలకే బిల్లులు ఇస్తారా? పెండింగ్ ఉన్నటువంటి వారి బిల్లులు ఎప్పటిలోగా క్లియర్ చేస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

మెయింటనెన్స్కి కూడా చాలా ఇబ్బందిగా ఉంది. గ్రామ సర్పంచ్లు లేకపోవడంతో అక్కడున్నటువంటి స్పెషల్ ఆఫీసర్లు వారి జేబుల్లోంచి డబ్బులు ఖర్చు పెడుతున్నటువంటి పరిస్థితులున్నాయి. ప్రతి పంచాయతి సెక్రటరీ కనీసం 30 నుండి 50వేలు అప్పుగా తీసుకువచ్చి ఖర్చు పెట్టుకొని చిన్న, చిన్న పనులు చేపిస్తున్నారు. కనీసం చిన్న, చిన్న గ్యాప్స్ని కూడా fulfil చేయకుండా గ్రామ పంచాయతీలను ఏ రకంగా నడిపిస్తారో అర్థం కావడం లేదు. గతంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో స్థానిక సంస్థలకు నిధులు పూర్తిస్థాయిలో ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ, అమలు చేయడం లేదు. గ్రామ పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత గానీ, కనీస వేతనం అందజేస్తామని చెప్పారు. కానీ, వారికి ఇవ్వాల్సిన వేతనాలు నెలల తరబడి ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారు. గ్రామాల్లో పనిచేసే మల్టీపర్పస్ వర్కర్లకు గత రెండు మాసాల నుండి జీతాలు ఇవ్వడం లేదు. వారంతా అట్టడుగు వర్గాలకు చెందినటువంటి వారు. జీతాలు లేక వారు ఏరకంగా బ్రతుకుతారు. వారిని కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరం. వార్డు మెంబర్స్కి రూ.1,500/- గౌరవ వేతనం ఇస్తామని, అదేవిధంగా సర్పంచ్లకు కూడా ఇస్తామని చెప్పడం జరిగింది. అవేవి ఇవ్వకుండా వాటిని పెండింగ్ పెట్టడం జరిగింది.

తెలంగాణలోని ప్రజలు 25శాతం మంది హైదరాబాద్లోనే ఉంటారు. హైదరాబాద్ను ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో హైడ్రా, మూసీ ముస్తాబు. హైడ్రా గానీ, మూసీ ముస్తాబు గురించి గానీ, అనేకసార్లు సభలో మేము మాట్లాడటం జరిగింది. అందులో ఇప్పుడున్న పరిస్థితి గమనిస్తే, కేవలం వందల నిర్మాణాలు కూల్చడం తప్ప, హైడ్రాకు మరో పనే లేనట్లుగా, కావాలని చెప్పి అట్టడుగు వర్గాలు, బలహీన వర్గాల ఇండ్లను కూల్చడమే జరుగుతుంది. ఎందుకంటే, హైకోర్టు కూడా ఎన్నోసార్లు హైడ్రాకు మొట్టికాయలు వేసినా కూడా హైడ్రా అధికారులకు పట్టింపు లేనట్లుగా కనబడుతోంది.

ఇక్కడున్నటువంటి కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ గారు కూడా మాట్లాడింది మనం చూశాం. అనిరుధ్ గారు కూడా చాలా క్లియర్గా చెప్పారు. హైడ్రాకు కాంప్లెంట్ ఇస్తే కనీసం నాకు రిసీట్ కూడా ఇవ్వడం లేదు. అకనాలేడ్జ్మెంట్ ఇవ్వకపోవడంతోటి నా పరిస్థితే ఇట్లా ఉంటే, సామాన్యుడి పరిస్థితి ఎట్లా ఉంటుందో ఆలోచించాలని వారు మట్లాడటం జరిగింది. అది గమనిస్తే రాష్ట్ర పరిస్థితి ఎలా ఉందో మన కళ్లకు కనపడుతున్నట్లుగా ఉంది. ఖాజాగూడలోని కొత్తకుంటలో వంశీరామ్ మ్యాన్హాటన్ ప్రాజెక్ట్ నిర్మాణం చేస్తున్నటువంటి అంశాలు అనిరుధ్ గారు మాట్లాడినటువంటివి నేను గుర్తు చేస్తున్నాను. ఈ రకంగా ఒక ఎమ్మెల్యే ఇచ్చిన ఫిర్యాదుపై చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం. ఎమ్మెల్యేలు మాట్లాడినా, సభలో మాట్లాడినా దానిమీద వివరణ ఇవ్వకపోవడం చాలా బాధాకరం. హైడ్రా పేద, మధ్య తరగతి వారినే టార్గెట్ చేస్తుందా? అనే దానిమీద క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జె. అనిరుధ్ రెడ్డి :- అధ్యక్షా, ఇంతకుముందు గౌరవ సభ్యులు మాట్లాడినట్లుగా, హైడ్రా వారు

acknowledgement ఇవ్వలేదని సభ్యులు మాట్లాడిన మాట తప్పు. నేను complaint ఇచ్చాను. Khajaguda lake మొత్తం క్లియరెన్స్ జరిగింది. అక్కడ ఏదైతే వంశీరాం మ్యాన్‌హటన్ ప్రాజెక్ట్ ఉందో అక్కడినుండి క్లియరెన్స్ ఇవ్వాలి. నేను కాంప్లెంట్ పంపించాను, అక్కడినుండి నాకు రిప్లై రాలేదని అధికారులను అడుగగా, ఈరోజు రంగనాథ్ గారు నాతో మాట్లాడినారు. వెంటనే ఈరోజు యాక్షన్ తీసుకుంటామని వారు చెప్పారు. వంశీరామ్ మ్యాన్‌హటన్ ప్రాజెక్ట్ వెనకాల ఏదైతే చెరువు ఉంటుందో దానికి బౌండరీస్ ఫిక్స్ చేస్తామని కూడా వారు చెప్పడం జరిగింది.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- అధ్యక్షా, నేను చెప్పింది అదే, అనిరుధ్ గారు చెప్పింది అదే. Acknowledgement ఇవ్వలేదనే సంగతి ఇప్పుడు కూడా వారు ఒప్పుకున్నారు, నేను కూడా అదే చెప్పాను. ముఖ్యంగా నేను ఇంకా డీవియేషన్ ఏమీ చేయలేదు. అది మ్యానటన్ కానివ్వండీ, మరేదైనా కానివ్వండీ. ఏ అంశమైనా సరే ఒక అకౌంటబులిటీ గురించి మాట్లాడుతున్నాను. ఒక ఎమ్మెల్యే ఇచ్చిన కాంప్లెయింట్‌కే అకౌంటబులిటీ లేదన్న నిషయమే నేను మాట్లాడుతున్నాను. హైడ్రా పనితీరుమీద పలుమార్లు హైకోర్టు అసంతృప్తి అనే అంశం మీద నేను మాట్లాడాను. హైడ్రాకు పేద, మధ్య తరగతి వారే టార్గెటా? మొన్న మార్చి 19 నాడు ఈ రాష్ట్రంలో ప్రముఖులకు ప్రత్యేక చట్టం ఏమైనా ఉన్నదా? మియాపూర్, దుర్గంచెరువు అక్రమాల పరిస్థితి ఏమిటంటూ హైడ్రాను హైకోర్టు ప్రశ్నించిందంటే, అందరికీ ఒకేలాగా న్యాయం ఉన్నప్పుడే హైడ్రాకు సార్థకత అని హైకోర్టు చెప్పిందంటే, ప్రభుత్వ పరిస్థితి ఏరకంగా ఉందో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే హైడ్రాను రద్దు చేస్తామని హైకోర్టు చెప్పిందంటే పరిస్థితి ఏరకంగా ఉందో ఆలోచన చేయాలి. ఎందుకంత తొందర, ఏమి చేసినా చట్ట ప్రకారమే చేయాలి తప్ప, ఇష్టం వచ్చినట్లు కాదని గత నెల ఫిబ్రవరిలో హైడ్రాపై హైకోర్టు మండిపడినటువంటి సంఘటనను గుర్తు చేస్తున్నాను. సంగారెడ్డి జిల్లా, పటాన్ చెరు మండలంలో ..... పెడ్డును కూల్చివేసిన సంఘటనలను ఏకపక్ష చర్యలని హైకోర్టు గుర్తు చేసిన సంగతిని నేను తెలియజేస్తున్నాను. వీటన్నింటికి ..... చేయడానికి రిజిస్టర్ పెట్టాల్సి వస్తుందేమో అని హైకోర్టు చెప్పిన సంగతిని నేను గుర్తు చేస్తున్నాను. అక్రమ నిర్మాణాలకు అధికారుల అనుమతులు ఇచ్చి ఈరోజు ఏరకంగా కూల్చివేస్తారని, అనుమతులిచ్చిన అధికారుల మీద కేసులు పెట్టాలని హైకోర్టు చెప్పిందంటే దాని తీవ్రతను ఎలా ఉందో ఆలోచించాలని నేను గుర్తు చేస్తున్నాను.

7.10 రా. అంతేకాదు, ఈరోజు 24 జూలైకు ముందు నిర్మించిన నిర్మాణాలను కూల్చేదేలేదంటూ కమిషనర్ గారు మరి ఏరకంగా బయాస్డ్‌గా మాట్లాడుతున్నారో, దీనికి సమాధానం చెప్పాలని నేను అడుగుతున్నాను.

అంతేకాదు, ఈరోజు మూసీ ప్రాజెక్టు గురించి కూడా నేను తెలియజేస్తున్నాను. మూసీ ప్రాజెక్టు ఒక రియల్ ఎస్టేట్ వెంచర్ అని పి.పి.ఆర్.లోనే చెప్పారు కదా! అధ్యక్షా. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు కాదు, ఇదొక రియల్ ఎస్టేట్ వెంచర్ అని రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుకు ఇచ్చిన ప్రిలిమనరీ ప్రాజెక్టు రిపోర్టులో తేల్చి చెప్పిందన్న ఆరోపణలున్నాయి. ప్రభుత్వం ఇదే పి.పి.ఆర్.ను కేంద్ర ఆర్థిక శాఖకు కూడా సమర్పించింది. 55 కి.మీ. మేర ఉన్న మూసీనది పరీవాహక ప్రాంతం తొలిదశలో భాగంగా 17 కి.మీ.ల మేర ముస్తాబు పనులు చేపట్టనున్నారని చెప్తున్నారు.

మొత్తం తెలంగాణ రాష్ట్ర మంత్రులను, అధికారుల బృందాన్ని కూడా దక్షిణ కొరియాకు పర్యటనకు పంపి, అక్కడ హాన్ రివర్స్ ఫ్రంట్ ప్రాజెక్టు తరహాలో మూసీ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఇదెక్కడా కూడా వ్యానిఫెస్టోలో పెట్టలేదు. ఈరోజు కొత్తగా ఇది ముందేసుకున్నారు. అనేకమైన ఎన్నో మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాల గురించి మాట్లాడరు. వాటిని పూర్తి చేయాలనే చిత్తశుద్ధి మాత్రం రాష్ట్రప్రభుత్వానికి ఉండదు గానీ, ఈరోజు మూసీలాంటి ప్రాజెక్టులను ముందరేసుకొని లక్షకోట్లు, లక్షాయాభైవేల కోట్లు అని చెప్తున్నారు. ఒకవైపు లక్షల కోట్లు అప్పులు తీసుకొచ్చావనీ, దాదాపు 8 లక్షల కోట్లు అప్పులున్నాయని చెప్తూనే, దాదాపు సంవత్సరానికి 80 వేల కోట్లు వడ్డీనే కడుతున్నామని చెప్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం, ఏరకంగా దీనికి డబ్బులు సమకూరుస్తుంది? దీనికి పూర్తిస్థాయిలో డీపీఆర్ ఎక్కడ పూర్తయింది? ఆ డీపీఆర్‌ను

ఎందుకు సభకు సమర్పిస్తలేరు? ఏరకంగా మరి లక్షాయాభైవేల కోట్లు ఖర్చుచేస్తారన్న ప్రణాళిక గురించి మాత్రం వీళ్ళు చెప్పరు.

కేవలం వాళ్ళు గతంలో చేసినటువంటి కాళేశ్వరం లాంటి ఏటీఎంలను మేము కూడా చేసుకోవాలి. మా ఆస్థాన గుత్తేదారులకు కూడా మేము జేబులు నింపడానికో, తద్వారా మేము కూడా ఒక ఏటీఎంను తయారు చేసుకోవాలనో ఆలోచన తప్ప, నిజంగా మూసీ ప్రక్షాళన విషయంలో మీకున్న చిత్తశుద్ధి ఏంటి? మూసీ ప్రక్షాళన విషయంలో లక్షాయాభైవేల కోట్లు మరి దేనికోసం ఖర్చు అవుతుంది? డీపీఆర్ ఎప్పుడు తయారవుతుంది? డీపీఆర్ లేకుండా ఏరకంగా దీనిని ముందుకు తీసుకెళ్తారని నేను అడుగుతున్నాను. అంతేకాదు అధ్యక్షా, ఈరోజు నేను ఒక్కటే అడుగుతున్నాను...

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, భారతీయ జనతా పార్టీ జీహెచ్ఎంసీ మ్యానిఫెస్టోలో కూడా మూసీ గురించి పెట్టారు. వారు, భారతీయ జనతా పార్టీగా మూసీ ప్రాజెక్టుకి వ్యతిరేకమా? మద్దతా? చెప్పమనండి. మూసీకి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు ఈసా-మూసీ... ఎక్కడినుంచైతే మనకు నీళ్ళు ప్రారంభమైతదో..., బాపూ ఘాట్ దగ్గర ఒక గాంధీ స్మృతిని కట్టి, దేశంలోనే అత్యంత పెద్దదైన గాంధీ గారి విగ్రహం పెట్టుకొని బాపూజీ ఘాట్‌గా అభివృద్ధి చేసుకోవాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. మీరేమో సబర్మతి దగ్గర అంతపెద్ద ఆశ్రమం డెవలప్ చేసుకోవచ్చు... ఎస్, మేము కూడా సియోల్ పోయినం, సౌత్‌కొరియాకు పోయి మేము అక్కడ చూసినాం. ప్రతినిధిబృందంగా పోయినం. తప్పకుండా, ఒక నగరంలో రెండు ప్రాంతాలను కలుపుకుంటూ, మధ్యలోనుండి నదులుపోయే సందర్భంలో, దానిని అభివృద్ధి చేసుకున్నట్లైతే, ఒక ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్‌కు ఒక స్కోప్ పెరుగుతుంది. హైదరాబాద్ యొక్క బ్రాండ్ ఇమేజ్ పెరిగి, అనేక రకాలుగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని ఆలోచించాము తప్ప..., ఆలూ లేదూ చూలూ లేదు, కొడుకు పేరు సోమలింగం అన్నట్లుగా ఊరికనే అక్కడేదో పైసలు ఖర్చయిపోయినయి? ఏదో దర్బుద్ధి ఉంది? అని ఆలోచన చేసి ఈవిధంగా ప్రభుత్వాన్ని బద్నాం చేయడం తప్పు.

మీ మ్యానిఫెస్టోలో ఉన్న అంశమైన మూసీకి ఈరోజు వుద్దతుగా మాట్లాడతారనుకున్నాం. మూసీకి అవసరమైనటువంటి నిధులు కేంద్రం నుంచి తీసుకురావడానికి అనేక సందర్భాలలో ఈ హైదరాబాద్ నగరానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్‌రెడ్డి గారిని అడుగుతున్నాం. మూసీకిసంబంధించి నిధులిస్తారా? ఇవ్వరా? మూసీ అభివృద్ధి అనేది తెలంగాణ అంతర్భాగం. మీరు అనేక రాష్ట్రాలలో అటువంటి వాటియొక్క అభివృద్ధికి పైసలిస్తున్న సందర్భంలో..., గాంధీ గారిని వ్యతిరేకించే మీరు ఆ గాంధీ స్మృతికి సంబంధించిన నిర్మాణానికి సహకరిస్తారా? సహకరించరా? తెలంగాణ ప్రజలకు చెప్పాల్సిన అవసరముంది. మీ మ్యానిఫెస్టోలో పెట్టిన అంశంపైన మీరు రియాక్ట్ కావాలి.

పోయిన టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా మా కాంగ్రెస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిగారిని ఛైర్మన్‌గా వేసింది. దానికి సంబంధించి ఆరోజు వాళ్ళు కూడా ఖాళీ చేయాలని అన్నారు. మేము ఎక్కడా కూడా పునరావాసం కల్పించకుండా చర్యలు తీసుకోవడం లేదు. ప్రజలను కన్విన్స్ చేసి, వారికి అన్నిరకాలుగా సహకారం అందించి, ప్రతీ చర్యనూ ఎక్కడా కూడా ఇబ్బంది లేకుండా చేస్తున్నాం. కానీ, వీళ్ళంతా కూడా దానిమీదొక దుష్ప్రచారం చేసి, అభివృద్ధికి విఘాతం...., అధ్యక్షా, మ్యానిఫెస్టోలో లేకపోతే తప్పా? హైదరాబాద్‌కు సంబంధించిన ఇష్యూలలో మీ మ్యానిఫెస్టోలో మీరు పెట్టుకున్నారు కదా! మీ మ్యానిఫెస్టోలో మీరు పెట్టుకున్నారు కాబట్టి, కేంద్రం కూడా సహకరించవచ్చని మేము చేస్తుండవచ్చు. హైదరాబాద్‌కున్న పేరు, హైదరాబాద్‌కు సంబంధించినటువంటి ఒక ఇంప్రూమెంట్ చేసే ఆలోచనలో భాగంగా పట్టణ అభివృద్ధికి సంబంధించిన డిస్కషన్ వచ్చినప్పుడు, ఇదొక డిస్కషన్ వచ్చింది, దాన్ని వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారు ఆల్‌రెడీ గత ప్రభుత్వాలు తీసుకున్నటువంటి నిర్ణయం మీద ముందుకుపోతున్నటువంటి సందర్భం కాబట్టి, దయచేసి, గౌరవ సభ్యులు దానికి సంబంధించినటువంటి మాటలు..., అనవసరంగా..., ఏమీ లేకుండానే ప్రభుత్వం మీద బట్టకాల్చి మీద పడవేసే విధంగా జరగవద్దని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- సార్, నేను మంత్రిగారిని ఒక్కటే అడిగాను. మరి, వారు ఎందుకు ఇంటర్వీన్ అయినారో నాకు అర్థంకావడం లేదు. నేనేమి చెప్పాను? ఒకసారి ఒక ప్రోగ్రామ్‌ను టేకప్ చేస్తున్నప్పుడు దానికి కావలసిన డీపీఆర్ పూర్తికావాలి, ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలి. సుప్రీమ్ కోర్టు నిబంధనల ప్రకారం, నిర్మాణాలను తొలగించేందుకు, గతంలో పలు సందర్భాలలో సుప్రీమ్ కోర్టు జారీ చేసిన మార్గదర్శకాలున్నాయి. వాటిని ఖచ్చితంగా అమలు చేయాలి. మీరు ఈరోజు దాదాపు 16 వేల ఇళ్ళను కూలగొట్టడానికి రెడ్ మార్కింగ్ చేశారు. ఈ 16 వేలమంది ఇండ్లను కూలగొట్టి, ఈ 16 వేలమందికి మీరు ఆల్టర్నేటివ్‌గా ఏమి కాంపెన్‌జేషన్‌గా ఇవ్వబోతున్నారు? ఏరకంగా వారికి రీహ్యాబిలిటేషన్ ఇవ్వబోతున్నారు? ఆర్ అండ్ ఆర్ పథకమేమైనా ఇస్తారా? ఇలాంటివి మీరు ఆలోచన చేయకుండా రాత్రికి రాత్రి మీరు బుల్డోజ్ చేసేసి..., ఈరోజు రాత్రికి డిసైడ్ చేసుకొని, రాత్రికి రాత్రే ఇండ్లను కూలగొట్టే కార్యక్రమం కాదు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం. వారు కట్టుకున్న ఇండ్లు కూడా పర్మిషన్‌లతోనే కట్టుకున్నారు. పర్మిషన్‌లతోనే కట్టుకున్న ఇళ్ళను మీరు ఈరోజు ఏరకంగా కూలగొడుతున్నారు? ఈ 16 వేలమంది పేద, బడుగు, బలహీనవర్గాలకు చెందినవారు. వారు కట్టుకున్న ఇండ్లను ఈరోజు కూలగొట్టేస్తే..., ఎందుకంటే, భట్టివిక్రమార్క గారు ఏమి చెప్పారు? అక్కడనే మేము కొత్త ఇండ్లు కట్టిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి గారు ఏమి చెప్పారు? లేదు లేదు, అక్కడ మేము ఎట్టి పరిస్థితుల్లోనూ కట్టడానికి వీల్లేదంటూ కాంట్రాడిక్టరీ స్టేట్‌మెంట్స్ ఇచ్చారు.

ఎందుకంటే, గతంలో ఈ అంశం వచ్చినప్పుడు భట్టివిక్రమార్క గారు విదేశాలలో ఉన్నారు. వచ్చుడుకొచ్చుడే, వారు దానిమీద పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తూ చెప్పారు, ఎట్టి పరిస్థితుల్లోనూ మేము అట్లా చేయము, ఇండ్లు అక్కడే కట్టిస్తామని చెప్పారు. ఇంత కాంట్రాడిక్టరీ స్టేట్‌మెంట్స్ ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గార్ల మధ్యలో ఉన్నాయి. నేను ఒక్కటే అడుగుతున్నాను. మీరు ఏదైనా ప్రణాళిక చేసేముందు, అక్కడ డీపీఆర్ అవసరముంటుంది. రీహ్యాబిలిటేషన్‌కు మీరు ఏమి చేయాలి? అక్కడనుండి వెళ్ళగొట్టేటువంటి 16 వేల ఇండ్లకు చెందిన పేద, బడుగు, బలహీనవర్గాలకు చెందిన ఇండ్లను మీరు కూలగొడితే, వాళ్ళు రాత్రికి రాత్రిపోయి ఎక్కడుంటారు? వాళ్ళను ఎక్కడికో తీసుకుపోయేసి...., పోనీ, మీరు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామంటున్నారు కదా! ఆ ఇందిరమ్మ ఇండ్లు కూడా ఎక్కడిస్తారు? ఎప్పుడిస్తారు? ఏరకంగా ఇస్తారు? ముందు వాళ్ళను కన్వీన్స్ చేయండి. వాళ్ళను కన్వీన్స్ చేసిన తరువాత, ఒక డీపీఆర్‌ని క్రియేట్ చేయండి. ఏరకంగా ఎక్కడి నుంచి నిధులను తీసుకొస్తారో చెప్పండి. ఈరోజు ఎట్లున్నదంటే, గూట్లో రూపాయి ఉంది నేను వంద రూపాయల్లో నేను వడిగెలు చేపిస్తానన్నట్లుగా ... ఈరోజు మనదగ్గర డబ్బులైతే లేవు. కానీ, లక్షాయాభైవేల కోట్ల రూపాయల కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. దానికన్నా ముందే ఇండ్లు కూలగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇండ్లు కూలగొట్టే ముందు ప్రణాళిక అయితే ఏర్పాటు చేసుకోవాలి కదా! అధ్యక్షా. ఎలాంటి ఆలోచనా లేకుండా ఈరోజు మీరు ముందుకు వెళ్తున్నారు. సుప్రీమ్ కోర్టు గానీ, హైకోర్టు గానీ.... అనేకసార్లు హైకోర్టు ఇచ్చిన తీర్పులను నేను కోట్ చేస్తున్నాను అధ్యక్షా. ఇన్నిసార్లు హైకోర్టు ఇంటర్వెన్షన్ అయినప్పటికీ కూడా మీ ఆలోచనా విధానంలో ఎందుకు మార్పు రావడం లేదనే నేను అడుగుతున్నాను.

అంతేకాదు, సీఎం రేవంత్‌రెడ్డిగారు నవంబరులో...., మూసీ పునరుజ్జీవనం కార్యక్రమం అడ్డుకుంటే కుక్కచావు అనీ..., అడ్డువచ్చిన వారిని...బుల్డోజర్‌తో ఎక్కించి మూసీ ప్రక్షాళన చేపడతామని మాట్లాడారు. వారు ముఖ్యమంత్రిగారు అధ్యక్షా. వారొక ముఖ్యమంత్రిగా మాట్లాడేటప్పుడు..., ఎవరైనా ఎందుకు అడ్డుపడతారు? ప్రజాస్వామ్యంలో... వారి ఇల్లు కూలిపోతున్నదనంటే ఆయనకి బాధ ఉంటుంది కాబట్టి, ఆయన రోడ్డు మీదకు వస్తాడు. వచ్చినప్పుడు, అటువంటి వాళ్ళను కన్వీన్స్ చేసుకోవడము, వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వడము, వాళ్ళకి ఆల్టర్నేటివ్ మెజర్స్ తీసుకోవడము, ఇలాంటి కార్యక్రమాలుచేస్తూ వారి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తారు గానీ, నేను బల్డోజర్ తీస్తాను... అంటే, మీ డబ్బులతోటి బుల్డోజర్ తీసుకొచ్చి మనుషుల మీద ఎక్కిస్తామంటూ ఒక ముఖ్యమంత్రిగారు మాట్లాడడమనేది బాధాకరం. వారన్నమాట నేను చెప్తున్నాను.

అంతేకాకుండా, మూసీ ముస్తాబుకి మొన్న బడ్జెట్‌లో 15 వందల కోట్ల రూపాయలను పెట్టారు కదా! లక్షాయాభైవేల కోట్లు అవసరమైన చోట 15 వందల కోట్లను కేటాయించి, దానిని ముందు మీరు రీహ్యాబిలిటేషన్ కొరకు ఖర్చు పెడతారా? లేదా, మరి ఈ 15 వందల కోట్ల రూపాయలను ముందు దేనికోసం ఖర్చు పెడతారో మీరు ఆలోచన చేయాలి. ఈ 15 వందల కోట్ల రూపాయలతో ముందు మీరు టెండర్లను పిలిచి, కాంట్రాక్టర్లకు ముందు పనులను ఇచ్చేయడం కాదు, ముందు అక్కడ నివాసముంటున్నటువంటి వారిని అక్కడి నుండి ఏరకంగా వేకేట్ చేయిస్తారు, వారికోసం ఏరకమైనటువంటి కార్యక్రమాన్ని టేకప్ చేస్తారని మాత్రమే నేను అడుగుతున్నాను.

ఎందుకంటే, ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గార్లు అనేక సందర్భాలలో, ఒకటికాదు రెండు కాదు అనేకమైనటువంటి కాంట్రాడిక్టరీ స్టేట్‌మెంట్లు నేను చూపిస్తాను. భట్టి విక్రమార్క గారు ప్రెస్‌మీట్‌లో చెప్పిన వివాదాస్పదమైనటువంటి అంశాలు గతంలో సీఎం రేవంత్‌రెడ్డిగారు చెప్పిన దానికి విరుద్ధంగా ఉన్నటువంటి నాలుగైదు అంశాలే చెప్తాను.

జూలై 20న గోపన్‌పల్లి ఫ్లై-ఓవర్ ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిగారు మాట్లాడుతూ, లక్షాయాభైవేల కోట్లతో మూసీ సుందరీకరణ చేపడుతున్నాం. లండన్‌లోని థేమ్స్ నది మాదిరిగా దాన్ని ప్రక్షాళన చేస్తామని వారన్నారు. భట్టి విక్రమార్క గారు ఏమన్నారు? మూసీ సుందరీకరణకు అసలు డీపీఆర్ సిద్ధం కాకుండా, అంచనాలు వేయకుండా... లక్షాయాభైవేల కోట్లా అంటూ ప్రతిపక్షాలు అనుసుర రాద్ధాంతం చేస్తున్నాయి. అసలు మూసీ సుందరీకరణ బడ్జెట్ లక్షాయాభైవేల కోట్లు అని ఎవరు చెప్పారు? అని వారంటున్నారు. రేవంత్‌రెడ్డిగారు ఏమంటున్నారు? హైడ్రా కూల్చివేతలు కొనసాగుతాయి అంటున్నారు. భట్టి విక్రమార్క గారు ఏమంటున్నారు? బఫర్ జోన్‌లోని ఇండ్ల జోలికి మేము వెళ్ళడం లేదు, ఎఫ్.టి.ఎల్. పరిధిలో ఉన్న వాటిపైనే మేము దృష్టి పెట్టాం అంటున్నారు. రేవంత్‌రెడ్డిగారు మూసీ నిర్వాసితులను తరలించి వేరే చోట డబుల్ బెడ్‌రూమ్‌లు ఇస్తామని చెప్తే, భట్టి విక్రమార్కగారు ఏమంటున్నారు? మూసీ నిర్వాసితులకు అక్కడే స్వంత ఇండ్లు కట్టించే ఆలోచన చేస్తున్నాం అంటున్నారు. రేవంత్‌రెడ్డిగారు ఏమంటున్నారు? మూసీ నిర్వాసితులపై ఇప్పటికే సర్వే చేశాం, వారిని తరలిస్తామని వారంటే, భట్టి విక్రమార్క గారు ఏమంటున్నారు? మూసీ నిర్వాసితులకు సంబంధించి ఇంకా సర్వే చేస్తున్నాం. ఇప్పుడు ఎవ్వరినీ తరలించడం లేదంటున్నారు. అంటే, ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గార్ల మధ్యలో ఉన్నటువంటి కాంట్రాడిక్టరీ స్టేట్‌మెంట్ల గురించే నేను మాట్లాడుతున్నాను అధ్యక్షా.

7.20 రా. ఈరోజు ప్రాజెక్టులను ఎవరైనా స్వాగతిస్తారు. నేనొకటేమడుగుతున్నానంటే, దానికి కావలసిన బడ్జెట్ అలొకేషన్ ఏ రకంగా చేస్తారు? ఎక్కడి నుంచి డబ్బులు వస్తాయి? దానికోసం డిపిఆర్ ఏముంది? Rehabilitations ఏ రకంగా వారిని తరలించి, 16 వేల మందిని ఏ రకంగా ఆ కుటుంబాలను క్విన్స్ చేస్తారు? ఇమేమి ఆలోచనలు లేకుండా డైరెక్ట్ బడ్జెట్ అలొకేషన్ చేసి మేము టెండర్స్ కోట్ చేస్తామనే పద్ధతి మాత్రం బాగులేదని చెబుతున్నాను, అంతకు మించి ఇంకొకటి కాదు. ఎందుకంటే, అనేకమైన సందర్భాలు.. Hyderabad Vision-2030 పేరుతో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో నగరాభివృద్ధికి సంబంధించి చాలా హామీలిచ్చారు కదా. ఆ హామీలలో మూసికి సంబంధించి ఎక్కడా కూడా ప్రస్తావన లేకుండానే ఈరోజు సడన్‌గా మూసీ నదిని ముందు వేసుకున్నారు. అనేకమైన హామీలిచ్చారు కదా, దానిలో ఏ ఒక్క హామీ గురించి ఆలోచన చేయకుండా, ఏ ఒక్క హామీని పూర్తి చేస్తామనే ఆలోచన చేయకుండా కేవలం కొత్తగా ఇలాంటి సబ్జెక్ట్స్ ఎందుకు టేకప్ చేస్తున్నారు, మరి రాష్ట్రాన్ని ఏ దిశగా నడిపించాలని అనుకుంటున్నారని మాత్రమే నేను అడుగుతా ఉన్నాను.

సీయం కొత్తగా వచ్చిన రోజుల్లోనే ఈ రాష్ట్రంలో లంకెబిందెలున్నాయకున్నానని అన్నారు, మరి లంకె బిందెలు వెతుకుతూనే ఉన్నారు, పాపం ఇంక లంకెబిందెలు దొరకడం లేనట్లుంది అధ్యక్షా. నేనొకటే అడుగుతున్నా, లంకెబిందెలన్న సీయంగారు మొన్ననేమో ఇది సిక్స్ ప్యాక్ కాదు, క్యాన్సర్ వ్యవస్థ ఉన్నదని వారే చెబుతున్నారు. ఇంత contradictory statementsతో ఒకవైపు ప్రజలేకాదు మేము కూడా confuse

అవుతా ఉన్నాం. వాస్తవంగా ఏమి ఉన్నాయో మాకు కూడా అర్థం అవడం లేదు.

నేను ఒకటే అడుగుతా ఉన్నా ఈరోజు మీ borrowings ఎన్నో మాకు తెలియదు. Off borrowings ఎంతున్నాయో మాకు తెలియదు. నిజంగా ఈ రాష్ట్రంలో ఎంత అప్పు ఉన్నదనేది, budget borrowings ఎంత ఉన్నది, off budget borrowings ఎంత ఉన్నాయి, ఏ సంస్థ దగ్గర ఎంత వడ్డీకి తీసుకువచ్చారు,ఎన్ని అప్పులు, ఎంత వడ్డీకి తీసుకువచ్చారనేది ఇప్పటి వరకు టేబుల్ చేయలేదు. కాబట్టి ఈ ఆర్థిక వ్యవస్థ ఏమిటో, ఈ ఆర్థిక వ్యవస్థ ఎలా నడుస్తా ఉన్నదో అర్థం కాని పరిస్థితిలో ఈరోజు మేము సభ్యులమే ఉన్నామంటే రాష్ట్ర ప్రజలు ఖచ్చితంగా confusionలో ఉంటారు.

ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి మీరు ఏ రకమైన ప్రణాళికను చేసుకున్నారు. మరి రేపు కనీసం ఈ 5 సంవత్సరాలకో, రాబోయే మూడు సంవత్సరాలకు ప్లానింగ్ ఏమున్నది, ఏ రకంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తారనే అంశాన్ని మాత్రమే నేను అడుగుతా ఉన్నాను. ఈరోజు ఇంత confusionతోటి ముఖ్యమంత్రి ఉంటే, మరి మంత్రుల, సభ్యులు, ప్రజలకు confusion ఎక్కువే ఉంటుంది. ఈ రకమైన contradictory statement దేనికోసం ఇస్తున్నారని మాత్రమే నేను అడుగుతా ఉన్నాను...ఎందుకంటే...

శ్రీ జూపల్లి కృష్ణా రావు:- గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం confusionలో ఉంది, మూసీ గురించి, ఏ విధంగా ఈ ఆర్థిక పరిస్థితి నుండి బయటపడ్తారని మాట్లాడారు. Confusion ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి ఏమీ లేదు, పూర్తిగా స్పష్టంగా ఉంది. ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితి నుంచి ఏవైతే అప్పులు, వడ్డీలు, ఇన్‌స్టాల్‌మెంట్లు స్పష్టంగా గౌరవ ఫైనాన్స్ మినిస్టర్‌గారు పూస గుచ్చినట్లుగా అంకెలతోసహా ఎంత అప్పుంది, ఎంత వడ్డీలు, ఎంత అసలు అటు కౌన్సిల్‌లో ఇటు శాసన సభలో స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ పరిస్థితిని అధిగమించడం కోసమే ఏ ప్రభుత్వాలు అప్పు తెచ్చినా తదుపరి వచ్చే ప్రభుత్వం తీర్చాల్సిందే. ఈ ఆర్థిక వ్యవస్థ నుంచి బయట పడడం కోసం మరియు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసమే ఈ మూసీ నదికి సంబంధించి 30 నుండి 40 కి.మీ.ల నిడిదిలో ఉన్నటువంటి ప్రాంతంలో both left and right side లక్షలాది మంది ప్రజలు ఇబ్బందిపడ్తా ఉన్నారు. నేను కూడా అందులో ఒక బాధితున్నే. మాటలు చాలా తేలిగ్గా మాట్లాడుతారు. ఈ మూసీకి సంబంధించి రూ.1,50,000 కోట్లా, రూ.70 వేల కోట్లా అని అడిగినప్పుడు, అలాగే నిర్వాసితులను ఎక్కడ పడేస్తారు, వాళ్ళకేమీ ఇవ్వట్లేదన్నారు. స్పష్టంగా చెప్పడం జరిగింది. చట్ట ప్రకారం ఏది, ఎక్కడ ఆకుపై చేసినా, పేదవాళ్ళకు మళ్ళీ ప్రత్యేకంగా ఎక్కడైతే ఇతర ప్రాంతాలున్నాయో వారికక్కడ రీప్లేస్‌మెంట్ చేసే కార్యక్రమాలు జరుగుతా ఉంది. రెండవది, Land Acquisition Act ప్రకారం, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం ప్రకారం ఎవరు తీసుకున్నా వారికి నష్టపరిహారం చట్టప్రకారం చేయడం జరుగుతుంది.

పెట్టుబడులకు సంబంధించి రాష్ట్రం ఈనాడు ప్రభుత్వానికి సంబంధించిన భూములు ఇవ్వకుండా ఉండి ఉంటే, హైటెక్ సిటీగానీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌గానీ లక్షలాదిమందికి ఉద్యోగాలెక్కడికెళ్లి వచ్చేవి, రాష్ట్ర ఆదాయం ఏ విధంగా పెరిగేది? అదే పద్ధతిలో మూసీకి సంబంధించి అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులు తీసుకువచ్చి.. నేను కూడా ప్రపంచంలో చాలా దేశాలలో చూశాను, కొన్ని నగరాల్లో సెంటర్లనుంచి ఇటువంటి కెనాల్స్‌గానీ, నదులు కానీ పోతున్న సందర్భంలో, బ్రహ్మాండమైనా వాతావరణం, గొప్ప డెవలప్‌మెంట్, దాని ద్వారా నిర్మాణాలు, నిర్మాణ కార్మికులు రాష్ట్ర ఆదాయము, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దానితోబాటు లక్షల కోట్ల రుపాయల ఆదాయం సముపార్జించి తేవలసిన అవసరముంది. ఈ పరిస్థితి నుంచి బయటపడాలంటే ఇవన్నీ చేయాలి. దానితోబాటుగా ఫ్యూచర్ సిటీ కావచ్చు, ఇంకొకటి కావచ్చు, అందులో భాగంగానే ఇవన్నీ జరుగుతున్నాయి తప్ప మీకు confusion ఉంది, ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి ఏ మాత్రం confusion లేదు. స్పష్టతతో ఉంది, ఎన్ని ఇబ్బందులు, ఒడిదుడుకులున్నా కూడా ఇంత ఆర్థిక ఇబ్బందులలో కూడా అన్ని హామీలను అమలుచేసే కార్యక్రమం చేయడం జరుగుతా ఉంది. ఇది కళ్లారా మీరు చూస్తా ఉన్నారు.

మిస్టర్ స్పీకర్:- మహేశ్వర్ రెడ్డిగారూ...కన్‌క్లూడ్ చేయండి పీజ్..

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- చేస్తాం సార్. పాపం మంత్రిగారు ఏం మాట్లాడాలో పాలుపోక...

(అంతరాయం)

మంత్రిగారు ఏం మాట్లాడాలో పాలుపోక ఏదో కౌంటర్ ఇవ్వాలని మాట్లాడినట్లున్నది. నేనడిగిన ప్రశ్నకు వారు చెప్పిన రిప్లైకి ఎలాంటి పొంతన లేదు. వారు internationalలో ఫండింగ్ చేస్తామంటున్నారు. International funding ఎట్లా తీసుకువస్తారు? ఏ రకంగా తెస్తారో చెప్పాలి? ఒక మంత్రిగా మాట్లాడుతూ International funds ఎట్లా తీసుకువస్తారో FRBM లిమిట్ ఏంది?చట్టాలేమిటి? చదువుకున్న వారికి తెలువాలి ఈ రకంగా మంత్రిగా వారు అలా మాట్లాడడం కరెక్టు కాదు.

వారు చెప్పిన అంశాన్నే నేను చెబుతా ఉన్నాను. నిర్వాసితులు అక్కడ ప్రాంతంలో ఉన్న 16000 ఇండ్లకు ఈ ప్రభుత్వం రెడ్ మార్క్ చేసి ఇండ్లు కూలగొడతామని చెప్పారు. అదే మాదిరిగా బఫర్ జోన్‌లో ఉన్న వారి ఇండ్లు కూడా కూలగొడతామన్నారు. Contradictory statements తమరి దృష్టికి తీసుకువచ్చాను. ముఖ్యమంత్రిగారు, ఉప ముఖ్యమంత్రిగారు మాట్లాడినప్పుడు contradictory statements నేను చెప్పాను. అక్కడున్న వేలాది మందా? లక్షలాది మందా? మూసీ పరివాహక ప్రాంత కుటుంబాలని చెప్పారు. నేను ఒకటే అడుగుతున్నాను మూసీ ప్రక్షాళన చేయాలని మీరు ఆలోచన చేయడంలో ఏ రకమైన ప్రణాళిక మీరు ఏర్పాటు చేసుకున్నారని మాత్రమే మేము అడిగాం. దానికి కావలసిన నిధులు మీరు ఎలా సమకూర్చుకుంటారని అడిగాను. R & R Package క్రింద అక్కడున్న నిర్వాసితులను ఏ రకంగా dislocate చేస్తారని మాత్రం అడిగాను.. ఇవ్వన్నింటికీ సమాధానం చెప్పకుండా ఏదో దాటవేసే కార్యక్రమం చేశారు. ఏదో intervention కావాలనే అయినట్లుగా ఉన్నది.

నేను ఒకటే అడుగుతున్నాను, ఈరోజు ఈ రాష్ట్రం.. ఇంకొకటి ఉపముఖ్యమంత్రిగారు అంకెలు చెప్పారంటున్నారు, చెప్పలేదు. ఉపముఖ్యమంత్రిగారు మొత్తం budget borrowings ఎంత, half budget borrowings ఎంత, ఏ కార్పొరేషన్ ఎంత తీసుకువచ్చింది, ఏ కార్పొరేషన్ ద్వారా ఎంత వడ్డీకి తీసుకువచ్చారు, ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న పూర్తి అప్పు ఎంత? ఇవేవీ సభకు కానీ ఎవరికీ తెలియదు. ఖచ్చితంగా రేపు అప్రాప్రియేషన్ బిల్‌లో తప్పకుండా ఈ అంశాలు మాట్లాడుతాను. మీరు నాకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీమతి వాకిటి సునీతా లక్ష్మారెడ్డి(నర్సాపూర్):- Thank you Sir. ఈరోజు SCs,STs,BCs, Minorities and Women and Child Welfare కు సంబంధించిన డిమాండ్‌పైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు.

ముందుగా ఎస్సీ వర్గీకరణ బిల్లు, అదే విధంగా బీసీ రిజర్వేషన్ బిల్లు ఈ చట్ట సభలో పాస్ చేసుకున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూనే మరి దానిని కేంద్రం అప్రూవల్ కూడా తీసుకునే దానిపై దృష్టి సారించవలసిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ ఉన్నాను. నిజమైన న్యాయం విద్యలోకానీ, ఉద్యోగాలలో కానీ రాజకీయంగా వాళ్ళకి లాభం జరగాలంటే ఖచ్చితంగా అది కేంద్రంలో అప్రూవ్ చేయించుకు తీసుకురావలసిన బాధ్యత ఈ ప్రభుత్వానిది, మనందరిది అని కూడా నేనీ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ప్రజాపాలన ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బలహీన, బడుగు వర్గాలతోబాటు అందరికీ కూడా క్షామాన్ని మిగిల్చింది. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో సంక్షేమం అందరికీ పంచి, రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచడమే కాకుండా అభివృద్ధి పథంలో నడిపించడం జరిగింది. మరి ఈ బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ, ఉమెన్ యండ్ చైల్డ్ వెల్ఫేర్‌కు సంబంధించి వారు మ్యానిఫెస్టోలో కానీ declarations ద్వారా పెట్టినటువంటి హామీలేవైతే ఉన్నాయో, దానికి ప్రతిబింబంగా ఉంటుందని అందరం ఆలోచన చేయడం జరిగింది. ఇది దానికి విరుద్ధంగా ఉందని చెప్పి నిరాశాభావంతో ఉన్నామని చెప్పి తెలియజేస్తున్నాను. ఎందుకంటే, ఈ 15 నెలల కాలంలో కనీసం ఒక్క కొత్త పథకమైనా తెచ్చారా అని మనం

ప్రశ్నించుకుంటే లేదు అని సమాధానమే వస్తుందని చెప్పి నేనీ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

SC, ST Declaration ఒకసారి చూసుకుంటే, SC, ST Declarationకు సంబంధించి వారేమి చెప్పారు..వర్గీకరణ చేస్తామని చెప్పారు. ఇది మనం already పాస్ చేసుకోవడం జరిగింది. అంబేద్కర్ అభయ హస్తం గురించి, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఎస్టీలకు రూ.12 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని చెప్పడం జరిగింది. కేసీఆర్‌గారు ఎస్సీ, ఎస్టీల ఆర్థిక స్వావలంబన కోసం, వారి సమాజిక గౌరవాన్ని పెంపొందించడానికి వారు దళిత బంధు క్రింద రూ.10 లక్షలు ఇవ్వడం జరిగింది. సెకెండ్ ఫేజ్ క్రింద ఎన్నికల ముందు కొంత వరకు ఇవ్వడం జరిగింది.

(అంతరాయం)

7.30 రా. మళ్ళీ దాన్ని ఆపేయడం జరిగింది. ప్రభుత్వం ఇప్పుడు ఇస్తానన్నటువంటి రూ.12 లక్షల రూపాయలను ఇవ్వాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను. ఎందుకంటే ఈ బడ్జెట్‌లో దానికి సంబంధించినటువంటి కేటాయింపులు ఎక్కడా లేవు అని ఈ సభ ద్వారా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఎస్.సిలకు సంబంధించి 18 శాతం, ఎస్.టిలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం జరిగింది. కేసీఆర్‌గారు గతంలో 10 శాతం రిజర్వేషన్‌ని ఇవ్వడం జరిగింది. దాని ద్వారా చాలామంది ఉద్యోగ రంగాలలో కాని, ఇంజనీరింగ్, మెడికల్, పబ్లిక్ సర్వీసెస్‌లో వారికి అవకాశం రావడం జరిగిందని తెలియజేస్తున్నాను.

ఇందిరమ్మ ఇళ్ళకు సంబంధించి ఎస్.సి, ఎస్.టిలకు ఆరులక్షల రూపాయలు ఇస్తామని చెప్పడం జరిగింది. కానీ ఇంతవరకు ఒక్క ఇల్లు కూడా కట్టలేదు. ఆరులక్షల రూపాయలు ఒక్క లబ్ధిదారుడు కూడా పొందినటువంటి సందర్భం లేదు అని నేను తెలియజేస్తున్నాను.

పోడు భూమి పట్టాలు కేసీఆర్‌గారు అపరిష్కారంగా ఉన్నటువంటి భూసమస్యలను పరిష్కరిస్తూ, విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుని ఎవరైతే అటవీ భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్నారో అటువంటి గిరిజనులకందరికీ కూడా పోడు భూముల పట్టాలు ఇవ్వడం జరిగింది. మీరు కూడా ఈ ప్రభుత్వం కూడా ఇస్తామని అన్నారు. ఇంతవరకు ఇవ్వలేదు. దాన్ని ఆచరణ రూపంలోకి తీసుకురావాలని నేను కోరుతున్నాను.

ఎస్.సి కార్పోరేషన్‌కి సంబంధించి మాదిగ మాల కార్పోరేషన్లు ఫాం చేశారు. అదేవిధంగా 750 కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం ఇస్తాము అన్నారు, కానీ బడ్జెట్‌లో దానికి కేటాయింపులు లేవు అని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అధ్యక్షా. మూడు ఎస్.టి కార్పోరేషన్లు ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ఐదు వందల కోట్ల రూపాయలు ఇస్తామన్నారు. కార్పోరేషన్లు అయితే ఏర్పాటు చేశారు కానీ, వాటికి ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించలేదు. నిజమైన న్యాయం వారికి జరగాలి అంటే ఖచ్చితంగా ఈ కార్పోరేషన్లకు నిధులు కేటాయించాలి, బడ్జెట్‌లో దాన్ని పొందుపరచాలని నేను తెలియజేస్తున్నాను.

ఐటిడిఏ ఏరియాలన్నీ చాలా మారుమూల ప్రాంతాలు, అటవీ ప్రాంతాలు. దానికి సంబంధించి కొత్తగా ఐదు ఐటిడిఏలు, తొమ్మిది సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. వాటిని కూడా చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

విద్యాజ్యోతుల పథకం అధ్యక్షా. ఎస్.సి., ఎస్.టి, బి.సి, మైనారిటీలకు వారు ఏమి చెప్పడం జరిగిందంటే ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఇస్తూనే టెన్త్ పాస్ అవుతే పదివేల రూపాయలు, ఇంటర్ పాస్ అవుతే పదిహేనువేల రూపాయలు, డిగ్రీ పాస్ అవుతే ఇరవై వేల రూపాయలు, పి.జి చేస్తే లక్ష రూపాయలు, పి.హెచ్.డి, ఎం.ఫిల్ చేస్తే ఐదు లక్షల రూపాయలు ఇస్తామన్నారు అధ్యక్షా. కానీ ఇంతవరకు ఎక్కడా కూడా ఇవ్వలేదు. బడ్జెట్‌లో కూడా ఎక్కడా దీనికి నిధులు కేటాయించినట్లు కనిపించట్లేదు కాబట్టి ఖచ్చితంగా ఇవ్వాలని మీద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, ఎవరైనా అభివృద్ధి చెందాలంటే మొదటగా విద్య పైన దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. గతంలో కేసీఆర్‌గారు కూడా 134 ఉన్న రెసిడెన్షియల్ స్కూళ్ళని 268 చేయడం జరిగింది. ఎస్.టిలకు సంబంధించి 309 రెసిడెన్షియల్ స్కూల్స్‌ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కొన్ని స్కూళ్లను

జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేస్తూ, కొన్ని డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగిందని నేను తెలియజేస్తున్నాను అధ్యక్షా.

ఈరోజు మనం చూసుకున్నట్లయితే గతంలో ఈ రెసిడెన్షియల్ స్కూళ్ళకు సంబంధించి బాగా డిమాండు ఉండేది. ప్రజాప్రతినిధుల దగ్గరకు వచ్చి మాకు రికమెండ్ చేయండని అడ్మిషన్ల కొరకు లెటర్లు తీసుకుని వెళ్ళేవాళ్ళు అధ్యక్షా. కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరిగినటువంటి కొన్ని సంఘటనలు ఫుడ్ పాయిజన్ ద్వారా కానీ లేదా పాముకాటుకి కానీ లేదంటే ఇతర కారణాల వల్ల దాదాపు 83 మంది విద్యార్థులు చనిపోవడం జరిగింది అధ్యక్షా. కాబట్టి దాన్ని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులలో నమ్మకం సన్నగిల్లి రెసిడెన్షియల్ స్కూళ్ళకు పంపించడానికి విరమించుకున్నట్లు కనిపిస్తోంది. కాబట్టి రెసిడెన్షియల్ స్కూళ్లల్లో ఎంట్రన్సు పరీక్ష రాయడానికి విద్యార్థులు సరిగా రాలేదని నేను తెలియజేస్తున్నాను అధ్యక్షా.

అదేవిధంగా డైట్ ఛార్జీలు పెంచామని చెప్తున్నారు. చాలా సంతోషం. దానిపైన సూపర్‌విజన్ ఉండాలి. ఎవరైనా వెళ్ళి చూస్తే తప్ప అది కరెక్టుగా జరుగుతుందో లేదో తెలుస్తుంది. కొన్ని ప్లేసెస్‌లో ఫుడ్ పెట్టాల్సిన చోట ఒక గుడ్డు ఇచ్చేసి సరిపుచ్చుతున్నారు. దీనిపైన ఎవరైనా ఒక స్పెషల్ ఆఫీసరుని జిల్లాలలో కానీ, మండలాలలో ఉన్న రెసిడెన్షియల్ స్కూళ్లకు వేయాలని మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, *"Empowering Tribes is not just a policy. It is the justice owed for generations of neglect"* అని అన్నారు. అందుకనే గిరిజనుల ఎన్నో ఏళ్ళ కలలను సాకారం చేస్తూ 500 జనాభా ఉన్నటువంటి తండాలను కొత్త గ్రామపంచాయితీలుగా తీర్చిదిద్ది వాటి అభివృద్ధికి కేసీఆర్‌గారు కృషి చేయడం జరిగింది.

గతంలో కేసీఆర్‌గారు మేడారం, సంత్ సేవాలాల్ కానీ, నాగోబా, కొమరంభీం లాంటి పండగలను అధికారికంగా నిర్వహించడం జరిగింది. బంజారాహిల్స్‌లో బంజారా భవన్ కానీ, ఆదివాసీ భవన్ కానీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను అధ్యక్షా.

నేను కోరేది ఏమిటంటే ఈ ప్రభుత్వానికి ఎస్.సి.ఎస్.డి.ఎఫ్, ఎస్.టి.ఎస్.డి.ఎఫ్. గత సంవత్సరం నిధులను కూడా కలుపుకుని ఈ సంవత్సరం బడ్జెట్‌లో పెట్టడం జరిగిందని చెప్తున్నారు. కానీ ఈ నిధులను ఖచ్చితంగా వినియోగించాలి అధ్యక్షా. కేటాయింపులే కాకుండా ఖచ్చితంగా వాటిని వినియోగిస్తేనే ఆ ఫలితాలను వాళ్ళు అందుకోగలుగుతారని నేనీ సందర్భంగా తెలియజేస్తున్నాను. దీనిక్రింద మా నియోజకవర్గంలో చాలా తండాలు ఉన్నాయి. గతంలో కేసీఆర్‌గారు రూ.55 కోట్లను సిసి రోడ్లు వేయడం కొరకు అదేవిధంగా 158 కోట్ల రూపాయలతో కొన్ని తండాలకు రోడ్లు కూడా వేయించడం జరిగింది. అయితే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు 48 కోట్ల రూపాయలతో 24 రోడ్లను కాన్సిల్ చేయడం జరిగింది. ఈ విషయాన్ని నేను గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. ఎస్.డి.ఎఫ్ నిధులు చాలా ఉంటాయి కాబట్టి, ఇమ్మీడియేట్‌గా నా నియోజకవర్గమే కాదు అధ్యక్షా ఎక్కడైతే తండాలకు రోడ్ల సౌకర్యంలేదో ఆ తండాలన్నిటికీ రోడ్డు సౌకర్యం కల్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ, ఈ.బి.సి పిల్లలకు-ఆడపిల్లలకు పెళ్ళి చేస్తే గతంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం క్రింద రూ.1 లక్ష 116/- ఇవ్వడం జరిగింది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఈ కళ్యాణలక్ష్మి పథకానికి అదనంగా ఇంకొక తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఆ పథకం ఎక్కడా కూడా అమలు జరిగినట్లుగా అనిపించడం లేదు. ఈరోజు పొన్నం ప్రభాకర్‌గారు కౌన్సిల్‌లో సమాధానం ఇచ్చినపుడు ఈ తులం బంగారం పథకం ఇప్పుడప్పుడే లేదు అన్నట్లు చెప్పడం జరిగింది అధ్యక్షా. చాలా మంది ఎదురు చూస్తున్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువత దాదాపు ఆరు లక్షల మంది ఆడపిల్లల పెళ్ళిళ్ళు జరిగాయి. వారికి ఆరు లక్షల తులాల బంగారం ఈ ప్రభుత్వం బాకీ ఉందని తెలియజేస్తున్నాను. ఈ బడ్జెట్‌లో ఆ తులం బంగారం కేటాయింపులు ఎక్కడా పెట్టలేదు. వెంటనే బడ్జెట్‌లో కేటాయింపులు చేసి, ఎదురు చూస్తున్న ఆడపిల్లల ఆశలు నిజమయ్యేలా చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ కార్పోరేషన్ల ద్వారా లోన్లు ఇవ్వడం జరుగుతుంది. ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో ఇచ్చినట్లు నాకు ఎక్కడా కూడా కనిపించలేదు. కార్పోరేషన్లు అయితే ఏర్పాటు చేశారు కానీ వాటికి నిధులు కేటాయించలేదు కాబట్టి, నిధులు కేటాయించి లోన్లు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని నేను కోరుతున్నాను. గతంలో రిలీజ్ చేసిన వాటికి సబ్సిడీ బాకీ ఉంది. కొంత వరకు ఇచ్చారని ఇప్పుడే ఒక గౌరవ సభ్యుడు మాట్లాడుతూ చెప్పడం జరిగింది. ఇంకా మిగిలిన వాళ్ళకి కూడా ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా డిక్లరేషన్‌లో ఉన్న హామీలన్నిటినీ నెరవేర్చాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాము. గతంలో విదేశీ చదువు అంటే ఆర్థికంగా వెనుకబడిన వాళ్ళకు పెద్ద కలలాగా ఉండేది. దాన్ని నిజం చేస్తూ మన కేసీఆర్‌గారు ఓవర్‌సీస్ పథకం క్రింద 20 లక్షల రూపాయలను కేటాయించడం జరిగింది అధ్యక్షా. కేసీఆర్‌గారి హయాంలో 6600 మంది విద్యార్థులకు వెయ్యి కోట్ల రూపాయల స్కాలర్‌షిప్‌తో వారిని ఓవర్‌సీస్‌కు పంపించడం జరిగింది. అయితే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కేవలం 143 కోట్ల రూపాయలు మాత్రమే రిలీజ్ చేయడం జరిగింది అధ్యక్షా. అయితే మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ తీసుకున్న వాళ్ళు రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ కొరకు ఎదురుచూస్తున్నారు. ఆ నిధులు వెంటనే రిలీజ్ చేయాలని కోరుతున్నాను. కొత్త సెలక్షన్లు ఇంకా మొదలు కాలేదు. ఆ ప్రక్రియను కూడా మొదలు పెట్టి విద్యార్థులందరికీ న్యాయం చేయాలని కోరుతున్నాను.

ఈ ప్రభుత్వం మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఒకటవ తారీఖునే జీతాలు ఇస్తామని అంటున్నారు. చాలా సంతోషం. ఎందుకంటే మేము ఐదో తారీఖు ఇచ్చాము, మీరు ఒకటో తారీఖు అన్నారు. తేడా ఏమిటో నాకు అర్థం కాలేదు. అయితే వాటికే కాదు, ఈరోజు నేను కోరేది ఏమిటంటే గురుకులంలో పనిచేసినటువంటి అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు టీచింగ్ స్టాఫ్ కానీ, హాస్టళ్ళలో పనిచేసినటువంటి కామాటీలు, వాచ్‌మెన్లు, చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్న వారికి, అంగన్‌వాడీ టీచర్లకు కానీ, పంచాయతీ సెక్రటరీలకు కానీ, మునిసిపాలిటీ సిబ్బందికి కానీ వీరందరికీ ఏడెనిమిది నెలల నుంచి జీతాలు పెండింగులో ఉన్నాయి. వాటన్నిటినీ రిలీజ్ చేయాలని కోరుతున్నాను.

7.40 రా. అదే విధంగా మైనారిటీల కొరకు కేసీఆర్‌గారు చేసినంతగా ఎవరూ చేయలేదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే వందల్లో ఉన్నటువంటి వాళ్ల బడ్జెట్‌ని వేలల్లోకి మార్చిందని కేసీఆర్‌గారు అని నేను ఈ సందర్భంగా తెలియజేస్తా ఉన్నాను అధ్యక్షా. గంగా,జమునా తెహజీబ్‌కి ప్రతిరూపంగా ఉన్న పరిస్థితి, నేడు దానిని మంటగలిపే పరిస్థితి కనబడుతూ ఉంది. మైనారిటీలకు నిజంగా ఈ నెల పవిత్రమైనటువంటి మాసం. వాళ్లు రోజా ఉంటారు. గతంలో కేసీఆర్‌గారు వాళ్లకు ఇఫ్తార్ విందు ఇచ్చేవారు. అదే విధంగా వారికి రంజాన్ తోఫాలు ఇచ్చేవారు. రంజాన్ ఇంకా వారం రోజులే ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం నుండి ఇంకా ఎటువంటి సమాచారం లేదు. రంజాన్ తోఫా కూడా వారికి ఇంతవరకు ఇవ్వలేదు అని నేను తెలియజేస్తున్నాను. నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఒక మైనారిటీకి కేబినెట్‌లో చోటు కల్పించాలని కోరుతున్నాను. అలాగే మైనారిటీ డిక్లరేషన్‌లో ఎన్నో కార్యక్రమాలు చేస్తామని చెప్పడం జరిగింది. వాటిని కూడా వెంటనే నెరవేర్చాలని నేను కోరుతా ఉన్నాను. అలాగే ముస్లింలకు సంబంధించి స్మశాన వాటికలుగాని, అలాగే షాదీ ఖానాలు, ఈద్‌గాలు గాని, ఆషుర్‌ఖానాలుగాని పెద్ద ఎత్తున నిర్మించవలసిన అవసరం ఉంది. వాటికి నిధులు కేటాయించి, వెంటనే వాటిని నిర్మించే విధంగా చేయాలని కోరుతున్నాను. ప్రతి నియోజక వర్గంలో ఒక షాదీ ఖానా ఏర్పాటుచేయాలని కూడా నేను కోరుతా ఉన్నాను. మా నర్సాపూర్ నియోజక వర్గంలో కూడా ఎప్పుడో కట్టిన పాత షాదీ ఖానా ఉంది. దానికి కూడా నిధులు కేటాయించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే financial assistance schemes ఏవైతే ఉన్నాయో అంటే ఇప్పుడు రాజీవ్ యువ వికాస్ వంటి పథకాల ద్వారా మైనారిటీలకు ఆర్థిక స్వావలంబన కోసం నిధులు కేటాయించాలని కోరుతున్నాను అధ్యక్షా. అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయిస్తామని కూడా చెప్పారు.

షాది ముబారక్ మరియు తులం బంగారం కూడా ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా ఇమామ్‌లకు, మౌజంలకు కేసీఆర్‌గారు ఐదు వేల రూపాయలిస్తే, మేము పదివేల నుండి పన్నెండు వేల రూపాయల వరకు ఇస్తామని అన్నారు. కాని అందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేసినట్లు లేదు. వారికి కూడా తగు కేటాయింపులు చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. మైనారిటీ సంక్షేమం కోసం ఈ బడ్జెట్‌లో రూ.3591 కోట్లు కేటాయించడం జరిగింది. గత బడ్జెట్‌లో రూ.3003 కోట్లు కేటాయించారు. కాని కేవలం రూ.వెయ్యి కోట్లు మాత్రమే రిలీజ్ చేయడం జరిగింది. సబ్ ప్లాన్ ద్వారా ఈ నిధులన్నీ ఖర్చు చేసే విధంగా చూడాలని కోరుతున్నాను. అలాగే ఉర్దూ టీచర్ల కొరకు సపరేట్ డిఎస్‌సి పెడతామని చెప్పారు. అది కూడా వెంటనే పెట్టాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- తొందరగా కంక్లూడ్ చెయ్యండి మేడమ్.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి:- చేస్తాను అధ్యక్షా. ఒక పది నిమిషాలు ఇవ్వండి. బీసీ జనాభా ఎక్కువగా ఉన్న విషయం మనందరికీ తెలిసిందే. బీసీ సంక్షేమం కోసం గతంలో కూడా కేసీఆర్‌గారు అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా మొదటి అసెంబ్లీలోనే ఇరవై వేల కోట్ల రూపాయలతో సబ్ ప్లాన్ తీసుకొస్తామని చెప్పడం జరిగింది.

7.50 రా. ఈరోజు మహిళల ఉచిత బస్సు ప్రయాణాల వల్ల ఆటో డ్రైవర్లు పిల్లల పాఠశాల ఫీజులు కట్టుకోలేక, ఇంటి అద్దెలు కట్టుకోలేక ఇబ్బందులు పడి, కొంత మంది చనిపోవడం కూడా జరిగినందున వారికి సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వాలని, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. రూ.500 గ్యాస్ ఇస్తామని చెప్పారు..,

మిస్టర్ స్పీకర్:- సునీత లక్ష్మారెడ్డి గారు మొత్తం పది డిమాండ్లు మీరే చదువుతున్నారు. ఉదయం వివేకానందా గారు గంటసేపు మాట్లాడడం జరిగింది. ప్లీజ్ ముగించండి.

శ్రీమతి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి:- అధ్యక్షా, మేము ఉదయం నుండి మాట్లాడడానికి ఎదురుచూస్తున్నాము. ఉదయం మాట్లాడిన వారు గంటన్నర సమయం తీసుకున్నారు. ఒక మహిళగా సబ్జెట్ గురించే మాట్లాడుతున్నందున దయచేసి మరికొద్ది సమయం ఇవ్వాలని కోరుతున్నాను.

రూ. 500లకే గ్యాస్ ఇస్తామన్నందుకు సంతోషం. ఈ బడ్జెట్‌లో 43 లక్షల మందికి రూ. 433 కోట్లను కేటాయించారు కానీ, వారి సంఖ్య ఎక్కువగా, నిధులు తక్కువగా కేటాయించినందున వీటి గురించి ఒక్కసారి ఆలోనచ చేసుకోవాలి. ఎన్నికల మేనిఫెస్టోలో ఆడవారికి, మగవారికి అని చెప్పలేదు, కానీ ఇప్పుడు ఆడవారి పేరు మీద గ్యాస్ ఉంటేనే ఇస్తామని అంటున్న విషయం గురించి గ్రామాలలో అందరూ అడుగుతున్నందున అందరికీ ఈ సబ్సిడీని ఇవ్వాలని లేదా ఆడవారి పేరు మీద కనెక్షన్ మార్చుకునే విధంగా చూసి ఈ సమస్యను పరిష్కరించాలని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను.

ఉచిత కరెంట్ విషయానికి వస్తే, దీనిలో మరి కొంత మంది అర్హులు ఉన్నవారు కూడా దరఖాస్తులు చేసుకోనందున వీరి గురించి ఆలోచించాలని కోరుతున్నాను.

చేయూత పథకం విషయానికి వస్తే, వృద్ధాప్య పెన్షన్స్, ఒంటరి మహిళా పెన్షన్స్, వితంతు పెన్షన్స్, చేనేత కార్మికులకు సంబంధించిన పెన్షన్స్, బీడీ కార్మికులకు సంబంధించిన పెన్షన్స్, భార్యా, భర్తలు ఉన్నవారికి కూడా అర్హులైతే వారికి కూడా ఇస్తామని చెప్పడం జరిగింది. 2016 నుండి వీరికి రూ. 4000 పెంచుతామని చెప్పారు గానీ, ఈరోజు సీతక్క గారి సమాధానంలో ఇప్పుడే కాదు ఇంకా మూడు సంవత్సరాల సమయం ఉన్నందున అప్పుడు ఇస్తామని చెబుతున్నారు. ఆన్‌లైన్‌లో కోసం అప్లికేషన్లు తీసుకోవడానికి కూడా అవకాశం లేదని చెబుతున్నారు.

శ్రీమతి అనసూయ సీతక్క దనసరి:- చాలా అద్భుతంగా సభను తప్పుదోవ పట్టిస్తోంది. మేము మహాలక్ష్మి పథకం క్రింద గ్యాస్‌కు రూ.500 ఇస్తామని పెట్టాము. మగవాళ్లకి పెట్టలేదు, ఆడవాళ్లకు పెట్టారంటున్నారు, గ్యాస్ పథకమే ఆడవాళ్ల పేరు మీద పెట్టాము.

మేము ఇవ్వము అన్నట్లుగా మీ పత్రికలు, మీ టీవీలు, మీ మనుషులు అబద్ధాలను, అసత్యాలను అద్భుతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ విషయం మీద నేను మండలిలో

మాట్లాడిందేమంటే, మాకు ఇంకా సమయం ఉంది, మీ ప్రభుత్వం 2018 మేనిఫెస్టోలో 57 సంవత్సరాల వారికి పెన్షన్ ఇస్తామని చెప్పి 2022లో అంటే మీరు మూడున్నర సంవత్సరాల సమయం తీసుకొని ఇచ్చారని వాళ్ల గురించి చెబితే మరునాటి ఉదయం వార్తాపత్రికల్లో సీతక్క మూడున్నర సంవత్సరాల దాకా లేదన్నది అని వచ్చింది. ఇంత ఉల్టాగా.., నేను అన్ని వార్తలను చదువుతాను. ఆ పత్రికను చూస్తే మాకు బీపీ వస్తుందని చూడడమే మానివేసాను. అబద్ధాలు, అబద్ధాలు, అబద్ధాలు.., ఈ మధ్య నీటికి సంబంధించి, 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలేరు నుండి మిషన్ భగీరథ నీళ్లు మా ఊరి ముందే ఉన్న కొత్తగూడేం పాకాల చెరువుకు రావాలి. మా చెరువు నీళ్లతో నిండి ఉంది. దగ్గర సోర్సు పెట్టలేదు. అప్పుడప్పుడు, గతంలో కూడా వచ్చాయి. దానిని భూతద్దంలో పెట్టి మొన్నటి నుండి నీళ్లు రావడం లేదనే విధంగా ఏరోజుకు ఆరోజు వాయిస్ ఇప్పించి వీడియోలు పెట్టిస్తున్న స్టేట్‌మెంట్లను ఎవరు ఇప్పిస్తున్నారని మేము దృష్టిపెట్టినాము. నిన్న కొడంగల్‌లో ఒక్కరోజు రోడ్ వల్ల నీళ్లు ఆగిపోతే పది రోజుల నుండి నీళ్లు ఆగిపోయాయని రాయగా, అదే మనుషులతో మేము మళ్లీ అదే ఊరు నుండి స్టేట్‌మెంట్ ఇప్పించాము. మా తప్పులు, ఒప్పులు, మేము చేయవలసినవి ఏమన్నా ఉంటే వాటికి సంబంధించిన వార్తలు, వాస్తవాలకు ప్రతిరూపంగా ఉంటే మేము సరిచేసుకుంటాము. మండలిలో మీరు మూడున్నర సంవత్సరాలు ఇవ్వలేదు, మేము మెరుగులుబాటు చూసుకొని ఇస్తామని చెబితే వారి వార్తాపత్రికలో అలా రాశారు కాబట్టి, మేడమ్ అదే ముచ్చటను ఈరోజు చదువుతున్న పద్ధతి సరైనది కాదని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- సునీత లక్ష్మారెడ్డి గారు ముగించండి.

శ్రీమతి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి:- ముగిస్తాను అధ్యక్షా. డిసెంబర్ 9న ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, ఆనాటి నుండే వారికి రూ.4000 పెన్షన్ ఇస్తామని వారు చెప్పిన దానిని ఎప్పటి నుండి అమలు చేస్తారనిమీద్వారా మంత్రిగారిని స్పష్టంగా అడుగుతున్నాను.

గతంలో ప్రతి ఒక్క ఎస్ఐజీలకు చీరే ఇవ్వగా, మీరు సంవత్సరానికి రెండు చీరలు ఇస్తామన్నారు. వీరు దాదాపు 63 లక్షల మంది ఉన్నారు. 59 సంవత్సరాలు దాటిన వారిని సంఘం నుండి తీసివేస్తున్నందున వారికి ఇవ్వకపోతే ఇబ్బంది అవుతున్నదని ప్రతి ఒక్క మహిళకూ చీర ఇవ్వాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

గతంలో ప్రతీ సర్వేకు, ప్రతీ ఎన్నికలకు, ఏ పనికైనా అంగన్వాడీల సేవలను ఉపయోగించుకున్నాము. నిజంగా వీరి సేవలకు మనం వెలకట్టలేము కాబట్టి, గతంలో వీరికి రెండు సార్లు జీతాలను పెంచడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.18 వేలు చెల్లించడం జరుగుతున్నదని బడ్జెట్‌లో కూడా పెట్టినందుకు చాలా సంతోషం. కానీ, హెల్పర్ల జీతం గురించి ఎటువంటి సమాచారం లేదు, హెల్పర్లు చేసే సేవలను చూస్తే నిజంగా బాధనిపిస్తుంది. గర్భిణీ స్త్రీలకు సంబంధించిన వంటలను, స్కూల్ విద్యార్థులకు వంట చేయాలి, పిల్లల్ని చూసుకోవాలి, ఆ స్థలం అంతా నీట్‌గా చేయాలి ఇన్ని పనులు చేస్తున్న వీరికి కేవలం రూ. 7800 మాత్రమే చెల్లిస్తున్న దానిని పెంచాలని మీద్వారా కోరుతున్నాను. పిఎఫ్ కూడా వర్తిస్తుందని చెప్పారు. అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్స్‌కు పేమెంట్ ఆఫ్ గ్రాడ్యూటీ యాక్ట్ 1972 ప్రకారం గ్రాడ్యూటీ applicable అవుతుందని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన ప్రకారం అమలు చేయాలని, సుమారు 3వేల మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీ సెంటర్లలలో కలిపినందున వాటికి భవనాలను కేటాయించాలని, హెల్పర్స్‌ను కూడా నియామించాలని కోరుతున్నాను. నియామకాల విషయంలో రెండు, మూడు సంవత్సరాలకు ఒకసారి హైదరాబాద్ నుండి నోటిఫికేషన్ వస్తున్న దానిలో జిల్లాల వారీగా కలెక్టర్ ద్వారా నియామకాలు చేపట్టినట్లైతే అంగన్వాడీ సెంటర్ల మూసివేత ఉండదని, ఇలాంటి కొన్ని మార్పులు చేయాలని కోరుతూ, ఉదాహరణకు నా నియోజకవర్గంలో సికిల్లాపూర్ గ్రామంలో అంగన్వాడీ టీచర్ రిటైర్ అయిన తరువాత కొంత కాలానికే హెల్పర్ కూడా రిటైర్ అయినందున ఆ సెంటర్‌ను మూసివేశారు. జిల్లాల వారీగా రోస్టర్ పద్ధతిని కూడా పాటిస్తే బాగుంటుందని, మైనార్టీ ఉమెన్ లేనటువంటి ఒక గ్రామంలో ఖాళీ ఉన్నప్పటికీ 3, 4 సంవత్సరాలకు నోటిఫికేషన్ రావడం వల్ల ఆ పోస్ట్ పెండింగ్‌లోనే ఉందని తెలియజేస్తున్నాను.

వికలాంగుల పెన్షన్ కూడా రూ.6000లకు పెంచాలని, వికలాంగులైన భర్త చనిపోతే మానవతా దృక్పథంతో ఆలోచించి వికలాంగుల భార్యలకు కూడా పెన్షన్ ఇవ్వాలని కోరుతున్నాను. కొత్త పెన్షన్స్‌కు సంబంధించిన దరఖాస్తులను తీసుకోవాలని, ట్రాన్స్‌జెండర్లకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సబ్సిడీ మీద లోన్స్ వచ్చేవిధంగా చేసి వారికి పునరావాసం కల్పించాలని కోరుతున్నాను. త్రీ సైకిల్, వీల్ చైర్లు, ఎలక్ట్రిక్ చైర్లు, బ్లాంక్‌స్టిక్స్, వినికిడి పరికరాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేదింపులు సర్వసాధారణమయి ఈరోజు చిన్న అమ్మాయి పైన కూడా అఘాయిత్యం జరిగినట్లు వార్తా పత్రికలో వచ్చింది. ఎంఎమ్‌టిఎస్ ట్రైన్‌లో కూడా ఒక అమ్మాయి పైన అత్యాచారం జరగబోతే ఆ అమ్మాయి దానిలో నుండి బయటికి దూకినందువల్ల గాయాలతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను. మహిళలపై క్రైమ్ రేటు దాదాపు 28 శాతం పెరిగిందని డీజీపీగారే చెప్పడం నిజంగా సిగ్గుచేటని, ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ఏం చేస్తుందని అడుగుతున్నాను.

మన దగ్గర అధునాతనమైన కెమెరాలు ఉన్నాయి కానీ, వాటి నిర్వహణ లోపం వల్ల కేసులు ఛేదించే అవకాశం లేకుండా పోతున్నందున వాటిని ఉపయోగించి నిఘా పెట్టాలని కోరుతున్నాను. గతంలో ఒక ఉమెన్ అడిషనల్ జీడీపీని ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు అధికారిగా వేసి షీటీమ్స్‌ను ఏర్పాటు చేసి 181 ఉమెన్ హెల్ప్ లైన్‌ను, 100కి ఫోన్ చేస్తే 5,6 నిమిషాల్లో రెస్పాన్స్ వచ్చేది. కానీ, ఇప్పుడు కనీసం 15 నుండి 20 నిమిషాలు పడుతున్నందున వెంటనే రెస్పాన్స్ ఇచ్చి మహిళల రెస్క్యూకి రావలసిందిగా కోరుతున్నాను.

గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని చెప్తూ, గతంలో కేసీఆర్‌గారు ఏం చేశారు? ఏం చేశారని అడుగుతున్నారు?

8.00 రా. గతంలో కేసీఆర్ గారు ఏం చేశారని అడుగుతున్నారు. నేను కొన్ని విషయాలే చెప్తాను. ఒక రెండు నిమిషాల్లో ముగిస్తాను అధ్యక్షా. ఇంటింటికి నల్లా కనెక్షన్..

(మైక్ కట్ చేయడం జరిగింది.)

మిస్టర్ స్పీకర్:- నాకే వినాలనిపించడం లేదు. వారు ఎలా వింటున్నారో తెలియదు.

శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్:- అధ్యక్షా, మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. నా ధర్మపురి లక్ష్మీనారసింహ స్వామి ఆశీస్సులతో, నా నియోజకవర్గం ప్రజల యొక్క దయతో ఈ రోజు సభలో మాట్లాడుతున్నందుకు నేను చాలా అదృష్టవంతుడిని. ఎస్సీల సంక్షేమానికి మా ప్రభుత్వ నాయకుడు గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు గానీ, ఉపముఖ్యమంత్రి గారు గానీ...,

(ఈ సందర్భంగా కొంతమంది బీఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీమతి వాకిటి సునీత లక్ష్మారెడ్డి గారికి రెండు నిమిషాలు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని వారి వారి స్థానాల్లో నిలబడి స్పీకర్ గారిని కోరగా, స్పీకర్ గారు అవకాశమివ్వడం జరిగింది.)

మిస్టర్ స్పీకర్:- గంటసేపు సమయమిచ్చాను. లక్ష్మణ్ కుమార్ గారు ఒక్క నిమిషం ఆగండి. సునీత లక్ష్మారెడ్డి గారు మీరు మాట్లాడండి.

శ్రీమతి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి:- అధ్యక్షా, నేను కొన్ని విషయాలు చెప్పాలని అనుకున్నాను. కానీ, అక్కడ కూర్చున్న వారికి వినాలని అనిపించడం లేదేమో అధ్యక్షా. నేను ఒకటే కోరుతున్నాను. తెలంగాణ రైజింగ్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మీరు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇతర హామీలన్నింటిని నెరవేర్చాలని, మీరు ఊహాగానాల నుండి భూమి మీదకు వచ్చి ఈ పథకాలను అమలు చేయాల్సిందిగా తమద్వారా కోరుతూ, మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు. జైహింద్!

శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్(గవర్నమెంట్ విప్):- అధ్యక్షా, మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు

ధన్యవాదాలు. నా ధర్మపురి లక్ష్మీ నారసింహ స్వామి ఆశీస్సులతో, నా నియోజకవర్గం ప్రజల యొక్క దయతో ఈ రోజు సభలో మాట్లాడుతున్నందుకు నేను చాలా అదృష్టవంతుడిని. ఎందుకంటే, ఎస్సీల సంక్షేమ అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం, మా ప్రభుత్వ నాయకుడు గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు గానీ, ఉపముఖ్యమంత్రి గారు గానీ, గౌరవ మంత్రివర్గ పెద్దలందరూ మన దేశానికి ఆదర్శంగా నిలిచే విధంగా చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ఎస్సీ కులాల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం రూ.40 వేల 232 కోట్లు కేటాయించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సమాన హక్కులు అవకాశాల కోరిక నెరవేరింది.

సామాజిక న్యాయం అన్ని వర్గాల సమాన అభివృద్ధి ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టం దేశ చరిత్రలో ఇదొక చరిత్రాత్మకమైనమైలురాయి వంటిదని అని తెలుపుతున్నాను. ఆగష్టు 1వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మొట్టమొదటగా అమలు చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిదేనని తెలుపుతున్నాను. సుప్రీంకోర్టు తీర్పు అమలు చేసిన జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ప్రత్యేక విచారణ కమిషన్ ఏర్పాటు చేసి, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టం తెచ్చేందుకు ప్రభుత్వం ఇదే అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టింది అధ్యక్షా.

రాష్ట్రంలో 59 ఎస్సీ ఉపకులాల వారి సామాజిక, ఆర్థిక వెనకబాటు స్థాయిని బట్టి 3 గ్రూపులుగా విభజించి చట్టం చేసి తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా నిలబడినందుకు మనమందరం గర్వపడాలి. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం అమలు చేసి పూర్తిగా.., గత ప్రభుత్వం 2014 నుండి 2023 వరకు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను పూరిగా నిర్లక్ష్యం చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ సబ్‌ప్లాన్ చట్ట ప్రకారం ఖర్చు చేయాల్సిన నిధులు రూ.13,617 కోట్లు, గత ప్రభుత్వం ఎస్సీలకు చెందిన నిధులను ఖర్చు చేయకుండా బకాయి పెట్టింది. చట్ట ప్రకారం సబ్‌ప్లాన్‌లో ఖర్చు చేయాల్సిన నిధులు వచ్చే ఆర్థిక సంవత్సరానికి క్యారిఫార్వర్డ్ చేయాల్సి ఉంటుంది.

కానీ, గత ప్రభుత్వంలో ఉన్న పెద్దలు మా ఎస్సీల సబ్‌ప్లాన్ విషయంలో అనేక సందర్భాల్లో దళితులకు అన్ని విధాల అండగా ఉన్నామని, 2014 నుండి 2018, 2018 నుండి 2023 వరకు ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారు అధ్యక్షా? ఎంత ఖర్చు పెట్టారు? ఆ నిధులు ఎక్కడి పోయాయనే విషయాలను చెప్పకుండా, ఇష్టానుసారంగా ఎస్సీ సబ్‌ప్లాన్‌పై డైవర్ట్ చేశారు అధ్యక్షా. ఏమైనా అంటే ఎస్సీ కాలనీ పేరు, ఎస్సీ వాడలకు ఖర్చు పెట్టామని చేప్పే ప్రయత్నం చేస్తున్నారని మనవి చేస్తున్నాను. ఈరోజు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన చట్టాలను గౌరవించి, వారికి న్యాయం చేసే విధంగా నిధులను అందించడం మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని ఈ సందర్భంగా తెలుపుతున్నాను. షెడ్యూల్డు కులాల సమాఖ్య సర్వతోముఖాభివృద్ధి కోసం షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అంకితమై 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల జనాభా దాదాపు 54 లక్షల మంది అంటే 15.45% ఉన్నారు అధ్యక్షా.

షెడ్యూల్డు కులాల అభివృద్ధి కోసం సాంఘిక అభివృద్ధి, ఆర్థిక అభివృద్ధి వారి హక్కుల పరిరక్షణ మరియు వారికి సామాజిక రక్షణ వివిధ పథకాలకు అమలు చేయడం, షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖకు ప్రధాన లక్ష్యం అధ్యక్షా. కమిషనర్ షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ద్వారా హాస్టల్ నిర్వహణ చేస్తూ మెట్రిక్ పూర్వ మరియు అనంతర ఉపకార వేతనాలు, కళ్యాణ లక్ష్మీ, విదేశీ విద్యా, పౌర హక్కుల పరిరక్షణ చట్టం, 1955లో షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డు తెగల కోసం 1989లో అమలు మొదలైన పథకాల అమలు, ఎస్సీల కోసం ఇతర శాఖలకు అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల పర్యవేక్షణతో సహా బాధ్యత వహిస్తున్నారు.

తెలంగాణ షెడ్యూల్డు కులాల సాధారణ అభివృద్ధి సంస్థ షెడ్యూల్డు కులాల ఆర్థిక పురోభివృద్ధి కోసం స్వయం ఉపాధి పథకం భూమి కొనుగోలు పథకం, దళిత బంధు మరియు నైపుణ్య శిక్షణ ఆర్థికాభివృద్ధి పథకం అమలు చేసింది. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఎస్సీ ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా పిల్లలకు నాణ్యమైన విద్యా అందించడం కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్

కళాశాలలు, డిగ్రీ కళాశాలలను నిర్వహిస్తూ దృఢమైన సవాలును ఎదుర్కొంటూ ఇతరులతో సమానంగా పోటీ పడేవిధంగా వ్యక్తిత్వ వికాసానికి వివిధ కార్యక్రమాలు ఈ ప్రభుత్వం నిర్వహిస్తుంది. షెడ్యూల్డు కులాలకు, తెగలకు సంబంధించిన కమిషన్ పౌర హక్కుల పరిరక్షణ చట్టం 1955 అట్రాసిటీ నిరోధక చట్టం, 1989లో నిబంధనలు సహా ఎస్సీ, ఎస్టీలకు అందించి రాజ్యాంగపరమైన భద్రతా సమర్థవంతంగా అమలు చేయడం మరియు వారి యొక్క అమలును పరిరక్షిస్తుంది. ఇతర విభాగాలకు స్టడీ సర్కిల్ ఎస్సీ యువతకు కేంద్ర మరియు రాష్ట్రప్రభుత్వాలు నిర్వహించే పోటీ పరీక్షలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఎస్ఎస్సీ మరియు బ్యాంకులకు మరియు ఏ ఇతర పోటీ పరీక్షలకు పాల్గొనే విధంగా యువతకు కోచింగులు నిర్వహించడం జరిగింది. ఈ రోజు ఇప్పటి వరకు రాష్ట్రంలో ఉన్నటువంటి దళితులకు సంబంధించి అభివృద్ధి విషయంలో ఎక్కడా ఊహించని విధంగా డా.బి.ఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగపరంగా గొప్ప నిర్మాత. వారు ఒక్కటే మాట చెప్తారు. చదువు పరంగా ముందుకు వెళ్ళే విధంగా మా అట్టడుగు వర్గానికి పెద్ద ఎత్తున ఈ రోజు ఈ రాష్ట్రప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ళను ఏర్పాటు చేసింది. ఒక్కొక్క ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో సుమారు రూ.200 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు సంబంధించి ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ళను ఏర్పాటు చేసి దేశంలో రాష్ట్రంలో కార్పోరేట్ లెవల్‌లో బిల్డింగులు ఏర్పాటు చేసి రెసిడెన్షియల్ పరంగా అన్ని విధాలుగా వారికి పెద్ద ఎత్తున భవనాలు ఏర్పాటు చేసి, నా నియోజకవర్గంలో సుమారు 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ళకు రాష్ట్ర ప్రభుత్వం శాంక్షన్ ఇచ్చినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

అదేవిధంగా పెద్ద పెద్ద కార్పోరేట్ పాఠశాలల్లో మా వర్గాలకు సంబంధించిన వారు చదువుకోవాలంటే చాలా ఇబ్బంది ఉంటుంది. దీనికి ప్రభుత్వం బెస్ట్ అవైయిలబులిటీకి ఏదైతే రాష్ట్రంలో ఉన్న కార్పొరేట్ స్కూల్స్‌లో, కాలేజిలల్లో చదువుకోవాలంటే, బెస్ట్ అవైలబిలిటీ ద్వారా అవకాశం వచ్చే విధంగా గత ప్రభుత్వం సుమారు రూ.50 కోట్లు బకాయి పెట్టిపోయింది.

8.10 రా. గత ప్రభుత్వం 51 కోట్ల రూపాయలు బకాయిలు పెట్టి పోయింది. నిజంగా బాధాకరం ఏంటంటే రాష్ట్రంలో ఉన్న గత ప్రభుత్వం మమ్మల్ని చదువు వంటి అన్ని విషయాల్లో ఆదుకునే విధంగా ఉంటుందని భావించాము. మా వర్గానికి సంబంధించిన పిల్లలు పెద్దఎత్తున శ్రీ చైతన్య, నారాయణ వంటి కార్పోరేట్ స్కూల్స్‌లో చదువుకుంటున్న సుమారు 85వేల మంది పిల్లలకు అన్ని విధాలా మేలు జరుగుతుందని ఆశించాము. ప్రత్యేక రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, మంత్రులు గానీ మా భవిష్యత్తుకు ఉపయోగపడే చదువు విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెడ్తారని అనుకున్నాము.

అలాగే, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళించారు. మా చదువు విషయంలో కూడా ప్రత్యేక ఆలోచన చేయలేదు. డైట్‌కు సంబంధించి గౌరవ ఉపముఖ్యమంత్రి గారు.., పెద్దాపూర్‌లోని రెసిడెన్షియల్ హాస్టల్‌లో పిల్లలకు చదువుకోవడానికి అత్యంత బాధకరమైన పరిస్థితిలో చిన్న సంఘటన జరిగింది. సంఘటన జరిగిన వెంటనే ఉపముఖ్యమంత్రి గారు, ఆ జిల్లాకు సంబంధించిన మంత్రుల, శాసనసభ్యులం నేరుగా జగిత్యాల జిల్లాలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలకు వెళ్ళి పిల్లలతో ఒకరోజు మొత్తం కూర్చొని ఆ పిల్లలకు ధైర్యం చెప్పి ప్రభుత్వం అన్ని విధాలా వారికి అండగా ఉన్నది.

అధ్యక్షా, 2014-18, 2018-23 వరకు ఎప్పుడైన వారు, ఎక్కడైనా సంఘటన జరిగితే ఎస్సీలకుగానీ, ఎస్టీలకుగాని, మా పిల్లలకు గానీ, మా వర్గానికి గానీ ఏదైనా జరిగితే అండగా ఉన్నారా? ఎవరైనా వెళ్ళారా? ఈ రోజు అంత పెద్ద సంఘటన జరిగినప్పుడు మా ప్రభుత్వం అండగా ఉన్నది. డైట్‌కు సంబంధించి, ఆ వర్గాల నుంచి వచ్చిన వారిగా మేము ఆ భోజనం చూస్తే ఎంతో బాధకరంగా ఉండేది. మా ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో డైట్ ఛార్జీలు పెంచడం జరిగింది. ఏడు సంవత్సరాల తరువాత ఇప్పుడు 40% డైట్ ఛార్జీలు పెంచడం జరిగింది. 3 నుండి 7వ తరగతి వరకు రూ. 950 ఉంటే దాన్ని రూ. 1330కి, 8 నుండి 10వ తరగతి వరకు రూ.1100 ఉంటే రూ. 1540లకు, ఇంటర్ నుండి పి.జి వరకు రూ. 1500 ఉంటే రూ. 2100లకు పెంచడం

జరిగింది. ఏడు సంవత్సరాల తరువాత ఇప్పుడు 40% డైట్ ఛార్జీలు మరియు 212% కాస్మెటిక్ ఛార్జీలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత పెంచడం జరిగింది. ఈ డైట్ ఛార్జీల కోసం 540 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. సభలో ఆ సభ్యులు లేరు. డైట్‌కు సంబంధించిన క్యాలెండర్‌ను కూడా ఇవ్వడం జరిగింది. ఏ రోజు ఏమి పెట్టాలి, ఏ కూరగాయలు పెట్టాలి, గుడ్లు ఎప్పుడివ్వాలి, చికెన్ ఎప్పుడు పెట్టాలి, మటన్ ఎప్పుడు పెట్టాలి క్లియర్‌గా ఒక బుక్‌లెట్‌లా చేసి హాస్టల్స్‌లో పెట్టడం జరిగింది. డైట్ సంబంధించి గౌరవ ముఖ్యమంత్రివర్యులు, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకొని హాస్టళ్ళలోని పిల్లలు మన పిల్లలు ఏ విధంగానైతే భోజనం చేస్తున్నారో ఆ విధంగా తినాలని డైట్ ఛార్జీలు పెంచి అమలయ్యే విధంగా ప్రత్యేకమైన జి.ఓను ఇచ్చి, దానికి సంబంధించిన బుక్‌లెట్ అక్కడున్న ప్రిన్సిపాల్ వద్ద ఉంటుంది.

నా ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించి, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించిన వర్గం నుంచి వచ్చినవాడిగా నాకు చాలా సంతోషంగా ఉంది. మా జిల్లాకు సంబంధించి, ఉమ్మడి జిల్లాల సోషల్ వెల్ఫేర్ మినిస్టర్, బలహీన వర్గాలకు సంబంధించిన మంత్రి ఇద్దరు సంక్షేమ మంత్రులుగా పని చేశారు. కానీ బాధకరమైన విషయం ఏంటంటే మా నియోజకవర్గంలో ప్రభుత్వ పరంగా ఒక్క కొత్త బిల్డింగ్‌ను కూడా నిర్మాణం చేయలేదు. మా ఉమ్మడి జిల్లాకి సంబంధించి ఎస్సీ సంక్షేమ మంత్రిగా ఉన్నారు, రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఉన్నారు, పాద్దున లేస్తే దళితులకు, బీసీలకు అని మాట్లాడుతారు కానీ బీసీలకు సంబంధించిన సంక్షేమ హాస్టల్‌ను ఒక్కటి కూడా కట్టలేదు. పిల్లలు చదువుకోవడానికి కూడా కట్టలేదు. పిల్లలు ఉన్నతమైన స్థానంలో చదువుకోవాలంటే ప్రభుత్వ పరంగా వాళ్ళకు మంచి పాఠశాలలు కావాలి. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో, మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రంలో ప్రత్యేకంగా వాళ్ళు మొదట వైద్యం, తరువాత విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి. వాళ్ళు ఏమి పెట్టుకున్నారు కాళేశ్వరం, మిషన్ భగీరథ, లిక్కర్ వంటివి పెట్టుకున్నారు.

అధ్యక్షా పెద్దలు చాలా మంది మొన్నటి వరకు ప్రభుత్వంలో పని చేసిన వారున్నారు. నేను జిల్లా ఛైర్మన్‌గా, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పని చేశాను. ఆ వర్గానికి చెందిన వాడిగా నా ప్రాంతానికి సంబంధించిన ఎస్సీ, ఎస్టీ పిల్లలకు గానీ, బీసీ పిల్లల విషయంలో గానీ ప్రత్యేకంగా హాస్టల్ విషయంలో గానీ నేను ప్రజల మధ్యలో ఉన్న పరిస్థితుల్లో వారి దగ్గరకు వెళ్తే చాలా బాధ పడ్డారు. డైట్ ఛార్జీలు పెంచిన తరువాత పిల్లల ముఖాల్లో చాలా సంతోషం ఉంది. వాళ్ళ తల్లిదండ్రులు సెలవల్లో కూడా మేము వారిని హాస్టళ్ళల్లోనే ఉంచుతామనే పరిస్థితులకు తల్లిదండ్రులొచ్చారు. ఆ విధంగా ప్రభుత్వం అండగా ఉండి, ఎస్సీ, ఎస్టీ పిల్లలు, మైనార్టీ పిల్లలు ఉన్నతమైన చదువులు చదువుకోవాలని, ఉన్నతమైన చదువులు చదువుకున్నప్పుడే పిల్లల భవిష్యత్తు బాగుంటుందని ఈ రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు నేతృత్వంలో ఆలోచన చేసి రూ.200 కోట్లు కేటాయించారు. నా ధర్మపురి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రెటేడ్ హాస్టల్ ఇస్తే, కార్పొరేట్ స్కూల్స్‌లో చదువుకున్నట్లుగా ఉంటే మా పిల్లలకు ఎంతో బ్రహ్మాండమైన చదువు ఉంటుంది. అంత గొప్ప నిర్ణయంతో ప్రభుత్వం ముందుకువెళ్తుంది. ఇన్ని విధాలుగా అండగా ఉన్న పరిస్థితుల్లో వీరు ఏమి చేశారు.

అధ్యక్షా, దళిత బంధు అని తీసుకొచ్చారు. అసలు దళిత బంధు ఎందుకు తీసుకొచ్చారో తెలుసా అధ్యక్షా. హుజూరాబాద్ ఉపఎన్నికల సమయంలో దళితబంధు తీసుకొచ్చారు. రాష్ట్రప్రభుత్వం పెట్టే డబ్బులు ప్రజల డబ్బులు. అవి ఖర్చు పెట్టాలంటే నియమ నిబంధనలుంటాయి. నేను ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పని చేసినప్పుడు ఒక లబ్ధిదారునికి లోన్ ఇవ్వాలంటే జిల్లా కలెక్టర్ ద్వారా ఎంపీడీఓలు గ్రామ సభలు ఏర్పాటు చేసి, ఆ గ్రామ సభలో పేద వాళ్ళు ఎవరుంటే వారికి ఇంటర్వ్యూలు పెట్టి, సెలక్షన్ చేసి లిస్ట్ పంపిస్తారు. మరి వీళ్ళు దళిత బంధు ఏట్లా తయారు చేశారో దానికి సంబంధించిన పూర్తి జీఓ నా దగ్గర ఉంది. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే, ఆ జిల్లాకు సంబంధించిన మంత్రి లిస్టు రాసి, ఎవరైతే టీఆర్ఎస్, బీఆర్ఎస్ నాయకులు, వారి కార్యకర్తలు ఉన్నారో వాళ్ళు పాద్దున లేస్తే పింక్ కలర్ జెండా వెసుకొని, భజన చేస్తారో వారికి తప్ప పేదవారికి ఇవ్వలేదు. నేను ఈ సభ నుంచి ఛాలెంజ్

చేస్తున్నాను. నా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎవరికన్న దళిత బంధు పేదవారికి poorest of the poor కి బెనిఫిట్ చేసినట్లైతే నేను దేనికంటే దానికి ఒప్పుకుంటాను. నేను ఈ రోజు ఉన్న లిస్ట్ లోపల, వాళ్ళు దళిత బంధు ఇచ్చిన లిస్ట్ లోపల, ఆ దళిత బంధు ఇవ్వడం ఎందుకు అధ్యక్షా.

రెగ్యులర్‌గా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన లోన్స్‌ను దాదాపు మూడు సంవత్సరాల ఆరు నెలలు బ్లాక్ చేశారు. ఆ డబ్బు మొత్తం అటు డైవర్ట్ చేశారు. నాకు ఎందుకు బాధ కలిగిందంటే మొన్నటి వరకు ఉన్న ఆ శాఖా మంత్రివర్యులు, ఆ డిపార్ట్‌మెంట్‌ను నేను రివ్యూ చేశాను. ఎస్సీలకు సంబంధించిన సబ్సిడీ ఎంత రావాలి, ఎన్ని డబ్బులు రావాలి, ఎందుకు లోన్స్ ఇవ్వడంలేదంటే సార్, ఇవన్నీ దళిత బంధుకి సంబంధించిన ఇష్యూల వల్ల గత మూడు సంవత్సరాల నుంచి డబ్బులు బంధు పెట్టారు, హుజూరాబాద్ ఎన్నికల సమయం నుండి డబ్బులు అటు డైవర్ట్ చేశారని చెప్పారు.

మరి ఈ విధంగా ఉన్న పరిస్థితుల్లో మా వర్గానికి సంబంధించిన వారు ఎట్లా ముందుకెళ్తారు. పది సంవత్సరాల నుంచి చదువు పరంగా ప్రాధాన్యత ఇవ్వలేదు, ఉద్యోగాల పరంగా మాకు ప్రాధాన్యత ఇవ్వలేదు, మా కాళ్ళ మీద మేము నిలబడి ముందుకు వెళ్తామంటే మాకు దళిత బంధు అనే బూచీని చూపెట్టి మమ్మల్నందరిని ఖతం చేశారు. మా సోదరుడు కౌశిక్ రెడ్డి అక్కడ ఉంటారు. ఎప్పుడు మాట్లాడిన దళిత బంధు సబ్సిడీ ఎప్పుడు రిలీజ్ చేస్తారంటారు. దళిత బంధుకు సబ్సిడీ అమౌంట్ రాష్ట్ర ఆర్థికశాఖామాత్యులు ఏ జిల్లాకు సంబంధించిన డబ్బులు ఆ జిల్లా కలెక్టర్ వద్ద డిపాజిట్ చేశారు తప్ప ఒక్క రూపాయి కూడా ముట్టుకోలేదు. ఆ దళిత వర్గానికి సంబంధించిన డబ్బులు లబ్ధిదారులెవరైనా కానీ ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం ముట్టుకోదు. కావాలంటే తెలుసుకోమనండి. నా జిల్లాకి సంబంధించిన డబ్బులు మా జిల్లా కలెక్టర్ యొక్క అకౌంట్‌లో డిపాజిట్ అయ్యాయి.

8.20 ప్రా. అధ్యక్షా, మీద్వారా నేను కోరేది ఒక్కటే ఇప్పటికైనా ఎవరైతే పేదవారుంటారో అలాంటి వారికి ఈ రాష్ట్రప్రభుత్వం డబ్బులు.....పేదవారి డబ్బులు విచ్చలవిడిగా మాకు అధికారం ఉంది కదా, మేము మంత్రులం, మేము ఎమ్మెల్యేలం, మేము లిస్ట్ సెలక్ట్ చేశాం, మేము చెప్పిన వాళ్లకి ఇవ్వమని అంటే కుదరదు. మొదట ఒక పని చేయాలి అది ఏమిటంటే ఇప్పటివరకు దళితబంధు పథకం ద్వారా లబ్ధి పొందిన వారి లిస్ట్ గాని ఎలాంటి ప్రభుత్వపరమైన ఆధారాలు ఎవరి దగ్గర కూడా అందుబాటులో లేవు. ఎవరి దగ్గరకు పోయిందంటే ఆ గ్రామంలోని పటేల్‌కు, అక్కడున్న సర్పంచ్‌కు, ఆ గ్రామంలో డబ్బున్న వారి దగ్గరకు ఆ యొక్క కారు, ట్రాక్టరు అన్ని వాళ్లకు వెళ్లిపోయాయి. కాబట్టి వాటి మీద పూర్తిగా విచారణ జరిపించి ఎవరైతే పేదవారుంటారో వారికి ఆ డబ్బులు కేటాయించండి, ఎందుకంటే అవి మన డబ్బులు. ఎంతో మందికి రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలు ఉన్నాయి. 18శాతం ఉన్న మా వర్గానికి చెందిన యువత నిరుద్యోగానికి సంబంధించిన డబ్బులు ఎమ్మెల్యే అయినంత మాత్రాన, ప్రభుత్వంలో ఉన్నంత మాత్రాన మాబీఆర్ఎస్ ప్రభుత్వం గులాబీ కండువా కప్పుకుంటే వాళ్లకు శాంక్షన్ ఇస్తాము, మీ ఇష్టానుసారం మా పార్టీలోకి వస్తే దళితబంధు మంజూరు చేస్తామని నా నియోజక వర్గంలో నావెంట తిరిగే కార్యకర్తలను మభ్యపెట్టి ఎంతో మందికి ఆశలు పెట్టిన సందర్భం చెబుతున్నాను.

మరొక ముఖ్య విషయం గురించి నేను ఆధారాలతో మీముందు పెడుతాను. మైనారిటీలకు సంబంధించిన ముస్లిం, క్రైస్తవ సోదరుల కుటుంబ సభ్యులు ఈరోజు జీసస్‌ను నమ్మేది ఒక దళితులే కాదు బీసీలు, బ్రాహ్మణులు, రెడ్డీస్ ఉన్నారు, అన్ని వర్గాల వారు కూడా జీసస్‌ను నమ్ముకుంటారు. జీసస్ నమ్ముకున్న క్రిస్టియన్‌లకు మైనారిటీ కార్పోరేషన్ ఇస్తామని చెప్పి వారికి ఇబ్రహీంపట్నం రంగారెడ్డి జిల్లా, సర్వే నంబరు 38/2 ఐదు గుంటల భూమి తేది.14.10.2018 ఆ భూమి క్రిస్టియన్ మైనారిటీ గవర్నమెంట్ ఆఫ్ మేడ్చల్, వికారాబాద్ జిల్లా బరియల్ గ్రౌండ్ కోసం వారు ప్రొసీడింగ్ ద్వారా వారికి ఇచ్చిన ఈ జి.ఓ గౌరవ పదవిలో ఉన్న ముఖ్యమంత్రి గాని గౌరవ మంత్రులు గాని పెద్దలు గాని చట్టాన్ని చేసేటప్పుడు కొంతలో కొంత మేరకైనా వాస్తవానికి దగ్గరగా ఉండాలి. బరియల్ గ్రౌండ్‌కు సంబంధించి ఈ జి.ఓను ఇచ్చారు. ప్రొసీడింగ్ నెం.1

ఎల్.సి.5 1488 2018. తేది.14.10.2019 సర్వే నంబర్ 38/2 అయిదు ఎకరాలు. అదె విధంగా రంగారెడ్డి జిల్లాకు సంబంధించి రెండవ ప్రొసీడింగ్ 30వ తారీఖు, సర్వే నంబరు 85 ఎక్స్‌టెంట్ ఆఫ్ ల్యాండ్ పదెకరాలు. అదే విధంగా గంగారామ్ విలేజ్, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా ప్రొసీడింగ్ తేది.01.11.2012. సర్వే నంబరు.198, రెండెకరాల ఇరవై గుంటలు. కొత్తూరు మండలం రంగారెడ్డి జిల్లా తేది. 04.12.2019 అంటే క్రిస్‌మస్ ముందు ఎక్స్‌టెంట్ ఆఫ్ ల్యాండ్ రెండెకరాల 20 గుంటలు, కొత్తూరు మండలం రంగారెడ్డి జిల్లా. సర్వే నం.100 ఎక్స్‌టెంట్ ఆఫ్ ల్యాండ్ ఆరెకరాలు ఇది నవాబుపేట మండలం వికారాబాద్, ఇది మీ నియోజకవర్గానికి సంబంధించిన అంశం అధ్యక్షా. సర్వే నం. 2022,2023 ఎక్స్‌టెంట్ ఆఫ్ ల్యాండ్ మూడెకరాలు. సంగారెడ్డి జిల్లాకు సంబంధించిన విషయం. ఈ విధంగా ఐదు ప్రిసీడింగ్స్ ఉన్నాయి. అదే విధంగా శ్రీ టి. హరీష్‌రావు గారు, మాజీ మంత్రివర్యులు బరియల్ గ్రౌండ్ కోసం సి.ప్రభాకర్ అలాటెడ్ బై 22423 సర్వే నం.404 ఎక్స్‌టెంట్ ఆఫ్ ల్యాండ్ 12 ఎకరాలు. ఖాన్‌పేట విలేజ్, సంగారెడ్డి మండలం, సంగారెడ్డి జిల్లా క్రిస్టియన్స్‌కు సంబంధించిన, ముస్లింకు సంబంధించి బరియల్ గ్రౌండ్స్ కోసం ఇచ్చినటువంటి జి.ఓ కాపీలు, ఈ బరియల్ గ్రౌండ్స్ మొన్నటివరకు మంత్రివర్గంలో పనిచేసిన పెద్దలు మా క్రిస్టియన్, ముస్లిం సోదరులకు హ్యాండోవర్ చేయకుండా కాగితాల వరకు మాత్రమే పరిమితం చేసే విధంగా గత ప్రభుత్వం పని చేసింది.

క్రిస్టియన్ సొదరులకు పెద్ద ఎత్తున .. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి అధ్యక్షతన క్రిస్టియన్ భవనాల పొండేషన్ మహేంద్రహిల్స్ జి.ఓ.నం.54, 10 కోట్ల రూపాయల సాంక్షన్ ఇచ్చారు, సర్వే నం. 118. అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ గారు హైద్రాబాద్‌లో నాగోల్ క్రాస్ రోడ్ దగ్గర రెండు ఎకరాలకు 2016లో పదికోట్ల రూపాయలు సాంక్షన్ ఇచ్చారు. డెప్యూటీ సిఎం సర్వే నం.124/1 రెండు ఎకరాలకు యాప్రాల్ గ్రామం అ ల్వాల్ మండలం మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఇక్కడ ఎమ్మేల్యేలు, ఎమ్మేల్సీలు పదికోట్ల రూపాయలను సాంక్షన్ చేసి వాడుకున్నారు. State Scheduled Castes and Minorities Welfare Minister, Sri Koppula Eshwar laid foundation stone for the construction of Christian Bhavan admeasuring 2 acres at Kokapet, Rangareddy District. Former Minister, Smt. Sabitha Indra Reddy garu, ఎంపీలు, ఎమ్మెల్యేలందరూ పాల్గొని పది కోట్ల రూపాయలు సాంక్షన్ చేశారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ ఉప్పల్ భగాయత్ రంగారెడ్డి జిల్లా డిప్యూటీ సీఎం మహ్మద్ అలీ గారు, శ్రీ టి. శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు కలిసి పదికోట్ల రూపాయలు సాంక్షన్ చేశారు. క్రిస్టియన్ మైనారిటీ వర్గాలకు సంబంధించి ఈ విధంగా 2014, 2016, 2017, 2019, 2022 "Christians unhappy with the BRS Government"... ఈ విధంగా పెద్ద పెద్ద ఆర్టికల్స్ వచ్చాయి. మేము తెలంగాణ తెచ్చుకున్నామంటారు, తెలంగాణ ఉద్యమం చేశాము అంటారు కానీ వారు ఈవిధంగా ప్రొసీడింగ్‌లు ఇచ్చి మైనారిటీ వర్గాలను మోసం చేసిన దానికి ఏమనాలి? ఇది అ అబద్ధం కాదా, కావాలంటే రేపు పొద్దుగాల మల్లన్నను తీసుకొని రండి. మాజీ మంత్రి మల్లన్నను రమ్మనండి నేను కాగితాలతో ప్రూవ్ చేయకపోతే వారు దేనికంటే దానికి ఒప్పుకుంటాను. ఈ సందర్భంగా నేను చెప్పేదేమంటే మా వర్గాల ప్రజలకు అరచేతిలో బెల్లం పెట్టి మోచేయి వరకు నాకిచ్చే విధంగా హామీలు ఇవ్వడం తప్ప గడచిన పది సంవత్సరాలలో ఏమీ చేయలేదు. మైనారిటీ వర్గాలకు సంబంధించి సుమారు 18శాతం క్రిస్టియన్ సోదరులున్నారు, పొద్దున లేస్తే వారు ప్రేయర్ చేసుకుంటారు, నిజాయితీగా ఉంటారు, అటువంటి కుటుంబాలను కూడా ఇబ్బంది పెట్టే విధంగా గతంలో వారొక బాధ్యత గల పొజిషన్‌లో ఉండి మీకు స్టోన్ వేస్తాం, మీకు పదికోట్లు ఇస్తాం అని జి.ఓ ఇచ్చి బుజం మీద చేయి వేసి ఓట్లు దండుకునే విధంగా ఉంటే ఎలా అధ్యక్షా. ఏదైనా కూడా మీరు ఆలోచన చేయండి. ఈవిధంగా ఈ వర్గాలను ఇబ్బంది పెట్టడం సరియైన పద్ధతి కాదని తెలియజేస్తున్నాను.

చివరగా ఒకటే విషయం ఏమిటంటే మా గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో మా వర్గానికి చెందిన డెప్యూటీ సిఎం గారు, మీరు, మా రాజనరసింహా అన్న గారు, మా

బీసీలకు సంబంధించిన ప్రభాకర్ అన్న, కొండా సురేఖ గారు, మా మంత్రి సీతక్కగారు గాని మా వర్గానికి సంబంధించి విషయంలో మొత్తం మంత్రివర్గం రాబోయే కాలంలో బెస్ట్ అవైలబిలిటీకి సంబంధించిన కొన్ని ఫండ్స్ ఉన్నాయి అవి రిలీజ్ చేయాలని కోరుతున్నాను. అదే విధంగా ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్‌కు సంబంధించి ప్రత్యేకంగా ప్రభుత్వం జి.ఓ ఇచ్చిన కారణంగా తక్షణమే నిధులు విడుదల చేసిన విషయాన్ని మొన్న గౌరవ సిఎం గారు చెప్పారు కాబట్టి వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. డైట్ చార్జీలకు సంబంధించి మన పిల్లలు కార్పోరేట్ లెవల్‌లో విద్యార్థులు భోజనం చేసే విధంగా డైట్ చార్జీలను పెంచినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేసుకుంటూ మరొక్కసారి గౌరవ ముఖ్యమంత్రి గారికి, డిప్యూటీ సిఎం గారికి, మంత్రులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, నాకు సమయం ఇచ్చినందుకు మీకు కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

8.30 రా. **మిస్టర్ స్పీకర్** :- పల్లా రాజేశ్వర్ రెడ్డి గారూ... శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డి గారు 35 నిమిషాలు మాట్లాడారు. ఆ 35 నిమిషాల్లో 10 మందితో మాట్లాడిస్తుంటిని. అందుకే ప్రభాకర్ రెడ్డి గారికి అవకాశం పోయింది. 5 నిమిషాలు మాట్లాడుతానంటే మైక్ ఇస్తాను. 5 నిమిషాలు అయిపోతే మైక్ కట్ చేస్తాను.

శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి (దుబ్బాక) :- అధ్యక్షా, ఈరోజు పల్లెలన్నీ తల్లడిల్లుతున్నాయి. గ్రామీణ వ్యవస్థ పూర్తిగా అధ్వాన్నంగా ఉంది. బడ్జెట్‌లోనేమో తెలంగాణ రైజింగ్ అన్నారు. ఎక్కడ రైజింగ్ అధ్యక్షా? రూరల్ ఏరియా పర్సంటేజ్ 60శాతం. రైజింగ్ అన్నప్పుడు బడ్జెట్‌లో కేటాయింపులు కూడా రైజింగ్‌లో ఉండాలి కదా సార్. గ్రామీణ ప్రాంతాలకు 60శాతం నిధులు కేటాయించి గ్రామీణ ప్రాంతాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బడ్జెట్‌లో మాట, మాటకు కెసిఆర్‌ను, మమ్మల్ని తిట్టారు తప్ప, గతంలో చేసిన దాంట్లో చారాన మందమో, ఆటాన మందమో చేయాలి కదా, అవి కూడా చేయలేదు.

కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకముందు ఏ గ్రామానికి, ఏ పల్లెకు వెళ్లినా పాత బాయిలు, పాత గోడలు, చెత్తా, చెదారం, కుక్కలు, పాస్టిక్ పేపర్లు కనబడేది. కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తరువాత గ్రామాలన్నింటినీ తీర్చిదిద్దడం జరిగింది. కెసిఆర్ గారు అంటే తెలంగాణకు ఒక అంబాసిడర్‌గా. గ్రామీణ వ్యవస్థను పటిష్టం చేసి, గాంధీ మహాత్ముడు కన్న కలలను నిజం చేయడంతో కెసిఆర్ గారికి దేశంలోనే అంబాసిడర్‌గా పేరు వచ్చింది.

మనం ఇక్కడ మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించుకోగానే మన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం కాఫీ కొట్టి దేశంలో హర్ గర్ జల్ అనే పథకాన్ని మోదీ గారు తీసుకురావడం జరిగింది. గతంలో మేము ఏ గ్రామానికి వెళ్లినా గ్రామీణ మహిళలంతా బోరింగ్‌ల వద్దనే ఉండేవారు. పొద్దుగాల లేవంగానే 5 గంటలకు సైకిళ్లపై, బండ్లపై నీళ్లు తెచ్చుడు, బోర్ల వద్ద బిందెలు పెట్టుకోవడం ఉండేది. గతంలో ఎవరైనా ఎమ్మెల్యే పల్లెలను సందర్శించినప్పుడు మహిళలంతా బిందెలు పట్టుకొని ఎమ్మెల్యే కారుకు అడ్డం వచ్చేది. అప్పుడు పోలీస్ ప్రొటెక్షన్‌తో శాసనసభ్యులు గ్రామాలల్లో తిరిగేవారు. కానీ, టిఆర్ఎస్ ప్రభుత్వంలో శాసనసభ్యులం అంతా కూడా ఎప్పుడు గ్రామాలను సందర్శించినా మేమంతా సుఖంగానే వెళ్లేవారిమి, మేము ఎప్పుడూ కష్టపడలేదు.

శ్రీ పొన్నం ప్రభాకర్ :- అధ్యక్షా, బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు, మీరు రికార్డు తెప్పించుకొని చూడండీ. పది సంవత్సరాలు సిద్దిపేటకు, సిరిసిల్లకు సెక్షన్ 30ని అమలు చేయడం జరిగింది. వీళ్లు ఎక్కడ కూడా కనీసం ఒక మనిషిని కూడా రాకుండా చేశారు. ముందస్తుగా అందరినీ జైల్లో పెట్టడం జరిగింది. వాళ్లు వారి నియోజకవర్గాలకు వెళ్లినప్పుడూ కాంగ్రెస్ వాళ్లంతా పోలీస్ స్టేషన్‌లో ఉండాల్సి వచ్చేది. ఇదెక్కడి సంస్కృతి, మేము ఈరోజు అలా చేస్తున్నామా? ఇది ప్రజాస్వామ్యం స్వేచ్ఛగా ఎక్కడికైనా మీరు వెళ్లవచ్చు, మేము వెళ్లవచ్చు. ఇది నేను అబద్ధం చెబుతున్నానా అధ్యక్షా? ఈరోజు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు బాగా చెబుతున్నారు. వారు ఆరోజు ముఖ్యమంత్రి

కార్యాలయంలో కూర్చోని ఎక్కడెక్కడ, ఎవరెవరు ఉద్యమం చేస్తున్నారో చూసి అందరినీ అరెస్ట్ చేయించేవారు. ఈరోజు వీళ్లు మాట్లాడుతున్నారు. అప్పుడు మమ్మల్ని అక్రమంగా అనేక సందర్భాల్లో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లల్లో ఉంచిన వారు, వీళ్లు ఇయ్యాళ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుంది. మాలో పోలీస్ కేసులు లేనటువంటి వారు ఎవరైనా ఉన్నరా అధ్యక్షా?

ఎమ్మెల్యేగా ఏక్కడికైనా పోయి, ఏదైనా కార్యక్రమంలో పాలుపంచుకునేటువంటి స్వేచ్ఛను ఇస్తే బాగుండేది. మీరు సిం.ఎం. రిలీఫ్ ఫండ్ ఇచ్చేకాడా, ప్రభుత్వ కార్యక్రమాలు జరిగేటప్పుడు అంతటా మీరేనాయే. ఆనాడు ఎవరిని కూడా దగ్గరకి కూడా రానిచ్చేవారు కాదు. మీరు డెమోక్రసీ గురించి మాట్లాడితే అందరు నవ్వుకుంటారు. టివిలల్లో చూసేవారు కూడా టిఆర్ఎస్ వాళ్లు ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడుతున్నారా అని అనుకుంటారు.

ప్రభాకర్ గారు సాఫ్ట్ కార్నర్ అని అనుకున్నాను. వారు కూడా ఇలా మాట్లాడటం మంచిది కాదు. అందరం వేదింపులకు గురైనటువంటి వారిమే.

శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి :- అధ్యక్షా, మేము పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకున్నాము. తెలంగాణ గ్రామీణ ముఖ చిత్రం మారాలనే ఉద్దేశంతో మా ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖలో ఎన్నో సంస్కరణలను తీసుకురావడం జరిగింది. రాష్ట్రంలో ఇదివరకు 8,690 గ్రామ పంచాయతీలు ఉండేవి, వాటిని 12,769కి పెంచింది గత ప్రభుత్వం. ఆదివాసీలకు, గిరిజనులకు, కోయ గోండులకు, లంబాడీ సోదరులకు, మా గూడెంలో మా రాజ్యం అనే స్లోగన్‌తో వారికి కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయడం జరిగింది. వాటన్నింటికీ ఇప్పుడు కనీస నీటి సౌకర్యం కావాలని అడుగుతున్నాం. ఇంతకు ముందు మా జిల్లాలో కొమటిబండ అని ఉండేది. గోదావరి ద్వారా కోమటిబండకు నీరు వచ్చి, అందులోనుంచి అన్ని గ్రామాలకు నీటి సరఫరా అవుతుండేది. కానీ, ఈరోజు ఆ నీళ్లపర్సంటేజీ తగ్గిందని తెలియజేస్తున్నాను. గతంలో బోర్ల కోసమని ఎలాగైతే అడిగేవారో, మళ్లీ ఇప్పుడు ఏ గ్రామానికి వెళ్లినా బోర్లు కావాలని అడుగుతున్నటువంటి పరిస్థితికి వచ్చాం మనం. గత ఏడెనిమిది సంవత్సరాల నుండి ఎక్కడ కూడా బోర్లు వేయలేదు. కానీ, ప్రస్తుతం ఏ గ్రామానికి వెళ్లినా, సార్ మా గ్రామంలో నీళ్లు రావడం లేదు, బోర్లు కావాలని చెప్పి అడుగుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.

గత ముఖ్యమంత్రి కేసిఆర్ గారు 3,146 ఆదివాసీల గూడెంలకు పంచాయతీలు ఇవ్వడం జరిగింది. గతంలో, తెలంగాణ ఏర్పడక ముందు కేవలం 3,396 మందితో ఒక్కొక్క గ్రామ కార్యదర్శి 5, 6 గ్రామాలకు ఇంచార్జీగా ఉండేవారు. కానీ, మా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి గ్రామానికి ఒకే కార్యదర్శి ఉండాలనే ఒక నినాదంతోటి అన్ని గ్రామాలకు, ఒక్కో గ్రామానికి ఒక్కో కార్యదర్శిని ఇవ్వాలని 9,350 మంది గ్రామ కార్యదర్శులను నియమించుకోవడం జరిగింది. రెగ్యులర్ పంచాయతీ సెక్రెటరీలతో జీతాలు సమానంగా ఇవ్వడం జరిగింది.

కొత్తగా ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవుతుంది. మేము ఏ గ్రామ పంచాయతీలకు వెళ్లినా కూడా మా బిల్స్ రావడం లేదని ప్రతి గ్రామ సర్పంచ్ చెప్పడం జరుగుతోంది. మాకు బిల్లులు రావడం లేదు, మాకు చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులకు మూడు, నాలుగు నెలల వేతనాలు బకాయిలుగా ఉంటున్నాయి. ట్యాంకులు కడగడానికిగానీ, విద్యుత్ బల్బులు పెట్టడానికిగానీ, బ్లీచింగ్ పౌడర్‌కి గానీ, ఇలా చిన్న చిన్న పనులకు గ్రామ ప్రజలు గ్రామ కార్యదర్శుల వద్దకు వెళ్లగా, వారు జేబుల్లోంచి డబ్బుల వెచ్చించి వారు అప్పుల పాలు అవుతున్నారు. గతంలో ఇది ఎప్పుడైనా ఉన్నదా అని అడుగుతున్నాను. ట్రాక్టర్‌లకు డీజిల్ లేదు. రాష్ట్రం ఏర్పడక ముందు, అప్పుడు రాష్ట్రమంతా కలిసి 78 ట్రాక్టర్లు ఉండేవి. కానీ, టిఆర్ఎస్ ప్రభుత్వంలో 12,600 ట్రాక్టర్లను కొనుగోలు చేయడం జరిగింది. కనీసం ఆ ఉన్న ట్రాక్టర్లను కూడా మెయింటెన్ చేయకపోతే ఎలా సార్?

శ్రీ జూపల్లి కృష్ణారావు :- అధ్యక్షా, రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు, బహుశా ప్రభాకర్ రెడ్డి గారికి తెలియనట్లు ఉంది. నేను గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఒక ప్రతిపాదన వచ్చింది. ఏంటంటే, కేంద్ర

ప్రభుత్వం ఆర్గనైజేషన్ వారు, వారు ఇంకెవరికో అప్పగించి గ్రామాలల్లో మేము థర్డ్ వైర్ వేస్తాము, లైట్లు పెడతాము, ఇంకోటి చేస్తాం, ఇంకోటి చేస్తామని, ఏ గ్రామంలో ఎప్పుడు లైట్లు పోయినా 24గంటల్లో చేస్తామని చెప్పి ఒక ప్రతిపాదన రావడం జరిగింది. దానిపై రాష్ట్రంలోని సర్పంచ్‌లందరినీ పిలిపించి ప్రజంటేషన్ ఇప్పించిన తరువాత, ఒకవేళ అలా చేస్తే సుమారు 25 సంవత్సరాల పాటు గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు వచ్చే ఆదాయం మొత్తం కూడా వాటికే సరిపోతుందని ఆనాడు నేను దానిని ఒప్పుకోలేదు.

8.40 రా.

తరువాత వచ్చినటువంటి, 2018 ప్రభుత్వంలో

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే 'మీరు మంత్రిగా ఫుల్‌గా ఎంజాయ్ చేశారు, మళ్ళీ మాట్లాడుతున్నారా' అంటూ అంతరాయం)

చెప్తా, చెప్తా. అదే చెప్తా, అదే చెప్తున్నా. మీకు తెలియదు. చెప్తున్నాను వినండీ. ఆ సంస్థకు సంబంధించి రాష్ట్రప్రభుత్వము, ఈ.ఈ.ఎస్.ఎల్. సంస్థతో ఒప్పందం చేసుకున్న తరువాత, గ్రామ పంచాయతీలకు వస్తున్న ఆదాయం మొత్తం కూడా ప్రైవేటు సంస్థకు 75% వరకు ఆదాయం పోతోంది. గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు గానీ, మునిసిపల్ కౌన్సిలర్స్ గానీ, ఛైర్మన్ గానీ ఒక లైటు వేసుకునే పరిస్థితి లేదు. దానికి ఏమీ చేసే పరిస్థితి లేదు. దేన్నైతే నేను ఒప్పుకోలేదో.., మొత్తం కూడా రాష్ట్ర ప్రభుత్వ గ్రామపంచాయతీల, మునిసిపాలిటీల ఆదాయాన్ని దోచిపెట్టే కార్యక్రమం చేశారు. వేల కోట్ల రూపాయలు నాడు ఆ సంస్థ పాలవుతూ వచ్చాయి. దాన్ని ఇమ్మీడియట్‌గా క్యాన్సిల్ చేయాల్సిన అవసరముంది. ఈ ప్రభుత్వం ఆ చర్యలు తీసుకుంటోంది.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ప్రభాకర్ రెడ్డి గారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి:- అధ్యక్షా, పారిశుద్ధ్య కార్మికులకి రూ. 9,500/-లకు జీతాలు పెంచినం. గతంలో ఎంతుండె? 3 వేలు, 2 వేలు రూపాయలున్నది, ఇవాళ రూ. 9,500-లు ఇస్తున్నాం. మరి ఇప్పుడు 15 నెలలయ్యింది. కనీసం ఒక్కసారైనా గ్రామ పంచాయతీలలో ఏమి జరుగుతున్నది? ఏవిధంగా ఉన్నది? అని అధికారులు కనీసం రెవ్యూ మీటింగులు కూడా గ్రామ పంచాయతీలలో పెట్టడం లేదు సార్. కనీసం, సర్పంచులు దిగిపోయి కూడా సంవత్సరం అయిపోయింది కదా! ఇవాళ గ్రామాలలో పరిస్థితి ఏమున్నది? గ్రామాలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్నాయి. కొత్త గ్రామ పంచాయతీలు ఇచ్చినము. ఇవాళ గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు. ఈరోజు దాన్ని నిర్వీర్యం చేస్తే ఎట్లా? బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీల సిబ్బందికి జీతాలు పెంచడంతోపాటు, గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు అన్ని విధాలా అన్ని సౌకర్యాలు కల్పించినం. మేము జీతాలు పెంచి వారిని గౌరవించుకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వమేమో జీతాలను ఆపి వారిని ఆవేదనకు గురిచేస్తోంది. పీఆర్సీకి అనుగుణంగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గౌరవాన్ని తగ్గించకుండా, వాళ్ళకు కూడా గౌరవ వేతనాలను పెంచుకున్నాం. జిల్లా ప్రజాపరిషత్తు ఛైర్మన్లకు గతంలో రూ. 7,500/- లుండె. దాన్ని లక్ష రూపాయలు చేసినాం. అదేవిధంగా జెడ్పీటీసీలకు రూ. 2,250/- ఉండె, ఇవాళ రూ. 13,000/-ల వరకు పెంచుకున్నాం. అదేవిధంగా ఎంపీటీసీలకు రూ. 1,500/- ఉండె, ఇవాళ రూ. 10,000/-ల వరకు పెంచుకున్నాం. అదేవిధంగా రూ. 750/- ఉండే జీతాన్ని రూ.5,000/-లకు పెంచుకున్నాం. 2022లో మా హయాములో కేంద్ర ప్రభుత్వం నుంచి 19 గ్రామ పంచాయతీలకు అవార్డులు వచ్చినాయి. అదే, 2023లో మా హయాములో కేంద్ర ప్రభుత్వం నుంచి 13 గ్రామ పంచాయతీలకు అవార్డులు వచ్చినాయి. మరి, మీ ప్రభుత్వం వచ్చినంక ఎన్ని అవార్డులు వచ్చాయి? ఒక్కటే ఒక్కటి అవార్డు వచ్చింది. ఇదే నిదర్శనం సార్.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు షేమ్ అన్నారు)

మిస్టర్ స్పీకర్:- కంక్లూడ్ చేయండీ, ప్లీజ్...

శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి:- మరి మా పాలనకూ, మీ పాలనకూ ఎంత తేడా ఉందో ఈ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అవార్డులే నిదర్శనం సార్. ఇక్కడ కళ్ళకు కట్టినట్లు కనబడుతుంది.

మరి కనీసం ఇవాళ బడ్జెట్ పెట్టినప్పుడు, ఈ బడ్జెట్‌లో 60 శాతం జనాభా కలిగివున్న గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి ఎవ్వరూ మాట్లాడలేదు. ఇవాళ గ్రామీణ వ్యవస్థ గురించి ప్రతి ఒక్కరూ పొద్దుగాల లేవంగనే మైకులు పట్టుకొని స్పీచ్‌లు ఇస్తారు గానీ, కనీసం, ఆ వ్యవస్థ ఎట్లా నడుస్తున్నది? ఇప్పుడు సర్పంచులు లేరు. ఆ విధివిధానాలేంటి? ఎట్లా పరిపాలిస్తున్నారు? అనే దానిమీద ఏ ఒక్క మంత్రిగానీ, కన్సర్న్‌డ్ మినిస్టరు గానీ, ముఖ్యమంత్రి గానీ.. ఎవ్వరూ కూడా, ఈ బడ్జెట్‌లో ఎక్కడా కూడా... (మైకు కట్ చేయబడింది)

(అధికార, ప్రతిపక్ష సభ్యుల పరస్పర వాదోపవాదాలచే సభకు అంతరాయం)

MR.SPEAKER:- Now, I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to give a reply to the Demands for Grants –Municipal Administration and Urban Development, Industries and Commerce and also to the Demands for Grants – Information Technology, Electronics and Communications. మినిస్టరు గారూ, రెండూ చదువుతున్నాను. ప్లీజ్... రిప్లై ఇవ్వండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, పొద్దున్న 10 గంటల నుంచి ఈరోజు ప్రధానమైన డిమాండ్స్, పద్దుల గురించి గౌరవ శాసనసభ్యులందరి సహకారంతో.... ఇప్పుడు దాదాపు రాత్రి 9 కావస్తోంది. నేను గౌరవ సభ్యులను మీద్వారా కోరుతున్నాను. చాలామంది సభ్యులకు అవకాశమిచ్చే విధంగా, వాళ్ళకు సంబంధించిన ప్రస్తావనలు చేస్తే, అందరికీ కూడా సమాన అవకాశాలు దొరికే అవకాశముంటుంది. ఇప్పుడు, మా మల్లారెడ్డిగారు మాట్లాడదామనుకున్నారు, మా ఆది శ్రీనివాస్ గారు మాట్లాడదామనుకున్నారు. కానీ, ఇప్పుడు మేముగానీ, సీతక్కగారుగానీ, పొన్నం ప్రభాకర్ గారుగానీ, డిమాండ్స్‌కు సంబంధించిన సమాధానం చెప్తూ, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను తీసుకుంటూ, డిమాండ్స్‌ను పాస్ చేసేది ఉంది. దయచేసి సహకరించమని కోరుతున్నాను.

డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి:- మా మల్లారెడ్డి గారికి 2 నిమిషాల సమయమివ్వండి సార్...

శ్రీ డి. శ్రీధర్ బాబు:- మళ్ళా మల్లారెడ్డి గారంటే, తరువాత ఇంకొకరుంటారు. నేను రాజేశ్వర రెడ్డిగారిని కోరుతున్నాను. మల్లారెడ్డిగారికి ఇంకోసారి మళ్ళీ అవకాశమొస్తుంది. వారు మంత్రిగా ఉండేటప్పుడు, అనేక సందర్భాలలో ఇదేవిధంగా డిమాండ్స్ మాట్లాడుతూ, ఎవ్వరినీ మాట్లాడనీయకపోతుండె. నేనప్పుడు అక్కడున్నా. వారిక్కడున్నప్పుడు ఒక గంట మాట్లాడుతుండెడివారు.

(ఈ సందర్భంలో ప్యానెల్ స్పీకర్ శ్రీ కూనంనేని సాంబశివ రావు గారు అధ్యక్షస్థానం వహించారు)

శ్రీ సి.హెచ్. మల్లారెడ్డి :- ఒకే ఒక్క నిమిషం సార్...

శ్రీ డి. శ్రీధర్ బాబు:- ఇక్కడ కూడా మాట్లాడవలసిన ఇద్దరు సభ్యులున్నారు. వారు మాట్లాడితే మళ్ళా వీరు కూడా మాట్లాడాల్సి ఉంటుంది. దయచేసి, సహకరించమని కోరుతున్నాను. వారేదో మాట్లాడితే, మేమేదో మాట్లాడాలి... మళ్ళా అదొకటి. మల్లన్నా... ఒక్కసారి,

డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి:- మల్లారెడ్డి గారికివ్వండి సార్... రెండే నిమిషాలు...

శ్రీ డి.శ్రీధర్ బాబు:- మళ్ళా మా ఆది శ్రీనివాస్ గారున్నారు, ఇంకొకరున్నారు..., మళ్ళా ఇబ్బంది అవుతుంది. చైర్‌కు సహకరించే కార్యక్రమం చేయాలి.

శ్రీ సి.హెచ్. మల్లారెడ్డి :- వాళ్ళకు కూడా సమయమివ్వండి...

శ్రీ డి.శ్రీధర్‌బాబు:- ఇంకా, అనేక డిమాండ్స్ ఉన్నాయి. మీకు మాకంటే గొప్ప అనుభవముంది. మీరు పార్లమెంటు సభ్యులుగా కూడా చేశారు. మేము ఇంకా చేయలేదు. దయచేసి సహకరించమని కోరుతున్నాను.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- గౌరవ సభ్యులకు విజ్ఞప్తి, ఏదైనా అవసరమనుకుంటే, మళ్ళీ అప్రాప్రియేషన్ కూడా ఉంటుంది. ఇప్పటికే రాత్రి 9 గంటలవుతోంది. దయచేసి సహకరించ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు (గౌరవ సాంకేతిక సమాచార, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు & వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు):- సార్, ఈరోజు పెద్దలు, మా సహచరులు వివేకానంద్ గారు, పాయల్ శంకర్ గారు, అక్బరుద్దీన్ ఓవైసీ గారు, సాంబశివరావు గారు, మహేశ్వరరెడ్డి గారు, మల్‌రెడ్డి రంగారెడ్డి గారు, అనిరుధ్ గారు, డాక్టర్ వివేక్ గారు, లక్ష్మణ్

కుమార్ గారు, సునీతా లక్ష్మారెడ్డి గారు, ప్రభాకర్ రెడ్డి గారు, మర్రి రాజశేఖర్‌రెడ్డిగారు, వీరందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఈ కార్యక్రమాన్ని 2 గంటల వరకు కంప్లీట్ చేసుకుంటే, మేము పూర్తిస్థాయిలో, గత సంవత్సర కాలం మా హయాములో, ఈ రాష్ట్రప్రభుత్వంలో ప్రత్యేకించి మునిసిపల్ శాఖకు సంబంధించిన రిఫార్మ్స్‌గానీ, అభివృద్ధి గానీ..., దానికితోడు మా పరిశ్రమల శాఖకు సంబంధించి, ఐటి శాఖకు సంబంధించి చేస్తూవున్న ప్రయత్నాలు గురించి చాలా వివరంగా చెబ్దాం అనుకున్నాం, అధ్యక్షా. వారు కూడా అనేక ప్రశ్నలు, అనేక అనుమానాలు, అనుమానాలకంటే ఎక్కువ అపోహలను ఈరోజు ప్రస్తావనకు తీసుకొచ్చారు. సమయాభావం వలన అన్నింటికీ కలిపి..., ఈరోజు మేము గానీ, మా సహచర మంత్రివర్గ సోదరులు, సోదరీమణులందరూ కూడా రాష్ట్ర ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను చెప్పాల్సిన కనీస ధర్మం, బాధ్యత మాపైన ఉంది.

ఈరోజు మునిసిపల్ పట్టణానికి సంబంధించి పట్టణీకరణ ఏవిధంగా అవుతోందంటే, దేశ పట్టణీకరణలో తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు ముందువరుసలో ఉంది. దేశంలోనే ఈరోజు మన తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున పట్టణీకరణ జరుగుతోంది. రాష్ట్ర జనాభాలో 49.4% మంది పట్టణ ప్రాంతాల్లోనే నివశిస్తున్నారు.

8.50 రా. రాష్ట్ర పట్టణీకరణ రేటు జాతీయ సగటులో 36.6 శాతంకంటే ఎక్కువ గణనీయంగా పెరుగుతూ ఉన్న తరుణం మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తా ఉన్నాం. అందుకోసమే వేగవంతమైన పట్టణాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, పట్టణానికి సంబంధించిన వృద్ధిలో నాయకత్వాన్ని ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్న భాగంలో మా ఆలోచనలను, మా విధానాలను అదే విధంగా మా పాలసీలను ఏర్పాటు చేసుకొని ముందుకు పోవాలని ఆలోచన చేస్తా ఉన్నాం. దీన్నే గుర్తించి వారికి కావలసిన కీలక, మౌలిక సదుపాయాలను, అదే విధంగా ఇప్పుడున్న లోపాలను కూడా పరిష్కరించడం మా బాధ్యతగా ఈ సదుపాయాలను ఇంకా బలోపేతం చేయటానికి అనేక చర్యలను చేపట్టాం. ముఖ్యంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు స్వయానా మున్సిపల్ శాఖకు సంబంధించి వారు మంత్రిగా ఉన్న తరుణంలో పెద్దయెత్తున దృష్టి సారించాం. దీని ద్వారా ప్రధానంగా మా ధ్యేయం ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులు ఆకర్షించడం. హైదరాబాద్ తన పోటీతత్వాన్ని కొనసాగించేందుకు అవసరమైన, సుస్థిరమైన అభివృద్ధిని సాధించడానికి అడుగులు ముందుకు వేశాం. ఇక్కడున్న మన చరిత్రకు సంబంధించిన ప్రాముఖ్యత, మన సాంస్కృతిక వైభవం మరియు ఆర్థిక వృద్ధిలో మొదటి నుంచి చాలా ప్రధానమైన నగరంగా హైదరాబాదు ఎదిగింది. వ్యూహాత్మకంగా భౌగోళిక స్థానం ఇది. Connectivity వేగంగా అభివృద్ధి చెందుతున్న IT పరిశ్రమ. మౌలిక సదుపాయాల అభివృద్ధి. మనకున్న పెద్ద సంపద మానవ వనరులకు సంబంధించిన సంపద. సాంస్కృతిక కార్యక్రమాలలో భవిష్యత్తులో అత్యంత ప్రాముఖ్యం కలిగిన నగరంగా హైదరాబాదు నిలిచే కార్యక్రమాలను ఒక్కరు కాదు, ఇద్దరు కాదు ఆరోజు ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఆనాడున్న ప్రభుత్వాలు కొనసాగిస్తూ ముందుకు నడిపాం. ప్రభుత్వం ఏర్పడగానే గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయాన చొరవ తీసుకొని భారత ప్రభుత్వం మరియు రక్షణ శాఖకు సంబంధించిన శాఖలో ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఒకసారి కాదు, రెండు సార్లు కాదు, అనేక మార్లు ఢిల్లీకి వెళ్లడం, సంబంధిత మంత్రులతోని సంప్రదింపులు జరిపి, దానిలో భాగంగానే ఒక పరిష్కార మార్గాన్ని తీసుకురావడం జరిగింది. దీనిలో భాగంగా మెహిదీపట్నం స్కై వాక్, SH01, NH 44 Elevated Corridor, Musi River Front ప్రాజెక్టు వంటి కీలక ప్రాజెక్టుల కోసం రక్షణ భూముల, అధికారిక బదిలీ ఇంకా పెండింగ్‌లో ఉండగానే ఆ పరిష్కార మార్గం గురించి వారితో సంప్రదింపులు జరిపి వీలైనంతవరకు వారి సహకారాన్ని తీసుకొని ముందుకు నడుస్తా ఉన్నాం. దానివరంగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఫైనల్ పర్మిషన్ వచ్చేదానికి ముందే మా ప్రభుత్వం పనులు ప్రారంభించడానికి ఒక వర్కింగ్ ప్లాన్‌ను చేసుకొని పార్మిషన్ మంజూరు చేసింది.

State Highwayకి సంబంధించిన, సోదరులు అడిగిన ప్రశ్నకు కూడా సమాధానం దొరుకుతుందనుకుంటాను.. 1. ప్యారడైజ్ నుండి షామీర్‌పేట్ వరకు, 18కి.మీ.ల Elevated corridor మరియు NH 44 పై ప్యారడైజ్ నుండి డెయిరీ ఫాం రోడ్ వరకు 5.4 కి.మీ.ల Elevated corridor నిర్మాణ వ్యయం వరుసగా 3,619 కోట్ల మరియు 1,489 కోట్లుగా అంచనా వేసి, ఈ ప్రాజెక్టులు హైదరాబాద్ ఉత్తర భాగంలో ట్రాఫిక్ సమస్యను గణనీయంగా తగ్గించడమే కాకుండా, రవాణా సంస్థను మెరుగుపరుస్తాయి. ఈ రెండు ప్రాజెక్టుల కోసం భూ సేకరణ ప్రక్రియ జరుగుతా ఉంది. NH 44 కారిడార్‌కు టెండర్లు చేపట్టడం జరిగింది. స్టేట్ హైవే 1 కారిడార్‌కు సంబంధించి టెండర్ ప్రక్రియ పురోగతిలో ఉంది.

రాబోయే కాలంలో పూర్తి స్థాయిలో రీజనల్ రింగ్‌రోడ్డుకు సంబంధించిన ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకొని HMDA పరిధిని ఏడు జిల్లాలలో ఉన్న 1,059 గ్రామాలను కవర్ చేసి 7,259 చ.కి.మీల నుంచి 11 జిల్లాలలో 1,355 గ్రామాలను కవర్ చేస్తూ 10,472చ.కి.మీలకు విస్తరిస్తా ఉన్నాం. భవిష్యత్తులో పట్టణ విస్తరణకు అనుగుణంగా మరియు ఈ ప్రాంతాల్లో ప్రణాళికబద్ధమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి మద్దతివ్వడం మా ముఖ్య ఉద్దేశ్యం.

RRR పరిధిలోని మొత్తం ప్రాంతానికి సమగ్ర మరియు ఒక రకమైన మౌలిక సదుపాయాలు, రవాణా వ్యవస్థను అభివృద్ధి చేస్తూ బాధ్యతను HMDAకి అప్పగించడం జరిగింది. ఇందులో SCB, YTDA, FCDA, వంటి సంస్థల పరిపాలన పరిధిలోని ప్రాంతాలు కూడా ఉన్నాయి. Outer Ring Road మరియు Inner Ring Road మధ్య ఉన్న దిశలలో రేడియల్ రోడ్లను నిర్మించేందుకు HMDA ప్రణాళిక రూపొందించడం జరిగింది. అందులో తొలి ప్రాజెక్టుగా RR1 నిర్మాణాన్ని చేపట్టింది. ఇది ఆరు లేన్‌ల Access Control Expresswayగా, ORR వద్ద రావిర్యాల టూటా interchange నుండి అమంగల్ వద్ద ప్రతిపాదిత RRR వరకు విస్తరించనుంది. ఈ ప్రాజెక్టు మొత్తం పొడవు 41కి.మీలు కాగా దీనిని రెండు దశలుగా విభజించడమైనది. మొదటి దశ రావిర్యాల నుండి మీర్‌ఖాన్‌పేట్ వరకు 19.2కి.మీలు, రెండవ దశ మీర్‌ఖాన్ పేట్ నుండి ఆమన్‌గల్ వరకు 22.3కి.మీలు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే ఖర్చు రూ.4,030 కోట్లు మరియు భూ సేకరణకు సంబంధించి రూ.591 కోట్లు. ప్రస్తుత దశ టెండర్లు దాఖలైనాయి, టెండర్ల సమర్పణకు చివరి తేది మార్చి 28,2025.

Hyderabad Metropolitan ప్రాంత పరిధిలోని ప్రాంతాలకు వర్తించే ప్రస్తుత 5 మాస్టర్ ప్లాన్స్, వాటి ప్రణాళిక కాలాన్ని చేరుకోని, దాటిపోయే దశలో ఉన్నాయి. Earlier master plans were supposed to be exhausted. అందువల్లే 2050 లక్ష్యంగా Hyderabad Metropolitan ప్రాంతం HMR కోసం ఏకీకృత Metropolitan Development Plan (MDP) రూపొందించే పనిలో ఇప్పుడు HMDA నిమజ్జమై ఉంది. ఇప్పటికే HMDAలో ఈ క్రింద మాస్టర్ ప్లాన్స్ అధ్యయనం చేయడానికి పనులు ప్రారంభించాం. ఇది ప్రతిపాదిత Metropolitan Development Plan,2050 కి కీలకమైన సమాచారాన్ని అందిస్తారు.

ఒకటి, సమగ్ర మొబిలిటీ ప్లాన్.. వీరికి సంబంధించిన Consultants, Liya and Associates ఆర్థికాభివృద్ధి ప్రణాళికకు సంబంధించి Crisil India Private Ltd., అని ప్రముఖమైన అంతర్జాతీయ స్థాయిలో ఉన్న ఈ Consultantsని ఎంపికచేసుకొని ముందుకు నడుస్తా ఉన్నాం.

ఈరోజు బిల్డ్ నౌ అనే .. నిన్నగాక మొన్న గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా చెప్పడం జరిగింది. బిల్డ్ నౌ అనే ఒక ఆన్‌లైన్ భవన నిర్మాణ అనుమతి వ్యవస్థను 2025 మార్చిలో GHMC పరిధిలో ప్రారంభించాం. ఇది ఒకే రాష్ట్రం, ఒకే single interface. సూత్రానికనుగుణంగా భవన నిర్మాణాల ఆమోదాల ప్రక్రియను సులభతరం చేయడానికి, మరి Artificial Intelligenceను ఉపయోగించుకొని ఈ వ్యవస్థ గణనీయంగా సామర్థ్యాన్ని ఖచ్చితత్వాన్ని అదే విధంగా పారదర్శకతను పెంచి భవన నిర్మాణ అనుమతి ప్రక్రియను వేగవంతం చేస్తుంది.

కేవలం అనుమతులనే వేగవంతంగా మంజూరు చేయడమే కాకుండా Artificial Intelligence వాడకం ద్వారా పట్టణ

మౌలిక వసతుల ప్రాజెక్టుల నియంత్రణ భద్రత ప్రమాణాలు పాటించేలా చేయడం ద్వారా తెలంగాణ పట్టణాభివృద్ధి నాణ్యత మరియు స్థిరత్వాన్ని మెరుగుపరిచేందుకు దోహదం చేస్తుంది.

9.00 రా. బిల్డ్ నౌ విధానాన్ని ఈరోజు మేము ఈ భవన నిర్మాణ అనుమతి వ్యవస్థ గతంలో ఉన్న అనుమతి వ్యవస్థకి సంబంధించి రెండు నెలల నుంచి ఐదు నెలల పడతావుండె. ఇప్పుడు ఈ బిల్డ్‌నౌ అప్లికేషన్ ద్వారా కేవలం పది నిమిషాల్లో ఈ భవన నిర్మాణ అనుమతి వ్యవస్థను పాటించే కార్యక్రమం చేస్తున్నాము. ఎందుకంటే టెక్నాలజీని ఇంటిగ్రేట్ చేస్తూ ప్రజలకు ఉపయోగపడే ఒక కార్యాచరణను ఇంటిగ్రేట్ చేసే భాగంలో మునిసిపల్ శాఖకు సంబంధించిన మా అధికారులు కష్టపడి ఈ కార్యక్రమం చేస్తున్నారు.

దీన్ని మేము ప్రజల అందుబాటులో ఉంచాము. రాబోయే కాలంలో యూజర్ ఇంటర్‌ఫోర్స్‌తోని దీనిలో ఉన్న సమస్యలన్నీ కూడా ... దాన్ని ఇంకా ఐదు నుంచి పది నిమిషాలు కాకుండా వెనువెంటనే ఎట్ ఏ గో ఇచ్చే కార్యక్రమం కూడా రాబోయే కాలంలో డేటాను అనుసంధానం చేసి ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తాము అధ్యక్షా. నేను చాలా విషయాలు చెప్తూ సభ్యులు అడిగే విషయాలకు కూడా జవాబు చెప్తాను.

ఈరోజు మెట్రోరైలు ఫేజ్ – 2. ఇది చాలా ప్రధానమైనది. చాలా మందికి కూడా తెలుసు. ఆనాడున్న యుపిఏ ప్రభుత్వంలో మెట్రోరైలు నిర్మాణం గురించి పెద్దలు జయపాల్ రెడ్డి గారు మంత్రిగా ఉన్న తరుణంలో, మన్మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలో మెట్రోరైలుకి సంబంధించి ఈరోజు హైదరాబాదుకి వచ్చిన మెట్రోరైలు ఆరోజు యుపిఏ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టాము. పూర్తి స్థాయిలో నిర్మాణ కార్యక్రమాలను కూడా చేపట్టి ముందుకు తీసుకువెళ్ళాము. గత ప్రభుత్వ హయాంలో ఇంకా పెద్ద ఎత్తున తీసుకువెళ్ళాల్సిన అవసరం ఉండే, బాధ్యత కూడా ఉండే. కానీ వారి ప్రాధాన్యతలు వేరు అనే అంశం మీద వారు వెళ్ళడం జరిగింది.

ఈరోజు మెట్రోరైలుకు సంబంధించి మా ఆలోచన, మా కర్తవ్యం, మా దృష్టి, మా లక్ష్యం అంతా కూడా హైదరాబాదు నలువైపులా, నాలుగు దిక్కులా మెట్రోరైలు విస్తరణ చేయాలని మొదటగా అనుకున్నాం. కానీ పది సంవత్సరాలు ఆలస్యమైంది. ఇపుడు మళ్ళీ ఒక్కసారి అవకాశం వచ్చింది. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మారు. మళ్ళీ తిరిగి అధికారాన్ని ఇచ్చిన క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బాధ్యతలు చేపట్టగానే మెట్రోరైలు ఫేజ్-2కి సంబంధించి దాదాపు 76.04 కిలోమీటర్ల పొడవున ఐదు ఎక్స్‌టెన్షన్ కారిడార్ల నిర్వహణ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది అధ్యక్షా. దీని అంచనా వ్యయం రూ.24,269 కోట్లు.

ఈరోజు ముఖ్యమైన ప్రాంతాలను అనుసంధానం చేయడంతోపాటూ సమానవృద్ధిని ప్రోత్సహించడమే మా ప్రధాన ఉద్దేశ్యం. ప్రాజెక్టు డి.పి.ఆర్ భారత ప్రభుత్వ ఆమోదానికి సమర్పించబడింది. హైదరాబాదు ప్రధాన నగరం. అదేవిధంగా దాని పరిసర ప్రాంతల మధ్య మెరుగైన కనెక్టివిటీ కోసం ఫేజ్-3ని కూడా మేమ ప్రతిపాదన చేయడం జరిగింది. ఆ మిస్సింగ్ లింక్ రోడ్లను కూడా ఖరారు చేశాము. ఇందులో భాగంగానే జి.హెచ్.ఎం.సి పరిధిలోని మరియు సమీపంలో ఉన్న పది పట్టణ స్థానిక సంస్థలల్లో 49 రోడ్లని గుర్తించి రెండు ప్యాకేజీలలో అభివృద్ధి విస్తరణ చేపట్టడానికి ప్రభుత్వం రూ.1500 కోట్ల రూపాయల పరిపాలన అనుమతి ఇచ్చింది.

ప్యాకేజీ -1 ద్వారా 56.42 కిలోమీటర్ల మేర 24 రహదారులు, రూ. 698.20 కోట్లకు టెండర్లు అహ్వానించబడటం జరిగింది. అదేవిధంగా ప్యాకేజీ -2 మొత్తం 63.30 కిలోమీటర్లమేర 25 రహదారులు రూ.801 కోట్లకు సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అంతర్గత పనుల ద్వారా ఉన్న ఇంటర్నల్ రిసోర్సెస్ ద్వారా ఆర్థిక సంస్థల నుంచి కూడా రుణాలు సేకరించి హెచ్.ఎం.డి.ఏ ద్వారా దీన్ని అమలుపరిచే కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతున్నాము అధ్యక్షా.

మొదటిసారి ఎం.ఎ.యు.డికి సంబంధించిన శాఖలో జిఐఎస్ ఆధారిత కార్యక్రమాలకు సమగ్ర వేదికగా మొట్టమొదటి సారిగా జిఐఎస్ హబ్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. దీనిద్వారా మంచి పాలన, మెరుగైన నాణ్యత

నిర్ణయాలు, వనరులను సమర్థవంతంగా ఉపయోగించడానికి సాధ్యమవుతుందని ఆలోచన చేసి ఈ జిఐఎస్ హబ్‌ని ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ జిఐఎస్ ఆధారిత ఆస్తులు మరియు యుటిలిటీ సర్వేకి సంబంధించిన అంశాలు కూడా సభ దృష్టికి తీసుకువస్తాము అధ్యక్షా. ఈ జిఐఎస్ ద్వారా యుటిలిటీ సర్వేని ఇప్పటికే జి.హెచ్.ఎం.సి ప్రారంభించింది. ఈ కార్యాచరణ ప్రణాళికలో బేస్ మ్యాప్‌ను, ఇంటింటి సర్వేను నిర్వహించడం, గ్రౌండ్ రూటింగ్ వంటి దశలు కూడా దీంట్లో ఉంటాయి. పౌరులకు ఇంటిగ్రేటెడ్ యుటిలిటీ సేవలను అందించే ప్రక్రియ ఓ.ఆర్.ఆర్ మొత్తం ప్రాంతానికి విస్తరించడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

హైద్రాబాదు మౌలిక సదుపాయాలను మార్చడం, హైద్రాబాదుకు సంబంధించిన City Innovative and Transformative Infrastructure Project (H-CITI) ప్రధాన లక్ష్యం ఈరోజు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయాలి, తద్వారా మౌలికసదుపాయాలు కల్పించాలి అనేది ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. ది.5.12.2024., ఆనాడు రూ.5,942 కోట్ల వ్యయంతో 23 భారీ మౌలికసదుపాయాల ప్రాజెక్టులను చేపట్టడానికి ప్రభుత్వం పరిపాలనా అనుమతులను ఇచ్చింది.

హెచ్‌సిటీ ప్రాజెక్టు అనేక కీలక రంగాలపై దృష్టి పెట్టింది. వీటిలో transformative infrastructure అభివృద్ధి, ఎక్కడైతే మెయిన్ క్రాసింగ్‌లు ఉంటాయో, ఆ కూడలిలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి గ్రేడ్ సపరేటర్లను, ఫ్లైఓవర్లను, అండర్‌పాస్ నిర్మాణాలను కెబిఆర్ పార్కు చుట్టూ రూ.1,090 కోట్ల అంచనా వ్యయంతో 6 గ్రేడ్ సపరేటర్లను చేపట్టడానికి పరిపాలనా అనుమతులను మంజూరు చేయడం జరిగింది అధ్యక్షా.

మా ప్లానింగ్, ప్లానింగ్‌తోపాటూ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధితో పరిపాలనా అనుమతులు ఇస్తూ దాన్ని చివరి దశకు తీసుకువచ్చి ఈ పద్నాలుగు నెలల కాలంలో చేసిన మా ఆలోచనా విధానాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రోడ్ల విస్తరణ ప్రాజెక్టులు.. పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా జూబ్లీహిల్స్, ఫిలింనగర్ ఇతర హైట్రాఫిక్ ప్రాంతాలలో ప్రధాన రహదారుల విస్తరణ కూడా చేస్తున్నాము. దానితో ఆగకుండా టన్నెల్ కారిడార్లు మరియు అధునాతనమైన వర్షపు నీటి కాలువలను నిర్మించడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకుని ముందుకు వెళుతున్నాము.

పాదాచారుల కొరకు అనుకూలమైన మౌలిక సదుపాయాలు., సురక్షితమైన నడక సౌకర్యాన్ని మెరుగుపరచడానికి పెడస్ట్రియన్స్‌కి సంబంధించిన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నాము. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన తొలి దశను తొందరలోనే ప్రారంభించబోతున్నాము. కొన్ని ప్రాజెక్టులు టెండరు దశలో ఉన్నాయి.

మూసీ రివర్ ఫ్రెంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు. It is a rejuvenating project. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు సంబంధించి హైద్రాబాదు నగర విస్తీర్ణత ఈ కీలకమైన పట్టణాభివృద్ధి కారిడార్‌గా అభివృద్ధి చేయడం మా లక్ష్యం అనే ఆలోచన చేసి ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఈ ప్రాజెక్టును ఖచ్చితంగా చేపట్టాలని, చాలా మంది చాలా సందర్భాలలో.. ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా మూసీ రివర్ ఫ్రెంట్ ప్రాజెక్టుకు సంబంధించిన అథారిటీని క్రియేట్ చేసి, ఒక చైర్మన్‌ను ఎంపిక చేసుకున్నారు. కానీ పూర్తి స్థాయిలో ప్రభుత్వం నుంచి సహకారం అందలేదు. ఆ బోర్డు నామ మాత్రంగా మిగిలిపోయింది (కం).

9.10 రా. నామ మాత్రంగా ఉండిపోయారా ఛైర్మన్. మరి ఈ రోజు ఏమీ చేయలేని పరిస్థితుల్లో దాని తరువాత బీజేపి కి సంబంధించిన ప్రతి మేనిఫెస్టాలో కూడా మూసీ నదికి సంబంధించినవారు పెట్టిన అంశం ఏమిటంటే సుందరీకరణ అని పెట్టారు. నేను కోరుతా ఉన్నా ఈ రోజు అందరి లక్ష్యం కూడా మూసీనది పరివాహక ప్రాంతంలో ఉంటున్న ఆ ప్రాంత ప్రజలకు qualitative life ఇవ్వాలనే ఉద్దేశంతో పెట్టారని మేము పాజిటివ్‌గా ఆలోచన చేస్తున్నాము. కాని మేము పెట్టింది, definitely it is not about only economic prosperity అధ్యక్షా. అక్కడ ఉన్న ప్రాంత ప్రజలకు ఒక క్వాలిటీ లైఫ్ ఇవ్వాలి. మీరు, మేము ఏ విధంగా ఉంటా ఉన్నామో, అదే విధమైన జీవితం వారికి కూడా ఇచ్చి, జీవన ప్రమాణాలు అందించాలనే

ఒక ఉద్దేశం, లక్ష్యంతో ముఖ్యమంత్రిగారు ఈ ప్రాజెక్టును ప్రత్యేకంగా ముందుకు తీసుకువెళుతున్నారనేవైనాన్ని ఒకసారి గుర్తుచేస్తున్నాను అధ్యక్షా. ఈ రోజు నగర విస్తీర్ణంకి సంబంధించి ఈ పట్టణాభివృద్ధి కారిడార్‌గా అభివృద్ధి చేయడం, అదే విధంగా ఇందులో మొదటి దశ- గాంధీ సరోవర్ ప్రాజెక్టు. ప్రస్తుత బాపూ ఘాట్‌కి సంబంధించిన పరిసరాలను అభివృద్ధి చేసి, దీనిని కూడా ప్రారంభించడం జరుగుతుంది. హైదరాబాద్ నగరానికి తాగునీటి వనరులని పెంచడానికి మరియు మూసీనది పునర్జీవం కోసం రూ.7360 కోట్లను అంచనా వేయడంతో గోదావరి ఫేజ్-2 మరియు ఫేజ్-3 ప్రాజెక్టులు అమలు దశలో ఉన్నాయి. మీరాలం ట్యాంక్‌కి చుట్టుపక్కల ఉన్న 2.65 కిలోమీటర్ల దూరంలో కేబుల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు ప్రణాళికలు తయారవుతున్నాయి. దుండిగల్‌లో 14.05 మెగావాట్ల waste energy plant 2024 మార్చిలో ప్రారంభమయింది. 107 పట్టణ స్థానిక సంస్థల్లో 98 తాగునీటి సరఫరా మరియు 9 మురుగునీటి పారుదల ప్రాజెక్టులకి సంబంధించి పనులు రూ.5385 కోట్ల అంచనా వ్యయంతో జరుగుతూ ఉన్నాయి. ఏం జరుగుతున్నాయి అని అడుగుతూ ఉంటే ఇవన్నీ కూడా జరుగుతూ ఉన్నాయని మా గౌరవ శాసన సభ్యులు వివేక్‌గారి దృష్టికి ప్రత్యేకంగా తీసుకువస్తున్నాను, అనేక అనుమానాలు వ్యక్తం చేశారు గనుక. మూసీ నది కాలుష్యాన్ని నివారించేందుకు 39 కొత్త మురుగు నీటి శుద్ధి ప్లాంట్లను, STPs ను అమృత్ 2.0 పథకం క్రింద హ్యామ్ విధానంలో మరియు PPP మోడల్‌లో 1 నిర్మాణ దశలో ఉన్నాయి. అదే విధంగా 2,523.83 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో Urban Infrastructure Development Fund, UIDF క్రింద 12 తాగునీటి ప్రాజెక్టులు మరియు 11 మురుగు నీటి శుద్ధి ప్లాంటులు మొత్తం 23 ప్రాజెక్టులు పరిశీలన దశలో ఉన్నాయి. HMDA లో 8 అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు, UDAలు అధికార పరిధులను విస్తరించడంతో పాటు, 20 కొత్త UDA లు, మరియు Future City Development Authority అనే ప్రత్యేక అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. మా సోదరులు రాజేందర్ రెడ్డిగారు మాట్లాడుతూ ఉంటారెప్పుడూ హైదరాబాద్ తరువాత ప్రధాన నగరం ఏముందంటే వరంగల్. వరంగల్ నగర అభివృద్ధికి సంబంధించి ఈ రోజు అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వరంగల్ మాస్టర్ ప్లాన్ మొట్టమొదటిసారి, అధికారికంగా మేము, మా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రకటించడం జరిగింది అధ్యక్షా. రూ.4170కోట్ల అంచనా వ్యయంతో వరంగల్ underground drainage project కి పరిపాలనా అనుమతిని మంజూరు చేయడం జరిగింది. రూ.90 కోట్ల వ్యయంతో నిర్మించే కాళోజి కళాక్షేత్రం అసంపూర్తిగా వదిలేసి, మరిచిపోయిన్రు. మా ముఖ్యమంత్రిగారు మనం వచ్చిన తరువాత దీనిని పూర్తిచేయాలని, మా వరంగల్‌కి చెందిన శాసన సభ్యులు, మా మంత్రులు అందరూ పూనుకుని, ఈ రోజు రూ. 90 కోట్లతో నిర్మించబడిన కాళోజి కళాక్షేత్రాన్ని ప్రారంభించడం జరిగింది. వరంగల్ ఇన్నర్ రింగ్‌రోడ్ అభివృద్ధికి రూ.187 కోట్లను విడుదల చేయడం జరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో వరంగల్ నగరానికి ప్రత్యేక అభివృద్ధి నిధుల క్రింద రూ.244.23 కోట్లు మంజూరు చేయడంతో పాటు, అదనంగా బడ్జెట్‌లో, మరొక రూ.50 కోట్ల నిధులను కూడా కేటాయించడం జరిగింది. అలాగే 2025-26వ బడ్జెట్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కి రూ.250 కోట్లను మొట్టమొదటిసారి కేటాయించడం, ఈ విధంగా అన్నింటిని కలుపుకుని వరంగల్ నగరానికి వేల కోట్ల రూపాయలను ఇవ్వడం మా ప్రత్యేకత అని మేము చెబుతున్నాము. దానితోపాటు 18 కొత్త మున్సిపాలిటీల ఏర్పాటు చేసుకున్నాము. అవి అశ్వారావుపేట, స్టేషన్ ఘన్‌పూర్, ఏదులాపురం, కోమురం, దేవరకద్ర, మద్దూరు, చేవెళ్ల, మొయినాబాద్, పెద్దపోతారం, గుమ్మడిదల, కిష్టాపూర్, కోహీర్, బిచ్‌కుంద, కల్లూర్, అల్యాబాద్, మూడు చింతలపల్లి, ఎల్లంపేట మరియు ములుగు. ఈ రోజు మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించి మేము స్వల్ప కాలిక మరియు దీర్ఘ కాలిక ప్రణాళికలను ఆలోచనలు చేస్తూ, స్వల్ప కాలిక ప్రణాళికల క్రింద ప్రధానమైన పట్టణాల కోసం మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నాము. Build now వంటి కార్యక్రమాలను కూడా నిర్వహిస్తూ, అన్ని పట్టణాలకు కూడా విస్తరిస్తున్నాము. LRS సమస్యలను తక్షణమే పరిష్కారం చేసి, అనుకున్న సమయంలో మీరు చేయలేని ...

(అంతరాయం)

ఎందుకు చేయలేకపోయారు సార్? మేము ఉన్న సమస్యలను పరిష్కారం చేసి, ఈ రోజు దరఖాస్తులను స్వీకరించి, దానికి పరిష్కారం చేస్తున్నాము. డబ్బులు కట్టి, వెయిట్ చేస్తున్న ప్రజానీకానికి పరిష్కార మార్గాన్ని అందించాము అధ్యక్షా. రాష్ట్రపట్టణ ప్రణాళిక మరియు భవన ట్రిబ్యునల్‌ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా అమృత్ క్రింద రూ.5385 కోట్ల అంచనా వ్యయంతో 98 పట్టణ స్థానిక సంస్థల్లో తాగు నీటి సరఫరా ప్రాజెక్టు, మరియు 9 ULB లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి ప్రాజెక్టుల నిర్మాణం,అమృత్ 2.0 పథకం ద్వారా రూ.380.11 కోట్ల వ్యయంతో 130 పట్టణ స్థానిక సంస్థల్లో 142 చెరువుల పునర్జీవం మరియు పార్కులు, గ్రీన్ స్పేస్‌లు అభివృద్ధి చేయడం, SBM 2.0 క్రింద రూ.3760.34 కోట్ల అంచనా వ్యయంతో 101 యుఎల్‌బిలు మొత్తం పది సంవత్సరాల నిర్వహణతో సహా, 455 MLDల సామర్థ్యంతో INDL ల నిర్మాణంతో పాటు 115 ఎస్టీపీల నిర్మాణం చేపట్టడం జరిగింది. These are all our short-term and long-term goals. You have specified, but you didn't start. You never calculated what will be the population hence from ten years. You never had a Master Plan. I am telling you. I just focussed on water also. It's so surprising and shocking for me. You have not put your energy and interest, keeping in view the growing population. I am just showing the statistics. In spite of the change of regime from here and there, the statistics will remain the same as it is. Definitely I will come down to you.

ఈ రోజు నేను చెప్పేది ఏమిటంటే పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధిని, అంటే మీరు సజెషన్స్ ఇచ్చే విషయంలో we are broad minded Sir. ఈ రోజు స్వల్ప కాలిక మరియు దీర్ఘ కాలిక ప్రణాళికలు సిద్ధం చేశాము. రేపు మహా నగరంగా మనం తీర్చి దిద్దాలని ఆలోచన చేస్తున్న తరుణంలో పెరుగుతూ ఉన్న జనాభాని, పెరుగుతూ ఉన్న అవసరాలని దృష్టిలో పెట్టుకుని, ఇది సరిపోదు, ఈ విధంగా చెయ్యండని మీరు ముందుకి రండి, తప్పకుండా ముఖ్యమంత్రిగారే వాటిని స్వీకరించి, పెద్ద హృదయంతో అంగీకరిస్తారు. ఈ రోజు భాగ్యనగరానికి సంబంధించి, ప్రపంచ స్థాయిలో ఎంత పేరుందో ఒక ప్రధానమైన నగరంగా నిలవాలనే ఆలోచన. మేము లండన్ చేస్తామని చెప్పడం లేదు. అనేక సందర్భాల్లో మీరు ఏం చెప్పారు? దల్లాస్ అన్నారు.

9.20 రా. ఈరోజు అనేక సందర్భాలలో డల్లాస్, టర్కీ ఇస్తాంబుల్ లేక మా కరీంనగర్‌ను కూడా ఏదో చేస్తామన్నందుకు సంతోషం. You should have told in a broad sense. I am not disputing it. But our vision is different and your vision is different. You have put London as a parameter. We are putting Hyderabad as a parameter and we will lift that. Hyderabad will become a parameter and somebody has to say that yes, we have to become like Hyderabad. Your vision is different and our vision is different. I am telling you Sir, we will stand by it and we are so committed. We will work for it. ఈ రాష్ట్ర అభివృద్ధిలో వారు పాలు పంచుకోకుండా ఎన్ని అడ్డంకులు, అవరోధాలు సృష్టించినా మేము మహానగర నిర్మాణం చేయాలనే దృక్పథంతో, లక్ష్యంతో, ప్రజలకు సంబంధించిన ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకెళ్తాము. అవరోధాలు సృష్టించకుండా మంచి సలహాలను, ఆలోచనలను ఇవ్వాలని కోరుతున్నాము. వివేక్‌గారు నేను మాట్లాడలేదు కానీ, మీరు మాట్లాడుతున్నారు. I know Sir. I will come down to each and every thing. నాకు వివేక్‌గారంటే గౌరవం, వారు ఆలోచనాపరుడు. I am not going to end Sir because I never spoke. I have heard. ఇంతకుముందే మా సోదరీమణి సునితమ్మ చెప్పినట్లు.., మీరు మంచి సలహాలను ఇస్తారని నేను ఒక మంత్రిగా ఉదయం 10.00 గంటల నుండి రాత్రి 9.00 గంటల వరకు ఎదురుచూస్తున్నాను. ఇప్పుడు నన్ను ఆగమనడం న్యాయమా అధ్యక్షా? ఈరోజు మీరు చెప్పినవాటిని మంచిగా రాసుకున్నాము. I will definitely give reply to each and every question which they have raised Sir. I do not have any hassle. మీరు ఇది మంచిది కాదని, ఈవిధంగా చేయమని చెప్పినా దానిని కూడా స్వీకరిస్తాము తప్ప, దానిలో ఎటువంటి సమస్య లేదు. ఈరోజు మీరు చెప్పేవి చెప్పండి, రాసుకునేవి రాసుకోండి వీటికి సంబంధించి మరొక్కసారి మాట్లాడుకుందాము.

నేను రంగారెడ్డి జిల్లా మంత్రిగా on behalf of Hon'ble Chief Minister, I am putting forward the Demands for Municipal Administration Department. I will carry forward whatever the issues that have been raised by our Hon'ble Members to our Hon'ble Chief Minister too. I have a commitment and I have a responsibility. ఈరోజు UIDF క్రింద రూ. 2,523.83 కోట్లతో 7వ ULBలో 12 నీటి సరఫరా ప్రాజెక్టులు మరియు 4వ ULBలో 11 అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టులను చేపట్టడం జరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి UIDF క్రింద నేషనల్ హౌజింగ్ బ్యాంక్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్‌ను రెండు దశల్లో అందించడానికి ఆమోదించడం జరిగింది. పరిపాలనా అనుమతుల ప్రకారం 3వ ULBలో 6 ప్రాజెక్టులకు, 4 నీటిసరఫరా ప్రాజెక్టులు మరియు 1వ ULBలో 2 UED ప్రాజెక్టులకు ప్రతిపాదనల కోసం ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది.

NHB వాటా ద్వారా రూ.3,018 కోట్లు, రూ. 2,235 కోట్లతో 17 నీటి సరఫరా ప్రాజెక్టులు, 12 అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టులు మరియు 19 వరదనీటి కాలువల ప్రాజెక్టులకు సంబంధించిన వాటిని గుర్తించి ముందుకు తీసుకెళుతున్నాము. రూ.140 కోట్ల అంచనా వ్యయంతో సుమారు 807 TPD వ్యర్థాలను శుద్ధి చేయడానికి 7 మెగావాట్ల వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లను 3 సంవత్సరాల కాల పరిమితిలో పూర్తి చేయాలని, రూ. 329.14 కోట్ల అంచనా వ్యయంతో 125 పట్టణ స్థానిక సంస్థల్లో కాంపోస్ట్ యూనిట్లు మరియు DRCCల ద్వారా 1376 TPD వ్యర్థాల ప్రాసెస్‌ను రెండు సంవత్సరాల కాల వ్యవధిలో పూర్తి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాము.

రెండు సంవత్సరాల కాలంలో రూ.176 కోట్ల అంచనా వ్యయంతో 95 FSTP ని పూర్తి చేయాలని, ఇలా చెప్పుకుంటూపోతే అనేక అంశాలున్నాయి. I give it because so much of statistics are there. It is not about statistics, I would like to tell them, మా చిత్తశుద్ధి ఏమిటన్నది మీఅందరికీ తెలియజెప్పే ప్రయత్నం చేస్తున్నాను. మా ఆలోచనా విధానాన్ని మీతో పంచుకోవడానికి ఈ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించుకుంటున్నాము.

అదే విధంగా 4 సంవత్సరాల దీర్ఘకాలిక ప్రణాళికలైన long term strategies and goalsను రెండవ దశల్లో అమలు చేయాలని, రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ అన్ని మున్సిపాలిటీలతోపాటు మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని, హెచ్ఎండీఏ పరిధిలోని ప్రాంతాలతోపాటు, ఇతర UIDA ప్రాంతాలలో మరియు ప్రధాన మున్సిపాలిటీలో GIS HUBలను అమలు చేయాలని, భూసేకరణ పథకం, స్థానిక, ప్రాంతీయ ప్రాంత ప్రణాళికలు, రవాణా ఆధారిత అభివృద్ధి, పర్యావరణ పర్యవేక్షణ కలిగి సమగ్ర పట్టణ మరియు ప్రాంతీయ ప్రణాళిక చట్టాన్ని అమలు చేయాలని దీర్ఘకాలిక ప్రణాళికలను తయారు చేసుకోవడం జరిగింది.

మెరుగైన మౌలికసదుపాయాలు నగర ప్రణాళికా బద్ధమైన విస్తరణ కలిగి ఉండడానికి అన్ని పట్టణ సంస్థలకు భూసేకరణ పథకం ద్వారా మాస్టర్ ప్లాన్లు అమలు చేయాలని, విలీనమైన ప్రాంతాల్లో సహా అన్ని ULBలో 100 శాతం 24 x 7 నీటి సరఫరాకు వీలైనంత త్వరగా జరిగేలా నీటి సరఫరా పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, అన్ని ULBల్లో సమగ్ర మురుగునీరు మరియు వర్షపు నీటి మౌలిక సదుపాయాలు అందించాలని, దశల వారీగా అండర్ గ్రౌండ్ మురుగునీటి పథకాలను చేపట్టాలనే ఆలోచన చేస్తున్నాము.

వరంగల్ పురపాలక సంస్థ GWMC పరిధిలోని ప్రణాళికలు, దేవనూరు వద్ద ఎకో పార్కు అభివృద్ధి, వరంగల్ ఔటర్ రింగ్‌రోడ్ అభివృద్ధి, భూసేకరణ ద్వారా కొత్త టౌన్‌షిప్‌ల అభివృద్ధి, భద్రకాళి చెరువు సుందరీకరణ మరియు అభివృద్ధి ప్రణాళికలను చేపట్టాలనే ఆలోచన చేస్తున్నాము.

GHMC పరిధిలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి స్పాట్ బిన్స్ ప్రవేశపెట్టి బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నిరోధించడం మరియు వ్యర్థాల నిర్వహణను మెరుగుపరిచే విధానం కొనసాగించడానికి కొత్త టెక్నాలజీని ఉపయోగించి నిర్మాణ మరియు పునఃనిర్మాణ వ్యర్థాలను అరికట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాము.

వివిధ కారణాల వల్ల నిలిచిపోయిన ఎస్ఆర్డీపీ ఫ్లైఓవర్ పనులను పూర్తి చేస్తున్నాము. మొదటి దశలో మంజూరైన H-CITY ఫ్లైఓవర్లు మరియు రహదారుల విస్తరణ పనులను పూర్తి చేయడం, భవన అనుమతి ప్రక్రియ సులభతరం

చేయడం కోసం ఇంతకు ముందు చెప్పినట్లుగా భవిష్యత్తులో తదుపరి దశలో ఆధునిక వీధి లైటింగ్ వ్యవస్థను మార్చడం, నగరంలో వర్షపు నీటి మాస్టర్ ప్లాన్ తయారీ మరియు వ్యూహాత్మక నాళా అభివృద్ధి కార్యక్రమం SNDP రెండవ దశను పూర్తి చేయడం, నగరంలోని ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం ఆధునిక రోడ్ ట్రాఫిక్ సిగ్నలింగ్ మరియు పార్కింగ్ విధానాలను అమలులోకి తీసుకురావడం వంటి ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నాము.

ఈరోజు జీహెచ్ఎంసీతోపాటు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, మెట్రో వాటర్ వర్క్స్‌కు సంబంధించిన అంశానికి వచ్చినట్లైతే, రూ.17,212.69 కోట్ల వ్యయంతో హైదరాబాద్ నగరంలో 7,444 మీటర్ల మురుగునీటి పారుదల నెట్ వర్క్ ఏర్పాటు చేయడానికి సమగ్ర మురుగునీటి మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేయడం జరిగింది.

రింగ్‌మైన్ ప్రాజెక్టు క్రింద రూ. 5,500 కోట్లతో ORR ప్రక్కన 3000 ఎంఎం వ్యాసం గల ఎంఎస్ పైప్‌లైన్లు, రేడియల్ పైప్‌లైన్లు మరియు రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టాలని, రూ. 158.6 కోట్ల వ్యయంతో NRD మేనేజ్‌మెంట్ కోసం నెట్‌వర్క్‌ను మెరుగుపరచడం, 100 మెగావాట్ల సోలార్ ఆన్ గ్రౌండ్ ఇన్‌స్టాలేషన్, పవర్ ప్రాజెక్టులను అమలు చేయాలనే ఆలోచన చేస్తున్నాము.

పూర్తి స్థాయిలో మీరు ఎంత ఖర్చు చేశారు, ఏం చేశారని అడిగారు గనుకమేము చేప్పే ప్రయత్నం చేస్తున్నాము. ఈరోజు మనం మొదటి, రెండు సంవత్సరాలలో చేసిన ఖర్చు.., ఆనాడున్న టీఆర్ఎస్ ప్రభుత్వం 2014-15, 2015-16 నుండి పూర్తి స్థాయిలో వివరాలున్నాయి. విడుదలైన నిధులతో పోలిస్తే ఈరోజు వాస్తవంగా విడుదలైన నిధులు, బడ్జెట్ అంచనాలకు సంబంధించిన వాటిని చూస్తే, సగటున 41 శాతం నిధులు విడుదల కావడం జరిగిందన్న విషయాన్ని ఎందుకు చెబుతున్నానంటే, ఈ ప్రాసెస్‌కు సంబంధించి political commitment, will, administrative issues and bottlenecks, వీటన్నింటిని కూడా అధిగమించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంటుంది. స్పీడ్‌గా 100 మీటర్లు పరుగెత్తాలని అనుకుంటాము కానీ, మధ్యలో అనేక ఇబ్బందులొస్తాయి. కొన్ని పాలసీ విధానాల్లో మార్పు తేవడానికి కొన్ని చట్టాలను తీసుకురావలసి వస్తుంది. పరిపాలనకు సంబంధించి గత ప్రభుత్వం ప్రదర్శించిన అలసత్వం వల్ల కూడా మాకు కొన్ని ఇబ్బందులు తలెత్తాయి.

9.30 రా. అయినా గానీ ఈరోజు చెబుతున్నాము. మేము మీ కంటే మెరుగైన రీతిలో ఎన్ని ఇబ్బందుల వచ్చినప్పటికీ, నిధులను విడుదల చేసుకొని ముందుకు వెళుతున్నాము. బీటీ రోడ్లు, సీసీ రోడ్లు మరియు ఎస్‌డబ్ల్యూ డ్రైన్లు మరియు మురుగు నీటికాలవల పనులు మొదలుపెట్టాము. ఓపెన్‌సెస్‌లకు సంబంధించి కాంపౌండ్ గోడల నిర్మాణ కార్యక్రమం, పూడికతీత పనులను కమ్యూనిటీ హాల్ మరియు స్మశాన వాటికలకు సంబంధించి అభివృద్ధి చేయడం, ఈరోజు మేము రూ.1500 కోట్లతో కృష్ణా త్రాగునీటి సరఫరా ప్రాజెక్ట్ ఫేజ్-3ని ప్రారంభించడం, రూ.1,964 కోట్ల వ్యయంతో గోదావరి త్రాగునీటి సరఫరా ప్రాజెక్ట్ ఫేజ్-1 ప్రారంభించడం, రూ.1700 కోట్ల వ్యయంతో జీహెచ్ఎంసీ పరిధిలో నీటి సరఫరా నెట్‌వర్క్ ప్రాజెక్ట్‌ను మంజూరు చేయడంతోపాటు కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడం జరిగింది.

అదేవిధంగా ఈ రోజు మీరు అడుగుతున్నట్లు, మెట్రో వాటర్ బోర్డు క్రింద 52% రిలీజ్ చేస్తున్నాము. మేము 52% రిలీజ్ చేస్తున్నామంటే, మీరు ఒకసారి ఆలోచన చేయండి. ఒక సంవత్సర కాలంలోనే ప్రొసీజర్‌ను సెట్‌రైట్ చేసుకొని డిసిప్లైన్‌ను తీసుకొచ్చే ప్రయత్నంలో భాగంగా ఈ రోజు ఎన్ని ఇబ్బందులు వచ్చినప్పటికీ జంట నగర వాసులకు మంచినీటికి ఎద్దడి ఎప్పుడు రాకూడదనే ప్రయత్న భాగంలోనే నిధులు రిలీజ్ కాకపోడంతో పనులు పూర్తి అవట్లేదని చాలామంది చెబుతున్నారు. ఈ రోజు మీ కంటే ఎక్కువ స్థాయిలో రిలీజ్ చేసుకొనే కార్యచరణతో ముందుకు వెళుతున్నాము.

కేశవపురం ప్రాజెక్టు రూ.4 వేల 770 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించాము. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్ళకుండా 7 సంవత్సరాలు వృధా చేసి చివరకు వదిలేసింది. దీని కారణంగా హైదరాబాద్ నగర ప్రజల త్రాగునీటి అవసరాలను తీర్చే గోదవరి ఫేజ్-2 ప్రాజెక్టు ఆలస్యమైంది. ఈ నిర్లక్ష్యమే హైదరాబాద్ నగరంలో ప్రస్తుత త్రాగునీటి సంక్షోభానికి ప్రధానమైన కారణమని అందరూ అనుకుంటున్నారు. ఈ రోజు ప్రభుత్వం భవిష్యత్తులో నీటి కోరతను తీర్చేందుకు గాను గోదావరి ఫేజ్-2, ఫేజ్-3

ప్రాజెక్టులకు రూ.7,360 కోట్లు మంజూరు చేసింది. మల్లన్న సాగర్ వద్ద నుండి నీటిని తీసుకునే ప్రణాళిక చేయకుండా ఓఆర్ఆర్ పరిసరాల గ్రామాల్లో త్రాగునీరు అందించే లక్ష్యంతో రెండవ దశ క్రింద జలాశయాలను నిర్మించారు. ఫలితంగా నిర్మించిన రిజర్వాయర్లను నిర్మించుకునేందుకు తగిన నీటి లభ్యత లేకుండా పోయింది. ఆపరేషనల్ ఆదాయం మరియు వ్యయానికి మధ్య చాలా డిఫరెన్స్ ఉంది. దానిలో డిస్కాంలకు విద్యుత్తు బకాయిలను చెల్లించలేకపోయింది. 2022-23వ ఆర్థిక సంవత్సరం నాటికి మొత్తం రూ.3 వేల 32.49 కోట్లు బకాయిలు పెండింగులో ఉన్నాయి. బకాయిల చెల్లింపు కోసం డిస్కాంల నుండి తీవ్రమైన ఒత్తిడి వస్తోంది. అదేవిధంగా మెట్రో రైలుకు సంబంధించి హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) క్రింద నగర వాసుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైలు విస్తరణకు గత ప్రభుత్వం ఇంతకుముందు చెప్పినట్లు వారి ప్రాధాన్యత కాళేశ్వరంపై ఉండేది. కానీ, మా ప్రాధాన్యత అన్ని రంగాలపై ఉంటుందని ఈరోజు ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నంలో చేయడం జరుగుతుందని తమద్వారా తెలుపుతున్నాను.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

మెట్రో విస్తీర్ణ నిర్ణయాల ప్రయోజనాలు పరిగణించకుండా స్వలాభం తప్పుడు..,

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- (మైక్ లేకుండా) మీ మల్లన్న సాగర్ ఎక్కడికి పోయింది?

శ్రీ కె.పి. వివేకానంద్:- (మైక్ లేకుండా) ఫోర్త్ సిటీ ...,

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అరే! నేను ఏమైనా తప్పు మాట్లాడుతున్నానా, కాళేశ్వరం కూలిపోయిందని అన్నానా? అనలేదు కదా! కాళేశ్వరం కూలిపోయిందని అనలేదు, ప్రాధాన్యత ఇచ్చారని అన్నాను. ఎందుకు మీరు రియాక్ట్ అవుతున్నారు? మెట్రో విస్తీర్ణ నిర్ణయాలు ప్రజా ప్రయోజనాలు పరిగణించకుండా స్వలాభం కోసం తప్పుడు ప్రాధాన్యతలను ఆధారంగా తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వంతో అనవసరమైన ఘర్షణల ఫలితంగా ఆచరణీయమైన ప్రాజెక్టులు కార్యరూపం దాల్చలేదని మేము అనుకోవడం లేదు, ప్రజలు అనుకుంటున్నారు. నేను గత పాలనలోనే మొదటి రెండు సంవత్సరాల్లో 2014-15, 2015-16 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ విడుదల ప్రాతిపదికను మెరుగ్గానే ప్రయత్నం చేశారు.

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి కాంట్రాక్టర్ అగ్రిమెంట్‌లో ప్రభుత్వ తప్పిదం ఏర్పడి భారీగా జరిమానాలు పడే పరిస్థితి వచ్చింది. అయితే ఆ తరువాత బడ్జెట్ కేటాయింపులతో పోలిస్తే వాస్తవ విడుదలలో భారీ తగ్గింపులు కనపడుతున్నాయి. మెట్రో రైల్ ప్రాజెక్ట్ విస్తరణ నిర్లక్ష్యం చేయబడింది. దీని ఫలితంగా నేను మెట్రో నెట్‌వర్క్‌కు సంబంధించి మొన్న కూడా చెప్పడం జరిగింది. 2014వ సంవత్సరం కంటే ముందు తెలంగాణ ఢిల్లీ తరువాత రెండో స్థానంలో ఉండేది. ఇప్పుడు 9 వ స్థానానికి వెళ్ళిపోయింది. అంటే ఇతర పట్టణాల్లో ఆ విధంగా విస్తరణ జరిగితే, ఈ 10 సంవత్సరాల కాలంలో రెండో స్థానంలో ఉన్న మెట్రో 9వ స్థానానికి వెళ్ళిపోయిందనే విషయం మేము చెబుతున్నది కాదు నివేదిక చెబుతోంది.

(ఈ సందర్భంగా కొంతమంది అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అంటూ నినదించారు.)

రాయదుర్గం నుండి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మెట్రో ప్రాజెక్ట్ లైన్‌కు గౌరవనీయులు మాజీ ముఖ్యమంత్రి గారు డిసెంబర్ 2022లో శంకుస్థాపన చేసినందుకు చాలా సంతోషం. కానీ అప్పుడే ఆ ప్రాజెక్టుకు నిధులు కేటాయింపు చేస్తే బాగుండేది.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- (మైక్ లేకుండా) 15 నెలలకే తెలిసి పోయింది.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- మేము ఏమి అనట్లేదు. మీరు చేసిన తప్పిదాల వల్ల నిధులు ఏ విధంగా కేటాయింపు చేయాలా అని మేము నేర్చుకుంటున్నాము. శంకుస్థాపన చేసి శిలాఫలకాలకే పరిమితం కాకూడదు. ఈ రోజు ఆ విధంగా ప్రజలను భ్రమపెట్టకూడదు. ప్రజలను మోసం చేయకూడదు, మాయమాటలు చెప్పకూడదు. మీరు చెప్పిన దానిపై ఆలోచన చేసి ముందుకు పోతున్నాము. We are taking everything very constructive Sir whatever you have done. Sir ఈ రోజు ఎటువంటి నిధులు విడుదల కాలేదు. 2023లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మొదలు పెట్టి ఆపావా మేము? మెట్రో పనులు

మొదలుపెట్టాలనే చిత్తశుద్ధి మీకుంటేమేము ఆపామా? మేము ఐదుగురమే ఉన్నాము. అక్కడ కూర్చున్న మమ్మల్ని చూడనేలేదు. ఎప్పుడు వివేకానందా గారు మా నోరు మూయించే ప్రయత్నం చేస్తుండేవారు. సార్, మేము ఎప్పుడైనా ఆపామా, ఆపలేదు. ఈ ప్రాజెక్టును మేము ఆపలేదు సార్. ఈరోజు కూడా చెబుతున్నాను. హైదరాబాద్ నాలుగు మూలలకు సంబంధించి మా బాధ్యత, ఆలోచన We will do it Sir.

అదేవిధంగా, నేను మిమ్మల్ని కాదని అనడం లేదు. మీరు చేసిన ప్రతి పనికి సంబంధించి, మీ సక్సెస్ రేటు I am very positive Sir మీరు చేసే మంచి ఆలోచనలు definitely we will take the best practices. Sir, we will take the best practices కానీ, మీరు చేసిన పొరపాట్ల వల్ల కూడా ప్రజలు పడిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మరొకసారి ప్రజలు ఇబ్బంది పడకూడదని మేము ప్రణాళికలు తీసుకొని ముందుకు పోవాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడలని ఎందుకు కోరారంటే, జీవితాలు బాగుపడతాయని, జీవన ప్రమాణాలు బాగుపడతాయని, మన జీవితాల్లో మార్పు వస్తుందని ఆ రోజు యావత్ ప్రజానీకం ముందుకు నిలబడి తెలంగాణ కావాలని కోరారు. మా లక్ష్యం ఏమిటంటే, ఖచ్చితంగా మార్పు తీసుకొస్తామని చెప్పాము. ఆ మార్పు తీసుకురావడానికి వేగవంతంగా ఉరుకుతున్నాము.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

వేగవంతంగా ముందుకెళ్ళే సమయంలో కొన్ని అంశాలు వస్తాయి. వాటిని మేము సరిచేసుకుంటాము. We are here to correct and we are here to set right the procedures. Sir, Democratic frameworkలో ఈరోజు మేము పనిచేసే ఆలోచన చేస్తున్నాము. దీనిపరంగా ముందుకు తీసుకెళతావు. దీనితోపాటు గౌరవ సభ్యులకు తెలుపుతున్నాను.

ఇండస్ట్రీలకు సంబంధించి మాట్లాడిన దానిపై అనేక ప్రశ్నలు అడిగారు. వివరిస్తాను. Now, I am going to Industries. ఈరోజు తెలంగాణ పారిశ్రామిక రంగానికి, ఐటీ రంగానికి సంబంధించి డిసెంబర్ 2023 నుండి ఇప్పటి వరకు మొత్తం రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను మనం ఆకర్షించడం జరిగింది. వీటిద్వారా 91 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి నాంది పలికాము.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

ఇందులో 2024 జనవరిలో దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికలో రూ.40 వేల కోట్లు అమెరికా మరియు దక్షిణ కొరియా పర్యటనలో రూ.34,500 కోట్లు, సింగపూర్ పర్యటనలో రూ.4,500 కోట్లు, జనవరిలో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికలో కనివినీ ఎరగని రీతిలో లక్షా 78 వేల కోట్ల రూపాయలు గత ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలో ప్రకటించిన మెగా ప్రాజెక్టులు అధ్యక్షా. అదేవిధంగా IT and Life Sciences సంబంధించిన అభివృద్ధి దేశవ్యాప్తంగా ఉన్న Global Capability Centres (GCCs) ఈ రోజు 20% ఉన్నాయి. గత ఏడాది మాత్రమే Sir, we have to accept the truth we are not here to play politics. అప్పుడప్పుడు బాధకరమనిపిస్తుంది. నేను ప్రతి సందర్భంలో చెబుతుంటాను. In 1992, when the Congress Government, ఆనాడు ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి గారి నేతృత్వంలో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కుకి సంబంధించిన శంకుస్థాపన ఏ రోజు అయితే హైదరాబాద్‌లో చేయడం జరిగిందో ఆనాటి నుండి ఐటీ రంగానికి సంబంధించిన విప్లవం మొదలైంది.

9.40 రా. ఆ రోజు ఉన్న వారి ఆలోచన గురించి నేను ప్రత్యేకంగా చెబుతున్నాను.రాజీవ్ గాంధీ గారు ఆ రోజు టెలిఫోన్స్‌కు సంబంధించి ఒక ఆలోచన చేసి భారతదేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావాలనే ప్రయత్నం చేశారు. తదుపరి పి.వి నర్సింహారావు గారు దాన్ని ముందుకు తీసుకెళ్తూ, ఆనాడు మా ప్రభుత్వం ఇక్కడున్న తరుణంలో ఇక్కడున్న మన సంపద, వనరులు, మైన్స్, మినరల్స్ వంటివి ఉండవచ్చు కానీ మనకున్న గ్రేమాటర్ అంటాం అధ్యక్షా, మేధాసంపదే ఈ రోజు మనకు వెన్నుముకగా నిలిచి మన విద్యార్థులకు సంబంధించిన మేధాశక్తిని ఉపయోగించి ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నంలో ఒక దీర్ఘకాలిక ఆలోచన చేసి ఆ రోజు మొట్టమొదటి సారి ఎస్టీపి పార్కును తెస్తే, వచ్చిన

ప్రభుత్వాలన్నీ కూడా పెద్దఎత్తున ముందుకు తీసుకెళ్ళాలని ప్రయత్నం చేశారు. We are not disputing it.

అధ్యక్షా, మా తరువాత ఇంకొక ప్రభుత్వం వచ్చింది. దాని తదుపరి మా ప్రభుత్వం పది సంవత్సరాలు వచ్చింది. ఆనాడు ఇక్కడ టెక్నాలజీ భారతదేశ స్థాయిలో లేకుంటే ప్రపంచ స్థాయిలో జరుగుతున్న టెక్నాలాజికల్ అడ్వాన్స్‌మెంట్‌ను దృష్టిలో పెట్టుకొని దాంట్లో మనం ముందుగా నిలవాలని అప్పుడున్న ఆలోచన పరంగా ముందుకువెళ్ళాము. ఎప్పుడూ కూడా స్టాటిస్టిక్స్ ద్వారా I will prove myself Sir. I will prove, after two, three years when I come back to you on the Floor of this Assembly, I will reflect. I am not going to do politics Sir.

అధ్యక్షా, ఆ రోజు 5,000 నుంచి 56,000 పై చిలుకు ఎక్స్‌పోర్ట్స్ జరిగాయని నేను ఈ రోజు చెబుతున్నాను. ఆ రోజు ప్రపంచ స్థాయిలో ఉన్న మార్కెట్ వ్యవస్థ ఏవిధంగా ఉన్నది. దేశ స్థాయిలో ఉన్న మార్కెట్ వ్యవస్థకి సంబంధించి ముందుకు తీసుకువెళ్ళే కార్యాచరణలో భాగంగా దిగ్గజాలుగా నిలిచిన గూగుల్ లాంటి అనేక సంస్థలు కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇక్కడకి రావడం జరిగింది. గూగులే కాదు, ప్రధానమైన దిగ్గజాలు చాలా వచ్చాయి. అప్పటి నుంచి ఇక్కడ టెక్నాలజీ మొదలైంది. దాని తరువాత మీరొచ్చారు. దాన్ని నేను కాదనడం లేదు.

ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న టెక్నాలాజికల్ విప్లవాన్ని ఆసరాగా తీసుకొని ముందుకు నడిచే ప్రయత్నం చేశారు. కానీ మాకు ఈ రోజు మరొకసారి అవకాశమొచ్చింది. Now, technology is taking a different shape and a different mode. We are not into pure traditional, computer, knowledge based services or products Sir. Now, we are standing exactly on the cross section. ఈ రోజు ఏఐ గురించి చాలా మందికి తెలుసు. రేపు రాబోయే కాలంలో కూడా మన లెజిస్లేచర్‌కు సంబంధించి, ప్రభుత్వానికిసంబంధించిన అధికారులు గానీ, ఏఐని ఉపయోగించుకొని రాష్ట్ర ప్రయోజనాల పరంగా మనమిస్తున్న సేవలను మెరుగైన రీతిలో ఇచ్చే ప్రయత్నం జరుగుతుంది. These are all disruptive technologies and emergent technologies Sir. ఈ ఎమర్జింగ్ టెక్నాలజీస్‌ని ఏ విధంగా ఉపయోగించుకోవాలని మనం గొప్పగా చెబుతున్నాం, మా సోదరుడు వివేక్ కూడా చెప్పారు. రాష్ట్రానికి 2లక్షల 27వేల కోట్ల రూపాయలు, దాని తదుపరి దాదాపు 2లక్షల 60వేలు ఎక్స్‌పోర్ట్స్ చేశాము. బెంగుళూర్‌కు సంబంధించి దాదాపు 8లక్షల కోట్లు ఎక్స్‌పోర్ట్స్ ఉన్నాయి. Sir, where we are now, if we have to reach next to our counterpart in our neighbouring State which is nearing to Rs. 8 lakh crore exports, when are we going to overtake? I am not disputing. Sir, don't make politics out of here. I am standing here to become... Sir, I am telling you that I am not disputing anything. We are working for the State Sir. మా ప్రభుత్వం అడుగు ముందుకు వేస్తే, అయ్యో మేము ఉంటే ఇది అయ్యేదని అంటారు. మీరున్నా, మేమున్నా, ఒక పాలసీ విధానాన్ని ఆచరించే ఆలోచనలో ఉంటుంది.

(బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

మళ్ళీ అదే మాట్లాడుతారు ఏంటి సార్, అప్పుడున్న ఎకానమీ ఎంత సార్.

అంతర్జాతీయ స్థాయిలో సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన సంస్థలకు ఏ విధమైన మార్కెట్ ఉండేదనే డిటేయిల్స్ ఇస్తాను . Sir, I will give you all the details. I am not disputing. Sir, I am not disputing, I am here to stand. We will definitely compete with the neighbouring State first to Rs. 8 lakh crore exports. we are not just competing Sir, we are justcomparing Sir. 56వేల కోట్లు ఉన్నది మేము దాదాపు 2లక్షల ఎక్స్‌పోర్ట్స్ చేసామని అంటున్నారు. అది గొప్పతనమా సార్. మీరున్న, నేనున్న, ఇంకేవరున్న పెరుగుతుంది. అప్పుడున్న టెక్నాలజీని ఉపయోగించుకొని, ఇక్కడున్న మేధాశక్తితో మీరు చేశారు, కావచ్చు. మేము కూడా చేసేది ఉంది. We will tell Sir, everything we will tell. సార్, నేను ఒక్కటే చెబుతున్నాను. Why I am making an appeal is that we don't want to make politics when State's interests are concerned. తెలంగాణకు రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన అంశంలో దయచేసి రాజకీయం చేయకండి. Don't scare our investors and don't scare our investments. నేను మీకు అన్ని వివరంగా చెబుతాను.

అధ్యక్షా, 2022-23, 2023-24లో విషయానికి వస్తే 2022-23లో 31% సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్ మెరుగుపడ్డాయి. అప్పుడు ప్రభుత్వంలో మీరే ఉన్నారు. మీరు చెప్పమని అంటున్నారు కదా నేను చెబుతున్నాను. I am not taking into the wrong side. I don't want to make politics. 2023-24లో కూడా వారే ఉన్నారు. మేము డిసెంబర్‌లో వచ్చాము. 31% నుంచి 11% ఎక్స్‌పోర్ట్స్ పడిపోయాయి. Who is responsible? I am not making you responsible. Why because, technology was changing Sir. You just understand the point. Sir, from 31% it has come down to 11%. I am not disputing when technological advancements are taking shape in a different way. That would have been the result or your policies and your focus which were differen. It may be the result of it. Sir, I am telling you the statistics. I am here to state and I don't want to run away from anything.

(బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

MR.PANEL SPEAKER:- Let him continue, don't disturb in between. Don't make any running commentary.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- ఈ రోజు 31% నుండి వారి హయాంలోనే 11% తగ్గింది. మార్చి నెల మాసం తరువాత మా ప్రగతి నివేదిక వస్తుంది. ఆ ప్రగతి నివేదిక మార్చి నెల తరువాత వస్తుంది. సార్, కొంచెం నేను చెప్పేది వినండి. నివేదిక ఎప్పుడు వస్తుందనేది వారికి కూడా తెలుసు. Six months, officially they don't declare and at the pace in which we are going, I am telling you, you were at 11% and we are right now at 22% Sir. After I got the official records, Sir I am telling about the six months. For this six months after March we will get, I will show you. నేను అవన్నీ చెప్పకుండానే మాట్లాడను వివేక్ గారు. నేను పాలిటిక్స్ చేయదలచుకోలేదు. నేను ఈ రోజు 11% ఎందుకు తగ్గిందో కూడా పాజిటీవ్‌గా ఆలోచన చేశాను. మా అధికారులు చెప్పగానే 11% ఎందుకు తగ్గింది అని చూశాను. When technology is taking a different route, అదంతా కూడా గ్లోబల్ మార్కెట్‌కు అనుసంధానం అయి ఉంటుంది. ఈ రోజు నేను, మా తుమ్మల నాగేశ్వర రావు గారో, కృష్ణారావు గారో ఈ విధంగా చేయాలని చేస్తే ఇది కుదరదు. ఈ రోజు నా స్థానంలో తుమ్మల నాగేశ్వర రావు గారున్న ఈ ఎక్స్‌పోర్ట్స్ పెరిగేవి పెరుగుతాయి కానీ, ఇన్వెస్టర్స్‌కు గానీ, ఐటి సంబంధించిన ఎంట్రపెన్యూర్స్‌కు పాజిటీవ్ వేలో ఒక ఆలోచన, ఒక దృక్పథం, ఒక ట్రస్ట్, ఒక కాన్ఫిడెన్స్ ఇస్తే ముందుకు సాగుతుంది. We are trying to provide, we never disputed. మా ముఖ్యమంత్రి గారు స్వయంగా రెండుమూడు సందర్భాల్లో చెప్పారు. Take it as very positive. We just want to continue the policies. We are never vindictive.

9.50 రా. మీ పాలసీలను బ్రేక్ చేయాలని ఎప్పుడూ చూడలేదు. ఈ రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి ఉపయోగపడే ఎలాంటి పాలసీ విధానం ఉన్నా దానిని తప్పకుండా ముందుకు తీసుకువెళతాము. ఐ.టి పాలసీ గాని, మునిసిపల్ శాఖకు సంబంధించిన ప్రయోజనాల పాలసీ గాని, ఇతర పరిశ్రమలు, వ్యవసాయ రంగానికి సంబంధించింది గాని, ఎడ్యుకేషన్‌కు సంబంధించింది గాని కచ్చితంగా ఏదైనా గాని we are going on a positive mode. గత ప్రభుత్వం నెగటివ్‌గా తీసుకుంటే నేను ఏం చేయలేను. We are not on a negative mode. Please try to understand. I am telling you. Now, మీ అందరి సహకారంతో మీకున్న అనుభవాన్ని కూడా కచ్చితంగా షేర్ చేసుకుంటాము. మా మిత్రుడు కేటీఆర్ గారు సభకు రాలేదు, వారికున్న అనుభవాన్ని కూడా షేర్ చేసుకుంటాము. We don't have differences. We would like to learn and we would like to evolve . The technology when it is transforming in the State in a different turn, we would like to be leaders, we would like to be the leaders for tomorrow's technology. So we will share whatever the knowledge we have, and whatever knowledge they have, we would like to share it, and we are inviting you also in whatever form. ఈ తెలంగాణ రాష్ట్రాన్ని ఐ.టి రంగంలో మొదటి స్థానంలో నిలిచేందుకు మీరిచ్చే ఆలోచనను కూడా తీసుకొని ముందుకెళ్లే ప్రయత్నం చేస్తాము. మీకు ఆరు నెలల్లో వస్తుందని నేను చెప్పాను, మా అధికారులు మే మాసంలో వస్తాయని చెబుతున్నారు. we will

come back to you. If you are going down, కచ్చితంగా మేము ఎగ్జామిన్ చేసుకుంటాము లేకుంటే నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిలో అక్కడి ప్రమాణాలు తీసుకొని ముందుకు తీసుకుపోయే ఆలోచన చేస్తాము. ఈ రోజు ఒక మంచి వాతావరణం ఉంది, ఒక బెస్ట్ ఎకో సిస్టమ్ ప్లాట్ ఫామ్ చేసుకొని మేమున్నాము. చాలా మందికి కొత్త ప్రభుత్వం రాగానే చాలా అపోహలు ఉంటాయి. పక్క రాష్ట్రాలకు సంబంధించి ఏ విధంగా జరిగిందనేది మీరు చూశారు కాబట్టి మనకు ఆ విధంగా జరుగకూడదు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి అలా జరుగకూడదని వస్తూ, వస్తూ We will continue the policies మన ఇండస్ట్రీస్‌కు, మన ఇన్‌వెస్టర్లకు, మన కొలాబరేటర్స్‌కు, మన పార్ట్‌నర్స్‌కి మేము పాలసీ విధానంలో మార్పు తీసుకురాము, గత ప్రభుత్వం మంచి కోసం చేసిన ప్రతి పాలసీని కొనసాగిస్తామనే విధంగా వారికి ఒక ట్రస్టు, ఒక కాన్ఫిడెన్స్‌ను క్రియేట్ చేశాము. Please try to understand, ఆ ట్రస్టును ముందుకు తీసుకెళ్లే కార్యచరణలో భాగంగానే అహర్నిశలు కృషి చేస్తున్నాము. It is not about a simple exercise Sir. ఈ రోజు వారు చేసింది కాదు మేము కొత్తగా మొదలు పెట్టి పది సంవత్సరాలు మేమేదో చేస్తామని కాదు. ఈ రోజు మన రాష్ట్రం యాభైవ స్థానంలో ఉంటే ఒకటవ స్థానానికి తీసుకొని పోయే కార్యచరణకు ప్రయత్నం చేస్తున్నాము. We will bring out new policies which are relevant, which are required for this age, for this moment, we will try to get new policies Sir. But how can we come up with so many new policies in the process of 14 months Sir? గ్లోబల్ కేపబిలిటీకి సంబంధించి నేను స్వయంగా ఎక్స్‌పీరియన్స్ చేస్తూ ఉంటాను. I will try to learn what they need. గ్లోబల్ కేపబిలిటికి సంబంధించి ఫ్యూర్ టెక్నాలజికల్ సెంటర్స్‌గా చేసే సందర్భంలో బ్యాక్ ఆఫీసర్స్‌గా ఆనాడు మొదలు పెట్టారు. రెండు దశాబ్దాల క్రితం ఈ బ్యాక్ ఆఫీసర్స్ కావద్దు ఇదే కంపెనీకి సంబంధించిన ప్రొడక్ట్ కావాలనే ఆలోచనలో ఉన్నాము. We would like to change from a back office to a value proposition centre ఏ విధంగా చేయాలని మా పాలసీ విధానంలో ఒక ఆలోచన చేస్తున్నాము. Please try to give us advice and suggest how to make our global capability centres as global value centres. This is the proposition whichwe are trying to make. We are experimenting it. గ్లోబల్ కేపబిలిటీకి సంబంధించి అనేక సందర్భాలలో మాట్లాడుతున్నప్పుడు ఇప్పుడు మేము రాగానే వచ్చిన ప్రధాన సంస్థలు కొత్త జీసీసీలకు సంబంధించి, హైదరాబాద్ ఈ ఎకో సిస్టమ్‌లో 70 జీసీసీలను కొత్తగా తీసుకురావడం జరిగింది. దీంట్లో FedEx, ZF Lifetec, Amgen, recently Amgen company it supposed to be a Life Sciences.

ఒక ప్రధానమైన సంస్థ మొత్తం ప్రపంచ వ్యాప్తంగా లైఫ్‌సైన్స్‌కు సంబంధించిన సంస్థలలో మొదటి రెండు ర్యాంకులో ఉంటుంది. They had come and opened a GCC Centre here Sir. అదే ప్రాధాన్యత కలిగిన లైఫ్‌సైన్సెస్‌కు సంబంధించిన అంశం ever rock. గతంలో ఎప్పుడూ లేని విధంగా మొత్తం ఇండియన్ లెవల్‌లో ఒక హాస్పిటాలిటీ సెక్టార్‌కు సంబంధించి అంటే హోటల్ రంగమో లేక సేవా రంగానికి సంబంధించో ఈరోజు ఒక మారియేట్ అనే సంస్థను ముఖ్యమంత్రిగారు అమెరికా వెళ్లినప్పుడు వారికి సంబంధించిన రెప్రజంటేటర్స్ కూర్చొని మాకు ఈ విధమైన టాలెంట్ ఉందని this is our ecosystem what we have, please come and partner with us అని చెప్పారు. దాంట్లో భాగంగానే మారియట్ హోటల్ చైన్‌కు సంబంధించి ఒక జీసీసీ మొట్టమొదటి సారి భారతదేశంలోనే వచ్చింది. వారు వచ్చిన తరువాత there are about 3 or 4 hotel chains which are showing interest in us we may try to break. మీకు అందరికీ సింపుల్ లాంగ్వేజ్‌లో చెబుతాను. మనం ఏదైనా షాపింగ్ సెంటర్‌కు వెళ్లినప్పుడు జనరల్‌గా ఇన్వెస్టర్ కూడా ఈ విండో షాపింగ్ చేసుకుంటూ పోతారు.హైదరాబాద్, బెంగుళూరు, పూణె, తమిళనాడు పోతూ ఉంటారు, అన్ని ఇండస్ట్రీస్‌కు గాని whoever has the best ecosystem దానితోబాటు subsidies, incentives, how do we propagate, we are always in the competition Sir. I keep telling.. నేను నా ఊరికి వెళ్లినప్పుడు ఒక మిత్రుడు కలిసి సార్ మీరు ఏం చేస్తుంటారు ఈ మధ్య అక్కడికి, ఇక్కడికి చాలాసార్లు వెళ్లారని అడిగితే

I told in a simple language అతనికి అర్థమైతదో లేదో అని మా మిత్రుడికి నేను అక్కడికి, ఇక్కడికి వెళ్లిన సందర్భంలో సేల్స్‌మెన్‌గా యాక్ట్ చేస్తాను అని చెప్పాను. ఈరోజు జరుగుతున్న పరిణామాలు స్పష్టంగా మా వివేక్ గారికి తెలుసు వారి నాయకుడు కేటీఆర్ గారికి తెలుసు. ఇలాంటివి జరుగుతున్న సందర్భంలో ఇన్వెస్టర్లను ఏ విధంగా ఆకర్షించాలనే ప్రయత్నం కొనసాగుతూనే ఉంటుంది. కొన్ని సంస్థలు మాకు పోర్టు కావాలని అడుగుతారు. పోర్టునైతే మనం తీసుకురాలేము కదా? When there is a sea or a port, they can only allow కానీ పోర్టు కావాలని అన్నప్పుడు తీసుకొచ్చి ఇక్కడ పెట్టలేము. They will actually go for the port based State Sir. ఆ విధంగా మీరు అడిగిన మూడు ప్రస్తావనలకు తీసుకువస్తున్నాను. ఈరోజు Evernote Marriott, HCL వంటి ప్రముఖ సంస్థలు కూడా ఉన్నాయి. Microsoft, Cognizant, HCL Tech, Infosys and Wipro హైద్రాబాద్‌లో కొత్త క్యాంపస్‌లు ప్రారంభించారు. భారీ విస్తీర్ణంతో ఇంతకుముందు ఉన్నప్పుడు కూడా ఎక్స్‌టెన్షన్ ప్రణాళికలు ప్రకటించడం జరిగింది. లైఫ్‌సైన్స్ రంగంలో గత ఏడాదిలో 36 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో ఒక సంవత్సరంలో 140కి పైగా కొత్త ప్రాజెక్టులను ఆకర్షించాము. హైద్రాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ యూనిట్‌లను ఏర్పాటు చేయడానికి Dr. Reddy's Labs, Aurobindo, Gland Pharma, Bharat Biotech, Biological events వంటి 17 ఫార్మా కంపెనీలతో 10,700 రూపాయల పెట్టుబడి ఎమ్ఓయూలు ఈరోజు ఒప్పందం చేసుకున్నాము, అది మీరు కూడా చూశారు. హైద్రాబాద్‌లో ప్రముఖ AI-ready data centre hub అభివృద్ధి చేసుకున్నాము అదే ప్రయత్నంలో ముందుకు సాగుతున్నాము. Amazon, Microsoft, STT and RM Capital, Element Holdings etc. are the Global companies వంటి గ్లోబల్ కంపెనీల నుండి హైపర్ స్కేల్ ఆఫ్ డేటా సెంటర్ నుండి లక్ష కోట్ల పైబడి పెట్టుబడులు వచ్చాయి. How do we translate these MoUs into action. It is our responsibility, it is the biggest challenge what we have. ఏం రాలేదు, ఏం రాలేదు అనే బదులు వీళ్లు వచ్చారు ఈ విధంగా చేయండని చెప్పండి. No, I will tell you that also Sir. మ్యానుఫాక్చరింగ్ రంగంలో హుందాయ్ Sir, I would like to mention మా మిత్రుడు నాకు బాగా సుపరిచుతుడు. Premier Energies ఇదే సంవత్సరంలో Sir, in Manufacturing unit, Hyundai, Premier Energies, Regenesis, Lenskart, Lenskart is the world's largest optical manufacturers Sir. Even though it is Bangalore based, we got the Lenskart. Crompton Greaves, Godrej, JSW, Tata Saffron, Azad Engineering వంటి ప్రముఖ కంపెనీలు ఈ మెగా ప్రాజెక్టులకు సంబంధించి ఏర్పాటు చేస్తున్నారు.

10.00 రా. Two units of premier energies. ఈ ప్రాజెక్టులన్నీ వేగంగా అమలుకావడానికి మేము అన్ని కంపెనీలతో సన్నిహితంగా పని చేస్తున్నాము. TG-iPASS డేటా ప్రకారం డిసెంబర్ 2023 నుండి మార్చి 2025 వరకు రాష్ట్రంలో మొత్తం పరిశ్రమలకు సంబంధించి 2,332 పరిశ్రమల ప్రాజెక్టులకు అనుమతులివ్వడం జరిగింది. వీటిద్వారా రూ. 23,608 కోట్ల పెట్టుబడులు మరియు 69,900 ఉద్యోగ అవకాశాలు లభించబోతున్నాయి.

మా ప్రభుత్వం వచ్చిన తరువాత Industrial infrastructure projectsకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగానే Integrated industrial infrastructure parkను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో డెవలప్ చేయడం జరిగింది. NIMZ Zaheerabad, Future City, ఫార్మా విలేజెస్ మరియు హైదరాబాద్– విజయవాడ రహదారిపై Industrial corridor development కోసం ప్రారంభించాం. I would like to thank also. ఇందులో మాకు భేషజాలు లేవు. NIMZ Zaheerabadకు సంబంధించి 3,400 ఎకరాల్లో, రూ. 2,500 కోట్ల పెట్టుబడితో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నాము.

మా ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల తరువాత కేంద్ర మంత్రివర్యులు దీనికి సంబంధించి వారు వచ్చినప్పుడు వారితో సంప్రదింపులు చేసి మేము మరియు ముఖ్యమంత్రి గారు మాకు దీనికి నిధులివ్వాలని ప్రత్యేక ప్రస్తావన చేయడం జరిగింది. కేంద్ర మంత్రివర్యులు వారి కేబినెట్‌లో టేబుల్

ఐటెమ్‌గా తీసుకొని వారు మనకు నిధులు ఇప్పించడం జరిగింది. అందుకు మేము కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

ఖచ్చితంగా మీరు land acquisition చేసి ఉండవచ్చు. కానీ, దానిని అక్కడే ఉంచకుండా మేము ముందుకు తీసుకువెళ్లడం జరుగుతోంది. నాకు అన్ని తెలుసు, I have been part and parcel of the story, I am not disputing it. గీతారెడ్డి గారు భారీ పరిశ్రమల శాఖా మంత్రిగా ఉన్నప్పుడు, ఆరోజు వారు చేసిన ప్రయత్నం అది. దాని తదుపరి గత ప్రభుత్వం దానిని విస్తరించడం జరిగింది. దానిని గతంలో మేమే ప్రారంభించడం జరిగింది, వారు దానిని విస్తరించారు, ఇప్పుడు దానిని మాకు మరింత విస్తరించే అవకాశం దొరికింది, మేము చేస్తాం. NIMZ Zaheerabadను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయడానికి Automobile Industrial units, Heavy Engineering units, Green Technology units projectsకు సంబంధించిన పెట్టుబడులను ఆకర్షిస్తున్నాము. మనందరికీ తెలిసిన విధంగా హైదరాబాద్ ఫార్మా క్యాపిటల్‌గా ఉన్నందున, ఈ రంగంలో మనకు ఉన్న అనుభవంతో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించాలని కొన్ని నిర్దేశిత ప్రాంతాల్లో ఫార్మా విలేజేస్‌ని అభివృద్ధి చేయాలన్న ప్రణాళికలు తయారు చేయడం జరిగింది. అత్యంత ఉన్నత స్థాయి ప్రమాణాలతో పర్యావరణాన్ని పాటిస్తూ Zero Liquid Discharge (ZLD) technologyలను అభివృద్ధి చేయడం జరుగుతుందని, మేము గతంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రారంభించి అభివృద్ధి చేసిన Genome Valley , ఇది ఆసియా ఖండంలోనే అతి పెద్ద Life sciences projectగా ఉంది. అది ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రారంభించడం జరిగింది. దానిని మరింత expand చేయడానికి 200 ఎకరాలను కేటాయించడం జరిగింది. సార్ ఈరోజు మంచి చేస్తేనేమో వాళ్లు చేశామని అంటారు, ఏదైనా పొరపాటు జరిగిందో, లేదో మేమను చేశామని అంటరా సార్. అనుకోనివ్వండి సార్, వారి భ్రమలో వారిని ఉండనివ్వండి.

మాకు కావాల్సింది ఏమిటీ అధ్యక్షా. మనకు పెట్టుబడులు రావాలి, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పెరగాలి. పరిశ్రమలు రావాలని ప్రయత్నం చేస్తే వారు ఏమి చేశారో మీరు చూశారు. కలెక్టర్‌నే చంపబోయిండ్రు. కానీ, అవన్నీ పక్కన బెట్టి, ఈరోజు నేను చెబుతున్నాను. ప్రపంచ స్థాయిలో పెద్ద Life Sciences cluster Genome Valley తరహాలో 4000 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగానే 17 ఫార్మా దిగ్గజాలతో అవగాహన కుదుర్చుకోవడం, ఈ 17 ఫార్మా దిగ్గజాలతో సుమారుగా రూ.1075కోట్లతో ఎం.ఓ.యు. చేసుకోవడం జరిగింది. పెద్ద ఎలక్ట్రానిక్ హబ్‌గా డెవలప్ చేసే భాగంలో, కొత్త ఎలక్ట్రానిక్ పార్కును కూడా డెవలప్ చేస్తున్నాము. ఎరోస్పేస్ రంగానికి సంబంధించి పరిశ్రమలు ప్రోత్సహించడంతోపాటు, కొత్తగా రెండు ఎరోస్పేస్ మరియు డిఫెన్స్ పార్కులను కూడా డెపలప్ చేస్తున్నాము.

మా ప్రభుత్వం జిల్లాల అభివృద్ధికి కూడా అత్యంత ప్రాధాన్యతను తీసుకుంటుంది. Tier-2, Tier-3 citiesలో కూడా, కేవలం హైదరాబాద్ వరకే పరిమితం కావద్దు. Hon'ble Panel Speaker Sir, you told. మీరే చెప్పడం జరిగింది. హైదరాబాద్ నగరానికే పరిమితం చేయకుండా, క్రింది స్థాయి నగరాలైన ద్వితీయ, తృతీయ స్థాయి నగరాల్లో కూడా అభివృద్ధిని ప్రోత్సహించాలని చెప్పడం జరిగింది. ఇటు పరిశ్రమలు గానీ, ఇటు ఐటి గానీ, ఇటు లైఫ్ సైన్సెస్ గురించి కూడా ఆలోచన చేస్తున్నాము as to how to develop it. దానికి సంబంధించి ఒక పాలసీనీ తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాము. అక్కడ incentive subsidy పెద్దఎత్తున చేయాలని నిరంతరం ప్రయత్నం చేస్తున్నాము.

వారు కొన్ని ఐటి పార్కులు కట్టారు. Tier-2, Tier-3 citiesలో మంచి ఆలోచనతోనే కట్టి ఉంటారు. కానీ, అక్కడ కంపెనీలు లేవు. Yes, I am telling you, I am not disputing you what you are telling. ఆ కంపెనీలు రావాలంటే ఏవిధమైన వాతావరణం కల్పించాలనే ఆలోచన చేస్తున్నాము.

శ్రీ వల్లా రాజేశ్వర్ రెడ్డి (మైక్ లేకుండా):- ఉన్నవాటిని చెడగొట్టకండీ.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- సార్ మీరు చెడగొడుతా ఉన్నారు. మీరు భయపెట్టిస్తున్నారు. ఇప్పుడు మా ప్రభుత్వంలో పెట్టుబడులు వస్తే వారికేమో పోయినట్టు. ఆఫీసర్లను కొట్టే కార్యక్రమం మీరు చేస్తున్నారా? మేమా? అయినా గానీ, ఆఫీసర్లను కొట్టి, భయభ్రాంతులను సృష్టించినా.... మేము దావోస్‌కి పోయినప్పుడు వీళ్లు సృష్టించిన అరాచకత్వం ఎంతవరకు ప్రభావితం అవుతుందో అని అనుకున్నాం. కానీ, రూ.1,78,000కోట్లు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తాం, మీరు ముందుకు నడవండీ, ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా అని మాకు ధైర్యాన్ని ఇచ్చారు. ఈరోజు ఆవిధంగా కాకుండా మేము వాతావరణాన్ని చెడగొట్టడానికి లేము. వాతావరణాన్ని మరింత మెరుగుపరిచే ప్రయత్నం చేస్తున్నాము.

PPP Modelలో Industrial Park అభివృద్ధి చేస్తే, వారే పెట్టుబడిదారులను, వారే పారిశ్రామివేత్తలను తెచ్చే కార్యక్రమం చేస్తారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు, అదేవిధంగా మా ప్రభుత్వ ఆలోచన Sri City, it is one of the kind, ఎకనామిక్ గ్రోత్‌కి దోహదపడుతోంది ఆ రాష్ట్రంలో. ఆవిధమైన industrial parks రావాలనే ధృక్పథంతో ముందుకు పోతున్నాము. దానిలో ప్లస్, మైనస్‌లు ఏవిధంగా ఉన్నాయో బేరీజు వేసుకొని, అనిరుధ్ గారు ఒక ప్రతిపాదన తీసుకువచ్చారు. దానిని ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమం చేస్తాం.

అధ్యక్షా, మా ప్రభుత్వం జిల్లాలకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచనతో ఉంది. ఈ ప్రభుత్వం ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ, పి.హెచ్.సి. కేటగిరీలకు సంబంధించిన యూనిట్స్ విషయంలో కూడా మా ప్రభుత్వం ఆలోచిస్తుంది. గత ప్రభుత్వంలో పూర్తి నిర్లక్ష్యానికి గురైన చిన్న, మధ్యతరగతి పరిశ్రమలకు సంబంధించిన ప్రోత్సాహం ఇవ్వడం గురించి నేను ప్రస్తావన తీసుకువస్తున్నాను. కొవిడ్ సమయంలో మా నాయకుడు రాహుల్ గాంధీ గారు ఆనాడు చెప్పడం జరిగింది. MSME is important అని చెప్పడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకొనే MSMEకి సంబంధించి. ఎందుకంటే, MSME is the largest employment potential generator. దానికి సంబంధించి మొట్టమొదటిసారీ ఒక పాలసీని తీసుకురావడం జరిగింది. అన్ని డిపార్ట్‌మెంట్లకి సంబంధించిన డేటాను మానిటర్ చేస్తూ పరిశ్రమలు మూతపడిపోకుండా ఎలా దానిని ముందుకు తీసుకుపోవాలి, ఏవిధమైన చర్యలు తీసుకోవాలనే ఆలోచన చేస్తున్నాము. అలాగే మరో పక్క మహిళలకు సంబంధించి పారిశ్రామికవేత్తలను కూడా ప్రోత్సహిస్తూ, ఇంతకుముందు చెప్పినట్లు అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో, 119 నియోజకవర్గాల్లో మహిళా సాధికారతకు సంబంధించి వారిని కోటీశ్వరులను చేయాలనే ఒక ప్రయత్నంలో భాగంగా, Mega Industrial Park ఏర్పడ్డప్పుడు, ఒక Mini Industrial Park for women కూడా ఇవ్వడం జరుగుతుంది. అందుకొరకు ఇప్పటివరకు 20 నియోజకవర్గాల్లో స్థలాలను గుర్తించడం జరిగింది.

10.10 రా. మహిళలకు సంబంధించి వీటన్నింటినీ కూడా చేయడం జరుగుతుంది. Skill University, this is our pet project. I am not disputing it Sir. ఈరోజు నైపుణ్యం పెంచే ఆలోచనతో, I won't say much about it, only broadly I will tell Sir. If you have any suggestions, please tell us in writing. స్కిల్స్ యూనివర్శిటీకి సంబంధించి ప్రైవేటు రంగంలో, there is a gap between academia and industry. This is a simple logic. మనం అనేకమందిని డిగ్రీలు చదివిపిస్తున్నాం, పీజీలు చదివిపిస్తున్నాం. వివిధ ప్రొఫెషనల్ కాలేజీలలో ఉత్తీర్ణులై బయటికి వస్తున్నారు. ఇంకొక ప్రక్కన పరిశ్రమలకు సంబంధించి వారికి అనుగుణంగా నైపుణ్యం కలిగినటువంటి వారు దొరకడం లేదని వారు అభిప్రాయబడుతున్న తరుణంలో, అనేకమంది పారిశ్రామికవేత్తలతో మాట్లాడుతున్నాం. ఇంతమంది ఇంజనీర్లు, ఇంతమంది గ్రాడ్యుయేట్స్, ఇంతమంది మేనేజ్‌మెంట్ రంగం నుంచి గ్రాడ్యుయేట్స్‌ను మేము ప్రొడ్యూస్ చేస్తుంటే, మీరెందుకు వీరిని సెలెక్ట్ చేయడం లేదు, ఇన్ని పరిశ్రమలున్నాయి, ఏం చేస్తున్నారు? అనంటే, సార్, నైపుణ్యానికి సంబంధించిన అంశం వచ్చినప్పుడు దాన్ని మేము అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో మేము ఆ ప్రొడక్టుని ముందుకు తీసుకెళ్ళాలంటే, మాకు సంబంధించిన నైపుణ్యం

ఉన్నవాళ్ళు కావాలి. అకాడమియాకు సంబంధించి ఈరోజు యూనివర్శిటీలలోంచి వస్తున్న విద్యార్థులకూ, ఇక్కడికీ సంబంధం ఉంటలేదు. There is a gap. Skill gap నివారించేందుకు ఒక స్కిల్స్ యూనివర్శిటీ, మొట్టమొదటిసారిగా భారతదేశంలోనే ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ప్రభుత్వపరంగా ఏర్పాటు చేయడం జరుగుతోంది. Under Public Private Partnership (PPP) model. దానిలో... మేము చెప్తున్నాం..., భగవంతుని ఆశీస్సులతో, మేము మొదలుపెట్టిన అడుగుకి సంబంధించి ఈరోజు అనేకమంది మేము కూడా భాగస్వాములవుతామని ముందుకువచ్చారు. ఈరోజు ఐదు రంగాలకు చెందిన నిపుణులతో, పెద్ద పారిశ్రామికవేత్తలతో ఈరోజు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని, ఒకటే సంవత్సరంలో not much of time we derived out of it. ఒకటే సంవత్సరంలో స్కిల్స్ యూనివర్శిటీకి సంబంధించిన వీసీని ఏర్పాటుచేశాం, సిబ్బందిని ఏర్పాటుచేశాం, పరిశ్రమల రంగంలోనే దిగ్గజంగా నిలిచిన మహీంద్ర కంపెనీకి సంబంధించిన ఛైర్మన్, ఆనంద్ మహీంద్ర గారిని కోరాం. ఛైర్మన్‌గా వారిని రావాలని ముఖ్యమంత్రిగారు కోరిన వెనువెంటనే వారు రావడం జరిగింది. The Government will only be a facilitator and we don't want to intervene in it. ఈ రోజు మేము ఐదు రంగాలకు సంబంధించి Life Sciences ఎవరు చెప్తున్నారు? అధ్యక్షా. రెడ్డి ల్యాబ్స్‌కు సంబంధించి, ఆ పరిశ్రమకు సంబంధించినవారే ఇక్కడకు వచ్చి, టీచ్ చేసి, ఇక్కడ ప్రవేశం పొందిన విద్యార్థులకు వారు నైపుణ్యాన్ని అందజేసి, దాదాపు వారే తీసుకునేటువంటి, మిగతావారికి కూడా లైఫ్ సైన్సెస్‌కు సంబంధించిన దానిలో అవకాశం పొందేటువంటి కార్యక్రమం, ఆ విధంగా ఐదు రంగాలు..., మొత్తం ముప్పైమూడు, ముప్పైనాలుగు రంగాలకు సంబంధించి, దానికితోడు ఈ emerging technology i.e. Artificial Intelligence గానీ, Cyber Security గానీ, Data Analyst గానీ, ఈ రోజు Machine Learning కు సంబంధించి గానీ, రాబోయే రోజుల్లో Quantum Computer గురించి కూడా ఆలోచన చేస్తున్నాం. సో, ఇట్లాంటి రంగాల్లో, ఆ రంగాల్లో నిజంగానే proficient, efficient, influence గా ఉన్న, ఆ పరిశ్రమలలో దిగ్గజాలుగా ఉన్నవారిని ప్రతి ఒక్కరినీ మేము కోరుతున్నాం. హెచ్.సి.ఎల్. వారిని కూడా మేము కోరినాం. Please come and be a partner of our State. మా ప్రయత్నంలో ఆవిధంగా మేము నడుస్తున్నాం. మొదటి సంవత్సరం, మేము ఆలోచన చేసినం, రెండు వందలొస్తారా? మూడు వందలొస్తారా? నాలుగు వందలొస్తారా? ఐదు వందలమందొస్తారా? మనందరికీ కూడా తెలుసు. మా ప్రభుత్వపరంగా మేము చెప్పిన లక్ష్యానికి అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగాలపరంగా కల్పిస్తున్నప్పటికీ, రాష్ట్రంలో 25 లక్షల పైచిలుకు నిరుద్యోగ యువకులు డిగ్రీలు చదువుకొని వెయిట్ చేస్తున్నారు. వారందరి గురించీ ఆలోచన చేయాల్సిన బాధ్యత ఉంది. రేపు, ఈ ఐదు సంవత్సరాల కాలంలో మేము లక్షమందికి ఇప్పిస్తామా? ఐదు లక్షల మందికి ఇస్తామా? పది లక్షల మందికా? పదిహేను లక్షల మందికా? ఇరవై లక్షల మందికా? అని ఒక ప్రణాళిక సిద్ధం చేసుకొని, వీలున్నంతవరకు,అంతమందికీ ప్రైవేటురంగంలో కూడా ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ఈ స్కిల్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేసుకున్నాం. Hub and Spoke model. హైదరాబాదులో ఒక ప్రధాన కేంద్రంగా ఇక్కడ మొదలుపెట్టుకొని, మొత్తం 33 జిల్లాల్లో కూడా ఈ స్కిల్స్ సెంటర్లను ఏర్పాటు చేస్తాం. మీ ఆలోచనా, ఇక్కడున్నటువంటి పెద్దల ఆలోచనల్లో భాగంగానే మొత్తం 33 జిల్లాల్లో కూడా ఈ స్కిల్స్ సెంటర్లను ఏర్పాటు చేస్తాం. అదేవిధంగా, in the next phase, we will go to 119 Constituencies and establish Skill Centres. సో,ఆ ప్లాన్‌లో భాగంగా మీరుకూడా భాగస్వాములు కావాలని నేను కోరుతున్నాను. దీనికి సంబంధించి పెద్ద ఎత్తున, literally, the people are appreciating this idea Sir. నేను కూడా చెప్తున్నాను. The State of Odisha stood as an example. అక్కడొక ప్రైవేటు వ్యక్తి ఈ స్కిల్స్‌కు సంబంధించిన ఒక స్కూల్‌ని మొదలుపెట్టి, పెద్ద ఎత్తున he is doing a great social service Sir. That is also our inspiration. ప్రభుత్వపరంగా నిలిచే కార్యక్రమంలో భాగంగా నడుస్తోంది. So, we will try to learn best

examples from the State of Odisha. In that process, we have gone to Singapore. ఆ సింగపూర్‌కి సంబంధించి కూడా అక్కడున్న ఇన్‌స్టిట్యూట్‌తో ఒప్పందాలు చేసుకొని, మన ప్రాంత విద్యార్థులకు ఉపయోగపడే విధంగా, వారితో ఒక మంచి ఎగ్జాంపుల్‌గా తీసుకెళ్ళే కార్యక్రమం చేయబోతున్నాం.

అదేవిధంగా, ఈ రోజు Telangana Digital Employment Exchangeఅని ఒకటి మొదలుపెట్టాం. ఈరోజు తెలంగాణ ప్రభుత్వం యువతకు ఉద్యోగావకాశాలు అందించడానికి Artificial Intelligence ఆధారిత Digital Platformని ప్రారంభిస్తున్నాం. ఇది నైపుణ్యానికి అనుగుణంగా ఉద్యోగాలను సులభంగా సరిపోలుస్తూ, కంపెనీలతో కనెక్ట్ అయ్యి వారికి ఉద్యోగావకాశాలను నేరుగా కల్పించే కార్యక్రమం. T.G. Leather Industries Corporation. ఈ తోలు పరిశ్రమకు ప్రోత్సాహం చేయడం. మీరు కూడా లిడ్‌క్యాప్‌కు చెందిన విషయంలో అడిగారు. తప్పకుండా, పెద్ద ఎత్తున..., ఇంతకుముందు ఈ లిడ్‌క్యాప్ ద్వారా పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేసుకున్నాం. మొన్నీమధ్య నేను కేంద్ర మంత్రిగారితో కూడా మాట్లాడి ఈ లిడ్‌క్యాప్ తప్పకుండా నిధులు కేటాయింపులు చేయాలని వారిని కోరాం. వారి దగ్గర నుండి స్పందన ఇంకా రాలేదు. మరొక్కసారి తప్పకుండా వారిని కోరతాం. దశలవారీగా లిడ్‌క్యాప్‌కు సంబంధించిన లెదర్‌పార్కులను కూడా common facilities కార్యక్రమం చేస్తామని తెలియజేస్తున్నాము.

ఎం.ఎస్.ఎం.ఇ. క్రింద, ఈరోజు ర్యాంప్ పథకం. ఈ ర్యాంప్ పథకం క్రింద ఎం.ఎస్.ఎం.ఇ. పనితీరుని పెంచడం. దానికి, వేగవంతం చేయడానికి ఒక ర్యాంప్ అనే పథకాన్ని ఉపయోగించుకొని ముందుకు తీసుకెళ్తాం. 2024, ఫిబ్రవరి 8న రూ.117.35 లక్షలతో ఈ ర్యాంప్ ప్రోగ్రామ్‌ను ఆమోదించడం జరిగింది. దానిలో భాగంగా ఈరోజు బడ్జెట్‌లో అనేక అంశాలను చెప్పడం జరిగింది. ఈరోజు చాలామంది మిత్రులు కొన్ని అంశాలను మా దృష్టికి తీసుకొచ్చారు. మరి వాటన్నింటికీ జవాబు చెప్పవలసిన బాధ్యత మాపైన ఉంది. అందరూ కూడా సహకరించాలని మా మిత్రులను కోరుతున్నా.

సభ్యులు వివేకానంద్ గారు అనేక విషయాలను వారడిగారు. మరి, అపోహలో, అనుమానాలో, మరి తెలిసి అడిగారో, లేకుంటే వారి నాయకులు ఖచ్చితంగా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయమని వారిని కోరారో, ఎందుకంటే, వారు చదువుకున్న వ్యక్తి, సోదరుడు, అన్నీ చూస్తూ ఉంటాడు, అన్నీ చేసే ప్రయత్నం చేస్తూ ఉంటాడు. సార్, వివేకానంద్ గారు, వెయ్యికోట్లతో కొండపోచమ్మ నుండి కాకుండా మల్లన్నసాగర్ నుండి ఎందుకు తీసుకొస్తున్నారని అడుగుతున్నారు. అదనంగా ఆరువేల కోట్లు ఖర్చు ఎందుకు అనడుగుతున్నారు. I have written everything Sir. సో, ఈరోజు కొండపోచమ్మసాగర్‌కు సోర్స్‌గా కేశవాపురం ప్రాజెక్టు ఉంది. ఈ రూ.1000 కోట్లతో.... ఇరవై టీఎంసీలు అనేది వాస్తవం కాదు. ఫస్ట్. గత ప్రభుత్వం 2017లో గోదావరి ఫేజ్-2 ప్రాజెక్టుని నిర్మించాలని అనుకుంది. అందులోభాగంగానే కేశవాపురం వద్ద 10 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం కలిగిన రిజర్వాయరును నిర్మించాలని అనుకుంది. రూ.4777.59 కోట్ల వ్యయంతో రిజర్వాయరుతోపాటు సంబంధిత పైపు లైన్లు, త్రాగునీటి శుద్ధి కేంద్రాలు ఇతర అవసరమైన నిర్మాణాలను చేపట్టాలని అనుకున్నది. కానీ, ప్రాజెక్టు నిర్మాణం కోసం సేకరించాలనుకున్న భూమిలో అసైన్డ్ మరియు రక్షణ శాఖకు చెందిన భూములుండడంతో కొన్ని అడ్డంకులు ఏర్పడ్డాయి. వారికి కూడా తెలుసు. దీంతో 2020లో రిజర్వాయరు నిల్వ సామర్థ్యాన్ని 5.4 టీఎంసీలకు తగ్గించారు. దీన్ని ప్రాజెక్టు-ఏ, ప్రాజెక్టు-బి గా చేసి రెండు అనుబంధాల నుండి 10 టీఎంసీల నీరు చొప్పున కొండపోచమ్మ రిజర్వాయరుకు 20 టీఎంసీల నీళ్ళు తీసుకునేలా ప్రణాళికలు చేశారు. తరువాతి కాలంలో భూసేకరణ అడ్డంకి కారణంగా ప్రాజెక్టుని పట్టాలెక్కించలేకపోయారు. ప్రాజెక్టులో జాప్యం కారణంగా అప్పటి నిర్మాణ సంస్థ 2017-18 రేట్లతో ప్రాజెక్టుని చేపట్టలేమని చెప్పి, ప్రస్తుత ఎస్సెస్సార్ ప్రకారం ఒప్పంద రేట్లను సవరించాలని కోరింది. కొండపోచమ్మ నీటి నిల్వ సామర్థ్యం 15 టీఎంసీలు. నీటి నిల్వ సామర్థ్యం 15 టీఎంసీలు. కానీ, మల్లన్నసాగర్ నీటి నిల్వ సామర్థ్యం 50 టీఎంసీలు. అందులో 5 టీఎంసీలు డెడ్‌స్టోరేజ్ నిల్వ కూడా ఉంది. ఆ క్రమంలో

అన్ని విధాలుగా పరిశీలించిన తరువాత, వ్యాప్‌కో మల్లన్నసాగర్‌ను అన్ని విధాలుగా సూటబుల్‌గా నిర్ధారించింది. సవరించిన ప్రతిపాదలనల ప్రకారం, ఈ ప్రాజెక్టుకి అంచనా వ్యయం రూ.5,388.37 కోట్లుగా వాళ్ళే తేల్చారు. మీరన్నట్లుగా రూ.10,000కోట్లు కాదు సార్.

10.20 రా. మీరన్న పది వేల కోట్లు కాదు.. అంతేకాకుండా దీనిని ఘన్‌పూర్ వరకు మాత్రమే చేపట్టాలని చేపట్టారు. ప్రాజెక్టు సిటీ సమీక్షం తరువాత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును రద్దు చేయాలని మా ప్రభుత్వం ఆదేశించింది. Drinking water, గోదావరి ఫేజ్ 2 క్రింద, సప్లై జలమండలి అధికార పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించి ఉంది, జలమండలికి సంబంధించి 13,76,719 మంది వినియోగదారులకు త్రాగునీటిని సరఫరా చేయాలని, అన్ని వర్గాల ప్రజలుంటారు, ప్రతి నెల సగటున 3 వేల కంటే ఎక్కువ కొత్త కనెక్షన్లు జలమండలి మంజూరు చేస్తుంది. హైదరాబాదు నగర త్రాగునీటి అవసరాల కోసం సోర్స్ పెంపుదల, గోదావరి ఫేజ్-1, కృష్ణా ఫేజ్-3, 2015లో జరిగింది. రోజు విడిచి రోజు ప్రత్యామ్నాయ రోజులో జలమండలి త్రాగునీరు సరఫరా చేస్తా ఉండే. Peripheral ORR పలు నివాస ప్రాంతాలలో దాదాపు 2,87,759 కనెక్షన్లకు 3 నుంచి 4 రోజుల వరకు ఒక్కసారి త్రాగు నీరు సరఫరా చేస్తున్నారు. జలమండలికి సంబంధించి మన దగ్గర హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్, మంజీరా ఫేజ్-3,4, ఫేజ్-1,2, ఫేజ్-1 గోదావరి. దీని విషయంలో కూడా ఒకసారి మీరు ఆలోచన చేయండి. హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ అప్పుడు నిజాం కాలంలో కట్టడాలు చేయడం జరిగింది. Okay Sir, అదైనా ఒప్పుకుంటారా.. మంజీరా ఫేజ్-1, ఫేజ్-2 ఎవరు చేశారు? మంజీరా ఫేజ్-3, ఫేజ్-4, సింగూరు, కృష్ణా ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 దీంట్లో ఒకటి ఆనాడున్న తెలుగుదేశం ప్రభుత్వం.. అదే విధంగా, గోదావరి ఫేజ్-1, ఇవన్నీ ఒక 20 సంవత్సరాలు జనాభా గురించి ఆలోచన చేసి, ఇవన్నీ ఆరోజు contemplated and execute చేసిన ప్రాజెక్ట్స్. టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత 10 ఏండ్ల కాలంలో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత, ఈరోజు మేము మొదలుపెట్టిన గోదావరి ఫేజ్-1కు సంబంధించి 2 శాతం పనులుంటే, వారి నాయకులు పోయి నీళ్ళు చల్లుకున్నారు. సంతోషం. జనాభా పెరుగుతా ఉంది. జనాభా ఎంత రేటు పెరిగిందో కూడా చెబుతాం. జనాభా పెరుగుతోంది, తదనుగుణంగా ప్రణాళికలుండాలి, తెలంగాణ ఉన్నంతవరకు మొత్తం మీరే ఉంటారనుకున్నారు కదా, అట్లాంటప్పుడు ఉన్నంతవరకు జనాభా ఎలా పెరుగుతుందో దానికి తగ్గనీటి వసరులు పెంచుకోవాలన్న ఆలోచన చేయాలి కదా? ఈరోజు మేము చెబుతా ఉన్నాం. హైదరాబాదు త్రాగునీటి అవసరానికి కావలసిన 813.28ఎం.జి.డి.లు కాగా, ప్రస్తుతం 568 ఎం.జి.డి.లు మాత్రమే సరఫరా చేస్తున్నారు. అంటే, ఈ గ్యాప్ ఎందుకు ఏర్పడ్డది? పాపులేషన్ పెరిగింది 2014 నుంచి ఇప్పటి వరకు, దాని గురించి ఆలోచన చేయలేదు. రిసోర్స్ ఎక్కడ పెట్టాలనేది ఆలోచన చేయలేదు. గత పదేండ్లలో సోర్స్ కాదు, ఏ ప్రాజెక్టును కూడా సోర్స్‌గా ప్రారంభోత్సవం చేయలేదు. So sorry Sir, ఈరోజు మీరు మా నగరం గురించి మాట్లాడుతారు. మీ మాటలకు భ్రమపడి మిమ్ములను మరొక్కసారి గెలిపించారు. మొన్న మోసపూరితంగా మళ్ళీ గెలిపించారు. సార్, సోర్స్‌కు సంబంధించి మంజీరా ఫేజ్-1, మంజీరా ఫేజ్-2,3,4, కృష్ణా ఫేజ్-1,2,3, గోదావరి ఫేజ్-1 ఇవంతా కూడా కాంగ్రెస్ పార్టీ అప్పుడున్న ప్రభుత్వాల హయాంలో ఆరోజు వారు దూరదృష్టితో చేసిన ప్రాజెక్టు వలన ఈరోజు ప్రజలు ఇంతైనా నీరు త్రాగుతా ఉన్నారు. ఇంతైనా త్రాగుతా ఉన్నారు.. నేను వెనుకాడుతలేను.

(సుంకిశాలది చెప్పాలంటూ పలువురు బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం)

సుంకిశాలది కూడా చెబుతాను. Sunkishala will never give water, త్రాగునీటి అవసరాలకు మిగిలిన లోటుని..

(అంతరాయం)

ఆ త్రాగు నీటికి సంబంధించిన గ్యాప్‌ను నివారించవలసిన అవసరం మాకుంది. అదే విధంగా మల్లనసాగర్ నుంచి 20టిఎంసీలను తీసుకురావాలని ముఖ్యమంత్రిగారు, దానిని పరిష్కారం చేసుకోవాలని ఆలోచన చేసి, రాష్ట్రప్రభుత్వం రూ. 7,360 కోట్లతో గోదావరి

డ్రింకింగ్ వాటర్ సప్లై పథకం క్రింద ఫేజ్ 2,3కి అనుమతిచ్చింది. దీనికి ఏ విధంగా నిధులు తీసుకువస్తామంటే, హామ్ పద్ధతిలో చేపట్టాలనే ఆలోచన చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు కింద 20టిఎంసీల నీటితో హైదరాబాద్ నగర ప్రజల త్రాగునీటి అవసరాల కోసం 17.5 టిఎంసీల మూసీ నది పునర్జీవనం తోబాటు, జంట నగరాలకు సంబంధించిన జలాశయాలు, హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లను నింపడానికి మిగిలిన 2.5 టిఎంసీలను ఉపయోగిస్తారు. ఈ ప్రాజెక్టు 2030 సంవత్సరం వరకు, ఆ తరువాత వచ్చే డిమాండ్‌ను కూడా తీరుస్తారు. మా ఆలోచన ఆ విధంగా ఉంటుంది. ఉన్న వనరులు ఉపయోగించుకొని మేము చేసినాం, మేము చేసినాం అని చెప్పుకోకుండా, ఈరోజు మన పూర్వికులు చేసిన ఘనతను కూడా దృష్టిలో పెట్టుకొని ముందుకు తీసుకువెళ్ళడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

సోదరులు వివేకానంద్‌గారు రాయదుర్గ్, శంషాబాద్ ఏయిర్‌పోర్టు మెట్రోలైన్‌కు సంబంధించి ఎందుకు డ్రాప్ చేశారని అడిగారు. అక్కడ ఎనిమిది లైన్లకు సంబంధించి ప్రస్తుతం ORR, good alternative to Airport on the Western side is a parallel road. Definitely, we will do it Sir. All parts of the City will be developed, not just only the Western part. The new Airport line will connect all parts of the City and also all the existing Metro Rail corridors. That is my commitment and also our commitment Sir. అందుకోసమే చెబుతా ఉన్నాం. We want to defuse.

(అంతరాయం)

ఫేజ్ - 2లో we don't ignore software professionals over there Sir. We will take care of their commuting facilities, వాళ్ళ transport facilities. ఆ మెట్రో రైలు ఎక్కడివరకైతే ఇప్పటి వరకు నడుస్తా ఉందో, ఆరోజు మీరు ఆలోచన చేయలేదు, మేము చేయబట్టే ఈరోజు కొద్ది దూరమైనా వెళ్తా ఉంది. దిల్‌షుఖ్‌నగర్ నుంచి కూడా వస్తా ఉన్నారు. మీరు తప్పుదారి పట్టకండి. మెట్రో కారిడార్స్ ఎక్కడైతే జనసందోహం ఎక్కువ ఉందో dense middle-class areas like Secunderabad, dense middle-class areas where most of the middle-class, the lower middle-class and the poor people are there, definitely we will connect them to Secunderabad, Begumpet, L.B.Nagar and also Old City. We will have Metro Rail connectivity to the Airport Sir. ఏయిర్‌పోర్టుకు కనెక్ట్ చేస్తాం.

ఓల్డ్ సిటీ మెట్రో వర్క్ రూ.500 కోట్ల వర్క్ అలాట్ చేసి ముందుకు నడుస్తా ఉన్నాం. Land acquisition, Road widening works for Metro-Rail ఓల్డ్‌సిటీలో పెద్దయెత్తున ముందుకు సాగుతా ఉన్నాయి. నార్త్ సిటీకి సంబంధించి కూడా neglect చేయట్లేదు. ఇంతకు ముందు చెప్పాం, ఏ విధంగా కారిడార్స్‌ను..

శ్రీ కె.పి. వివేకానంద్:- (మైక్ లేకుండా) ఓల్డ్ సిటీ పనులు ఎప్పటిలోపు పూర్తి చేస్తారు?

శ్రీ డి. శ్రీధర్ బాబు:- రూ. 500 కోట్లు ఇచ్చి పనులు మొదలుపెట్టాం. రెండు సంవత్సరాలనుకున్నాం, మూడున్నరేండ్లు అంతకంటే ముందే తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తాం.

అక్బర్‌గారు కూడా చెప్పారు, అప్పుడు కూడా చెప్పాను, దోనో మిల్కే జాయేంగే అని. నాలుగైదు సంవత్సరాలు, నుష్వి ఉంటావు, నేను ఉంటాను, అవన్నీ మాట్లాడుదాం. These are joint venture projectsగా సహకారం అందీయాలని, అందుకోసమే అనేక సందర్భాలలో మా మహేశ్వర్ రెడ్డిగారిని కూడా మేము మంచి ఆఫీసర్స్‌ను ఉపయోగించుకొని, ప్రధానమంత్రిగారిని కూడా కోరమని కోరుతున్నాను. మన రాష్ట్రానికి సంబంధించిన పెద్దలు కిషన్ రెడ్డిగారిని, సోదరులు సంజయ్‌గారిని కూడా అనేక సందర్భాలలో నేరుగా కోరినాం. ఎందుకంటే, మెట్రో రైలుకు సంబంధించి ఇతర రాష్ట్రాలకిస్తామన్నప్పుడు, ఇతర మెట్రోలకిస్తున్నప్పుడు, మనకెందుకు ఇస్తలేరు, మీ పాత్ర మీరు నిర్వహించాలని అనేక సందర్భాలలో వారికి చెప్పాం. ఇప్పటివరకు కూడా దానిపై చెలనం చూపుతలేరు.

నగరానికి సంబంధించిన అంశం విషయంలో మహేశ్వర్ రెడ్డిగారు తప్పకుండా స్పందించి, మన ప్రధాన మంత్రిగారితో

కూడా మాట్లాడి, తప్పకుండా నిధులు తీసుకువస్తారని ఆశా భావాన్ని వ్యక్తం చేస్తున్నాం.

పెద్దలు మల్‌రెడ్డి రంగారెడ్డిగారు..

శ్రీ కె.పి.వివేకానంద్:- నార్త్ సిటీ చెప్పాలి. (మైక్ లేకుండా)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- నార్త్ సిటీపై ఇంతకు ముందే చెప్పాను కదా. నార్త్ సిటీకి సంబంధించి elevated corridorకు సంబంధించి, మెట్రో కూడా ఫేజ్-2లో తీసుకున్నాం. కేంద్ర ప్రభుత్వానికి ఆమోదానికి పంపాం, అది రాకుంటే మా సొంత నిధులతోని చేస్తామని స్పష్టంగా చెప్పాం. Definitely, internalగానా, PPP మోడలా, ఇంకేమున్నా చేపట్టే కార్యక్రమం చేస్తాం, ఎందుకంటే మీ ప్రాంతం కూడా ఉంటుంది. ఖచ్చితంగా ఆసక్తి ఉంటుంది కనుక, చేస్తాం.

మల్‌రెడ్డి రంగారెడ్డి మెట్రో రైల్ ఎక్స్‌టెన్షన్‌కు సంబంధించి ఎల్.బి.నగర్, హయత్‌నగర్, పెద్దంబర్‌పేట వరకు అడిగారు. ఓల్డ్ సిటీ మెట్రో వర్క్‌కు సంబంధించి కూడా దానిలో భాగంగా ముందుకు తీసుకువెళ్తా ఉన్నాం. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 ప్రపోజల్స్ ఎల్.బి.నగర్, హయత్‌నగర్ అది Government of Indiaకు పంపించడం జరిగింది.

10.30 రా. మెట్రో ఫేజ్-2 తీసుకున్నాము, కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపించాము, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావడంలో జాప్యం జరిగితే మా సొంత నిధులను కేటాయించి చేస్తామని చెప్పాము స్పష్టంగా. గౌరవ సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి గారు కూడా మెట్రోకి సంబంధించిన ఎక్స్‌టెన్షన్ ఎల్.బి.నగర్ నుంచి హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్ వరకు అడిగారు. ఈ ఓల్డ్‌సిటీ మెట్రో పనులను కూడా అందులో భాగంగానే ముందుకు తీసుకుపోతున్నాము. ప్రపోజల్స్ ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించడం జరిగింది. పెద్ద అంబర్‌పేట్ ఎక్స్‌టెన్షన్ కూడా రాబోయే కాలంలో ఆ ఫ్లెక్సిబులిటీ ప్రకారం తీసుకోవడం జరుగుతుంది.

అక్బరుద్దీన్ ఓవైసీగారు ఓల్డ్ సిటీ మెట్రో పనులు ఎంతవరకు వచ్చాయి, గత ప్రభుత్వం విస్మరించింది దీనిని మీరు ఇచ్చినందుకు కృతజ్ఞతలు అని చెప్పారు. అయితే శాంక్షను చేశాము, ఇప్పటివరకు రూ.500 కోట్లను విడుదల చేయడం జరిగింది. ల్యాండు ఎక్విజిషన్ జరుగుతోంది. The proposals along with Phase-II Metro Corridor గౌరవ ముఖ్యమంత్రిగారు మరియు అధికారులు ప్రతి నిత్యం కేంద్రప్రభుత్వంతో చర్చలు కొనసాగిస్తున్నారు. ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తాము.

మూసీ సుందరీకరణ ప్రాజెక్టు - 179 ఇళ్ళను కూల్చారని చెప్పారు. మూసీనది సుందరీకరణ ప్రాజెక్టు కాదు. We are on record and I would like to tell this to the Hon'ble BJLP Leader, Mr. Alleti Maheshwar Reddy. ఇది రెజునువేషన్ ప్రాజెక్టు. It is a source for drinking water. It is also a source for the irrigation water Sir. అక్కడ నల్గొండ జిల్లా వాసులకి కూడా. సుందరీకరణ అనే ఒక కార్యాచరణ తీసుకోలేదు అధ్యక్షా. ఆ ప్రాంతంలో మీరు చెప్పినట్లు ఆ ప్రాంత ప్రజలకి మూసీ పరివాహక ప్రాంతంలో ఉంటున్నటువంటి వారు సుందరంగా గాలి పీల్చాలి, నీరు కావాలనే ఆలోచన దృక్పథం. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే దీని ముఖ్య ఉద్దేశం. 181 ఇళ్ళను స్వచ్ఛందంగా నిర్వాసితులే కూల్చివేయడం జరిగింది. 309 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళు కేటాయించాము. 172 మంది మహిళలకు స్వయం ఉపాధి పథకం క్రింద రెండు లక్షల రూపాయల చొప్పున రుణాలు మంజూరు చేశాము. ప్రాజెక్టులో భాగంగానే ఒక లక్షా నలభైవేల రూపాయలు మహిళా సోదరీమణులకు సబ్సిడీ అందజేశాము. ఈరోజు మూసీ నదికి సంబంధించి మా మహేశ్వర రెడ్డిగారు పదే పదే చెప్తున్నారు. ప్రాజెక్టు కాస్ట్ ఒక లక్ష యాభైవేల కోట్లు అన్నారు ఆయన. అప్పుడప్పుడు మా వివేక్ గారు, మా రాజేశ్వర్‌రావు గారు కూడా అంటారు. ఈరోజు ప్రాజెక్టు పనులు ప్రారంభించడానికి డిపిఆర్ తయారుచేయబడుతుంది. డిపిఆర్ రానపుడు...మీరు కొన్ని అంశాలు అడిగారు. I think I have told the same. ఏదైతే హెచ్‌సిటీ ప్రాజెక్టుకి సంబంధించి ఏడు ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లకు సంబంధించి, అదేవిధంగా మీరు అడిగిన

four lane composite steel guider bridge on pipeline across Fox Sagar నాలాకు సంబంధించి ఆర్.డి.పి అప్రూవ్ అయింది. అదేవిధంగా ఎస్.ఆర్.డి.పి స్టేటస్ అడిగారు. దాని ప్రాజెక్టు కాస్ట్ రూ.1,776 కోట్లు, main flyover was inaugurated on 06-01-2025. ఈ ఆర్.ఒ.బి శాస్త్రీపురం, ఫలక్‌నామా, శిల్పలేఔట్ ఫ్లైఓవర్, ఫోర్ లేస్ ఎలివేటెడ్ కారిడార్స్ from Nalgonda X Roads to Owaisi Hospital via I.S.Sadan and flyovers at Uppal Junction. అదేవిధంగా స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం క్రింద మీరడిగినవన్నీ నా స్పీచ్‌లో చెపుతూ ఈ వివరాలన్నీ మీకు పంపిస్తాను. Similarly, the project cost was made to ECIL. శానిటేషన్‌కు సంబంధించి అడిగారు. Report on GHMC Property Tax Collection గురించి మాట్లాడారు. The collection of Property Tax from 1-4-2004 to 7-3-2025 is Rs.1551.63 Crore. I would like to mention on record that the total collection of Tax is Rs.1,662.34 Crore. Another issue is the control of stray dogs. We will examine the stray dogs menace. Definitely, we will take it on a priority basis Sir. ఆ స్ట్రేడాగ్స్‌కి సంబంధించి ఓవర్ ఎ పీరియడ్ ఆఫ్ టైం ఆ స్ట్రే డాగ్స్ అన్నీ వచ్చేశాయి. వాటికి సంబంధించి డాగ్ పాపులేషన్‌ని ఏ విధంగా ప్రివెంట్ చేయాలి and also prevent the Rabies disease to minimize the Human-Animal conflict, what you have said. The GHMC is conducting ABC by AR programme in accordance with the Animal Birth Control Rules standard operating procedures of Animal Welfare Board of India, the GOI Animal Birth Control ఎందుకంటే మీ అందరికీ తెలుసు చాలా సొసైటీలు ఉన్నాయి. వాటిపరంగా కూడా మేము సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తది. స్ట్రీట్ డాగ్ పాపులేషన్, రేబిస్‌ని కంట్రోల్ చేయడానికి జి.హెచ్.ఎం.సి, జి.ఐ.ఎస్ గురించి ఇంతకుముందు కూడా చెప్పాము. It is a based application for Planning, Management and also for the revenue improvement కోసం చేయడం జరిగింది. ఈ ప్రాపర్టీ టాక్స్ ద్వారా.. అండర్ అసెస్డ్ ప్రాపర్టీలు ఉంటాయి. దాన్ని ఏ విధంగా రేషనలైజ్ చేయాలనే ఉద్దేశ్యంతో డిజిటలైజేషన్ చేస్తే దాని ప్రకారం ముందుకు తీసుకువెళ్ళే కార్యాచరణ చేస్తామని, జిఐఎస్ సర్వే ఇక్కడ మొదలుపెట్టి అన్ని మునిసిపాలిటీలలో కూడా ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తాము. డ్రోన్‌లతోని సర్వే చేయించడం జరిగింది అధ్యక్షా. It completed about 650 Sq. kms. in the GHMC area limits with a 5 centimetre resolution. 13 లక్షల 39 వేల 493 బిల్డింగ్ ఫుట్ ప్రింట్స్, బిల్డింగ్ ఏ విధంగా ఉంది? ఎంత వరకు అసెస్‌మెంట్ పరంగా కానీ రేపొద్దున ఏ విధంగా నిర్మించారు అనేదానికి పూర్తి స్థాయిలో ఫుట్ ప్రింట్స్ మా డిపార్టుమెంటు దగ్గర లభ్యం అవుతాయి. With a total of 8 లక్షల 55 వేల 419 ప్రాపర్టీలను సర్వే చేయించడం జరిగింది. దానిలో 70,535 ప్రాపర్టీలు have undergone quality checks against which 11,555 new properties, 13,682 are under-assessed properties. Change of usage and increase of plinth area without notice of the Department ఐడెంటిఫై చేయడం జరిగింది. Now, our Staff will go and verify ఫీల్డ్ స్టాఫ్ మరియు రెవెన్యూ స్టాఫ్ కూడా వెళ్ళి చూడడం జరుగుతదని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము.

అక్బరుద్దీన్‌గారు, వివేక్ గారు బడ్జెట్‌కు సంబంధించి కేవలం 25 శాతమే రిలీజ్ అయింది అని అన్నారు. నేను ఇంతకు ముందు చెప్పాను, అంతకంటే ఎక్కువ రిలీజ్ అయింది. ఈరోజు GHMC, HMWS&SB, HMRL, HMDA & MRDCL —, బడ్జెట్‌కు సంబంధించి రూ.9,705 కోట్లు కేటాయిస్తే, రూ. 4,241 కోట్లు ప్లస్ రూ.3,134 కోట్లు అడిషనల్‌గా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ద్వారా రిలీజ్ చేయడం జరిగింది. అంటే మీరు చూడండి. రూ.7,305.89 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది అధ్యక్షా. ఈ అడిషనల్ రెవెన్యూకి సంబంధించి ఇంత రిలీజ్ చేయడం జరిగింది.

కోరుట్ల మున్సిపాలిటీ గురించి సోదరులు అడిగారు. TUFIDC నిధులు గురించి కొంతమంది సభ్యులు అడిగారు. అలాగే సంజయ్ గారు అడిగారు. రూ.60.06 కోట్లలో రూ.55.45 కోట్లకు సంబంధించిన వర్క్స్ ఆర్డర్ చేయడం జరిగింది. అందులో గ్రౌండ్ అయింది రూ.47.04 లక్షలు.

మెట్‌పల్లి మున్సిపాలిటీకి రూ.60 కోట్లు అయితే, రూ. 55 కోట్లకు సంబంధించిన వర్క్స్ ఇస్యూ అయితే గ్రౌండ్ అయింది రూ. 48 కోట్లు. అదేవిధంగా పాయల్ శంకర్ గారు మాట్లాడుతూ TUFIDC నిధుల గురించి అడిగారు. లోన్ ప్రొక్యూర్‌మెంట్ జరుగుతావుంది. వారు చెప్పిన ప్రతిపాదనలను తప్పకుండా పరిశీలిస్తాం. అదేవిధంగా పాయల్ శంకర్ గారు గ్రామ పంచాయతీల UIDA లో కలపడం వల్ల మహాత్మాగాంధీ NREGS పనులు పోతాయని అడిగారు. చాలా మంది దీనిగురించి అడిగారు.

10.40 రా. అధ్యక్షా, ప్రస్తుతం గ్రామ పంచాయతీ స్థాయిలో ఉన్న NREGS పనులు పూర్తి స్థాయిలో జరుగుతాయి. సభ్యులు అడిగిన ప్రశ్నకి, లేవనెత్తిన అనుమానాలకి సంబంధించి ఈ పనులు పూర్తి స్థాయిలో కొనసాగుతాయని మరొక్కసారి మనవి చేస్తున్నాను. అదే విధంగా Sale of lands for revenue generation గురించి చెప్పారు. ఈ సేల్ ఆఫ్ ల్యాండ్ ఇప్పుడు కాదు అధ్యక్షా. Over a period of time, for revenue generation have you also not done? మీరు కూడా చేసిన్రు. Sale of land ఆ రోజుగాని, ఈ రోజు గాని HMDA ద్వారా వాటిని ఒక ప్రొడక్టివ్ వే లో ఉపయోగించాలి. మీరు చేసిన్రో, లేదో మాకు తెలవదు గాని, మేము మాత్రం ఈ రోజు ఏ ప్రతిపాదన చేసినా, రెవెన్యూ జనరేషన్‌కి సంబంధించిన అంశం పెట్టినా, ఇప్పటివరకు అయితే ఏదీ సేల్ చేయలేదు. మీరు చేయమంటున్నారు కనుక, మేము కూడా ఆలోచన చేస్తాము. తప్పకుండా HMDA area jurisdiction కి సంబంధించి sufficient staff లేరు. అలాగే infrastructure లేదని చెప్పారు. Definitely. HMDA పరిధి పెరిగింది. మీరు అన్న మాట వాస్తవం. ఆ విధమైన sufficient staff లేరు. అదే విధంగా infrastructure provide చెయ్యాలని చెప్పారు. తప్పకుండా. Comprehensive study చేసి, దానికి సంబంధించి సైంటిఫిక్‌గా, ఎంతమంది అవసరమో చూసి, అడ్మినిస్ట్రేటివ్ పరంగా, overall గా చేయడం జరుగుతుంది. అలాగే ఎలివేటెడ్ కారిడార్‌కి సంబంధించి 36 నెలలగడువు పెట్టుకున్నాము. ఆ లోపు వీటిని పూర్తి స్థాయిలో కంప్లీట్ చెయ్యాలని టార్గెట్ పెట్టుకున్నాము. అదే విధంగా మియాపూర్ నుండి గండి మైసమ్మ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి అడిగారు. ఫారెస్ట్ క్లియరెన్స్ for the road ఇంకా ప్రాసెస్‌లో ఉంది. We will try it on a war-foot method. We will do it. మేము చెబుతున్నాం ఆ ఫారెస్ట్ క్లియరెన్స్ వచ్చిన వెంటనే దాని గురించే ప్రయత్నం చేస్తున్నాము. మూడు నెలల్లో కంప్లీట్ చేస్తాము. So that is the important link road , we know it Sir. So, ఆ LRS గురించి చెప్పాం, కొన్ని సమస్యలను పరిష్కారం చెసి, ఈ LRS ను పూర్తి స్థాయిలో ఇంప్లిమెంట్ చేస్తాము. అలాగె HMDA NOC ఇవ్వడం లేదు, కొంపల్లికి సంబంధించి. అదే విధంగా Construction of drainage at St.Ann's School, నానల్‌నగర్‌కి సంబంధించి కూడా మేము పరిశీలన చేస్తున్నాము. HMDA has not taken up any works at St.Ann's School such as Drainage and Electric substation works due to pending court cases. వాటిని మేము కూడా పరిశీలన చేస్తాము, I just got the Note. అలాగే ఇంకొకటి చెప్పారు. ఫార్ములా కార్ రేసింగ్ క్యాన్సిల్డ్ బై దిస్ గవర్నమెంట్. ఇప్పుడేదో ఒలంపిక్స్ తెస్తామని, నాకైతే పద్యాలు రావు, లేకుంటే వాళ్లలాగా పిట్ట కథలు రావు, ఆ రైమింగ్ స్టోరీస్ రావు. కాని స్పష్టంగా, సూటిగా మాట్లాడతాను. అక్కడ నేనెవరినీ అంటలేదు సార్. There were multiple irregularities in the procedure how they carried it out. It is important. సో, దానికి సంబంధించి unauthorised transactions జరిగినాయి కనుక, అది కూడా ఫారిన్ కంపెనీకి జరిగినాయి కనుక, గవర్నమెంట్ క్యాన్సిల్ చేసింది అధ్యక్షా. దాన్ని ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమం, may be we will provide. రాబోయే కాలంలో we will provide first of the track. ఊరవతలనో, మరొకచోటనో ట్రాక్ ప్రొవైడ్ చేస్తాము. ఎక్కడైతే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడుకుని ఉండి, ఈ రోజు ఈ సిటీని అంతర్జాతీయ స్థాయిలో డెవలప్ చేయాలని ఏ విధమైన infrastructure build చేయాల్నో దాన్ని build చేస్తాము. There is some lapse అని ఈ విధంగా క్యాన్సిల్ చేయడం జరిగింది. ఈ రోజు మన Future City focus

గురించి చెబుతూ, ఉన్న పట్టణాలను మరిచిపోవద్దని చెబుతున్నారు. GHMC పరిధిలో ఈ రోజు ఇన్ని నిధులు ఖర్చుపెడుతున్నాము. ఇప్పుడే చెప్పాను 2024-25 ఒక్క సంవత్సరంలోనే రూ.22 వేల కోట్ల capital investment projects చేపట్టినం. గ్రేటర్ హైదరాబాద్ మా గుండెకాయ. అదే విధంగా ఈ రాష్ట్రానికి గుండెకాయ. మీకు, మాకు, అందరికీ. సో మేము ఏం చెబుతున్నాం, దాన్ని విస్మరించే కార్యక్రమం కాదు, పెరుగుతా ఉన్న జనాభా, అంతర్జాతీయ స్థాయిలో ఒక నగరం నిర్మాణం చెయ్యాలనే ఒక ఆలోచన, దాని ప్రకారంగానే ఈ రోజు మనం చేస్తున్నది. ఆరోజు హైదరాబాద్ వరకే పరిమితమయితే, ఓల్డ్ సిటీ, తరువాత సికింద్రాబాద్ వచ్చింది, తరువాత సైబరాబాద్ వచ్చింది, ఇలా పెరుగుతూనే ఉంటుంది. జనాభా పెరుగుతున్నప్పుడు, అవసరాలను దృష్టిలో పెట్టుకుని, అంతర్జాతీయ స్థాయిలో ఏ డిమాండ్ ఉంటే ఆ విధంగా తీసుకువెళ్లే కార్యక్రమం కూడా చేస్తాము. అలాగే హైదరాబాద్ Metro Water Worksకి సంబంధించి చెబుతాను. గౌరవ సభ్యులు చాలా మంది అడిగారు. అక్బరుద్దీన్‌గారు కూడా అడిగారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా గురించి మాట్లాడారు. జనవరి 2025 నుండి to till date. 14,192 ట్యాంకర్లు ఏర్పాటుచేయడం జరిగింది. Unserved areas లో. అంటే నోటిఫైడ్ ఏరియాస్‌లో. ఉచితంగా. ట్యాంకర్లు ఇంకా అదనంగా ఇచ్చాము. Summer Contingency Plan కూడా తయారుచేసుకున్నాము. రాబోయే వేసవి కాలంలో తాగునీటి సమస్యల గురించి, regular intervals లో ఈ contingency plan ని మేము డెవలప్ చేసుకుని, ముందుకు వెళుతున్నాము. ఈ రోజు వారు చెప్పారు free water 20 KL should be limited అని. అది చెబితే మీరే ఇబ్బందిలో పడతారు. అందరికీ ఫ్రీ వాటర్ ఇవ్వొద్దని అక్బరుద్దీన్‌గారు కూడా చెప్పారు. అది rich people should not get the benefit అన్నారు. It is a very progressive idea. అందరితో సంప్రదింపులు చేసి, stakeholders తో మాట్లాడి, డెసిషన్ తీసివేద్దామంటే మాకు మరో అభిప్రాయం లేదు అధ్యక్షా. ఇప్పటివరకు ఆ ఆలోచన చెయ్యలేదు. మీ అభిప్రాయంతో ముందుకి వెళదామని మేము చూస్తున్నాము (ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులని ఉద్దేశించి). Policy matter will be examined. NOC for 100 beded hospital proposal వచ్చింది. దాన్ని పరిశీలన చేస్తున్నాము. ఖులీ ఖుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల గురించి కూడా సభ్యులడిగారు. రూ.165 కోట్ల వ్యయంతో, పనులు మొదలుపెట్టాము. HMDA ద్వారా రూ.55 కోట్లతో ఈ QQSUDA ద్వారా వివిధ దశల్లో పనులు జరుగుతున్నాయి. 2025-26 బడ్జెట్‌లో రూ.63 కోట్లను కేటాయించడం జరిగింది. అలాగే సభ్యులు మహేశ్వర్ రెడ్డిగారు కూడా మాట్లాడారు. సిఎం, డెప్యూటి సిఎం గారికి సంబంధించి contradictory statement గురించి చెప్పారు. 16 వేల కుటుంబాలకి సంబంధించి, మూసీ ప్రాంతంలో మార్కింగ్ చేశారని చెప్పారు. అసలు మార్కింగే చేయలేదు, ఎక్కడ దొరికింది? మార్కింగ్‌కి సంబంధించి ఎక్కడైతే, ఎవరైతే ఒప్పుకున్నారో ఆ ప్రాంతంలోనే కొద్దిపాటి మార్కింగ్ చేయడం జరిగింది. 16 వేల కుటుంబాలకి మార్కింగ్ చేయనేలేదు. నది గర్భంలో 2167 నిర్మాణాలకి మాత్రమే, నదీ గర్భంలో, గుర్తించి, వారికి ప్రతి సంవత్సరం మూసీ వరదల వలన ఇబ్బంది పడుతున్న సందర్భంలో, వారిని గుర్తించే విధంగా అక్కడ మార్కింగ్ చేయబడింది. 309 కుటుంబాలకి స్వచ్ఛందంగా చేయడం జరిగింది. ఇలా స్వచ్ఛందంగా ముందుకు వచ్చారో, వారినే తరలించడం జరిగింది. వారికి అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించడం జరిగింది. పునరావాస చట్టం ప్రకారమే, అన్ని రూల్స్ పాటించి, land acquisition గాని పునరావసం కల్పించడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే చెన్నార్‌కి comprehensive water development project కావాలని డా. వివేక్‌గారు కోరారు. అది ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. అలాగే మంత్రి రాజశేఖర్‌గారు మెట్రో వాటర్‌కి సంబంధించి రిజర్వాయర్ల నిర్మాణం, పంపుల రిపేర్ల గురించి అడిగారు. అలాగే GHMC కి సంబంధించి Property Tax కి సంబంధించి కొన్ని అంశాలు లేవనెత్తారు. అలాగే high-rise buildings గురించి చెప్పారు. అక్కడ కావలసిన డ్రైనేజి మరియు పార్కింగ్‌కి సంబంధించి చెప్పారు. మేము రాకముందే అక్కడ పర్మిషన్లు ఇచ్చారు. High-rise

buildings ఏర్పడినాయి. ఏ విధంగా ఏర్పాటుచేయాలో అలా ఏర్పాటుచేయడం జరుగుతుంది. మీరు అప్పుడు పర్మిషన్లు ఇచ్చారు. కాని బాధ్యత మా పైన పడింది కనుక మేము చేస్తాం. అలాగే ఎలివేటెడ్ కారిడార్స్ గురించి ఇంతకుముందే చెప్పడం జరిగింది. సభ్యులు నాలా డెవలప్‌మెంట్ గురించి చెప్పారు. వివిధ రకాల కోణంలో మేము ఫండ్స్ సేకరిస్తాము. ఒకటి TDR. అదే విధంగా అదనపు నిధులు సమకూర్చుకునే కార్యక్రమంలో సొంత ఫండ్స్‌గాని, లేదా PPP Model గాని ఇవన్నీ కూడా ఆలోచన చేస్తున్నాము. అలాగే మంచినీటి సరఫరా, అదనపు నీటి సరఫరా గురించి, గోదావరి ఫేజ్-2 కి సంబంధించి శాంక్షన్ చేయాలని కోరారు. Already we are working on it.

10.50 రా. మిషన్ భగీరథ నుండి 25 ఎంజీడీ అదనంగా వచ్చే అవకాశం ఉంది కనుక, ఈ ప్రాజెక్టు అధిగమించవచ్చా అని అడిగిన ప్రశ్నకు సమాధానంగా, I do not know how it is possible. మిషన్ భగీరథకు సంబంధించి already specified water quantity has been mentioned. We will definitely examine it.

చాలా మంది చిన్న కాంట్రాక్టర్లుగా పని చేసిన వారికి 2021 నుండి బకాయిలను చెల్లించాలని అడిగిన ప్రశ్నకు సమాధానంగా, మీరు బకాయిలు పెడితే మేము ఒకటి తరువాత ఒకటి ఖచ్చితంగా చెల్లించడం మా బాధ్యత అని తెలియజేస్తున్నాను.

పెద్దలు మహేశ్వర రెడ్డిగారు హైడ్రాను criticize చేశారు. నేను అనేక సందర్భాలలో whatever it is, we have to tell our view point. మీరు చెప్పిన అంశాన్ని కూడా దృష్టిలో పెట్టుకుంటాము. హైడ్రా అనేది ప్రజల ఆస్తులను సంరక్షించే సంస్థ. వారికి జరిగిన అన్యాయాలను హైడ్రా పరిష్కారం చేయాలని పేద, మధ్యతరగతి ప్రజలు వారి బాధలను, గోడును ఉదయం 6 గంటల నుండి మా అధికారులతో పంచుకుంటున్నారు. మీ పది సంవత్సరాల పాలనలో గాని, అంతకు పూర్వం గాని, సిస్టమ్‌లో జరిగిన lapsesను సరిచేయవలసిన బాధ్యత మా పై ఉందని నేను ఇంతకు ముందే చెప్పాను. జరిగిన lapses ను అట్లానే ఉండనీయండి, కబ్జాలు కావాలి, ఇల్లీగల్ స్ట్రక్చర్స్ రావాలని కోరుకుంటే ఏమీ చేయలేము గానీ, we just want to have a clean and efficient land దీనికి సభ్యులు సపోర్ట్ చేయాలని కోరుతున్నాను.

హైడ్రాకు సంబంధించి యాక్టీవ్‌గా పని చేయాలని చేస్తున్న సందర్భంలో ఇబ్బంది పెడితే దానిని అధిగమించే ప్రయత్నం కూడా చేస్తాము. Nothing is impossible. We will aslo show it. క్లీన్ ల్యాండ్ రెండు రూపాయలకు అదనంగా అమ్ముడుపోతుంది, లిటిగేషన్‌లో ఉంటే రెండు రూపాయలు తక్కువకు అమ్ముడవుతుందని తెలియజేస్తున్నాను. If you want a litigated land, లిటిగేషన్‌లో ఉన్న ల్యాండ్‌ని తీసుకొని కొట్లాడుదాము, శ్రీధర్ బాబుతో, పొన్నం ప్రభాకర్‌తోనో, కృష్ణసాబ్‌తోనో పైరవీలు చేద్దామనుకుంటే ఆ ప్రక్రియ మీ దగ్గరకు, మా దగ్గరకు వచ్చి నడుస్తూనే ఉంటుంది. అవన్నీ రాకూడదని, సిస్టమ్ క్లీన్‌గా ఉండాలని చేసే ప్రయత్నంలో it is an Assets Protection Wing. It is a Disaster Management Wing. You have faced this in 2021. ఎందుకంటే డిజాస్టర్స్ వచ్చినప్పుడు ఇబ్బంది కలుగకుండా, లాజిస్టిక్స్ సపోర్ట్ వింగ్ ఉండాలనే విధంగా ఒక ఆలోచనను చేస్తున్నాము.

అదేవిధంగా traffic condition and management విషయానికి వస్తే, రెగ్యులర్ పోలీస్‌కు సంబంధించిన ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ చేయాలని అనుకుంటున్నాము. ఈ Assets Protection Wing 59 లోకేషన్స్‌లో జీహెచ్ఎంసీ పరిధిలో ప్రభుత్వ భూములో 399 ఇల్లీగల్ స్ట్రక్చర్స్‌ను కూల్చివేస్తే పెద్ద ఎత్తున భూతద్దంలో పెట్టి చూపించారు. GHMC limitsలో 292.59 ఎకరాలను రిక్లెమ్ చేశారు. దాదాపు 300 ఎకరాలను రూ. 3,454.7 కోట్ల విలువ చేసే భూమిని ప్రభుత్వ పరంగా తిరిగి తీసుకురావడం జరిగింది. ఎన్‌క్రోచ్‌మెంట్ చేసి పార్క్స్, పబ్లిక్ రోడ్స్, లేక్స్, ఫుట్‌పాత్, గవర్నమెంట్ ల్యాండ్స్, నాళాలు, అనాథరైజ్డ్ ప్రైవేటు స్ట్రక్చర్స్, ఓపెన్ ప్లేసులు, జీపీ లేఅవుట్లు చేయాలని ఆలోచన చేస్తున్నాము. హెచ్ఎండీఏ పరిధిలో సుమారుగా 550 లేక్స్‌ను, వాటర్‌బాడీస్‌ను కబ్జాలు చేసిన వారికి లేక్ ప్రొటెక్షన్ కమిటీ ద్వారా ప్రిలిమినరీ నోటిఫికేషన్,

తదుపరి వారికి ఫైనల్ నోటిఫికేషన్‌ను కూడా ఇవ్వడం జరిగింది. కానీ, some discrepencies are there in FTL and Buffer areas, దానికి ఫైనల్ నోటిఫికేషన్ ద్వారా వారికి అవకాశమిచ్చి పబ్లిక్ అబెక్షన్స్‌ను తీసుకొని నిర్ణయం చేయడం జరుగుతుంది.

హైదరాబాద్‌లో ఉన్న లేక్స్‌ను పరిరక్షించుకొని, తిరిగి అవి ఉండాలనే ఉద్దేశంతోనే రోబోటిక్ టెక్నాలజీని ఉపయోగించుకొని నాళాల బ్లాకేజీలు ఉన్న చోట తీవ్ర obstructions గుర్తించి robotic intervention ద్వారా సీవరేజ్ స్టామ్ వాటర్‌ను inundationను కూడా అర్బన్ ప్రాంతాలలో వచ్చే వరదలకు flash rains, thunderbolts, hailstorms వంటివి వచ్చినప్పుడు ఇబ్బందులు కలుగకుండా చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

మా సోదరులు పాయల్ శంకర్ గారు చెప్పినట్లు గత ప్రభుత్వంలో లేక్స్, ట్యాంకులు సీఎస్ఆర్ క్రింద తీసుకొని ప్రైవేటు ఇండువిడ్యువల్స్ ఉపయోగించుకున్నారన్న విషయాన్ని మా దృష్టికి తీసుకొచ్చిన అంశాన్ని పరిశీలన చేస్తాము. సిఎస్ఆర్‌ను మంచికి ఉపయోగించాలనే ఆలోచన చేస్తున్నాము. ప్రభుత్వమే అన్ని పనులు చేయాలంటే కాదు కనుక, సమాజానికి మేలు చేయాలని వస్తున్న సంస్థలను ఎంకరేజ్ చేయాలనే ఆలోచన చేస్తున్నాము.

అదేవిధంగా డిజాస్టర్ రెస్పాన్స్ మేనేజ్‌మెంటుకు సంబంధించి, ఎప్పుడైనా డిజాస్టర్స్ వస్తే mitigate చేయడానికి, మొట్టమొదటిసారి నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డీఆర్ఎఫ్) ద్వారా 102 మందికి స్పెషల్ ట్రైనింగ్ ఇచ్చి హైడ్రా సంస్థలో నియమించి చేస్తున్న ప్రయత్నాన్ని ఒకటి జరిగితే వందలాది జరిగినట్లుగా కొన్ని శక్తులు సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని ప్రభుత్వం చేసే మంచి పనులను భూతద్దంలో పెట్టి చూపించి అప్రతిష్ట పాలు చేస్తున్నప్పటికీ మేము పేద, మధ్యతరగతి ప్రజలకు సంబంధించి వారి జీవితాల్లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చేస్తామని, పై తరగతి వర్గాలకు కూడా న్యాయంగా ఉంటే వారి మీద కూడా ఎటువంటి కార్యాచరణను తీసుకోమనే సందేశాన్నిస్తూ, కబ్జాలు చేస్తామంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తి మాత్రం లేదని మీ ద్వారా గౌరవసభ్యులకు, ఈ ప్రాంత ప్రజలకు మనవి చేస్తున్నాము.

మూసీ రివర్‌కు సంబంధించిన విజన్‌ను చెప్పడం జరిగింది. మూసీనది ప్రక్షాళన చేసి ఈ భాగ్యనగర ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును ఇవ్వాలనేది మా ముఖ్య ఉద్దేశం, లక్ష్యం. మూసీ పరివాహక ప్రాంతాల్లో అటుప్రక్క, ఇటుప్రక్క నివసించే ప్రజలు దోమలు ద్వారా వ్యాధులు రాకుండా అనునిత్యం స్వచ్ఛమైన గాలిని పీల్చాలనే ఆలోచన చేస్తున్నాము. మా కృష్ణారావుగారు అదే ప్రాంతానికి చెందినవారు. ఈ కార్యాచరణలో భాగంగానే Musi River Front Rejuvenation Project ద్వారా పునర్జీవనం చేసి నీళ్లను ఏ విధంగా తీసుకురావాలి, నీళ్లు ఏ విధంగా పారాలి వంటి అంశాలకు సంబంధించి ఆ పరివాహక ప్రాంతాల్లో ఉంటున్న ఆ ప్రాంత వాసులకు Sir, the main river flows from Vikarabad till Nalgonda కొబ్బరి నీళ్లు చేస్తామని నేను వారి లాగా చెప్పడం లేదు అధ్యక్షా. స్వచ్ఛమైన నీరు, స్వచ్ఛమైన గాలి ఉన్నటువంటి వాతావరణాన్ని సృష్టించడానికి మా మానవ ప్రయత్నం చేసుకుంటూ దీర్ఘకాలిక లక్ష్యాలతో 66 నెలల కాలంలో ఈ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో చేయాలని, ecological restoration sustainability రావాలనే ఉద్దేశంతో ముందుకు పోతున్న ప్రయత్నంలో మీరందరూ సహకరించాలని కోరుతున్నాను.

11.00 రా. అదేవిధంగా మీరందరూ సహకరించాలి. ఈ మూసి నది Urban Rejuvenation Projectకు సంబంధించి మహేశ్వర్ రెడ్డి గారిని కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తేవాలని కోరుతున్నాము. గుజరాత్ సబర్మతి ఫండ్, ఉత్తరప్రదేశ్‌లో యమున వంటి ప్రాజెక్టులు చేస్తే నిధులిచ్చారు. వీటన్నింటికి ఇస్తున్నప్పుడు మన రాష్ట్రంలోని భాగ్యనగర ప్రజలకి సంబంధించి ఎందుకు ఇవ్వరు అధ్యక్షా? ఇవ్వాలని మా మహేశ్వర్ రెడ్డి గారిని, వారి నాయకులను కోరుతున్నాను. దీన్ని కూడా వారు బాధ్యతలో భాగంలో మేనిఫెస్టోలో పెట్టారు. వారు కూడా ఇక్కడ ఉన్నారు కాబట్టి, తప్పకుండా చేయాల్సిన బాధ్యత, ధర్మం వారిపై ఉందని మనవిచేస్తున్నాను.

అదేవిధంగా, ఇవన్నీ చేపడుతున్న సందర్భంలో డిఫెన్స్ ల్యాండ్ మరియు నా ఐటీ రంగానికి సంబంధించి కొన్ని

చెప్తాను. కార్నింగ్, కేన్స్, ప్రీమియం ఎనర్జీస్ గురించి చెప్పారు. దీనిని బట్టి మీరు సోషల్ మీడియాలో పెట్టే కార్యక్రమం చేస్తున్నారని చెబుతున్నాను. దీన్నే నీజర్క్ రియాక్షన్ అంటాము. But we have confidence. If one Company goes to other areas / other states with their own reasons, if we are losing one rupee, I have confidence, our Chief Minister has confidence and our colleagues have confidence that we will bring hundred rupees additional investment. ఈరోజు కార్నింగ్ గురించి చెప్పారు. తెలంగాణ కార్నింగ్ సంస్థ ఎప్పుడు కూడా గ్లాస్ మ్యానుఫాక్చరింగ్ ప్రాజెక్ట్‌ను గురించి గుర్తించలేదు. గత ప్రభుత్వం premature announcement చేసింది because we have everything on record. కార్నింగ్ గురించి సోషల్ మీడియాలో రాగానే నేను రిక్వెస్ట్ చేశాను. I have made a request Sir. Whether you have made any announcement or given any commitment in writing? They didn't give anything in writing Sir. They have told that they have not given anything in writing. Premature announcement was made. కార్నింగ్ సంస్థ కమిట్‌మెంట్ ప్రాజెక్ట్ తీసుకొస్తామని మాకు కూడా ప్రామిస్ చేసింది.

మహబూబ్‌నగర్ జిల్లాలో ఫార్మా ప్రాజెక్ట్ అడ్వాన్స్ స్టేజ్‌లో ఉంది. గత సంవత్సరం ముఖ్యమంత్రి గారు న్యూయార్క్‌కు వెళ్ళినప్పుడు ఒక R&D and Skilling Project announce చేశారు. ఒక ప్రాజెక్టు ఇక్కడికి వస్తే, మరొక ప్రాజెక్ట్ వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొనిపోతారు. కార్నింగ్ అనేది ఇక్కడికి రాలేదు ఎక్కడికో పారిపోయిందని మాట్లాడితే ఏం చెప్తాము. ఒక సంవత్సర కాలంలో ఈరోజు మీరు మూడు ప్రధానమైన ప్రాజెక్టులు ఇది వచ్చింది, అది పోయిందని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఓ-శాట్ ప్రాజెక్ట్‌ను గుజరాత్‌లో పెట్టాలని వారిని కోరారు. కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో పెట్టాల్సినవి పెడితే, మాకు ఇచ్చే సబ్సిడీలు ఇస్తే, ఇక్కడ పెడతామని ఆసక్తి చూపినప్పుడు, ఇండియన్ సెమికండక్టర్ మిషన్ క్రింద గుజరాత్‌కు తీసుకుపోయారు. వారికి ఏం చాయిస్ లేక గుజరాత్‌కు పోయారు. గౌరవ ప్రధాన మంత్రి ముందు కూడా ఈ ప్రస్తావనను పెట్టాము. మా కంపెనీలు ఇక్కడ పెడతామని వారు అన్నప్పుడు ఇండియన్ సెమికండక్టర్ మిషన్ క్రింద కూడా 50% వరకు సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని వారు చెప్పడం జరిగింది. ఆ ప్రైవేట్ కంపెనీలు సబ్సిడీ ఎక్కడ ఎక్కువగా ఇస్తే, అక్కడికి వెళ్ళిపోతారు.

కేమ్స్ గురించి మీ అందరికీ తెలుసు. Electronics Manufacturing Facility ఇక్కడ కొంగరకలాన్‌లో పెట్టారు. Second project on Advance Packaging లో తీసుకొస్తామన్నారు. అదేవిధంగా, ప్రీమియర్ ఎనర్జీస్ గురించి చెప్పారు. నిన్న గాకా మొన్న ప్రీమియర్ ఎనర్జీ వెళ్ళిపోతుందన్నారు. I don't want to react. I never reacted on social media. This is called a knee jerk reaction... మీరు మీ రాష్ట్రంపై రాష్ట్రప్రభుత్వం క్రియేట్ చేసినా ఇకో సిస్టమ్ మీద కాన్ఫిడెన్స్ లేక అయ్యో పోయిందని భయపడతారు. మేము భయపడము. మేము ప్రభుత్వంలోకి రాగానే ప్రీమియం ఎనర్జీస్ గురించి మేము ఒక కాన్ఫిడెన్స్ ఇచ్చాము. మేము రాగానే ఈ మూడు ప్రాజెక్టుల్లో ఎంఓయులు చేసి రెండు ప్రాజెక్టులు మొదలుపెట్టడం జరిగింది. 3వ ప్రాజెక్టుకు సంబంధించి వారికి సోలార్ బాటిల్ పరంగా అక్కడ పోర్టు దగ్గరగా ఉండాలని చూసినప్పుడు, పోర్టు అయితే తీసుకురాలేము. గత నాయకులు మేము సముద్రాన్ని తీసుకొస్తామన్నారు.

(అంతరాయం)

లేదు సార్ అడిషనల్‌గా ఈ రోజు మేము చెబుతున్నాము. అది వారికి కావలసిన అవసరాలను తీర్చుకోవడానికి పోర్టు ఫెసిలిటీ కోసం అక్కడికి పోతే, పోయింది పోయిందని అంటారు. పోర్టు ఎక్కడి నుండి తీసుకురావాలి?

ఈరోజు ఫ్యాక్ట్ సిటీకి సంబంధించి ఫార్మా సిటికీ నేను ప్రత్యేకమైన ప్రస్తావన తీసుకొస్తున్నాను. వాస్తవంగా నేను కూడా మీరు ఎందుకు రారని వారితో మాట్లాడాను. మొదటి సంవత్సరంలో రూ.40 వేల కోట్లతో 18 ప్రాజెక్టులకు సంబంధించి మీరు ఈరోజు వైట్ పేపర్ అడిగారు. Out of the 18 projects which we got last year, 17 are active.

(ఈ సందర్భంగా కొంతమంది అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

దీనిలో 10 కన్‌స్ట్రక్షన్స్‌లో ఉన్నాయి. వాటిన్నింటిని మీ దృష్టికి తీసుకొస్తాము.

అదేవిధంగా definitely release చేస్తాము, there is nothing wrong in it Sir. ఎక్కడైన చేయకపోతే మేము స్పెసిఫిక్‌గా తీసుకెళతాము because we showed and we have reflected. We are high on the news. మాక్కుడా ఇబ్బంది కలిగితే, రూ.1 లక్ష 78 వేలు తీసుకొచ్చాము. Next year, ఆ Next year, ఇంకో పది సంవత్సరాలు తెస్తూనే ఉండాలి.

(ఈ సందర్భంగా సభలో నవ్వులు)

ఆ విధంగా ముందుకు పోవాలనే ఆలోచన చేయడం జరుగుతోంది. ఐటీ, సింగపూర్, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ గురించి చెప్పడం జరిగిందో అవన్నీ కూడా చేయడం జరిగింది. అక్బరుద్దీన్ గారు కూడా 18 ప్రాజెక్టుల గురించి, పాయల్ శంకర్ గారు టీజీ ఫైబర్ గురించి అడిగారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గ్రాంట్‌ను ఉపయోగించలేదని అన్నారు. ఇది సత్యదూరమైనదని, ఇప్పటివరకు 9 వేల జీపీఎల్‌లో 65% సర్వీస్ రెడీ చేసి టీ ఫైబర్‌ను ఇవ్వడం జరిగింది. అటవీ శాఖకు సంబంధించిన క్లియరెన్స్ రాకపోవడం వల్ల కొంత చేయలేదు. ఉదాహరణకి నా ప్రాంతంలో టీ ఫైబర్‌కు సంబంధించి కొన్ని సాంకేతికపరమైన ఇబ్బందులొచ్చాయి. ఎందుకంటే, అది సెంట్రల్ రిజర్వ్ ఫారెస్ట్ కనుకా చేయలేకపోయాము. దానికి సంబంధించి చేయాలనే ఆలోచనలో ఉన్నాము.

అదేవిధంగా బీసీలకు ఎంఎస్ఎంఈ పాలసీలు ఇవ్వాలని పాయల్ శంకర్ గారు అన్నారు. ఆనాడు ఎంఎస్ఎంఈ పాలసీ చేసినప్పుడు పొన్నం ప్రభాకర్ గారు, కొండ సురేఖ గారికి చెప్పడం జరిగింది. ఇది పరిశీలనలో ఉంది. అదేవిధంగా, నాగ్‌పూర్ హైదరాబాద్ ఇండస్ట్రీయల్ కారిడార్‌కు సంబంధించి ఆదిలాబాద్ స్టార్టింగ్ పాయింట్ కాబట్టి, ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. తప్పకుండా పరిశీలన చేసి ముందుకెళ్ళే కార్యక్రమం చేస్తాము.

(ఈ సందర్భంలో గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు)

అదేవిధంగా, ఆదిలాబాద్‌లో ఆగ్రోబేస్డ్ ఇండస్ట్రీ క్లోజ్ అవుతున్నాయని చెప్పారు. అసెంబ్లీ జరుగుతున్న సందర్భంలోనే నేను సోలాపూర్‌లోని సాంగ్లికి వెళ్ళడం జరిగింది. షుగర్‌కేన్ రైతుకు సంబంధించి నిజాం షుగర్ ఫ్యాక్టరీని ఓపెన్ చేయడానికి ఒక అవకాశం తీసుకుందామని ఆలోచించి అక్కడ కో-ఆపరేటీవ్ ఫార్మింగ్ ఏ విధంగా చేస్తున్నారో చూడాలనే దృక్పథంతో నేను, పెద్దలు సుదర్శన్ రెడ్డి గారు, స్పెషల్ సీఎస్ జేఎస్ గారు, డైరెక్టర్ మల్సూర్ గారు మేమందరం మూడు నాలుగు రోజులు క్రింద అసెంబ్లీకి సెలవలున్నప్పుడు వెళ్ళడం జరిగింది. ఇవన్నీ వారి పాలసీలు. మంచి పాలసీలను ఇక్కడ కూడా అమలు చేసి జిన్నింగ్ మిల్లుకు సంబంధించి రివైవల్ ప్యాకేజీని ఏ విధంగా చేయాలో తప్పకుండా చేస్తాము.

పెద్దలు సాంబశివ రావుగారు కొన్ని అంశాల గురించి చెప్పారు. డీ-సెంట్రలైజ్డ్ ఇండస్ట్రీయల్ పాలసీ పరంగా, one is Sponge Iron Plant, National Mineral Development Corporation పరంగా ఉన్న సమస్య గురించి మేము ఎన్ఎండీసీని, కేంద్ర ప్రభుత్వాన్ని కూడా కోరుతాము. పాల్వంచలో ఉన్న ప్లాంట్‌ను తిరిగి ఓపెన్ చేయడానికి మావంతు ప్రయత్నాలు జరుగతాయి. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ముందుకు రాలేదు. విభజన చట్టంలో పేర్కొనబడిన ప్రధానమైన అంశాల్లో ఇదొకటి. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడం ఆ స్టీల్ ప్లాంట్‌కు సంబంధించి ఏదో ఒక కారణం చూపెట్టి ఇప్పటివరకు ముందుకు రాకపోవడం చాలా బాధకరం.

అదేవిధంగా definitely, time and again we will remind the Government of India. దీనితో పాటు ప్రైవేట్ కంపెనీలు ఫ్యాక్టరీలు చేపడితే, ఏ విధంగా చేయాలని ఇంతకు ముందే పెద్దలు తుమ్మల నాగేశ్వర రావు గారు చెప్పారు. Mining University సంబంధించి వారు చెప్పిన అంశం కూడా అక్కడ కొత్తగూడెంలో గ్రిడ్ స్టేటస్ ఇవ్వాలన్నారు. Monash University, Australia and IIT, Hyderabad కు సంబంధించి ఈ మధ్యలో ముఖ్యమంత్రి గారితో వారు మాట్లాడినప్పుడు వారి దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని సాంబశివ రావు గారికి తెలుపుతున్నాను.

11.10 రా. ఐటి ఇండస్ట్రీస్‌కి లేబర్ 'లా' ను పాటించడం లేదని చెప్పారు. అవి లేబర్ చట్టంలోకి రావని మనందరికీ తెలుసు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న లేబర్ చట్టంలోకి రాదు, అవి ఇతర రాష్ట్రాల్లో కూడా లేబర్ చట్టాల్లోకి రాదు. Because of the effort and the service made by a Software Engineer, it has never been considered as labour. ఎక్కడైనా ఆ సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన మిత్రుడికి ఏదైనా ఇబ్బంది ఉంటే మా దృష్టికి తీసుకొస్తే తప్పకుండా దాన్ని పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తామని మీ అందరికి మనవిజేస్తున్నాను.

చాలా మంది సభ్యులు కూడా మా అనిరుధ్ రెడ్డి గారు, వివేక్ వెంకట స్వామి గారు దానికి తోడు కొన్ని విషయాల చెప్పారు. ఇంకొక రెండు నిమిషాల్లో నేను ముగిస్తాను అధ్యక్షా. వివేక్ వెంకట స్వామి గారు వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ చేపట్టాలని, తద్వారా ఎమ్ఎస్ఎమ్ఈకి సంబంధించి ఒక గొప్ప ప్రయత్నం చేయాలని కోరారు. తప్పకుండా ఈ కాంపోనెంట్ మా దగ్గర ఉంది. అది ఏ విధంగా ఇంప్లిమెంట్ చేయాలనే ఆలోచన చేస్తాము.

లెదర్ ఇండస్ట్రీస్‌కు సంబంధించి ఇప్పుడే చెప్పాము. దాన్ని కూడా ముందుకు తీసుకువెళ్ళే కార్యక్రమం చేస్తాం. అనిరుధ్ రెడ్డి గారు ఇండస్ట్రియల్ ప్లాట్స్‌ను reasonable rates లో ఇవ్వాలన్నారు. ఎందుకంటే ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి ఇస్తాం కాబట్టి మార్కెట్ రేట్ కంటే తక్కువగా ఉండే విధంగా చేస్తాము. CETP Pharma industries develop చేయాలని there are only 2 CETPs at Jeedimetla and Pashamylaram అంటే ఫండింగ్ ఏర్పాటు చేసుకునే కార్యక్రమంలో జీడిమెట్ల ఫార్మా క్లస్టర్‌లో కూడా ఇంకొకటి ఏర్పాటు చేయాలని అందరూ కోరుతున్నారు. ఫండింగ్‌కు సంబంధించి పిపిపి మోడల్‌లో తీసుకునే ప్రయత్నం చేస్తాం.

అదే విధంగా, పెండింగ్ ఇన్‌సెంటీవ్స్ విషయంలో, 2015 నుంచి ఈనాటి వరకు దాదాపు 4వేల 500కోట్లు ఉన్నాయి. ఆ పెండింగ్ ఇన్‌సెంటీవ్స్ ఇవ్వకపోతే Micro, Small and Medium Enterprises will automatically vanish. కొంత మందికి కార్లు ఇచ్చారు, కొంత మంది చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్నారు, సబ్సిడీలు ఇచ్చారు. వారందరూ కూడా ఏమి చేయలేని పరిస్థితుల్లో ఈ మధ్యనే ముఖ్యమంత్రి గారితో, ఉప ముఖ్యమంత్రి గారితో కూడా మాట్లాడి దాదాపు 1000 కోట్ల రూపాయల ఇన్‌సెంటీవ్స్‌ను రిలీజ్ చేస్తున్నాము. ఇప్పటి వరకు దాదాపు 600 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. మిగతాని మార్చి 31వ తేది కల్ల చేస్తాము.

అలాగే ఇంతకు ముందు చెప్పినట్లుగా శ్రీసిటీ, మహీంద్రా ఇండస్ట్రియల్ పార్క్‌లను కూడా పరిశీలన చేస్తాము. ఐటి సెక్టార్ ఎంప్లాయిస్‌నీ అప్ స్కిల్ చేయాలన్నారు. It is a good suggestion. Industry Association, NASSCOM, CII వాళ్ళతో మాట్లాడి ఇంతకు ముందు మా సోదరులు TASK అని చెప్పారు. అంతకు ముందు మేమున్నప్పుడు Jawahar Knowledge Centre అని మొదలు పెట్టారు. JKCs అని మొదలు పెట్టాము. అదనంగా కొన్ని యుటిలిటీస్ పెట్టి అది TASK అయింది. ఇప్పుడు TASK ని కూడా అప్ స్కిల్ చేసి, ఎమర్జింగ్ టెక్నాలజీస్‌ని ఏ విధంగా చేయాలనే ఆలోచన చేస్తున్నాము. Dry portsకి సంబంధించి because ours is a land locked State, we are coming up with two Dry Ports connecting to one Sea Port in Andhra Pradesh.

సభ్యులు మహేశ్వర్ రెడ్డి గారు ఇండస్ట్రీయల్ పర్పస్‌కు సంబంధించి ఎండోమెంట్ ల్యాండ్ గురించి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఒక మంచి ఉద్దేశంతోనే ఇండస్ట్రీయల్ పార్కును డెవలప్ చేయాలని, ఎండోమెంట్ ల్యాండ్ అంతా కూడా కబ్జాకు గురవుతున్నాయి, కబ్జాకు గురి కాకుండా పరిశ్రమలు రావాలనే యోచనతో పెట్టారని అనుకొని మేము ముందుకెళ్తున్నాము. అక్కడ 1100 ఎకరాల్లో ఇండస్ట్రీస్ వస్తున్నాయి. Good quality infrastructure అన్ని చూసుకొని ఈ రోజు ఆ భూమికి సంబంధించి, దాన్ని compensate చేస్తూ అక్కడ ఇండస్ట్రీస్ వచ్చిన వారు కూడా ఆ ఎండోమెంట్ ల్యాండ్‌కు సంబంధించి అక్కడ టెంపుల్ క్రియేట్ చేసి భక్తి భావం క్రియేట్ చేయడానికి అన్ని వసతులను చేసే కార్యక్రమం జరిగింది. ఇండస్ట్రీస్‌కు సంబంధించి అది కావాలని కబ్జా చేయాలని కాదు. అక్కడున్న

ఆనాటి ప్రభుత్వం ఇండస్ట్రీస్ డెవలప్ చేయాలనే ఉద్దేశంతో చేసింది కనుక మేము కూడా ఆ విధంగానే కబ్జాకి గురి కాకుండా చేసే కార్యక్రమాన్ని చేసే దృక్పథంతో ముందుకెళ్తున్నామని నేను మీఅందరికి మనవి చేస్తున్నాను.

ఇవన్నీ చేస్తున్నాము, ఇంకా చేయాలనే ఆసక్తి ఉన్నది. వివేక్‌కే వంద క్లారిఫికేషన్స్ చెప్పాను. మా మహేశ్వర రెడ్డి గారికి కూడా చెప్పాను. మా సభ్యులకు ఇంకా నేను చెప్పలేదు. ఈ రోజు నేను బీజేపి, టీఆర్ఎస్ పార్టీలను మనందరం కలుసుకొని హైదరాబాద్‌ని ఒక గొప్ప నగరంగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో ముందుకు నడుద్దామని కోరుతున్నాను. హైదరాబాద్‌ని, నగరవాసులను అగౌరవ పరచకండి. అభివృద్ధి చేయాలి, అభివృద్ధి నిరోధకులుగా మీరు చరిత్రలో నిలిచిపోకుడదనే నేను అప్పీలు చేస్తున్నాను. ఇవన్నీ చెబుతూ ఒక ఇన్ఫ్రాస్ట్రక్చర్ మోడల్ సిటిగా, ఒక మోడల్ ప్రాంతంగా మనం కూడా ఒక పాజిటీవ్ ఆలోచనతోనే ideologies differ అయినా గానీ, మన మధ్యలో ideologies లో బేదాభిప్రాయం ఉన్నా గానీ బయట ప్రపంచానికి కొన్ని రాష్ట్రాలు ఆ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏ విధంగా కోట్లాడుతారో, ఆ విధంగా రాష్ట్ర ప్రయోజనాల గురించి మనం ఇక్కడ ఏమి మాట్లాడుకున్నా బయటకు మీరు మన రాష్ట్రం, మా హైదరాబాద్, మన ప్రాంత ప్రయోజనాల గురించి స్పష్టంగా క్లియర్‌గా నడవాలని ఆశిస్తూ, మేమిచ్చిన సమాధానాల మేరుకు కట్‌మోషన్స్‌ను విత్‌డ్రా చేసి ఈ డిమాండ్స్ పాస్ చేయాల్సిందిగా మీ ద్వారా కోరుతూ, మీకు కూడా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

MR.PANEL SPEAKER:- I request the Minister for Transport and Backward Classes Welfare to give reply to the Demands for Grants for Backward Classes Welfare.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, సమయం రాత్రి 11.15 గం.లు అవుతోంది. అధ్యక్షా, ఈ రోజు తెలంగాణలోని ...,

శ్రీ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి (బీజేపీ ఫ్లోర్‌లీడర్):- ధన్యవాదాలు అధ్యక్షా, ఈ రోజు మంత్రి గారు దాదాపు 2.45 గం.లు జవాబివ్వడానికి మాట్లాడారు. నాకు వారు 35 సంవత్సరాల నుంచి మిత్రుడే. వారు ఎంత ఇంటలిజెంటో నాకు తెలుసు. కానీ ఈ రోజు ఏకపాత్రాభినయం చాలా బ్రహ్మాండంగా చేశారు. ముఖ్యమంత్రి గారి పాత్ర వారే చేశారు, మంత్రి గారి పాత్ర వారే చేశారు, ఏకపాత్రాభినయం చాలా బ్రహ్మాండంగా చేశారు. ముఖ్యమంత్రి గారు 2.30 గం.లు మాట్లాడితే, నేను రికార్డ్ బ్రేక్ చేయాలని 2.45 గం.లు మాట్లాడారు. చాలా సంతోషం అధ్యక్షా. వారి ప్రతి స్టేట్‌మెంట్‌ను కూడా మేము విన్నాము.

వారు చెప్పిన అంశాల్లో మేము అడిగిన ఏ ఒక్క దానికి కూడా వారు పూర్తిగా సమాధానం చెప్పలేకపోయారు. వారు దాటివేసే ప్రయత్నం చేశారు. ఏదో ఒక రకంగా వారు దాటి వేయడమే కాకుండా వారు చాలా చక్కగా ఇంటర్‌ప్రిటేషన్ కూడా చేయగలిగారు. హైడ్రా అంశంలో మేము ఒక్క ఇల్లు కూడా కూల్చలేదు, స్వచ్ఛందంగా వారు కూల్చుకున్నారని వారు చెప్పారు. వారికి కూడా తెలుసు. ఎందుకంటే, హైడ్రా విషయంలో వారే ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. హైడ్రా వల్ల మా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది, హైడ్రా ఆపండి అని వారిచ్చిన స్టేట్‌మెంట్ నేను చదివాను. ఈ రోజు ఏమో హైడ్రాలో స్వచ్ఛందంగా వారే ఇళ్ళు కూల్చుకున్నారు, మేము కూల్చలేదు, మేము 16,000 ఇండ్లకు మార్కింగే చేయలేదని అంటున్నారు. మరి రేపు వెళ్దామంటే విజిట్ పెట్టుకుందాము. ఏ రోజైనా వారిని టైం ఇవ్వమనండి, హైడ్రా affected ఏరియాలు, మూసీ ప్రక్షాళన ప్రాంతాలకు ఎక్కడైతే వారు అనుకుంటున్నారో ఒకసారి విజిట్ చేద్దాం. నేను స్వయంగా వారి వెంట వెళ్లి చూపించమంటే చూపిస్తాను.

అంతేకాదు, మంచి నీటి కోసం మూసీ ప్రక్షాళన అని అంటున్నారు. మూసీ ప్రక్షాళన మంచి నీటి కోసం అయితే ఈ రోజు ఎస్ఎల్‌బిసి ద్వారా కానివ్వండి, సుంకిశాల ద్వారా కానివ్వండి, మనకు ముందునుండే ఉన్న సోర్సెస్ కానివ్వండి, ఇవన్నీ ఉన్న తరువాత కేవలం 1లక్ష 50వేల కోట్లు ఖర్చు పెడుతున్నారా, అని నేను వారిని సూటిగా ప్రశ్నిస్తున్నాను. ఒక వైపు వారే డిపిఆర్ రెడి కాలేదని చెప్తున్నారు. మరొకవైపు వారే చెప్తున్నారు 1లక్ష 50వేల కోట్లు మేము ఇప్పటి వరకు చేయలేదని కానీ, 1500 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. బడ్జెట్‌లో 1500 కోట్లు కేటాయించినప్పుడు, డిపిఆర్ ఇప్పటి వరకు పూర్తి కాలేదని వారే చెప్తున్నారు, ముఖ్యమంత్రి గారి

స్టేట్‌మెంట్‌లో 50వేల కోట్లని ఒకసారి, 1లక్ష 50వేల కోట్లు అని మరొకసారి వారిచ్చిన స్టేట్‌మెంట్స్ రికార్డ్స్ ఉన్నాయి, recorded వాయిస్ కూడా ఉంది. పేపర్‌లో వచ్చిన స్టేట్‌మెంట్స్ ఉన్నాయి. కం ...

11.20 రా. ఈ రోజు మంత్రి జూపల్లి కృష్ణారావు గారు కూడా ఇక్కడే ఉన్నారు. 71 వేల కోట్ల రూపాయల ఖర్చు అవుతాయన్నట్లుగా పేపర్ స్టేట్‌మెంట్‌లో నేను చూశాను. అది ఎంత వరకు నిజం అనేది వారు చెప్పాలి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పినట్లు మేము ఇక్కడ చేస్తామంటే వీరేమో మినరల్ వాటర్ చేస్తామంటున్నారు. మూసీలో మినరల్ వాటర్ ఎలా చేస్తారో నిజంగా ఆ రకంగా చేయడానికి ప్రణాళికలు ఏం చేస్తున్నారో చెప్పడం లేదు. అంతే కాదు వారు గత ప్రభుత్వం భూములు అమ్మింది కాబట్టి మేము కూడా అమ్ముతాము అంటున్నారు. గత ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టి వారిని ఓడగొట్టి ప్రతిపక్షంలో కూర్చోబెట్టాం, మేము కూడా అదే తప్పు చేస్తాం, మేము కూడా భూములు తెగనమ్ముతాం, భావితరాల కోసం మేము ఏం ఆలోచన చేయము, కేవలం భూములు అమ్మడానికే మేము ఉన్నామని మాట్లాడటం ఎంత వరకు సమంజసం. ప్రభుత్వానికి భూముల అమ్మకం విషయంలో ఎట్లాగైనా అమ్మేస్తామన్న క్లారిటీ ఉంది. ప్రజలకు కూడా ఒక క్లారిటీ ఉంది, భూములు అమ్ముతారని మాకు కూడా క్లారిటీ ఉంది. ఇంకొక విషయం వేల ఎకరాల దేవాలయ భూములను తీసుకున్నారు కదా? దేవాలయ భూములను తీసుకొని ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అంటున్నారు కదా ఎక్కడ కూడా మీడియం స్కేల్ ఇండస్ట్రీస్ గాని స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ గాని తెచ్చారా అని అడుగుతున్నాను. కేవలం కార్పొరేట్ సెక్టార్స్‌కి భూములు ఇచ్చి వారు చేసింది మంచి పని అన్నట్టు మేము గుడి కట్టిస్తామని అంటున్నారు ఇదెక్కడి న్యాయం సార్. వక్ఫ్ బోర్డు భూములు తీసుకునే ప్రయత్నం చేశారా? కేవలం దేవాలయ భూములను మాత్రమే తీసుకుంటున్నారు ఇది సమంజసం కాదు అధ్యక్షా.

చివరగా ఒక్కటే విషయం కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నామని అంటున్నారు. పిబిఆర్ వాళ్లు ఇచ్చిన మూసీ ప్రాజెక్టు ఒక రియల్ ఎస్టేట్ వెంచర్ అని వారే పిబిఆర్‌లో చెప్పారు దాంట్లో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు కాదు రియల్ ఎస్టేట్ వెంచర్ అని రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుకు ఇచ్చిన ప్రిలిమినరి రిపోర్టుతో బాటు పిబిఆర్‌లో తేల్చి చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇదే పిబిఆర్‌ను కేంద్ర ఆర్థిక శాఖకు తేల్చి చెప్పింది. ఒక వైపు రియల్ ఎస్టేట్ కంపెనీ అని, మరొక వైపు మూసీ ప్రక్షాళన అని, ఒక వైపు హైడ్రా అని పేరు చెప్పి పేదల ఇండ్లను కూలగొడుతున్నారు. అసలు ఏం చేయాలనుకుంటున్నారో వారికైనా క్లారిటీ ఉందా అని అడుగుతున్నాను.

SRI MIR ZULFEQAR ALI (CHARMINAR):- Speaker Sir, I thank you for giving me the opportunity. Our Floor Leader, Janab Akbaruddin Owaisi saheb had made certain demands for which Sridhar Babu saheb has given replies to most of them. However, Hon'ble Minister has not given any reply to some points which I would like to say. Our Floor Leader had spoken about Quli Qutub Shah Urban Development Authority, Murghi Chowk, Mir Alam Mandi, Patthargatti and Hawkers' Bridges near Salarjung Museum, but the Hon'ble Minister has not given any reply for taking up the said works. Through you, I would like to request the Hon'ble Minister to give a clarification on the same. Thank you Sir.

శ్రీ కె.పి. వివేకానంద్:- అధ్యక్షా ఆరోజు నేను రెండు విషయాలు చెప్పడం మర్చిపోయాను. నూతనంగా ఇండస్ట్రియల్ లోకల్ అథారిటీ జీడిమెట్ల పెద్దగా అయిపోయింది, ధూలపల్లి ఏరియా ఉంది. గతంలో కూడా పరిశీలించడమైంది. నేను గౌరవ మంత్రిగారిని మీద్వారా కోరుతున్నదేమంటే నూతనంగా చాలా పెద్ద ఎత్తున జీడిమెట్ల ఇండస్ట్రీస్ ఫేజ్ -1 ఫేజ్ - 2 పెరిగిపోయినవి. కొత్తగా ధూలపల్లిలో ప్రపోజల్ పెడుతున్నారు. హెచ్ఎమ్‌డిఏ స్థలం ఒక్కటి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో హెచ్‌ఎమ్‌టి ఎక్సెస్ ల్యాండ్ హెచ్ఎండిఏకి 110 ఎకరాలు గతంలోనే కేటాయించడం జరిగింది. దాంట్లో 20 ఎకరాలు మెడికల్ కాలేజీకి, 5 ఎకరాలు డిగ్రీ కాలేజీకి, ఇంకా 5 ఎకరాలు ఆర్టీసీలో డబ్బులకు ప్రాబ్లమ్ ఉంది కాబట్టి జగిద్గిరిగుట్టలో బస్సులు పెద్దఎత్తున నిలిచి ఉంటాయి కాబట్టి బస్సులు నిలిచి

ఉండేందుకు హెచ్ఎండిఏనే ఒకమోడల్ బస్ స్టేషన్‌ను డెవలప్ చేయాలని గతంలో అనుకున్నాము కాబట్టి దాన్ని ముందుకు తీసుకుపోవాల్సిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. రెండు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి ఇంకా రాబోయే సంవత్సరంలో నాలుగు లక్షల కోట్లు రావాలి no doubt నేను ఒక్కటే విన్నపం మీ ద్వారా గౌరవ మంత్రి గారికి ప్రభుత్వానికి ఇంత చక్కగా పెట్టుబడులు వస్తున్నాయి, పెద్ద ఎత్తున ఇండస్ట్రీస్ గాని ఫ్యూచర్ సిటీ గాని నిమ్స్ సిటీ గాని గతంలో చేసిన పనులను ఇంకా ముందుకు తీసుకుపోతామని చెప్పే ప్రయత్నం వారి ప్రసంగంలో చేశారు. దీంట్లో అనుభవంతో పనిచేసిన మా నాయకుడు కేటిఆర్ గారు కూడా తప్పకుండా సహకరిస్తారు. రాష్ట్రం బాగుండాలనే కోరుకునే పార్టీ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మా కేసీఆర్ గారు. నేను ఏమంటున్నానంటే The State is prospering. Telangana is rising. మా కోరిక. ఈ విషయంలో మనం మన స్టేట్‌ను when we are healthy and when we are very strong, why should we compare our State with a cancer patient? కాబట్టి దాన్ని మనం విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.పదే పదే మనకు మనం శాపనార్థాలు పెట్టుకోవద్దు. I urge and demand through you, గౌరవ ముఖ్యమంత్రి గారిని, గౌరవ మంత్రులను , గౌరవ మంత్రివర్గాన్ని రాష్ట్రాన్ని దయచేసి ఇప్పుడు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వస్తున్నాయంటే ఎవరైనా బాగుంటేనే కదా పెట్టుబడి పెడుతారు తప్ప ఉత్తగా మోరిలో పడతాయి అంటే ఎవరు పెట్టుబడులు పెట్టరు కదా? నాలుగు రూపాయలు వస్తున్నాయంటేనే పది రూపాయలు పెడుతారు. రెండు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయంటే our State is financially strong and healthy. కాబట్టి దయచేసి ప్రభుత్వం తరపున కోరేదేమంటే రాష్ట్రం దివాళా తీసింది, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేదు, అప్పుల పాలైనాము, మమ్మల్ని ఎవరు నమ్ముతలేరు అని దయచేసి ముఖ్యమంత్రి స్థాయిలో ఆ విధంగా మాట్లాడొద్దని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, మళ్లీ మొత్తం హైడ్రా గురించే అడిగారు. నన్ను చెప్పమంటే హైడ్రా ఎందుకు వచ్చింది, ఎట్లా వచ్చిందనేది క్లియర్‌గా చెబుతాను. మహమూద్ అలీ గారికి సంబంధించి అన్నింటికి సమాధానాలు చెప్పడం జరిగింది. ముర్గి చౌక్‌కు సంబంధించి, మీరాలం మండి విషయాలలో పనులన్నీ కూడా చెప్పడం జరిగింది. ఇంతకు ముందే వాటన్నింటి గురించి చెప్పే ప్రయత్నం చేశాను కానీ మధ్యలో మా వివేక్ గారు డిస్టర్బ్ చేశారు.

11.30 రా. ప్రతి సందర్భంలో చెబుతున్నాము. కబ్జాలు వద్దంటారా, కావాలంటారా? చెప్పమని అడుగుతున్నాము. మూసీ నదికి సంబంధించి కూడా అదే అంశం. సభ్యులు మహేశ్వర్ రెడ్డి గారు అన్నీ తెలిసి కావాలని మాట్లాడుతుంటారు. వారి అనుభవం, వారి ఆలోచన. వారు మాకు చాలా సన్నిహిత మిత్రుడు. నేను చదువుతున్న నాటి నుండి వారు నాకు బాగా తెలుసు. వారు కాలుకు వేస్తే మెడకు వేస్తాడు, మెడకు వేస్తే కాలుకు వేస్తాడు. వారి ఆలోచన విధానం చాలా ముందుగా ఉంటుంది. కొద్దిగా మంచి చెబుతారని మేము ఆలోచన చేశాం. ఎందుకంటే, He is a successful entrepreneur and a very big Educationist. మూసీ వద్దంటారా? రెజువనేషన్ వద్దంటారా? హైడ్రా వద్దంటారా? స్పష్టంగా చెప్పాలని నేను వారిని కోరుతున్నాను. అంటే, కబ్జాలు చేయవంటారా? చేయవంటే, అందరం కలిసి ఊరుకుందాం. మనందరం కలిసి కబ్జాలు చేద్దాం, ప్రభుత్వ భూములన్నీ కబ్జాలు చేసే కార్యక్రమం చేద్దాం. అదేవిధంగా నా సోదరుడు వివేక్ గారు ఐలాకు సంబంధించి మరియు జీడిమెట్లకు సంబంధించి చెప్పడం జరిగింది. తప్పకుండా ఐలా కార్యక్రమం చేస్తాం. వారు మూడు అంశాలు చెప్పారు. వారు చాలా పాజిటివ్‌గా మాట్లాడారు. Definitely, we will take it up. We don't have any hassle ఎందుకంటే, మొత్తం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి సంబంధించి చాలా చెప్పారు. అలాగే నాలాకు సంబంధించి, 40 అడుగుల రోడ్డు గురించి చెప్పారు. మెడికల్ కళాశాలకు సంబంధించిన 20 ఎకరాల స్థలంపై కూడా మాట్లాడారు. బస్ స్టేషన్‌కు సంబంధించి కూడా చెప్పారు. దానిపై మా పొన్నం ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో తప్పకుండా చేపట్టే కార్యక్రమం చేస్తాం.

శ్రీ కె.పి. వివేకానంద్ (మైకు లేకుండా) :- ఇంకా చాలా ఉన్నాయి.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- వాటన్నింటిపై తప్పకుండా వారితో సంప్రదింపులు చేసి తగిన చర్యలు తీసుకుంటాము. Definitely we will try to accommodate them. Please give a representation Sir, I will immediately process it. No, please give me a representation, I will pursue it...

(గౌరవ సభ్యులు శ్రీ కె.పి. వివేకనంద్ గారి నుండి అంతరాయం)

నాది గానీ, ముఖ్యమంత్రి వర్యులది గానీ, ఇతర సహచర మంత్రివర్గాలది గానీ రాజకీయ అంశాలకు సంబంధించి వారు కౌంటర్ ఇచ్చారు. కానీ, రాష్ట్రానికి సంబంధించిన ప్రయోజనాల విషయంలో ఆవిధంగా మాట్లాడలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయంలో మనం బలంగా ఉన్నాం. ఇంకా బలోపేతం చేసే కార్యక్రమం చేస్తాం. మళ్లీ సోదరుడు మహేశ్వర్ రెడ్డి గారు లేచారు. నాకైతే.....

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- (మైకు లేకుండా) క్యారెక్టర్ అసాసినేషన్ చేశారు. It is not fair.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- I hold you in high esteem. No Sir, I stand on my record. He is a successful entrepreneur. He is a successful businessman and has more knowledge than me అని చెప్పాను. అది తప్పా సార్? How can it be a character assassination Sir?

శ్రీ పొన్నం ప్రభాకర్(గౌరవ రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు):- అధ్యక్షా, ఇప్పుడు రాత్రి గం.11.35 అవుతుంది. ఈరోజు డిమాండ్స్‌కి సంబంధించి మాట్లాడే సందర్భంలో, అనేకమంది మాట్లాడటం జరిగింది. 56శాతంగా ఉన్నటువంటి బలహీన వర్గాలకు సంబంధించిన అంశం మీద మైనారిటీలు, ఎస్సీలు, ఎస్టీలు అదేవిధంగా మహిళలకు సంబంధించినటువంటి డిమాండ్స్ ఉంటే అధ్యక్షా. బీఆర్ఎస్ ప్రతిపక్ష సభ్యులు నలుగురు కూడా లేరు. ప్రతిపక్షాలకు సంబంధించి వాళ్లకు ఎంత బాధ్యత ఉంది. ఈ డిబేట్‌లో, వారి డిమాండ్‌కు సంబంధించిన దానిమీద పాల్గొనాలనేది ఉండాలి కదా అధ్యక్షా. సభ మీద అంత శ్రద్ధ లేదు అధ్యక్షా. మా సభ్యులు ఒకసారి గట్టిగా బలహీన వర్గాల పట్ల ఒకసారి వాయిస్ వినిపించండి(ట్రెజరీ బెంచ్ సభ్యులు బల్లలు చరిచారు). ఎస్సీల పట్ల, ఎస్టీల పట్ల, బలహీన వర్గాల పట్ల ఏవిధంగా ఉంది.

(బీఆర్ఎస్ సభ్యులచే సభకు అంతరాయం)

ఐదుగురం మంత్రులం ఉన్నాం. శాసనసభ్యులున్నారు. వారు నలుగురున్నారు సార్. వాళ్ల యొక్క శ్రద్ధ ఈ తెలంగాణలో ఉన్నటువంటి బలహీన వర్గాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల పట్ల వారికున్న శ్రద్ధ స్పష్టంగా కనబడుతోంది. ఇంకేమి నిదర్శనం కావాలి అధ్యక్షా? వారికి నిజంగానే శ్రద్ధ ఉంటే ఈ డిబేట్‌లో ఈవిధంగా ఉందురా అని అడుగుతున్నాను. అధ్యక్షా, ఈరోజు సామాజిక రుగ్మతలు తొలగించుకోవడానికి, బలహీన వర్గాలకు సంబంధించి న్యాయం జరగాలని మా ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రకారంగా అన్ని కార్యక్రమాలను చేసుకొంటూ పోతా ఉంది. విద్యనుండి మొదలు చేస్తే రాజకీయాల వరకు, విద్యనుండి మొదలు పెట్టుకొంటే, ఉపాధి అవకాశాల దాకా. ప్రతి అంశంలో బలహీన వర్గాలకు ప్రాధాన్యత రావాలని. కాంగ్రెస్ పార్టీ అంటేనే, బలహీన వర్గాల ఛాంపియన్ అయిన ఈ పార్టీ అనేక కార్యక్రమాలు చేస్తోంది.

పార్టీ అధ్యక్షులు వాళ్లే. కార్య నిర్వాహక అధ్యక్షులు వాళ్లే. శాసనసభ పక్ష నాయకులు వాళ్లే. అధ్యక్షా, వారు ఏదైనా పదవిని ముందు బలహీన వర్గాలకు ఇచ్చి, దళితులకు ఇచ్చి మాట్లాడండి. ఈరోజు మా పార్టీలో ముఖ్యమంత్రి ఒక వర్గమైతే, శాసన సభాపతిగా గౌరవించుకొనే విధంగా మీరు గానీ. ఈరోజు పార్టీ అధ్యక్షుడిని ఇంకొకరికి ఇచ్చుకొని, ఉప ముఖ్యమంత్రిగా ఇంకొకరికి ఇచ్చుకొని సమూలమైనటువంటి సామాజికన్యాయం పాటించేటువంటి పార్టీ మా పార్టీ అధ్యక్షా. మా పార్టీపై ఏవిధంగా మాట్లాడుతారు. ఈరోజు చర్చ జరిగే సందర్భంగా కనీసం ఇంత బాధ్యత కూడా లేకుండా, ఓపిక లేదు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి ఃసబ్జెక్ట్ చెప్పమనండి సార్, సబ్జెక్ట్ చెప్పమనండి సార్)

ఈరోజు మేము చేసిన కులగణన వలన ఎమ్మెల్యే కోటాలో ఎంపికైనటువంటి ఐదుగురు ఎమ్మెల్సీలు కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీలకే ఇచ్చావనేటువంటి వాట తెలియజేస్తున్నాను. మేము చేసిన కులగణన ప్రతిభ వల్ల వారు కూడా తప్పనిసరి పరిస్థితుల్లో బీసీకి ఇవ్వాల్సి వచ్చింది.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు మైకు ఇవ్వాలని కోరడం జరిగింది)

300 చిల్లర గురుకులాలు పెడితే, 20 బిసి గురుకులాలు కూడా స్వంతంగా లేవు. అధ్యక్షా, ఇది కూడా వివేకనంద గారికి రుచించడం లేదు. వీళ్లు బీసీ పక్షపాతులా అధ్యక్షా? నేను మాట్లాడుతున్నాను. నేను కొట్లాడటం లేదు. నేను మాట్లాడుతున్నాను.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు సభ నుండి నిష్క్రమించడం జరిగింది)

మీకు చాతనైతే క్లారిఫికేషన్స్‌లో అడగాలి. సభనుండి బయటకు పోతున్నారంటే, నేను ముందు అడిగినటువంటి ప్రశ్న. 56 శాతం ఉన్నటువంటి బీసీలకు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళలపై చర్చ ఉంటే మీరు బయటకు వెళ్లిపోతారా? వీళ్లు ఆనాడు కూడా కులగణన జరిగే సందర్భంలో కూడా... కులగణనను మీరు బాయ్‌కాట్ చేశారు. ఇది తెలంగాణ ప్రజలు గమనించాలి. ఆనాడు కులగణన జరిగే నాడు కూడా ఇదేవిధంగా సభ నుండి బయటకు వెళ్లిపోయారు. నేను ఎమన్నాను అధ్యక్షా? తిట్టిన్నా? ఏదైనా అన్‌పార్లమెంటరీ మాట్లాడానా? వారికున్న శ్రద్ధ గురించి అడుగుతుంటే, వినడానికి ఓపిక లేకపోతే, బలహీనవర్గాల గురించి ఏదైనా క్లారిఫికేషన్ అడగాలనుకునేటువంటి శ్రద్ధనే లేకపోతే నేనేమి చేయాలి అధ్యక్షా? ఈరోజు మేము చెబుతున్నాం. బలహీనవర్గాలకు సంబంధించి తీసుకున్న నిర్ణయాల వల్ల, బలహీనవర్గాలకు న్యాయం జరిగేటువంటి ప్రక్రియ ఎమ్మెల్సీలకు సంబంధించిన అభ్యర్థుల ద్వారానే స్పష్టం అయిందని తెలియజేస్తున్నాను. అంతే కాదు అధ్యక్షా మీకు తెలుసు. బలహీన వర్గాలు చదువుకునే సందర్భంలోనే శారీరకంగా, మానసికంగా గట్టిగా ఉండాలని ప్రభుత్వం మెస్ ఛార్జీలను పెంచడమే కాకుండా కాస్మోటిక్ ఛార్జీలు పెంచడం జరిగింది. దానికి సంబంధించిన టేబుల్ మొత్తం ఉంది. కానీ, మా మంత్రివర్యులు శ్రీధర్‌బాబు గారు రెండున్నర గంటలు మాట్లాడారనే ఆలోచనతో కొద్దిగా నా సమాధానాన్ని కుదించుకోవడం జరుగుతుంది.

11.40 రా. బలహీనవర్గాల పిల్లలు బాగుండాలని ఈరోజు మేము కాస్మాటిక్ ఛార్జీలను పెంచాం. ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ళను కడుతున్నాం. మీరు, సాక్షాత్తూ బీసీ వెల్ఫేర్ మినిస్టర్ స్వంత జిల్లాలో 36 పాఠశాలలుంటే, బీసీ గురుకులాలుంటే ఒక్కటి కూడా స్వంత భవనం లేదు. ఇంతకుముందు మా లక్ష్మణ్‌కుమార్ గారు చెప్పినట్లుగా, సాక్షాత్తూ సోషల్ వెల్ఫేర్ మినిస్టరున్నప్పటికీ కూడా 20 స్వంత భవనాలు కూడా సాంఘిక సంక్షేమ గురుకులాలకు లేవు. వీళ్ళు, ఐదైదేళ్ళు మంత్రులు.

ఈరోజు మా ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గారు, సహచర క్యాబినెట్ అంతా 58 గురుకులాలు రూ.11,600 కోట్లతో ఇంటిగ్రేటెడ్ గురుకులాలను కడుతున్నాం. ఒకవైపు పిల్లలకు విద్యతోపాటు అనేక రకాల సౌకర్యాలు కలుగజేస్తూనే, బలహీనవర్గాలకు కొత్త కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, వాళ్ళకు నిధులిచ్చి, ఆర్థికంగా ఎదగడానికి ఆయా కార్పొరేషన్ల ద్వారా, రాజీవ్ యువ వికాసం ద్వారా నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇన్ని కార్యక్రమాలు జరుగుతున్నాయి.

బలహీనవర్గాలకు సంబంధించి ఇన్ని కార్యక్రమాలు జరుగుతున్నాయి. నేను ఇంతకు ముందు చెప్పినట్లు కాంగ్రెస్ పార్టీ ఒక ఛాంపియన్. బలహీనవర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలు తీసుకుంది. రాహుల్‌గాంధీ గారు పాదయాత్ర చేసిన సందర్భంగా.... అసమానతలున్నాయి, తొలగించాలంటే అందరికీ అవకాశాలు రావాలి, జిత్నే ఆబాదీ ఉత్నే హిస్సేదార్ అని, దేశవ్యాప్తంగా కులగణన జరగాలని, ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ఒక రోల్ మోడల్‌గా ఉండి, కులగణన చేసి, 42% రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో.., అదేవిధంగా ఉపాధి విద్య అవకాశాలను కలుగజేసే ఒక చారిత్రక్మైన నిర్ణయం తీసుకుంది. బలహీనవర్గాల కొరకు అనేక రకాలైన కార్యక్రమాలు, విద్యాపరంగా, ఉపాధిపరంగా అనేక రకాలైన కార్యక్రమాలను

తీసుకున్న సందర్భంగా చాలా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇంకా ఏదైనా నిజంగా జరగాలని ఉంటే, బలహీనవర్గాలకు నిజంగా సంక్షేమం జరగాలన్న ఆలోచన బాధ్యతగల ప్రతిపక్షంలో ఉంటే, మాకు సలహాలు చెప్పమనండి, చాలు. దశాబ్ద కాలం డైట్ ఛార్జీలు పెంచరు, దశాబ్దకాలంలో కిరాయి బంగళాల్లో గురుకులాలు ఓపెన్ చేసి, వాళ్ళేదో మాట్లాడుతున్నారు. ఇవాళ కులాలవారీగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. గీత కార్మికులకి సంబంధించి గతంలో ఉన్న మంత్రిగారు... టూరిజం శాఖద్వారా ఒక నీరా క్షేఫ్.... ఉండేది. దాన్ని ఈరోజు కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘానికి అప్పజెప్పాము. మేము చేస్తున్న కార్యక్రమాలు ప్రజలకు తెలుసుకాబట్టి, ఎక్కువ సమయం తీసుకోకుండా, మీద్వారా మరొక్కసారి గౌరవ సభ్యులందరికీ కూడా, మా సభ్యులందరికీ కూడా తెలుసు కాబట్టి..., మేమివాళ ఉద్యోగావకాశాలకు కూడా, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 లకు స్టడీ సర్కిల్స్ ద్వారా వారికి శిక్షణ ఇస్తున్నాం. మా కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు ఇద్దరికి మంత్రి పదవులు ఇచ్చింది. వాళ్ళ దానిలో ఉన్న మంత్రిని, నేను కూడా హక్కుదారు అనంటే, బర్తరఫ్ చేసినటువంటి పార్టీ. వాళ్ళు బీసీల గురించి మాట్లాడితే, ఎలా? కాబట్టి, ఇంకా బీసీలకు ఏదైనా న్యాయం జరగాలి అనంటే, బరాబర్‌గా మా కాంగ్రెస్ పార్టీలో అడిగే స్వేచ్ఛ కూడా ఉంది. మీ పార్టీలో అడగగలుగుతారా? అడిగినోడిని ఎట్లా బర్తరఫ్ చేశారో, చూశారు కదా! ఇవాళ బలహీనవర్గాలకు సంబంధించి తెలంగాణ ప్రజల్లో ఒక విశ్వాసం ఉంది. తప్పకుండా, కాంగ్రెస్ పార్టీ బలహీనవర్గాలకు న్యాయం చేస్తుంది. దానికనుగుణంగానే రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలో 42% రిజర్వేషన్ల ప్రక్రియకు చట్టం చేసి..., మహేశ్వర్‌రెడ్డిగారి భుజస్కందాల మీద ఉంది ఆ బాధ్యత. మహేశ్వర్‌రెడ్డిగారు ఢిల్లీలో త్వరలో అఖిలపక్షాన్ని తీసుకుపోతే, 42% రిజర్వేషన్ల చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చే బాధ్యత భారతీయ జనతా పార్టీ నాయకత్వం మీద ఉంది. ఆనాటి సభలో చెప్పారు. అఖిలపక్షంలో, మేము కూడా మద్దతు ఇస్తున్నామని, బీఆర్ఎస్ పార్టీ, సీపీఐ, ఎంఐఎం.. చెప్పారు. మా అందరినీ తీసుకొని..., ఊరికనే మాటలకు పరిమితం కావద్దు. నోరాడినట్టు నొసలాడాలె. మీదే బాధ్యత. మమ్మల్నందరినీ ఢిల్లీకి తీసుకుపోయి 42% రిజర్వేషన్లను అమలు చేయించేటువంటి బాధ్యతను తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

రాజకీయంగా ఎవరికైనా ద్రోహం జరిగిందంటే, గత పది సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో బీసీలకు ద్రోహం జరిగింది. మేము ఈరోజు బీసీలకు లోన్లిస్తామని లక్షలకు లక్షలు అప్లికేషన్లు తీసుకోలేదు. బాజాప్తా ఇవాళ రాజీవ్ యువ వికాసం క్రింద గైడ్‌లైన్స్ ఇచ్చి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతోపాటుగా ఈడబ్ల్యూఎస్ క్రిందనున్నటువంటి వాళ్ళకు కూడా నిధులిచ్చేటువంటి కార్యక్రమాన్ని తీసుకుంటున్నాం. అనేకమైనటువంటి గురుకులాలకు సంబంధించిన విద్య బోధన కూడా చక్కగా ఉండాలని టీచర్ల రిక్రూట్‌మెంట్ చేశాం ఎంబీసీ.

కార్పొరేషన్‌కు గత పదేళ్ళలో రూ.4000 కోట్లు కేటాయిస్తే, ఇంతకుముందే సంబంధిత అధికారి అలోక్ గారు చెప్తున్నారు, సార్, రూ.20 కోట్లు కూడా ఇయ్యలేదు సార్ అది. రూ.4000 కోట్లు కేటాయించి, రూ.20 కోట్లు కూడా.... అటువంటి పరిస్థితి ఎంబీసీలకుంటే.... వీళ్ళు మాట్లాడుతున్నారు. ఇంత చర్చ, ఈ డిమాండ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు సంబంధించి జరిగితే, వాళ్ళ నిర్వాకం, తెలంగాణ ప్రజలకు సభద్వారా, మీద్వారా ఈ సమాజానికి తెలవాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను. మేము సమగ్రకుటుంబ సర్వే చేయడంగానీ, అనేక కార్యక్రమాలను జరుపుతున్నాం. కొంతమంది సభ్యులు హాస్టళ్ళకు సంబంధించి కిరాయిలు కట్టడంలేదంటున్నారు. పాత కిరాయిలు కట్టకపోతే, ఓనర్లు తాళాలేసుకునే పరిస్థితి ఉంటే, ఒక్కటేసారి బెదిరించి... జాగ్రత్త అటువంటి పనులు జరగొద్దని వాళ్ళకు కిరాయిలు పేమెంట్ చేసింది మా ప్రభుత్వం. అటు నిత్యావసరాలకు సంబంధించి గానీ, ఆహార పదార్థాల సప్లైకి సంబంధించి గానీ, ఇటువంటి కిరాయిలకు సంబంధించిన గానీ, ఎటువంటి ఇబ్బందీ ఉండొద్దని, స్టైపండ్ వంటి వాటిని కూడా వీటితోపాటు ఆన్‌లైన్ గ్రీన్ ఛానెల్ ద్వారా పేమెంట్ చేయాలనే ప్రయత్నం కూడా చేస్తున్నాం. మాది సామాజిక పార్టీ. సామాజిక న్యాయం గురించి ఆలోచించే పార్టీ. సామాజికన్యాయం సంబంధించి ఎక్కడా కూడా మెసకు

పోము. ఈరోజు పాయల్ శంకర్ గారు మాట్లాడినా, సునీతా లక్ష్మారెడ్డి గారు మాట్లాడినా, మహేశ్వర్‌రెడ్డి గారు మాట్లాడినా, కూనంనేని సాంబశివరావు గారు మాట్లాడినా, మా సభ్యులు లక్ష్మణ్‌కుమార్ గారు మాట్లాడినా, అక్బరుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడినా, అనిరుధ్‌రెడ్డి గారు మాట్లాడినా, వివేక్ వెంకటస్వామి గారు మాట్లాడినా, మర్రి రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడినా, కొత్త ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడినా, కె.పి.వివేకానంద్ గారు మాట్లాడినా, ఇండస్ట్రీలకు సంబంధించి మాట్లాడారు, కొంత ఎస్సీలకు సంబంధించి మాట్లాడారు, కొంత బీసీలకు సంబంధించి మాట్లాడారు. నేను మళ్ళా ఒకసారి చెప్తున్నాను. కాంగ్రెస్ పార్టీ, సామాజిక న్యాయానికి ఛాంపియన్. మీద్వారా తెలంగాణ ప్రజలకు విశ్వాసం కలిగించే ప్రయత్నం చేస్తున్నాం. ఇంకా ఏమైనా సూచనలు చేసి జరిగితే బీసీలకు భవిష్యత్తులో బాగుంటుందనుకుంటే, చేయడానికి సంసిద్ధంగా ఉన్నామనే మాటని మనవిచేస్తూ, ఈ మంత్రిత్వశాఖకు సంబంధించి, సభ్యుల యొక్క అందరి ఆకాంక్షలని దృష్టిలో పెట్టుకొని, ఎందుకంటే సమయం ఎక్కువ తీసుకోవద్దనే ఆలోచనతో, రెండు గంటలే కాదు, బలహీనవర్గాలకు చెందిన సబ్జెక్టుపై మూడు గంటలు కూడా మాట్లాడవచ్చు, కానీ, అటువంటి అనుసరపు...., ఎందుకంటే బాధ్యతగల ప్రతిపక్షమే ఇక్కడి నుంచి పలాయనం చిత్తగించినటువంటి సందర్భంలో, మా మంత్రిత్వశాఖకు సంబంధించి గౌరవ సభ్యులిచ్చిన కోత తీర్మానాలను ఉపసంహరించుకొని ప్రతిపాదించిన వద్దును ఏకగ్రీవంగా ఆమోదించడంలో సహకరించవలసిందిగా కోరుతూ, నమస్కారాలు. సెలవు.

MR. SPEAKER:- I request the Minister for Panchayat Raj on behalf of the Chief Minister to give reply to the Demands for Grants - Social Welfare, Tribal Welfare and also Minority Welfare.

I request the Minister for Panchayat Raj to give reply to the Demand for Grants - Panchayat Raj, Rural Development and also Women, Child and Disabled Welfare.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క (గౌరవ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖామాత్యులు): :- ధన్యవాదాలు అధ్యక్షా, ఇప్పుడు దాదాపుగా రాత్రి 12 గంటలు కావస్తోంది. పొద్దున్నుంచి మేము కూడా వేచి ఉండడం జరిగింది. నాకు కూడా చాలా సంతోషం. నాకిచ్చినటువంటి సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్, ఉమెన్ అండ్ చైల్డ్ అండ్ డిజేబుల్డ్ వెల్ఫేర్... ఈ అన్ని పద్దులమీద దాదాపుగా 8 మంది వరకు సభ్యులు మాట్లాడడం జరిగింది. వారిలో ప్రముఖంగా అక్బరుద్దీన్ ఓవైసీ గారు, పాయల్ శంకర్ గారు, కూనంనేని సాంబశివరావు గారు, సునీతా లక్ష్మారెడ్డి గారు, లక్ష్మణ్‌కుమార్ గారు, కొత్త ప్రభాకర్ రెడ్డి గారు, జి.వివేక్ గారు, అదేవిధంగా కొంత ఇంటరాక్షన్‌లో మర్రి రాజశేఖర్ రెడ్డి గారు... వీరందరూ కూడా అడగడం జరిగింది. మరి వాళ్ళెవరూ కూడా ఇప్పుడు ఇక్కడ లేరు. అయినా కూడా సంక్షేమం మీద మాట్లాడే అవకాశం నాకు రావడం చాలా సంతోషం. ఎందుకంటే, సంక్షేమం అనేదానియొక్క అర్థమే ఈరోజు మారిపోతోంది. సంక్షేమం అనే దానిని ముఖ్యంగా బిలో పావర్టీలో ఉన్నవాళ్ళని, ఆ వర్గాలను అప్‌లిఫ్ట్ చేయడం కోసం, మిగతా వర్గాలతో సమానంగా ఉన్నతీకరించడం కోసం, అవకాశాలనూ అదేవిధంగా బడ్జెట్ అలొకేషన్స్ ఎక్కువగా పెంచి, ఆ వర్గాల అభ్యున్నతికి పాటుపడడం కోసం చేస్తాం.

కానీ, ఈరోజులలో ఎలా అయ్యిందంటే, చేపల చెరువుని తెంచాలి-చేపలు పంచాలి... అన్నట్లుగా అయ్యింది. అంటే, సంక్షేమం అనేది...., ఇవాళ అక్బరుద్దీన్ గారు కూడా మాట్లాడుతూ కొన్ని రూల్స్ పెట్టాలని చెప్పడం జరిగింది. ఎందుకంటే, అంతరాలనేవి అట్లనే పెరుగుతున్నాయి. ఉన్నవాళ్ళు ఉన్నోళ్ళవుతున్నారు. పేదవాళ్ళు పేదోళ్ళవుతున్నారు. కాబట్టి, ఖచ్చితంగా ఒక ప్రత్యేకమైన దృష్టితో ఈసారి బడ్జెట్‌లో మన ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎస్సీ డిపార్ట్‌మెంట్‌కు రూ. 40,231.62 కోట్లను కేటాయించడం జరిగింది. ఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్‌కు రూ.17,168.82 కోట్లను కేటాయించడం

జరిగింది. మైనారిటీలకు కూడా గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.3,591 కోట్లను కేటాయించడం జరిగింది. ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు కూడా 2,792 కోట్ల 7 లక్షల 9 వేల రూపాయలను కేటాయించడం జరిగింది.

11.50 రా. పంచాయతీరాజ్‌కు కూడా గతంలో ఏ ప్రభుత్వం పెట్టని విధంగా ఈసారి మన ప్రభుత్వం రూ. 31,605 కోట్లను ఇవ్వడం జరిగింది. ఈరోజు స్వరాష్ట్రం సాధించుకున్న తరువాత కూడా ఆ పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేర లేదు. ఈరోజు ప్రజలకు ఏ వర్గాలకు ఎలాంటి అభివృద్ధి కావాలి, ఎలాంటి సంక్షేమం కావాలో అవన్నింటినీ ఇవ్వాలనే లక్ష్యంతోటి ఈరోజు మన గౌరవ భట్టి విక్రమార్కగారు – డెప్యూటి సీయంగారు మరియు సీయం రేవంత్ రెడ్డిగారు వారిద్దరి co-ordination లో ఆరు గ్యారెంటీలను కూడా అమలు చేసే విధంగా బడ్జెట్‌లో తెలంగాణ భవిష్యత్తుకు గ్యారెంటీనిస్తూ, ప్రవేశపెట్టడం జరిగింది. కానీ, ఈ బడ్జెట్‌ను కొంతమంది సహించలేక, రకరకాల మాటలు కూడా మాట్లాడడం జరిగింది. పబ్లిక్‌కు అర్థమవుతూనే ఉంది. ఇందాక టీఆర్ఎస్ సభ్యురాలు మాట్లాడుతూ సునితా లక్ష్మా రెడ్డిగారు గతంలో మంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో చేశారు. వారిప్పుడు అంటారు, మా కేసీఆర్‌గారు చాలా అద్భుతంగా పదేండ్లు చేశారంటున్నారు. 5 ఏండ్ల నుంచి మీరు టీఆర్ఎస్‌లో ఉన్నారు, కానీ అంతకుముందు కాంగ్రెస్‌లో వై.యస్.ఆర్.గారి ఆధ్వర్యంలో పని చేశారు, మరి అంత one side గా మాట్లాడడం అంటే మన చరిత్రను మనం కించపరచుకోవడమే. ఖచ్చితంగా ఆనాడు ఆమె మహిళా, శిశు సంక్షేమ శాఖకు మంత్రిగా ఉన్నారు. వీళ్ళ ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యతనివ్వలేదు. మొదటి 5 సంవత్సరాలు అసలు మహిళలు మంత్రులే లేరు. అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆనాడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 5 మహిళలకు మంత్రి పదవులు ఇచ్చిన చరిత్ర. ఇప్పుడు కూడా ఇద్దరు మహిళలం మంత్రులుగా ఉన్నాం. వారేమంటారు అసలు ఒక్క పథకం కూడా ఈ 15 నెలల్లో ఒక్కటి కూడా కొత్తది పెట్టలేదంటున్నారు. Free bus కొత్తది కాదా? 200 యునిట్లు కొత్తది కాదా? దేశ వ్యాప్తంగా ఎక్కడా ఇవ్వని విధంగా రూ. 500/- గ్యాస్ కనక్షన్ ఇచ్చేది కొత్తది కాదా? ఇవాళ పేద బిడ్డలకు మీరు గుట్టలు గుట్టలు రూ.5 వందల కోట్లు ఉన్నవాళ్ళకు కూడా రైతు బంధు పేరుతోటి కట్టబెట్టారు. వారు వ్యవసాయం చేస్తున్నారా, దున్నుతున్నారా ఏదీ చూడకుండా. ఇవాళ పేదింటి బిడ్డలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద రూ.12 వేలు పెట్టిన గొప్ప చరిత్ర ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది, పేదల ప్రభుత్వం ఇది అని ఈ సందర్భంగా తెలియజేస్తా ఉన్నాను. రూ. 500/- బోనస్ మీరు ఇవ్వలేదు, మేము ఇస్తున్నాం.

దేశ వ్యాప్తంగా ఎక్కడా కూడా రూ.2 లక్షల ఋణ మాఫీ చేసినటువంటి చరిత్ర లేదు. ఈరోజు రైతుకి ఏక కాలంలో రూ.2 లక్షల ఋణ మాఫీ చేయడం జరిగింది. మహిళల గురించి.. చీరలు ఇవ్వలేదు. ఇది ఇవ్వలేదు, అది ఇవ్వలేదని మాట్లాడారు. చీరలు కాదు, వడ్డీ లేని ఋణాలు ఇచ్చి వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళను నిలబెడుతున్నాం.

ఇవాళ ఆ పాత ప్రభుత్వం రూ.3,500 కోట్లు పావలా వడ్డీ ఇస్తామని అది ఎగ్గొట్టి పోయారు. అభయ హస్తం డబ్బులు.. మహిళలు కష్టపడి కూడబెట్టుకుంటే వాటిని కూడా వాడుకున్న చరిత్ర వాళ్ళది. వాళ్ళు వచ్చి ఇవాళ మహిళల గురించి మాట్లాడుతున్నారు.

బస్సులు పెడితే వ్యతిరేకిస్తారు. బస్సులు వద్దంటారు. మరి ఫ్రీ కరెంటు ఇస్తే, దానికి వంకలు పెడ్తారు. గ్యాస్ పథకమే మహిళల పేరు మీద ఉంటుంది. మహిళల కోసమే ఆనాడున్న ప్రభుత్వం, అంతకు ముందున్న ప్రభుత్వం పెట్టడం జరిగింది. గ్యాస్ పథకం పెట్టేటప్పుడు కూడా మహాలక్ష్మీ పథకంలోనే ఇవ్వన్నీ పెట్టడం జరిగింది. మంచిగుంటే వాళ్ళ గొప్పతనం మూలంగానే ఈ మంచి మనం అమలు చేస్తున్నామని చెప్తారు, తప్పులేమైనా వాళ్ళ దృష్టిలో కనబడితే ఆ తప్పు మన మీద వేసేస్తారు. ఇది వాళ్ళ చరిత్ర. ఈరోజు మహిళా గ్రూపులకు దాదాపుగా రూ.21 వేల కోట్లను వడ్డీలేని ఋణాలు మనం ఇవ్వడం జరుగుతుంది. 600 బస్సులు మహిళలకు కేటాయించడం జరిగింది. సౌర విద్యుత్ ప్లాంట్లు మహిళలకు ఇవ్వడం జరిగింది. ఈ రకంగా మరి మనం చేస్తుంటే, కొత్తగా ఏమీ ఇవ్వలేదన్నారు. వాళ్ళు కనీసం

2018 నుంచి 2023 వరకు జాబ్సే ఇవ్వలేదు. 59,000 జాబ్స్ ఇచ్చిన చరిత్ర ఈరోజు సీయం రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది, ఇందిరమ్మ ప్రభుత్వానిదని ఈ సందర్భంగా తెలియజేస్తా ఉన్నాను.

కాబట్టి, వాళ్ళు మాట్లాడిన మాటలు.. ఇండ్లు ఇవ్వలేదని అంటారు, నీళ్ళు రావడం లేదని అంటారు. ఇండ్లు వాళ్ళెప్పుడిచ్చారు? 2014 ఎన్నికల తరువాత ఒక్క దఫా ఇచ్చారు. ఆ ఇండ్లు మొత్తం కంప్లీట్ చేయలేదు. నియోజకవర్గానికి వెయ్యి అని చెప్పి 500 కూడా కట్టలేదు. కట్టినవి కూడా పదేండ్లలో పంచలేదు. పదేండ్ల తరువాత మళ్ళీ ఎన్నికలకు పోయే ముందు అంతకు ముందు రూ.7 లక్షలిస్తాం, రూ.5 లక్షలిస్తామని చెప్పి ఇంటికి, మొన్నటిసారి ఎన్నికలున్నాయని చెప్పి ఇంటికి రూ.3 లక్షలు కుదించారు. అంటే, రేట్లు అన్నింటికీ పెరుగుతా ఉన్నాయి. సిమెంటు, స్టీలు, కూలీ అన్నీ పెరిగినాయి, కానీ వాళ్ళు రూ.7 లక్షలిస్తాం, రూ.5 లక్షలిస్తామని చెప్పి డబుల్ బెడ్రూంలకు రూ.3 లక్షలకు కుదించి మూడంతస్తుల భవనం ఉన్న వాళ్ళకి ఇచ్చారు. అందుకనే, వాళ్ళని ఇంటికి పంపించారు.

దళిత బంధు గురించి మాట్లాడుతున్నారు. ఎన్నికలు ఉన్నప్పుడే దళిత బంధు గుర్తుకొచ్చింది. మొన్నటి ఎన్నికల ముందు వాళ్ళకి నచ్చిన వాళ్ళ పేర్లు రాసుకున్నారు, నచ్చినట్లుగా ఇచ్చుకున్నారు. కాబట్టి వాళ్ళకు మనల్ని అనే అర్హత లేదు.

అదే విధంగా, కొత్త ప్రభాకర్ రెడ్డిగారు కూడా రకరకాల మాటలు మాట్లాడారు. అయ్యా, నాయన, ఇవాళ పరిపాలన వికేంద్రీకరణ చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వం. స్థానిక సంస్థలను బలోపేతం చేయడం కోసం మా స్వర్గీయ రాజీవ్ గాంధీగారు తీసుకువచ్చిన అమెండ్‌మెంట్ ద్వారా ఇవాళ కేంద్రీకృతంగా ఉండే పరిపాలన వికేంద్రీకరణ జరిగింది. వాళ్ళ హయాంలో ఎంతోమంది సర్పంచుల మెడల మీద కత్తులు పెట్టి బలవంతంగా పనులు చేయించి, డబ్బులు ఇవ్వకుండా, వచ్చిన 15th Finance Commission డబ్బులు కూడా 42 శాతం డైవర్ట్ చేశారు. ఈరోజు గ్రామాలలో కొన్ని ఇబ్బందులున్న మాట వాస్తవం. ఎందుకంటే, ఎన్నికలు జరగలేదు, బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి, స్థానిక సంస్థలలో వారికి అవకాశాలివ్వాలి, అనే ఉద్దేశ్యంతోటి మనం నిన్న పెట్టిన బీసీ బిల్లు, అది జరుగుతోంది కాబట్టి Local Body Elections కు వెళ్ళవద్దనే ఉద్దేశ్యంతోటి మనం స్థానికంగా ఎన్నికలు నిర్వహించలేదు. ఖచ్చితంగా వాళ్ళు వాళ్ళ 4,5 నియోజకవర్గాలకే వందల కోట్లు సింగరేణీ డబ్బులు అటే పోయినాయి, SDFలు వేల కోట్లు అటే పోయినాయి, అన్నీ అటే పోయినాయి. ఇవాళ దుబ్బాకలో చూస్తే, ఎక్కడి రోడ్లు అక్కడే ఉన్నాయని దుబ్బాక ఎమ్మెల్యేగారు మట్లాడుతారు. అయ్యా, నిన్నటిదాకా మీరే అధికారంలో ఉన్నారు, మీరేమీ చేయలేదు. అన్ని ఇచ్చినా మంటున్నారు..150 ఓట్లతోటి ఒకొక్క గ్రామ పంచాయతీ చేశారు. వాటికి వెసులుబాటు లేదు, income లేదు. ట్రాక్టర్లేదో ప్రభుత్వమే కొనియాల్సింది ఉండే. అన్ని వేరేవేరే ఏదో చేశారు కానీ ఈ బడ్జెట్‌లో మాత్రం సర్పంచుల మీద వేసి సర్పంచులు కట్టుకోవాలి, గ్రామ పంచాయతీలు కట్టుకోవాలంటే వాళ్ళ దగ్గర ఇన్‌కం లేదు. ఆ పాపానికి కూడా వాళ్ళే కారణమని ఈ సందర్భంగా తెలియజేస్తా ఉన్నాను. ఖచ్చితంగా రాబోయే కాలంలో తొందరలోనే బీసీ రిజర్వేషన్ బిల్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తుందని ఆశిస్తున్నాం. Local Body Elections కూడా నిర్వహించుకుంటాం.

మంచినీటి వ్యవస్థ గురించి కూడా వివేక్‌గారు, ఇతర సభ్యులు మాట్లాడారు. నాకొక అనుభవం ఉంది. ఎందుకంటే, నేను స్వయంగా చూస్తా ఉన్నా, మా దగ్గర రామప్ప, లక్నవరం, పాకాల ఇలా అన్ని చెరువులు చుట్టుప్రక్కలే ఉంటాయి. గోదావరి ఉంటుంది. కానీ, గత ప్రభుత్వం మిషన్ భగీరథలో కాంట్రాక్టర్ల కోసమో, కమీషన్ల కోసమో కానీ చాలా దూరం నుంచి పైప్‌లైన్స్ తీసుకువచ్చారు. లోకల్ సోర్స్‌ను వాడుకోలేదు. దానితోటి గతంలో కూడా నీరు రాని పరిస్థితి. నేనే ఎమ్మెల్యేగా రూ.30 లక్షల రూపాయలతోటి 6 ఏండ్ల క్రితం బోర్లు వేయించినా, కానీ, గత ప్రభుత్వం ఒక్కరూపాయి కూడా SDF ఇవ్వలేదు నాకు. ACDP ఇవ్వలేదు. ఎమ్మెల్యే ఫండ్స్ కూడా ఇవ్వలేదు. ఆ

డబ్బులు, అప్పులు అలాగే ఉండే.. ఇప్పుడు పాపం ఆ బోర్లు వేసిన వాళ్ళకు తీర్చుకుంటున్నాం. అప్పుడేమో అందరి గొంతులు నొక్కేసారు, ఎవరూ రావద్దని. అధికారంలోకి వచ్చినాకమేడం, మేడం సంతకం పెట్టండి..వంద శాతం నీళ్ళు ఇచ్చినట్లుగా... లేకుంటే మా ఉద్యోగాలు పోతాయి, మా సెక్రెట్రీగారు..ఇలా అలా అంటూ బ్రతిమిలాడి సంతకాలు పెట్టించుకునేది. నేను ఎమ్మెల్యేగా కూడా చూసినా. కాబట్టి, వాళ్ళు ప్రతిదీ కూడా ఈరోజు కొన్ని కావాలని యూట్యూబ్ ఛానల్స్ పెట్టుకొని కొంతమందిని తీసుకువచ్చి ఇలా చేయండి, యస్, మేము నెలకు..కూనంనేని సాంబశివరావు గారు కూడా అడగడం జరిగింది, వాటర్ ట్యాంక్స్‌పై.. నెలకు మూడు సార్లు వాటర్ ట్యాంక్స్ క్లీనింగ్ చేయిస్తా ఉన్నాం. అదే విధంగా నీళ్ళు రాకుంటే ఏదైనా పైప్‌లైన్‌తోటి రోడ్ కనెక్టివిటీ ఇతరత్ర ప్రాబ్లమ్స్ వస్తే, interruptions వస్తే వెంటనే తెల్లారే వరకు రిపేర్ చేసే విధంగా మా అధికార్లను ఆదేశించడం జరుగుతుంది.

12.00 రా. రోజూ 24/7 మేమొక ఆన్‌లైన్ నెంబరు పెట్టి, ఎవరికైనా ఏమైనా ఇబ్బందులు ఉన్నా ఆ నెంబరుకు ఫోను చెయ్యమని చెప్పడం కూడా జరిగింది. ఈరోజు ఎన్ని ఊర్లల్లో నీళ్ళు ఇస్తున్నాం? ఎందుకు నీళ్ళు ఇవ్వలేకపోయామని నీళ్ళ విషయంలో ఎప్పటికప్పుడు మేము దృష్టి పెట్టడం జరిగింది. మిషన్ భగీరథ కానీ ఇతరత్రా కొన్ని అంశాలు గత ప్రభుత్వాలు చేసిన పనుల వల్ల కొన్ని ఇబ్బందులు వస్తున్నాయన్న మాట వాస్తవం. అవన్నీ సరిదిద్దుతున్నాము.

మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సి.ఎం గారి ఆదేశాల మేరకు మేము గత సంవత్సరం సర్వే కూడా చేయడం జరిగింది. సర్వే చేస్తే నాలుగు లక్షల ఇళ్ళకు నీటి కనెక్షనే లేదు. మూడు లక్షల ఇళ్ళకు నీళ్ళు ఫోర్సుతోని వస్తలేవు. ఇంకా కొన్ని గిరిజన గ్రామాలకు నీళ్ళు రావడమే లేదు అన్నప్పుడు అక్కడ ప్రత్యేకంగా సోలార్ విద్యుత్‌తోటి బోర్లు వేయించడం జరిగింది. ఇంటి కనెక్షన్లను, పైపులైన్లను strengthen చేయడం జరిగింది. గత సంవత్సరం వేసవి కాలంలో దాదాపు వంద కోట్ల రూపాయలను ప్రత్యేకంగా మంచినీటి వ్యవస్థకు కేటాయించడం జరిగింది.

కూనంనేని సాంబశివరావు గారు పట్టాల గురించి అడిగారు. గిరిజనులకు పట్టాలు అంటేనే కాంగ్రెస్‌కి ప్రత్యేక హక్కు. ఎందుకంటే ఆరోజు కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీ కలిసి యుపిఏ ప్రభుత్వంలో అటవీ హక్కుల చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఆ చట్టం ప్రకారం ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది ఎకరాలకు పట్టాలు ఇచ్చి ఇందిర జనప్రభ పథకాన్ని కూడా తీసుకురావడం జరిగింది.

అదేవిధంగా గిరిజనుల వర్గీకరణ అంశాన్ని లేవనెత్తారు. తప్పకుండా మాలో ఉన్న అంతరాలన్నీ తొలగిపోవడం కోసం రిజర్వేషన్లను పెంచుకుందాం, పంచుకుందాం, పంచాయితీ తెంచుకుందామనే మా గిరిజన సోదరులకు కూడా మేము పిలుపునిస్తున్నాము అధ్యక్షా.

అక్బరుద్దీన్ గారు మైనారిటీ సబ్ ప్లాన్ గురించి అడగడం జరిగింది. ఖచ్చితంగా ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ తరహాలోనే మైనారిటీలకు కూడా ప్రత్యేకంగా సబ్‌ప్లాన్ చేయాలనే అంశాన్ని పరిశీలనలో ఉంచడం జరిగింది. ఆలస్యం లేకుండా టైంఫ్రేం ప్రకారం బడ్జెట్ ఖర్చు చేయాలని వారు సూచన చేయడం జరిగింది. తప్పకుండా పరిగణనలోనికి తీసుకుంటామని తెలియజేస్తున్నాను. మైనారిటీ సంక్షేమ శాఖలో సిబ్బందిని పెంచాలని అక్బరుద్దీన్ గారు అడిగారు. ఎస్, మైనారిటీ శాఖలో గానీ ఎస్.సి, ఎస్.టి వర్గాలను కూడా చాలా తక్కువ ఉన్నారని, వాస్తవానికి మనం డైట్ చార్జీలు గతంలో ఎన్నడూ లేని విధంగా ఏడు సంవత్సరాల తరువాత 40 శాతం డైట్ చార్జీలు, 16 సంవత్సరాల తరువాత 212 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచాము.

దాదాపు పది పదిహేనేళ్ళ నుంచీ ఈ ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ, గురుకులాలలో పనిచేసే సిబ్బంది కానీ, మైనారిటీ శాఖలో పనిచేసే సిబ్బంది కానీ పెంచబడలేదు. దానితో పని భారం, ఒత్తిడి ఎక్కువవుతుంది. హాస్టళ్ళలో విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది, పని ఒత్తిడి పెరుగుతది కాబట్టి వాళ్ళ సంఖ్యను కూడా మనం ఖచ్చితంగా పెంచాల్సిన అవసరం ఉంది. దీన్ని కూడా మేము పరిశీలిస్తామని, తప్పకుండా నిర్ణయం తీసుకునే విధంగా సి.ఎం గారితో మాట్లాడతామని తెలియజేస్తున్నాము.

కొవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఎలాంటి సహాయం చేస్తున్నారని అక్బరుద్దీన్ గారు అడిగారు. అధ్యక్షా, మా శిశు సంక్షేమ శాఖ తరపున కోవిడ్ సమయంలో పేరెంట్స్‌ను, గార్డియన్లను కోల్పోయిన పిల్లలకు నెలకు నాలుగువేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్నాము. ఇప్పటివరకు 257 మంది చిన్నారులను గుర్తించి వారికి నాలుగువేల చొప్పున చెల్లిస్తున్నాము. ఖచ్చితంగా అనాథ పిల్లలు ఎవరైనా ఉంటే వారిని చేరదీసి వన్ హోంలల్లో కూడా వన్ చిల్డ్రన్స్ హోమ్స్‌లో చదివిస్తున్నాము. కాలేజీ ఫీజులను కూడా చెల్లిస్తున్నాము. ఈ పిల్లలు 23 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరువాత పది లక్షల ఆర్థిక సహాయం అందించే విధంగా కూడా ప్రణాళికలు చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

అక్బరుద్దీన్ గారు ఓవర్సీస్ పథకం గురించి అడగడం జరిగింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్.సి, ఎస్.టి, బి.సి, ఈ.బి.సి, మైనారిటీ వర్గాలకు చెందిన 1100 మంది విద్యార్థులను ఎంపిక చేసి 117 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగింది. మరో 189.98 కోట్ల రూపాయలు చెల్లించాల్సి వుంది. వాటిని దశల వారీగా చెల్లించడం జరుగుతుంది అధ్యక్షా. నాకు కూడా ఈ పథకం మీద క్వశ్చన్ అవర్‌లో నేను మాట్లాడుతుంటే బయటనుంచి కొంత మంది ప్రెస్ వాళ్ళు మాకు ఒక మెసేజ్ పెట్టారు. గత ప్రభుత్వంలో కొంత మంది ఎం.ఎల్.ఏలు దళితబంధు పథకాన్ని ఎలాగైతే తీసుకున్నారో, ఈ పథకంలో కూడా అనర్హులకు.. అక్బరుద్దీన్ గారు పదే పదే అన్నారు. ధనవంతుల పిల్లలు కూడా ఈ పథకాన్ని తీసుకుంటున్నారు అని అన్నారు. వాస్తవానికి మనం కొన్ని గైడ్‌లైన్స్ పెట్టుకున్నాము. పిల్లల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం ఇంత ఉండాలి అని, వాళ్ళ ఆదాయం ఎంత ఉందని.. కానీ అవన్నీ కూడా పొడగొట్టి కొంత లాలూచీ పడి లేదా ఇతరత్రా కూడా జరిగినయి అని అంటున్నారు.

ఖచ్చితంగా ఈ వేదిక ద్వారా విద్యార్థులకు, విదేశాలలో చదువుకునే విద్యార్థులకు తెలియజేస్తున్నాను. ఇక్కడ ఎలాంటి పైరవీలతోటి మీ పెండింగు బకాయిలు విడుదల కాబడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందిరమ్మ ప్రభుత్వం, సి.ఎం రేవంత్‌రెడ్డి గారు విద్యార్థులను వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ నిధులు మేము రిలీజ్ చేస్తున్నాము. ఇంకా పెండింగులో ఉన్న బకాయిలకు కూడా నిధులు విడుదల చేస్తాము. దయచేసి గతంలో మీరేమన్నా ఇచ్చి ఉంటే దయచేసి మీరు వెనక్కి తీసుకోండి. ఎవరి ప్రమేయంతోనో ఈ ఫీజులు రావడం లేదు. ఇవి మన ప్రభుత్వం, ఇందిరమ్మ ఇస్తున్న ఫీజులుగా మీరు భావించాలని విదేశాలలో ఉన్న విద్యార్థులకు కూడా తెలియజేస్తున్నాను. మైనారిటీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ కోసం 2024-25లో కేటాయించిన బడ్జెట్ రూ.130 కోట్లు. ఇప్పటికే రూ.76 కోట్ల 49 లక్షలు చెల్లించాము. మిగిలిన రూ.64 కోట్ల 29 లక్షలు మంజూరు అయ్యాయి, ఆర్థిక శాఖలో పెండింగు ఉంది. తొందరలోనే వాటిని కూడా క్లియరు చేస్తామని తెలియజేస్తున్నాను.

పాయల్ శంకర్ గారు ఎస్.టి బడ్జెట్ గురించి మాట్లాడటం జరిగింది. ఖచ్చితంగా ఈరోజు ఎస్.సి, ఎస్.టి జనాభా దేశవ్యాప్తంగా జరిగిన లెక్కలను తీసుకుని కేటాయించడం జరుగుతుంది. ఎస్.సి, ఎస్.టి జనాభా 2011 సెన్సస్ ప్రకారం 9.8 శాతంగా ఉన్నటువంటి ఎస్.టి జనాభాలో ఎస్.టి.ఎస్.డి.ఎఫ్ క్రింద 9.82 శాతం అంటే 16,178 కోట్ల 32 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది అధ్యక్షా. ఖచ్చితంగా ఈసారి గిరిజనులకు, ఆదివాసీలకు వాళ్ళ వ్యవసాయ అభివృద్ధి, లేదా ఉద్యోగాలు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్దఎత్తున ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుంది. దురదృష్టవశాత్తూ గత ప్రభుత్వ హయాంలో జి.ఓ.నెం.3 ద్వారా 100 శాతం ఉద్యోగాలు అన్న జి.ఓను బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గిరిజనులు, ఆదివాసీలు ఉద్యోగాలు కోల్పోవడం జరిగింది. కాబట్టి ఇప్పుడు ఉద్యోగాలతోపాటూ స్పెషల్ జి.ఓలకోసం మేము స్టడీ చేస్తావున్నాము అధ్యక్షా. అదేవిధంగా ఎస్.టి యువకుల ఆర్థిక ఎదుగుదలకు రాజీవ్ యువ వికాసం క్రింద రూ.1300 కోట్లను కేటాయించడం జరిగింది. ఒక లక్ష మంది గిరిజన యువకులకు ఉపాధి కల్పించాలని ఎస్.టి.ఎఫ్‌లో 40 శాతం మేర బడ్జెట్ కేటాయింపులు కూడా చేయడం జరిగింది. వారి పథకాల కేటాయింపుకు అఖిల

పక్షాన్ని ఏర్పాటు చేయమన్నారు అధ్యక్షా. అఖిల పక్షం అనేది రాజకీయ పక్షం అయితది. దానికంటే మేము పథకాలను గ్రామ సభలను గౌరవించి ప్రజల సమక్షంలో అత్యున్నతమైనది గ్రామ సభ కాబట్టి మేము ఏ పథకం తీసినా, ఏ పథకం ప్రారంభించినా గ్రామసభల ద్వారానే చేస్తున్నాము. బీఆర్ఎస్ నాయకులు గ్రామాలన్నీఇట్లా అయిపోయాయి, అట్లా అయిపోయాయి అన్నారు.

12.10 రా. అధ్యక్షా, మొత్తం గ్రామాలన్నీ ఇట్లా అయిపో యినయి, అట్లా అయిపోయినయి అని బీఆర్ఎస్ నాయకులు అంటున్నారు. కాని మేము ఏ స్కీంకి అర్హులని సెలక్షన్ చేసినా గ్రామ సభల ద్వారా మాత్రమే చేస్తున్నాము. కాబట్టి అఖిలపక్షం కంటే కూడా అత్యున్నతమైనటువంటిది ఈ లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభల ద్వారా జరుగుతున్నది అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా మహిళా సంఘాలకి సంబంధించి వాళ్లు ప్రస్తావించారు. గత పది సంవత్సరాల్లో వాళ్లు మహిళల సంక్షేమ పథకాలు అన్నీ కూడా పక్క దారి పట్టినాయి. కాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మహిళలందరూ కూడా తలెత్తుకుని తిరుగుతా ఉన్నారు. కచ్చితంగా ఇది మహిళల ప్రభుత్వం. వారికి రుణాలుగాని, వారి పేర్ల మీద ఇండ్లు గాని ఇస్తున్నాము. బీఆర్ఎస్ హయాంలో మహిళల పై దాదాపుగా లక్షకు పైగా అత్యాచార యత్నాలు, ఇతరత్రా నేరాలు జరిగిన కేసులు నమోదు అయినాయి. వాళ్లు ఇవ్వాళ మా ప్రభుత్వంలో అసలు శాంతిభద్రతలు లేవు, మహిళలకు రక్షణే లేదు అని చెబుతున్నారు. ఇది ఎలా ఉందంటే ఆత్మ స్తుతి, పరనింద ఇలా బీఆర్ఎస్ నాయకుల ప్రసంగం ఉంది.వాళ్లదంతా గొప్ప, మిగతాదంతా తప్పు అని చెబుతున్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల గురించి గౌరవ సభ్యులు కూనంనేని సాంబశివరావు గారు చెప్పారు. స్మశాన వాటికల నిర్మాణం కూడా తప్పకుండా చేపడతామని వారికి తెలియచేస్తున్నాము. అలాగే గ్రామ పంచాయతీ కార్మికుల బిల్స్ గురించి చెప్పారు. మొత్తం 92 వేల మంది ఈ కార్మికులున్నారు. గవర్నమెంటు ఉద్యోగులకు ఏ విధంగా నైతే 1వ తారీఖున జీతాలు పడుతున్నాయో, వీళ్లకు కూడా ఇప్పటినుండి అలాగే జీతాలు చెల్లించాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. గ్రీన్ ఛానల్ ద్వారా ఈ చెల్లింపులు జరుగుతాయి. ఈ రోజు దాదాపు రూ.190 కోట్లు రిలీజ్ కూడా అయింది. పారిశుద్ధ్య కార్మికులు మరియు ఇతర సిబ్బందికి. ఒక్కొక్కచోట ఒక్కొక్క రకమైన సమస్య ఉంది. జీతాల విషయంలో. లోకల్‌గా వాళ్లు, జనరేట్ చేసుకోవలసి వస్తుంది. అందువలన కొంత ఇబ్బంది అవుతున్నది. ఒక అధికారి ఇస్తున్నాడు, ఒక అధికారి ఇవ్వడం లేదు. అటువంటివి లేకుండా, ఇక మీదట డైరెక్ట్‌గా Green channel ద్వారా ఈ కార్మికులు, శానిటేషన్ వర్కర్లందరికీ ఏకకాలంలో జీతాల చెల్లింపు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నాము.

అలాగే కేంద్రం తెచ్చిన వక్ఫ్ బోర్డు చట్టాన్ని వ్యతిరేకించాలని సభ్యులు కోరారు. విషయాన్ని చర్చించి, నిర్ణయం తీసుకుంటాము అధ్యక్షా. ఈ విషయంలో మా కాంగ్రెస్ పార్టీ లోక్‌సభలో ఆందోళన చేయడం జరిగింది. అలాగే అంగన్‌వాడీలకి సంబంధించి రాబోయే కాలంలో వారి శాలరీస్ పెంచుతాము. వాళ్లందరూ చిన్న స్కూల్ టీచర్ల లాగా పనిచేస్తున్నారు. అంగన్‌వాడీ స్కూల్స్‌ని కూడా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. ముఖ్యంగా అక్కడ నర్సరీల నడిపిస్తున్నాం, ఇంగ్లీషు మీడియంలో విద్యను అందిస్తున్నాము. పేద కుటుంబాల వాళ్లు కూలి చేసుకుని, వేల రూపాయలు ప్రైవేట్ స్కూళ్లకి చెల్లించి, ఇంగ్లీష్ విద్య కోసం వెళుతున్నారు. అందుకని అంగన్‌వాడీ సెంటర్లను మేము అప్‌గ్రేడ్ చేసి, నర్సరీ స్కూల్స్‌గా మార్చి, వాళ్లకు యూనిఫామ్స్ ఇచ్చాము, కరికులం పెట్టాం, టేబుల్స్, ఆడుకునే వస్తువులు మొత్తం 57 రకాల వస్తువులిచ్చి, దేశంలో మొట్టమొదటిసారి రాష్ట్రంలో 35 వేల స్కూళ్లలో ఈ రకంగా ఇంగ్లీషు విద్యను అందిస్తున్నాము. అలాగే అంగన్‌వాడీ భవనాలు లేక ఇబ్బందిపడుతున్నారు. వీలైనంతవరకు మా NREGS Funds నుండి గతంలో కొంత శాంక్షన్ చేశాము. ఇప్పుడు కూడా శాంక్షన్ చేస్తామని తెలియజేస్తున్నాము. అంగన్‌వాడీ పోస్టులు కూడా గత ప్రభుత్వంలో భర్తీ చేయకపోవడంతో, దాదాపు 14 వేలకిపైగా పోస్టులు పెండింగ్ ఉన్నాయి. అటు వాళ్లకి ఉద్యోగాలు లేవు. పిల్లలకి ఫీడింగ్ లేదు. సో దీని కొరకు మేము ప్రయత్నం చేయడం

మొదలుపెట్టాము. మొన్ననే క్లియరెన్సు వచ్చింది. కొంత ఈ వర్గీకరణ వలన సమస్య ఉంటుందేమోనని వేచి చూస్తున్నాము. అది కూడా తొందరలోనే కంప్లీట్ అవుతుంది. అదే విధంగా నోటిఫికేషన్ కూడా, జిల్లా స్థాయి అధికారులే, కలెక్టర్‌గారే నోటిఫికేషన్ ఇస్తారు. రాష్ట్రస్థాయి కాకుండానే అని ఈ సందర్భంగా తెలియజేస్తా ఉన్నాను. మహిళలకి సంబంధించి 181 కాల్ సెంటర్ సమర్థవంతంగా పనిచేసే విధంగా మేము ప్రారంభించడం జరిగింది. అదే విధంగా బాలింతలకుగాని, చిన్నారులకి గాని సరైనటువంటి పౌష్టిక ఆహారం అందజేస్తా ఉన్నాం. ఈ రోజు మహిళలంటే స్వయం ఉపాధి కాదు, వారు స్వయంగా మరికొంత మందికి ఉపాధి కల్పించే విధంగా మన ప్రభుత్వం వాళ్లను ప్రోత్సహిస్తున్నది. ఇందులో మహిళలు చేసే వ్యాపారాలను గుర్తించాము. వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్‌లు, మహిళా సంఘాలకి పెట్రోల్ బంకులు, ఇప్పటికేవారికి 600 ఆర్టీసి బస్సులు.నిన్నటి దాకా బస్సుల్లో ఫ్రీ కాదు, ఇప్పుడు వాళ్లని బస్సులకి ఓనర్లని కూడ చేసినటువంటి ఘనత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానిది. అదే విధంగా ఇప్పటివరకు 21,632 కోట్ల రుపాయలతో వారికి వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది. మన ప్రభుత్వం వచ్చిన తరువాత 2 లక్షల 20 వేల MSME ల స్థాపన జరిగింది. చిరు వ్యాపారాలను కూడా వాళ్లు ప్రారంభించుకోవడం జరిగింది. కొత్తగా మీరేం పెట్టారని అడిగారు. వాళ్లు కనీసం వడ్డీ డబ్బులు ఇవ్వలేదు. ఆడవాళ్లు దాచుకున్న అభయ హస్తం డబ్బులు కూడా వాడుకున్నారు. ఈ రోజు మేము మహిళా సంఘంలో ఉన్న సభ్యురాలు ప్రమాదంతో చనిపోతే రూ.10 లక్షల ప్రమాద బీమా పెట్టినం. ఏదైనా ప్రమాదం జరిగి, లోన్ తీసుకున్న వ్యక్తి చనిపోతే, ఆ లోన్ తాలూకు భారం ఆ కుటుంబం మీద పడకూడదని, అంటే వడ్డీ ఉండదు, అసలు కూడా రెండు లక్షలరూపాయల వరకు ఆమెను మన సభ్యురాలిగా భానించి లోన్ బీమా కూడా పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానిది, మన సిఎం రేవంత్‌రెడ్డిగారిది అని ఈ సందర్భంగా తెలియజేస్తా ఉన్నాను అధ్యక్షా.

అలాగే ఐ.టి. కారిడార్. రూ.500 కోట్ల విలువ చేసే శిల్పారామంలో రూ.9 కోట్లతో ఇందిరా మహిళా శక్తి బజార్లను కూడా ఓపెన్ చేయడం జరిగింది. మీరేం చేశారని అంటున్నారు. గతంలో మీరు ప్రైవేట్ ఏజెన్సీలకు ఇచ్చిన బట్టలు యూనిఫాంలు కుట్టేది, ఇవ్వాళ మేము మహిళా సంఘాలకి ఇచ్చాము. ఆ విధంగా వాళ్లకి రూ.30 కోట్ల ఆదాయం వచ్చే విధంగా చేశాము. పాపం చాలామంది ఇళ్లలో కుట్టుమిషన్ నేర్చుకుని ఉంటారు. కాని వాళ్లకి ఆదాయం వచ్చే మార్గం ఉండదు. అలాంటి వాళ్లకి నేడు మేము దుస్తులు కుట్టే పనిని అప్పగించాము. తద్వారా వాళ్లకి రూ.30 కోట్ల లబ్ధి చేకూరింది అధ్యక్షా. ఇంకో పది కోట్ల రూపాయలతో, 22 జిల్లాలలో మహిళలకు ఆత్మగౌరవ భవనం అనుకోవచ్చు. మహిళాశక్తి భవనాలు. ఎందుకంటే గతంలో మహిళలు మీటింగ్ పెట్టుకోవాలంటే ఇబ్బంది పడేవారు. ఈ రోజు జిల్లా హెడ్ క్వార్టర్‌లో రూ.5 కోట్లతో మొత్తం రూ.110 కోట్ల ఖర్చుతో రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో ఈ భవనాలు ఏర్పాటు చేసిన ఘనత మన ప్రభుత్వానిది అని మనవి చెస్తున్నాను. ఇప్పటివరకు మహిళా కేంటిన్లు కూడా 214 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు కూడా మన ప్రభుత్వం పెట్టింది. పిల్లలు బడికి పోతే ఎవరు చూడాలని అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు వేసి, అందులో మహిళలకి భాగస్వామ్యం కల్పించాము. ఆ బడి యొక్క బరువు బాధ్యతలను మహిళలకి అప్పగించాము. ఈ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా రూ.634 కోట్ల విలువైన 27,721 రకాల పనులను కూడా మనంచేయించడం జరిగింది. అలాగే రైస్ మిల్లులు, గోదాములు పెద్ద పెద్ద వ్యాపారవేత్తల చేతుల్లో ఉండేవి. ఇప్పుడు అది కూడా మా మహిళల చేతికే వస్తుంది. కాబట్టి మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధి కాబట్టి ఈ సమాజ అభివృద్ధి జరగాలని మహిళలని అత్యధికంగా ప్రోత్సహిస్తున్న గవర్నమెంట్ మన ప్రభుత్వం అని తెలియజేసుకుంటున్నాను. కాబట్టి ఈ రోజు నేను అన్ని విషయాలకు ఆన్సర్ ఇచ్చానని భావిస్తున్నాను. పాపం వినడానికి ప్రతిపక్షాలు లేరు. ఇంతటితో నా రిప్లై ముగిస్తున్నాను. కట్ మోషన్స్‌కి సంబంధించి గౌరవ సభ్యులు వాటిని ఉపసంహరించుకుని, ప్రతిపాదించిన పద్దులను ఏకగ్రీవంగా ఆమోదించడానికి సహకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- థ్యాంక్ యూ అధ్యక్షా, ఈరోజు మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన

తరువాత.., ఈరోజు తేదీ మారిపోయింది. ఇంతకు ముందు రాత్రి మూడు గంటల వరకు సభను నడిపాము. అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అయినది....,

మిస్టర్ స్పీకర్:- మహేశ్వర రెడ్డిగారూ, భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీని రాత్రి 3.30 వరకు సభను నడిపించుకున్నాము.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- మీ అధ్యక్షతన ఆ విధంగా జరగడం చాలా సంతోషం అధ్యక్షా. ఇంకా మాట్లాడడానికి చాలా ఇష్యూస్ ఉన్నందున, అసెంబ్లీ సమావేశాలను మరిన్ని రోజులు నడిపితే బాగుంటుందని నా అభిప్రాయం. ఇందాక గౌరవ శ్రీధర్ బాబు గారు హైడ్రా విషయంలో నడవాలా, వద్దా అని..., ఈ విషయం గురించి మాట్లాడుతాను అధ్యక్షా. హైడ్రా మూసీ విషయంలో నేను ఎప్పుడు వ్యతిరేకం కాదు అధ్యక్షా. కానీ, హైడ్రా డెమాలూషన్ చేసే ముందు ప్రజాస్వామ్య పద్ధతిలో ఆర్ & ఆర్ ప్యాకేజీ ఇచ్చి ప్రాపర్‌గా చేసి ఉంటే బాగుండేదని మాత్రమే మేము చెప్పాము. ముఖ్యంగా మా గౌరవ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు కూడా 42 శాతం రిజర్వేషన్ అంశంలో ఢిల్లీదే బాధ్యత అని వారు పదే పదే అంటున్నారు. మైనార్టీ రిజర్వేషన్ నుండి బీసీ రిజర్వేషన్‌ను ఎత్తివేయాలని, ఎప్పుడైతే మైనార్టీలను బీసీల నుండి మీరు తీసివేస్తారో, అప్పుడు మీరు ఖచ్చితంగా ఢిల్లీకి వెళితే మీకు మేము 100 శాతం సపోర్ట్ చేస్తామని మేము గతంలో చెప్పాం, మరియు ఇప్పుడు కూడా చెబుతున్నాం.

మూడవ విషయానికి వస్తే, గౌరవ మంత్రివర్యులు సీతక్క గారు కూడా అనేక అంశాల గురించి మాట్లాడారు. మీ ద్వారా వారిని రెండు విషయాలను సూటిగా ప్రశ్నిస్తున్నాను. వారి సొంత శాఖ అయిన పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి మీరు ఇచ్చిన హామీల అంశాల జోలికి ఈరోజు కూడా వెళ్లకుండా, వాటి గురించి మాట్లాడకుండా మీరు చాలా తెలివిగా మాట్లాడినట్లు నేను భావిస్తున్నాను. ఎందుకంటే అవి ప్రజా సంక్షేమానికి సంబంధించిన అంశం అది. మేము మొన్న కూడా చెప్పాము, ఇప్పుడు కూడా చెబుతున్నాను.

12.20 రా. ఎందుకంటే అది ప్రజాసంక్షేమానికి సంబంధించినది. ఈ బడ్జెట్‌లో పెన్షన్ స్కీమ్‌కు, చేయూత పథకానికి రూ. 14,861 కోట్లను కేటాయించారు. అంటే మీరు రూ. 2000లను రూ. 4000లకు, దివ్యాంగులకు రూ. 6000 పెంచి ఇచ్చే ఉద్దేశం లేనట్లుగా స్పష్టమవుతుంది.

అదే విధంగా, కొత్త పెన్షన్లు ఇవ్వడానికి స్కోప్ కనపడడంలేదు, ఈ అంశం గురించి వారు ఎక్కడా మాట్లాడకపోవడం బాధాకరం. ఇంకొక రెండు అంశాల గురించి కూడా మాట్లాడాను. గ్రామపంచాయితీలకు నిధులు రానందున పంచాయితీ సెక్రటరీలు అప్పులు తెచ్చి లేదా జేబులో నుండి పెట్టుకొని క్లిష్టమైన సమస్యలను పరిష్కరించుకుంటున్నారు. ఇది చాలా శోచనీయం. ఆ అంశం గురించి వారు మాట్లాడితే బాగుండేది అధ్యక్షా.

మల్టీపర్పస్ ఎంప్లాయిస్‌కు కూడా రెండు మూడు నెలల నుండి జీతాలు ఇవ్వనటువంటి విషయాన్ని కూడా మీరు అర్థం చేసుకుంటే బాగుండేది. గ్రామీణ ప్రాంతాలలో చిన్న చిన్న పనులైన డ్రైనేజీలు క్లీన్ చేయడం కోసం కూడా డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నందున స్టేట్ ఫైనాన్స్ నుండి ఇప్పటివరకు నిధులు మంజూరు కాకపోవడం వల్ల గ్రామీణ పంచాయితీలు శిధిలావస్థలో ఉండి ఇంకా ఇబ్బందులుపడుతున్నాయి. ఎండాకాలంలో చిన్న మోటర్లు పాడైనా వాటిని మరమ్మతులు చేయించుకునే పరిస్థితి లేక త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నందున వీటిపైన దృష్టి కేంద్రీకరించాలని మీద్వారా కోరుతూ, ధన్యవాదాలు అధ్యక్షా.

DEMAND NO. XVII - MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT

23. Sri Thanneeru Harish Rao :- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 16436,69,65,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

సిద్ధిపేట నియోజకవర్గంలో జరిగిన పనులకు బిల్స్ చెల్లించకపోవడం పనులు ఆర్ధాంతరంగా నిలిచిపోవడం.

24. Smt Patlolla Sabttha Indra Reddy:- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 16436,69,65,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

మహేశ్వరంలోని 4 మున్సిపాలిటీలకు మంజూరైన SDF నిధులు కాన్సల్ చేసినందుకు నిరసనగా – మరియు వెంటనే విడుదల చెయ్యాలని కోరుతూ.

25 . Smt. Vakiti Sunitha Laxma Reddy:- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 16436,69,65,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

నర్సాపూర్ మున్సిపాలిటీకి మంజూరైన TSUFIC నిధులు విడుదల చేయకపోవడానికి నిరసనగా, మరియు వెంటనే విడుదల చేయ్యాలని కోరుతూ.

26 . Sri K.P. Vivekanand:- Speaker Sir, I beg to Move

To reduce the allotment of Rs. 16436,69,65,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

ఫాక్స్ సాగర్ దగ్గర డ్రైనెజ్ పనులలో జాప్యం.

27 . To reduce the allotment of Rs. 16436,69,65,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

బాచుపల్లి ఫ్లై ఓవర్ నార్మాణంలో జాప్యం.

28 . To reduce the allotment of Rs. 16436,69,65,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

హైదరాబాద్ నగరంలో మంచినీటి సరఫరాలో వైఫల్యం.

29. To reduce the allotment of Rs. 16436,69,65,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

SRDP మరియు SRDP పనులలో జాప్యం చేస్తున్నందుకు.

30. To reduce the allotment of Rs. 16436,69,65,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

నిర్వహణ లోపం కారణంగా GHMC పరిధిలో మరియు ఇతర మున్సిపాలిటీలలో 40 శాతం వీధి దీపాలు వెలగక పోవడం.

31. Sri Kalvakuntla Sanjay:- Speaker Sir, I beg to Move

To reduce the allotment of Rs. 16436,69,65,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

మెట్‌పల్లి మరియు కోరుట్ల మున్సిపాలిటీలకు నిధుల కొరత.

DEMAND NO. XXXVI - INDUSTRIES AND COMMERCE

32. Sri Kunamneni Sambasiva Rao:- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 2477,19,60,000/- for Industries and Commerce by Rs. 100/-

రాష్ట్ర వ్యాపితంగా ఖాయిలా పడ్డ పరిశ్రమలను గుర్తించి వాటిని పునరుద్ధరించడానికై తగు చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

DEMAND NO. XXI - SOCIAL WELFARE

33. Sri Thanneeru Harish Rao :- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 35694,29,95,000/- for Social Welfare by Rs. 100/-

అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలు చేయనందుక.

34. To reduce the allotment of Rs. 35694,29,95,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రంలో దళితబందు లబ్ధిదారులకు డబ్బులు విడుదల చేయకపోవడం, కొత్తగా అంబేద్కర్ దాళితబందు పథకం అమలు చేయకపోవడం, SC - SDF అమలు జరపకపోవడం.

35. Sri Palla Rajeshwar Reddy:- Speaker Sir, I beg to Move

To reduce the allotment of Rs. 35694,29,95,000/- for Social Welfare by Rs. 100/-

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడం వల్ల – విద్యార్థులు మరియు యాజమాన్యాల ఇబ్బందులు.

DEMAND NO. XXII - TRIBAL WELFARE

36. Sri Thanneeru Harish Rao :- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 15177,96,06,000/- for Tribal Welfare by Rs. 100/-

ఓవర్సీస్ స్కాలర్ ఫిఫ్స్ 2వ ఇంస్టాల్మెంట్ చెల్లించకపోవడం, కొత్త విద్యార్థులను సెలెక్ట్ చేయకపోవడం, ఫీజు రియింబర్స్‌మెంట్ పెండింగ్‌కు నిరసనగా.

37. Smt. Vakiti Sunitha Laxma Reddy :- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 15177,96,06,000/- for Tribal Welfare by Rs. 100/-

నార్సాపూర్ నియోజకవర్గంలోని తాండల రోడ్లలను కాన్సిల్ చేసినందుకు.

38. Sri Kunamneni Sambasiva Rao :- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 15177,96,06,000/- for Tribal Welfare by Rs. 100/-

గిరిజన యువతీ యువకుల ఉపాధి కల్పనలో భాగంగా ట్రైకార్ సంస్థ నుండి యాక్షన్ ప్లాన్ ప్రకటించి సంస్థను పరిపుష్టి చేయడానికై సరైన చర్యలు చేపట్టనందులకు నిరసనగా.

DEMAND NO. XXIV - MINORITY WELFARE

39. Sri Thanneeru Harish Rao :- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 3590,77,83,,000/- for Minority Welfare by Rs. 100/-

ఓవర్సీస్ స్కాలర్ పిఫ్స్ విదుడల చేయకపోవడం.

బడ్జెట్ లో పెట్టిన నిదులు విడుదల చేయకపోవడం.

ఓవర్సీస్ స్కాలర్ ఫిఫ్స్, ఫీజు రీయింబర్స్‌వెంట్ పెండింగ్‌కు నిరసనగా.

40. To reduce the allotment of Rs. 3590,77,83,,000/- for Minority Welfare by Rs. 100/-

ప్రభుత్వం చెప్పిన విధంగా షాదీముబారక్ పథకంలో నగదు సహాయంతోపాటు తులం బంగారం ఇవ్వనందుకు.

DEMAND NO. XXXI - PANCHAYAT RAJ

41. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 10333,12,96,000/- for Panchayat Raj by Rs. 100/-

గ్రామ పంచాయితీలకు నిధులు ఇవ్వనందుకు.

DEMAND NO. XXXII - RURAL DEVELOPMENT

42. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 13741,13,43000/- for Rural Development by Rs. 100/

మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని ఋణం ఇవ్వనందుకు.

43. To reduce the allotment of Rs. 13741,13,41000/- for Rural Development by Rs. 100/-

సామాజిక భద్రత పెన్షన్‌లను పెంచనందుకు.

DEMAND NO. XXV - WOMEN, CHILD AND DISABLED WELFARE

44. Sri Kunamneni Sambasiva Rao :- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 2792,07,09,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-

రాష్ట్ర వ్యాపితంగా అంగన్ వాడి వర్కర్స్‌కు కనీస వేతన చట్టం అమలుపరచి, ఉద్యోగ భద్రత కల్పించనందుకు నిరసనగా.

DEMAND NO. XXIII - BACKWARD CLASSES WELFARFE

45. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 11405,31,12,000/- for Backward classes welfare by Rs. 100/-

2వ విడత గొర్రెలు పంచకపోవడం. రజకులకు, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ బకాయిలు, బి.సి. సబ్ ప్లాన్ అమలు చేయకపోవడం, చేపపిల్లలు వేయకపోవడం, ఫీజు రియింబర్స్‌మెంట్, ఓవర్సీస్, స్కాలర్ ఫిస్స్ ఇన్స్టాల్మెంట్ పెండింగ్‌కు నిరసనగా.

46. Sri K.P. Vivekanand:- Speaker Sir, I beg to Move.
To reduce the allotment of Rs. 11405,31,12,000/- for Backward classes welfare by Rs. 100/-

ప్రభుత్వం చెప్పిన విధంగా బి.సి. సబ్ ప్లాన్‌లో భాగంగా బి.సి.ల సంక్షేమం కోసం ఎటా రు. 20 వేల కోట్ల నిధులు కేటాయిస్తామని కేటాయించక పోవడం.

47. Dr. Palvai Harish Babu :- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 11405,31,12,000/- for Backward classes welfare by Rs. 100/-

The Congress Manifesto has promised Rs.20,000 crores allocation for B.C Welfare and Rs. 11.405 crores allocation is insufficient.

MR. SPEAKER:- Discussion and reply is completed on Demands for Grants.

The Question is:

That the Cut Motion Nos. 23 to 47 are before the House.

Those who are for the Cut Motions,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it.

The Motion is negatived and the Cut Motions Nos. 23 to 47 are lost.

I shall now put the Demands for Grants for voting.

The question is:

"That the Government be granted a sum not exceeding Rupees 16,436 Crores 69 Lakhs 65 Thousands under Demand No.17 – Municipal Administration and Urban Development.

That the Government be granted a sum not exceeding Rupees 2,477 Crores 19 Lakhs 60 Thousands under Demand No.36 – Industries and Commerce.

That the Government be granted a sum not exceeding Rupees 774 Crores 15 Lakhs 69 Thousands under Demand No.39 – Information Technology, Electronics and Communications.

That the Government be granted a sum not exceeding Rupees 35,694 Crores 29 Lakhs 95 Thousands under Demand No.21 – Social Welfare.

That the Government be granted a sum not exceeding Rupees 15,177 Crores 96 Lakhs 6 Thousands under Demand No.22 – Tribal Welfare.

That the Government be granted a sum not exceeding Rupees 3,590 Crores 77 Lakhs 83 Thousands under Demand No.24 – Minority Welfare.

That the Government be granted a sum not exceeding Rupees 10,333 Crores 12 Lakhs 96 Thousands under Demand No.31 – Panchayat Raj.

That the Government be granted a sum not exceeding Rupees 13,741 Crores 13 Lakhs 43 Thousands under Demand No.32 – Rural Development.

That the Government be granted a sum not exceeding Rupees 2,792 Crores 7 Lakhs 9 Thousands under Demand No.25 – Women, Child and Disabled Welfare.

That the Government be granted a sum not exceeding Rupees 11,405 Crores 31 Lakhs 12 Thousands under Demand No.23 – Backward Classes Welfare."

Are before the House

Those who are for the Motions,

Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motions are carried and demands are granted.

MR. SPEAKER :- Now, the House is adjourned to meet again at 10:00 A.M. on Tuesday, the 25th March, 2025.

(The House, then adjourned at 12-26 A.M. to meet again at 10-00 A.M. on Tuesday, the 25th March, 2025.)

***

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."